CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీమద్భగవద్గీత

టీకా తాత్పర్య సహితము

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీమద్భగవద్గీత

(టీకాతాత్పర్య శ్రీధరీయ టీకాసార విశేషాంశ సహితము)

అనువాదకుడు :

శ్రీ నిర్వికల్పానందస్వామి

SRI VIDYA BHARATHI
BOOK CENTRE
Prop. A. SUBRAHMANYA SHASTRY
SRINGERI 577 139
KARNATAKA

శ్రీ రామకృష్ణ మఠము

మైలాపూరు :: మద్రాసు-4

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri
Published by
The President
Sri Ramakrishna Math
Mylapore, Chennai-4

Rs 80-00

© Sri Ramakrishna Math, Chennai
All rights reserved

XVIII-2M 3C-1-2003
ISBN 81-7823-028-3

Printed in India at
Sri Ramakrishna Math Printing Press
Mylapore, Chennai-4
Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఓమ్

నివేదన

సారథ్యమర్జునస్యాదౌ కుర్వన్గీతామృతం దదౌ,
లోకత్రయోపకారాయ తస్మై కృష్ణాత్మనే నమః.

శ్రీమద్భగవద్గీత వేదకాననమును సారభామోదిత మొనర్చు సిద్ధాంత - కుసుమముల సంగ్రథితమైన వనమాల; రసప్లుతమై, ఛందోమాధుర్యమున నపూర్వమై దీపిల్లు ఆధ్యాత్మిక-కావ్యగానము. ఏతత్తుల్యమగు గ్రంథము విశ్వసాహిత్యమున మృగ్యము. ఆచంద్రతారార్కము అమ్లానమై కాలచక్రధరుని గళసీమ, నీ మాలా-మంత్రము అలంకరించియే యుండగలదు. ప్రస్థానత్రయాంతర్గతమగు స్మృతి ప్రస్థానమగుటచే, భారతీయుల కిది పరమపూజ్యమును, ప్రమాణమును అగుచున్నది. బృందావనమునందలి వేణుగానము కేవలము గోపికలకే ఆహ్వానసంకేతము; కాని గీతానాదము అమృతమయస్వరముల జగద్వాసుల నందఱిని సర్వస్వమును త్యజించి, భగవచ్చరణపద్మముల నాశ్రయింపుడని ఉద్బోధించుచున్నది. సాధకావస్థను, సిద్ధస్థితిని గీత లత్యంతవిశదముగ నభివర్ణించుచున్నవి. కనుక, మర్త్యసీమల నతిక్రమించి భూమాసంప్రసాదము నందగోరువారల కిది అత్యంత ముపాదేయము. ఈ నవానువాదమునుగూర్చి సౌభాగ్యమును బడసి నేనును నా లేఖినియును ధన్యులమైతిమి.

ఇందు నవీనభాష్యప్రవచనాడంబరము లేదు. మూల శ్లోకము, ప్రతిపదార్థము, ధారాళమగు అనువాదము, శ్రీధరీయటీకానువాదము, అనువాదమును విశద మొనర్చు పాద

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

టీకలు (Foot-Notes), సానువాదగీతాపాఠక్రమ - మాహాత్మ్యములు, టీకాతాత్పర్యయుతమగు గీతాధ్యానము, వేదాంతసూత్రవిషయకములగు గీతావాక్యముల సూచిక, శ్రుతిమూలములగు గీతాశ్లోకనిర్దేశము. తదితర శాస్త్రవాక్య నిర్దేశము, విస్తృతమగు విషయసూచిక, దర్శనశాస్త్రాంశములను విశదీకరించు 'గీతాతత్త్వ'మను భూమిక, సంగ్రహ శబ్దానుక్రమణికలు ప్రదత్తములైనవి. పండితులకును సాధకులకును మాత్రమే కాక, కాలేజీ హైస్కూలు తరగతులలో చదువుకొను విద్యార్థిబృందమునకుగూడ ఉపయోగకరమగునట్లు యథాసాధ్యము ప్రయత్న మొనర్చితిమి.

ప్రస్తుతము మనకు లభించెడి భాష్యటీకావ్యాఖ్యానములలో శ్రీశంకరాచార్యులవారి గీతాభాష్యమే ప్రాచీనతమము. ప్రతిపదార్థము ప్రాయికముగ శాంకరభాష్యానుసారము కూర్పబడినది. క్రమానువాదమునొసగుచు తృతీయబంధని [ ] యందు, సాధకశిరోమణియును శ్రీమద్భాగవత విష్ణుపురాణ టీకాకారుడును అగు శ్రీధరస్వామివారి సుబోధినీ - వ్యాఖ్యాంశములు చేర్పబడినవి. శ్లోకభావమును హృదయంగమ మొనర్చుకొనుట కిది విశేషముగ తోడ్పడగలదు. ప్రత్యేకాధ్యాయారంభమునను, శేషమునను ఆయా అధ్యాయముల సంగ్రహార్థమును సూచించు శ్లోకములు అనువాదసహితముగ చేర్పబడినవి; ఇవియును శ్రీధరకృతములే. అన్యులగు ఆచార్యుల వ్యాఖ్యానము గ్రహింపబడినతావుల వారి నామములు ఉల్లిఖితములైనవి.

Sri Vidyabharathi Book Centre, Sringeri
గీతాశ్లోకములు బహుళముగ పరస్పరము అర్థసా

CC-O. In Public Domain. Digitized by eGangotri

దృశ్యముతో నొప్పుచున్నవి. దీనిని ప్రదర్శింప సమభావాత్మకములగు శ్లోకములసంఖ్య తాత్పర్యముతోబాటుగనో, లేక పాదటీకయందో పేర్కొనబడినది. గీతాతత్త్వమును హృత్కర్ణరసాయన మొనర్చుకొనగోరిన: గీతలకు జన్మభూమికలనదగు ఉపనిషత్తులకును గీతలకును గల సంబంధమును దిఙ్మాత్రముగనైన గ్రహింపవలెను. ఇట్లే, గీతాప్రామాణ్యము నంగీకరించు వేదాంతసూత్రములనుగూడ నరయవలెను. ఏతత్సంబంధమును సూచించునిమిత్తము ఉపనిషద్వాక్యములును వేదాంతసూత్రములునుగూడ చేర్పబడినవి. తుల్యార్థకములగు తదితరశాస్త్రవాక్యములుగూడ పేర్కొనబడినవి. గ్రంథవిస్తరభీతిచే సర్వత్ర మూలమును తాత్పర్యములను ఒసగజాలకపోయితిమి. అయినను, ఈ సాదృశ్యమును గమనింప పాఠకులదృష్టి నాకర్షించుచున్నారము. ఈ పరిశీలన గీతార్థమును విస్పష్టమొనర్పగలదు.

మూలమునందలి ఊహ్యాంశములు అన్వయమధ్యమున తృతీయకుండలి [ ] యందు వ్రాయబడినవి. సుబోధకముగ నుండుటకుగాను, కొన్నిపట్ల, అన్వయమునందలి సంస్కృతశబ్దముయొక్క విభక్త్యర్థమును పరివర్తితమొనర్చి, ప్రథమకుండలి ( ) యందలి అన్వయార్థమును వరుసగ చదివిన సంపూర్ణవాక్యమగునట్లొనర్చితిమి. శైలీసౌష్ఠవముపై దృష్టినుంపక, అనువాదము యథాసంభవముగ సరళమును, మూలానుగతమును అగునట్లొనర్పబడినది.—సంస్కృతము తెలియనివారికిది మూలమును యథాతథముగ గ్రహింప తోడ్పడగలదు. అనువాదమును సువ్యక్తమొనర్చుటకుగాను,

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శాస్త్రగ్రంథములనుండి పెక్కు విషయములను సంగ్రహించి పాదటీకయందు చేర్చితిమి. మూలమును, అన్వయమును, పాదటీకను చదువనివారు, కేవలము అనువాదమును చదివి నను గీతార్థమును తెలియగలరని ఆశింతుము.

పారాయణ మొనర్చువారి వీలునకుగాను, పెద్ద పెద్ద అక్షరములలో, మూలము ఒకవరుసలో ముద్రింపబడినది. గీతల శ్లోకసంఖ్య, ఎవరెన్ని శ్లోకముల నుడివినదియు, వేఱుగ తెల్పబడినది. ఛందో విషయములుగూడ నిరూపింపబడినవి. ముఖ్యములగు పాఠాంతరములు చూపబడినవి.

అత్యంతవిస్తృతమును సంగ్రహమును గాని మధ్య పంథనవలంబించి, గీతాంగములగు ప్రధానదర్శన - తత్త్వములను సూచింప ప్రయత్నించితిమి. ఇక ఈ గీతాసంస్కరణము వలన ఏ ఒక్కరికైనను యథార్థోపకృతి చేకూరిన, మా శ్రమ సఫలమని తలతుము.

పరిశేషవక్తవ్యము : ముద్రితములైన సంస్కృత భాష్యటీకావ్యాఖ్యానము లన్నియును ఈ సంస్కరణమును కూర్ప మిక్కుటముగ తోడ్పడినవి. మాచే వంగభాషయందు వెలువరింపబడిన గీతాగ్రంథమునే, ముఖ్యముగ, ఈ ఆంధ్రసంస్కరణ మనుసరించుచున్నది.

'యథేమాం వాచం కల్యాణీమావదాని జనేభ్యః,
బ్రహ్మ రాజన్యాభ్యాం శూద్రాయ చార్యాయ చ స్వాయచారణాయ.'

శ్రీరామకృష్ణమఠము　　ఇట్లు,
మైలాపూరు, చెన్నపురి　　అనువాదకుడు
1-1-44

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీమద్ రామకృష్ణానందస్వామివారి
కరకమలముల నీ గీతాగ్రంథ మర్పితము

స్వామీ,

నీ వానాడు శ్రీరామకృష్ణుని చిత్రమును, వరాహ నగర జీర్ణప్రాసాదమున నుంచి పూజాదికము నారంభించియుండనిచో, నేడు జగత్తున శ్రీరామకృష్ణ మఠములు వెలసెడివి కావు.

శ్రీగురుదేవునిచే ప్రజ్వలితమైన త్యాగహోమానల మున నీ ప్రాణములనే పూర్ణాహుతి నొనర్చితివి. తత్ఫలితముగ నేడు దక్షిణభారతమున శ్రీరామకృష్ణ మఠములు వెలసి, సంసారాధ్వశ్రమార్తులకు ఉపవన ములవలె విశ్రాంతిస్థానము లగుచున్నవి. సంఘ కేంద్రములు బహువిధముల నర - నారాయణసేవ నొనర్చుచున్నవి.

నీకు నమోవాకములు!

ఈ గ్రంథకుసుమమును వాత్సల్యముతో గ్రహించి నీ యాశీర్వాదములను మాపై అభివర్షింపుము. నీ అడుగుజాడల నడవగల్గు శక్తిని మా కనుగ్రహింపుము—ఇదియే ప్రార్థన.

—అనువాదకుడు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అభిప్రాయములు

దర్శనములను ఉపనిషత్తులను పొందుపఱచుచు విశేషవివరణములను ఇస్తూన్న యీ ముద్రణము కడుసుందరమై విశేషార్థమందరమై యున్నది.

—ఆంధ్రపత్రిక

ఆమూలాగ్రముగా ఒక నూతన ఫక్కికలో నడచినది.

—భారతి

...విద్యార్థులకు ఉపయుక్తమే—సందేహములేదు.

—కృష్ణాపత్రిక

ధారాళమైన యీ అనువాదం స్వతంత్రమైన రచనవలెనే అతి చురుకుగా నడుస్తూ, పాఠకుని, తరువాతి శ్లోకానువాదం, తరువాతి శ్లోకానువాదం అంటూ వేగిరపరుస్తుంది.

—ప్రజాబంధు

రచన గ్రాంథికమే అయినప్పటికిని, ఇంతటి ధారాశుద్ధితో తెలుగు గద్యను రచియింపగల వ్యక్తులు నేడు చాలా అరుదు.

—ప్రజామిత్ర

అనువాదశైలి మృదుమధురమై, పండిత పామర రంజకమై, సర్వార్థసాధకములగు గీతామహోపదేశములను బాలబాలికలకుగూడ సుగ్రాహ్యములుగ నొనర్చుచున్నది.

—ఆంధ్రప్రభ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గీతాసర్వస్వమనదగు దీనిని ఆంధ్రులెల్లరు పఠించి జీవితవికాసమును బొందుదురుగాక!

—భక్తిప్రబోధిని

పూర్వసంచితాభిప్రాయముక్తులై గీతను గీతనిమిత్తమే పఠింపగోరువారికీ సంస్కరణము తోడ్పడగలదు.

—హిందూ

గీతార్థమును చక్కగ తెలియజెప్పుటకై ఆంధ్రమున ముద్రితమైన ఈ గ్రంథము విశేషముగ ప్రయత్నించుచున్నది.

—తిరుపతి ఓరియంటల్ జర్నల్

గీతమీద పూర్వులు వ్రాసినవన్నియు క్రోడీకరించి కూర్చిన ఈ టిప్పణి పరమోపకారమనుట స్వభావోక్తి.

—శతావధాని చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి

దీని పాదటీకలన్నియు నమృతబిందువులు.

—శతావధాని వేలూరి శివరామశాస్త్రి

ఈ గ్రంథమునకు సంతరింపఁబడిన పీఠిక శిరోరత్నముగనున్నది.

—కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ

గీతార్థసారము నెఱుఁగఁగోరువారికి లాభకారి.

—వేటూరి ప్రభాకరశాస్త్రి

గీతాచార్య సందేశమును లోకమున కందజేయుటకు ఈ రచన సమర్థము.

—జమ్మలమడక మాధవరామశర్మ

మూలమును సంస్కృతభాష్యములను చక్కగ గ్రహించి వ్రాసియున్నారు. ఇట్టి యనువాదములు చాలా దుర్లభము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

—శ్రీ చిద్ఘనానందేంద్ర సరస్వతీస్వామి

CC-O. In Public Domain. Digitized by eGangotri

విషయసూచిక

		పుట.
ఉదాహృత గ్రంథసూచి	...	౧౮
గీతాతత్త్వము	...	౨౦
వేదాంతసూత్రవిషయములగు గీతావాక్యములు	...	౪౮
శ్రుతిమూలములగు గీతావాక్యములు	...	౪౮
ఛందోనిరూపణము	...	౫౧
శ్లోకసంఖ్యా నిరూపణము	...	౫౨
గీతాపాఠవిధి (అనువాదసహితము)	...	౫౩
గీతాధ్యానము (టీకాతాత్పర్యసహితము)	...	౫౬

(క్రింద చూపబడిన సంఖ్యలు శ్లోకసంఖ్యను దెల్పును.)

౧. విషాదయోగము (పు. ౧-౨౩)

ధృతరాష్ట్రుని ప్రశ్న ౧; సంజయుడొనర్చిన కురుపాండవ సైన్యవర్ణన ౨-౧౧; రెండుపక్షములవారి రణవాద్యములు ౧౨-౨౦; అర్జునుని సైన్యదర్శనము ౨౧-౨౭; అర్జున-విషాదము ౨౮-౩౬; కులక్షయవర్ణసంకరములవలన కలుగు పాపము, దాని పరిణామము ౩౭-౪౫; అర్జునుని ధనుర్బాణత్యాగము ౪౬.

౨. సాంఖ్యయోగము (పు. ౨౪-౬౬)

శ్రీకృష్ణుడర్జునుని పరిహసించి, ఉత్సాహము నొసగుట ౧-౩; అర్జునుడు కర్తవ్యవిమూఢుడై, భగవంతునికడ ఉపదేశమును ప్రార్థించుట ౪-౧౦; ఆత్మ జన్మమృత్యురహితము, శరీరము వినశ్వరము, సుఖదుఃఖ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ములు అనిత్యములు ౧౧-౧౮; ఆత్మలక్షణనిర్వచనము ౧౯-౨౪; శోకనివారణోపాయము ౨౫-౩౦; క్షత్రియుని కర్తవ్యము ౩౧-౩౮; కర్మయోగపు శ్రేష్ఠత్వము ౩౯-౪౧; సకామకర్మమునందలి దోషములు ౪౨-౪౪; కర్మయోగలక్షణము-తత్ఫలము ౪౫-౫౩; స్థితప్రజ్ఞుని లక్షణము ౫౪-౬౧; విషయచింతలకు ఫలము ౬౨-౬౩; ఇంద్రియ సంయమము, శాంతిలాభోపాయము, బ్రాహ్మీస్థితి ౬౪-౭౨.

౩. కర్మయోగము (పు. ౬౭-౯౧)

అర్జునుని ప్రశ్న - జ్ఞానకర్మములలో నేది శ్రేష్ఠము? ౧-౨; శ్రీ భగవంతుని ప్రత్యుత్తరము - కర్మయోగావశ్యకత ౩-౮; యజ్ఞ తత్త్వము ౯-౧౬; ఆత్మజ్ఞానికి కర్మాభావము ౧౭-౧౮; నిష్కామ కర్మమును అజ్ఞాని అవశ్యమాచరించునది ౧౯-౨౦; లోకసంగ్రహ నిమిత్తము కర్మము ౨౧-౨౫; కర్మయోగమునందలి కౌశలము ౨౬-౩౨; మనుష్యుడు సంస్కారాధీనుడు ౩౩-౩౪; స్వధర్మమే శ్రేష్ఠమనుట ౩౫; అర్జునుని ప్రశ్న - జీవుని పాపాచరణమునకు కారణమేమి? ౩౬; భగవంతుని ప్రత్యుత్తరము - కామక్రోధములే సకలపాపములకును మూలములు ౩౭-౩౯; కామమునుండి విడివడుటకు ఉపాయము ౪౦-౪౩.

౪. జ్ఞానయోగము (పు. ౯౨-౧౧౫)

కర్మయోగము ప్రాచీనము ౧-౩; అవతార-తత్త్వము ౪-౧౦; కోర్కెల ననుసరించి ఫలము ౧౧-౧౨; చాతుర్వర్ణ్యము ౧౩; కర్మయోగరహస్యము-సిద్ధి ౧౪-౨౩; వివిధయజ్ఞముల వర్ణనము ౨౪-౩౨; జ్ఞానయజ్ఞము శ్రేష్ఠము ౩౩; జ్ఞానసాధన-తత్ఫలము ౩౪-౩౯; సంశయ నాశము ౪౦-౪౨.

౫. సన్న్యాసయోగము (పు. ౧౧౬-౧౩౨)

కర్మయోగ సన్న్యాసయోగముల తారతమ్యము ౧; రెండును గూడ మోక్షప్రదములే ౨; కర్మయోగియే (గౌణ) సన్న్యాసి ౩; కర్మయోగమనినను సన్న్యాసయోగమనినను ఒక్కటియే ౪-౫; కర్మయోగి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

లక్షణములు ౬-౧౨; సన్న్యాసము ౧౩; స్వభావమే కర్త, ఈశ్వరుడు నిర్లిప్తుడు ౧౪-౧౫; జ్ఞానము ప్రకాశస్వభావకము ౧౬; జ్ఞాని లక్షణములు ౧౭-౨౨; కామక్రోధవేగమును సహించుటయే సుఖోపాయము ౨౩; బ్రహ్మనిర్వాణము ౨౪-౨౬; మనస్సంయమము, శాంతి ౨౭-౨౯.

౬. ధ్యానయోగము (పు. ౧౩౩-౧౫౮)

ఫలత్యాగియే (గౌణ) సన్న్యాసి యనబడును ౧-౨; కర్మయోగ సాధనయును సిద్ధియును ౩-౪; ఆత్మయే ఆత్మనుద్ధరించునదియును, శత్రుత్వమును వహించునదియునుగూడ ౫-౬; యోగసిద్ధి లక్షణము : సమబుద్ధి ౭-౯; యోగాభ్యాసనియమము - స్థాన, ఆసన, ఆహార, నిద్రాదులు ౧౦-౧౮; ధ్యానము, సమాధియును ౧౯-౨౮; యోగసిద్ధి ఫలము—సమదర్శనము, దుఃఖనివృత్తి, సుఖము—౨౯-౩౨; మనఃసంయమోపాయములు - అభ్యాసవైరాగ్యములు ౩౩-౩౬; యోగభ్రష్టుని పుణ్యలోకప్రాప్తి, జన్మాంతరసిద్ధి ౩౭-౪౫; భగవద్భక్తుడే శ్రేష్ఠయోగి ౪౬-౪౭.

౭. జ్ఞానవిజ్ఞానయోగము (పు. ౧౫౯-౧౭౭)

శాస్త్రజ్ఞానము, అనుభవజ్ఞానము ౧-౨; సాధకుడును తత్త్వజ్ఞుడును దుర్లభులు ౩; ఈశ్వరుని పరాపరప్రకృతులు, జగదుత్పత్తి ౪-౭; ఏయే వస్తువుల ఈశ్వరసత్త విశేషముగ ప్రకాశించుచున్నది ౮-౧౧; జగత్తు త్రిగుణాత్మికము ౧౨-౧౩; భగవత్-శరణాగతియే గుణమయియగు మాయనుండి వెలువడుట కుపాయము ౧౪-౧౫; చతుర్విధభక్తులు - అందు జ్ఞానియే శ్రేష్ఠుడు ౧౬-౧౯; అన్యదేవతోపాసనాఫలము అనిత్యము - అదియును ఈశ్వరప్రదత్తమే ౨౦-౨౨; ఈశ్వరోపాసనాఫలము ఈశ్వరలాభమే ౨౩; మోహకారణము ౨౪-౨౭; భక్తివలన మోహమును, జరామరణములును తొలగును; ఈశ్వరానుభూతి లభించును ౨౮-౩౦.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

౮. అక్షరబ్రహ్మయోగము (పు. ౧౭౮-౧౯౭)

బ్రహ్మాధ్యాత్మాధిదైవముల వ్యాఖ్య ౧-౫; మరణసమయమునందలి ఈశ్వరచింతనము ముక్తిని, తదితరచింత తదితరములను బొందించును ౬-౭; నిరంతరములగు స్మరణమననములే శ్రేష్ఠసాధనములు ౮-౯; మరణకాలీన ఓంకారధ్యానవిధి - పునర్జన్మ నివృత్తి ౧౦-౧౫; బ్రహ్మలోకముకూడ అనిత్యమే ౧౬; బ్రహ్మకు దివారాత్రములు : సృష్టి ప్రళయములు ౧౭-౧౯; పరమాత్మయే పరమగతి ౨౦-౨౧; దేవయాన పితృయానములు - మొదటిది మోక్షమును, రెండవది పునర్జన్మమును ఒసగును ౨౨-౨౭.

౯. రాజయోగము (పు. ౧౯౮-౨౧౯)

ఇది సుఖసాధ్యమగు శ్రేష్ఠయోగము ౧-౨; శ్రద్ధారహితుడు అనధికారి; భగవంతుని యోగైశ్వర్యము ౪-౬; సృష్టిసంహారకార్యముల గూడ ఈశ్వరుడు నిర్లిప్తుడు ౭-౧౦; అవతారవిశ్వాసము కలుగుట కష్టము ౧౧; భక్తుల ప్రకృతి దైవి, ఇతరులది ఆసురి ౧౨-౧౩; సర్వ్యమును సర్వత్రయును ఈశ్వరుడే ౧౪-౧౯; యజ్ఞాదుల ఫలము లనిత్యములు ౨౦-౨౧; ఆశ్రితులగు భక్తుల యోగక్షేమములను భగవంతుడే వహించును ౨౨; అన్యదేవతాపూజ అజ్ఞానపూర్వకమగు ఈశ్వరారాధనము ౨౩-౨౫; భగవంతుడు భక్తుల భక్తి - అర్ఘ్యమును పరిగ్రహించును ౨౬-౨౯; భక్తివలననే మహాపాపులుకూడ ముక్తినందుదురు ౩౦-౩౪.

౧౦. విభూతియోగము (పు. ౨౨౦-౨౪౩)

ఈశ్వరుని అనాదిస్వరూపజ్ఞానము ముక్తిదాయకము ౧-౩; భగవంతుని విభూతియును, యోగమును ౪-౬; భక్తివలన అజ్ఞానము తొలగి, జ్ఞానము కలుగును ౮-౧౧; విభూతులను, యోగమును విన నర్జును డుత్సహించుట ౧౨-౧౮; భగవద్విభూతి సంక్షేపవర్ణనము ౧౯-౪౦; విశ్వమంతయును ఈశ్వరుని ఏకాంశమున ఆవృతము ౪౧-౪౨.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

౧౧. విశ్వరూపదర్శనయోగము (పు. ౨౪౪-౨౭౭)

విశ్వరూపదర్శనార్థము అర్జునుని ప్రార్థన ౧-౪; అర్జునుడు దివ్యచక్షువులను బడయుట ౫-౮; సంజయకృత విశ్వరూపవర్ణనము ౯-౧౪; విశ్వరూపదర్శనము ౧౫-౩౧; భగవంతుడే సంహారకర్తయగు కాలుడు ౩౨; నిమిత్తమాత్రముగనుండి యుద్ధమొనర్ప అర్జునున కుపదేశించుట ౩౩-౩౪; అర్జున - స్తవము, చతుర్భుజస్వరూపదర్శనప్రార్థనము ౩౫-౪౬; సౌమ్యరూపగ్రహణము - విశ్వరూపదర్శన మత్యంతదుర్లభము ౪౭-౫౩; అనన్యమగు భక్తియే ఏతద్దర్శనోపాయము - భక్తిపథమున భగవత్ప్రాప్తి ౫౪-౫౫.

౧౨. భక్తియోగము (పు. ౨౭౮-౨౮౯)

అర్జునుని ప్రశ్న - సగుణనిర్గుణోపాసనలలో నేది శ్రేష్ఠము ౧; భగవంతుని ప్రత్యుత్తరము - సగుణోపాసనయే శ్రేష్ఠము, దేహాభిమానికి నిర్గుణోపాసన అసాధ్యము ౨-౮; భక్తియును, నిష్కామకర్మమును ౯-౧౨; భక్తుని లక్షణములు ౧౩-౨౦.

౧౩. క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగము (పు. ౨౯౦-౩౧౫)

క్షేత్రక్షేత్రజ్ఞవర్ణనము ౧-౬; జ్ఞానసాధనములు ౭-౧౧; బ్రహ్మజ్ఞానలక్షణము ౧౨-౧౭; భక్తివలననే ఇది లభించును ౧౮: ప్రకృతిపురుషవివేకము, దీనివలన పునర్జన్మము తొలగును ౧౯-౨౩; ఆత్మజ్ఞానోపాయములగు విభిన్నమార్గములు ౨౪-౨౫; క్షేత్రక్షేత్రజ్ఞ సంయోగమువలననే సృష్టి ౨౬; సమదర్శనమే పరాగతి ౨౭-౨౮; ప్రకృతికర్తృత్వము : పురుషనిర్లిప్తత - ప్రకృతి పురుషవివేకమువలననే ముక్తి ౨౯-౩౪.

౧౪. గుణత్రయవిభాగయోగము (పు. ౩౧౬-౩౩౩)

సృష్టితత్త్వము ౧-౪; సత్త్వరజస్తమోగుణములు బంధించురీతి, వానిలక్షణములు ౫-౧౩; గుణములు వృద్ధినందు కలుగు ఫలమును గతి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యును ౧౪-౧౮; గుణాతీతుడు ముక్తుడు ౧౯-౨౦, గుణాతీతుని లక్షణము ౨౧-౨౫; భక్తివలన గుణముల నతిక్రమించుట - బ్రహ్మజ్ఞానలాభము ౨౬-౨౭.

౧౫. పురుషోత్తమయోగము (పు. ౩౩౪-౩౫౦)

సంసారవృక్షవర్ణనము ౧-౨; వైరాగ్యాస్త్రమున దీనిని ఛేదింప. లభించు అవ్యయపదము, దాని వర్ణనము ౩-౬; జీవుని స్వరూపము, పునర్జన్మ రహస్యము ౭-౮; మరణానంతరము సూక్ష్మశరీర ముండును ౯-౧౧; పరమేశ్వరుని సర్వవ్యాపిత్వము ౧౨-౧౪; క్షరాక్షర పురుషోత్తమ తత్త్వములు ౧౬-౧౯; గుహ్యతమమగు శాస్త్రము ౨౦.

౧౬. దైవాసురసంపద్విభాగయోగము (పు. ౩౫౧-౩౬౪)

దైవాసుర సంపద్వర్ణనము ౧-౪; దైవాసుర ప్రకృతులు ౫-౬; ఆసుర స్వభావ విశదవర్ణన, ఆసుర ప్రకృతుల అధోగతి ౭-౨౦; నరక-ద్వారములు-కామక్రోధలోభములు, వీనిని త్యజించుటవలననే శ్రేయోలాభము ౨౧-౨౨; శాస్త్రవిధి నతిక్రమించిన గలుగు దోషము, శాస్త్రమే ప్రమాణము, శాస్త్రవిధి పాలనీయము ౨౩-౨౪.

౧౭. శ్రద్ధాత్రయవిభాగయోగము (పు. ౩౬౫-౩౭౯)

శ్రద్ధాత్రయము ౧-౪; ఆసురతపస్సు ౫-౬; గుణభేదముననుసరించి ఆహారము ౭-౧౦; త్రివిధయజ్ఞములు ౧౧-౧౩; త్రికరణముల తపస్సు ౧౪-౧౬; గుణభేదము ననుసరించి ఈ తపస్సు మూడువిధములు ౧౭-౧౯; త్రివిధదానములు ౨౦-౨౨; యజ్ఞదానాదికర్మముల నుచ్చరింపదగు ఓం తత్సత్ ౨౩-౨౭; శ్రద్ధారహితు డాచరించు యజ్ఞ దాన తపములు నిష్ఫలములు ౨౮.

౧౮. మోక్షసన్న్యాసయోగము (పు. ౩౮౦-౪౨౮)

సన్న్యాసత్యాగముల వ్యాఖ్య ౧-౨; యజ్ఞ దాన తపములు త్యాజ్యములు కావు, కర్తవ్యములు ౩-౬; త్రివిధత్యాగములు ౭-౧౦;

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కర్మఫలత్యాగమే త్యాగము ౧౦-౧౨; కర్మానుబంధమగు కారణపంచకము ౧౩-౧౫; అహంకారబుద్ధి లేకుండిన బంధము లేదు ౧౬-౧౭; కర్మప్రేరణ - కర్మసంగ్రహము ౧౮-౧౯; త్రివిధజ్ఞానములు ౨౦-౨౨; త్రివిధకర్మములు ౨౩-౨౫; త్రివిధకర్తలు ౨౬-౨౭; త్రివిధబుద్ధులు ౨౮-౩౨; ధృతిత్రైవిధ్యము ౩౩-౩౫; త్రివిధసుఖములు ౩౬-౩౯; త్రిగుణముక్తమగునది జగత్తున లేదు ౪౦; చాతుర్వర్ణ్యము ౪౧-౪౪; అనాసక్తితో స్వధర్మమును పాలించిన నైష్కర్మ్యసిద్ధి ౪౫-౪౯; బ్రహ్మజ్ఞాననిష్ఠ ౫౦-౫౮; మనుష్యుడు స్వభావాధీనుడు ౫౯-౬౧; ఈశ్వరుడు సకలహృదయాధిష్ఠితుడు ౬౧; శరణాగతి - పాపముక్తి ౬౨-౬౬; గీతాజ్ఞానాధికారి ౬౭; ఫలశ్రుతి ౬౮-౭౧; అర్జునుని సందేహనివృత్తి ౭౨-౭౩; సంజయుడు గీతలను వినిన విధము - ఆనందము ౭౪-౭౮.

పుట

గీతామాహాత్మ్యము ... ౪౨౯

వర్ణానుక్రమణిక ... ౪౩౫

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఉదాహృతగ్రంథసూచి

(సాంకేతిక వివరణ సహితము)

అత్రి.—అత్రిస్మృతిః
అశ్వ.—అశ్వమేధ పర్వ
ఆది.—ఆది పర్వ
ఈశ. ఉ.—ఈశోపనిషత్
ఐ. బ్రా.—ఐతరేయ బ్రాహ్మణమ్
ఋక్. సం.—ఋగ్వేద సంహితా
కఠ. ఉ.—కఠోపనిషత్
కర్ణ.—కర్ణ పర్వ
కుమార.—కుమార సంభవమ్
గీ.—శ్రీమద్భగవద్గీతా
గౌ. కా.—గౌడపాద కారికా
గౌ. ధ.—గౌతమ ధర్మసూత్రమ్
ఛాం. ఉ.—ఛాందోగ్యోపనిషత్
తై. ఆ.—తైత్తిరీయ-ఆరణ్యకమ్
తై. ఉ.—తైత్తిరీయోపనిషత్
తై. బ్రా.—తైత్తిరీయ బ్రాహ్మణమ్
తై. సం.—తైత్తిరీయ సంహితా
ధర్మ.—ధర్మ వైభవ ఖండమ్
దేవీ.—దేవీసప్తశతి
నాగర.—నాగర ఖండమ్
నారద.—నారద స్మృతిః
నై. సి.—నైష్కర్మ్య సిద్ధిః
ప్ర. గీ.—ప్రపన్నగీతా
బృహ. ఉ.—బృహదారణ్యకోపనిషత్
బృహ. ఉ. మ.—బృహదారణ్యకోపనిషత్, మధ్యందినపాఠః
బృహ. పు.—బృహద్ధర్మపురాణమ్
బ్రబిం. ఉ.—బ్రహ్మబిందూపనిషత్
భ. ర. సిం.—భక్తిరసామృతసింధుః
భా.—శ్రీమద్భాగవతమ్
భార.—మహాభారతమ్
మను.—మను స్మృతిః
మై. ఉ.—మైత్రాయిణీ—ఉపనిషత్
ముం. ఉ.—ముండకోపనిషత్
మత్స్య.—మత్స్య పురాణమ్
మహా. నా.—మహానారాయణోపనిషత్
యో. వా.—యోగవాసిష్ఠమ్
యో. సూ.—యోగసూత్రమ్
రామా.—రామాయణమ్
రఘు.—రఘువంశమ్
వన.—వన పర్వ
వాయు.—వాయు పురాణమ్
విరాట.—విరాట పర్వ
వి. పు.—విష్ణు పురాణమ్
వే. సూ.—వేదాంత సూత్రమ్
వై. సూ.—వైశేషిక సూత్రమ్

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శాంతి.—శాంతిపర్వ
శివ. పు.—శివపురాణమ్
శ్వే.ఉ.—శ్వేతాశ్వతరోపనిషత్
సన.—సనత్సుజాతీయమ్
సామ. సం.—సామవేద సంహితా
సాం. కా.—సాంఖ్య కారికా
స్కాం. పు.—స్కాంద పురాణమ్
హరి.—హరివంశమ్
హరి. వి.—హరిభక్తి విలాసమ్
ఇమిటేషన్ ఆఫ్ క్రైస్టు
కూర్మ పురాణమ్
దృగ్దృశ్యవివేకః
ధర్మపదమ్
బార్హస్పత్య సూత్రమ్
బోధసారః
భక్తి రసాయనమ్
భారతి (తెలుగు మాసపత్రిక)
భాష్యోత్కర్ష దీపికా
వ్యాస స్మృతిః
శివసంహితా
శుద్ధితత్త్వమ్

ఉదాహృత గ్రంథకర్తలు

శ్రీశంకరులు
శ్రీరామానుజులు
శ్రీమధ్వాచార్యులు
శ్రీధరస్వామి
శ్రీమధుసూదనసరస్వతి
శ్రీబ్రహ్మానందగిరి
శ్రీరఘునందనుడు
మేధాతిథి
శ్రీరామకృష్ణ-వివేకానందులు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గీతాతత్త్వము

అనుభవజ్ఞానరహితమగు శాస్త్రపఠనము శుకపికాలాప తుల్యము. శాస్త్రము పఠితలకు వస్తువిషయమగు పరోక్షజ్ఞానమును, సాధనావిధానమును ప్రసాదించుచున్నది. నిర్దిష్ట విధానము ననుసరించి, శాస్త్రజ్ఞానమును అనుభవ వేద్య మొనర్చుకొననివాడు 'వట్టిపోయిన ఆవును మేపునట్టి వా' డని భగవద్వచనము.[౧] కనుక, ఈవిషయమునే దృష్టి యందుంచుకొని, పాండిత్య లోభమును త్యజించి, శాస్త్ర విషయమును మనన మొనరింపనగును. ఇట్లనుటవలన 'ధర్మ రాజ్యము'నుండి యుక్తితర్కములు బహిష్కృతములని తలపరాదు. ఆప్తవాక్యము, సదాచారము, యుక్తి— ఈ మూడింటికిని ఐకమత్యము ఘటిల్లిన సిద్ధాంతమే ధర్మ సిద్ధాంతమని మహాభారతకారుడనుచున్నాడు. శాస్త్రాను కూలమగు తర్కము శాస్త్రవిషయములను గ్రహింప, సహాయమగునని శ్రీ శంకరుల అభిప్రాయముకూడ.

ఏ గోపీమోహనుడు బృందావనమునందలి గోపికలకు ప్రేమభక్తిని ప్రబోధించి, వారి మనో-నదములను సమాధి-సాగరమున నామరూపములను వీడి ఏకీకృతములగున

---

౧ శబ్దబ్రహ్మణి నిష్ణాతో న నిష్ణాయాత్పరే యది,
శ్రమస్తస్య శ్రమఫలో హ్యధేనుమివ రక్షతః — భా. ౧౧-౧౧-౧౮.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ట్లొనర్చెనో,౧ ఏ జ్ఞానగురుడు ఉద్ధవునకు సర్వత్యాగోపదేశ మొనర్చెనో, ఆ పార్థసారథియే అర్జునుని కర్తవ్యకర్మానుష్ఠాన-నిష్ఠునిగ నొనర్చెను.

గీతలు ఏల ఉపదేశింపబడినవి?

గీతోపదేశానంతరము శ్రీ భగవానుడు అర్జునుని అడిగిన ప్రశ్న: 'కచ్చిదజ్ఞాన - సమ్మోహః ప్రణష్టస్తే?' నీ అజ్ఞాన-సమ్మోహము తొలగినదా? అని. ఈ ప్రశ్నవలననే, ఏఉద్దేశ్యముతో గీతోపదేశము ఆరంభింపబడినదో, తేటతెల్లమగుచున్నది. అజ్ఞాన-సమ్మోహమును అనగా అవివేకమును నిరాకరించుటే శ్రీకృష్ణుని అభిప్రాయము. శ్రోత పల్కిన ప్రత్యుత్తరముగూడ ఈ విషయమునే దృఢపఱచుచున్నది. అర్జునుని ప్రత్యుత్తరము: 'నష్టః మోహః'— నా మోహము తొలగినది. ఏతత్ఫలముగ 'స్మృతిర్లబ్ధ్వా'— నా కాత్మవిషయమగు స్మృతి లభించినది. వాస్తవమునకీ ఆత్మవిస్మృతియే సర్వానర్థములకు మూలమై, శోకమోహములకు హేతువగుచున్నది.

అర్జునుని యుద్ధప్రవణునిగ నొనర్చునిమిత్తము గీతోపదేశము ఉపక్రమింపబడలేదు. అర్జునుడు యుద్ధమొనర్చుటకే

---

౧ 'తేష్వనిర్విణ్ణచిత్తానాం కర్మయోగస్తు కామినామ్'
'న నిర్విణ్ణః నాతిసక్తః భక్తియోగః అస్యసిద్ధిదః'
'నిర్విణ్ణానాం జ్ఞానయోగః న్యాసినామిహ కర్మసు'.

కర్మములయం దాసక్తిగలవారికి కర్మయోగమును, అంతగ ఆసక్తియును వైరాగ్యమును లేనివారలకు భక్తియోగమును, వైరాగ్యయుక్తులకు జ్ఞానయోగమును సిద్ధప్రదములు. —భా. ౧౧. ౨౦. ౭, ౮.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కదా రణభూమికి వచ్చియున్నాడు. శోకమోహాకులితుడై కర్తవ్యభ్రష్టుడు కానున్న సందర్భమున, కర్తవ్యనిష్ఠను భగవంతుడు ఉపదేశించెను. ఏలయన, కర్మము నైష్కర్మ్యాంగము. కర్మనియతుడగువానికి నైష్కర్మ్యము స్వయముగనే సిద్ధించును. 'యోగయుక్తః మునిః బ్రహ్మ న చిరేణాధిగచ్ఛతి'. సామాన్యాధికారులకు నైష్కర్మ్యమును అవలంబించుట కష్టకరమగుటవలన 'న కర్మణామనారంభాన్నైష్కర్మ్యం పురుషోశ్నుతే' అని చెప్పబడినది. మఱియొక విశేష మేమన: 'జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినాం...ద్వివిధా నిష్ఠా'. అర్జునుడు రాజ్యము నపేక్షించు క్షత్రియుడు; యుద్ధనియుక్తుడు. ఈ పరిస్థితులలో కర్మోపదేశమే సముచితము. ధర్మశాస్త్రముకూడ 'సంగ్రామే ష్వనివర్తిత్వం ప్రజానాంచైవ పాలనం' అని క్షత్రియుని కర్తవ్యమును ఘోషించుచున్నది. అర్జునుని నిమిత్తమొనర్చుకొని సకామ-పురుషులకందఱకును వర్ణాశ్రమోచితమగు కర్మమును ఈశ్వరోపాసనాదృష్టితో నాచరింపదగునను విషయమును భగవంతు డుద్బోధించుచున్నాడు: 'స్వకర్మణాతమభ్యర్చ్యసిద్ధిం విందతి మానవః' పెక్కుయుక్తులతో ఈ సిద్ధాంతమునే గీతాగ్రంథము సమర్థించుచున్నది.[3]

నామ నిరుక్తి

ఈ గ్రంథము భగవంతునిచే గీతమైనందుచేత భగవద్గీతయనియు, సంసారమును భంగించున దగుటచేత

---

3 'తస్మాద్యుధ్యస్వ' ఇత్యనువాదమాత్రమ్, న విధిః.—శ్రీధరస్వామి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఉపనిషత్తనియు, బ్రహ్మప్రాపకమగుటచేత బ్రహ్మవిద్య యనియు, ఉపాయసూచకములగు యోగములను నిర్దేశించుచుండుటచేత యోగశాస్త్రమనియు పేర్కొనబడుచున్నది. ఈ శాస్త్రమునందలి పదునెన్మిది అధ్యాయములును మోక్షసౌధమునకు జేర్చు పదునెన్మిది సోపానములని గీతా-మాహాత్మ్యము. 'తత్త్వమసి' యను సామవేదీయ మహావాక్యమునే గీత విశదమొనర్చుచున్నదని ఆనందగిరి. ఈ యభిప్రాయమునే అద్వైతాచార్యులందఱును ప్రమాణముగ గ్రహించినారు. 'తత్' శబ్దమున కర్థము పరమాత్మ; 'త్వమ్' శబ్దము జీవవాచకము. 'అసి' శబ్దము ఐక్య-పరము. ఈ ఐక్యము చిరసిద్ధము. సాధనాసాధ్యము కాదు. సాధన కేవలము భేదదృష్టిని తొలగించుచున్నది. మొదటి ఆఱు అధ్యాయములును ఆత్మను (జీవుని) గుఱించి చెప్పుచున్నవి. తరువాతి ఆఱు అధ్యాయములు ఉపాస్యుడగు పరమాత్మను (ఈశ్వరుని) వర్ణించుచున్నవి. తుది అధ్యాయములలో ఐక్యజ్ఞానము మోక్షోపాయముగ నభివర్ణింపబడినది. ఈ అధ్యాయములు కర్మషట్కము, భక్తి (ఉపాసనా) షట్కము, జ్ఞానషట్కము అనికూడ పేర్కొనబడును.

అధ్యాయార్థ సంగ్రహము

ప్రథమాధ్యాయము, అర్జునవిషాదము, సంసారియును శోకమోహవ్యాకులితుడును అగు జీవాత్మను వర్ణించుచున్నది. ఈ శోకము దేహాత్మవివేకము లేకపోవుటచేత సంభవించినది. కనుక, ద్వితీయాధ్యాయమున దేహాత్మవివేక-

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

విజ్ఞానము ప్రదర్శింపబడినది. దేహమున నుత్పత్తివినాశము లున్నవి, కాని ఆత్మకు లేవు. కాని, ఈ ఆత్మవిషయమగు జ్ఞానము, దుర్లభము, చిత్తశుద్ధి లేకుండిన చేకూరదు. చిత్త-శుద్ధినిమిత్తము కర్మయోగము నాశ్రయింపవలెను. ఈ కర్మము అవశ్యకర్తవ్యమనియే తృతీయాధ్యాయము నిరూపించుచున్నది. చతుర్థాధ్యాయమున బ్రహ్మనిష్ఠ కనుకూలములగు ద్వివిధనిష్ఠలు—కర్మజ్ఞానములు—అధికారిభేదము ననుసరించి యే రీతిగ ప్రయుజ్యములగునది నిరూపింపబడినది. పంచమాధ్యాయమున అశుద్ధచిత్తునకు కర్మాచరణమును, తత్ఫలత్యాగమును ఉపకారకములనియు, శుద్ధచిత్తునకు సన్న్యాసము గ్రాహ్యమనియు తెల్పబడినవి. ఈ సన్న్యాసమున దృఢత్వము నందజేయుటకుగాను షష్ఠాధ్యాయమున ధ్యానము విధింపబడినది. సప్తమాధ్యాయమున ధ్యేయవస్తువగు ఈశ్వరుని శక్తిద్వయము అభివర్ణింపబడి, తన్మాహాత్మ్యమున శ్రద్ధ ఉద్దీపింపజేయబడినది. అష్టమాధ్యాయము మార్గవర్ణన మొనర్చి, ధ్యాన-యోగబలమున శరీరము నెట్లు త్యజింపవలసినదియు తెల్పుచున్నది; ఇట్లు మరణసమయమున దేహమును త్యజించుశక్తి దీర్ఘకాలసాధనా సాపేక్షము. కనుక, నవమాధ్యాయమున భగవద్భజనయు భక్తిమహిమమును విశదీకరింపబడినవి. భజనధ్యానముల కనుకూలములగు ధ్యేయవస్తువులుగ భగవద్విభూతులు దశమాధ్యాయమున వర్ణింపబడినవి. ఏకాదశాధ్యాయమున విశ్వమంతయు భగవద్రూపముగ చెప్పబడినది. ద్వాదశాధ్యాయమున భక్తిలాభమున కనువగు ఉపాయములు నిర్దేశింపబడినవి. త్రయో

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

దశాధ్యాయము చతుర్వింశతిభేదములతో నొప్పారు జడ ప్రకృతిని, తదతిరిక్తుడగు చిత్పురుషుని (జీవుని) దెల్పుచున్నది. చతుర్దశాధ్యాయము ప్రకృతి గుణత్రయముగ పరిణామము నంది, జీవుని సంసారమున బంధించు రీతి నభివర్ణించుచున్నది. పంచదశాధ్యాయము జడప్రకృతి జీవులకంటె నుత్తముడగు పరమాత్మను ప్రదర్శించుచున్నది. షోడశ - సప్తదశములు బద్ధముముక్షుజీవుల ఆచారవ్యవహారములను, వారికుండు శ్రద్ధలను వర్ణించుచున్నవి. అష్టాదశాధ్యాయమున సమస్త గీతార్థము ఉపసంహారమొనర్పబడినది.

స్వోచితమగు వర్ణాశ్రమకర్మమున భగవదర్చన మొనర్చినయెడల సత్త్వశుద్ధిక్రమమున నైష్కర్మ్యము (పారమహంసచర్య)ను బొంది, పరభక్తిసంపన్నుడై మోక్షమును (జ్ఞానమును) బొందుననుటయే గీతాసారము. రెండు నుండి ఐదవ-అధ్యాయమువఱకుగల గ్రంథము కర్మజ్ఞానములనుగుఱించి విశదముగ ప్రసంగించుచున్నది. జ్ఞానము ఉపేయము, కర్మము ఉపాయము; (కర్మఫల) త్యాగము సన్న్యాసమున పరిపక్వతనందుచున్నది. షష్ఠాష్టమాధ్యాయములు చిత్తైకాగ్రతోపాయము నభివర్ణించుచున్నవి. సప్తమ-నవమాధ్యాయములు ఈశ్వరశక్తిని అసంగత్వగుణభూషితమయ్యు జగదుత్పత్తిస్థితిలయహేతువని నిరూపించుచున్నవి. దశమైకాదశద్వాదశములు భక్తిని ప్రశంసించుచున్నవి. దశమము విభూతిధ్యానమును, ఏకాదశము విశ్వరూపోపాసనమును, ద్వాదశము సాధనాంగములను దెలియజెప్పుచున్నవి. త్రయోదశ, చతుర్దశ, పంచదశాధ్యాయముల బ్రహ్మము

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నకును, జీవునకును, ప్రకృతికినిగల పరస్పరబంధము వివరింపబడినది. షోడశ-సప్తదశములు అధికారి నిర్ణాయకములు. అష్టాదశాధ్యాయము మోక్షోపాయమును ఉపదేశించుచున్నది.

కర్మయోగమన నేమి ?

గీత కర్మయోగమును, ప్రధానముగ, నుపదేశించుచున్నది. యోగమన ఉపాయము. కర్మ-యోగమనగా కర్మమను ఉపాయము నవలంబించి ఈశ్వరదర్శన మొనర్చుట. ఇక కర్మమన నేమియో గ్రహింపవలసియున్నది; ఈకర్మమున ప్రవర్తిల్లజేయున వెవ్వియోగూడ తెలిసికొనదగును. ప్రవృత్తియును, శాస్త్రమును కర్మాచరణమునకు ముఖ్యకారణములు. స్వాభావికములగు ఆహారనిద్రాదుల మనుష్యుని నియతుని జేయునిమిత్తము శాస్త్ర మనావశ్యకము. శాస్త్రవిధి లేకుండినను మనుష్యు డీ కర్మముల సహజముగనే ప్రవృత్తుడగును. అయినను, జీవవ్యవహారమును సంయమిత మొనర్చుటకుగాను శాస్త్రము భక్ష్యాభక్ష్యములను, వివాహమ్ము, బ్రహ్మచర్యము మున్నగు విషయములను విధితంత్ర మొనర్చుచున్నది. జీవునిప్రవృత్తిమార్గమునుండి నివృత్తిమార్గమునకు గొనిపోవుటయే శాస్త్రోద్దేశ్యము. మనుష్యుడు స్వాభావికముగ ఉపక్రమింపని కర్మములను ఆచరింపజేయుటకుగాను శాస్త్రము విశేషముగ ప్రయత్నించుచున్నది. పంచమహాయజ్ఞాదికములగు కర్మము లీ ప్రయత్నాంతర్గతములే. ఈ కర్మములు వైదికకర్మములు. మనుష్యుని శారీరక-సామా

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

జిక - పారమార్థిక శ్రేయము నభిలషించి శాస్త్రము వర్ణాశ్రమధర్మమును నిర్దేశించుచున్నది. గుణభేదము ననుసరించి బ్రాహ్మణ క్షత్రియ శూద్ర - విభాగమును, సంస్కార వైచిత్ర్యము ననుసరించి శమాది - కర్మవిభాగమును ఉపదిష్టములు. గీతలలో అష్టాదశాధ్యాయమున వర్ణింపబడిన కర్మశ్రేణికను జూచిన, ప్రవృత్త్యనుసారము ఉపలభ్యములగు కర్మములనే శాస్త్రము సంస్కరించినట్లు కనుగొనగలము. కనుక, ప్రవృత్తిగంధమున్నను కర్మమనిన శాస్త్రానుమోదితమగు కర్మమేయని గ్రహింపనగును. 'తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే' (గీ : ౧౬-౨౪) 'కర్మణో హ్యపి బోద్ధవ్యం' (గీ : ౪-౧౭) అను గీతావాక్యములుగూడ ఈ విషయమునే తెలియజేయుచున్నవి. వైధకర్మమున ప్రవర్తింపజేయుటకును, నిషిద్ధకర్మమునుండి నివర్తిల్లజేయుటకును శాస్త్రము ఫలశ్రుతినిగూడ నిర్వచించుచున్నది.

ఈ కర్మ మెట్లు ఈశ్వరలాభమునకు తోడ్పడునదియు చూతము. (౧) అహంకారరహితుడవై, (౨) ఫలాసక్తిని త్యజించి, (౩) ఈశ్వరార్పణబుద్ధితో కర్మము నాచరింపుమని భగవదాజ్ఞ. 'అధ్యాత్మచేతసా'—అను సూక్తి అంతర్యామి వలన ప్రేరితుడవై, అహంకారపరిత్యాగ పూర్వకముగ కర్మము నాచరింప నగునని తెల్పుచున్నది. ఇందు ఫలాభిసంధి యుండగూడదని 'సంగం త్యక్త్వా' అను నిర్దేశము సూచించుచున్నది. 'యత్కరోషి' — అను శ్లోకము నీవు ప్రవృత్తికిలోనై ఆచరించెడు కర్మములను, శాస్త్రోక్తములగు విధులననుసరించి ఆచరించెడి కర్మములను, తదితరములను,

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

నీవు తినుదానిని, వ్రేల్చుదానిని, ఇతరులకొసగు విషయములను, తపస్సునుగూడ భగవదర్పిత మొనర్చుమని తెల్పుచున్నది. ఇదియే కర్మయోగక్రమము. ఈ మూడును కర్మయోగాంగములు.

కర్త ఎవరు ? కర్మయోగి ఎవరు ?

'ఒకానొక కర్మము నాచరింప శ్రేయము లభింపగలదు' అనుజ్ఞానమును (జ్ఞానమ్) ఆకర్మమును (జ్ఞేయమ్) ఈ రెంటిని గ్రహించువాడును (పరిజ్ఞాతా) కర్మప్రవర్తకములు. ఈ మూడునుగూడ మనోవ్యాపారములే. కర్మాచరణమున కాధారభూత మగునదియును (కరణమ్), కర్మనిర్వహణమును (కర్మ), ఆ క్రియ నొనర్చువాడును (కర్తా) కర్మమునకు ఆశ్రయ మగుచున్నారు. ఈ మూడును శరీర వ్యాపారములు. కనుక, కర్మమంతయును మనశ్శరీర సంబంధమే యని తేలుచున్నది. ఆత్మ మనస్సునకును శరీరమునకునుగూడ అతీతమై వెలయుచున్నది, కర్మముతో ఆత్మకెట్టి సంబంధమును లేదు. అందువలననే 'ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః' (గీ : 3-౨౭) అని చెప్పబడినది. శరీరేంద్రియ మనఃప్రాణ బుద్ధ్యహంకారములు ప్రకృతి, ఇదియే కర్త. 'నైవ కించిత్కరోమీతి యుక్తో మన్యేత తత్త్వవిత్' (గీ : ౫-౮). ఈ విధమగు జ్ఞానము నాశ్రయించి కర్మమునాచరించినయెడల కర్తృత్వాభిమానము కలుగదు, అహంకార రాహిత్య-స్థితిని బొందవచ్చును. కర్మయోగి కర్మము నను్ష్ఠింపవలయునేకాని, కర్మఫలము

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నపేక్షింపరాదు. ఫలత్యాగమను సన్న్యాసము నాశ్రయించి కర్మము నాచరింపవలెను. (గీ : ౬-౧) మఱియొక విశేషము: 'సిద్ధ్యసిద్ధ్యోః సమః భూత్వా' (గీ : ౨-౪౮) కర్మ ఫలమగు చిత్తశుద్ధి లభించినను లభింపకపోయినను, కలతనందక సమత్వముననే సంప్రతిష్ఠితుడై యుండనగును. ఏలయన, 'సమత్వంయోగ ఉచ్యతే' (గీ : ౨-౪౮) ఇట్లు, నిరహంకార పూర్వకముగ, ఫలసన్న్యాసమొనర్చి, మానసిక - సమత్వము నవలంబించి, ఈశ్వరార్పణబుద్ధితో కర్మము నాచరించినయెడల ఈశ్వరుని బొందవచ్చును. 'స్వకర్మణా తమభ్యర్చ్యసిద్ధిం విందతి మానవః' (గీ : ౧౮-౪౬) (వర్క్ ఈస్ వర్షిప్) కనుక, జగద్రంగముననే నిలిచి సన్న్యాసి అనగా అనాసక్తుడును, జ్ఞాని అనగా నిరహంకారియును, యోగి అనగా నిర్వికారుడును, భక్తుడు అనగా ఈశ్వరార్పిత చిత్తుడును అగువాడే కర్మయోగి.

కర్మమార్గమునకు విరోధులిద్వరు. అజ్ఞులగు సోమరులును, సాంఖ్యాచార్యులును. మొదటితెగకు జెందినవారి నుద్దేశించి శ్రీభగవానుడు పల్కినది : ''మీరు మిథ్యాచారులు, మీరు కర్మేంద్రియములతో విషయములను గ్రహింపకుండినను మనస్సునుండి త్యజింపజాలకున్నారు, కనుక మీ కర్మత్యాగప్రయత్నము మిథ్య.'' (గీ : 3-౬). ఇక సాంఖ్యాచార్యుల ప్రధానయుక్తి, కర్మము పుణ్యజనకమైనట్లు పాపదాయకముకూడ — కనుక, త్యజింపనగును. (గీ : ౧౮-3) ఈ యుక్తిని భగవంతుడు కర్మమునందలి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

దోషాంశమును త్యజించి గుణాంశమునే స్వీకరింపవలసినదిగ నుడివి ఖండించినాడు. (గీ : ౧౮-౪౮) సాంఖ్యాచార్యుల ద్వితీయయుక్తి, కర్మము నాచరించినయెడల ఇష్టానిష్టమిశ్ర ఫలములలో[1] నొక్కటి యనివార్య మగును. స్వర్గమునో, నరకమునో లేక మనుష్యలోకమునో పొందవలసియుండును. ఇవి ముక్తికరములు కావు, బంధకారణములు. శ్రీభగవానుడు "అట్లు కాదు, కర్మము ఫలాసక్తితో నాచరించినయెడలనే బంధము; ఫలాసక్తి లేనియెడల కర్మము మోక్షప్రదమగును, కర్మాంగముల బ్రహ్మమునే అనుస్యూతముగ[2] దర్శించినయెడల బంధ మెన్నటికిని గలుగదు" అని నిరూపించినాడు.

ఇంకొక మాట : నీవు ముక్తపురుషుడవే యైనను, నీ కెట్టి కర్మప్రయోజనము[3] లేకుండినను, 'బహుజన హితాయ' లోకసంగ్రహార్థము కర్మము నాచరింపుము.[4] నీవే కర్మము నాచరింపకుండినయెడల, నినుజూచి అజ్ఞులు చెడిపోయెదరు.[5] కనుక, నీవు ముముక్షువవే యగుదువు కాక, లేక ముక్తపురుషుడవే యగుదువుగాక, కర్మమును త్యజింపకుము. ముముక్షువు సత్త్వశుద్ధి నిమిత్తమును, ముక్తుడు లోకశిక్షణము నిమిత్తమును కర్మము నాచరింపవలెను. ముముక్షువు ఈశ్వరారాధనార్థ మొనర్చు కర్మము

---

౧ అనిష్టమిష్టం మిశ్రం చ త్రివిధం కర్మణః ఫలమ్. (గీ. ౧౮-౧.)

౨ గీ. ౪-౨౪.

3 తస్య కార్యం న విద్యతే—గీ. 3-౧౭.

౪ లోకసంగ్రహమేవాపి సంపశ్యన్—3-౨౦.

Sri Vidyabharathi Book Centre, Sringeri

౫ ఉపహన్యామిమాః ప్రజాః—గీ. 3-౨౪.

CC-O. In Public Domain. Digitized by eGangotri

అకర్మత నందును.[1] ముక్తపురుషుని కర్మముగూడ సమగ్రముగ ప్రవిలీనత నందును.[2]

సృష్టి

త్రయోదశ సప్తదశములలో ప్రకృతినిగుఱించిన విశేష ప్రసంగము మనకు లభించుచున్నది. ఈ ప్రకృతి చతుర్వింశతి-తత్త్వాత్మకము. మహత్తత్త్వము, అహంకారము, పంచతన్మాత్రలు, పంచజ్ఞానేంద్రియములు, పంచకర్మేంద్రియములు, పంచమహాభూతములు, మనస్సునుగలిసి ప్రకృతి యనబడుచున్నవి. ఈ ప్రకృతి అవ్యక్తముగనుండు అవస్థయే మన ఊహకు అందెడి జగన్మూలము. ఈ మూలప్రకృతి త్రిగుణాత్మిక సత్త్వరజస్తమము లనబడు గుణత్రయము సామ్యావస్థయందుండుటయే అవ్యక్తావస్థ. ఈ సామ్యావస్థ విచ్యుతమైన యెడల ప్రకృతి వికృతి యగును. అనగా, సృష్టి ఆరంభింపబడును. సృష్ట్యారంభమున సత్త్వగుణము ప్రవృద్ధమైనప్పుడు జ్ఞానాత్మకమును సుఖాత్మకమును అగు మహత్తత్త్వము (బుద్ధి) ఉత్పన్నమగుచున్నది. పిదప రజస్తమోగుణములు వివృద్ధములైనప్పుడు అభిమానాత్మకమగు అహంకారము ఉత్పన్నమగును. అహంకారమునుండి పంచతన్మాత్రలు కలుగుచున్నవి. కేవలము 'అదియే అగునది' తన్మాత్ర. ఈ తన్మాత్రలు ఐదు. అవి పృథ్వ్యాకాశానిలానలసలిలములు. ఆకాశ తన్మాత్ర కేవల మాకాశమయముగనే యుండును. ఇట్లే తదితరతన్మాత్రలును.

---

౧ కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కించిత్కరోతి సః —గీ. ౪-౨౦.
౨ సమగ్రం ప్రవిలీయతే. —గీ. ౪-౨౩.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అహంకారమునందలి సాత్త్వికాంశము ప్రవృద్ధమై, ఏకాదశేంద్రియములను కలిగించుచున్నది. జ్ఞానేంద్రియ పంచకము, కర్మేంద్రియ పంచకము, మనస్సు అనునవి ఏకాదశేంద్రియములు. సూక్ష్మశరీరము (లింగశరీరము) సప్తదశావయవాత్మకము. ఏకాదశేంద్రియములును, బుద్ధియును, పంచప్రాణములు గలిసి సప్తదశావయవములు. ప్రాణాపానవ్యానోదానసమానములనునవి పంచప్రాణములు. మనస్సునకును బుద్ధికిని గలిసి అంతఃకరణమని వ్యవహారము. కరణమన ఇంద్రియము. జ్ఞానేంద్రియములు బాహ్య-కరణములు. (బహిరింద్రియములు) మనోబుద్ధులు, అంతఃకరణములు (అంతరింద్రియములు).

పంచతన్మాత్రలనుండి స్థూలవిషయము లుత్పన్నములైనవి. ఇవియే ఆకాశాదులగు పంచభూతములు. పంచతన్మాత్రలు పంచీకృతములైనయెడల పంచభూతసృష్టి. ఏ భూతము కల్పింపబడుచున్నదో ఆ భూతాంశము సగపాలును, మిగల సూక్ష్మతన్మాత్రలైదింటియొక్కయు అష్టమాంశములను కలిపినయెడల పంచీకృతస్థూలమహాభూతములు సృష్టింపబడుచున్నవి. కనుక పృథివ్యాదులయందు కేవల మాయాభూతములే కాక, తదితరముల అంశములుకూడ నున్నవి. అయినను, దేని అంశ మెక్కుడుగనుండునో, ఆ పేరిట వ్యవహారము.° తన్మాత్రలు ఇంద్రియగోచరములు కావు. పంచీకృతమైనపిదప, భూతసంజ్ఞను బొంది ఇంద్రియగోచరములగుచున్నవి. ఈ స్థూలవిషయములనుండి చతుర్దశభువనా

Sri Vidyabharathi Book Centre, Sringeri

° వైశేష్యాత్తు తద్వాదస్తద్వాదః. — వే. సూ. ౨-౪-౨౨

CC-O. In Public Domain. Digitized by eGangotri

త్మకమైన బ్రహ్మాండమును, జరాయుజాండజస్వేదజోద్భిజ్జాత్మకములగు చతుర్విధస్థూలశరీరములును, ఏత - చ్ఛరీర భోగోపయుక్తములగు అన్నపానాదులును సృష్టింపబడుచున్నవి.

కర్మ నిర్వాహకములు

ఇచ్ఛ, సుఖము, దుఃఖము, చేతన, ధైర్యము మొదలగున వన్నియును ప్రకృతి (మనస్సు) ధర్మములు : ఆత్మ ధర్మములుకావు. జగత్తునందలి యావద్వ్యవహారములను ప్రకృతియే నిర్వహించుచున్నది. వీనికి ఆత్మతో నెట్టి సంబంధమును లేదు.[1] అష్టాదశాధ్యాయమున కర్మమునకు ఐదు విషయములు కారణములుగ నిరుక్తము లైనవి.[2] అధిష్ఠానము అనగా శరీరమును, కర్తయనగా చిజ్జడగ్రంథి యగు అహంకారమును, కరణము అనగా ద్వాదశేంద్రియములును, చేష్ట యనగా పంచప్రాణములును, దైవము అనగా ఇంద్రియానుగ్రాహకములగు దేవతలును గలిసిన, కర్మము నిర్వహింపబడుచున్నది.

శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణములను జ్ఞానేంద్రియ పంచకము శబ్దస్పర్శరూపరసగంధములను గ్రహించుచున్నది. వాక్పాణిపాదపాయూపస్థలను కర్మేంద్రియపంచకము కథన గ్రహణ గమన త్యాగానందములను నిర్వహించుచున్నది. ప్రాణాపానవ్యానోదాన సమానములను వాయుపంచకము

౧ గీ. ౫-౮; ౩-౨౭.

౨ గీ. ౧౮-౧౩. ౧౪.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బహిర్గమ నాధోగమ నాకుంచన సమీకరణోర్ధ్వోన్నయనములను కర్మముల నొనర్చుచున్నది. అంతఃకరణము మనోబుద్ధ్యహంకార చిత్తములుగ విభక్తమై సంకల్పవికల్పములను, నిశ్చయమును, అభిమానమును అనుసంధానము జేయుచున్నది.

ఆయా ఇంద్రియములను అధిష్ఠానదేవతలు కర్మోన్ముఖ మొనర్చుచున్నారు. దిగ్వాయ్వర్క-వరుణాశ్వినీదేవతలు జ్ఞానేంద్రియప్రేరకులు. అగ్నీంద్రోపేంద్రయమప్రజాపతులు కర్మేంద్రియప్రేరకులు. మనోబుద్ధ్యహంకార చిత్తములకు చంద్రబ్రహ్మశంకరవిష్ణుదేవతలు నియంతలు. దేవతాప్రేరితములైన ఇంద్రియములే విషయభోగ మొనర్చుచున్నవి.

గుణత్రయాభివ్యక్తియే సుఖదుఃఖమోహములకు గారణము. జ్ఞానమును సుఖమును సత్త్వగుణకార్యములు. రజోగుణము ప్రవృత్త్యాదులకు హేతుభూతము. తమోగుణము వివేకభ్రంశాదులకు.[1] ఇట్టిరీతిగ కర్మమంతయును ప్రకృత్యంతర్గతమే యగుచున్నది.[2] ఈ సృష్టిక్రమమున ప్రకృతియును ఆత్మయును, జడమును అజడమును జోడింపబడుచున్నవి. జడకార్యము దేహాదిరూపముల పరిణతి.[3] ఆత్మ (జీవాత్మ) కార్యము భోక్తృత్వము.[4]

---

౧ గీ: ౧౪-౯. ౨ గీ: ౧౭-౧౫.

౩ కార్య-కారణ-కర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే.—గీ. ౧౩-౨౦.

Sri Vidyabharathi Book Centre, Sringeri

౪ పురుషః సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే.—గీ. ౧౩-౨౦.

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆత్మ స్వరూపము

ఈ జగత్తున కొందఱకు జడముకాక ఇతరమేమియును స్ఫురింపదు. వారికి శరీర మొక్కటియే నిక్కము. శరీర నాశముతో సమస్తమును సరి. ఆత్మయను వస్తువే లేదు. ఇంద్రియచరితార్థతయే పరమావధి — ఇట్టి అభిప్రాయములతో సంతుష్టినందువారు దేహాత్మవాదులనియు, లోకాయతకులనియు, చార్వాకులనియు పేర్కొనబడుచున్నారు.[1] దేహాతిరిక్తమగు ఆత్మ యొకటి యున్నదనియు, దానికి కర్తృత్వభోక్తృత్వములును, కర్మాచరణమును, సుఖదుఃఖభోగములును కలవనియు విశ్వసించువారు న్యాయవైశేషికులు.[2] కర్తృత్వము శరీర (ప్రకృతి) స్థితమేమైనను, ఆత్మ నిష్క్రియమైనను సుఖదుఃఖముల భోక్తయని తలచువారు సాంఖ్యపాతంజలులు. కర్తృత్వము, భోక్తృత్వము — ఈ రెండును శరీరమునకేగాని ఆత్మకుగావు. ఆత్మ నిష్క్రియము, సుఖదుఃఖాతీతము, ద్రష్ట, నిర్వికారియునని నిరూపించువారు వేదాంతులు. గీతకూడ ఈ విషయమునే సమర్థించుచున్నది.[3]

ఆత్మబహుత్వము : ఏకత్వము

చార్వాకులు ఆత్మవస్తువునే స్వీకరింపరని తెలిసియుంటిమి. న్యాయవైశేషికులు కర్తయును భోక్తయును అగు ఆత్మను, సాంఖ్యపాతంజలులు కేవలము భోక్తయగు

---

[1] గీ: ౧౬-౮, ౯.　　[2] గీ: ౧౩-౬.

[3] న కరోతి న లిప్యతే. ౧౩-౩౧.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆత్మను, వేదాంతులు నిర్గుణమగు ఆత్మను గ్రహించుచున్నారని పర్యవసానము. ఇక ఆత్మ ఏకమా, అనేకమా యను విషయమున మతభేదమున్నది. వేదాంతమత మొక్కటియే ఏకాత్మవాది. తదితరులు నానాత్మవాదులు. 'ఆత్మ బహుత్వము లేనియెడల ఒకనికి సుఖమో, దుఃఖమో సంభవించిన, తదితరులందఱికినిగూడ అవి అనుభవములోనికి రావలసియుండును; అట్లు జరుగుచుండుట లేదు. — కనుక ఆత్మనానాత్వము గ్రాహ్యము'. ఇదియే నానాత్వవాదుల ముఖ్యయుక్తి. కాని, వాస్తవమునకు సుఖదుఃఖాదులు ఆత్మధర్మములు కావు. మనోధర్మములు. మఱియును శ్రుతిలభ్యమగు అనంతత్వమను విశేషణముకూడ ఏకాత్మవాదమునే దృఢమొనర్చుచున్నది. అనంతమైనది ఒక్కటియే ఉండును. రెండవది ఉండిన, మొదటిదాని అనంతత్వము బాధితమగును. ఈ ఆత్మయే పరమాత్మ.౧

ఇక గీతాచార్యుడుగూడ ఆత్మ, దేహేంద్రియాతిరిక్తమనియు, ఉత్పత్తివినాశరహితమనియు, వికారరహితమనియు, కర్తృత్వభోక్తృత్వరహితమనియు, ద్రష్టయనియు, పరమాత్మయనియు వేదాంతసిద్ధాంతమునే ప్రగీత మొనర్చియున్నాడు.

ఆత్మ కర్తృత్వభోక్తృత్వరహితమే యైనచో, లోకమున మనకు కర్మాచరణఫలభోగముల ప్రతీతి యేల కలుగుచున్నది? అనిన: తాదాత్మ్యాధ్యాసయే ఇందులకు గార

---

౧ గీ: ౧౩-౨౨.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ణము.౧ అధ్యాసయనగా ఆరోపము, మిథ్యాప్రత్యయము. (ఇంద్రియములు, మనస్సు అను) ప్రకృతికి ధర్మములగు కర్తృత్వమును, సుఖదుఃఖములును ఆత్మయం దారోపితము లగుచున్నవి. వాస్తవమునకు ప్రకృతిగుణములే కర్తృత్వమునకు కారణములు; సుఖదుఃఖాదుల ననుభవించునది మనస్సు. వీని సంపర్కము కలిగినతోడనే జీవుడు కర్తృత్వభోక్తృత్వభ్రాంతియందు చిక్కుకొనుచున్నాడు.౨ యథార్థమునకు ఆత్మ అవికార్యము.౩ అవివేకమే ఈ తాదాత్మ్యాధ్యాసకు మూలము. అవివేకముచేతనే అసంగమును, ఉదాసీనమును అగు ఆత్మ సంసారియై అహంకారవశమున (అనగా బుద్ధితోగూడి) కర్తృత్వాభిమానమునంది సుఖదుఃఖములను అనుభవించుచున్నది. ప్రకృతినుండి ఆత్మను వివేకింపగల వ్యక్తి ఆత్మను ద్రష్టగను సాక్షిగను గ్రహింపగలడు.౪

బ్రహ్మము

ఈ ఆత్మయే బ్రహ్మము. నిరతిశయమగునది బ్రహ్మము. ఉపనిషత్తు లీబ్రహ్మమును ద్వివిధముల వర్ణించుచున్నవి. అవియే స్వరూపతటస్థలక్షణములు. 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' (తై. ఉ. ౨. ౧) అనునది స్వరూపలక్షణము. సత్యజ్ఞానానంతస్వరూపమగునది బ్రహ్మము. అనగా, మిథ్యాత్వ

౧ క్షేత్రక్షేత్రజ్ఞసంయోగాత్తద్విద్ధి భరతర్షభ—గీ: ౧౩-౨౬.
౨ గీ: ౧౮-౧౫.
౩ 'పురుషః ప్రకృతిస్థోఽపి భుంక్తే ప్రకృతిజాన్గుణాన్'
౪ గీ: ౧౮-౨౯.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

జడత్వపరిచ్ఛిన్నత్వములు బ్రహ్మమునకు లేవు. జన్మక్షేమ భంగములకు బ్రహ్మము కారణము — 'యతో వా ఇమాని భూతాని జాయంతే' (తై. ఉ. ౩. ౧) మున్నగు వాక్యములు బ్రహ్మతాటస్థ్య ప్రతిపాదకములు.

గీతలలో త్రయోదశాధ్యాయమున బ్రహ్మవిచార మున్నది. బ్రహ్మము అనాది, అనగా అసృష్టము. అదియే అన్నిటికిని ఆది (మూలము) అగు నిరతిశయవస్తువు. అది ప్రమాణవిషయము కాదు, నిషేధవిషయమును కాదు. 'న సత్తన్నాసదుచ్యతే'.[౧] అది అచింత్యశక్తివలన సర్వాత్మకము. సర్వత్ర దాని పాణిపాదములు. అది సమస్తమును వ్యాపించి వెలయుచున్నది. సృష్టికాలమున జీవసృష్టి యొనర్చి, స్థితికాలమున పోషించి, ప్రళయసమయమున గ్రసించుచున్నది. అది భూతములన్నిటికి లోపలను వెలుపలనుగూడ వెలయుచున్నది.[౨]

ఈశ్వరుడే సృష్టికర్త

సాంఖ్యమతమున ప్రకృతియే విశ్వరచయిత్రి. ప్రకృతికి స్వయముగఁగల్గు పరిణామఫలమే ఈ జగత్తు. జీవసాన్నిధ్యమున ప్రకృతియందీ పరిణామము ఘటిల్లుచున్నది. గీతలలో ఈ ప్రకృతి-పురుషసంయోగము ఈశ్వరేచ్ఛ లేకుండిన కలుగజాలదని చెప్పబడినది. ప్రకృతియందు ఈశ్వరుడు సృష్టిబీజముల నుంచుచున్నాడు.[౩] ఈశ్వరుని

౧ గీ : ౧౩-౧౨.
Sri Vidyabharathi Book Centre, Sringeri

౨ గీ : ౧౩-౧౩. ౧౬; ౯-౧౦. ౩ గీ : ౧౪-౩.

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఈక్షణ (సంకల్పము) చేతనే ప్రకృతి చరాచరమగు విశ్వ మును ప్రసవించుచున్నది. ఈశ్వరాధ్యక్షత వలననే ప్రకృతి సృష్టినొనర్చుచున్నది. ఈశ్వరు డాకాశమువలె నిర్వికారి; యోగమాయావైభవమున సృష్టిస్థితిప్రళయములు సాధితము లగుచున్నవి.[౧]

ఇట్లు ఈశ్వరుడు సృష్ట్యాదికము నొనర్చుచున్నను ఆప్తకాముడగుటవలన నిరహంకారి.[౨] ఎట్టి ప్రయాసయును లేకుండగనే, లీలామాత్రముగ, ఉచ్ఛ్వాసనిశ్వాసకార్యము వలె, ఈసృష్టి నిర్వాహము. సృష్టియందు ఉత్తమాధమాది భేదములుండినను ఈశ్వరునకెట్టి వైషమ్యమును లేదు.[౩] జీవకర్మానుసారమే ఈ సృష్టివైచిత్ర్య మేర్పడుచున్నది. ఈశ్వరునకు ప్రియాప్రియులు లేరు. కాని, ఆయనను సేవించువారు ఆయననే పొందెదరు. ఇది భక్తిమహిమ.[౪] ఈశ్వరుని కరుణావృష్టి అంతటను సమముగనే యున్నది. ఇందు తడియనివారిదే తప్పు.

ఈశ్వరుడే అధియజ్ఞము; కర్మఫలదాత.[౫] జీవుడు కర్మాధికారి. ఈశ్వరుడు ఫలదాన మొనర్చును. ఆయన కల్పతరువు, ఎవ డేది కోరిన దానిని పొందును. ఆయన ఆర్తుని ఆర్తిని హరించును, ప్రార్థించువాని ప్రార్థనను పూరించును. ముముక్షువులకు జ్ఞాన మొసగును.[౬] ఆయన అంత

౧ పశ్య మే యోగ మైశ్వరమ్.

౨ న మే కర్మాణి లింపంతి న మే కర్మఫలే స్పృహా.

౩ గీ: ౯-౨౯; ౪ గీ: ౯-౨౯.

౫ గీ: ౮-౪; ౬ గీ: ౭-౧౬.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ర్యామియై[1] నిఖిలహృదయముల వెలయుచు నియమన మొనర్చును. ఆయన జడాతీతు డగుటచేత ఆత్మ. జీవ-నియంతయగుటచేత పరమశబ్దవాచ్యుడు. జడవర్గమునకు అనగా ప్రకృతికినిగూడ అతీతు డగుటచేతను, చేతనవర్గము కంటె ఉత్తముడగుటచేతను పురుషోత్తముడు.[2] సంసారబుద్ధి సంపూర్ణముగ తొలగిన, ఆబ్రహ్మస్తంబపర్యంతము అన్నిటను అంతటను పరమాత్మయే వెలయుచున్నాడను జ్ఞానము లభించును.[3]

సృష్టికర్తృత్వము : దర్శన సిద్ధాంతములు

సాంఖ్యమతమున ప్రకృతియే జగత్కారణముగ గ్రహింపబడుచున్నదని పైన దెల్పియుంటిమి. ఇక, తార్కిక మతములు (న్యాయవైశేషికములు) ప్రకృతిని ఉపాదాన కారణముగను, ఈశ్వరుని నిమిత్తకారణముగను పేర్కొనును. పృథివి, జలము, తేజము, వాయువు—అను చతుర్విధ పరమాణువు లున్నవి. ఇవి నిత్యములు. పరమాణు సంయోగమున ద్వ్యణుకమును, ద్వ్యణుకసంయోగమున జగత్తును ప్రభవించుచున్నవి. పరమాణువులు జగదుపాదాన కారణములు, మృత్తిక ఘటమునకు వలె. కుంభకారుడు మృత్తికా సంయోగమున ఘటనిర్మాణ మొనరించునట్లు, ఈశ్వరుడీపరమాణు సంయోగమున జగత్తును సృష్టించుటచేత, నిమిత్త కారణము. ఈ విధముగ తార్కికులు ఈశ్వరుని పరమాణువులను జగత్తునకు కారణములని అంగీకరించుచున్నారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

[1] గీ : ౧౮-౬౧; [2] గీ : ౧౫-౧౮; [3] గీ : ౧౫-౧౯.

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఈశ్వరుడు జగత్తునకు నిమిత్తోపాదానములు రెండును గూడ అని వేదాంతుల నిర్వచనము. ఆయన సంకల్పము చేతనే ఈసృష్టి. 'నేను పెక్కులుగ అగుదును' అని ఆయన తలచినతోడనే ఈ బ్రహ్మాండభాండము ప్రస్ఫురితమైనది. ఆయననుండియే ఉపాదానము. ఆయన ఆలోచనయే సృష్టి. ఇట్లు బ్రహ్మమొక్కటియే నిమిత్తోపాదానములు రెండును.

ద్వైతాద్వైత విశిష్టాద్వైతములు

సాంఖ్యతార్కికాచార్యులు ద్వైతులు. వారు జీవ బహుత్వమును అంగీకరించుచు, ఈ జీవగణము పరమాత్మ (ఈశ్వరు)నుండి వేఱనియు జగత్తు సత్యమనియు నుడువు చున్నారు.

విశిష్టాద్వైతియగు శ్రీరామానుజుడు సర్వజ్ఞత్వాది గుణశోభితమును, నిఖిలకల్యాణగుణ నిలయమును అగు బ్రహ్మపదార్థమును ప్రతిపాదించుచు, జీవులను బ్రహ్మాంశములు గను, తదధీనులుగను చెప్పుచున్నాడు. జగత్తు బ్రహ్మ పరిణామ మగుటచేత, సత్యము. జీవుడును జగత్తును బ్రహ్మము నుండి భిన్నులయ్యును భిన్నులుకారు. బ్రహ్మము ఏకమును అనేకమునుగూడ. వృక్షము వృక్షరూపమున ఏకమయ్యు శాఖాభేదము ననుసరించి బహుత్వమును వరించుచున్నట్లు, బ్రహ్మరూపమున ఏకత్వమును జగద్రూపమున నానాత్వ మును బ్రహ్మమున సిద్ధించుచున్నవి. బ్రహ్మము శరీరియైనను శరీరగతదోషములు అనగా నానాత్వ - పరిణామదోషములు లేవు. బ్రహ్మమునకు ఏకత్వమును అవికారిత్వమును

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నష్టములు కావు. లౌకికదృష్టాంతములతో బ్రహ్మమును బోల్ప జనదు. అచింత్యశక్తిచేత బ్రహ్మము ప్రపంచాకారమున పరిణతి నందినను, ప్రపంచాతీతము.

అద్వైతమతము నానాత్వము నేవిధముగను అంగీకరింపదు. భేదాభేదములు పరస్పరవిరుద్ధములు. బ్రహ్మము నిర్విశేషము. స్వగత, సజాతీయ, విజాతీయ భేదరహితము. 'ఏకమేవాద్వితీయమ్' అను శ్రుతి ఈ భేదమునే నిరాకరించుచున్నది. ఆత్మ పరమాత్మల కెట్టి భేదమును లేదు. ప్రతీయమానమగు భేదము ఔపాధికమును, కల్పితమును. జగత్తు దృష్టిగోచర మగుచుండుటచే, ఆకాశకుసుమమువలె అలీకము కాదు; ఆత్మవలె సత్పదార్థమును గాదు. నామరూపాత్మకమగు జగత్తు, ఘటాదులవలె, వికారపదార్థము. దీని స్వరూపనిర్ణయము దుస్సాధ్యము. జగత్తు ఇట్లు సత్తును అసత్తును గాకపోవుటచేత అనిర్వచనీయము, మిథ్య. ఇంద్రజాలికుడు అజ్ఞాతమగు ఒకానొక శక్తిచేత చూపెడి ఇంద్రజాలము అసత్తు అగునట్లు, మాయాశక్తిచేత తోచెడి ఈ జగదింద్రజాలముకూడ అసత్తే. బ్రహ్మమే ఈ జగత్తునకు మూలము. కనుక, బ్రహ్మము సత్యము, జగత్తు మిథ్య అని అద్వైతు లనుచున్నారు.

త్రిమత సమన్వయము

వాస్తవమునకు ద్వైతాద్వైతవిశిష్టాద్వైతములు తార్కికవాదవిషయములుగగాక ఉపాసనాప్రకారములుగ పరిగ్రహింపబడదగిన వని శ్రీరామకృష్ణ – వివేకానందులు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఘోషించియున్నారు. అభేదదృష్టి (ఏకత్వేన), భేదదృష్టి (పృథక్త్వేన), ద్వైతదృష్టి (బహుధా) — అను త్రివిధోపాసనలు గీతలలోకూడ పేర్కొనబడినవి. అత్యంతము దేహాభిమాన వశులగువారలకు ద్వైతదృష్టియును, (దాస్యభావము) ఒకించుక చిత్తనైర్మల్యము నందినవారలకు భేదదృష్టియును (అంశభావన) చిత్తపరిపక్వత నందినవారలకు అభేదదృష్టియును౧ (ఏకత్వభావన) సుకరములు. శ్రీరామకృష్ణపరమహంస ఒక్కొక్కప్పుడు జగన్మాతను, తన్నామె యనుగుబిడ్డగ భావించి పూజించుచుండెడివాడు. అత్యంతాశ్చర్యమయమగు తదీయమూర్తి నేత్రపర్వమైనప్పుడు 'జగదంబా!' యనుచు ఆనందాశ్రువులను విసర్జించుచుండువాడు (ద్వైతభావన). ఒక్కొక్కప్పుడు ఈశ్వరుడే జీవజగత్తులైనట్లు స్పష్టముగ చూచుచుండెడివాడు (విశిష్టాద్వైతభావన). అప్పుడాయన 'ఇదంతయును భగవంతుడే యైనట్లుగ చూచుచున్నాను' అని పల్కెడువాడు. అన్యసమయముల చైతన్యజ్యోతి యొక్కటియే ప్రకాశింపగ, మనోబుద్ధులును నామరూపములును లయమయ్యెడివి. అప్పుడు ఆయన సచ్చిదానందస్వరూపమగు

---

౧ (అ) 'దేహబుద్ధ్యాస్మి దాసస్తే జీవబుద్ధ్యా త్వదంశకః, ఆత్మబుద్ధ్యా త్వమేవాహం ఇతి మే నిశ్చితా మతిః.'

(ఆ) 'దాసస్తేఽహం దేహదృష్ట్యాస్మి శంభో జాతస్తేఽంశో జీవదృష్ట్యా 'త్రిదృష్టే!', సర్వస్యాత్మన్! ఆత్మదృష్ట్యా త్వమేవేత్యేవం ధీర్మే నిశ్చితా సర్వశాస్త్రైః'.

(ఇ) 'దాసస్తేహం దేహబుద్ధ్యావిశిష్టః అంశత్వం తే జీవదృష్ట్యా ప్రభో మే, నష్టే మోహేఆత్మసంస్థో యదాహం పశ్యామ్యేకం త్వాం త్వహం వా. ప్రసిద్ధమ్.'

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పరమాత్మతో నైక్యము నందెడువాడు (అద్వైతభావన). ఈ స్థితిని గుఱించి నోటితో నేమియు పల్కుటకు ఆయనకు సాధ్యము కాకుండెడిది. 'అన్నియును ఉచ్ఛిష్టములైనవి, బ్రహ్మ మొక్కటియే ఉచ్ఛిష్టము కాలేదు' అని చెప్పుచుండెడివాడు.

ఈ విషయములను పరీక్షించినయెడల త్రిమతములును సత్యములే యనియును, అవి పరస్పర-విసంవాదములు కాక, ప్రత్యుత పరస్పరసహకారములే యగుచున్న వనియును, అధికారి-తారతమ్యము ననుసరించి ఆయా భావములను గ్రహించి ఈశ్వరోపాసన నొనర్పదగుననియు తెలియనగును. ఇట్లే, కర్మ-జ్ఞాన-భక్తి-యోగముల విషయమునుగూడ గ్రహింపవలసి యున్నారము. శ్రీభగవానుడు కర్మమెట్లు శ్రేయోభూతమగునదియు గీతలలో నిరూపించి యున్నాడు. శ్రీ శంకరాచార్యులవారుకూడ, ఈ విషయమును అంగీకరించియే యున్నారు. ఇక 'శుద్ధభక్తియును, శుద్ధజ్ఞానమును వాస్తవమున నొక్కటియే' యని శ్రీరామకృష్ణ పరమహంస పరిష్కృతముగ నుడివియున్నాడు. ఈ జ్ఞానభక్తులను కైవసమొనర్చుకొనుటయే విధేయము. త్రివిధదృష్టులలో ఏ దృష్టి నవలంబించినను ఇవి లభింపగలవు.

స్థితి ప్రళయములు

సృష్టినిగుఱించి ఒకించుక తెల్పియేయున్నారము. ఇక ప్రళయము నిత్యనైమిత్తిక, ప్రాకృతాత్యంతికములని చతుర్విధము[illegible] సుషుప్తి నిత్యప్రళయము. చతుర్యుగ

Sri Vidyatharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సహస్రపరిమితమగు కాలము (చతుర్ముఖ) బ్రహ్మ కొక దినమగును.[౧] దివావసానమున సంభవించు ప్రళయము నైమిత్తిక-ప్రళయము. మఱల, బ్రహ్మకు దినమైనప్పుడు సృష్టి యగును.[౨] చతుర్యుగసహస్రము (ద్విపరార్ధపరిమితము) బ్రహ్మ ఆయుష్కాలము. ఇదియే కల్పము. ఈ కల్పానంతరము జరుగు ప్రళయము ప్రాకృతప్రళయము.[3] సర్వజీవులును క్రమముగ ముక్తినంద, కలిగెడు ప్రళయము ఆత్యంతిక ప్రళయము. సృష్టిక్రమమునకు విపరీతముగ మొదటి మూడు ప్రళయములలోను, సృష్టి ఉపసంహృతమగును. అనులోమ క్రమమున సృష్టి. ప్రళయము విలోమము. అనగా, పృథివి జలమున, జలము తేజమున, తేజస్సు వాయువున, వాయువు ఆకాశమున, ఆకాశము అహంకారమున, అహంకారము అజ్ఞానమున (అవిద్యయందును) లయమునందుచున్నవి. ఈ ప్రళయముల అవిద్య నష్టమగుచుండుట లేదు. కేవలము ఆత్యంతిక ప్రళయముననే వినష్టమగును. తరువాత మఱి సృష్టి యుండదు.

స్థితియన అవస్థితి కాదు, అవిరామగతి. జగత్తు యొక్క స్థితియన ఉన్మజ్జననిమజ్జనములు. దీనికి కారణము కర్మము. కర్మవశులై జీవులు బ్రహ్మాదిస్థావరాంతయోనుల నధిరోహణ-పతనముల నందుచున్నారు. ఇహలోకమున అవిరామమగు గతియున్నటులనే, దేహాంతమునగూడ. ఈ గతికి విచ్ఛేదము లేదు.

---

౧ గీ: ౮-౧౭.

౨ గీ: ౮-౧౮; 3 గీ: ౮-౧౯.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మరణానంతరము కరణములు కర్మాత్మములగును. ఈ స్థితిలో జీవు డొక తావుననుండి మఱియొక తావునకు కదల లేకుండును. 'ఆతివాహిక — దేవతలు' అతనికి సాయపడి, స్థానాంతరములకు దీసికొనిపోవుదురు. భగవదుపాసకులు ఉత్తరమార్గమున బ్రహ్మలోకమున కేగుదురు.[౧] ఈ బ్రహ్మలోకముగూడ అనిత్యమును, పునరావృత్తిశీలమును నై యున్నది. ఇది కాలపరిచ్ఛిన్నము. బ్రహ్మ ఆయుష్కాలము ముగిసినతోడనే భగ్నమగును. కాని, బ్రహ్మలోకమున జ్ఞానప్రసాదమును బడసినవారు కల్పాంతమున బ్రహ్మతోబాటుగ ముక్తినందెదరు; పొందనివారు తిరిగి మర్త్యమునకు వచ్చెదరు. ఇక సకామకర్మపరులు దక్షిణమార్గమున చంద్రలోకము (స్వర్గము) నకు చనెదరు.[౨] అట భోగార్థము జలమయ దేహములను బొందెదరు. ఈ దేహములు భోగప్రారబ్ధము ముగిసినతోడనే విగళితములగును. వారు మఱల భూలోకమున జన్మింతురు. పాపకర్ములు యమాలయమున దండితులై ఇహమున హీనయోనుల జన్మింతురు.[౩] విద్యాకర్మశూన్యములగు కీటపతంగాదులు ఇటనే పౌనఃపున్యముగ జననమరణముల నందుచుండును.[౪]

ఇట్లు స్వర్గాదిలోకములకు బోవుగతిని, అవరోహప్రణాళి యందురు. అవరోహము, అనగా ఈ లోకమునకు దిగెడి రీతి ఇది : జీవుడు స్వర్గమునుండి పతనమునంది, క్రమముగ, ఆకాశవాయుధూమాభ్ర మేఘములను జేరుకొనును.

౧ గీ : ౮-౨౪; ౨ గీ : ౮-౨౫.
౩ వే. సూ. ౩-౧-౧౩. ౪ ఛాం. ఉ. ౫-౧౦-౮.
Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పిదప, వర్షమునుండి ఓషధులను అనగా మనుష్యుల కాహార యోగ్యములగు ధాన్యమున జేరి, పురుషునియందు ప్రవేశించి తద్ద్వారమున స్త్రీగర్భమున ప్రవిష్టుడై మరల భూపతనము నందును. ఈ క్రమము బహుకష్టసంకులము. ఇట్లు, అవిరామ గతితో జగత్తున ఆరోహావరోహములును, ఉన్మజ్జననిమజ్జనములును నడచుచున్నవి. ఇదియే జగత్తుయొక్క స్థితి.

ఈ సృష్టిస్థితిప్రళయములను పర్యాలోచించిన, వీని యందలి దుఃఖకష్టములు బోధపడగలవు. కనుకనే, పూర్వాచార్యులు ఈ పర్యాలోచనమును వైరాగ్యోపాయముగ గ్రహించిరి. వైరాగ్యానంతరము మనుష్యుడు నిత్యవస్తువు నిమిత్తము సహజముగనే అన్వేషణ నొనర్చును.

గీతాగ్రంథము ఈ దర్శనశాస్త్రాంశముల నన్నిటిని ప్రస్తావించినది. ఈ దార్శనిక-పటభూమిమీదనే గీతా—చిత్రము చిత్రితము. ఈ యంశములను జ్ఞప్తియందుంచుకొనియే గీతాశాస్త్రమును పఠింపనగును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వేదాంతసూత్రవిషయములగు గీతావాక్యములు

వేదాంతసూత్రములు	గీతావాక్యములు
స్మృతేశ్చ (౧. ౨. ౬).	ఈశ్వరః సర్వభూతానామ్ (౧౮-౬౧).
అపిచ స్మర్యతే (౧. ౩. ౨౩).	న తద్భాసయతే సూర్యః (౧౫-౬).
ఉపపద్యతే చాప్యుపలభ్యతే చ (౨. ౧. ౬).	న రూపమస్యేహ (౧౫-౩).
అపిచ స్మర్యతే (౨. ౩. ౪౫).	మమైవాంశో (౧౫-౭).
దర్శయతి చాథ అపి స్మర్యతే (౩. ౨. ౧౭).	జ్ఞేయం యత్తత్ప్రవక్ష్యామి (౧౩-౧౨).
అనియమః సర్వాసామవిరోధః శబ్దానుమానాభ్యామ్ (౩. ౩. ౩౧).	శుక్లకృష్ణేగతీహ్యేతే (౮-౨౬).
స్మరంతి చ (౪. ౧. ౧౦).	శుచౌ దేశే (౬-౧౧).
యోగినః ప్రతి చ స్మర్యతే స్మార్తే చైతే (౪. ౨. ౨౧).	యత్రకాలేత్వనావృత్తిం (౮-౨౩).

శ్రుతిమూలములగు గీతావాక్యములు

గీత	
౨.౧౯. య ఏనం వేత్తి హంతారమ్	హంతా చేన్మన్యతే. కఠ. ౨.౧౯.
౨. ౨౦. న జాయతే మ్రియతే	న జాయతే మ్రియతే ,, ౨.౧౮.
౨. ౨౧. ఆశ్చర్యవత్పశ్యతి	ఆశ్చర్యవత్పశ్యతి ,, ౨.౨౯.
౨. ౩౧. స్వధర్మమపి చావేక్ష్య	క్షత్రస్య క్షత్రం యద్ధర్మః. బృ. ఉ. ౧. ౪. ౧౪-౧౫.
౨. ౪౮. ౫౨. యోగస్థః; యదాతే	యదా పంచావతిష్ఠంతే కఠ. ఉ. ౬. ౧౦. ౧౧.
౨. ౪౯. దూరేణ హ్యవరం...కృపణాః ఫలహేతవః	యో వా ఏతదక్షరమవిదిత్వా... ప్రైతి స కృపణః. బృ. ఉ. ౩. ౮. ౧౦.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గీత	
౨. ౫౦. బుద్ధియుక్తో జహాతీహ	నైనం కృతాకృతే తపతః. బృ. ఉ. ౪. ౪. ౨౨.
౩. ౪. న కర్మణామనారంభాత్	కుర్వన్నేవేహ కర్మాణి. ఈ. ఉ. ౨. ఏతమేవ ప్రవ్రాజినో... ప్రవ్రజంతి. బృ. ఉ. ౪. ౪. ౨౨.
౩. ౧౩. యజ్ఞశిష్టాశినః	మోఘమన్నం విందతే అప్రచేతాః. తై. బ్రా. ౨. ౮. ౮. ౩.
౩. ౪౨. ఇంద్రియాణి పరాణ్యాహుః	ఇంద్రియేభ్యః పరాహ్యర్థాః. కఠ. ఉ. ౩. ౧౦.
౪. ౮. పరిత్రాణాయ సాధూనాం	స సేతుర్విధరణమేషాం లోకానామసంభేదాయ. ఛా. ఉ. ౮. ౪. ౧; బృ. ఉ. ౪. ౪. ౨౨.
౪. ౬. ప్రకృతిం స్వామధిష్ఠాయ	అస్మాన్మాయీ సృజతే. శ్వే. ఉ. ౪. ౯.
౪. ౨౧. నిరాశీర్యత చిత్తాత్మా త్యక్త సర్వపరిగ్రహః	తేన త్యక్తేన భుంజీథాః. ఈ. ఉ. ౧.
౪. ౯. శ్రద్ధావాన్లభతే జ్ఞానం	యస్య దేవే పరాభక్తిః. శ్వే. ఉ. ౬. ౨౩.
౪. ౩౪. తద్విద్ధి ప్రణిపాతేన	తద్విజ్ఞానార్థం స గురుమేవాభిగచ్ఛేత్. ముం. ఉ. ౧. ౨. ౧౨.
౪. ౩౭. జ్ఞానాగ్నిః సర్వకర్మాణి	క్షీయంతే చాస్య కర్మాణి. ముం. ఉ. ౨. ౨. ౮. ఇషీకాతూలవత్సర్వాణి కర్మాణి ప్రదూయంతే. ఛా. ఉ. ౫. ౨౪. ౩.
౫. ౧౩. నవద్వారే పురే	నవద్వారే పురే. శ్వే. ఉ. ౩. ౧౮.
౬. ౧౧. ౧౩. శుచౌ దేశే; తత్రైకాగ్రం; సమం కాయశిరోగ్రీవం	త్రిరున్నతం స్థాప్య సమం శరీరం. శ్వే. ఉ. ౨. ౮. [ఉ. ౭.
౬. ౨౯. సర్వభూతస్థమాత్మానం	యస్మిన్సర్వాణి భూతాని. ఈ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గీత	
౬-౩౧. సర్వభూతస్థితం	యస్తు సర్వాణిభూతాని ఆత్మన్యేవ. ఈ. ఉ. ౬.
౭-౧౪. దైవీ హ్యేషా...మాయా	ఇంద్రో మాయాభిః పురురూప ఈయతే. బృహ. ఉ. ౨.౫.౧౯.
,, ...మాయామేతాం తరంతి తే	భూయశ్చాంతే విశ్వ మా యా నివృత్తిః. శ్వే. ఉ. ౧. ౧౦.
౭-౨౬. వేదాహం సమతీతాని	నిచాయ్య తం మృత్యుముఖాత్ప్రముచ్యతే స వేత్తి వేద్యమ్. శ్వే. ఉ. ౩. ౧౯. కఠ. ఉ. ౩. ౧. ౧౫.
౭-౨౮. యేషాం త్వంతగతం పాపమ్	నైనం పాప్మా తరతి. బృ. ఉ. ౪. ౪. ౨౩.
౮-౧౧. యదక్షరం వేదవిదోవదంతి	సర్వే వేదా యత్పదమామనంతి. కఠ. ఉ. ౧. ౨. ౧౫.
౯-౧౦. మయాధ్యక్షేణ ప్రకృతిః	మాయినం తు మహేశ్వరం. శ్వే. ఉ. ౪. ౧౦.
౧౦-౨౦. అహమాత్మా ... సర్వ భూతాశయస్థితః	జ్ఞానం నిహితం గుహాయామ్. ముం. ఉ. ౩. ౧. ౭.
౧౦. ౪. క్షమా సత్యం దమః శమః	ఏషాదైవీ వాగనువదతి...దామ్యత దత్త దయధ్వమితి. బృ. అ. ౫. ౨. ౩.
౧౩. ౧౩. సర్వతః పాణిపాదమ్	సర్వతః పాణిపాదం తత్. శ్వే. ఉ. ౩. ౧౬.
౧౩. ౧౪. సర్వేంద్రియగుణాభాసమ్	సర్వేంద్రియగుణాభాసమ్. శ్వే. ఉ. ౩. ౧౭.
౧౩. ౧౫. బహిరంతశ్చ భూతానామ్	బృహచ్చ తద్దివ్యమచింత్యరూపమ్. ముం. ఉ. ౩. ౧. ౭. న చక్షుషా గృహ్యతే. ముం. ఉ. ౩. ౧. ౮.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గీత	
౧౩. ౧౭. జ్యోతిషామపి తజ్జ్యోతిః	తం దేవా జ్యోతిషాం జ్యోతిః. తై. ఉ. ౨. ౪.
౧౫-౧. ఊర్ధ్వమూల మధఃశాఖ మశ్వత్థమ్	ఊర్ధ్వమూలో అవాక్శాఖ ఏషో ఽశ్వత్థః. కఠ. ఉ. ౩. ౨. ౧.
౧౫. ౬. న తద్భాసయతే సూర్యో	న తత్ర సూర్యో భాతి. ముం. ఉ. ౨. ౨. ౧౦.
౧౫. ౧౨. యదాదిత్యగతం తేజో	
౧౫. ౧౪. అహం వైశ్వానరో భూత్వా	అయమగ్ని ర్వైశ్వానరో ... యే నేదమన్నం పచ్యతే. బృ. ఉ. ౭. ౯. ౧.
౧౫. ౧౫. వేదైశ్చ సర్వైరహమేవ వేద్యః	సర్వే వేదా యత్పదమామనంతి. కఠ. ఉ. ౧. ౨. ౧౫.
౧౬. ౬. ద్వౌ భూతసర్గౌ	ద్వయా హ ప్రాజాపత్యాః. బృహ. ఉ. ౧. ౩. ౧.
౧౭-౨౮. అశ్రద్ధయా హుతమ్	శ్రద్ధయా దేయమ్. అశ్రద్ధయాఽదేయమ్. తై. ఉ. ౧. ౧౧.
౧౮. ౪౯. నైష్కర్మ్యసిద్ధిం పరమాం సన్న్యాసేనాధిగచ్ఛతి	ఏతం వై తమాత్మానం విదిత్వా... వ్యుత్థాయ భిక్షాచర్యం చరంతి. బృ. ఉ. ౩. ౫. ౧.
౧౮. ౬౭. ఇదం తే నాతపస్కాయ	నావిరతో దుశ్చరితాత్. కఠ. ఉ. ౧. ౨. ౨౪.

ఛందోనిరూపణము

అనుష్టుప్పు, ఇంద్రవజ్రము, ఉపేంద్రవజ్రము, ఉపజాతి, విపరీతపూర్వములను వృత్తపంచకమున గీతాశ్లోకసప్తశతి గ్రథితము. అందు, ౬౪౫ శ్లోకములు అనుష్టుప్ఛందమున రచింపబడినవి. మిగిలిన ౫౫ శ్లోకములును ఏయే వృ ... పబడుచున్నది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఇంద్రవజ్రము : ౨-౭, ౨౯; ౮-౨౮; ౯-౨౦; ౧౧-౨౦, ౨౨, ౨౭, ౩౦.

ఉపేంద్రవజ్రము : ౧౧-౧౮, ౨౮, ౨౯, ౪౫.

ఉపజాతి : ౨-౫, ౬, ౮, ౨౦, ౨౨, ౭౦; ౮-౯, ౧౦, ౧౧; ౯-౨౧; ౧౧-౧౫, ౧౭, ౧౯, ౨౧, ౨౩, ౨౬, ౩౧, ౩౪, ౩౬, ౩౮, ౪౦, ౪౩, ౪౬, ౫౦.

విపరీతపూర్వము : ౧౧-౩౫, ౩౭, ౩౯, ౪౪; ౧౫-౨, ౪.

గీతలలో ఛందోవ్యాకరణసంబంధములగు ఆర్షప్రయోగములు బహుళముగ నున్నవి. గ్రంథవిస్తృతిభీతిచే వానిని నిట నిరూపింపజాల కున్నాము.

శ్లోకసంఖ్యానిరూపణము

(ఇందు గనబఱచినది మొత్తము శ్లోకసంఖ్య అని గమనింపవలెను)

సంజయుడు : ౧-౨౫; ౨-౩; ౧౧-౮; ౧౮-౫ = ౪౧.

అర్జునుడు : ౧-౨౧; ౨-౬; ౩-౩; ౪-౧; ౫-౧; ౬-౫; ౮-౨; ౧౦-౭; ౧౧-౩౩; ౧౨-౧; ౧౪-౧; ౧౭-౧; ౧౮-౨ = ౮౪.

శ్రీకృష్ణుడు : ౨-౬౩; ౩-౪౦; ౪-౪౧; ౫-౨౮; ౬-౪౭; ౭-౩౦; ౮-౨౬; ౯-౩౪; ౧౦-౩౫; ౧౧-౧౪; ౧౨-౧౯; ౧౩-౩౪; ౧౪-౨౬; ౧౫-౨౦; ౧౬-౨౪; ౧౭-౨౭; ౧౮-౭౧ = ౫౭౪.

ధృతరాష్ట్రుడు : ౧-౧ = ౧.

అధ్యాయములసంఖ్య : ౧-౪౭; ౨-౭౨; ౩-౪౩; ౪-౪౨; ౫-౨౯; ౬-౪౭; ౭-౩౦; ౮-౨౮; ౯-౩౪; ౧౦-౪౨; ౧౧-౫౫; ౧౨-౨౦; ౧౩-౩౪; ౧౪-౨౭; ౧౫-౨౦; ౧౬-౨౪; ౧౭-౨౮; ౧౮-౭౮ = ౭౦౦.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గీతాపాఠవిధి

పవిత్రభావములో, స్థిరచిత్తమున ఆసనమున కూర్చుండి, గీతా శాస్త్రమును పూజింపవలెను. పిదప, క్రింద చూపబడినట్లు, యథా క్రమముగ అంగన్యాస-కరన్యాసముల నొనర్పవలెను.

ఓం అస్య (ఈ) శ్రీమద్భగవద్గీతా-మాలా-మంత్రస్య (శ్రీమద్భగవద్గీతయను మంత్రమాలకు) శ్రీభగవాన్ వేదవ్యాసః ఋషిః (భగవంతుడగు వేదవ్యాసుడు ఋషి) అనుష్టుప్ ఛందః (అనుష్టుప్పు ఛందస్సు) శ్రీకృష్ణపరమాత్మా దేవతా (దేవత పరమాత్మయగు శ్రీకృష్ణుడు) "అశోచ్యాన్ అన్వశోచ స్త్వం ప్రజ్ఞావాదాంశ్చ భాషసే" (గీ: ౨-౧౧ శ్లోక ప్రథమార్థము) ఇతి బీజం (ఈ మంత్రము గీతకు బీజము). "సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణంవ్రజ" (గీ: ౧౮-౬౬ శ్లోకప్రథమార్థము) ఇతి శక్తిః (ఈ మంత్రము గీతకుశక్తి). "అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః" (గీ: ౧౮-౬౬ శ్లోక-అపరార్థము) ఇతి కీలకమ్ (ఈ మంత్రము గీతకు ఆశ్రయము).

కరన్యాసః—"నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావకః" (౨-౨౩ శ్లోకప్రథమార్థము) ఇతి (ఈ మంత్రమును ఉచ్చరించుచు) అంగుష్ఠాభ్యాం నమః (తర్జనీద్వయములో అంగుష్ఠద్వయమును స్పృశించునది) "న చైనం క్లేదయంత్యాపో న శోషయతి మారుతః" (౨-౨౩ శ్లోకద్వితీయార్థము) ఇతి (ఈ మంత్రములో) తర్జనీభ్యాం నమః (అంగుష్ఠద్వయములో తర్జనీద్వయమును స్పృశించునది) "అచ్ఛేద్యోఽయం అదాహ్యోఽయం అక్లేద్యోఽశోష్య ఏవ చ" (౨-౨౪ శ్లోకప్రథమార్థము) ఇతి (ఈ మంత్రమున) మధ్యమాభ్యాం నమః (అంగుష్ఠద్వయములో మధ్యమాంగుళీద్వయమును తాకవలెను) "నిత్యః సర్వగతః స్థాణురచలోఽయం సనాతనః" (౨-౨౪ శ్లోక శేషార్థము) ఇతి (ఈ మంత్రమున) అనామికాభ్యాం నమః (అంగుష్ఠద్వయములో అనామికాద్వయమును

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తాకవలెను). "పశ్య మే పార్థ రూపాణి శతశోఽథ సహస్రశః" (౧౧-౫ శ్లోక ప్రథమార్థము) ఇతి (ఈ మంత్రమున) కనిష్ఠికాభ్యాంనమః (అంగుష్ఠద్వయముతో కనిష్ఠికాద్వయమును స్పృశించునది) "నానా విధాని దివ్యాని నానావర్ణాకృతీని చ" (౧౧-౫ శ్లోక శేషార్థము) ఇతి కరతల - పృష్ఠాభ్యాం నమః (దక్షిణకరతలముతో వామకరతలమును కప్పుచు ఈ మంత్రమును పఠింపవలెను; పిదప వామకరతలమును దక్షిణ కరతలముతో కొంచెముగ కొట్టవలెను) ఇతి కరన్యాసః.

అంగన్యాసః— "నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావకః" ఇతి హృదయాయ నమః (ఈ మంత్రమును పఠించుచు దక్షిణహస్తాంగులీ పంచకముతో హృదయమును తాకవలెను) "న చైనం క్లేదయంత్యాపో న శోషయతి మారుతః" ఇతి శిరసే స్వాహా (ఈ మంత్రమును పఠించుచు అంగులీ పంచకముతో శిరస్సును తాకవలెను.) "అచ్ఛేద్యోఽయం అదాహ్యోఽయం అక్లేద్యోఽశోష్య ఏవ చ" ఇతి శిఖాయై వౌషట్ (ఈ మంత్రమును పఠించుచు అంగులీపంచకముతో శిఖను స్పృశించునది) "నిత్యః సర్వగతః స్థాణురచలోఽయం సనాతనః" ఇతి కవచాయహుం (ఈ మంత్రమును పఠించుచు, మొదట దక్షిణహస్తముతో వామబాహు మూలమును, పిదప వామహస్తముతో దక్షిణబాహుమూలమును తాక వలెను) "పశ్యమే పార్థ రూపాణి శతశోఽథ సహస్రశః" ఇతి నేత్ర త్రయాయ వౌషట్ (ఈ మంత్రము నుచ్చరించుచు దక్షిణహస్తాంగులీపంచ కముతో వామదక్షిణ నేత్రములను, భ్రూమధ్యమును స్పృశింపవలెను) "నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీని చ" ఇతి అస్త్రాయఫట్ (ఈ మంత్రమును పఠించుచు, దక్షిణహస్త - తర్జనీమధ్యమాంగుళులతో వామహస్తతలమును మూడుమార్లు తాకవలెను). ఇతి అంగన్యాసః.

శ్రీకృష్ణప్రీత్యర్థం పాఠే వినియోగః (శ్రీకృష్ణభగవానుని ప్రీతి కొఱకు గీతాపారాయణము చేయుచున్నాను—అని సంకల్పమొనర్పవలెను)

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పిదప, గీతాధ్యానమును చదువవలెను. తరువాత, గీతలను పఠించి మాహాత్మ్యమును చదువవలెను.

ఉపనిషత్-శ్లోకములవలెనే గీతాశ్లోకములుగూడ మంత్రములు — గంభీరమగు ఆధ్యాత్మికభావము కలవి. ఒకశ్లోకమును దీసికొని, అన్వయమును, ప్రతిపదార్థమును, తాత్పర్యమును క్రమముగ చదివిన పిదప, భావార్థము దీసికొని కొంచెముగ ధ్యానమొనర్పవలెను; అప్పుడు సహజముగనే హృదయమున శ్లోకముయొక్క భావార్థము ఉద్భాసించును.

ఈ రీతిగ అధమపక్షము రోజున కొక్కశ్లోకమునైన పఠింపనగును. స్వాధ్యాయము కూడ ఆధ్యాత్మికసాధనాంగముగ పరిగ్రహింపబడినది కదా! మఱియు యాస్కుడు నిరుక్తమున (౧-౧౮) సంహితోపనిషద్-బ్రాహ్మణవచనముల నుదాహరించి అర్థము నెఱుగనివానిని పరిహసించియున్నాడు. అర్థజ్ఞుడు శుభము లభింపగలడు.* విష్ణుపురాణము గూడ ఈ విషయమునే తెల్పుచున్నది.†

---

* స్థాణురయం భారహారః కిలాభూ
దధీత్య వేదం న విజానీతి యోఽర్థమ్,
యోఽర్థజ్ఞః స సకలం భద్రమశ్నుతే
స నాకమేతి జ్ఞానవిధూతపాప్మా.—సం. బ్రా. 3.

† శబ్దబ్రహ్మణి నిష్ణాతః పరంబ్రహ్మాధిగచ్ఛతి.—వి. పు. ౬. ౨. ౬౪.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఓమ్

గీతాధ్యానము

పార్థాయ ప్రతిబోధితాం భగవతా నారాయణేన స్వయమ్
వ్యాసేన గ్రథితాం పురాణమునినా మధ్యేమహాభారతమ్,
అద్వైతామృతవర్షిణీం భగవతీ మష్టాదశాధ్యాయినీమ్
అంబ, త్వామనుసందధామి భగవద్గీతే, భవద్వేషిణీమ్. ౧

అంబ (జననీ) భగవద్గీతే (గీతా,) భగవతా (భగవంతుడగు) నారాయణేన (శ్రీకృష్ణునివలన) స్వయమ్ (సాక్షాత్తుగ) పార్థాయ (అర్జునునకు) ప్రతిబోధితామ్(ఉపదేశింపబడితివి) [మఱియును] పురాణ-మునినా (పూర్వపుఋషియగు) వ్యాసేన (వ్యాసునివలన) మధ్యే-మహాభారతమ్ (మహాభారతమధ్యభాగమున) [భీష్మపర్వము ౨౫ నుండి ౪౨ అధ్యాయముల ఏడువందల శ్లోకములుగ] గ్రథితామ్ (చేర్పబడితివి) అద్వైత-అమృత-వర్షిణీమ్ (అద్వైతమను అమృతమును నీవు వర్షింతువు) భవ-ద్వేషిణీమ్ (పునర్జన్మమును తొలగింతువు) అష్టాదశ-అధ్యాయినీమ్ (పదునెన్మిది అధ్యాయములుగ విభజింపబడియుంటివి) భగవతీమ్ (ఈశ్వరివియగు) త్వామ్ (నిన్ను) అనుసందధామి (ధ్యానింతును). ౧

జననీ, భగవద్గీతా, స్వయముగ శ్రీకృష్ణభగవానుని వలన నీవు పార్థునకుపదేశింపబడితివి. ప్రాచీనుడగు వ్యాస మహర్షి నిన్ను మహాభారతమున (భీష్మపర్వమున ౨౫ నుండి ౪౨ అధ్యాయములుగ) చేర్చియున్నాడు. అష్టాదశాధ్యాయాత్మికమగు రూపమును ధరించి, నీవు అద్వైతామృతమును వర్షించుచున్నావు. పునర్జన్మమును తొలగింతువు. ఇట్టి నిన్ను ధ్యానింతును. ౧

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నమోఽస్తుతే వ్యాస విశాలబుద్ధే
ఫుల్లారవిందాయతపత్రనేత్ర,
యేన త్వయా భారతతైలపూర్ణః
ప్రజ్వాలితో జ్ఞానమయః ప్రదీపః. 2
ప్రపన్న పారిజాతాయ తోత్రవేత్రైకపాణయే,
జ్ఞానముద్రాయ కృష్ణాయ గీతామృతదుహే నమః. 3

విశాల-బుద్ధే (మహామతీ) ఫుల్ల-అరవింద-ఆయత-పత్ర-నేత్ర (వికసించిన పద్మపత్రముల బోలు కన్నులతో నొప్పువాడా,) వ్యాస (వ్యాసదేవా) యేన త్వయా (ఏ నీవలన) భారత-తైల-పూర్ణః (మహాభారతమను తైలముతో నింపబడి) జ్ఞానమయః (జ్ఞానోపదేశముతోనొప్పు) ప్రదీపః (దీపము) ప్రజ్వాలితః (వెలిగింపబడినదో) [అట్టి] తే (నీకు) నమః (నమస్కారము) అస్తు (అగుగాక). 2

ప్రపన్న-పారిజాతాయ (శరణాగతులకు కల్పవృక్షసదృశుడును) తోత్ర-వేత్ర-ఏక-పాణయే (ఒకచేత పశువులదోలు ముల్లు కఱ్ఱను దాల్చినవాడును) గీతా-అమృత-దుహే (గీతామృతమును పిదుకువాడును) జ్ఞాన-ముద్రాయ (జ్ఞానముద్రాధరుడును అగు) కృష్ణాయ (శ్రీకృష్ణునకు) నమః (నమస్కారము). 3

వికసిత-పద్మపత్ర-నేత్రుడవును మహామతివియునునగు ఓ వ్యాసదేవా, నీవు మహాభారతమను తైలముతోనింపబడిన జ్ఞానమయప్రదీపమును వెలిగించితివి. నీకు నమస్కారము. 2

శరణాగతులకు కల్పవృక్షసదృశుడును, ఒకచేత ఆవులనుదోలు ముల్లుకఱ్ఱను బూనినవాడును, గీతామృతమును పిదుకువాడును, జ్ఞానముద్రాధరుడును[౧] అగు శ్రీకృష్ణభగవానునకు నమస్కారము, 3

---

౧ తర్జనీఅంగుష్ఠముల అగ్రభాగములను సంయుక్తమొనర్చిన జ్ఞానముద్ర యగును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సర్వోపనిషదో గావో దోగ్ధా గోపాలనందనః,
పార్థో వత్సః సుధీర్భోక్తా దుగ్ధం గీతామృతం మహత్. ౪
వసుదేవసుతం దేవం కంసచాణూరమర్దనమ్,
దేవకీపరమానందం కృష్ణం వందే జగద్గురుమ్. ౫
భీష్మద్రోణతటా జయద్రథజలా గాంధారనీలోపలా*
శల్యగ్రాహవతీ కృపేణ వహనీ కర్ణేన వేలాకులా,

సర్వ-ఉపనిషదః (ఉపనిషత్తు లన్నియును) గావః (ఆవులు) గోపాల-నందనః (శ్రీకృష్ణుడు) దోగ్ధా (పితికెడువాడు) పార్థః (అర్జునుడు) వత్సః (దూడ) సుధీః (వివేకి) భోక్తా (త్రాగెడివాడు) గీతా-అమృతమ్ (గీతామృతమే) మహతా-దుగ్ధమ్ (ఈపాలు). ౪

వసుదేవ-సుతమ్ (వసుదేవపుత్రుడును) కంస-చాణూర-మర్దనమ్ (కంసచాణూరనాశకుడును) దేవకీ-పరమ-ఆనందమ్ (దేవకీదేవికి ఆనంద దాయకుడును) జగద్గురుమ్ (జగద్గురుడును) దేవమ్ (భగవంతుడునుఅగు) కృష్ణమ్ (శ్రీకృష్ణుని) వందే (నమస్కరింతును). ౫

ఉపనిషత్తులన్నిటిని ఆవులుగ నొనర్చి, అర్జునుని గోవత్సమొనర్చి, గీతామృతమను తియ్యని పాలను శ్రీకృష్ణుడను గొల్లడు పితికియున్నాడు; వివేకవంతులగు పురుషులిద్దానిని పానమొనర్తురు. ౪

కంసచాణూరమర్దనుడును, దేవకీదేవికి ఆనందమునొసగువాడును, వసుదేవపుత్రుడును, జగద్గురుడును అగు శ్రీకృష్ణునకు నమస్కారమొనర్తును. ౫

* నీలోత్పల

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అశ్వత్థామవికర్ణఘోరమకరా దుర్యోధనావర్తినీ
సోత్తీర్ణా ఖలు పాండవైః రణనదీ కైవర్తకే కేశవే*. ౬

పారాశర్యవచః సరోజమమలం గీతార్థగంధోత్కటమ్
నానాఖ్యానకకేసరం హరికథాసంబోధనాబోధితమ్,
లోకే సజ్జనషట్పదైరహరహః పేపీయమానం ముదా
భూయాద్భారతపంకజం కలిమలప్రధ్వంసి నః శ్రేయసే.

భీష్మ-ద్రోణ-తటా (భీష్మద్రోణులను తీరములను) జయద్రథ-జలా (జయద్రథుడనునీటిని) గాంధార-నీల-ఉపలా (గాంధారరాజను నలుపురాయియును) శల్య-గ్రాహవతీ (శల్యుడను మొసలియును) కృపేణ వహనీ (కృపుడను ప్రవాహమును) కర్ణేన వేలా-అకులా (కర్ణుడను తరంగములను) అశ్వత్థామ-వికర్ణ-ఘోర-మకరా (అశ్వత్థామ వికర్ణులను భయంకర మకరములను) దుర్యోధనావర్తినీ(దుర్యోధనుడను సుడిగుండమునుగల) సా (ఆ) రణ-నదీ (యుద్ధనది) కేశవే (కృష్ణుడను) కైవర్తకే ఖలు (కర్ణధారుడుంటజేసి) పాండవైః (పాండవులచే) ఉత్తీర్ణా (దాటబడినది). ౬

పారాశర్య-వచః-సరోజమ్ (పరాశరపుత్రుడగు వ్యాసుని వాక్యములను సరస్సున గలిగినదియును) నానా-ఆఖ్యానక-కేసరమ్ (నానా

భీష్మద్రోణులను తీరములను, జయద్రథుడను జలమును, గాంధారరాజను నీలశిలయును, శల్యుడను మొసలియును, కృపుడను ప్రవాహమును, కర్ణుడను తరంగములును, అశ్వత్థామవికర్ణులను భయంకర మకరములును, దుర్యోధనుడను సుడిగుండమును గల కురుక్షేత్రయుద్ధమను నదిని పాండవులు శ్రీకృష్ణుడు కర్ణధారుడై యుండుటచేతనే దాటగల్గిరి. ౬

పరాశరపుత్రుడగు వ్యాసదేవుని వాక్యములను సరో-

* కైవర్తకః [illegible]

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మూకం కరోతి వాచాలం పంగుం లంఘయతే గిరిమ్,
యత్కృపా తమహం వందే పరమానందమాధవమ్. ౮

విధములగు ఉపాఖ్యానములను కేసరములతో గూడినదియును) హరి-కథా-సంబోధన-ఆబోధితమ్ (హరికథాప్రసంగమువలన వికసించినదియును) [మఱియు, దేనియందు] లోకే (జగత్తున) సత్-జన-షట్పదైః (సజ్జనులను భ్రమరములచే) అహరహః (ప్రతిదినము) ముదా (సంతోషముతో) పేపీయమానమ్ (మరలమరల త్రాగబడునదియును) కలిమల-ప్రధ్వంసి (కలికలుషనాశకమును) గీతా-అర్థ-గంధ-ఉత్కటమ్ (గీతయను తీవ్రసుగంధముతో గూడినదియును) అమలమ్ (నిర్మలమును అగు) భారత-పంకజమ్ (భారతమను పద్మము) నః (మాకు) శ్రేయసే (కల్యాణకరము) భూయాత్ (అగుగాక). ౭

యత్కృపా (ఎవనిదయ) మూకమ్ (మూగవానిని) వాచాలమ్ (వాగ్మిగ) కరోతి (ఒనర్చునో) పంగుమ్ (కుంటివానిని) గిరిమ్ (పర్వతమును) లంఘయతే (దాటించునో) తమ్ (ఆ) పరమానంద-మాధవమ్ (పరమానందస్వరూపుడగు మాధవునిగూర్చి) అహమ్ (నేను) వందే (నమస్కారమొనర్తును). ౮

వరమున బుట్టినదియును, హరికథాప్రసంగమువలన వికసించినదియును, వివిధోపాఖ్యానములను కేసరములు గలదియును, సజ్జనభ్రమరములు నిత్యము పానమొనర్చు మధువు కలదియును, కలికలుషనాశకమును, గీతయను తీవ్రసుగంధముతో నొప్పునదియును అగు మహాభారతరూపమగు పద్మము మాకు కల్యాణకరమగుగాక! ౭

ఎవనికృప మూకను వక్తగ నొనర్చుచున్నదో, మఱియును కుంటివానిని గిరిని లంఘింపజేయుచున్నదో; ఆ పరమానందస్వరూపుడగు మాధవునకు నమస్కారమొనర్తును. ౮

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యంబ్రహ్మావరుణేంద్రరుద్రమరుతః స్తున్వంతి దివ్యైః స్తవై
ర్వేదైః సాంగపదక్రమోపనిషదై ర్గాయంతియంసామగాః,
ధ్యానావస్థితతద్గతేన మనసా పశ్యంతి యం యోగినో
యస్యాంతం న విదుః సురాసురగణా దేవాయ తస్మైనమః.

బ్రహ్మ-వరుణ-ఇంద్ర-రుద్ర-మరుతః (బ్రహ్మయును, వరుణుడును, ఇంద్రుడును, మరుత్తులును) దివ్యైః (దివ్యములగు) స్తవైః (స్తవములవలన) యమ్ (ఎవనిని) స్తున్వంతి (నుతించుచున్నారో); సామగాః (సామగాయకులు) స-అంగ-పద-క్రమ-ఉపనిషదైః (అంగపదక్రమోపనిషత్తులతో కూడిన) వేదైః (వేదములవలన) యమ్ (ఎవనిని) గాయంతి (గీతమొనర్చుచున్నారో); యోగినః (యోగులు) ధ్యాన-అవస్థిత-తద్గతేన (ధ్యాననివిష్టమగు) మనసా (మనస్సులో) యమ్ (ఎవనిని) పశ్యంతి (దర్శనమొనర్చుచున్నారో); సుర-అసుర-గణాః (దేవతలును రాక్షసులును) యస్య (ఎవని) అంతమ్ (తుదను) న విదుః (ఎఱుగరో) తస్మై (ఆ) దేవాయ (పరదేవతకు) నమః (ప్రణామమొనర్తును).

బ్రహ్మావరుణేంద్రరుద్రమరుత్తు లెవ్వానిని దివ్యస్తవములతో స్తుతించుచున్నారో; సామగాయకులు అంగపదక్రమోపనిషత్సహితమగు వేదములతో నెవనిమహిమను గీతమొనర్చుచున్నారో; యోగులు ధ్యాననివిష్టులై ఎవనిని దర్శించుచున్నారో; దేవాసురులుగూడ ఎవని తత్త్వము నెఱుగరో ఆ పరదేవతకు ప్రణమిల్లెదను.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

'భవభయమపహంతుం జ్ఞానవిజ్ఞానసారం
నిగమకృదుపజహ్రే భృంగవద్వేదసారమ్,
అమృతముదధితశ్చాపాయయద్భృత్యవర్గా-
న్పురుషమృషభమాద్యం కృష్ణసంజ్ఞం నతోఽస్మి.'

'య ఏతదానందసముద్రసంభృతం
జ్ఞానామృతం భాగవతాయ భాషితమ్,
కృష్ణేన యోగేశ్వరసేవితాంఘ్రిణా
సచ్ఛ్రద్ధయాఽఽసేవ్య జగద్విముచ్యతే.'

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఓమ్

నమో భగవతే శ్రీరామకృష్ణాయ

శ్రీమద్భగవద్గీత

ప్రథమాధ్యాయము

అర్జునవిషాదయోగము

ధృతరాష్ట్ర ఉవాచ :

ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః,
మామకాః పాండవా శ్చైవ కిమకుర్వత సంజయ. ౧

ధృతరాష్ట్రః (ధృతరాష్ట్రుడు) ఉవాచ (పల్కెను):—సంజయ (సంజయుడా,) ధర్మక్షేత్రే (దేవతల యజ్ఞస్థలమగు పుణ్యభూమిలో) కురుక్షేత్రే (కురుక్షేత్రమున) యుయుత్సవః (యుద్ధాభిలాషులగు) మామకాః (నా వారు) పాండవాః చ ఏవ (పాండుపుత్రులును) సమవేతాః (కూడి) కిమ్ (ఏమి) అకుర్వత (ఒనర్చిరి). ౧

ధృతరాష్ట్రుడు పలికెను : సంజయా, పుణ్యభూమియగు కురుక్షేత్రమున *దుర్యోధనాదులగు నాపుత్రులును, యుధిష్ఠిరాదులగు పాండుపుత్రులును యుద్ధమొనర్ప గూడి ఏ మొనర్చిరి? ౧

---

* కౌరవపాండవుల పూర్వపురుషుడు కురువను రాజొకడుండెను; అతని పేరునుబట్టియే ఈ ధర్మక్షేత్రము కురుక్షేత్రము అనబడినది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సంజయ ఉవాచ :

దృష్ట్వా తు పాండవానీకం వ్యూఢం దుర్యోధన స్తదా,
ఆచార్య ముపసంగమ్య రాజా వచన మబ్రవీత్. ౨

పశ్యైతాం పాండుపుత్రాణా మాచార్య మహతీం చమూమ్,*
వ్యూఢాం ద్రుపదపుత్రేణ తవ శిష్యేణ ధీమతా. ౩

సంజయః (సంజయుడు) ఉవాచ (పల్కెను):—తదా తు (అప్పుడు) వ్యూఢం (వ్యూహబద్ధమైన) పాండవానీకం (పాండవుల సైన్యసమూహమును) దృష్ట్వా (కాంచి) రాజా దుర్యోధనః (రాజగు దుర్యోధనుడు) ఆచార్యమ్ (ద్రోణాచార్యుని) ఉపసంగమ్య (సమీపించి) వచనమ్ (ఈ మాటను) అబ్రవీత్ (పల్కెను). ౨

ఆచార్య (గురుదేవా), తవ (నీ) శిష్యేణ (శిష్యుడును) ధీమతా (బుద్ధిమంతుడును అగు) ద్రుపదపుత్రేణ (ద్రుపద-రాజ-తనయుడగు ధృష్టద్యుమ్నునిచే) వ్యూఢం (వ్యూహాకారముగ దిద్దబడిన) పాండుపుత్రాణామ్ (పాండవుల) ఏతాం (ఈ) మహతీం (గొప్ప) చమూమ్ (సేనను) పశ్య (చూడుము). ౩

ధృతరాష్ట్రునితో సంజయుడు పల్కెను : అప్పుడు రాజగు దుర్యోధనుడు పాండవ - సైన్యసమూహమును వ్యూహాకారమున వెలయుచుండుట గాంచి, ద్రోణాచార్యుని కడకరిగి ఇట్లు పల్కెను. ౨

గురుదేవా, ద్రుపదపుత్రుడును, బుద్ధిమంతుడును, నీ శిష్యుడును నగు ధృష్టద్యుమ్నుడు† ఈ వ్యూహమును విరచించినాడు. పాండవుల ఈ విపులసైన్యసమావేశమును గాంచుము! ౩

---

* ౩-౧౧ సంఖ్యగల శ్లోకములు దుర్యోధనుని పల్కులు.

† ధృష్టద్యుమ్నుడు ద్రౌపది సోదరుడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అత్ర శూరా మహేష్వాసా భీమార్జునసమా యుధి,
యుయుధానో విరాటశ్చ ద్రుపదశ్చ మహారథః. ౪
ధృష్టకేతు శ్చేకితానః కాశీరాజశ్చ వీర్యవాన్,
పురుజిత్ కుంతిభోజశ్చ శైబ్య శ్చ నరపుంగవః. ౫
యుధామన్యుశ్చ విక్రాంత ఉత్తమౌజాశ్చ వీర్యవాన్,
సౌభద్రో ద్రౌపదేయాశ్చ సర్వ ఏవ మహారథాః. ౬

అత్ర (ఆ పాండవసేనలో) యుధి (యుద్ధమున) భీమ-అర్జున సమాః (భీమార్జునతుల్యులగు) మహా-ఇష్వాసాః (మహాధనుర్ధనులు) శూరాః (వీరులు) యుయుధానః (సాత్యకి) విరాటః చ (మత్స్య రాజును) మహారథః ద్రుపదః చ (మహారథుడగు ద్రుపదుడును) [సంతి] (ఉన్నారు). ౪

ధృష్టకేతుః (శిశుపాలుని పుత్రుడు) చేకితానః చ (యదువంశీయ వీరుడును) వీర్యవాన్ (శక్తిశాలియగు) కాశీరాజః (కాశీరాజు) పురుజిత్ (పురుజిత్తు) కుంతిభోజః చ (కుంతిభోజుడును) నరపుంగవః శైబ్యః చ (నరశ్రేష్ఠుడగు శైబ్యుడును) విక్రాంతః యుధామన్యుః చ (పరాక్రమ శాలియగు యుధామన్యుడును) వీర్యవాన్ ఉత్తమౌజాః చ (మహాశక్తి శాలియగు ఉత్తమౌజుడును) సౌభద్రః (అభిమన్యుడును) ద్రౌపదేయాః చ (ప్రతివింధ్యాది ఉపపాండవులును) [సంతి] (ఉన్నారు) సర్వే (వీరందఱును) ఏవ (కూడ) మహారథాః (మహారథులు). ౫-౬

ఈ పాండవసేనయందు యుద్ధమున భీమార్జునులతో తులతూగగల సాత్యకి, విరాటరాజు, మహారథుడగు ద్రుపదుడు, శిశుపాలుని పుత్రుడగు ధృష్టకేతువు, యదు వంశీయవీరుడగు చేకితానుడు, శక్తిశాలియగు కాశీరాజు, పురుజిత్తు, కుంతిభోజుడు, నరశ్రేష్ఠుడగు శైబ్యుడు, పరా క్రమశాలియగు యుధామన్యుడు, మహాశక్తిశాలియగు ఉత్తమౌజుడును, సుభద్రాసుతుడగు అభిమన్యుడు, ఉప

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అస్మాకం తు విశిష్టా యే తా న్నిబోధ ద్విజోత్తమ,
నాయకా మమ సైన్యస్య సంజ్ఞార్థం తాన్ బ్రవీమి తే. ౭
భవాన్ భీష్మశ్చ కర్ణశ్చ కృపశ్చ సమితింజయః,
అశ్వత్థామా వికర్ణశ్చ సౌమదత్తి ర్జయద్రథః.* ౮

ద్విజోత్తమ (విప్రవర్యా,) తు (కాని) అస్మాకమ్ (మనలో) యే (ఎవరు) విశిష్టాః (ప్రధానులో) మమ (నా) సైన్యస్య (సేనకు) నాయకాః (అధ్యక్షులో) తాన్ (వారిని) నిబోధ (తెలిసికొనుము) తే (నీ) సంజ్ఞార్థమ్ (అవగతికొఱకు) తాన్ (వారిపేర్లను) బ్రవీమి (చెప్పుచున్నాడను). ౭

భవాన్ (నీవు) భీష్మః చ (భీష్ముడును) కర్ణః (కర్ణుడు) సమితింజయః (యుద్ధముల జయమును బడయు) కృపః (కృపాచార్యుడు) అశ్వత్థామా చ (అశ్వత్థామయును) వికర్ణః చ (నా తమ్ముడగు వికర్ణుడును) సౌమదత్తిః (సోమదత్తుని పుత్రుడగు భూరిశ్రవుడును) జయద్రథః చ (సింధురాజును). ౮

పాండవులు[౧] మున్నుగా మహాధనుర్ధరులగు వీరపురుషులు ఉన్నారు. వీరందఱును మహారథులు.[౨] ౪-౬

విప్రవర్యా, మనపక్షముననున్న ప్రసిద్ధ-యోధులను సేనాపతులను దెలిసికొనుము. నీకు దెలియుటకై వారి పేర్లను జెప్పుచున్నాడను. ౭

మనపక్షమున నీవు, భీష్ముడు, కర్ణుడు, యుద్ధముల జయమును బడయు కృపుడు, అశ్వత్థామ, నాతమ్ముడు

[౧] ప్రతివింధ్యుడు, శ్రుతసోముడు, శ్రుతకీర్తి, శతానీకుడు, శ్రుతసేనుడు : వీరు ఉపపాండవులు.

[౨] మహారథుడన : పదివేలమంది ధనుర్ధరులతో ఏకాకిగ యుద్ధమొనర్ప సమర్థుడై, అస్త్రశస్త్రముల బ్రయోగించు నేర్పుకలవాడు.

* సౌమదత్తి స్తథైవ చ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అన్యే చ బహవః శూరా మదర్థే త్యక్తజీవితాః,
నానాశస్త్రప్రహరణాః సర్వే యుద్ధవిశారదాః. ౯

అపర్యాప్తం త దస్మాకం బలం భీష్మాభిరక్షితమ్,
పర్యాప్తం త్విద మేతేషాం బలం భీమాభిరక్షితమ్. ౧౦

అన్యే చ (మఱి తదితరులు) బహవః (పెక్కుమంది) శూరాః (వీరులు) మదర్థే (నాకొఱకు) త్యక్తజీవితాః (ప్రాణములనొసగువారు) సర్వే (వీరందఱును) నానాశస్త్ర ప్రహరణాః (వివిధ-శస్త్రాయుధులు) యుద్ధవిశారదాః (యుద్ధనిపుణులు). ౯

అస్మాకం (మన, కౌరవుల) భీష్మాభిరక్షితమ్ (భీష్మునిచేత రక్షితము) తత్ (ఆ) బలమ్ (సైన్యము) అపర్యాప్తమ్ (అప్రచురము, యుద్ధాసమర్థము) తు (కాని) ఏతేషాం (వీరి, పాండవుల) భీమ-అభిరక్షితమ్ (భీమునిచేత రక్షితమగు) ఇదం (ఈ సేన) పర్యాప్తమ్ (ప్రచురము, యుద్ధసమర్థము). ౧౦

వికర్ణుడు, సోమదత్తునిపుత్రుడు భూరిశ్రవుడును, సింధురాజగు జయద్రథుడును ఉన్నారు.

నాకొఱకు ప్రాణములనొసగ సంసిద్ధులగువారు ఇంకను పెక్కుమంది ఉన్నారు. వీరందఱును నానాశస్త్ర ప్రహరణ సంపన్నులు, యుద్ధనిపుణులును. ౯

భీష్మపితామహరక్షితమగు మన సైన్యబలము పరిమితము, భీమునిచే రక్షింపబడు పాండవసైన్యము అపరిమితము. [కౌరవుల సైన్యసంఖ్య అధికమును పాండవుల సైన్యసంఖ్య అల్పము అయినను, తద్వ్యతిరిక్తముగ చెప్పబడినది. కారణము, భీష్మ-పితామహుడు ఉభయపక్షపాతి, భీముడు ఏకపక్షపాతి. కనుక బలము పాండవుల వైపునకే మొగ్గుచున్నది.] ౧౦

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అయనేషు చ సర్వేషు యథాభాగ మవస్థితాః,
భీష్మమే వాభిరక్షంతు భవంతః సర్వ ఏవ హి. ౧౧

తస్య సంజనయన్ హర్షం కురువృద్ధః పితామహః,
సింహనాదం వినద్యోచ్చైః శంఖం దధ్మౌ ప్రతాపవాన్. ౧౨

సర్వేషు (సమస్త) అయనేషు (వ్యూహద్వారములలో) యథాభాగమ్ (యథాస్థానమున, మీమీ విభాగానుసారము) అవస్థితాః (ఉండి) భవంతః (మీరు) సర్వే ఏవ హి (అందఱును) భీష్మమ్ .ఏవ (భీష్మునే) అభిరక్షంతు (రక్షింతురుగాక!) ౧౧

ప్రతాపవాన్ (ప్రతాపవంతుడును) కురువృద్ధః (కురువృద్ధుడును అగు) పితామహః (భీష్ముడు) అస్య (ఆ దుర్యోధనునకు) హర్షం (ఆనందమును, ఉత్సాహమును) సంజనయన్ (కలుగజేయుచు) ఉచ్చైః (పెద్దగ) సింహనాదం (సింహగర్జన) వినద్య (చేసి) శంఖం (శంఖమును) దధ్మౌ (పూరించెను). ౧౨

[అందువలన మీరిట్లొనర్పుడు.] ఇంక మీ రందఱును సైన్యసమూహముల వ్యూహద్వారములలో యథాస్థానమున నుండి, భీష్మపితామహుని రక్షింపుడు. [భీష్ముని బలమే మన ప్రాణముల కాపాడును.] ౧౧

[సమ్మానపూర్వకములగు దుర్యోధన వాక్యముల విని] కురుకుల-వృద్ధుడును, ప్రతాపశాలియును, పితామహుడునునగు భీష్ముడు పెద్దగ సింహగర్జననొనర్చి, శంఖమును ఊదెను; తోడనే, దుర్యోధనుని హృదయము హర్షపూర్ణమయ్యెను. ౧౨

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తతః శంఖాశ్చ భేర్యశ్చ పణవానకగోముఖాః,
సహసై వాభ్యహన్యంత స శబ్ద స్తుములోఽభవత్. ౧౩
తతః శ్వేతైర్హయైర్యుక్తే మహతి స్యందనే స్థితౌ,
మాధవః పాండవశ్చైవ దివ్యౌ శంఖౌ ప్రదధ్మతుః. ౧౪

తతః (పిమ్మట) శంఖాః చ (శంఖములు) భేర్యః చ (భేరులును) పణవ-ఆనక-గోముఖాః (ఢక్కలు, మృదంగములు, రణశృంగములు) సహసా ఏవ (త్వరగ, ఒక్కసారిగనే) అభ్యహన్యంత (వాయింపబడెను) స (ఆ) శబ్దః (ధ్వని) తుములః (సంకులము) అభవత్ (అయ్యెను). ౧౩

తతః (పిదప) శ్వేతైః (తెల్లని) హయైః (గుఱ్ఱములతో) యుక్తే (శోడింపబడిన) మహతి స్యందనే (గొప్పరథమున) స్థితౌ (కూర్చుండిన) మాధవః * (శ్రీకృష్ణుడు) పాండవః ఏవ చ (అర్జునుడును) దివ్యౌ (దివ్యములగు) శంఖౌ (శంఖద్వయమును) ప్రదధ్మతుః(పూరించిరి). ౧౪

భీష్మదేవుని యుద్ధోత్సాహము సర్వత్ర యుద్ధోత్సాహమును పురికొల్పెను. శంఖములు, భేరులు, ఢక్కలు, మృదంగములు, రణశృంగములు ఒక్కసారిగ మ్రోగసాగెను. ఆ ధ్వనులు కలిసిపోయినవి. ౧౩

పిదప తెల్లనిగుఱ్ఱములు కట్టబడిన గొప్పరథమున కూర్చుండిన శ్రీకృష్ణార్జునులు దివ్యములగు శంఖములను పూరించిరి. ౧౪

---

* మా విద్యా చ హరేః ప్రోక్తా తస్యా ఈశో యతో భవాన్,
తస్మాత్ మాధవ నామాసి ధవః స్వామీతి శబ్దితః.

'మా' యన శ్రీహరివిద్య (శక్తి); ఆపె కధిపతి వగుటవలన నీవు మాధవుడవు. ధవుడు అనగా పతి అర్థము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పాంచజన్యం హృషీకేశో దేవదత్తం ధనంజయః,
పౌండ్రం దధ్మౌ మహాశంఖం భీమకర్మా వృకోదరః. ౧౫

అనంతవిజయం రాజా కుంతీపుత్రో యుధిష్ఠిరః,
నకులః సహదేవశ్చ సుఘోషమణిపుష్పకౌ. ౧౬

హృషీకేశః (శ్రీకృష్ణుడు) పాంచజన్యం (పాంచజన్యమను శంఖమును) దధ్మౌ (పూరించెను) ధనంజయః (అర్జునుడు) దేవదత్తం (దేవదత్తమును) దధ్మౌ (ఊదెను) భీమకర్మా (వెఱపునుగొల్పు పనులనొనర్చు) వృకోదరః (భీముడు) మహాశంఖం పౌండ్రం (పౌండ్రమను గొప్ప శంఖముచ) దధ్మౌ (పూరించెను). ౧౫

కుంతీతనయః (కుంతీపుత్రుడగు) రాజా యుధిష్ఠిరః (ధర్మరాజు) అనంత విజయం (అనంతవిజయమను శంఖమును) నకులః సహదేవః చ (నకులుడును సహదేవుడును) సుఘోష మణిపుష్పకౌ (సుఘోష - మణిపుష్పకములను శంఖములను) [పూరించిరి]. ౧౬

[ఆ శంఖముల వివరము :] హృషీకేశుడు[౧] పాంచజన్యమను శంఖమును, ధనంజయుడు[౨] దేవదత్తమను శంఖమును, ఘోరకర్ముడగు భీముడు పౌండ్రమను శంఖమును ఊదిరి. ౧౫

కుంతీతనయుడగు ధర్మరాజు అనంతవిజయమను శంఖమును, నకుల - సహదేవులు సుఘోష- మణిపుష్పకములను శంఖములను పూరించిరి. ౧౬

---

౧ హృషీక (ఇంద్రియములకు) + ఈశః (భర్త)=ఇంద్రియగణముల పరిపాలకుడగు పరమాత్మ.

౨ దిగ్విజయ[illegible] ధనము గైకొనినవాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కాశ్యశ్చ పరమేష్వాసః శిఖండీ చ మహారథః,
ధృష్టద్యుమ్నో విరాటశ్చ సాత్యకి శ్చాపరాజితః. ౧౭
ద్రుపదో ద్రౌపదేయాశ్చ సర్వశః పృథివీపతే,
సౌభద్రశ్చ మహాబాహుః శంఖాన్దధ్ముః పృథక్పృథక్.
స ఘోషో ధార్తరాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్,
నభశ్చ పృథివీం చైవ తుములో౽భ్యనునాదయన్.* ౧౯

పృథివీపతే (ధృతరాష్ట్రభూపతీ,) పరమ-ఇష్వాసః (మహాధనుర్ధరుడగు) కాశ్యః చ(కాశీరాజును) మహారథః శిఖండీ చ ధృష్టద్యుమ్నః చ (ద్రుపదరాజసంతాన-ద్వయమును, మహారథులునగు శిఖండియు ధృష్టద్యుమ్నుడును) విరాటః చ (విరాటరాజును) అపరాజితః (అజితుడగు) సాత్యకిః చ (సాత్యకియును) ద్రుపదః (ద్రుపదుడును) ద్రౌపదేయాః (ప్రతివింధ్యాదులగు ద్రౌపదీ పుత్రులును) మహాబాహుః(మహాభుజుడగు) సౌభద్రః చ (అభిమన్యుడును) సర్వశః(నలువైపులనుండి) పృథక్పృథక్ (వేఱువేఱుగ) శంఖాన్ (శంఖములు) దధ్ముః (ఊదిరి). ౧౭-౧౮

సః (ఆ) తుములః (సంకులమగు) ఘోషః (శంఖధ్వని) నభః (ఆకాశమును) పృథివీం చ (భూమిని) అభ్యనునాదయన్ (ప్రతిధ్వనింపచేసి ధార్తరాష్ట్రాణాం (దుర్యోధనాదుల) హృదయాని (హృదయములను) వ్యదారయత్ (విదీర్ణమొనర్చెను, చీలగొట్టెను). ౧౯

ధృతరాష్ట్రభూపతీ, మహాధనుర్ధరుడగు కాశీరాజు, మహారథుడగు శిఖండి, ధృష్టద్యుమ్నుడు, విరాటుడు, అజితుడగు సాత్యకి, ద్రుపదరాజు, ద్రౌపదీ - తనయ - పంచకము, మహాభుజుడగు అభిమన్యుడు మొదలైనవారు నలువైపుల నుండి తమతమ శంఖములను వేఱువేఱుగ పూరించిరి. ౧౭-౧౮

* తుములో వ్యనునాదయన్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అథ వ్యవస్థితాన్ దృష్ట్వా ధార్తరాష్ట్రాన్ కపిధ్వజః,
ప్రవృత్తే శస్త్రసంపాతే ధను రుద్యమ్య పాండవః. ౨౦
హృషీకేశం తదా వాక్యమిదమాహ మహీపతే,

అర్జున ఉవాచ :
సేనయోరుభయోర్మధ్యే రథం స్థాపయ మేఽచ్యుత.
యావదేతాన్నిరీక్షేఽహం యోద్ధుకామానవస్థితాన్,
కైర్మయా సహ యోద్ధవ్యమస్మిన్ రణసముద్యమే.

మహీపతే (రాజా,) అథ (అనంతరము) కపిధ్వజః (వానరము ధ్వజమందుగల) పాండవః (అర్జునుడు) వ్యవస్థితాన్ (యుద్ధ-సంసిద్ధులైయున్న) ధార్తరాష్ట్రాన్ (దుర్యోధనాదుల) దృష్ట్వా (గాంచి) శస్త్రసంపాతే (బాణప్రయోగసమయము) ప్రవృత్తే (రాగా) ధనుః (విల్లును) ఉద్యమ్య (లేవనెత్తి) తదా (అప్పుడు) హృషీకేశం (శ్రీకృష్ణునితో) ఇదం (ఈ) వాక్యమ్ (వాక్యమును) ఆహ (పల్కెను). [౨౧-వ శ్లోక ప్రథమార్థము ఈ శ్లోకముతో అన్వయింపబడినది]. ౨౦

అర్జునః (అర్జునుడు) ఉవాచ (పల్కెను):—అహమ్ (నేను) యోద్ధుకామాన్ (యుద్ధమొనర్పగోరి) అవస్థితాన్ (ఉన్న) ఏతాన్ (వీరిని) యావత్ నిరీక్షే (చూతును) అస్మిన్ (ఈ)

ఆ భీకర-శంఖధ్వనులు భూ-నభోంతరముల ప్రతిధ్వనించి దుర్యోధనాదుల హృదయములను అదరగొట్టెను. ౧౯

మహీపతీ, అప్పుడు కపిధ్వజుడగు అర్జునుడు యుద్ధసంసిద్ధులగు ధృతరాష్ట్రపుత్రులనుగాంచి, విల్లునెత్తి శ్రీకృష్ణునితో నిట్లు పల్కెను. ౨౦

అర్జునుడు వచించెను: నేను, యుద్ధార్థమరుదెంచిన వీరినెల్ల చూడవలె, ఈ యుద్ధమున ఎవరెవరితో పోర

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యోత్స్యమానా నవేక్షేహం య ఏతేఽత్ర సమాగతాః,
ధార్తరాష్ట్రస్య దుర్బుద్ధే ర్యుద్ధే ప్రియచికీర్షవః. ౨౩

సంజయ ఉవాచ :

ఏవముక్తో హృషీకేశో గుడాకేశేన భారత,
సేనయోరుభయోర్మధ్యే స్థాపయిత్వా రథోత్తమమ్. ౨౪

రణసముద్యమే (యుద్ధ-ఉద్యమమున) కైః సహ (ఎవరితో) మయా (నాచేత) యోద్ధవ్యమ్ (యుద్ధమొనర్పబడవలసియున్నదో): అత్ర (ఈ చోట, కురుక్షేత్రమున) యుద్ధే (యుద్ధమున) దుర్బుద్ధేః (దుష్టబుద్ధియగు) ధార్తరాష్ట్రస్య (దుర్యోధనునకు) యుద్ధే (యుద్ధమున) ప్రియచికీర్షవః (అభీష్టసిద్ధినొనర్పకోరువారు) యేఏతే (ఏవీరు) సమాగతాః (అరుదెంచిరో) యోత్స్యమానాన్ (యుద్ధాభిలాషులగు) [ఏతాన్] (ఆవీరిని) అహమ్ (నేను) యావత్ అవేక్షే (చూతును) అచ్యుత (కృష్ణా,) ఉభయోః (రెండు) సేనయోః మధ్యే (సేనలనడుమ) మే (నా) రథమ్ (రథమును) స్థాపయ (నిల్పుము). ౨౧-౨౩

సంజయః (సంజయుడు) ఉవాచ (పల్కెను):—భారత (ధృతరాష్ట్రా,) గుడాకేశేన (జితనిద్రుడగు అర్జునునిచేత) ఏవమ్ (ఇట్లు) ఉక్తః (చెప్పబడి) హృషీకేశః (శ్రీకృష్ణుడు) ఉభయోః (రెండు) సేనయోః

వలసినది గ్రహించి, దుర్బుద్ధియగు దుర్యోధనుని ప్రియకాములగు ఏ వీరపురుషులు యుద్ధమొనర్ప ఈ కురుక్షేత్రమునకు అరుదెంచినారో, వారిని చూడవలె, కాన, శ్రీకృష్ణా, ఉభయ-సైన్య-మధ్యమున నారథమును నిల్పుము. ౨౧-౨౩

సంజయుడు పల్కెను: ధృతరాష్ట్రా, గుడాకేశుడగు[౧] అర్జునుడు శ్రీకృష్ణునితో నిట్లు చెప్ప, శ్రీకృష్ణుడు రెండు

---

౧ గుడాకా (నిద్ర) + ఈశ (జేత) = నిద్రను జయించినవాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

భీష్మద్రోణప్రముఖతః సర్వేషాం చ మహీక్షితామ్,
ఉవాచ పార్థ పశ్యైతాన్ సమవేతాన్ కురూనితి. ౨౫
తత్రాపశ్యత్స్థితాన్ పార్థః పితౄనథ పితామహాన్, [స్తథా,
ఆచార్యాన్ మాతులాన్ భ్రాతౄన్ పుత్రాన్ పౌత్రాన్సఖీం
శ్వశురాన్సుహృదశ్చైవ సేనయో రుభయో రపి. ౨౬

మధ్యే (సేనలమధ్యగ) భీష్మద్రోణప్రముఖతః (భీష్మద్రోణుల ఎదుటను) సర్వేషామ్ చ (సకల) మహీక్షితామ్ (రాజులముందఱను) రథోత్తమమ్ (రథశ్రేష్ఠమును) స్థాపయిత్వా (నిల్పి), పార్థ (అర్జునా,) ఏతాన్ సమవేతాన్ (ఈ కూడిన) కురూన్ (కౌరవులను) పశ్య (చూడుము) ఇతి (అని) ఉవాచ (పల్కెను). ౨౪-౨౫

పార్థః (అర్జునుడు) తత్ర (ఆ) ఉభయోః (రెండు) సేనయోః అపి (సేనలలోను) స్థితాన్ (ఉన్న) పితౄన్ (భూరిశ్రవాది పితృసములను) అథ (మఱియును) పితామహాన్ (భీష్మాదులగు తాతలను) ఆచార్యాన్ (ద్రోణాదులగు గురువులను) మాతులాన్ (శల్యుడు మున్నగు మేనమామలను) భ్రాతౄన్ (దుర్యోధనాదులగు భ్రాతలను) పుత్రాన్ (లక్ష్మణుడు మున్నగు పుత్రస్థానీయులను) పౌత్రాన్ (మనుమలను) తథా (మఱియు) సఖీన్ (అశ్వత్థామాదులగు స్నేహితులను) శ్వశురాన్ (మామలను) సుహృదః చ ఏవ (కృతవర్మాదిమిత్రులనుగూడ) అపశ్యత్ (చూచెను). ౨౬

సేనలమధ్యగ, భీష్మద్రోణులయొక్కయు, తదితరులగు మహీపతులయొక్కయు సమ్ముఖమున రథోత్తమమును నిల్పి, "పార్థా, యుద్ధమొనర్పగూడిన ఈ కౌరవులను చూడుము!" అని వచించెను. ౨౪-౨౫

అప్పుడు పార్థుడు రెండుసేనలలోనున్న భూరిశ్రవాది పితృసములను, భీష్మాదులగు పితామహులను,

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తాన్ సమీక్ష్య స కౌంతేయః సర్వాన్ బంధూ నవస్థితాన్.
కృపయా పర యావిష్టో విషీద న్నిద మబ్రవీత్.　　౨౭

అర్జున ఉవాచ :　　[తాన్,*
దృష్ట్వేమాన్ స్వజనాన్ కృష్ణ యుయుత్సూన్ సముపస్థి
సీదంతి మమ గాత్రాణి ముఖం చ పరిశుష్యతి.　　౨౮

సః (ఆ) కౌంతేయః (అర్జునుడు) అవస్థితాన్ (ఉండిన) తాన్ (ఆయా) బంధూన్ సర్వాన్ (బంధుగులనందఱిని) సమీక్ష్య (చూచి) పరయా (మిక్కుటమగు) కృపయా (దయచేత) ఆవిష్టః (ఆవేశింపబడి) విషీదన్ (దుఃఖించుచు) ఇదమ్ (ఇట్లు) అబ్రవీత్ (పల్కెను). ౨౭

అర్జునః (అర్జునుడు) ఉవాచ (పల్కెను):—కృష్ణ (శ్రీకృష్ణా,) సమవేతాన్ (కూడిన) యుయుత్సూన్ (యుద్ధాభిలాషులైన) ఇమాన్ (ఈ) స్వజనాన్ (బంధుగులను) దృష్ట్వా(కాంచి) మమ (నా) గాత్రాణి (సర్వాంగములు) సీదంతి (పట్టుదప్పిపోవుచున్నవి) ముఖం చ (నోరు కూడ) పరిశుష్యతి (ఎండిపోవుచున్నది) మే శరీరే(నా దేహమున) వేపథుః

ద్రోణుడు మున్నగు ఆచార్యులను, శల్యాదులగు మేనమామలను, దుర్యోధనాదులగు భ్రాతృగణమును, లక్ష్మణాదులగు పుత్రస్థానీయులను, పౌత్రులను, అశ్వత్థామాది మిత్రగణమును, కృతవర్మాదులగు స్నేహితులను గాంచెను.　　౨౬

అర్జును డటనున్న ఆబంధుగుల నందఱిని గాంచి, అత్యంతము దయార్ద్ర-చిత్తుడై, ఇట్లు పల్కెను.　　౨౭

---

* దృష్ట్వేమం స్వజనం కృష్ణ, యుయుత్సుం సముపస్థితమ్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వేపథుశ్చ శరీరే మే రోమహర్షశ్చ జాయతే,
గాండీవం స్రంసతే హస్తాత్ త్వక్చైవ పరిదహ్యతే. ౨౯
న చ శక్నో మ్యవస్థాతుం భ్రమతీవ చ మే మనః,
నిమిత్తాని చ పశ్యామి విపరీతాని కేశవ. ౩౦

చ (కంపమును) రోమహర్షః చ (రోమాంచమును) జాయతే (కలుగుచున్నవి) హస్తాత్ (చేతినుండి) గాండీవః (గాండీవధనువు) స్రంసతే (జారిపోవుచున్నది) త్వక్ చ (చర్మముకూడ) పరిదహ్యతే ఏవ (మండుచున్నది). ౨౮-౨౯

కేశవ (కృష్ణా,) అవస్థాతుం (స్థిరముగనుండ) న శక్నోమి (సమర్థుడ గాను) మే (నా) మనః చ (మనస్సుఅన్ననో) భ్రమతి ఇవ (తిరుగుచున్నట్లున్నది) విపరీతాని (అశుభసూచకములగు) నిమిత్తాని (శకునములను) పశ్యామి (కాంచుచున్నాడను). ౩౦

అర్జునుడు పల్కెను: కృష్ణా,¹ యుద్ధార్థమరుదెంచిన బంధువులజూడ, నా అవయవములన్నియును పట్టు తప్పిపోవుచున్నవి, నోరు ఎండుచున్నది. నా శరీరమున వణకు పుట్టుచున్నది, రోమములు నిక్కపొడుచుకొనుచున్నవి, చేతినుండి గాండీవము జారిపోవుచున్నది. చర్మము దగ్ధమగుచున్నట్లున్నది. ౨౮-౨౯

¹ (అ) భక్తదుఃఖకర్షిత్వాత్ కృష్ణః—భక్తులదుఃఖమును నాశనముచేయువాడు కృష్ణుడు. లేక భక్తుల నాకర్షించువాడు కృష్ణుడు.

(ఆ) కృషామి పృథివీం పార్థ భూత్వా కార్ష్ణాయసో హలః,
కృష్ణోవర్ణశ్చ మే యస్మా త్తస్మాత్కృష్ణోహమర్జున.

అర్జునా, నల్లయినుముతో జేయబడిన నాగలినై భూమిని దున్నుటవలనను, నా రంగు నల్లనైనదగుటచేతను నేను కృష్ణుడను.

Sri Vidyabharathi Book Centre, Sringeri.

CC-O. In Public Domain. Digitized by eGangotri

న చ శ్రేయోఽనుపశ్యామి హత్వా స్వజన మాహవే,
న కాంక్షే విజయం కృష్ణ న చ రాజ్యం సుఖాని చ. ౩౧
కిం నో రాజ్యేన గోవింద కిం భోగై ర్జీవితేన వా,
యేషా మర్థే కాంక్షితం నో రాజ్యం భోగాః సుఖాని చ. ౩౨

కృష్ణ (శ్రీకృష్ణా,) ఆహవే (యుద్ధమున) స్వజనమ్ (బంధువులను) హత్వా (చంపి) [కలిగెడు] శ్రేయః (శుభమును) న అనుపశ్యామి (చూడజాలకున్నాను) విజయం (యుద్ధజయమును) రాజ్యం చ (రాజ్యలాభమును) సుఖాని చ (సుఖములను) న కాంక్షే (కోరను). ౩౧

గోవింద (కృష్ణా,) నః (మనకు) రాజ్యేన (రాజ్యములో) కిం (ఏమి ప్రయోజనము) భోగైః (భోగములతో) జీవితేన వా (జీవితములతోను) కిం (ఏమి ప్రయోజనము) యేషామ్ అర్థే (ఎవరికొఱకు) నః (మనకు) రాజ్యం (రాజ్యమును) భోగాః (భోగములును) సుఖాని చ

కేశవా,[౧] నేనింక స్థిరముగ నుండజాలకున్నాను. నా మనస్సు చంచలమగుచున్నట్లున్నది, నే నమంగళ-సూచకములగు అపశకునముల జూచుచున్నాడను. ౩౦

కృష్ణా, యుద్ధమున బందుగుల జంపగాగలిగెడు మంచిని గ్రహింపజాలకున్నాడను. నేను యుద్ధమున జయమును బొందగోరను ; రాజ్యము, సుఖభోగములుకూడ నాకక్కఱలేదు. ౩౧

---

[౧] యస్మాత్త్వయైష దుష్టాత్మా హతః కేశీ జనార్దన
తస్మాత్ కేశవనామ్నాత్వం లోకే గోపో భవిష్యసి.
నీవలన దుష్టుడగు ఈ కేశి చంపబడుటచే నీవు జగత్తున కేశవ నామమున పేర్కొనబడెదవు. —వి. పు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

త ఇమేఽవస్థితా యుద్ధే ప్రాణాం స్త్యక్త్వా ధనాని చ,
ఆచార్యాః పితరః పుత్రా స్తథైవ చ పితామహాః,
మాతులాః శ్వశురాః పౌత్రాః శ్యాలాః సంబంధిన స్తథా.

(సుఖములును) కాంక్షితం (కోరబడినదో) తే ఇమే (ఆ ఈ) ఆచార్యాః (ఆచార్యులు) పితరః (తండ్రులు), పుత్రాః (పుత్రులు) తథా చ (మఱియును) పితామహాః ఏవ (పితామహులును) మాతులాః (మేనమామలు) శ్వశురాః (మామలు) పౌత్రాః (మనుమలు) శ్యాలాః (బావమఱఁదులు) తథా (మఱియు) సంబంధినః (చుట్టములు) ప్రాణాన్ (ప్రాణములను) ధనాని చ (సంపదలను) త్యక్త్వా (వదలి) యుద్ధే (రణభూమియందు) అవస్థితాః (నిలిచియున్నారు). ౩౨-౩౩

గోవిందా,[౧] మనకు రాజ్యముతోగాని, సుఖభోగములతోగాని, జీవితముతోగాని ప్రయోజనమేమున్నది? ఏలయన, ఎవరికొఱకు మనము రాజ్యమును, భోగములను సుఖములను గోరుచుంటిమో, ఆ గురువులు, తండ్రులు, పుత్రులు, పితామహులు, మేనమామలు, మామలు, మనుమలు, బావలు, చుట్టములును ధనప్రాణముల ఆశను వదలి ఈ యుద్ధమునకు అరుదెంచినారు. ౩౨-౩౩

---

౧ (అ) నష్టాం వై ధరణీం పూర్వమవిందం యద్గుహాగతాం,
గోవింద ఇతి తేనాహం దైవై ర్వాగ్భిరభిష్టుతః.

పూర్వము రసాతలమునబడి నష్టముకాబోవు పృథివినుద్ధరించుటచే, నన్ను దేవతలు గోవిందుడవని స్తుతించిరి. —భార.

(ఆ) అహంకిలేంద్రో దేవానాం త్వం గవామింద్రతాం గతః,
గోవింద ఇతి లోకాస్త్వాం స్తోష్యంతి భువి శాశ్వతమ్.

నేను దేవతలకు ఇంద్రుడను, నీవు గోవులకు ఇంద్రుడవు కనుక నిన్ను జనులు గోవిందుడవని స్తుతింతురు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఏతా న్న హంతు మిచ్ఛామి ఘ్నతో౽పి మధుసూదన,
అపి త్రైలోక్యరాజ్యస్య హేతోః, కిం నుమహీకృతే.
నిహత్య ధార్తరాష్ట్రాన్ నః కా ప్రీతిః స్యా జ్జనార్దన?
పాప మే వాశ్రయేదస్మాన్ హ త్వైతా నాతతాయినః. ౩౫

మధుసూదన (కృష్ణా,) [మనల] ఘ్నతః అపి (చంపుచున్నవారి నైనను) ఏతాన్ (వీరిని) త్రైలోక్యరాజ్యస్య (త్రిలోకాధిపత్యపు) హేతోః అపి (నిమిత్తమైనను) హంతుం (వధింప) న ఇచ్ఛామి (కోరను) మహీకృతే కిం ను (ఇక భూలోకరాజ్యముకొఱకు చెప్పవలెనా?). ౪౩

జనార్దన (కృష్ణా,) ధార్తరాష్ట్రాన్ (దుర్యోధనాదులను) నిహత్య (చంపి) నః(మనకు) కా(ఏమి) ప్రీతి(సంతోషము) స్యాత్(లభించును) ఏతాన్(ఈ) ఆతతాయినః(హననోద్యుక్తులను) హత్వా[చంపి(తిమేని)] అస్మాన్ (మనల) పాపమ్ ఏవ (పాపమే) ఆశ్రయేత్ (ఆశ్రయించును, చుట్టుకొనును). ౩౫

[నీవు వీరిని జంపకపోయినను వీరు నిన్ను వధింతురు, కనుక వీరిని వధించి రాజ్యమును భోగింపుము, అందువా :] మధుసూదనా,[౧] మనలను వీరు వధించినను, నాకు వీరిని జంప నిష్టములేదు. పృథివిమాట ఏమి, త్రిలోకరాజ్యమును బొందుటకైనను వీరిని జంప నిచ్ఛింపను. ౩౪

---

[౧] కర్ణమిశ్రాద్భవం చాపి మధుం నామ మహాసురమ్,
బ్రహ్మణోపచితం కుర్వన్ జఘాన పురుషోత్తమః.
తస్య తాత వధా దేవ దేవదానవమానవాః,
మధుసూదన ఇ త్యాహుః ఋషయ శ్చ జనార్దనమ్.

బ్రహ్మకు ఉపకారమొనర్ప మధువను రాక్షసుని పురుషోత్తముడు వధించెను. కనుక జనులు జనార్దనుని మధుసూదనుడని పేర్కొందురు.

—భార.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తస్మాన్నార్హా వయం హంతుం ధార్తరాష్ట్రాన్ సబాంధవాన్,
స్వజనం హి కథం హత్వా సుఖినః స్యామ మాధవ.

తస్మాత్ (అందువలన) సబాంధవాన్ (బంధుయుతులగు) ధార్తరాష్ట్రాన్ (ధృతరాష్ట్రుని పుత్రులను) హంతుం (వధించుటకు) వయం (మనము) న అర్హాః (తగినవారముకాము) మాధవ (కృష్ణా,) హి (కనుక) స్వజనం (బందుగుల) హత్వా (చంపి) [మనము] కథం (ఎట్లు) సుఖినః స్యామ (సుఖులముకాగలము?) ౩౬-౩౭

జనార్దనా, దుర్యోధనాదులనుజంప మనకు గలిగెడు సంతోషమేమి? ఈ ఆతతాయుల[1] నందఱినిజంప[2] మనకు లభించునది పాపమే![3] ౩౫

కనుక, దుర్యోధనాదులను, వారి బంధువులను జంపుట మనకు తగదు. మాధవా, కావలసినవారిని జంపి మనమెట్లు సుఖింపగలము? ౩౬-౩౭

---

[1] అగ్నిదో గరదశ్చైవ శస్త్రపాణి ర్ధనాపహః,
క్షేత్రదారాపహారీ చ షడేతే ఆతతాయినః.

ఇంటికి నిప్పంటించువాడు, విషమును బెట్టువాడు, చంపుటకై అస్త్రమును బూనువాడు, ధనాపహారి, భూమినపహరించువాడు, దారాపహారి—ఈ ఆఱుగురును ఆతతాయులు.

[2] అర్థ (నీతి) శాస్త్రానుసారము ఆతతాయిని వధించుట దోషము కాకపోయినను, ధర్మశాస్త్రానుసారము ఆచార్యాదులను ఆతతాయులైనను వధించుట నిషిద్ధము - అని అర్జునుని అభిప్రాయము.

[3] కనుక, ఇట్టి వధవలన పరలోకమునగాని, ఇహలోకమునగాని ఎట్టి ప్రయోజనము సిద్ధింపదు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యద్య ప్యేతే న పశ్యంతి లోభోపహతచేతసః,
కులక్షయకృతం దోషం మిత్రద్రోహే చ పాతకమ్. ౩౮
కథం న జ్ఞేయ మస్మాభిః పాపా దస్మా న్నివ ర్తితుమ్,
కులక్షయకృతం దోషం ప్రపశ్యద్భి ర్జనార్దన. ౩౯
కులక్షయే ప్రణశ్యంతి కులధర్మాః సనాతనాః,
ధర్మే నష్టే కులం కృత్స్న మధర్మో ఽభిభవ త్యుత. ౪౦

ఏతే (ఈ దుర్యోధనాదులు) లోభ-ఉపహత-చేతసః (లోభ దూషిత చిత్తులై) కులక్షయకృతమ్ (వంశ నాశనమువలనకలుగు) దోషం (దోషమును) మిత్రద్రోహే (మిత్రద్రోహమునననగు) పాతకం చ (పాపమును) యద్యపి న పశ్యంతి (గుర్తింపజాలకపోయినను) జనార్దన (కృష్ణా,) కులక్షయకృతం (వంశనాశనమువలననగు) దోషం (దోషమును) ప్రపశ్యద్భిః (చూచుచున్న) అస్మాభిః (మనచేత) అస్మాత్ (ఈ) పాపాత్ (పాపమునుండి) నివర్తితుమ్ (నివర్తిల్లుటకు) కథం (ఎట్లు) నజ్ఞేయమ్ (తెలియదగినదికాదు?) ౩౮-౩౯

కులక్షయే (కులనాశమున) సనాతనాః (శాశ్వతములగు) కుల ధర్మాః (కులధర్మములు) ప్రణశ్యంతి (వినష్టములగును) ఉత (మఱియు) ధర్మే (ధర్మము) నష్టే (నశింప) అధర్మః (అనాచారము) కులమ్

[బంధువధవలననగు పాపమును లెక్కచేయకయే వీరు యుద్ధప్రవృత్తులైనట్లు, నీవుగూడ యుద్ధమొనర్చి రాజ్యమును భోగింపకూడదా? అందువా, మఱి:] వీరు రాజ్యలోభమున వివేకమును త్యజించి, కులక్షయమువలన గలిగెడు దోషమును, మిత్రద్రోహమునననగు పాపమును గ్రహింపజాలకున్నారు. జనార్దనా, వంశనాశమువలన కలుగు దోషమును గుర్తించుచున్న మన మీ పాపమునుండి నివర్తిల్లుటకు దెలియనివార మెట్లు కాదగుదుము? ౩౮-౩౯

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అధర్మాభిభవాత్ కృష్ణ ప్రదుష్యంతి కులస్త్రియః,
స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణసంకరః. ౪౧

(వంశము) కృత్స్నమ్ (అంతటిని) అభిభవతి (వశమొనర్చుకొనును). ౪౦

కృష్ణ (కృష్ణా,) అధర్మ-అభిభవాత్ (అధర్మాక్రమణమున) కులస్త్రియః (కులస్త్రీలు) ప్రదుష్యంతి (చెడిపోవుదురు); స్త్రీషు (ఆడువారు) దుష్టాసు (చెడిపోవ) వార్ష్ణేయ (కృష్ణా,) వర్ణసంకరః (వర్ణసంకరము) జాయతే (కలుగును). ౪౧

కులనాశమగుటచే సనాతనములగు కులధర్మములు వినష్టములగును; ధర్మములు నష్టమైన, కులమంతయు అనాచారమయమగు అధర్మమున గప్పబడిపోవును. ౪౦

కృష్ణా, అధర్మాక్రమణమున కులస్త్రీలు వినష్టలగుదురు; వృష్ణికుల-సంభవా, కులస్త్రీలు చెడిన వర్ణసంకరంమగును. ౪౧

---

౧ వర్ణసంకర లక్షణములు :

వ్యభిచారేణ వర్ణానామ్ అవేద్యావేదనేన చ,
స్వకర్మాణాం చ త్యాగేన జాయతే వర్ణసంకరః.

వర్ణవ్యభిచారము, (అధమవర్ణమునకు జెందిన పురుషులతో ఉత్తమవర్ణములకు జెందిన కన్యలవివాహము) అవేద్యావేదనము, (మాతృసపిండులు, పితృ సమానప్రవర, సగోత్రమునకు జెందిన కన్యలతో వివాహము) స్వకర్మత్యాగము (స్వవర్ణ-విహితములగు కర్మలను త్యజించుట)—ఈ మూడిటివలన వర్ణసంకరముత్పన్నమగును.—మను.౧౦-౨౪

ప్రతిలోమ్యేన యత్ జన్మ స జ్ఞేయో వర్ణసంకరః.

ప్రతిలోమక్రమమున (ఉత్తమవర్ణమునకు జెందిన స్త్రీలకును అధమవర్ణమునకు జెందిన పురుషులకును) సంతానము జన్మించిన వర్ణసంకర మనబడును. —నారద. ౧౨-౧౦౨

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్య చ,
పతంతి పితరో హ్యేషాం లుప్తపిండోదకక్రియాః. ౪౨
దోషై రేతైః కులఘ్నానాం వర్ణసంకరకారకైః,
ఉత్సాద్యంతే జాతిధర్మాః కులధర్మాశ్చ శాశ్వతాః. ౪౩

సంకరః (సంకరము) కులఘ్నానాం (కుల నాశకులకు) కులస్యచ (కులమంతటికి) నరకాయ ఏవ (నరకకారణమే యగును) హి (ఏలన) ఏషాం చ (వీరి) పితరః (పితృపురుషులుగూడ) లుప్త-పిండ-ఉదక-క్రియాః (పిండదాన, తర్పణక్రియలు లేనివారై) పతంతి (నరకమున బడుదురు). ౪౨

ఏతైః (ఈ) వర్ణ-సంకర-కారకైః (వర్ణ-సంకర-కారణములగు) దోషైః (దోషములచేత) కులఘ్నానాం (కులనాశకుల) శాశ్వతాః (సనాతనములగు) జాతి ధర్మాః (వర్ణధర్మములు) కులధర్మాః చ (కుల ధర్మములును, ఆశ్రమధర్మములును) ఉత్సాద్యంతే (ఉత్సన్నములు, సమూలముగ నశించినవి, అగుచున్నవి). ౪౩

వర్ణసంకరమైన కులనాశకులు నరకమునబడుచున్నారు; శ్రాద్ధతర్పణక్రియలు (పిండదాన మొనర్చు అధికారులు లేక పోవుటచే) లోపింప, వారి పితృపురుషులుగూడ నరకమున బడుచున్నారు. ౪౨

వర్ణసంకర కారణములగు ఈ దోషములవలన, కులనాశకుల సనాతన వర్ణధర్మములు,[౧] కులధర్మములు,[౨] ఆశ్రమధర్మములు,[౩] ఉత్సన్నము లగుచున్నవి. ౪౩

---

[౧] గీ. ౧౮-౪౨; ౪౪ చూ.

[౨] ఆయావంశములకు విశిష్టములగు సదాచారములు.

[౩] బ్రహ్మచర్య, గార్హస్థ్య, వానప్రస్థ, సన్న్యాసములను నాల్గు ఆశ్రమములకు శాస్త్రము విధించు ధర్మములు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఉత్సన్న కులధర్మాణాం మనుష్యాణాం జనార్దన,
నరకే నియతం వాసో భవతీ త్యనుశుశ్రుమ. ౪౪

అహో బత మహత్ పాపం కర్తుం వ్యవసితా వయమ్,
యద్ రాజ్యసుఖలోభేన హంతుం స్వజన ముద్యతాః. ౪౫

జనార్దన (కృష్ణా,) ఉత్సన్న కులధర్మాణాం (వినష్టకులధర్ములగు) మనుష్యాణాం (మానవులకు) నియతం (తప్పనిదై) నరకే (నరకమున) వాసః (వాసము) భవతి (కలుగును) ఇతి (అని) అనుశుశ్రుమ (గురుశిష్య-పరంపరగ వినుచున్నాము). ౪౪

అహో బత (అయ్యో!) వయం (మనము) మహత్ (గొప్ప) పాపం (పాపమును) కర్తుం (చేయ) వ్యవసితాః (పూనుకొంటిమి) యత్ (ఏమన) రాజ్య-సుఖ-లోభేన (రాజ్యసుఖలోభమున) స్వజనమ్ (బంధువుల) హంతుం ఉద్యతాః (వధింపబూనినవారమైతిమి). ౪౫

జనార్దనా, కులధర్మ[౧]-భ్రష్టులు తప్పక[౨] నరకమున నివసింతురు - ఇది మనము ఆచార్యపరంపరా క్రమమున వినిన విషయము. ౪౪

అయ్యో! మనమెట్టి మహాపాపమును జేయ దొరకొంటిమి! ఏలన, రాజ్యమువలన గలుగు సుఖాశచే బంధుగుల జంప నున్నారమే! ౪౫

---

[౧] ఇట, కులధర్మ శబ్దము జాతిధర్మములను ఆశ్రమధర్మములను గూడ సూచించుచున్నది.

[౨] తప్పని నరక - వాసమునకు కారణము: మనుష్యుడు మరణించిన వెనువెంటనే 'అతివాహిక' మనబడు దేహమతనికి లభించును. ప్రేతపిండ-దానమున దీనికి బదులుగ 'భోగదేహ' మనబడు శరీరము లభించును. సంవత్సరాంతమున సపిండీకరణ-శ్రాద్ధమొనర్ప, దీనికి బదులుగ మఱియొక దేహము లభించును. అప్పుడు, స్వకర్మానుసారము స్వర్గ నరకముల కరుగును—శుద్ధితత్త్వమున శ్రీరఘునందనుడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యది మా మప్రతీకార మశస్త్రం శస్త్రపాణయః,
ధార్తరాష్ట్రా రణే హన్యు స్త న్మే క్షేమతరం భవేత్. ४౬

సంజయ ఉవాచ :
ఏవ ముక్త్వార్జున స్సంఖ్యే రథోపస్థ ఉపావిశత్,
విసృజ్య సశరం చాపం శోకసంవిగ్నమానసః. ४౭

ఇతి శ్రీమహాభారతే భీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
అర్జునవిషాదయోగో నామ ప్రథమోఽధ్యాయః ॥౧॥

అప్రతీకారమ్ (ప్రతిఘటింపనివాడను) అశస్త్రం (నిరాయుధుడను నగు) మాం (నన్ను) శస్త్రపాణయః (శస్త్రధారులగు) ధార్తరాష్ట్రాః (ధృతరాష్ట్రుని పుత్రులు) రణే (యుద్ధమున) యది హన్యుః (చంపినను) తత్ (అది) మే (నాకు) క్షేమతరం (ఇంతకన్న మేలే) భవేత్ (అగును). ४౬

సంజయః (సంజయుడు) ఉవాచ (పల్కెను): — అర్జునః (అర్జునుడు) ఏవమ్ (ఇట్లు) ఉక్త్వా (పలికి) సంఖ్యే (యుద్ధమున) సశరం (బాణములతో గూడిన) చాపం (వింటిని) విసృజ్య (విడిచి) శోకసంవిగ్నమానసః (దుఃఖ-విదీర్ణ-చిత్తుడై) రథోపస్థే (రథమధ్యమున) ఉపావిశత్ (కూలబడెను). ४౭

ప్రతిఘటింపనివాడను, నిరాయుధుడనునగు నన్ను శస్త్రధారులగు దుర్యోధనాదులు యుద్ధమున జంపినను జంపుదురు గాక ! — ఆ చావు ఇంతకంటె మేలే యగును. ४౬

సంజయుడు వచించెను : అర్జునుడిట్లు పల్కి, ఎక్కుపెట్టిన విల్లును వీడి, శోకాకులచిత్తుడై రథమధ్యమున గూలబడెను. ४౭

(శ్లోకసంఖ్య ४౭.)

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ద్వితీయాధ్యాయము

సాంఖ్యయోగము

ద్వితీయే శోకసంతప్త మర్జునం బ్రహ్మవిద్యయా,
ప్రతిబోధ్య హరి శ్చక్రే స్థితప్రజ్ఞస్య లక్షణమ్.*

సంజయ ఉవాచ:

తం తథా కృప యావిష్ట మశ్రుపూర్ణాకులేక్షణమ్,
విషీదంత మిదం వాక్య మువాచ మధుసూదనః. ౧

శ్రీభగవానువాచ:

కుత స్త్వా కశ్మల మిదం విషమే సముపస్థితమ్,
అనార్యజుష్ట మస్వర్గ్య మకీర్తికర మర్జున. ౨

సంజయః (సంజయుడు) ఉవాచ (పల్కెను):—మధుసూదనః (శ్రీకృష్ణుడు) తథా (అట్లు) కృపయావిష్టం (దయావిష్టుడును) అశ్రు-పూర్ణ-ఆకుల-ఈక్షణమ్ (నీరునిండుటచే కలతపడిన కన్నులుగలవాడును) విషీదంతమ్ (విషాదమునొందుచున్నవాడును అగు) తమ్ (ఆ అర్జునుని గూర్చి) ఇదమ్ (ఈ) వాక్యమ్ (మాటను) ఉవాచ (పల్కెను). ౧

శ్రీభగవాన్(శ్రీకృష్ణుడు) ఉవాచ(పల్కెను):—అర్జున(అర్జునా,) విషమే(సంకటసమయమున) కుతః (ఎటనుండి) అనార్యజుష్టమ్(ఆర్యులు కానివారు పొందునదియును) అస్వర్గ్యమ్ (స్వర్గ-గతిరోధకమును)

సంజయుడు వచించెను:—ఈ రీతిగ, అర్జునుడు దయావిష్టచిత్తుడును, శోకించుచున్నవాడును అయ్యెను; అతని కన్నులు నీటితోనిండి కలతపడసాగెను. అప్పుడు శ్రీకృష్ణుడతనితో నిట్లనెను. ౧

---

* ద్వితీయాధ్యాయమున శ్రీహరి శోకసంతప్తుడగు అర్జునుని బ్రహ్మవిద్యచేత ప్రబోధించి, స్థితప్రజ్ఞుని లక్షణములు చెప్పును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

క్లైబ్యం మాస్మ* గమః పార్థ నైతత్ త్వయ్యుపపద్యతే,
క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరంతప. ౩

అకీర్తికరమ్ (అపకీర్తిదాయకమును నగు) ఇదమ్ (ఈ) కశ్మలమ్ (మోహము) త్వా (నిను) సముపస్థితమ్ (దాపురించినది?) ౨

పార్థ (అర్జునా) క్లైబ్యం (కాతరత) మాస్మగమః (పొందకుము) ఏతత్ (ఇది) త్వయి (నీకు) న ఉపపద్యతే (తగదు) పరంతప (శత్రుతాపనా,) క్షుద్రమ్ (తుచ్ఛమగు) హృదయ-దౌర్బల్యమ్ (మనస్సునందలి అధైర్యమును) త్యక్త్వా (విడిచి) ఉత్తిష్ఠ (లెమ్ము). ౩

శ్రీభగవానుడు[౧] పలికెను:—అర్జునా, ఈ సంకట సమయమున, ఆర్యులకు తగనిదియును, స్వర్గప్రతిబంధకమును, అపకీర్తిదాయకమును నగు ఈ మోహము నీ కెట్లు దాపురించినది? ౨

అర్జునా, కాతరతను బొందకుము. ఇది నీకు తగదు. శత్రుతాపనా, తుచ్ఛమగు ఈ హృదయదౌర్బల్యమును త్యజించి, యుద్ధమొనర్ప సంసిద్ధుడవు కమ్ము, లెమ్ము. ౩

---

* మాగచ్ఛ ఇతి పాఠాంతరః.

౧ (అ) ఐశ్వర్యస్య సమగ్రస్య వీర్యస్య యశసః శ్రియః,
జ్ఞానవైరాగ్యయోశ్చైవ షణ్ణాం భగ ఇతీరణా.
వసంతి యత్రభూతాని భూతాత్మన్యఖిలాత్మని,
సర్వభూతేష్వశేషేషు వకారార్థ స్తతోఽవ్యయః.

జ్ఞానైశ్వర్య యశోవీర్యవైరాగ్యలక్ష్ములకు 'భగ' మను సంజ్ఞ, వీనితో నొప్పువాడును, భూతము లన్నియు తనయందు గలవాడును భగవానుడు. —వి. పు. ౬-౫-౭౪, ౭౫

(ఆ) ఉత్పత్తిం ప్రళయం చైవ భూతానా మాగతిం గతిమ్,
వేత్తి విద్యా మవిద్యాం చ స వాచ్యో భగవా నితి.

ప్రాణుల ఉత్పత్తివినాశములను, రాకపోకలను, విద్యావిద్యలను ఎఱిగినవాడు భగవత్ శబ్దవాచ్యుడు. —వి. పు. ౬-౫-౭౮

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అర్జున ఉవాచ :

కథం భీష్మ మహం సంఖ్యే ద్రోణం చ మధుసూదన,
ఇషుభిః ప్రతియోత్స్యామి పూజార్హా వరిసూదన. ౪

గురూ నహత్వా హి మహానుభావాన్*
శ్రేయో భోక్తుం భైక్ష్య మ పీహ లోకే,
హ త్వార్థకామాం స్తు గురూ ని హైవ
భుంజీయ భోగాన్ రుధిరప్రదిగ్ధాన్. ౫

అర్జునః (అర్జునుడు) ఉవాచ (పల్కెను):—అరిసూదన (శత్రు మర్దనా,) మధుసూదన (శ్రీకృష్ణా,) అహం (నేను) సంఖ్యే (యుద్ధమున) పూజార్హా (పూజనీయులగు) భీష్మమ్ ద్రోణమ్ చ ప్రతి (భీష్మద్రోణు లనెదిరించి) ఇషుభిః (బాణములతో) కథమ్ (ఎట్లు) యోత్స్యామి (యుద్ధమొనర్తును ?) ౪

హి (ఏలయన) మహానుభావాన్ (మహానుభావులగు) గురూన్ (గురు జనుల) అహత్వా (వధింపకుండ) ఇహలోకే (ఈలోకమున) భైక్ష్యమపి (భిక్షాన్నమైనను) భోక్తుం (తినుట) శ్రేయః (మేలు) గురూన్

అర్జునుడు పల్కెను:—శత్రుమర్దనా, మధుసూదనా, [భయపడి యుద్ధమొనర్పనని నేననుచుండుట లేదు, ఇది అధర్మము, అన్యాయము] భీష్మద్రోణాదులు పూజనీయులు. [వాగ్యుద్ధమే తగనిపట్ల] వారిమీద బాణముల నెట్లు విడుతును ? ౪

[వారిని వధింపనిచో, నీ బ్రతుకు తెరువేమి? అందువా:] మహానుభావులగు గురుజనుల వధింపకుండ, భిక్షాన్న

* మహానుభావాన్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నచైతద్ విద్మః కతరన్నో గరీయో
యద్వా జయేమ యది వా నో జయేయుః,
యానేవ హత్వా న జిజీవిషామ స్తేఽ-
వస్థితాః ప్రముఖే ధార్తరాష్ట్రాః. ౬

(గురుజనుల) హత్వాతు (చంపితినేని) రుధిరప్రదిగ్ధాన్ (రక్తసిక్తము లగు) అర్థకామాన్ (ధనసంపదలను, కామ్యవస్తువులను) భోగాన్ (భోగ్య విషయములను) ఇహ ఏవ (ఈ జగత్తుననే) భుంజీయ (అనుభ వింతును). ౫

యద్వాజయేమ (మనము జయము నందినను) యది వా (లేక) నః (మనల) [వీరు] జయేయుః (జయించినను) [ఈ రెంటిలో] నః (మనకు) కతరత్ (ఏది) గరీయః (శ్రేయస్తరమో) ఏతత్ చ (ఇద్దానిని) న విద్మః (ఎఱుగము) యాన్ (ఎవరిని) హత్వా (చంపి) న జిజీవిషామః (జీవింపగోరమో) తే (ఆ) ధార్తరాష్ట్రాః ఏవ (దుర్యోధనాదులే) ప్రముఖే (ఎట్టయెదుట) అవస్థితాః (ఉన్నారు). ౬

గ్రహణ మొనర్చి జీవించినను, నాకు మేలే యగును, కాని, వారినిజంపుచో, వారి నెత్తురుతో తడిసిన ధనసంపదలను, కామ్యభోగములను కదా అనుభ వింతును. ౫

[అధర్మదోషము నంగీకరించి పోరినను] మనము వారిని జయించుటయా? లేక వారు మనలను జయించు టయా? – ఈ రెంటిలో నెయ్యది శ్రేయమో తెలియజాల కున్నాడను. [మఱియు, మన జయము పరాజయముతోడనే సమమగును.] ఎవరిని వధించి మనము జీవింప గోరమో, ఆ దుర్యోధనాదులే మనయెదుట నున్నారు. ౬

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కార్పణ్యదోషోపహత స్వభావః
పృచ్ఛామి త్వాం ధర్మసంమూఢచేతాః,
య చ్ఛ్రేయః స్యా న్నిశ్చితం బ్రూహి త న్మే
శిష్య స్తేఽహం శాధి మాం త్వాం ప్రపన్నమ్. ౭
న హి ప్రపశ్యామి మ మాపనుద్యాత్
యచ్ఛోక ముచ్ఛోషణ మింద్రియాణామ్,

† కార్పణ్య-దోష-ఉపహత-స్వభావః (దైన్యదోషాభి-భూత స్వభావుడను) ధర్మసమ్మూఢచేతాః (ధర్మాధర్మ వివేక - రహిత మనస్కుడనునగు) [నేను] త్వామ్ (నిన్ను) పృచ్ఛామి (అడుగుచున్నాడను) మే (నాకు) యత్ (ఏది) శ్రేయః (మేలు) స్యాత్ (అగునో) తత్ (అది) నిశ్చితమ్ (నిశ్చయపూర్వకముగ) బ్రూహి (చెప్పుము) అహమ్ (నేను) తే(నీ) శిష్యః (శిష్యుడను) త్వామ్ (నిన్ను) ప్రపన్నమ్ (శరణుజొచ్చినవాడనగు) మామ్ (నన్ను) శాధి (శాసింపుము). ౭

[కులక్షయ భయమునను, వీరిని జంపి యెట్లు జీవింపగలను అను] దీనతాదోషమున నా శౌర్యస్వభావము డిల్లవడినది; నాచిత్తము ధర్మసందేహమునఁ జిక్కుకొన్నది. నేను నిన్ను ప్రార్థించుచున్నాడను, నా కేది శుభకరమో నిశ్చయించి చెప్పుము. నేను నీ శిష్యుడను. శరణాగతుడను, నన్ను శాసింపుము. ౭

---

† యో వా ఏతదక్షరం గార్గి అవిదిత్వా అస్మాత్ లోకాత్ ప్రైతిసకృపణః.
ఎవ డీ అక్షరబ్రహ్మమును దెలిసికొనకుండ ఇహలోకమునుండి నిష్క్రమించునో అతడు కృపణుడు. —బృహ. ఉ. ౩-౮-౧౦

యుద్ధత్యాగ మొనర్చి భిక్షావృత్తిని గ్రహించుట క్షత్రియధర్మ మగునో కాదో నిశ్చయింపజాలకున్నాడను.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అవాప్య భూమా వసపత్న మృద్ధమ్
రాజ్యం సురాణా మపి చాధిపత్యమ్. ౮

సంజయ ఉవాచ:

ఏవముక్త్వా హృషీకేశం గుడాకేశః పరంతపః,*
న యోత్స్య ఇతి గోవింద ముక్త్వా తూష్ణీం బభూవ హ.

భూమా (పృథివియందు) అసపత్నమ్ (శత్రుశూన్యమును) ఋద్ధమ్ (సమృద్ధమునునగు) రాజ్యమ్ (రాజ్యమును) సురాణామపి ఆధిపత్యం చ (దేవతలమీద అధికారము, స్వర్గరాజ్యమును) అవాప్య (పొందినను) యత్ (ఏది) మమ (నా) ఇంద్రియాణామ్ (ఇంద్రియముల) ఉత్-శోషణమ్ (ఎండించివేయుచున్న) శోకమ్ (శోకమును) అపనుద్యాత్ (నివారింపగలదో) [దానిని] న హి ప్రపశ్యామి (కనుగొనజాలకున్నాడను). ౮

సంజయః (సంజయుడు) ఉవాచ (పల్కెను):—పరంతపః (శత్రుతాపకుడగు) గుడాకేశః (అర్జునుడు) హృషీకేశమ్ (శ్రీకృష్ణునితో) ఏవమ్ (ఇట్లు) ఉక్త్వా (పలికి) [నేను] న యోత్స్యే (యుద్ధమొనర్పను) [అనెను]—ఇతి (ఇట్లు) గోవిందమ్ (కృష్ణునితో) ఉక్త్వా (పలికి) తూష్ణీం బభూవ హ (మౌనమును దాల్చెను). ౯

[నన్నే ఆలోచించి ఒనర్పుమందువా:] శత్రువిహీనమును, సమృద్ధమునునగు భూలోకరాజ్యమునేకాదు స్వర్గాధిపత్యమునుబొందిననుగూడ, ఇంద్రియసంతాపకరమగు ఈశోకమును నివారించు ఉపాయమును కనుగొనజాలకున్నాడను. ౮

సంజయుడు పల్కెను: శత్రుతాపనుడును, జితనిద్రు

* పరంతప.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

త మువాచ హృషీకేశః ప్రహస న్నివ భారత,
సేనయో రుభయో ర్మధ్యే విషీదంత మిదం వచః.౧౦

శ్రీభగవానువాచ :

అశోచ్యా నన్వశోచ స్త్వం ప్రజ్ఞావాదాం శ్చ భాషసే,
గతాసూ నగతాసూంశ్చ నానుశోచంతి పండితాః. ౧౧

భారత (ధృతరాష్ట్రా,) హృషీకేశః (శ్రీకృష్ణుడు) ఉభయోః (రెండు) సేనయోః మధ్యే (సేనల నడుమ) [నిలిచి], విషీదంతమ్ (విషణ్ణుడగుచున్న) తమ్ (ఆ) అర్జునమ్ (అర్జునునిగూర్చి) ప్రహసన్ ఇవ (చులకనజేయుచున్నవానివలె, చిఱునగవుతో) ఇదమ్ (ఈ) వచః (వాక్కును) ఉవాచ (పల్కెను). ౧౦

శ్రీభగవాన్ (శ్రీకృష్ణుడు) ఉవాచ (పల్కెను):—త్వమ్ (నీవు) అశోచ్యాన్ (శోకింపదగని వారికొఱకు) అను + అశోచః (దుఃఖించుచున్నాడవు) ప్రజ్ఞావాదాన్ చ (జ్ఞానులకు తగిన పల్కులనేమో) భాషసే (పల్కుచున్నాడవు) పండితాః (జ్ఞానులు) గత + అసూన్ (మృతులనుగుఱించిగాని) అగత + అసూన్ చ (జీవించియున్నవారినిగుఱించిగాని) న అనుశోచంతి (దుఃఖింపరు). ౧౧

డునునగు అర్జునుడు శ్రీకృష్ణునితో నిట్లు పల్కి 'నేను యుద్ధమొనర్పను' అని వచించి మౌనమును దాల్చెను. ౯

ధృతరాష్ట్రా, శ్రీకృష్ణుడు రెండుసేనల నడుమ [నిలిచి] విషాదగ్రస్తుడైన అర్జునుని ఉపహసించుచు ఇట్లు పల్కెను. ౧౦

[దేహాత్మ-భేదము తెలియకపోవుటవలన, అర్జునునకీ శోకము ఘటిల్లినది ; దేహాత్మ - భేదనిరూపణకొఱకు] శ్రీభగవానుడు పల్కెను! శోకింపదగనివారిగూర్చి నీవు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

న త్వేవాహం జాతు నాసం, న త్వం నేమే జనాధిపాః,
న చైవ న భవిష్యామః సర్వే వయ మతఃపరమ్. ౧౨

జాతు (ఒకప్పుడు) అహమ్ (నేను) న తు ఆసమ్ (లేకుంటిని అనుట) న త్వమ్ (నీవును) ఇమే (ఈ) జనాధిపాః (రాజులును) న (లేకుంటిరనుట) న (లేదు) అతః పరమ్(ఇకమీదట) వయమ్ (మనము) సర్వే (అందఱము) న చ భవిష్యామః (ఉండబోమనుట) న ఏవ (లేనేలేదు). ౧౨

[యుద్ధార్థమరుదెంచిన బంధువులజూడ ... నోరు ఎండిపోవు చున్నది. (గీ. ౧. ౨౯.) అని] దుఃఖించుచున్నాడవు. [ఈ మోహాము నీ కెట్లు దాపురించినది? (గీ. ౨. ౨.) అని నిన్ను ప్రబోధించి యుంటిని.] అయ్యో, జ్ఞానివలె భాషించు చున్నాడవు. [యథార్థ] జ్ఞానులు మరణించినవారిని గుఱించి గాని, జీవించియున్నవారిని గుఱించిగాని [నేను లేకున్న వీరెట్లు జీవింతురని] దుఃఖింపరు. ౧౧

[దుఃఖింపవలసిన అగత్యము లేదు; పరమేశ్వరుడనగు] నేనును, నీవును, ఈ రాజులును పూర్వ మొకప్పుడు లేకుంటి మనుట సత్యముకాదు. ఈ శరీరధారణకుపూర్వము మన మందఱమును నిత్యాత్మస్వరూపమున నుంటిమి. ఈ దేహ త్యాగానంతరము, మనమెవ్వరము నశింపము. వర్తమాన కాలమునగూడ మనము నిత్యఆత్మ-స్వరూపముననున్నాము. భవిష్యత్తునగూడ నుందుము. [నీవును, రాజులును జీవు లగుటచే నా అంశలై నిత్యులగుచున్నారు].[1] ౧౨

---

[1] జీవుడు పర[illegible] అని శంకరులు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

దేహినో ఽస్మిన్ యథా దేహే కౌమారం యౌవనం జరా,†
తథా దేహాంతరప్రాప్తి; ర్ధీర స్తత్ర న ముహ్యతి. ౧౩
మాత్రాస్పర్శాస్తు కౌంతేయ శీతోష్ణసుఖదుఃఖదాః,
ఆగమాపాయినో ఽనిత్యా స్తాం స్తితిక్షస్వ భారత. ౧౪

దేహినః (దేహాభిమానియగు జీవునకు) అస్మిన్ (ఈ) దేహే (స్థూలశరీరమున) కౌమారమ్ (బాల్యము) యౌవనమ్ (యౌవనము) జరా (వార్ధక్యము) యథా (ఎట్లో) తథా (అట్లే) దేహాంతరప్రాప్తిః (మృత్యువు, అన్యదేహధారణము కలుగుచున్నది) తత్ర (దాన) ధీరః (జ్ఞాని) న ముహ్యతి (మోహగ్రస్తుడు కాడు, శోకింపడు). ౧౩

కౌంతేయ (అర్జునా,) మాత్రాస్పర్శాః తు * (ఇంద్రియములును తద్విషయములును) శీత - ఉష్ణ - సుఖ - దుఃఖదాః (శీతోష్ణములను, సుఖదుఃఖములను ఒసగునవి); ఆగమాపాయినః (ఉత్పత్తివినాశశీలములు) అనిత్యాః (అనిత్యములు) [కనుక] భారత (అర్జునా,) తాన్ (ఈ మాత్రాస్పర్శలను) తితిక్షస్వ (సహింపుము). ౧౪

[ఈశ్వరుడవగు నీకు జనన-మరణములు లేకుంటసత్యమే, జీవునికన్ననో ఇవియుంట ప్రసిద్ధమే అన:] దేహాభిమానియగు జీవునకు ఈ దేహమున బాల్య, యౌవన, వార్ధక్యములు, క్రమముగ కలుగుచున్నను జీవున కెట్టిమార్పును కలుగుట లేదు. అట్లే, దేహాంతరప్రాప్తియైనను జీవున కెట్టిమార్పును కలుగదు. కనుక, జ్ఞానులీవిషయమున శోకింపరు. ౧౩

[నేను దుఃఖించునది వారికొఱకుకాదు. వారి వియోగమున నాకే దుఃఖము కలుగునని భయపడుచున్నాను,

---

† విసర్గాద్యాః శ్మశానాంతా భావా దేహస్య నాత్మనః. -భా.౧౧,౭,౪౮.

* మీయంతే జాయంతే ఆభిః శబ్దాదివిషయాః ఇతి మాత్రాః = ఇంద్రియములు. అవి త్వక్చక్షుఃకర్ణజిహ్వాఘ్రాణములు. స్పృశ్యంతే ఇతి స్పర్శాః = ఇంద్రియవిషయములు. అవి శబ్దస్పర్శరూపరసగంధములు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యం హి న వ్యథయం త్యేతే పురుషం పురుషర్షభ,
సమదుఃఖసుఖం ధీరం సో ఽమృతత్వాయ కల్పతే. ౧౫
నాసతో విద్యతే భావో నాభావో విద్యతే సతః,
ఉభయో రపి దృష్టో ఽన్త స్త్వనయో స్తత్త్వదర్శిభిః.౧౬

పురుష-ఋషభ (పురుష-శ్రేష్ఠా,) ఏతే (ఈ శీతోష్ణాదులు) సమదుఃఖసుఖమ్ (సుఖదుఃఖముల సమభావము నొందిన, చలింపని) యమ్ (ఏ) ధీరమ్ పురుషమ్ (ధీరవ్యక్తిని) న వ్యథయంతి (బాధపెట్టవో) సః హి (అతడు కదా) అమృతత్వాయకల్పతే (అమృతత్వమును, మోక్షమును ప్రాపించును). ౧౫

అసతః (అసద్వస్తువునకు) భావః (అస్తిత్వము, ఉనికి) న విద్యతే (లేదు) సతః (సద్వస్తువునకు) అభావః (వినాశము) న విద్యతే (లేదు) తు (కాని) తత్త్వదర్శిభిః (తత్త్వవేత్తలచే) అనయోః (ఈ) ఉభయోః అపి (రెంటియొక్కయు) అంతః (తుది. స్వరూపము) దృష్టః (చూడబడినది, ఉపలబ్ధము). ౧౬

అందువా :] కౌంతేయా, విషయేంద్రియసంయోగముననే శీతోష్ణములు, సుఖదుఃఖములు, అనుభూతము లగుచున్నవి. [అట్లే, ప్రియజన సంయోగవియోగములుగూడ సుఖదుఃఖముల నొసగుచున్నవి.] కాని, ఇవన్నియును అనిత్యములును, ఉత్పత్తి వినాశశీలములునునై యున్నవి. వీనినన్నిటిని [ధీరుడవగు] నీవు సహింపుము. ౧౪

[దుఃఖప్రతీకార ప్రయత్నముకంటె, తత్సహనమే మహాఫలప్రదము.] ఏలయన, పురుష-శ్రేష్ఠా, సుఖదుఃఖములకు చలింపని ఏ ధీరునకు శీతోష్ణాది ద్వంద్వములు వ్యథను గలిగింపవో, అతడే అమృతత్వమును బొందును. ౧౫

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అవినాశి తు త ద్విద్ధి యేన సర్వ మిదం తతమ్,
వినాశ మవ్యయ స్యాస్య న కశ్చిత్ కర్తు మర్హతి. ౧౭

యేన (దేనిచేత) ఇదమ్ సర్వమ్ (ఈ జగత్తంతయు) తతమ్ (పరివ్యాప్తమో) తత్ తు (అద్దానినే) అవినాశి (వినాశ-రహితముగ) విద్ధి (గ్రహింపుము) కశ్చిత్ (ఎవడును) అస్య (ఈ) అవ్యయస్య (అవ్యయాత్మకు) వినాశమ్ (వినాశమును) కర్తుమ్ (కూర్ప) న అర్హతి (సమర్థుడు కాడు). ౧౭

[శీతోష్ణాదులు అత్యంత దుస్సహములు, వీని నెట్లు సహింతును, సహించిన ఆత్మవినాశమే చేకూరగలదు— అను ఆశంక అసంగతము; ఏలయన, తత్త్వవిచారముచే వీనినన్నిటిని సహింపగలము.] అసత్తుకు [అనాత్మవస్తువులగు శీతోష్ణాదులకు ఆత్మయందు] ఉనికి లేదు; సద్వస్తువునకు (ఆత్మకు) వినాశము లేదు. తత్త్వవేత్తలు సదసద్వస్తువుల యథార్థస్వరూపమును సాక్షాత్కరించుకొనినారు. [ఇట్లు విచార మొనర్చి సహింపుము.] ౧౬
(గీ. ౧౩-౩౪, ౧౪-౧౯, ౧౫-౧౬, ౧౭-౧౮, చూ:)*

[సద్వస్తువునకు పూర్వశ్లోకమున సామాన్యముగ చెప్పబడిన అవినాశిత్వమే వివరింపబడుచున్నది:] ఏది ఈ [ఆగమాపాయి ధర్మాత్మకమగు దేహాది] జగత్తును

* సత్—భూత, భవిష్య, ద్వర్తమానకాలముల నుండునది. అసత్—మూడుకాలముల లేనిది, మఱియు వంధ్యాపుత్రునివలె ఉన్న యటుల దోపనిదికూడ. మిథ్య—లేకుండినను రజ్జుసర్పమువలె ఉన్న యటుల దోచునది. జగత్తు ఇట్లు మిథ్య, అసత్తు కాదు. సద్వస్తువగు ఆత్మ కెన్నడును వినాశము లేదు, దీని సత్త మూడుకాలముల నున్నది, అబాధితము. ఆత్మేతరము లెన్నడును సత్తు కాజాలవు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అంతవంత ఇమే దేహా నిత్యస్యోక్తాః శరీరిణః,
అనాశినోఽప్రమేయస్య తస్మాద్యుధ్యస్వ భారత. ౧౮
య ఏనం వేత్తి హంతారం యశ్చైనం మన్యతే హతమ్,
ఉభౌ తౌ న విజానీతో నాయం హంతి న హన్యతే. ౧౯

నిత్యస్య (నిత్యమును) అవినాశినః (అవినాశియును) అప్రమేయస్య (ప్రమాణాతీతమును) [అగు] శరీరిణః (ఆత్మదాల్చు) ఇమే (ఈ) దేహాః (శరీరములు) అంతవంతః (వినాశశీలములు, నశ్వరములు) ఉక్తాః (అని చెప్పబడినవి) భారత (అర్జునా,) తస్మాత్ (కనుక) యుధ్యస్వ (యుద్ధమొనర్పుము). ౧౮

యః (ఎవడు) ఏనమ్ (ఈ ఆత్మను) హంతారమ్ (చంపువానినిగ) వేత్తి (తలచునో) యః చ (మఱియు నెవడు) ఏనమ్ (దీనిని) హతః (చంపబడినవానిగ) మన్యతే (ఎంచునో) తౌ ఉభౌ (ఆ ఇరువురును) [తత్త్వమును] న విజానీతః (ఎఱుగనినారు) [ఏలయన] అయం (ఈ ఆత్మ) న హంతి (చంపదు) న హన్యతే (చంపబడదు). ౧౯

సర్వమును [సాక్షిస్వరూపమున] వ్యాపించియున్నదో, ఆ ఆత్మవస్తువు [స్వరూపము] అవినాశియని గ్రహింపుము. ఏలన, ఈ అవ్యయాత్మను వినష్టమొనర్పకలవారు లేరు. ౧౭

ఆత్మ ప్రత్యక్షాదిప్రమాణముల కతీతము, అవినాశి, నిత్యము; కాని, ఈ ఆత్మదాల్చు దేహములును నశ్వరములని [తత్త్వవేత్తలు] చెప్పుదురు, కనుక, యుద్ధమొనర్పుము. [క్షాత్రధర్మమును పరిత్యజింపకుము]. ౧౮

[భీష్మాదుల మృతిని గుఱించిన శోకము నివారింపబడినది, ఆత్మను హంతగదలచి 'వీరిని జంప గోరను' (గీ. ౧-౩౪)

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

న జాయతే మ్రియతే వా కదాచి-
న్నాయం భూత్వా ఽభవితా వా న భూయః,
అజో నిత్యః శాశ్వతో ఽయం పురాణో
న హన్యతే హన్యమానే శరీరే. ౨౦

అయమ్ (ఈ ఆత్మ) కదాచిత్ (ఒకప్పుడు) న జాయతే (పుట్టుచుండుటలేదు) న వా మ్రియతే (గిట్టుచుండుటయులేదు) భూత్వా (ఒకప్పుడుండి) భూయః (మరల) అభవితా (ఉండనిది) న (కాదు) [కనుక ఆత్మకు మృత్యువులేదు] న భూత్వా (ఒకప్పుడుండక) భూయః (మరల) భవితావా (కలుగునదియు) న (కాదు) [కనుక, ఆత్మకు జన్మములేదు] అయమ్ (ఈ ఆత్మ) అజః (జన్మరహితము) నిత్యః (మృత్యురహితము) శాశ్వతః (క్షయరహితము) పురాణః (వృద్ధిరహితము) శరీరే (దేహము) హన్యమానే (హతమగుచున్నను) న హన్యతే (చంపబడదు). ౨౦

అను దుఃఖవైఖరికూడ అయుక్తమే!] ఎవ రీ యాత్మను హంతగ దలచుచున్నారో, మఱియు నెవ్వ రీ యాత్మను నిహతముగ దలచుచున్నారో, ఆ ఉభయులును ఆత్మస్వరూపమును ఎఱుగరు. ఈ ఆత్మ ఎద్దానిని చంపుచుండుటలేదు, దేనిచేతను చంపబడుచుండుటయులేదు. ఈ ఆత్మ, అవికారి. (గీ. ౧౩-౩౧, ౧౮-౧౭ చూ:) ౧౯

ఈ ఆత్మ ఎన్నడును పుట్టుచుండుటలేదు, మరణించుచుండుటయులేదు. ఏలయన, పూర్వముండక తరువాత వెలయుటయే జన్మము; పూర్వముండి తరువాత ఉండక పోవుటయే మృత్యువు. ఆత్మయందు ఈ రెండిటిలో నే యొక్కటియును లేదు. కావున, ఆత్మకు జననమరణము

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వేదావినాశినం నిత్యం య ఏన మజ మవ్యయమ్,
కథం స పురుషః పార్థ కం ఘాతయతి? హంతి కమ్? ౨౧

వాసాంసి జీర్ణాని యథా విహాయ
నవాని గృహ్ణాతి నరో ఽపరాణి,
తథా శరీరాణి విహాయ జీర్ణా -
న్యన్యాని సంయాతి నవాని దేహీ. ౨౨

యః (ఎవడు) ఏనమ్ (ఈ ఆత్మను) అవినాశినమ్ (అవినాశి) నిత్యమ్ (వృద్ధిరహితము) అజమ్ (జన్మరహితము) అవ్యయమ్ (క్షయములేనిది అని) వేద (గ్రహించునో) పార్థ (అర్జునా,) సః (ఆ) పురుషః (వ్యక్తి) కథం (ఎట్లు) కం (ఎద్దానిని) ఘాతయతి (చంపించును) కం (దేనిని) హంతి (చంపును?)

నరః (మనుష్యుడు) యథా (ఎట్లు) జీర్ణాని (చినిగిన) వాసాంసి (వస్త్రములను) విహాయ (వీడి) అపరాణి (అన్యములగు) నవాని (నూతన వస్త్రములను) గృహ్ణాతి (గ్రహించునో) తథా (అట్లే) దేహీ (ఆత్మ) జీర్ణాని (జీర్ణములైన) శరీరాణి (దేహములను) విహాయ (త్యజించి) అన్యాని (ఇతరములగు) నవాని (నూతనదేహములను) సంయాతి (పొందును). ౨౨

లును, వృద్ధిక్షయములును లేవు. శరీరము నష్టమైనను ఈ ఆత్మ వినష్టము కాదు.[౧] ౨౦

పార్థా, ఈ ఆత్మను అవినాశి, నిత్యము, అజము, అవ్యయము అని గ్రహించిన వ్యక్తి, ఎవరినికాని చంపు టెట్లు? చంపించు టెట్లు? ౨౧

---

[౧] (అ) జన్మ. అస్తిత్వము (ఉనికి), వృద్ధి, పరిణామము (మార్పు), అపక్షయము (తరుగు), వినాశము—అను వికారములు జడమునకున్నవి. చైతన్యమయమగు ఆత్మయం దీషడ్విధభావవికారములు లేవు.

(అ) వే. సూ. [illegible], ౨౦. చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావకః,
న చైనం క్లేదయం త్యాపో న శోషయతి మారుతః. ౨౩
అచ్ఛేద్యో౽య మదాహ్యో౽య మక్లేద్యో౽శోష్యఏవచ,
నిత్యః సర్వగతః స్థాణు రచలో౽యం సనాతనః. ౨౪

ఏనమ్ (ఈ ఆత్మను) శస్త్రాణి (శస్త్రములు) న ఛిందంతి (ఛేదింప జాలవు) పావకః (అగ్ని) ఏనం (దీనిని) న దహతి (దహింపజాలదు) ఏనమ్ (దీనిని) ఆపః చ (నీళ్లు) న క్లేదయంతి (తడుపజాలవు) మారుతః (వాయువు) [దీనిని] న శోషయతి (ఎండింపజాలదు). ౨౩

అయమ్ (ఈ ఆత్మ) అచ్ఛేద్యః (చీల్పరానిది) అదాహ్యః (కాల్ప రానిది) అయమ్ (ఇది) అక్లేద్యః (తడుపరానిది) అశోష్యః చ ఏవ (ఎండింపరానిదియు) అయమ్ (ఈ ఆత్మ) నిత్యః (నిత్యము) సర్వగతః (సర్వవ్యాపి) స్థాణుః (స్థిరమైనది) అచలః (మార్పులేనిది) సనాతనః (కారణహీనము). ౨౪

[ఆత్మ అవినాశియే, కాని, తత్ - శరీరనాశమును గుఱించియే దుఃఖించుచున్నాను, అందువా:] మనుజుడు జీర్ణవస్త్రములను పరిత్యజించి ఇతరములగు నూతనవస్త్రముల ధరించునట్లు, జీవాత్మకూడ జీర్ణించిన దేహములవీడి, నూతనములగు దేహములను పొందుచున్నది. [కర్మ - భోగార్థ మీనూతనదేహముల ప్రయోజనమున్నది కనుక, దుఃఖింప బనిలేదు.] ౨౨

[ఆత్మ అవినాశి అనుటను దృఢీకరింప ఆత్మ హనన సాధనాభావము ప్రదర్శింపబడుచున్నది :—] ఎట్టి శస్త్రమైనను ఈ ఆత్మను ఛేదింపజాలదు, అగ్నిదహింపలేదు, నీరు తడుపజాలదు, గాలి ఎండింపజాలదు. ౨౩

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అవ్యక్తోఽయ మచింత్యోఽయ మవికార్యోఽయ ము
తస్మా దేవం విదిత్వైనం నానుశోచితు మర్హసి. [చ్యతే,
అథ చైనం నిత్యజాతం నిత్యం వా మన్యసే మృతమ్,
తథాపి త్వం మహాబాహో నైవం * శోచితు మర్హసి.

అయమ్ (ఈ ఆత్మ) అవ్యక్తః (ఇంద్రియాదుల కగోచరము) అయమ్ (ఇది) అచింత్యః (మనస్సున కతీతము) అయమ్ (ఇది) అవికార్యః (మార్పులేనిది) [అని] ఉచ్యతే (చెప్పబడుచున్నది) తస్మాత్ (అందువలన) ఏనమ్ (ఈఆత్మను) ఏవమ్ (ఈరీతిగ) విదిత్వా (గ్రహించి) అనుశోచితుమ్ (దుఃఖింప) న అర్హసి (తగవు, దుఃఖించుట అనుచితము). ౨౫

అథ చ (కాకున్న) ఏనమ్ (దీనిని) నిత్యజాతమ్ (ప్రతిశరీరము ఉత్పన్నమగునప్పుడు దానితో ఉత్పన్నమగునదిగను) నిత్యమృతం వా (ప్రతిశరీరము నశించునప్పుడు దానితో నశించునదిగను) మన్యసే (భావింతువేని) తథాపి (ఆ పక్షమునగూడ) మహాబాహో (వీరశ్రేష్ఠా,) త్వమ్ (నీవు) ఏవమ్ (ఇట్లు) శోచితుమ్ (దుఃఖింప) న అర్హసి (తగవు). ౨౬

ఈ ఆత్మ [నిరవయవమగుటవలన] అచ్ఛేద్యము, అక్లేద్యము; [అమూర్తమగుట జేసి] అదాహ్యము, [అద్రవ్యమగుటవలన] అశోష్యము. మఱియు, నిత్యము, సర్వవ్యాపి, స్థిరము, అచలము, సనాతనము. ౨౪

ఈ ఆత్మ అవ్యక్తము, అచింత్యము, అవికారి యని శాస్త్రములు చెప్పుచున్నవి; కనుక, నీవీయాత్మస్వరూపమును గ్రహించి దుఃఖమును పరిత్యజింపుము. ౨౫

కాకున్న, నీవీయాత్మను ప్రతిశరీరము పుట్టినప్పుడును పుట్టునదిగను, ప్రతిశరీరము నశించునప్పుడును మృతినొందు

* నైనం.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

జాతస్య హి ధ్రువో మృత్యు ర్ధ్రువం జన్మ మృతస్య చ,
తస్మా దపరిహార్యే ఽర్థే న త్వం శోచితు మర్హసి. ౨౭
అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత,
అవ్యక్తనిధనా న్యేవ తత్ర కా పరిదేవనా. ౨౮

హి (ఏలయన) జాతస్య (పుట్టినవానికి) మృత్యుః (మరణము) ధ్రువః (నిశ్చయము) మృతస్య (మరణించినవానికి) జన్మ చ (జన్మమును) ధ్రువమ్ (నిశ్చయము) తస్మాత్ (కనుక) అపరిహార్యే (తప్పింపశక్యము కాని) అర్థే (విషయమున) త్వమ్ (నీవు) శోచితుమ్ (దుఃఖింప) న అర్హసి (తగవు). ౨౭

భారత (అర్జునా,) భూతాని (ప్రాణులశరీరములు) అవ్యక్త-ఆదీని (ఉత్పత్తికిపూర్వము అప్రకాశితములు) వ్యక్తమధ్యాని (స్థితికాలమున అనగా మధ్యావస్థయందు ప్రకాశితములు) అవ్యక్తనిధనాని ఏవ (వినాశనమైన తరువాత గూడ అప్రకాశితములు, ఉండనివి) తత్ర (దీన) కా పరిదేవనా (దుఃఖమేల ?) ౨౮

నదిగను భావింతువా — అయినను, అర్జునా, దీనికొఱకు దుఃఖించుట నీకు తగదు. ౨౬

ఏలయన, పుట్టినవానికి మృత్యువు నిశ్చితము, మృతి నొందినవానికి స్వకర్మానుసారము పునర్జన్మము నిశ్చితము[1]; కనుక, తప్పింపశక్యముకాని ఈ విషయమున దుఃఖించుట నీకు తగదు. ౨౭

[కర్మజన్యములగు దేహాదుల జననమరణములగాంచి, నిరుపాధికమగు ఆత్మనుగుఱించి దుఃఖింపవలదు.] భారతా, జీవుల శరీరములు ఉత్పత్తికి పూర్వము అవ్యక్తములు, స్థితి

[1] బ్రహ్మజ్ఞానము కలుగకున్న, పునర్జన్మము తప్పదు. (గీ: ౧౫-౪ చూ.)

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆశ్చర్యవ త్పశ్యతి కశ్చి దేన
మాశ్చర్యవ ద్వదతి త థైవ చాన్యః,
ఆశ్చర్యవ చ్చైన మన్యః శృణోతి
శ్రుత్వా ప్యేనం వేద న చైవ కశ్చిత్. ౨౯

కశ్చిత్ (ఒకడు) ఏనమ్ (ఈ ఆత్మను) ఆశ్చర్యవత్ (అద్భుతరూపముగ) పశ్యతి (చూచును) తథా ఏవ చ (అట్లే) అన్యః (మఱియొకడు) ఆశ్చర్యవత్ (అద్భుతరూపముగ) వదతి (చెప్పును) అన్యః చ (ఇంకొకడు) ఏనమ్ (దీనిని) ఆశ్చర్యవత్ (అద్భుతరూపముగ) శృణోతి (వినును) కశ్చిత్ ఏవ చ (మఱియొక డెవడో) శ్రుత్వాపి (వినియు) ఏనమ్ (దీనిని) న వేద (తెలియజాలకున్నాడు.) ౨౯

కాలమున (మధ్యకాలమున) మాత్రమే వ్యక్తములు, వినాశమైన తరువాత మరల అవ్యక్తములు.[౧] దీన దుఃఖింపనేల? [జ్ఞానికి జగద్వ్యాపారము స్వప్నదృష్టవస్తుతుల్యముగ, అశోచ్యము.] (గీ. ౧౫-౩, భా. ౧౧-౧౯-౧౫, ౧౬ చూ:) ౨౮

[అగుచో, జగత్తున పండితులైనవారుకూడ దుఃఖించుట మనము కనుగొందుమే? అందువా; ఆత్మాజ్ఞానమే దీనికి కారణము. ఇది దుర్విజ్ఞేయము.] ఒక డీయాత్మను ఆశ్చర్యరూపముగ చూచును, మఱియొక డిద్దానిని విస్మయముతో వర్ణించును, ఇంకొక డీయాత్మను గుఱించి సవిస్మయముగ వినును. మఱియొక డెవడో దానిని చూచియు, చెప్పియు, వినియుగూడ తెలిసికొనజాలకుండును. ౨౯

(ద్వితీయవ్యాఖ్య :) ఈ ఆత్మను దర్శించువాడే ఒక ఆశ్చర్యము — దుర్లభుడు. ఈ ఆత్మనుగుఱించి చెప్పువా

[౧] ఆదావంతే చ యన్నాస్తి వర్తమానేఽపి తత్తథా. — గౌ. కా. ౨-౬.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

దేహీ నిత్య మవధ్యో ఽయం దేహే సర్వస్య భారత,
తస్మా త్సర్వాణి భూతాని న త్వం శోచితు మర్హసి, ౩౦
స్వధర్మ మపి చావేక్ష్య న వికంపితు మర్హసి,
ధర్మ్యాద్ధి యుద్ధా చ్ఛ్రేయో ఽన్యత్ క్షత్రియస్య న విద్యతే.

భారత (అర్జునా,) సర్వస్య (ఒక్కొక్కరి) దేహే (శరీరమందునున్న) అయమ్ (ఈ) దేహీ (ఆత్మ) నిత్యమ్ (ఎల్లప్పుడును) అవధ్యః (చంపరానిది) తస్మాత్ (కనుక) త్వం (నీవు) సర్వాణి భూతాని (సకల జీవులకొఱకును) శోచితుమ్ (దుఃఖింప) న అర్హసి (తగవు). ౩౦

స్వధర్మం అపి చ (మఱియు, స్వధర్మమునుగూడ) అవేక్ష్య (కాంచి) వికంపితుమ్ (చలింప) న అర్హసి (తగవు) హి (ఏమన) ధర్మ్యాత్ యుద్ధాత్ (ధర్మ్యయుద్ధముకంటె) క్షత్రియస్య (క్షత్రియునకు) అన్యత్ (మఱియొక) శ్రేయః (మేలైనది) న విద్యతే (లేదు). ౩౧

డును, వినువాడునుగూడ దుర్లభులు. ఆత్మతత్త్వమును గుఱించి వినినను గూడ, అందఱకును ఈ జ్ఞానము లభింపదు, ఆత్మజ్ఞానము అత్యంతదుర్లభము.[1]

భారతా, సమస్తప్రాణుల దేహమున వెలయు ఆత్మ సదా అవధ్యము ; కనుక, ఏప్రాణికిగల్గు దేహనాశమును గుఱించియు దుఃఖించుట నీకు తగదు. ౩౦

మఱియు [నీకు రోమాంచముకలుగుట అయుక్తము.] స్వధర్మమును లక్షించియు నీకు చలించుట తగదు. [ఆత్మ అవినాశి : యుద్ధము క్షాత్రధర్మము.] ఏలయన, ధర్మ్య

[1] శ్రవణాయాపి బహుభిర్యో న లభ్యః—కఠ. ఉ. ౧-౨-౭. చూ. చాలమందికి దీనిని గుఱించి వినుటయును దుర్లభమని భావము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యదృచ్ఛయా చోపపన్నం స్వర్గద్వార మపావృతమ్,
సుఖినః క్షత్రియాః పార్థ లభంతే యుద్ధ మీదృశమ్. 3౨
అథచే త్త్వ మిమం ధర్మ్యం సంగ్రామం న కరిష్యసి,
తతః స్వధర్మం కీర్తిం చ హిత్వా పాప మవాప్స్యసి. 33

పార్థ (అర్జునా,) సుఖినః (అదృష్టవంతులగు) క్షత్రియాః (క్షత్రియులు) యదృచ్ఛయా (తనంతట) ఉపపన్నమ్ చ (లబ్ధమును) అపావృతమ్ (తెఱువబడిన) స్వర్గద్వారమ్ (స్వర్గ-ద్వారమునగు) ఈదృశమ్ (ఇట్టి) యుద్ధమ్ (యుద్ధమును) లభంతే (పొందుచున్నారు). 3౨

అథ (ఇంక) త్వమ్ (నీవు) ఇదమ్ (ఈ) ధర్మ్యమ్ సంగ్రామమ్ (ధర్మయుద్ధమును) న కరిష్యసి చేత్ (ఒనర్పకున్న) తతః (దాన) స్వధర్మమ్ (క్షత్రియధర్మమును) కీర్తిం చ (కీర్తినిగూడ) హిత్వా (పోగొట్టుకొని) పాపమ్ (విహిత-ధర్మ-అనాచరణఫలమగు ప్రత్యవాయమును) అవాప్స్యసి (పడసెదవు). 33

యుద్ధముకంటె [నీ కిందు శ్రేయము కనబడుటలేదంటివి.] క్షత్రియునకు మేలైనది వేఱొకటి లేదు. 3౧

పార్థా, [శ్రేయోదాయకమగునది నీ ఎదుటనుండ చలింతువేల?] అనాయాసప్రాప్తమును, ఉన్ముక్త - స్వర్గ ద్వార - సదృశమునునగు[౧] ఇట్టియుద్ధము అదృష్టవంతులగు క్షత్రియులకే లభించును! 3౨

---

౧ (అ) ద్వావిమౌ పురుషౌ లోకే సూర్యమండలభేదినౌ,
ఆధ్యాత్మయోగయుక్తాత్మా రణేచాభిముఖో హతః.
(ఆ) యత్ర యత్ర హతః శూరః శత్రుభిః పరివారితః,
అక్షయాన్ లభతే లోకాన్ యది క్లైబ్యం న గచ్ఛతి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అకీర్తిం చాపి భూతాని కథయిష్యంతి తే ఽవ్యయామ్,
సంభావితస్య చాకీర్తి ర్మరణా దతిరిచ్యతే. ౩౪
భయా ద్రణా దుపరతం మన్యంతే త్వాం మహారథాః,
యేషాం చ త్వం బహుమతో భూత్వా యాస్యసి లాఘవమ్.

అపి చ (మఱియు) భూతాని (జనులు) తే (నీ) అవ్యయామ్ (తఱుగని) అకీర్తిమ్ (అపయశమును) కథయిష్యంతి (నుడువుదురు) సంభావితస్య (సమ్మానింపబడినవానికి) అకీర్తిః (అపకీర్తి) మరణాత్ చ (మరణముకంటెను) అతిరిచ్యతే (ఎక్కువ అగును). ౩౪

మహారథాః (మహారథులుకూడ) త్వామ్ (నిన్ను) భయాత్ (భయమువలన) రణాత్ (యుద్ధమునుండి) ఉపరతమ్ (తప్పుకొనినవానిగ) మన్యంతే (భావింతురు) చ (మఱియును) త్వం (నీవు) యేషామ్ (ఎవరికడ) బహుమతః (సమ్మానితుడవుగ) భూత్వా (పూర్వము ఉండి ఇప్పుడు) లాఘవమ్ (లఘుత్వము, చులకన) యాస్యసి (అందెదవు). ౩౫

అయ్యో, నీవీయుద్ధమును ఒనర్పకుండిన స్వధర్మఫలమును, [ఇంతకుపూర్వము సంపాదించిన] కీర్తిని పోగొట్టుకొని [స్వధర్మత్యాగ ఫలితమగు పాపమును—] ప్రత్యవాయమును పొందెదవు. ౩౩

అదియునుగాక, జనులందఱును చిరకాలము నీ అపయశమును ఘోషింతురు; లోకమాన్యుడగువానికి అపయశము మృత్యువుకంటెను దుఃఖదాయకము. ౩౪

కర్ణాదులగు మహారథులు నీవు భయపడి యుద్ధమునుండి తప్పుకొంటివని తలతురు; మఱియు, నిన్నింతవఱకు సమ్మానించినవారిచేతనే చులకన చేయబడెదవు. ౩౫

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అవాచ్యవాదాం శ్చ బహూన్ వదిష్యంతి త వాహితాః,
నిందంత స్తవ సామర్థ్యం తతో దుఃఖతరం ను కిమ్, ౩౬

హతో వా ప్రాప్స్యసి* స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీమ్,
తస్మా దుత్తిష్ఠ కౌంతేయ యుద్ధాయ కృతనిశ్చయః. ౩౭

తవ చ (మఱియును, నీ) అహితాః (శత్రువులు) తవ (నీ) సామర్థ్యమ్(శక్తిని) నిందంతః(నిందించుచు) బహూన్ (పెక్కు) అవాచ్య వాదాన్ (అనరానిమాటలను) వదిష్యంతి (పల్కెదరు) తతః (దాని కంటె) దుఃఖతరమ్ (ఎక్కువగు దుఃఖము) కిమ్ ను (ఇంకేమి ఉండును?)

కౌంతేయ (కుంతీపుత్రా,) హతః (చంపబడిన) స్వర్గమ్ వా (స్వర్గమునైనను) ప్రాప్స్యసి (పొందెదవు) జిత్వా (జయమునందిన) మహీమ్ వా (భూమినైన) భోక్ష్యసే (భోగింతువు) తస్మాత్ (అందు వలన) యుద్ధాయ (యుద్ధమొనర్ప) కృతనిశ్చయః (నిశ్చయమొనర్చు కొని) ఉత్తిష్ఠ (లెమ్ము). ౩౭

మఱియు, నీ శత్రువులుకూడ నీ సామర్థ్యమును నిందించుచు, ఎక్కువగ అనరానిమాటల నందురు; దీనికంటె దుఃఖకరమగునది ఇంకేమి ఉండగలదు? ౩౬

కౌంతేయా, [ఈ రెంటిలో నెయ్యది శ్రేష్ఠమో, తెలియదంటివి, (గీ. ౨-౬.) వినుము.] యుద్ధమున చంపబడిన స్వర్గమును పొందెదవు; జయించిన పృథివిని భోగింతువు. [ఎట్లైనను, శ్రేయమే!] కనుక, యుద్ధమొనర్ప నిశ్చయించు కొని లెమ్ము! ౩౭

* ప్రాప్స్యసే.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ,
తతో యుద్ధాయ యుజ్యస్వ నైవం పాప మవాప్స్యసి. ౩౮
ఏషా తే ఽభిహితా సాంఖ్యే బుద్ధి ర్యోగే త్విమాం శృణు,
బుద్ధ్యా యుక్తో యయా పార్థ కర్మబంధం ప్రహాస్యసి.

సుఖేదుఃఖే (సుఖమును, దుఃఖమును) లాభాలాభౌ (లాభమును, నష్టమును) జయాజయౌ చ (జయమును, పరాజయమును) సమే కృత్వా (సమముగ భావించి) తతః (అనంతరము) యుద్ధాత్ (యుద్ధమొనర్ప) యుజ్యస్వ (సంసిద్ధుడవుకమ్ము) ఏవమ్ (ఇట్లొనర్చిన) పాపమ్ (ప్రత్యవాయమును) న అవాప్స్యసి (పొందవు). ౩౮

పార్థ (అర్జునా,) సాంఖ్యే (ఆత్మతత్త్వవిషయమున) ఏషా (ఈ) బుద్ధిః (జ్ఞానము) తే (నీకు) అభిహితా (చెప్పబడినది); తు (కాని) యయా (ఏ) బుద్ధ్యా(జ్ఞానముతో) యుక్తః (కూడుకొన్నవాడవై) కర్మబంధమ్(కర్మబంధమును) ప్రహాస్యసి(త్యజింతువో) [అట్టి]యోగే (కర్మయోగవిషయమున) ఇమామ్(ఈ చెప్పబోవుదానిని) శృణు(వినుము).౩౯

[వీరిని జంప మనకు లభించునది పాపమే! (గీ.౧-౩౬) అంటివి.] యుద్ధము క్షత్రియధర్మమని స్థిరపఱచుకొని, సుఖదుఃఖములను [వానికి కారణములగు] లాభనష్టములను, జయపరాజయములను సమముగ గ్రహించి యుద్ధమొనర్ప సంసిద్ధుడవుకమ్ము! ఇట్లొనర్చిన పాపమును పొందవు. ౩౮

[జ్ఞానయోగోపదేశము ఉపసంహరింపబడి, తత్సాధనమగు కర్మయోగము ప్రస్తావింపబడుచున్నది.] పార్థా, నీకు సాంఖ్యమనబడు ఆత్మతత్త్వము (౧౧ - ౩౦. శ్లో) ఉపదేశింపబడినది. [దీన నీకు ఆత్మతత్త్వమును గుఱించి అపరోక్ష-జ్ఞానము కలుగవలె, చిత్తశుద్ధి ద్వారమున

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నేహాభిక్రమనాశో ఽస్తి ప్రత్యవాయో న విద్యతే,
స్వల్ప మ ప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్.

ఇహ (ఈ నిష్కామకర్మయోగమున) అభిక్రమనాశః (ఆరంభింపబడిన కర్మములు. నిష్ఫలములగుట) న అస్తి (లేదు) ప్రత్యవాయః (దోషము) న విద్యతే (లేదు) అస్య (ఈ) ధర్మస్య (నిష్కామకర్మయోగములో) స్వల్పమ్ అపి (కొంచెమైనను) మహతః (గొప్పదగు) భయాత్ (భయమునుండి) త్రాయతే (రక్షించును). ౪౦

నద్దాని బడయ] ఇక కర్మయోగమును చెప్పుచున్నాను, వినుము. నిష్కామ-కర్మయోగవిషయకమగు ఈ జ్ఞానముం లభించిన నీవు కర్మబంధనమునుండి విముక్తుడవగుదువు. ౩౯

[విఘ్నము లెక్కుడుగ నుండినపట్ల కృషిమున్నగు వానిఫలము నష్టమగుచున్నది. మంత్రాదుల అంగహానియైన కీడు గలుగుచున్నది. అగుచో, కర్మయోగమున కర్మబంధము లెట్లు విడువగలవు? అను సంశయము వలదు.] మోక్షమార్గమగు ఈ నిష్కామ కర్మయోగమునం ఎట్టి ప్రయత్నమును విఫలముకాదు. ఇది ఈశ్వరునుద్దేశించి చేయబడుచుండుటచే, వైగుణ్యాజనితమగు ప్రత్యవాయ దోషముకలుగదు. ఈ నిష్కామ కర్మయోగము ఒకింత ఆచరింపబడినను, జనన—మరణ రూపకమగు సంసారమను మహాభయమునుండి రక్షించును. ౪౦

---

౧ సమ్యక్ ఖ్యాయతే ప్రకాశ్యతే పరమార్థతత్త్వమ్ అనయా ఇతి సంఖ్యా (దీన, పరమార్థతత్త్వము చక్కగ తెలుపబడును గాన సంఖ్యా)=సమ్యక్-జ్ఞానము. దీనిచే ప్రకాశిత మొనర్పబడు ఆత్మతత్త్వమును సాంఖ్యమందురు. ౨ ఫలాకాంక్షాపరిత్యాగ పూర్వకముగ, ఈశ్వరారాధనార్థ మొనర్పబడు కర్మ కర్మయోగము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వ్యవసాయాత్మికా బుద్ధి రేకేహ కురునందన,
బహుశాఖా హ్యనంతాశ్చ బుద్ధయో ఽవ్యవసాయినామ్.
యా మిమాం పుష్పితాం వాచం ప్రవదం త్యవిపశ్చితః,
వేదవాదరతాః పార్థ నాన్య ద స్తీతి వాదినః. ౪౨

కురునందన (అర్జునా,) ఇహ (ఈ కర్మయోగమున) వ్యవసాయాత్మికా (నిశ్చయాత్మికమగు) బుద్ధిః (జ్ఞానము) ఏకా ఏవ (ఏకనిష్ఠమగును) హి (ఏమన) అవ్యవసాయినామ్ (చంచలచిత్తుల, సకాములగువారి) బుద్ధయః (బుద్ధులు) బహుశాఖాః (బహుశాఖలుగ విభక్తములు) అనంతాః చ (అనంతముఖములును). ౪౧

పార్థ (అర్జునా,) అవిపశ్చితః (అవివేకులును), వేదవాదరతాః (వేదోక్తకర్మముల అనురక్తులును), అన్యత్ (స్వర్గమును పొందజేయు కర్మ గాక మఱియొకటి) న అస్తి (లేదు) ఇతి వాదినః (అని చెప్పువారును),

[ఎట్లు రక్షించును? అను ప్రశ్నకు ఉత్తరముగ నిష్కామ సకామ కర్మముల భేదము నిరూపింప బడుచున్నది:] కురునందనా, ఈ [ఈశ్వరారాధనా రూపమగు] నిష్కామ కర్మయోగమున నిశ్చయరూపమగు బుద్ధి౧ ఏకనిష్ఠమగును. కాని, చంచలమతుల౨ బుద్ధులు అనంతములును, బహువిధములును. [ఈశ్వరారాధనార్థ మొనర్పబడు నిత్యనైమిత్తిక కర్మములయందొకింత అంగహీనమైనను అవి వినష్టములు కావు, వానిని యథాసాధ్యముగ నొనర్పవలయుననియే విధి. దీన ఎట్టి వైగుణ్యాశంకయును లేదు, దీన వైగుణ్యము ఉపశమించును. కామ్యకర్మముల రీతి ఇట్టిది కాదు, కనుక ఈ రెంటికిగల భేదము చాల గొప్పది.] ౪౧

౧ పరమేశ్వరభక్తివలన నేను తప్పక రక్షింపబడుదునను నిశ్చయము.
౨ ఈశ్వరారాధననుండి బహిర్ముఖులగు సకాముల.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కామాత్మానః స్వర్గపరా జన్మకర్మఫలప్రదామ్,
క్రియావిశేషబహులాం భోగైశ్వర్యగతిం ప్రతి. ౪౩
భోగైశ్వర్యప్రసక్తానాం తయాపహృతచేతసామ్,
వ్యవసాయాత్మికా బుద్ధిః సమాధౌ న విధీయతే. ౪౪

కామాత్మానః (వాంఛాపరులును), స్వర్గపరాః (స్వర్గలాభమే ప్రధానోద్దేశ్యముగ కలవారును) జన్మ-కర్మ-ఫలప్రదామ్ (జన్మమును కర్మఫలము నొసగునదియు) భోగైశ్వర్య-గతిమ్ ప్రతి (భోగైశ్వర్యములకు ఉపాయమగు) క్రియావిశేషబహులామ్ (వివిధ కర్మకలాపములతోఁగూడిన) యామ్ (ఏ) ఇమామ్ (ఈ) పుష్పితామ్ (ఆపాతమనోహారమగు) వాచమ్ (వాక్యమును) ప్రవదంతి (నుడువుదురో) తయా (ఆ వాక్యమువలన) అపహృతచేతసామ్ (వంచింపబడిన చిత్తముగలవారును) [అగు] భోగైశ్వర్య ప్రసక్తానామ్ (భోగైశ్వర్యాసక్తులగువారి) వ్యవసాయాత్మికా బుద్ధిః (నిశ్చయబుద్ధి) సమాధౌ (చిత్తైకాగ్రతయందు) న విధీయతే (కలిగింపబడ నేరదు). ౪౨-౪౪

[జనులు కష్టసాధ్యములగు కామ్యకర్మములను పరిత్యజించి, ఈశ్వరునియందు నిశ్చయాత్మికమగు బుద్ధిని నిలిపి, నిష్కామ కర్మానుష్ఠాన మొనర్చుట లేదేమి? అందువా:] పార్థా, అవివేకులగువారు వేదోక్తకర్మముల ప్రశంసించుటయందనురక్తులై యున్నారు. స్వర్గాది ఫలజనకమగు కర్మము గాక [ఈశ్వరతత్త్వమనునది] వేఱేమియు లేదని వారితలపు. వారు వాంఛాయుక్తులు, స్వర్గకాములు. జన్మమును ఫలము నొసగునవియును, భోగైశ్వర్యలాభోపయోగకరములును అగు బహు క్రియాకలాపములను వారు ప్రశంసించుచుందురు. ఎవ్వారి చిత్తము ఈ ఆపాత-మనోహర-వాక్యముల విముగ్ధమో, భోగైశ్వర్యముల ఆసక్తిలో [illegible]యుండునో,

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

త్రైగుణ్యవిషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున,
నిర్ద్వంద్వో నిత్యసత్త్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్. ౪౫

అర్జున (పార్థా,) వేదాః (వేదముల కర్మకాండసమూహములు) త్రైగుణ్య విషయాః * (కామనామూలకములు, సంసార కారణములు) [నీవు] నిస్త్రైగుణ్యః (నిష్కాముడవును) నిర్ద్వంద్వః (సుఖదుఃఖాది ద్వంద్వరహితుడవును) నిత్యసత్త్వస్థః (సదా సత్త్వగుణాశ్రితుడవును) నిర్యోగక్షేమః (యోగ-క్షేమరహితుడవును) ఆత్మవాన్ (ఆత్మజ్ఞుడవును) భవ (అగుము). ౪౫

వారి అంతఃకరణమున (పూర్వశ్లోకోక్తమగు) నిశ్చయాత్మకమగు బుద్ధి [ఈశ్వరపరముగ] స్థిరమగుచుండుట లేదు. (గీ. ౯-౨౦, ౨౧ చూ:) ౪౨-౪౪

[స్వర్గాదులు పరమ పురుషార్థము కానియెడల, వేదములు కర్మమును సాధనముగ ఉపపాదింపనేల? అందువా:] అర్జునా, కర్మకాండాత్మకమగు వేదము త్రిగుణాత్మకము, సకామవిషయకము. నీవు నిష్కాముడవై కర్మము నాచరింపుము. ద్వంద్వరహితుడవును, సత్త్వగుణాశ్రితుడవును కమ్ము. యోగ-క్షేమముల[1] పరిత్యజించి, ఆత్మజ్ఞుడవు కమ్ము. (భా: ౧౧-౨౧-౨౩, ౨౭, ౩౫ చూ:) ౪౫

---

* సత్త్వరజస్తమములనబడు త్రిగుణముల కార్యము త్రైగుణ్యము, అనగా కామనామూలకమగు సంసారము. కర్మకాండాత్మకమగు వేదము దానిని ప్రకాశమొనర్చుచున్నది. కర్మఫలకాములకు వేదము ఫలప్రకాశమగుచున్నది; వారు ఫలకాములై కర్మానుష్ఠానమొనర్చి సంసారమున బద్ధులగుచున్నారు. ఫలకామనను త్యజించి కర్మమొనర్చిన, బద్ధులుకారు. —శ్రీ మధుసూదనసరస్వతి.

[1] యోగమనఁ అప్రాప్య-వస్తు-ప్రాప్తి; క్షేమమన ప్రాప్త-రక్షణము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యావా నర్థ ఉదపానే సర్వతః సంప్లుతోదకే,
తావా న్సర్వేషు వేదేషు బ్రాహ్మణస్య విజానతః. ౪౬
కర్మ ణ్యే వాధికార స్తే మా ఫలేషు కదాచన,
మా కర్మఫలహేతు ర్భూ ర్మా తే సంగో ఽ స్త్వకర్మణి.

సర్వతః (సర్వత్ర) సంప్లుతోదకే (వెల్లిగొన్న నీరుండగా) ఉదపానే (కూపాదులగు క్షుద్రజలాశయముల) యావాన్ (ఎంత) అర్థః (ప్రయోజనమో) విజానతః (జ్ఞానియగు) బ్రాహ్మణస్య (బ్రహ్మనిష్ఠునకు) సర్వేషు వేదేషు (సమస్త వేదముల) తావాన్ (అంత) [అర్థః] (ప్రయోజనము). ౪౬

కర్మణి ఏవ (కర్మమందే) తే (నీకు) అధికారః (అధికారము) కదాచన (ఎన్నడును) ఫలేషు (కర్మ-ఫలముల) [అధికారః] (కోరిక) మా (కలుగకుండునుగాక) కర్మఫలహేతుః (కర్మఫలముల కారణము) మా భూః (కాకుము) అకర్మణి (కర్మత్యాగమున) తే (నీకు) సంగః (ఆసక్తి) మా అస్తు (కలుగకుండునుగాక). ౪౭

అంతటను నీటివెల్లువకాగా, నూతులు చెఱువులు మున్నగు చిన్నచిన్న నీటిపట్లు ఆ వెల్లువలోనే చేరిపోవు నట్లును. మఱియు, ఆక్షుద్రజలాశములతోనగు స్నాన పానాది ప్రయోజనము ప్లావనజలముతో సిద్ధించునట్లుగను, బ్రహ్మజ్ఞ పురుషుని (ప్లావనస్థానీయమగు) బ్రహ్మజ్ఞాన - ఫలముననే (క్షుద్రజలాశయ స్థానీయములగు) వేదోక్తములగు కామ్యకర్మముల ఫలములన్నియును అంతర్గతములు[౧] లగు చున్నవి. (గీ: ౪-౩౩ చూ:) ౪౬

[ఈశ్వరారాధనవలననే కర్మఫలసిద్ధియగుచుండ, కర్మముల త్యజించి ఈశ్వరారాధనయే ఏల ఒనర్పగూడదు?

---

౧ ఏషోఽస్య పరమ ఆనన్ద ఏతస్యైవానన్దస్య అన్యాని భూతాని మాత్రా ముపజీవంతి. —బృహ. ఉ. ౪-౩-౩౨.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యోగస్థః కురు కర్మాణి సంగం త్యక్త్వా ధనంజయ,
సిద్ధ్యసిద్ధ్యోః సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే. ౪౮
దూరేణ హ్యవరం కర్మ బుద్ధియోగా ద్ధనంజయ,
బుద్ధౌ శరణ మన్విచ్ఛ కృపణాః ఫలహేతవః. ౪౯

ధనంజయ (అర్జునా,) యోగస్థః (యోగమున వెలయుచు) సంగమ్ (ఆసక్తిని) త్యక్త్వా (వీడి) సిద్ధ్యసిద్ధ్యోః (ప్రాప్తి, అప్రాప్తుల) సమః (సమభావముకలవాడవై) భూత్వా (ఉండి) కర్మాణి (కర్మములను) కురు (ఆచరింపుము) సమత్వమ్ (సమభావము) యోగః (యోగము) [అని] ఉచ్యతే (చెప్పబడుచున్నది). ౪౮

ధనంజయ (అర్జునా,) హి (ఏలయన) కర్మ (కామ్యకర్మము) బుద్ధియోగాత్ (సమత్వబుద్ధియుక్తమగు నిష్కామకర్మముకంటె) దూరేణ (అత్యంతము) అవరమ్ (అధమము) బుద్ధౌ (సమత్వబుద్ధియందు) శరణమ్

అందువా: తత్త్వజ్ఞానార్థివగు] నీకు కర్మమందే అధికార మున్నది. ఎన్నడును నీకు కర్మఫలములయందు ఆసక్తి కలుగకుండునుగాక. కర్మఫల-తృష్ణయే, కర్మఫలముల కలిగించుచున్నది. కనుక కర్మఫలప్రాప్తికి కారణము కాకుము, అనగా, కర్మములను సకాముడవై ఆచరింప వలదు. కర్మత్యాగమున గూడ నీకు ఆసక్తి కలుగకుండును గాక. ౪౭

(గీ. ౧౮-౭, ౯ చూ:)

ధనంజయా, కర్మఫలములయందు ఆసక్తిని పరిత్యజించి, [జ్ఞానకర్మముల] సిద్ధి-అసిద్ధులయందు సమభావమును వహించి, యోగస్థుడవై [ఈశ్వరుని ఆశ్రయించి] కర్మముల నాచరింపుము. సిద్ధి - అసిద్ధులయందు సమభావమును వహించుటనే యోగమందురు. ౪౮

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బుద్ధియుక్తో జహాతీహ ఉభే సుకృతదుష్కృతే,
తస్మా ద్యోగాయ యుజ్యస్వ యోగః కర్మసు కౌశలమ్.
కర్మజం బుద్ధియుక్తా హి ఫలం త్యక్త్వా మనీషిణః,
జన్మబంధవినిర్ముక్తాః పదం గచ్ఛం త్యనామయమ్. ౫౧

ఆశ్రయమును) అన్విచ్ఛ (అన్వేషింపుము) ఫలహేతవః (ఫలముల గోరు వారు) కృపణాః (హీనులు). ౪౯

బుద్ధియుక్తః (నిష్కామ కర్మయోగి) ఇహ (ఈ లోకముననే) సుకృత దుష్కృతే (పుణ్యపాపములను) ఉభే (రెంటిని) జహాతి (త్యజించును) తస్మాత్ (కనుక) యోగాయ (నిష్కామ-కర్మయోగమునకై) యుజ్యస్వ (సిద్ధుడవగుము) కర్మసు (కర్మముల) కౌశలమ్ (నేర్పు) యోగః (యోగము). ౫౦

బుద్ధియుక్తాః (సమత్వబుద్ధియుక్తులగు, నిష్కామకర్మయోగులగు) మనీషిణః (ప్రాజ్ఞులు) కర్మజమ్ (కర్మమువలన కలుగు) ఫలమ్ (ఫలమును)

అర్జునా, నిష్కామ కర్మముకంటె కామ్యకర్మము అత్యంతము అధమము. కనుక, నీవు కామనాశూన్యుడవై సమత్వబుద్ధి నాశ్రయింపుము. ఫలాకాంక్షులై కర్మముల నాచరించువారు హీనులు. ౪౯

నిష్కామకర్మయోగి ఇహ-జీవితముననే [స్వర్గనరక కారణములగు] పుణ్యపాపముల రెంటినుండియు [ఈశ్వర ప్రసాదమున] ముక్తుడగును. కనుక, నీవు నిష్కామ కర్మయోగము ననుష్ఠింపుము. కర్మముల [మోక్షపర మొనర్చు] కౌశలమే యోగము.[1] ౫౦

[1] కర్మస్వభావము బంధనము. సమత్వబుద్ధియను కౌశలము నవలంబించి, ఫలముల నీశ్వరార్పణ మొనర్చినయెడల దాని బంధకశక్తి వినష్టమగును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యదా తే మోహకలిలం బుద్ధి ర్వ్యతితరిష్యతి,
తదా గంతాసి నిర్వేదం శ్రోతవ్యస్య శ్రుతస్య చ. ౫౨
శ్రుతివిప్రతిపన్నా తే యదా స్థాస్యతి నిశ్చలా,
సమాధా వచలా బుద్ధి స్తదా యోగ మవాప్స్యసి. ౫౩

త్యక్త్వా (త్యాగమొనర్చి) జన్మ-బంధ-వినిర్ముక్తాః (జన్మమను బంధము నుండి విడివడి) అనామయమ్ (సర్వోపద్రవరహితమగు) పదమ్ (బ్రహ్మపదమును) హి (నిశ్చయముగ) గచ్ఛంతి (పొందుచున్నారు). ౫౧

యదా (ఎప్పుడు) తే (నీ) బుద్ధిః (బుద్ధి) మోహకలిలమ్ (అవివేక కాలుష్యమును) వ్యతితరిష్యతి (అతిక్రమించునో) తదా (అప్పుడు) శ్రోతవ్యస్య (వినదగినట్టియు) శ్రుతస్య చ (వినినదియునగు కర్మఫల విషయమున) నిర్వేదమ్ (వైరాగ్యమును) గంతాసి (పొందెదవు). ౫౨

యదా (ఎప్పుడు) శ్రుతివిప్రతిపన్నా (ఫలశ్రుతివలన చెదరిపోయిన) తే (నీ) బుద్ధిః (చిత్తము) సమాధౌ * (సమాధియందు) నిశ్చలా (నిశ్చలముగ) అచలా (స్థిరముగ) స్థాస్యతి (నిల్చునో) తదా (అప్పుడు) యోగమ్ (తత్త్వజ్ఞానమును) అవాప్స్యసి (పొందెదవు). ౫౩

నిష్కామ కర్మయోగులగు ప్రాజ్ఞులు కర్మములవలన కలుగు ఫలముల త్యజించి, జన్మబంధమునుండి విడివడి, సర్వోపద్రవ శూన్యమైన బ్రహ్మపదమును బొందుదురు. ౫౧

నీ బుద్ధి మోహకాలుష్యము౧ నతిక్రమించినప్పుడు నీవు వినదగునవియును వినినవియును అగు కర్మములఫల విషయమున వైరాగ్యమును బొందెదవు— ఈ రెండును నీకడ నిష్ఫలము లగును. ౫౨

---

* దేనియందు చిత్తము సమాహితమగునో అది సమాధి; పరమాత్మ, ఈశ్వరుడు.

౧ 'కలిలం గహనం విదుః'—ఇచ్చటి కలిలమనకు 'దేహాభిమానమను మోహమయ దుర్గము' అని శ్రీధరుల వ్యాఖ్య.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అర్జున ఉవాచ :

స్థితప్రజ్ఞస్య కా భాషా సమాధిస్థస్య కేశవ,
స్థితధీః కిం ప్రభాషేత కి మాసీత వ్రజేత కిమ్. ౫౪

శ్రీభగవా నువాచ :

ప్రజహాతి యదా కామా న్సర్వా న్పార్థ మనోగతాన్,
ఆత్మ న్యే వాత్మనా తుష్టః స్థితప్రజ్ఞ స్త దోచ్యతే. ౫౫

అర్జునః (అర్జునుడు) ఉవాచ (పల్కెను) :—కేశవ (కృష్ణా,) సమాధిస్థస్య (సమాధియందుండు) స్థితప్రజ్ఞస్య (స్థితప్రజ్ఞుని) భాషా † (లక్షణము) కా (ఏమి?) స్థితధీః (స్థిరబుద్ధియగు పురుషుడు) కిమ్ (ఏమి, ఏ రీతిగ) ప్రభాషేత (పల్కును) కిమ్ (ఎట్లు) ఆసీత (కూర్చుండును) కిమ్ (ఏతీరున) వ్రజేత (నడచును). ౫౪

శ్రీభగవాన్ (శ్రీకృష్ణుడు) ఉవాచ (పల్కెను):—పార్థ (అర్జునా,) ఆత్మని ఏవ (ఆత్మయందే) ఆత్మనా (ఆత్మచేత) తుష్టః (తృప్తుడై) యదా (ఎప్పుడు) మనోగతాన్ (మనస్సుననుండు) కామాన్ (కోర్కెలను) సర్వాన్ (అన్నింటిని) ప్రజహాతి (విడుచునో) తదా (అప్పుడు) [యోగి] స్థితప్రజ్ఞః (స్థితప్రజ్ఞుడని) ఉచ్యతే (చెప్పబడును). ౫౫

నానావిధములగు కర్మఫలముల గూర్చి వినుటచే నీ చిత్తము విక్షిప్తమైనది; అది పరమాత్మయందు నిశ్చలమును, స్థిరమును అయినప్పుడు నీవు తత్త్వజ్ఞానమును బొందెదవు. ౫౩

అర్జునుడు పల్కెను: కేశవా, సమాధిస్థుడగు స్థితప్రజ్ఞుని (౧) లక్షణమేమి? (౨) అతడెట్లు పల్కును? (౩) ఎట్లుండును? (౪) ఏరీతిగ వ్యవహరించును? ౫౪

---

† భాషయన [illegible] వచింతురు అని.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

దుఃఖే ష్వనుద్విగ్న మనాః సుఖేషు విగతస్పృహః,
వీతరాగభయక్రోధః స్థితధీ ర్మని రుచ్యతే. ౫౬
యః సర్వ త్రానభిస్నేహ స్త త్త త్ప్రాప్య శుభాశుభమ్,
నాభినందతి న ద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా. ౫౭

దుఃఖేషు (దుఃఖముల) అనుద్విగ్నమనాః (క్షోభనందని మనసుగల వాడును) సుఖేషు (సుఖములనిన) విగతస్పృహః (తృష్ణారహితుడును) వీతరాగ-భయ-క్రోధః (ఆసక్తి, భయము, క్రోధము లేనివాడును అగు) మునిః (యోగి) స్థితధీః (స్థితప్రజ్ఞుడు అని) ఉచ్యతే (చెప్పబడును). ౫౬

యః (ఎవడు) సర్వత్ర (సకలవిషయములయెడను, వస్తువులయెడను, వ్యక్తులయెడను) అనభిస్నేహః (ఆసక్తిరహితుడో, మమతాశూన్యుడో)

శ్రీ కృష్ణుడు పల్కెను: పార్థా, ఆత్మచేత ఆత్మయందే తృప్తుడై మనస్సునందుండు[౧] కోర్కెల నన్నిటిని సంపూర్ణముగ త్యజించిన యోగి స్థితప్రజ్ఞుడనబడును.[౨] ౫౫

దుఃఖములయందు ఉద్వేగము నందనివాడును, సుఖములయందు నిఃస్పృహతను వహించువాడును, అనురాగ, భయ, క్రోధములు లేనివాడును అగు ముని స్థితప్రజ్ఞుడని చెప్పబడును.[౩] ౫౬

---

౧ కోర్కెలుండునది మనస్సున, ఆత్మయందు కాదు.

౨ ఇటనుండి అధ్యాయము తుదివఱకు స్థితప్రజ్ఞుని లక్షణములు చెప్పబడినవి. ఏలయన, అధ్యాత్మ-శాస్త్రము సిద్ధపురుషుని (జ్ఞాని) లక్షణములను సాధకునకు సాధనగ ఉపదేశించుచున్నది. సాధనకాలమున యత్నసాధ్యమగునది, సిద్ధావస్థయందు స్వాభావికలక్షణమగును.

౩ శిష్యశిక్షార్థము, తన బ్రహ్మానుభూతిని ప్రకటించుచో స్థితప్రజ్ఞుడు అనుద్వేగమును నిఃస్పృహత్వమును ప్రకటించు మాటలనే పల్కెను. —శ్రీ మధుసూదన సరస్వతి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యదా సంహరతే చాయం కూర్మో ఽంగా నీవ సర్వశః,
ఇంద్రియా ణీంద్రియార్థేభ్య స్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా. ౫౮
విషయా వినివ ర్తంతే నిరాహారస్య దేహినః,
రసవర్జం రసో ఽప్యస్య పరం దృష్ట్వా నివ ర్తతే.* ౫౯

తత్ తత్ (ఆయా) శుభాశుభమ్ (ప్రియములును, అప్రియములును అగు విషయములను) ప్రాప్య (పొంది) న అభినందతి (ఆనందింపకుండునో) న ద్వేష్టి (ద్వేషింపకుండునో) తస్య (ఆతని) ప్రజ్ఞా (ఆత్మజ్ఞానము) ప్రతిష్ఠితా (స్థిరమైనది). ౫౭

కూర్మః (తాబేలు) అంగాని ఇవ (అవయవము లన్నిటిని లోనికి లాగుకొనునట్లు) యదా (ఎప్పుడు) అయమ్ (ఈ యోగి) ఇంద్రియాణి (ఇంద్రియములను) ఇంద్రియార్థేభ్యః సర్వశః (ఇంద్రియవిషయములన్నిటి నుండి) సంహరతే (ఉపసంహరించునో) [అప్పుడు] తస్య (వాని) ప్రజ్ఞా (ఆత్మజ్ఞానము) ప్రతిష్ఠితా (సుప్రతిష్ఠితము). ౫౮

నిరాహారస్య దేహినః (విషయముల గ్రహింప ప్రవృత్తుడుకాని వ్యక్తికి) విషయాః (శబ్దాది ఇంద్రియ విషయములు) రసవర్జం (విషయ

ఎవడు, సర్వవిషయముల మమతాశూన్యుడై, ప్రియాప్రియ విషయములు లభింప ఆనందమునుగాని దుఃఖమును గాని బొందడో అతడు స్థితప్రజ్ఞుడైనాడు. ౫౭

వెలుపుగానిన తాబేలు తల, కాళ్లు, మొదలగు అవయవములను లోపలకు ముడుచుకొనునట్లు, శబ్దాదివిషయములనుండి ఇంద్రియములను మరలించుకొను జ్ఞాననిష్ఠుడగు యోగి స్థితప్రజ్ఞు డనబడును. ౫౮

---

* భా: ౧౧-[illegible]

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యతతో హ్యపి కౌంతేయ పురుషస్య విపశ్చితః,
ఇంద్రియాణి ప్రమాథీని హరంతి ప్రసభం మనః. ౬౦

తృష్ణను మిగిల్చి) వినివర్తంతే (నివర్తిల్లును) [కాని] పరమ్ (బ్రహ్మమును) దృష్ట్వా (దర్శించిన) అస్య (ఇతని) రసః అపి * (విషయాసక్తికూడ) నివర్తతే (నివర్తిల్లును). ౫౯

కౌంతేయ (కుంతీపుత్రా,) హి (ఏమన) ప్రమాథీని (బలీయములగు) ఇంద్రియాణి (ఇంద్రియములు) యతతః (యత్నశీలుడును) విపశ్చితః (వివేకియును అగు) పురుషస్య అపి (పురుషునివైనప్పటికిని) మనః (మనస్సును) ప్రసభమ్ (బలాత్కారముగ) హరంతి (హరించుచున్నవి, ఆకర్షించుచున్నవి, వికృతమొనర్చుచున్నవి). ౬౦

ఇంద్రియములద్వారమున విషయముల గ్రహింపని కఠోరతపస్వినుండి విషయములు నివర్తిల్లునుకాని, అతని విషయతృష్ణ ఉపశమింపదు ; మఱి, ఆత్మసాక్షాత్కారమైనచో విషయతృష్ణగూడ విలీనమైపోవును. ౫౯

కౌంతేయా, విక్షేపకరములగు ఇంద్రియగణములు అత్యంతయత్నశీలుడును, వివేకియును, (శాస్త్రజ్ఞుడు) నగు పురుషుని మనస్సునుగూడ బలాత్కరించి ఆకర్షించుచున్నవి. ౬౦

* సరాగ-విషయనివృత్తిః స్థితప్రజ్ఞస్య లక్షణమ్—విషయతృష్ణయును, విషయములును ఉపశమించినవాడే స్థితప్రజ్ఞుడు.

—శ్రీ మధుసూదన సరస్వతి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తాని సర్వాణి సంయమ్య యుక్త ఆసీత మత్పరః,
వశే హి యస్యేంద్రియాణి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా. ౬౧
ధ్యాయతో విషయాన్పుంసః సంగస్తేషూపజాయతే,
సంగాత్సంజాయతే కామః కామాత్క్రోధోఽభిజాయతే.

[కనుక] తాని (ఆ) సర్వాణి (ఇంద్రియములనన్నిటిని) సంయమ్య (నిగ్రహించి) మత్పరః (మత్పరాయణుడై, ఆత్మస్థుడై) యుక్తః (సమాహితుడై) ఆసీత (ఉండునది) హి (ఏమన), యస్య (ఎవనికి) ఇంద్రియాణి (ఇంద్రియములు) వశే (స్వాధీనములో) తస్య (అతని) ప్రజ్ఞా (ఆత్మజ్ఞానము) ప్రతిష్ఠితా (స్థిరమగును). ౬౧

విషయాన్ (విషయముల) ధ్యాయతః (చింతించుచున్న) పుంసః (పురుషునకు) తేషు (వానియందు) సంగః (ఆసక్తి) ఉపజాయతే (కలుగుచున్నది) సంగాత్ (ఆసక్తినుండి) కామః (తృష్ణ, కోరిక) సంజాయతే (కలుగును) కామాత్ (కామమునుండి) క్రోధః (కోపము) అభిజాయతే (కలుగును). ౬౨

కనుక, యోగి ఆ ఇంద్రియముల నన్నిటిని నియమించి, సమాహితుడై ఆత్మస్థుడై ఉండనగును. ఏలన, ఎవనికి ఇంద్రియములు వశపడినవో అతని ప్రజ్ఞయే ప్రతిష్ఠితము, అతడే స్థితప్రజ్ఞుడు.[1] ౬౧

[బహిరింద్రియ సంయమము చెప్పబడినది; ఇక అంతరింద్రియ నిగ్రహ ముపదేశింప బడుచున్నది:] విషయములను చింతించుచుండుటవలన మనుష్యునకు వానియందాసక్తి కలుగుచున్నది, ఆసక్తినుండి కామమును, కామమునుండి కోపమును గలుగుచున్నవి. ౬౨

---

[1] మొదటి మూడుప్రశ్నలకు సమాధానము క్రమముగ ౫౬, ౫౭ శ్లో. లలోను, నాల్గవప్రశ్న[illegible] శ్లో. [illegible] చెప్పబడినది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

క్రోధా ద్భవతి సమ్మోహః సమ్మోహా త్స్మృతివిభ్రమః,
స్మృతిభ్రంశా ద్బుద్ధినాశో బుద్ధినాశా త్ప్రణశ్యతి. ౬౩
రాగద్వేషవియుక్తై స్తు విషయా నింద్రియై శ్చరన్,
ఆత్మవశ్యై ర్విధేయాత్మా ప్రసాద మధిగచ్ఛతి. ౬౪

క్రోధాత్ (కోపమునుండి) సమ్మోహః (అవివేకము) భవతి (కలుగును) సమ్మోహాత్ (అవివేకమునుండి) స్మృతివిభ్రమః (శాస్త్ర-ఆచార్య-ఉపదేశవిస్మృతి, మఱపు) [భవతి] (కలుగుచున్నది) స్మృతిభ్రంశాత్ (ఆ మఱపునుండి) బుద్ధినాశః (సదసద్విచార యుక్తాయుక్త వివేకనాశము) [కలుగుచున్నది] బుద్ధినాశాత్ (వివేకము నశింప) ప్రణశ్యతి (పురుషార్థమునకు అయోగ్యుడు అగును, చెడిపోవును). ౬౩

తు (కాని) రాగద్వేషవియుక్తైః (కోరిక, ఏవగింపు లేనివియును) ఆత్మవశ్యైః (తనకు లోబడినవియును అగు) ఇంద్రియైః (ఇంద్రియములచే) విషయాన్ (విషయములను) చరన్ (భోగించువాడైనను) విధేయాత్మా (సంయతచిత్తుడగు వ్యక్తి) ప్రసాదమ్ (నిర్మలత్వమును) అధిగచ్ఛతి (పొందును). ౬౪

క్రోధమునుండి అవివేకము, అవివేకమునుండి స్మృతివిలోపమును కలుగుచున్నవి. స్మృతి భ్రంశమైన సదసద్విచారము వినష్టమగును. ఈ వివేకమే నశించిన మనుజుడు సంపూర్ణముగ చెడిపోవుచున్నాడు: అనగా పురుషార్థము నుండి వంచింపబడును. (భా. ౧౧-౨౧-౧౯, ౨౧) ౬౩

కాని, సంయతచిత్తుడగు పురుషుడు ప్రియవస్తువుల ఆసక్తినుండియు, అప్రియ విషయముల ద్వేషమునుండియు విడివడును. స్వాధీనములగు ఇంద్రియములచేత జీవించుటకు అనివార్యములగు విషయములను గ్రహించుచు నిర్మలుడగుచున్నాడు. (పరమమగు శాంతిని పొందును). ౬౪

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ప్రసాదే సర్వదుఃఖానాం హాని ర స్యోపజాయతే,
ప్రసన్నచేతసో హ్యాశు బుద్ధిః పర్యవతిష్ఠతే. ౬౫
నాస్తి బుద్ధి రయుక్తస్య న చాయుక్తస్య భావనా,
న చాభావయతః శాంతి రశాంతస్య కుతః సుఖమ్. ౬౬

ప్రసాదే (చిత్తనైర్మల్యమున) అస్య (ఇతనికి) సర్వదుఃఖానామ్ (త్రివిధ దుఃఖముల) హానిః (ఉపశమము) ఉపజాయతే (కలుగును) హి (ఏమన) ప్రసన్నచేతసః (శుద్ధచిత్తుడగువాని) బుద్ధిః (ప్రజ్ఞ) ఆశు (శీఘ్రముగనే) పర్యవతిష్ఠతే (బ్రహ్మస్వరూపమున నిశ్చలమగుచున్నది). ౬౫

అయుక్తస్య (ఇంద్రియజయము లేనివానికి) బుద్ధిః (వివేకము) నాస్తి (కలుగుటలేదు) అయుక్తస్య (చిత్త-ఏకాగ్రత లేనివానికి) భావనా (పరమార్థవిషయముల అభినివేశము) న (కలుగదు) అభావయతః చ (మఱి, పరమార్థచింతలేనివానికి) శాంతిః (శాంతి, ఉపశమము) న (కలుగదు) అశాంతస్య (అశాంతచిత్తునకు) సుఖమ్ (సుఖము) కుతః (ఎక్కడ?) ౬౬

చిత్తము నిర్మలమైన దుఃఖములన్నియును నశించును;[౧] ఏలయన, నిర్మలచిత్తునిబుద్ధి శీఘ్రముగనే ఆత్మస్వరూపమున నిశ్చలత నందును. ౬౫

ఇంద్రియ నిగ్రహము లేనివానికి వివేకము కలుగుట లేదు, అవివేకియగువానికి పరమార్థ విషయముల అభిరుచి

---

[౧] మనుష్యుని జీవితమున ఆధ్యాత్మికాధిదైవికాధిభౌతికములను మూడువిధములగు దుఃఖములు కలుగుచున్నవి. శోకమోహములవలన కలుగు మానసిక-దుఃఖమును, వ్యాధివలననగు శారీరకదుఃఖమును ఆధ్యాత్మిక దుఃఖము. సర్పవృశ్చికాదులవలననగు దుఃఖము ఆధిభౌతికము. అగ్ని, వర్షము మున్నగువానివలననగు దుఃఖము ఆధిదైవికము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఇంద్రియాణాం హి చరతాం య న్మనో ఽనువిధీయతే,
త దస్య హరతి ప్రజ్ఞాం వాయు ర్నావ మి వాంభసి. ౬౭
తస్మా ద్యస్య మహాబాహో నిగృహీతాని సర్వశః,
ఇంద్రియా ణీంద్రియార్థేభ్య స్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా. ౬౮

హి (ఏమన) చరతామ్ (విషయముల ప్రవర్తిల్లు) ఇంద్రియాణామ్ (ఇంద్రియములలో) యత్ (ఏ ఇంద్రియమును) మనః (మనస్సు) అనువిధీయతే (అనుసరించునో) తత్ (ఆ ఇంద్రియము) వాయుః (గాలి) అంభసి (నీటిపైని దేలుచున్న) నావమ్ ఇవ (నౌకను ప్రతికూలమార్గమునకు ద్రిప్పునట్లు) అస్య (ఈ ఇంద్రియనిగ్రహరహితుని) ప్రజ్ఞామ్ (వివేకమును) హరతి (ఆకర్షించుచున్నది, విషయాభిముఖ మొనర్చుచున్నది). ౬౭

మహాబాహో (వీరశ్రేష్ఠా,) తస్మాత్ (కనుక) యస్య (ఎవని) ఇంద్రియాణి (ఇంద్రియములు) ఇంద్రియార్థేభ్యః (శబ్దాదులగు ఇంద్రియ విషయములనుండి) సర్వశః (సంపూర్ణముగ) నిగృహీతాని (నిగ్రహింపబడినవో) తస్య (ఆతని) ప్రజ్ఞా (బుద్ధి) ప్రతిష్ఠితా (స్థిరము). ౬౮

కలుగదు. పరమార్థ చింతాశూన్యునకు శాంతి లభింపదు, అశాంతచిత్తుడగువానికి సుఖ[1] మెక్కడిది ? ౬౬

వాయువు నీటిపైని దేలు నౌకను పెడత్రోవ బెట్టునట్లు, ఆయావిషయముల దవిలి పర్విడు ఇంద్రియములలో నెద్దానిని మనస్సు అనుసరించునో, ఆ ఇంద్రియమే నిగ్రహహీనుడగు పురుషుని వివేకమును హరించుచున్నది. (అనగా విషయాభిముఖ మొనర్చుచున్నది. ౬౭

[1] విషయసేవనుండి ఇంద్రియములు నివృత్తము లగుటయే సుఖము, విషయతృష్ణయే దుఃఖము. కనుక, విషయతృష్ణ ఉండినచో సుఖ మొకింతయు కలుగజాలదు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ,
యస్యాం జాగ్రతి భూతాని సా నిశా పశ్యతో మునేః. ౬౯

సర్వభూతానామ్ (ప్రాణులందఱికిని) యా (ఏది) నిశా (రాత్రియో, అంధకారమయమో) తస్యామ్ (దాన, పరమార్థవిషయమున) సంయమీ (జితేంద్రియుఁడగువాఁడు) జాగర్తి (మేల్కొనియుండును, సర్వదా దర్శనమొనర్చుచుండును) యస్యామ్ (ఏ అజ్ఞానరాత్రియందు) భూతాని (జీవులు) జాగ్రతి (మేల్కొనియుందురో, సంసారానుభవమొందుదురో) పశ్యతః (తత్త్వదర్శియగు) మునేః (మునికి) సా (ఆ సంసారము) నిశా (రాత్రిని బోలునది). ౬౯

మహాబాహూ, కనుక, ఎవని ఇంద్రియములు శబ్దాది విషయములనుండి సర్వవిధముల నిగ్రహింపబడుచున్నవో, అతనిప్రజ్ఞ ప్రతిష్ఠితమగుచున్నది. అనగా, అతఁడే స్థితప్రజ్ఞుఁడు. ౬౮

జీవులందఱికిని తెలియకపోవుటవలన నెయ్యది రాత్రివలె దోఁచునో, ఆ బ్రహ్మమున స్థితప్రజ్ఞుఁడు మేల్కొనియుండును—బ్రహ్మదర్శన మొనర్చుచుండును. ఏ అజ్ఞాన-రాత్రియందు జీవులందఱును మేల్కొనియుందురో— సంసారానుభూతినొందుచుందురో — అది స్థితప్రజ్ఞునకు రాత్రి; అతఁడు సంసారమును గాంచఁడు.[1] ౬౯

[1] దృష్టిదోషమున్న గుడ్లగూబకు పగలు రాత్రిగను రాత్రి పగలుగను కననగుచుండును; దృష్టిదోషములేని మనుష్యులకు పగలు పగలుగను, రాత్రి రాత్రిగను గననగును. వివేకులగువారు పరమార్థ విషయముల జాగరూకులై, సంసారవిషయమున నిద్రితులై యుందురు. మూఢులగువారు పరమార్థవిషయముల నిద్రితులై, ఐహికవిషయముల తత్పరులై యుందురు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆపూర్యమాణ మచలప్రతిష్ఠం
సముద్ర మాపః ప్రవిశంతి యద్వత్,
తద్వ త్కామా యం ప్రవిశంతి సర్వే
స శాంతి మాప్నోతి న కామకామీ. ౭౦

ఆపః (నీరు, నదులు) ఆపూర్యమాణమ్ (నిండింపబడుచున్నదియును) అచలప్రతిష్ఠమ్ (నిర్వికారము, చెలియలికట్ట నతిక్రమింపనిదియునగు) సముద్రమ్ (సముద్రమున) యద్వత్ (ఎట్లు) ప్రవిశంతి (ప్రవేశించుచున్నవో, అయ్యు దానిని కలచుటలేదో) తద్వత్ (అట్లే) సర్వే (అన్ని) కామాః (కోర్కెలు, విషయములు) యమ్ (ఏ పురుషునియందు) ప్రవిశంతి (విలీనములగునో) సః (అతడు) శాంతిమ్ (శాంతిని) ఆప్నోతి (పొందును) కామకామీ (విషయములగోరువాడు) న (శాంతిని బొందడు). ౭౦

మఱియొకవిధముగ : ఇతరులందఱును నిద్రించు రాత్రియందు సంయమియగువాడు మేల్కొనియుండి, ధ్యానాదికము నొనర్చుచుండును. అందఱును మేల్కొనియుండు పగటియందు మునియగువాడు నిద్రించును. ౬౯

పరిపూర్ణమైయుండిన సముద్రమున నదీప్రవాహములు ప్రవేశించినను అది పొంగి చెలియలికట్టను దాటక స్థిరముగ నుండునట్లు, ప్రారబ్ధవశమున అనివార్యములగు విషయము లెవ్వనియందు ప్రవేశించి విలీనము లగుచున్నవో, అనగా ఎవనిని కలతపెట్టజాలవో అతడే శాంతిని బొందుచున్నాడు, కాని, విషయములగోరువాని కెన్నడును శాంతి లభింపదు. ([illegible]) ౭౦

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

విహాయ కామాన్యః సర్వాన్పుమాంశ్చరతి నిఃస్పృహః
నిర్మమో నిరహంకారః స శాంతి మధిగచ్ఛతి. ౭౧

ఏషా బ్రాహ్మీ స్థితిః పార్థ నైనాం ప్రాప్య విముహ్యతి,
స్థిత్వాఽస్యా మంతకాలేఽపి* బ్రహ్మనిర్వాణ మృచ్ఛతి.

ఇతి శ్రీమహాభారతే భీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతా సూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
సాంఖ్యయోగో నామ ద్వితీయోఽధ్యాయః ॥౨॥

యః (ఏ) పుమాన్ (పురుషుడు) సర్వాన్ (అన్ని) కామాన్ (కోర్కెలను) విహాయ (విడిచి) నిర్మమః (మమత్వశూన్యుడును) నిరహంకారః (అహంకార రహితుడును) నిఃస్పృహః (కాంక్షారహితుడునునై) చరతి (సంచరించుచుండునో) సః (అతడు) శాంతిమ్ (సకలదుఃఖనివృత్తి యగు మోక్షమును) అధిగచ్ఛతి (పొందును). ౭౧

పార్థ (అర్జునా,) ఏషా (ఇది) బ్రాహ్మీస్థితిః (బ్రహ్మస్వరూపమున నుండుట) ఏనామ్ (దీనిని) ప్రాప్య (పొందినవాడు) న విముహ్యతి॰

ఎవడు కోర్కెల నన్నిటిని విడిచి, 'నేను నాది' యను భావమును త్యజించి, శరీరమున జీవితమునగూడ స్పృహా శూన్యుడై సంచరించునో అతడు సంసారదుఃఖనివృత్తియగు పరమశాంతిని బొందును. ౭౧

---

* అంత్యకాలేపి.

॰ ఇట సిద్ధపురుషునియందు వెలయు రమణీయగుణములు పదునైదు పేర్కొనబడినవి. ఇవి జీవన్ముక్తునియందు సహజములు, సాధకునకు సాధ్యములు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

(మోహమును బొందడు) అంతకాలే అపి † (మరణసమయమునందైనను) అస్యామ్ (ఈ స్థితియందు) స్థిత్వా (ఉండిన) బ్రహ్మనిర్వాణమ్* (మోక్షమును) ఋచ్ఛతి (పొందును). ౭౨

పార్థా, ఇదియే బ్రాహ్మీస్థితి. దీనిని బొందినవారెవ్వరును మోహగ్రస్తులు కారు. మరణసమయమునందైనను దీనిని బొందినవాడు మోక్షమునందును. ౭౨

శోకపంకనిమగ్నం యం సాంఖ్యయోగోపదేశతః,
ఉజ్జహారార్జునం భక్తం స కృష్ణః శరణం మమ.

స్వభక్తుడును, శోకపంకనిమగ్నుడును అగు అర్జునుని సాంఖ్యయోగ° ముపదేశించి ఉద్ధరించిన శ్రీకృష్ణుడే నాకు శరణము.

శ్లోకసంఖ్య - ౭౨. మొదటినుండి - (౪౭+౭౨=) ౧౧౯.

† బ్రహ్మచర్యమునుండియే సన్న్యసించి బ్రహ్మమున జీవితకాలమంతయు ఉండువానికి మోక్షము కలుగునని చెప్పనక్కఱలేదు.

* బ్రహ్మమను నిర్వృతి = బ్రహ్మానందము, మోక్షము.

° ఈ అధ్యాయమునందలి ౩౯-వ శ్లోకమునకు వ్యాఖ్యానమొనర్చుచు శ్రీమన్మధ్వాచార్యులవారు 'శుద్ధాత్మతత్త్వవిజ్ఞానం సాంఖ్యమిత్యభిధీయతే' అను వ్యాసస్మృతి వాక్యము నుదాహరించినారు. కనుక, సాంఖ్యమన ఆత్మజ్ఞానమని తేలుచున్నది. తదితరయోగములన్నియును దీనికి సాధనములు. 'సాంఖ్యయోగాధిగమ్యమ్' (శ్వే. ఉ. ౬-౧౩) అను శ్రుతినిగూడ ఇట్లే గ్రహింపనగును. సాంఖ్యమన జ్ఞానము; యోగమన తదనుకూలమగు కర్మము లేక సాధన. ఈ విషయమే ఇకమీదట వివరింపబడును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తృతీయాధ్యాయము

కర్మయోగము

అత్రోపాయః కర్మయోగః ప్రాధాన్యే నోపసంహృతః,
హరిణా జ్ఞానయోగశ్చ తద్గుణత్వేన కీర్తితః.*

అర్జున ఉవాచ :

జ్యాయసీ చే త్కర్మణ స్తే మతా బుద్ధి ర్జనార్దన,
త త్కిం కర్మణి ఘోరే మాం నియోజయసి కేశవ. ౧

అర్జునః (అర్జునుడు) ఉవాచ (పల్కెను):—జనార్దన (కృష్ణా,) కర్మణః (కర్మముకంటె) బుద్ధిః (జ్ఞానము) జ్యాయసీ (శ్రేష్ఠమని) తే (నీకు) మతా చేత్ (అభిమతమైన) కేశవ (కృష్ణా,) తత్ కిమ్ (అప్పుడు, ఎందులకు) మాం (నన్ను) ఘోరే (హింసాత్మకమగు) కర్మణి (కర్మమందు) నియోజయసి (ప్రవర్తింపజేయుచున్నాడవు?) ౧

[ద్వితీయాధ్యాయమున భగవానుడు నివృత్తిమూలమగు జ్ఞాననిష్ఠను ప్రవృత్తిమూలమగు కర్మనిష్ఠను నిర్దేశించి యున్నాడు. 'ప్రజహాతి యదా కామాన్' (గీ. ౨-౫౫) అని ఆరంభించి 'ఏషా బ్రాహ్మీ స్థితిః' (గీ. ౨-౭౨) అను శ్లోకమువఱకు జ్ఞాననిష్ఠులకు జ్ఞానయోగమువలననే పరమ పురుషార్థము లభించునని ఉపదేశించినాడు. అయ్యు, 'కర్మాచరణముననే నీకధికారము, నీకు అకర్మమందాసక్తి కలుగకుండునుగాక' (గీ. ౨-౪౭) అని అర్జునునకును కర్మమునే కర్తవ్యముగ ఉపదేశించినాడు, కాని కర్మమువలన శ్రేయః

---

* ఈ అధ్యాయమున ముఖ్యముగ మోక్షోపాయమగు కర్మయోగము ఉపసంహరింపబడి, జ్ఞానయోగము కొంచెముగ చెప్పబడుచున్నది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వ్యామిశ్రే ణేవ వాక్యేన బుద్ధిం మోహయ సీవ మే,
త దేకం వద నిశ్చిత్య యేన శ్రేయో ఽహ మాప్నుయామ్.

శ్రీభగవా నువాచ:
లోకే ఽస్మిన్ ద్వివిధా నిష్ఠా పురా ప్రోక్తా మ యానఘ,
జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్. 3

వ్యామిశ్రేణ ఇవ (సందేహకారణమువలెనున్న) వాక్యేన (వాక్యముచేత) మే (నా) బుద్ధిమ్ (బుద్ధిని) మోహయసి ఇవ (భ్రమింపచేయుచున్నట్లుంటివి) యేన (దేనిచేత) అహమ్ (నేను) శ్రేయః (శుభమును) అప్నుయామ్ (పొందెదనో) తత్ ఏకమ్ (దానినొక్కదానినే) నిశ్చిత్య (నిశ్చయించి) వద (చెప్పుము). ౨

శ్రీభగవాన్ (శ్రీకృష్ణుడు) ఉవాచ (పల్కెను):—అనఘ (పాపరహితా,) అస్మిన్ (ఈ) లోకే (జగత్తున) మయా (వేదరూపినగు నాచేత) పురా (పూర్వము, కల్పాదియందు) జ్ఞానయోగేన (జ్ఞానయోగముచేత) సాంఖ్యానామ్ (సాంఖ్యులకు, జ్ఞానాధికారులకు) కర్మయోగేన

ప్రాప్తియగునని చెప్పియుండలేదు. దీన, కర్మముకంటె జ్ఞానమే శ్రేష్ఠమని తలచి] అర్జునుడు ఇట్లు పల్కెను: జనార్దనా, కర్మముకంటె జ్ఞానమే శ్రేష్ఠమని నీ అభిప్రాయమగుచో, నన్ను హింసాత్మకమగు ఈ కర్మము నొనర్ప నియోగించుచుంటివేమి? ౧

నీవు సందేహకారణములవలె దోచు వాక్యములతో నా మనస్సును భ్రాంతియందు తగుల్కొనజేయువానివలె నున్నాడవు. ఈ రెంటిలో దేనిచేత నేను శ్రేయమును బడయగలుగుదునో నిశ్చయించి చెప్పుము. ౨

---

౧ శ్రీభగవానుడు స్పష్టముగనే చెప్పిన సంగతి అర్జునునకు తెలిసియే యుండుటచే 'ఇవ' ('వలె') అనుచున్నాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

న కర్మణా మనారంభా న్నైష్కర్మ్యం పురుషో ఒశ్నుతే,
న చ సన్న్యసనా దేవ సిద్ధిం సమధిగచ్ఛతి. ౪

(కర్మయోగముచేత) యోగినామ్ (నిష్కామకర్మయోగులకు) ద్వివిధా (రెండు విధములగు) నిష్ఠా (అనుష్ఠానము) ప్రోక్తా (చెప్పబడినది). ౩
కర్మణామ్ (కర్మముల) అనారంభాత్ (ఒనర్పకపోవుటవలన) పురుషః (మనుష్యుడు) నైష్కర్మ్యమ్ (నిష్క్రియమగు ఆత్మస్వరూపావస్థితిని) న అశ్నుతే (పొందడు) సన్న్యసనాత్ చ ఏవ (కేవలము కర్మములను త్యజించుటచేతనే) సిద్ధిం (నైష్కర్మ్యమును) న సమధిగచ్ఛతి (పొందజాలడు). ౪

శ్రీ భగవానుడు పల్కెను: అనఘా, సృష్ట్యాది యందు నేనీ జగత్తున జ్ఞానాధికారులగువారికి జ్ఞానయోగము, నిష్కామకర్మయోగులగువారికి కర్మయోగము అను ద్వివిధ నిష్ఠలను వేదముల జెప్పియుంటిని. [ఈ రెండును పరస్పర సాపేక్షములు; వేఱువేఱు కావు. చిత్తశుద్ధినందనివారికి కర్మయోగము, చిత్తశుద్ధినంది జ్ఞానభూమికల నారోహింప గోరువారికి జ్ఞానయోగము, కనుక ఈ రెంటిలో నేది శ్రేష్ఠము అను ప్రశ్నకు తావులేదు.] (గీ: ౩-౩౯ చూ:) ౩

[కనుక, చిత్తశుద్ధివలన జ్ఞానము కలుగువఱకు వర్ణాశ్రమోచితములగు కర్మముల నాచరింపదగును, లేనిచో జ్ఞానము కలుగదు.] పురుషుడు కర్మముల నాచరింపకుండం నైష్కర్మ్యమును [జ్ఞానమును] బొందజాలడు. [చిత్తశుద్ధియు, జ్ఞానమును లేని] కర్మత్యాగమున సిద్ధి అనగా మోక్షము కలుగజాలదు. (గీ: ౧౮-౪౯, ౪౬, ౪౯ చూ:) ౪

---

[1] వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషంతి యజ్ఞేన దానేన తపసా అనాశకేన—బృహ. ఉ. ౪-౪-౨౨.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

న హి కశ్చి త్క్షణ మపి జాతు తిష్ఠ త్యకర్మకృత్,
కార్యతే హ్యవశః కర్మ సర్వః ప్రకృతిజై ర్గుణైః. ౫
కర్మేంద్రియాణి సంయమ్య య ఆస్తే మనసా స్మరన్,
ఇంద్రియార్థా న్విమూఢాత్మా మిథ్యాచారః స ఉచ్యతే. ౬

కశ్చిత్ (ఏ మనుజుడును) క్షణమపి (క్షణమైనను) అకర్మకృత్ (ఏట్టిపనిని ఒనర్పకుండ) జాతు (ఎన్నడును) న హి తిష్ఠతి (ఉండజాలడు) హి (ఏమన) ప్రకృతిజైః (ప్రకృతినుండి కలిగిన) గుణైః (గుణములచే) అవశః (అస్వాధీనుడై) సర్వః (ప్రతివాడును) కర్మ (కర్మమును) కార్యతే (చేయువాడుగా ఒనర్పబడుచున్నాడు). ౫

యః (ఏ) విమూఢాత్మా (మూఢచిత్తుడు) కర్మేంద్రియాణి (కర్మేంద్రియ-పంచకమును) సంయమ్య (నిగ్రహించి) ఇంద్రియార్థాన్ (శబ్దాది ఇంద్రియవిషయములను) మనసా (మనస్సుచేత) స్మరన్ ఆస్తే (స్మరించుచుండునో) సః (అతడు) మిథ్యాచారః (కపటాచరణముకలవాడు) [అని] ఉచ్యతే (చెప్పబడును). ౬

[కర్మత్యాగమన అనాసక్తి; ఫలత్యాగము. కర్మములనే త్యజించుట అశక్యము. కర్మమొనర్పకుండ ఎవ్వరును ఎన్నడును క్షణమైన నుండజాలరు. అందఱును మాయాజాతము లగు సత్త్వరజస్తమోగుణములకు లోబడి కర్మముల నొనర్ప బాధ్యులగుచున్నారు. (గీ: 3-౮; ౧౮-౧౧చూ:) ౫

ఏ మూఢుడు కర్మేంద్రియములను[౧] నిగ్రహించి మనస్సున ఇంద్రియవిషయములను[౨] స్మరించుచుండునో, అతడు కపటి. (గీ: ౬-౫ చూ:) ౬

౧ కర్మేంద్రియములు - వాక్, పాణి, పాద, పాయు, ఉపస్థలు.
౨ ఇంద్రియవిషయములు - శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యస్త్వింద్రియాణి మనసా నియమ్యారభతే ఽర్జున,
కర్మేంద్రియైః కర్మయోగ మసక్తః స విశిష్యతే. ౭
నియతం కురు కర్మ త్వం కర్మ జ్యాయో హ్యకర్మణః,
శరీరయాత్రాపి చ తే న ప్రసిద్ధ్యే దకర్మణః. ౮

తు (కాని) అర్జున (అర్జునా,) యః (ఎవడు) ఇంద్రియాణి (చక్షు రాదిజ్ఞానేంద్రియములను) మనసా (వివేకయుక్తమగు మనస్సుచేత) నియమ్య (నిగ్రహించి) అసక్తః (అనాసక్తుడై) కర్మేంద్రియైః (హస్త పాదాది కర్మేంద్రియములచేత) కర్మయోగమ్ (కర్మయోగమును) ఆరభతే (ఆరంభించునో) సః (అతడు) విశిష్యతే (శ్రేష్ఠుడు). ౭

త్వమ్ (నీవు) నియతమ్ కర్మ (శాస్త్రవిహిత నిత్యకర్మమును) కురు (ఒనర్పుము) హి (ఏలయన) అకర్మణః (కర్మమునొనర్పకుండుట కంటె) కర్మ (కర్మమునొనర్చుట) జ్యాయః (శ్రేష్ఠము) అకర్మణః (కర్మ హీనుడవైన) తే (నీకు) శరీరయాత్రా అపి (దైనందినజీవనము కూడ) న ప్రసిద్ధ్యేత్ (నడవదు). ౮

కాని ఎవడు వివేకయుక్తమగు మనస్సుచేత జ్ఞానేంద్రియములను[౧] నియమించి, అనాసక్తుడై కర్మేంద్రియములచేత కర్మానుష్ఠానమొనర్చుచున్నాడో, అతడు చిత్తశుద్ధినంది జ్ఞానమును బడయుచున్నాడు. (లేక, పైనచెప్పిన దాంభికుని కన్న శ్రేష్ఠుడు). ౭

నీవు శాస్త్రోపదిష్టమగు నిత్యకర్మము నొనర్పుము. కర్మము నొనర్పకుండుటకంటె కర్మము నొనర్చుటయే శ్రేష్ఠము. కర్మహీనుడవైన దైనందినజీవితముకూడ నీకు గడవదు. (గీ: ౧౮-౪౭ చూ:) ౮

---

[౧] జ్ఞానేంద్రియములు - త్వక్, చక్షు, శ్రోత్ర, జిహ్వా, ఘ్రాణములు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యజ్ఞార్థాత్కర్మణో ఽన్యత్ర లోకో ఽయం కర్మబంధనః,
తదర్థం కర్మ కౌంతేయ ముక్తసంగః సమాచర. ౯

సహయజ్ఞాః ప్రజాః సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః,
అనేన ప్రసవిష్యధ్వ మేష వో ఽస్త్విష్టకామధుక్. ౧౦

యజ్ఞార్థాత్ (ఈశ్వరునికొఱకు అనుష్ఠింపబడు) కర్మణః (కర్మము కంటె) అన్యత్ర (అన్యమగు కర్మమువలన) అయమ్ (ఈ) లోకః (కర్మాధికారి యగువాడు) కర్మబంధనః (కర్మముచే బంధింపబడుచున్నాడు) కౌంతేయ (కుంతీపుత్రా,) ముక్తసంగః (ఆసక్తిశూన్యుడవై) తదర్థమ్ (యజ్ఞార్థము, ఈశ్వరునికొఱకు) కర్మ (కర్మమును) సమాచర (ఒనర్పుము). ౯

పురా (పూర్వము, సృష్టికి మొదట) ప్రజాపతిః (బ్రహ్మ) సహయజ్ఞాః (యజ్ఞములతోఁగూడ) ప్రజాః (జీవులను) సృష్ట్వా (సృష్టించి) ఉవాచ (పల్కెను) అనేన (ఈ యజ్ఞముచేత) ప్రసవిష్యధ్వమ్ (ప్రజలను కనుడు) ఏషః (ఈ యజ్ఞము) వః (మీకు) ఇష్టకామధుక్ (అభీష్టముల నొసగునది) అస్తు (అగుగాక). ౧౦

ఈశ్వర ప్రీత్యర్థ మనుష్ఠింపబడిన కర్మము కాక, ఇతరములగు కర్మములచేత ఈ లోకము బంధింపబడుచున్నది. కనుక నీవు, భగవంతునుద్దేశించి అనాసక్తుడవై కర్మముల నాచరింపుము. ౯

సృష్టి ప్రారంభమున బ్రహ్మ యజ్ఞములతోఁగూడ జీవులను[2] సృష్టించి ఇట్లు పల్కెను :— "ఈ యజ్ఞములచేత

[1] యజ్ఞో వై విష్ణుః (తై. బ్రా. ౧. ౭. ౪) అనగా యజ్ఞమే విష్ణువు, (ఈశ్వరుడు).

[2] బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులని శంకరులు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

దేవా న్భావయ తానేన తే దేవా భావయంతు వః,
పరస్పరం భావయంతః శ్రేయః పర మవాప్స్యథ. ౧౧
ఇష్టా న్భోగా న్హి వో దేవా దాస్యంతే యజ్ఞభావితాః,
తై ర్దత్తా నప్రదా యైభ్యో యో భుంక్తే స్తేన ఏవ సః. ౧౨

అనేన (ఈ యజ్ఞముచేత) [మీరు] దేవాన్ (దేవతలను) భావయత (ప్రీతినొందింపుడు) తే (ఆ) దేవాః (దేవతలు) వః (మిమ్ము) భావయంతు (వర్షాదుల నొసగి సంతోషపఱతురుగాక) పరస్పరం (ఒండొరులు) భావయంతః (ప్రేమించుకొనుచు) [మీరు] పరం శ్రేయః (స్వర్గమును, మోక్షమును) అవాప్స్యథ (పొందగలరు). ౧౧

దేవాః (దేవతలు) యజ్ఞభావితాః (యజ్ఞములచే సంతోషితులై) ఇష్టాన్ (వాంఛితములగు) భోగాన్ (భోగ్యవస్తువులను) వః (మీకు) దాస్యంతే (ఒసగెదరు) హి (ఏమన) తైః (వారిచే) దత్తాన్ (ఒసగబడిన భోగ్యవస్తువులను) ఏభ్యః (వీరికి, దేవతలకు) అప్రదాయ (నివేదింపకుండ) యః (ఎవడు) భుంక్తే (భోగించునో) సః (అతడు) స్తేన ఏవ (దొంగయే). ౧౨

మీరు సదా సమృద్ధిని బొందుడు; ఈ యజ్ఞము మీ కభీష్టముల నొసగు కామధేనువగుగాక[1]! ౧౦

"ఈ యజ్ఞముల హవిరాదికముల నొసగి మీరు దేవతలను తృప్తిపఱుచునది; వారు మిమ్ముల వర్షదానాదుల ననుగ్రహింతురుగాక! ఇట్లు మీరు పరస్పరప్రేమచే పరమ శ్రేయస్సు అగు మోక్షమును బొందగలరు.[2] ౧౧

---

౧ ఈ శ్లోకమునందలి యజ్ఞశబ్దము ఆవశ్యకకర్మసూచకము; కామ్యకర్మప్రశంస అసంగతమైనను, అకర్మముకంటె కర్మమే శ్రేష్ఠమని తెల్పుచున్నది—శ్రీధరస్వామి.

౨ కామభోగానంతరము పరంపరాక్రమమున జ్ఞానమును ప్రతివారును బొందెదరు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యజ్ఞశిష్టాశినః సంతో ముచ్యంతే సర్వకిల్బిషైః,
భుంజతే తే త్వఘం పాపా యే పచంత్యాత్మకారణాత్.†
అన్నాద్భవంతి భూతాని పర్జన్యా దన్నసంభవః,
యజ్ఞాద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మ సముద్భవః. ౧౪

యజ్ఞశిష్టాశినః (యజ్ఞశేషమును భుజించు) సంతః (సత్పురుషులు) సర్వకిల్బిషైః (పాపములన్నిటినుండి) ముచ్యంతే (విడివడుచున్నారు) తు (కాని) యే (ఎవరు) ఆత్మకారణాత్ (తమకొఱకే) పచంతి (పాకమొనర్చుచున్నారో) తే (ఆ) పాపాః (పాపులు) అఘమ్ (పాపమును) భుంజతే (భుజించుచున్నారు, పొందుచున్నారు). ౧౩

"యజ్ఞములచేత దేవతలు ఆరాధితులై మీకు వాంఛితభోగముల నొసగెదరు. కనుక, దేవతాప్రదత్తములగు వస్తువులను దేవతలకు నివేదింపక భోగించువాడు పాపియే!"

ఏ సజ్జనులు యజ్ఞశేషమును భుజింతురో వారు సర్వవిధపాపములనుండియు విముక్తులగుచున్నారు. కేవలము తమకొఱకే [వైశ్వదేవాదులకొఱకుగాక] వండుకొనువారు పాపమును[1] భుజించుచున్నారు. ౧౩

---

† అఘం స కేవలం భుంక్తే యః పచత్యాత్మకారణాత్,
యజ్ఞశిష్టాశనం హ్యేతత్ సత్యమన్నం విధీయతే.—మను. 3-౧౧౮.

[1] దేవ, ఋషి, పితృ, మనుష్య, భూత యజ్ఞములను పంచయజ్ఞములు గృహస్థునకు నిత్యము అనుష్ఠేయములు; దేవతలను హవిర్దానముచేతను, ఋషులను స్వశాఖా వేద-అధ్యయనముచేతను, పితృదేవతలను తర్పణాదికముచేతను, మనుష్యులను ఆతిథేయసత్కారముచేతను భూతములను బలినొసగియు తృప్తిపఱచుటయే పంచయజ్ఞములు. ఖండిని (కత్తి), పేషిణి (సన్నికల్లు), చుల్లి (పొయ్యి), ఉదకుంభి (నీటికుండ), మార్జని (చీపురు) అనువాని ఉపయోగించుటవలన కలుగు పాపము ఈ యజ్ఞములవలన తొలగును. —మను. 3-౬౮, ౭౧.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కర్మ బ్రహ్మోద్భవం విద్ధి బ్రహ్మాక్షరసముద్భవమ్,
తస్మాత్సర్వగతం బ్రహ్మ నిత్యం యజ్ఞే ప్రతిష్ఠితమ్. ౧౫

అన్నాత్ (అన్నమునుండి) భూతాని (ప్రాణులశరీరములు) భవంతి (కలుగుచున్నవి) పర్జన్యాత్ (వర్షమునుండి) అన్నసంభవః (అన్న సృష్టి) యజ్ఞాత్ (యజ్ఞమువలన నగు అపూర్వమనబడు అదృష్ట ఫలమునుండి) పర్జన్యః (వర్షము) భవతి (కలుగుచున్నది) యజ్ఞః (అపూర్వ మనబడు ఈ కర్మఫలము) కర్మసముద్భవః (వైదికహోమాదిక్రియలనుండి ఉత్పన్నమగుచున్నది). ౧౪

కర్మ (కర్మమును) బ్రహ్మోద్భవమ్ (వేదమునుండి పుట్టినది, వేద

అన్నమునుండి ప్రాణులశరీరము ఉత్పన్నమగుచున్నది. అన్నము మేఘమునుండి కలుగుచున్నది, మేఘము,[౧] యజ్ఞము నుండి కలుగుచున్నది, యజ్ఞము హోమాదికర్మములవలన నుత్పన్నమగుచున్నది. ౧౪

కర్మము వేదములనుండి కలుగుచున్నదని గ్రహింపుము. వేదము పరమాత్మనుండి[౨] సముద్భూతము. కనుక,

---

[౧] అగ్నౌ ప్రస్తాహుతిః సమ్యక్ ఆదిత్యముపతిష్ఠతే,
ఆదిత్యాజ్జాయతే వృష్టిః వృష్టేరన్నం తతః ప్రజాః.

అగ్నియందు విధిపూర్వకముగ ఒసగబడిన ఆహుతులు ఆదిత్యుని జేరుచున్నవి. ఆదిత్యునినుండి వర్షమును, వర్షమునుండి అన్నమును, అన్నమునుండి ప్రాణులును కలుగుచున్నవి. —మను. ౩-౭౬.

[౨] దోషరహిత పరమాత్మనుండి పురుషనిఃశ్వసితమువలె అనాయాసముగ వేదములు వెలువడినవి. కనుక, దోషశూన్యములగు వేదములు సర్వార్థప్రకాశకములును, అతీంద్రియ విషయముల ప్రమాణములును అగుచున్నవి. "అస్య మహతో భూతస్య నిఃశ్వసితమేతత్ యత్ ఋగ్వేదో యజుర్వేదః సామవేదః" (బృహ. ఉ. ౨-౪-౧౦) సాక్షాత్తుగ పరమాత్మయే వేదమునకు కారణమగుటవలన నయ్యది సర్వగతము. సర్వ ప్రకాశకము. (వే. సూ. ౧-౧-౩ భాష్యము)

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఏవం ప్రవర్తితం చక్రం నానువర్తయతీహ యః,
అఘాయు రింద్రియారామో మోఘం పార్థ స జీవతి. ౧౬
య స్త్వాత్మరతి రేవ స్యా దాత్మతృప్త శ్చ మానవః,
ఆత్మ న్యేవ చ సంతుష్ట స్తస్య కార్యం న విద్యతే. ౧౭

ప్రతిపాదితముగ) విద్ధి (గ్రహింపుము) బ్రహ్మ (వేదము) అక్షరసముద్భవమ్ (పరమాత్మనుండి పుట్టినది) తస్మాత్ (కనుక) సర్వగతమ్ (సర్వప్రకాశకము, సర్వవ్యాపియగు) బ్రహ్మ (వేదము) నిత్యమ్ (సదా) యజ్ఞే (యజ్ఞమున) ప్రతిష్ఠితమ్ (వెలయుచున్నది). ౧౫

పార్థ (అర్జునా,) యః (ఎవడు), ఇహ (ఈ జగత్తున) ఏవమ్ (ఈరీతిగ) ప్రవర్తితమ్ (ప్రవర్తింపబడిన) చక్రమ్ (కర్మచక్రమును) న అనువర్తయతి (అనుసరింపడో) ఇంద్రియారామః (ఇంద్రియాసక్తుడును) అఘాయుః (పాపజీవియునగు) సః (ఆ పురుషుడు) మోఘమ్ (వ్యర్థముగ) జీవతి (జీవించుచున్నాడు). ౧౬

తు (కాని) యః మానవః (ఏ మనుష్యుడు) ఆత్మరతిః (ఆత్మయందు ప్రీతిగలవాడు) ఆత్మతృప్తః ఏవ చ (ఆత్మయందేతృప్తిగలవాడును) ఆత్మని ఏవ చ (ఆత్మయందే) సంతుష్టః (సంతోషముగలవాడును) స్యాత్ (అగునో) తస్య (వానికి) కార్యమ్ (కర్తవ్యము) న విద్యతే (లేదు). ౧౭

సర్వప్రకాశకము (సర్వవ్యాపి) అగు వేదము సర్వదా యజ్ఞమున ప్రతిష్ఠితమైయున్నది.[౧] ౧౫

పార్థా, ఎవడు, ఈశ్వరునిచే నిట్లు ప్రవర్తితమైన కర్మచక్రమును అనుసరింపకుండునో, ఇంద్రియాసక్తుడును పాపియును నగు అతని జీవితము వ్యర్థము. ౧౬

[ఈ కర్మములు అజ్ఞానియగువాని చిత్తశుద్ధికొఱకే చెప్పబడినవి.] కాని, ఏ మనుజుడు ఆత్మయందే ప్రీతిని,

---

౧ వేదము యజ్ఞవిధిప్రధానముగుటవలన, యజ్ఞప్రతిష్ఠితమనబడినది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నైవ తస్య కృతే నార్థో నాకృతే నేహ కశ్చన,
న చాస్య సర్వభూతేషు కశ్చి దర్థవ్యపాశ్రయః. ౧౮
తస్మా దసక్తః సతతం కార్యం కర్మ సమాచర
అసక్తో హ్యాచర న్కర్మ పర మాప్నోతి పూరుషః. ౧౯

ఇహ (ఈ జగత్తున) కృతేన (కర్మానుష్ఠానమువలన) తస్య (ఆత్మజ్ఞునకు) అర్థః (ప్రయోజనము) న ఏవ (లేనేలేదు) అకృతేన (కర్మమునొనర్పక పోవుటచేతగూడ) కశ్చన (ఎట్టి) [ప్రత్యవాయము] న (కలుగదు) సర్వ భూతేషు చ (ఏ ప్రాణితోడను) అస్య (ఇతనికి) కశ్చిత్ (ఎట్టి) అర్థవ్యపాశ్రయః (ప్రయోజననిమిత్తమగు సంబంధము) న (లేదు). ౧౮

తస్మాత్ (కనుక) అసక్తః (అనాసక్తుడవై) సతతమ్ (సర్వదా) కార్యమ్కర్మ (కర్తవ్యకర్మమును) సమాచర (అనుష్ఠింపుము) హి (ఏమన) పూరుషః (మనుష్యుడు) అసక్తః (నిష్కాముడై) కర్మ ఆచరన్ (కర్మము నొనర్చిన) పరమ్ (మోక్షమును) ఆప్నోతి (పొందును). ౧౯

ఆత్మయందే తృప్తిని, ఆత్మయందే సంతుష్టిని గనుచున్నాడో అతని కెట్టి కర్తవ్యమును లేదు. ౧౭

ఈ జగత్తున ఆత్మజ్ఞానికి కర్మానుష్ఠానమున నెట్టి ప్రయోజనము [పుణ్యమును] లేదు; కర్మ మొనర్పకున్న అతని కెట్టి ప్రత్యవాయమును కలుగదు ఆబ్రహ్మస్తంబ పర్యంతముగల ఏ ప్రాణి తోడను అతనికి ప్రయోజన సంబంధము (ఆశ్రయింపవలసినపని) లేదు. ౧౮

[ఆత్మరతియగు జ్ఞానియొక్కనికే కర్మముల ప్రయోజనము లేదు; తదితరుల కున్నది. నీవు జ్ఞానివికావు:] కనుక, నీవు అనాసక్తుడవై సదా కర్తవ్య కర్మము నాచరింపుము; కామనాశూన్యుడై కర్మ మొనర్చు మనుష్యుడు నిశ్చయముగ ముక్తిని బొందగలడు (శ్రీ. ...). ౧౯

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కర్మణైవ హి సంసిద్ధి మాస్థితా జనకాదయః,
లోకసంగ్రహ మేవాపి సంపశ్య న్కర్తు మర్హసి. ౨౦
యద్య దాచరతి శ్రేష్ఠ స్తత్త దేవేతరో జనః,
స యత్ప్రమాణం కురుతే లోక స్తదనువర్తతే. ౨౧

జనకాదయః (జనకుడు, అశ్వపతి మున్నగు రాజర్షులు) కర్మణా ఏవ హి (నిష్కామముగ అనుష్ఠితమైన కర్మముచేతనే) సంసిద్ధిమ్ (చిత్తశుద్ధిద్వారమున మోక్షమును) ఆస్థితాః (పొందిరి) [నీవు చిత్తశుద్ధికొఱకు యత్నింపవలసిన అజ్ఞుడవుకాక జ్ఞానివేయైనను] లోకసంగ్రహమేవాపి (లోకమును నడపవలసినక్రమమునైనను) సంపశ్యన్ (గుర్తించుచు) [నీవు] కర్తుమర్హసి (కర్మము నొనర్పదగుదువు). ౨౦

శ్రేష్ఠః (శ్రేష్ఠుడు) యత్ యత్ (ఏమేమి) ఆచరతి (ఒనర్చునో) ఇతరః జనః (సాధారణజనుడును) తత్ తత్ ఏవ (ఆయాదానినే) [అనుకరించును] సః (అతడు) యత్ (ఎద్దానిని) ప్రమాణమ్ కురుతే (ప్రమాణీకరించునో) లోకః (లోకము) తత్ (దానినే) అనువర్తతే (అనుసరించును). ౨౧

జనకుడు మున్నగువారు కర్మముచేతనే [చిత్తశుద్ధిని బడసి] ఆత్మజ్ఞానమును బొందినారు. [లేక నీకు చిత్తశుద్ధి నిమిత్తము కర్మములతో బని లేకున్నను, అనగా నీవు ఆత్మజ్ఞుడవేయైనను] లోకసంగ్రహార్థము[1] [జనులను స్వధర్మ నిరతులగావింప : లేకున్న జనులు జ్ఞానిని గాంచి కర్మత్యాగులగుదురు అను విషయమును బరికించియైన] నీకు కర్మముల నాచరించుట ఉచితము. ౨౦

---

[1] మనుష్యుని అసత్పథమునుండి నివారించుట, స్వధర్మమున ప్రవర్తిల్లజేయుట అనునది లోకసంగ్రహము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

న మే పార్థాస్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన,
నానవాప్త మవాప్తవ్యం వర్త ఏవ చ కర్మణి.* ౨౨
యది హ్యహం న వర్తేయం జాతు కర్మ ణ్యతంద్రితః,
మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ సర్వశః. ౨౩

పార్థ (అర్జునా,) త్రిషు (మూడు) లోకేషు (లోకముల) మే (నాకు) కించన (కొంచెమైన, ఎట్టి) కర్తవ్యమ్ (కర్తవ్యము) నాస్తి (లేదు) అనవాప్తమ్ (పొందబడనిదియు) అవాప్తవ్యమ్ చ (పొందదగినదియుకూడ) న (లేదు) [అయినను] కర్మణి ఏవ (కర్మమందే) వర్తే (ప్రవర్తిల్లుచున్నాను). ౨౨

పార్థ (అర్జునా,) అహమ్ (నేను) జాతు (ఎన్నడైన) అతంద్రితః (అప్రమత్తుడనై) కర్మణి (కర్మమున) న వర్తేయం యది (ప్రవృత్తుడను గాకున్న) మనుష్యాః (మానవులు) సర్వశః (సర్వవిధముల) మమ (నా) వర్త్మ హి (మార్గమునే) అనువర్తంతే (అనుసరింతురు). ౨౩

శ్రేష్ఠవ్యక్తుల ఆచరణమునే జనసామాన్యము అనుకరించును; వారెద్దానిని ప్రామాణికబుద్ధితో అనుష్ఠింతురో, సాధారణజనులుకూడ దానినే అనుసరింతురు. ౨౧

[ఈ విషయమున దృష్టాంతము నేనే.] పార్థా, ముల్లోకముల నాకెట్టి కర్తవ్యమును లేదు. నేను పొందనిది గాని, పొందవలసినదిగాని లేదు. అయ్యు, లోకమునకొక ఆదర్శమును నెలకొల్పు నిమిత్తము నేను సర్వదా కర్మ మొనర్చుచున్నాడను. ౨౨

నేనెన్నడైన, అప్రమత్తుడనై కర్మముల నొనర్పకున్న,

* అనవాప్త మవాప్తవ్యం న తే కించన విద్యతే,
లోకానుగ్రహ ఏవైకో హేతు స్తే జన్మకర్మణోః.
—రఘు. ౧౦-౩౧.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఉత్సీదేయు రిమే లోకా న కుర్యాం కర్మ చే దహమ్,
సంకరస్య చ కర్తా స్యా ముపహన్యా మిమాః ప్రజాః. ౨౪

సక్తాః కర్మ ణ్యవిద్వాంసో యథా కుర్వంతి భారత,
కుర్యాద్విద్వాం స్తథాఽస క్తశ్చికీర్షుర్లోకసంగ్రహమ్. ౨౫

అహం (నేను) కర్మ (కర్మమును) న కుర్యామ్ చేత్ (ఒనర్ప కున్న) ఇమే (ఈ) లోకాః (జనులు) ఉత్సీదేయుః (చెడిపోయెదరు) సంకరస్య చ (మఱియు, వర్ణసంకరమునకుగూడ) కర్తా (కర్తను) స్యామ్ (అగుదును) ఇమాః (ఈ) ప్రజాః (జీవులను) ఉపహన్యామ్ (చెడగొట్టినవాడ నగుదును). ౨౪

భారత (అర్జునా,) అవిద్వాంసః (అజ్ఞానులు) కర్మణి (కర్మ మందు) సక్తాః (ఆసక్తులై) యథా (ఎట్లు) కుర్వంతి (ఒనర్చుచున్నారో) విద్వాన్ (జ్ఞాని) అసక్తః (అనాసక్తుడై) లోకసంగ్రహమ్ (లోకమున కొక ఆదర్శకల్పనమును) చికీర్షుః (ఒనర్పగోరి) తథా (అట్లు) కుర్యాత్ (కర్మము నొనర్చునది). ౨౫

జనులు సర్వవిధముల నామార్గమునే అనుసరింతురు. ౨౩

నేను కర్మముల నొనర్పకున్న, లోకస్థితి కనుకూలము లగు కర్మముల అభావమున ఈ జనులందఱును చెడి పోయెదరు. నేను వర్ణసంకర కారకుడనగుచు, ప్రజల వినాశమునకు కారణమయ్యెదను. ౨౪

భారతా, అజ్ఞు లెట్లు ఆసక్తులై కర్మముల నొన ర్తురో, అట్లే జ్ఞానులు అనాసక్తులై లోకశిక్షార్థము కర్మ మొనర్తురు. (కర్మ మొనర్చునది). ౨౫

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

న బుద్ధిభేదం జనయే దజ్ఞానాం కర్మసంగినామ్,
యోజయే*త్సర్వకర్మాణి విద్వాన్యుక్తః సమాచరన్. ౨౬
ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః,
అహంకారవిమూఢాత్మా కర్తాహ మితి మన్యతే. ౨౭

కర్మసంగినామ్ (కర్మమునం దాసక్తులగు) అజ్ఞానామ్(అవివేకులకు) బుద్ధిభేదమ్ (బుద్ధిచలనమును) న జనయేత్ (కలిగింపకుండునది) విద్వాన్ (జ్ఞాని) యుక్తః (అవహితుడై) సర్వకర్మాణి (కర్మములనన్నిటిని) సమాచరన్ (అనుష్ఠించుచు) [వారిని] యోజయేత్ (కర్మములయందు జొన్పనగును, కర్మముల నొనర్చునట్లు చేయునది). ౨౬

ప్రకృతేః (ప్రకృతికి అనగా బ్రహ్మశక్తి యగు మాయకు చెందినవగు) గుణైః (త్రిగుణములచేత) సర్వశః (అన్నివిధములుగ) క్రియమాణాని (చేయబడుచున్నవగు) కర్మాణి (కర్మములు) కర్తా (చేయువాడను) అహమ్ (నేను) ఇతి (అని) అహంకారవిమూఢాత్మా (అహంకారముచేత చెడిన మనస్సుగలవాడు) మన్యతే (తలచును). ౨౭

[ఆత్మ అకర్త మొదలగు వాక్యముల జెప్పి] అవివేకులగు కర్మాసక్తుల బుద్ధిని చలింప° జేయకూడదు; తా నప్రమత్తుడై కర్మముల నాచరించుచు, వారినిగూడ కర్మముల నొనర్చునట్లు చేయనగును. [లేకున్న, వారిబుద్ధి చలించిన కర్మముల నొనర్పకుందురు, చిత్తశుద్ధియును కలుగదు, జ్ఞానము లభింపదు. ఉభయభ్రష్టులగుదురు]. ౨౬

[జ్ఞానికిగూడ కర్మము కర్తవ్యమైన మఱి భేదమేమి అందువా:] ప్రకృతికి జెందిన గుణత్రయము శరీరేంద్రియాది

---

* జోషయేత్.

° 'ఇది శుభకర్మము, దీని నొనర్చిన ఈ ఫలము లభించు' నను భావమును చెఱుపకూడదు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తత్త్వవిత్తు మహాబాహో గుణకర్మవిభాగయోః,
గుణా గుణేషు వర్తంత ఇతి మత్వా న సజ్జతే. ౨౮

మహాబాహో (అర్జునా,) తు (కాని) గుణ-కర్మ-విభాగయోః (గుణకర్మవిభాగముల) తత్త్వవిత్ (తత్త్వమును దెలిసికొనినవాడు) గుణాః (సత్త్వగుణపరిణామములగు ఇంద్రియములు) గుణేషు (తమోగుణ పరిణామములగు శబ్దస్పర్శరసాదివిషయముల) వర్తంతే (ప్రవర్తిల్లుచున్నవి) ఇతి మత్వా (అని ఎంచి) న సజ్జతే (ఆసక్తుడుకాడు, కర్తృత్వాభిమానము వహింపడు). ౨౮

సంఘాతముగ పరిణమించి, లౌకిక వైదిక[౧] కర్మములను నిర్వహించుచున్నది. అహంకార-విమూఢ-చిత్తుడు[౨] 'నేను కర్తను' అని భావించును. ౨౭

అర్జునా, గుణకర్మములరీతి నెఱింగిన తత్త్వజ్ఞుడు సత్త్వగుణ-పరిణామములగు[3] చక్షురాది ఇంద్రియములు, తమోగుణ - పరిణామములగు రూపరసాది విషయముల ప్రవర్తిల్లుచున్నవి, కాని ఆత్మ అసంగుడు, అని గ్రహించి కర్తృత్వాభిమానమును త్యజించును. (గీ. ౫-౮, ౯ చూ:) ౨౮

---

[౧] వైదికకర్మములు విహితములు, నిషిద్ధములు అని రెండు తెఱగులు. లౌకికకర్మములు అనిషిద్ధములు, అవిహితములు అని రెండు విధములు.

[౨] శరీరము, ఇంద్రియములు మున్నగువానిపట్ల 'నేను - నాది' యను బోధ. భా. ౧౧-౧౧-౯, ౧౦ చూ.

[3] కర్మేంద్రియపంచకము రజోగుణపరిణామము. సత్త్వరజస్తమములనబడు త్రిగుణములు కలసియే యుండును కాని వేఱుగనుండవు. ఏ గుణపు పాలు ఎక్కుడుగనుండిన, ఆ గుణమని చెప్పబడును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ప్రకృతే ర్గుణసంమూఢాః సజ్జంతే గుణకర్మసు,
తానకృత్స్నవిదో మందాన్కృత్స్నవి న్న విచాలయేత్.
మయి సర్వాణి కర్మాణి సన్న్యస్యాధ్యాత్మచేతసా,
నిరాశీ ర్నిర్మమో భూత్వా యుధ్యస్వ విగతజ్వరః. ౩౦

ప్రకృతేః (ప్రకృతియొక్క) గుణసంమూఢాః (సత్త్వాదిగుణములచే భ్రాంతినందువారు) గుణకర్మసు. (దేహేంద్రియాంతఃకరణాది వ్యాపారముల) సజ్జంతే (ఆసక్తులగుచున్నారు) కృత్స్నవిత్ (అంతయును దెలిసినవాడు, ఆత్మజ్ఞుడు) అకృత్స్నవిదః (అల్పజ్ఞులగు) తాన్ (ఆ) మందాన్ (మందబుద్ధులను) న విచాలయేత్ (కదలింపకూడదు). ౨౯

సర్వాణి కర్మాణి (సమస్తకర్మములను) మయి (నాయందు, ఈశ్వరునియందు) సన్న్యస్య (సమర్పించి) అధ్యాత్మచేతసా (నేను అకర్తనను వివేకబుద్ధిచేత) నిరాశీః (నిష్కాముడవును) నిర్మమః (మమతాహీనుడవును) విగతజ్వరః (శోకశూన్యుడవును) భూత్వా (అయి) యుధ్యస్వ (యుద్ధమొనర్పుము). ౩౦

ప్రకృతిగుణముల[౧] చేత భ్రాంతులగువారు ఇంద్రియములయందును ఇంద్రియవ్యాపారములందును ఆసక్తులగుచున్నారు. సర్వజ్ఞుడగు ఆత్మవేత్త, కించిద్జ్ఞులగు ఆ మందబుద్ధులను కలవరపెట్టకూడదు.[౨] ౨౯

[ఇట్లు తత్త్వవేత్తకూడ కర్మమొనర్చుచున్నాడు, నీవింకను తత్త్వజ్ఞుడవుకాలేదు, కనుక :] నీవు వివేకబుద్ధితో నాకు సమస్తకర్మములను అర్పించి, నిష్కాముడవును,

---

[౧] త్రిగుణపరిణామములగు దేహేంద్రియాదుల 'నేను-నాది' యను బుద్ధి; దేహేంద్రియాదివ్యాపారమును 'నాది' యనుకొనుట భ్రాంతి.

[౨] గీ. ౩-౨౬; ౧౩-౨౯ చూ:

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యే మే మత మిదం నిత్య మనుతిష్ఠంతి మానవాః,
శ్రద్ధావంతో ఽనసూయంతో ముచ్యంతే తే ఽపి కర్మభిః.
యే త్వేత దభ్యసూయంతో నానుతిష్ఠంతి మే మతమ్,
సర్వజ్ఞానవిమూఢాం స్తాన్విద్ధి నష్టా నచేతసః. ౩౨

యే (ఏ) మానవాః (మనుష్యులు) శ్రద్ధావంతః (శ్రద్ధాయుక్తులును) అనసూయంతః (ద్వేషరహితులునునై) మే (నా) ఇదమ్ (ఈ) మతమ్ (సిద్ధాంతమును) నిత్యమ్ (సర్వదా) అనుతిష్ఠంతి (ఆచరించుచుందురో) తే అపి (వారుకూడ) కర్మభిః (కర్మములచేత) ముచ్యంతే (విడువబడుచున్నారు). ౩౧

తు (కాని) యే (ఎవరు) ఏతత్ (ఈ) మే (నా) మతమ్ (మతమును) అభ్యసూయంతః (నిందించువారై) న అనుతిష్ఠంతి (అనుష్ఠింపరో) సర్వజ్ఞానవిమూఢాన్ (ఏవిధమగు జ్ఞానము లేనట్టివారగు) తాన్ (ఆ) అచేతసః (అవివేకులను) నష్టాన్ (పరమార్థభ్రష్టులు అని) విద్ధి (తెలిసికొనుము). ౩౨

ఆసక్తిరహితుడవును, శోకశూన్యుడవునునై యుద్ధమొనర్పుము. ౩౦

ఏ మానవులు శ్రద్ధావంతులును, అసూయా[౧]రహితులునునై నా ఈ మతమును సర్వదా అనుష్ఠించుచుందురో, అట్టివారుకూడ [ధర్మాధర్మరూపములగు కర్మములయెడనుండు] కర్తృత్వబుద్ధి అను బంధమునుండి ముక్తులగుదురు. (గీ.౧౮-౫౬, ౭ చూ:) ౩౧

నా మతమును నిందించుచు అనుష్ఠింపని వివేకహీనులు

[౧] అసూయ—గుణముల దోషావిష్కారము. కష్టకరమగు దానిని ఒనర్ప ఆదేశించుచున్నాడు, భగవంతుడు కరుణాహీనుడని దోషము నెన్నుట.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సదృశం చేష్టతే స్వస్యాః ప్రకృతేర్ జ్ఞానవా నపి,
ప్రకృతిం యాంతి భూతాని నిగ్రహః కిం కరిష్యతి ? 33
ఇంద్రియ స్యేంద్రియ స్యార్థే రాగద్వేషౌ వ్యవస్థితౌ,
తయో ర్న వశ మాగచ్ఛే త్తౌ హ్యస్య పరిపంథినౌ. 34

జ్ఞానవాన్ అపి (జ్ఞానికూడ) స్వస్యాః (తన) ప్రకృతేః (స్వభావమునకు, జన్మాంతర సంస్కారమునకు) సదృశమ్ (తగినట్లుగ) చేష్టతే (ప్రవర్తించును) భూతాని (జనులు) ప్రకృతిమ్ (స్వభావమును) యాంతి (అనుసరింతురు) నిగ్రహః (శాసనము, నిషేధము) కిం కరిష్యతి (ఏమొనర్పగలదు). 33

ఇంద్రియస్య ఇంద్రియస్య (ప్రతిఇంద్రియముయొక్క) అర్థే(విషయమున) రాగద్వేషౌ (ఆసక్తి, ద్వేషములు) వ్యవస్థితౌ (ఏర్పడియున్నవి) ఏవిధమైన జ్ఞానములేనివారు, మూఢులు; అట్టివారిని పరమార్థభ్రష్టులని గ్రహింపుము. 32

[అగుచో, మహాఫలలాభార్థము అందఱును ఇంద్రియముల నిగ్రహించి, నిష్కాములై స్వధర్మము ననుష్ఠింపకున్నారేమి అందువా:] జ్ఞానికూడ తన ప్రకృతి[^1]ననుసరించియే ప్రవర్తించుచున్నాడు, ఇక అజ్ఞులమాట యేమందును ? జనులు ప్రకృతిననుసరించియే కార్యముల నొనర్చుచున్నారు. [ఇంద్రియనిగ్రహ మేమొనర్పగలదు? ప్రకృతియేబలీయము.] నేనుగాని, మఱియొకరుగాని శాసించినను లేక నిషేధించినను ఫలమేమి యుండును ? 33

---

[^1]: పూర్వజన్మములయం దొనర్పబడిన ధర్మాధర్మముల సంస్కారము; ఇది వర్తమానజన్మారంభమున ప్రకాశితమగును. అదియే ఇట ప్రకృతి యనబడినది. చూ: ౧౮-౫౯, ౬౦ శ్లో:

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రేయా న్స్వధర్మో విగుణః పరధర్మా త్స్వనుష్ఠితాత్,
స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః. ౩౫

తయోః (ఆ రెంటికిని) వశమ్ (అధీనమగుటను) న ఆగచ్ఛేత్ (పొందకూడదు) హి (ఏమన) తౌ (ఆ రెండును) అస్య (ముముక్షువునకు) పరిపంథినౌ (ప్రతికూలములు). ౩౪

స్వనుష్ఠితాత్ (చక్కగ అనుష్ఠింపబడిన) పరధర్మాత్ (పరధర్మముకంటె) విగుణః (అపూర్ణమగు) స్వధర్మః (స్వధర్మము) శ్రేయాన్ (శ్రేష్ఠము) స్వధర్మే (తనవర్ణమునకును, ఆశ్రమమునకును విహితమగు కర్మమున) నిధనమ్ (మరణము) శ్రేయః (కల్యాణకరము) పరధర్మః (ఇతరులధర్మము) భయావహః (భయదాయకము). ౩౫

[పురుషునిప్రవృత్తి ప్రకృత్యధీనమేయగుచో, ఇక విధినిషేధపరమగు శాస్త్రప్రయోజనమేమి? అనిన :] ఇంద్రియములన్నిటికిని అనుకూల విషయమున ఆసక్తియును ప్రతికూల విషయమున ద్వేషమును ఉండనేయున్నవి. [అట్లే ప్రవృత్తియును కలుగుచున్నది.] కనుక, వానికి వశము కావలదు. [అని శాస్త్రము నియమించుచున్నది.] ఈ రెండును శ్రేయోమార్గమునకు ప్రతికూలములు.[౧] (గీ: ౨-౬౨,౬౪) ౩౪

దోషముతోకూడిన స్వధర్మానుష్ఠానము చక్కగ నిర్వహింపబడిన పరధర్మముకంటె ఉత్కృష్టతరము. వర్ణా

---

[౧] ౩౩-వ శ్లోకమున సంస్కారమునుగురించియు, ౩౪-వ శ్లోకమున పురుషకారమును, శాస్త్రనిర్దేశమును గురించియు చెప్పబడినది. పురుషకారముచేత రాగద్వేష-సంస్కారముల నియమించిన మనుష్యునకు శాస్త్రదృష్టి లభించును, ప్రకృతి అధీనతనుండి అతడు తప్పుకొనును. అప్పుడు శ్రేయోమార్గమునకు ప్రతికూలములగు రాగద్వేషములు కలుగవు.

Sri Vidyabbharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అర్జున ఉవాచ :

అథ కేన ప్రయుక్తోఽయం పాపం చరతి పూరుషః,
అనిచ్ఛన్నపి వార్ష్ణేయ బలా దివ నియోజితః. ౩౬

శ్రీభగవానువాచ :

కామ ఏష క్రోధ ఏష రజోగుణసముద్భవః,
మహాశనో మహాపాప్మా వి ద్ధ్యేన మిహ వై రిణమ్.

అర్జునః(అర్జునుడు) ఉవాచ(పల్కెను): —వార్ష్ణేయ(కృష్ణా,) అథ (అయిన) కేన (ఎవరిచేత) ప్రయుక్తః (ప్రేరేపింపబడి) అయం (ఈ) పూరుషః (మనుష్యుడు) అనిచ్ఛన్ అపి (తన కిష్టము లేకున్నను) బలాత్ (బలాత్కారముగ) నియోజిత ఇవ (నిర్బంధింపబడినవానివలె) పాపమ్ చరతి (పాపమును ఒనర్చుచున్నాడు). ౩౬

శ్రీభగవాన్ (శ్రీకృష్ణుడు) ఉవాచ (పల్కెను):—రజోగుణ సముద్భవః (రజోగుణమున బుట్టినదియును) మహాశనః (నిండింపబడరాని దియు) మహాపాప్మా (మిక్కిలి ఉగ్రమగునదియునగు) ఏషః (ఈ) కామః (కామము) ఏషః (ఇదియే) క్రోధః (కోపముగ) [పరిణమించును] ఇహ (ఈ జగత్తున). ఏనమ్ (దీనినే) వైరిణమ్ (శత్రువని) విద్ధి (గ్రహింపుము). ౩౭

శ్రమవిహితమగు స్వధర్మసాధనమున నగు మృతికూడ కల్యాణకరము. కాని, పరధర్మానుష్ఠానము విపజ్జనకము. (గీ. ౧౮-౪౫, ౪౮ చూ:) ౩౫

అర్జునుడు పల్కెను : కృష్ణా, మనుష్యుడు తనకిష్టము లేకున్నను ఎవరిచేతనో ప్రేరేపింపబడి బలాత్కారపూర్వక ముగ పాపాచరణమున నియుక్తుడగుచున్నట్లున్నాడు.—ఇట్లితనిని ప్రేరేపించునదేది? (భా. ౧౧-౧౩-౮, ౧౧ చూ:) ౩౬

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ధూమే నావ్రియతే వహ్ని ర్యథాదర్శో మలేన చ,
యథోల్బే నావృతో గర్భ స్తథా తేనేద మావృతమ్. ౩౮
ఆవృతం జ్ఞాన మేతేన జ్ఞానినో నిత్యవైరిణా,
కామరూపేణ కౌంతేయ దుష్పూరే ణానలేన చ. ౩౯

ధూమేన (పొగచే) వహ్నిః (నిప్పు) యథా (ఎట్లు) ఆవ్రియతే (కప్పబడుచున్నదో) మలేన చ (మాలిన్యముచేత) ఆదర్శః (అద్దము) [యథా] (ఎట్లు) [ఆవ్రియతే] (కప్పబడుచున్నదో) ఉల్బేన (మావిచేత) గర్భః (గర్భముననుండు పిండము) యథా (ఎట్లు) ఆవృతః (కప్పబడుచున్నదో) తథా (అట్లు) తేన (కామముచేత) ఇదమ్ (ఈ జ్ఞానము, వివేకబుద్ధి) ఆవృతమ్ (కప్పబడియున్నది). ౩౮

కౌంతేయ (కుంతీపుత్రా,) జ్ఞానినః (జ్ఞానికి) నిత్యవైరిణా (నిత్యశత్రువగు) ఏతేన (ఈ) కామరూపేణ (తృష్ణారూపమును) దుష్పూ

శ్రీభగవానుడు పల్కెను : [నీవడుగు కారణము :] ఇది రజోగుణమునుండి కలిగినదియును, తృప్తిపఱుపరానిదియును, అత్యుగ్రమునునగు కామము : [ఏ కారణముననైన ప్రతిహతమైన పరిణమించు] క్రోధముగూడ నిదియే. ఈ జగత్తున దీనిని శత్రువని గ్రహింపుము. ౩౭

పొగచేత నిప్పు, ముఱికిచేత అద్దము, మావిచేత గర్భముననుండు పిండమును—గప్పబడునట్లు, కామముచేత ఈ వివేకబుద్ధి ఆవృతమగుచున్నది. ౩౮

కౌంతేయా, ఈ కామము జ్ఞానికి నిత్యశత్రువు, ఇది అగ్నివలె నిండింపరానిది.[1] తృష్ణారూపమగు ఈ కామముచేత వివేకబుద్ధి ఆవృతమగుచున్నది. ౩౯

---

[1] న జాతు కామః కామానా ముపభోగేన శామ్యతి, హవిషా కృష్ణవ ర్త్మేవ భూయ ఏవాభివర్ధతే. —మను. ౨-౯౪.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఇంద్రియాణి మనో బుద్ధి రస్యాధిష్ఠాన ముచ్యతే,
ఏతై ర్విమోహయ త్యేష జ్ఞాన మావృత్య దేహినమ్. ౪౦
తస్మా త్త్వ మింద్రియా ణ్యాదౌ నియమ్య భరతర్షభ,
పాప్మానం ప్రజహి హ్యేనం జ్ఞానవిజ్ఞాననాశనమ్. ౪౧

రేణ చ (అ-పూరణీయమునునగు) అనలేన (అగ్నిచేత) జ్ఞానమ్ (వివేక బుద్ధి) ఆవృతమ్ (మఱుగుపడుచున్నది). ౩౯

ఇంద్రియాణి (ఇంద్రియములు) మనః (మనస్సు) బుద్ధిః (బుద్ధి) అస్య (ఈ కామమునకు) అధిష్ఠానమ్ (ఆశ్రయమని) ఉచ్యతే (చెప్పబడుచున్నది) ఏషః (ఈ కామము) ఏతైః (ఇంద్రియములచే) జ్ఞానమ్ (వివేకమును) ఆవృత్య (ఆవరించి) దేహినమ్ (దేహాభిమానియగు జీవుని) విమోహయతి (మోహింపజేయుచున్నది). ౪౦

భరతర్షభ (అర్జునా,) తస్మాత్ (కనుక) త్వమ్ (నీవు) ఆదౌ (మొదట) ఇంద్రియాణి (ఇంద్రియసమూహమును) నియమ్య (నిగ్రహించి) జ్ఞానవిజ్ఞాననాశనమ్ (జ్ఞానమును, విజ్ఞానమును నశింపజేయు) పాప్మానమ్ (పాపమును) ఏనమ్ (హి) (ఈ కామమును) ప్రజహి (విడువుము). ౪౧

ఇంద్రియములు, మనస్సు, బుద్ధి కామమున కాశ్రయములని చెప్పబడుచున్నవి. వీనిచేత వివేకజ్ఞానమును ఆవృతమొనర్చి కామము దేహాభిమానియగు జీవుని విభ్రాంతు నొనర్చుచున్నది. (గీ. ౫-౧౫ చూ:) ౪౦

కనుక, అర్జునా, నీవు మొదట ఇంద్రియములను వశమొనర్చుకొని, జ్ఞానమును విజ్ఞానమును[1] బాధుచేయు పాపరూపియగు ఈ కామమును పరిత్యజింపుము. ౪౧

---

[1] జ్ఞానమన, శాస్త్రాచార్యోపదేశమున దెలియబడు తత్త్వము; విజ్ఞానమన ఈ జ్ఞానముయొక్క విశేషోపలబ్ధి. ఈ రెండును శ్రేయః ప్రాప్తికి కారణములు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఇంద్రియాణి పరా ణ్యాహు రింద్రియేభ్యః పరం మనః,
మనస స్తు పరా బుద్ధి ర్యో బుద్ధేః పరత స్తు సః. ४२

ఏవం బుద్ధేః పరం బుద్ధ్వా సం స్తభ్యాత్మాన మాత్మనా,
జహి శత్రుం మహాబాహో కామరూపం దురాసదమ్. ४३

ఇతి శ్రీమహాభారతే భీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతా సూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
కర్మయోగో నామ తృతీయో ఽధ్యాయః ॥ 3॥

ఇంద్రియాణి (ఇంద్రియములను) పరాణి (దేహముకంటె శ్రేష్ఠములని) ఆహుః (చెప్పుదురు) ఇంద్రియేభ్యః (ఇంద్రియములకంటె) మనః (మనస్సు) పరమ్ (శ్రేష్ఠము) మనసః తు (మనస్సుకంటెను) బుద్ధిః (బుద్ధి) పరా (శ్రేష్ఠము) తు (కాని) యః (ఏది) బుద్ధేః (బుద్ధికంటె) పరతః (వ్యతిరిక్తమై సాక్షిగా ఉన్నదో) సః (అది, ఆత్మ). ४२

మహాబాహో (అర్జునా,) ఏవమ్ (ఇట్లు) ఆత్మనా (పవిత్రమొనర్పబడిన బుద్ధిచేత) ఆత్మానమ్ (మనస్సును) సంస్తభ్య (స్థిరమొనర్చి) బుద్ధేః (బుద్ధికి) పరమ్ (సాక్షియగు ఆత్మను) బుద్ధ్వా (తెలిసికొని) దురాసదమ్ (దుర్విజ్ఞేయగతి, దుర్జయమగు) కామరూపమ్ (కామముఅను) శత్రుమ్ (శత్రువును) జహి (వినాశమొనర్పుము, జయింపుము). ४३

స్థూలదేహముకంటె [సూక్ష్మములగుటచే] ఇంద్రియములు శ్రేష్ఠములు. ఇంద్రియములకంటె [వీనిని ప్రవర్తింపజేయు] మనస్సు శ్రేష్ఠము. [సంకల్పవికల్పాత్మకమగు] మనస్సుకంటె [నిశ్చయాత్మికమగు] బుద్ధి శ్రేష్ఠము. బుద్ధికంటె వేఱై ద్రష్టయగునదే ఆత్మ. (కఠ. ఉ. ౧-౩-౧౦, ౭ చూ:) ४२

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అర్జునా, ఇట్లు నిశ్చయాత్మికమగు బుద్ధిచేత మనస్సును సమాహితమొనర్చి, బుద్ధికంటె వేఱైన ద్రష్టయగు ఆత్మను దెలిసికొని, దుర్జయమగు కామ మను శత్రువును జయింపుము. ४३

స్వధర్మేణ య మారాధ్య భక్త్యా ముక్తి మితా బుధాః,
తం కృష్ణం పరమానందం తోషయే త్సర్వకర్మభిః.

భక్తితో స్వధర్మానుష్ఠానమున నెవ్వని ఆరాధించి జ్ఞానులు ముక్తిని బొందిరో, పరమానందస్వరూపుడగు ఆకృష్ణుని సర్వవిధములగు కర్మములచే, సంతుష్టునొనర్పవలెను.

శ్లోకసంఖ్య-४३. మొదటినుండి (౧౯౯ + ४३ =) ౧౬౨.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

చతుర్థాధ్యాయము

జ్ఞానయోగము

ఆవిర్భావతిరోభావా వావిష్కర్తుం స్వయం హరిః.
తత్త్వం పదవివేకార్థం కర్మయోగం ప్రశంసతి.*

శ్రీ భగవానువాచ :

ఇమం వివస్వతే యోగం ప్రోక్తవా నహ మవ్యయమ్,
వివస్వా న్మనవే ప్రాహ మను రిక్ష్వాకవే ఽబ్రవీత్. ౧

శ్రీభగవాన్ (శ్రీకృష్ణుడు) ఉవాచ (పల్కెను):—అహమ్ (నేను) వివస్వతే (సూర్యునకు) ఇమమ్ (ఈ) అవ్యయమ్ (అక్షయఫలమగు) యోగమ్ (కర్మయోగమును) ప్రోక్తవాన్ (చెప్పియుంటిని) వివస్వాన్ (సూర్యుడు) మనవే (తనపుత్రుడగు మనువునకు) ప్రాహ (చెప్పెను) మనుః (మనువు) ఇక్ష్వాకవే (స్వపుత్రుడగు ఇక్ష్వాకునకు) అబ్రవీత్ (చెప్పెను). ౧

శ్రీభగవానుడు పల్కెను: నేను అవ్యయమగు[౧] ఈ యోగమును సూర్యునకు జెప్పియుంటిని; సూర్యుడు తన

---

* తన ఆవిర్భావమును అంతర్ధానమును దెలుపుటకును, తత్, త్వం పదముల వివేచనకొఱకును భగవంతుడు కర్మయోగమును ప్రశంసించుచున్నాడు.

౧ ఈ యోగముచే లభించు మోక్షము అవ్యయము; కనుక ఉపాయముకూడ అవ్యయమనబడినది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఏవం పరంపరాప్రాప్త మిమం రాజర్షయో విదుః,
స కాలే నేహ మహతా యోగో నష్టః పరంతప. ౨
స ఏ వాయం మయా తే ఽద్య యోగః ప్రోక్తః పురాతనః,
భక్తో ఽసి మే సఖా చేతి రహస్యం హ్యేత దుత్తమమ్. ౩

పరంతప (శత్రుతాపకుడవగు అర్జునా,) ఏవమ్ (ఇట్లు) పరంపరాప్రాప్తమ్ (పరంపరాక్రమమున లభించిన) ఇమమ్ (ఈ కర్మయోగమును) రాజర్షయః (రాజఋషులు) విదుః (ఎఱుగుదురు) ఇహ (ఈ జగత్తున) సః (ఆ) యోగః (యోగము) మహతా (దీర్ఘమగు) కాలేన (కాలక్రమమున) నష్టః (ఖిలమయ్యెను). ౨

[నీవు] మే (నా) భక్తః (భక్తుడవు) సఖా చ (చెలికాడవును) అసి (అయితివి) ఇతి (అని) అయమ్ (ఈ) సః (ఆ) పురాతనః (ప్రాచీనమగు) యోగః ఏవ (యోగమే) అద్య (నేడు) మయా (నాచేత) తే (నీకు) ప్రోక్తః (చెప్పబడినది) హి (ఏమన) ఏతత్ (ఇది) ఉత్తమమ్ (శ్రేష్ఠమగు) రహస్యమ్ (రహస్యము). ౩

పుత్రుడగు మనువునకును, మనువు స్వపుత్రుడగు ఇక్ష్వాకునకును ఇద్దానిని ఉపదేశించియుండిరి. ౧

పరంతపా, పరంపరాప్రాప్తమగు ఈ యోగము రాజర్షులకు దెలిసియుండెను. ఈ లోకమున కాలక్రమమున ఈ యోగము వినష్ట (సంప్రదాయ) మయ్యెను. ౨

నీవు నా భక్తుడవు, సఖుడవు; కనుక నే ఉత్తమరహస్యమగు ఈ ప్రాచీనయోగమును నీకు నేడు తెల్పితిని.[1] ౩

[1] కనుక అధ్యాత్మవిద్యను గురుశిష్య పరంపరాక్రమముగ గ్రహింపవలయునే కాని, స్వతంత్రముగ అధికరింపకూడదు అని సూచన.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అర్జున ఉవాచ :

అపరం భవతో జన్మ పరం జన్మ వివస్వతః,
కథ మేత ద్విజానీయాం త్వ మాదౌ ప్రోక్తవా నితి. ౪

శ్రీ భగవానువాచ :

బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున,
తా న్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరంతప. ౫

అర్జునః (అర్జునుడు) ఉవాచ (పల్కెను):—భవతః (నీ) జన్మ (పుట్టుక) అపరమ్ (తరువాతిది) వివస్వతః (సూర్యుని) జన్మ (పుట్టుక) పరమ్ (మునుపటిది) త్వమ్ (నీవు) ఆదౌ (మొదట, సృష్టిప్రారంభమున) ప్రోక్తవాన్ (చెప్పియుంటివి) ఇతి (అను) ఏతత్ (ఈ విషయము) కథమ్ (ఎట్లు) విజానీయామ్ (గ్రహింతును ?) ౪

శ్రీభగవాన్ (శ్రీకృష్ణుడు) ఉవాచ (పల్కెను):—అర్జున (అర్జునా,) మే (నాకును) తవ చ (నీకునుగూడ) బహూని (పెక్కు) జన్మాని (జన్మములు) వ్యతీతాని (గడచినవి) పరంతప (అర్జునా,) అహమ్ (నేను) తాని సర్వాణి (వానినన్నిటిని) వేద (ఎఱుగుదును) త్వమ్ (నీవు) న వేత్థ (ఎఱుగవు). ౫

అర్జునుడు పల్కెను : నీ జన్మము ఇటీవలిది, సూర్యుని జన్మము బహుపూర్వముది. నీవు సృష్టి ప్రారంభమున సూర్యునకీ యోగము నుపదేశించితివని ఎట్లు గ్రహింపుమందువు? ౪

శ్రీ భగవానుడు పల్కెను : అర్జునా, నాకును నీకును పెక్కుజన్మములు గడచినవి, నేను వానినన్నిటిని ఎఱుగుదును, కాని నీవు ఎఱుగవు (మఱచితివి). [ఏమన : ధర్మాధర్మాది సంస్కారములచేత నీ జ్ఞానశక్తి ఆవృతమైనది, నీవు మాయాధీనుడవు, కాని, నేను నిత్య-శుద్ధ-బుద్ధ-ముక్త

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అజో ఽపి సన్నవ్యయాత్మా భూతానా మీశ్వరో ఽపి సన్,
ప్రకృతిం స్వా మధిష్ఠాయ సంభవా మ్యాత్మ మాయయా.
యదా యదా హి ధర్మస్య గ్లాని ర్భవతి భారత,
అభ్యుత్థాన మధర్మస్య త దాత్మానం సృజా మ్యహమ్. ౭

అజః (జన్మరహితుడను) అవ్యయాత్మా (ఎన్నడును లోపింపని జ్ఞానశక్తులతో గూడుకొనియుండు స్వభావము కలవాడను) సన్ అపి (అయ్యు) భూతానామ్ (ఆ బ్రహ్మస్తంబపర్యంతముగల ప్రాణులకు) ఈశ్వరః (నియామకుడను) సన్ అపి (అయ్యు) స్వామ్ (స్వకీయమగు) ప్రకృతిమ్ (ప్రకృతిని) అధిష్ఠాయ (వశమొనర్చుకొని) ఆత్మమాయయా (నా మాయచేత) సంభవామి (అవతరించుచున్నాను, శరీరమును గైకొను చున్నాడను). ౬

భారత (అర్జునా,) యదా యదా హి (ఎప్పుడెప్పుడు) ధర్మస్య (వర్ణాశ్రమధర్మమునకు) గ్లానిః (పీడ) అధర్మస్య (అధర్మమునకు)

స్వభావుడను, అలుప్త-విద్యాశక్తిని, మాయాధీశుడను అగుటచే నా జ్ఞానశక్తి సర్వదా అనావృతము.] ౫

[ధర్మాధర్మసంస్కార రహితుడును, నిత్యుడును అగు ఈశ్వరునకు జన్మము ఎట్లు కలుగుచున్నది? అనిన :] నేను జన్మరహితుడను, అలుప్త-జ్ఞానశక్తి స్వభావుడను, సర్వభూతేశ్వరుడను అయ్యు, ఎద్దాని వశమున ఈ జగత్తున్నదో, ఆ నా త్రిగుణాత్మికమగు ప్రకృతిని వశమొనర్చుకొని నా మాయచేతనే శరీరమును[1] గైకొనుచున్నాను. ౬

---

[1] అవతారము దేహమును గ్రహించినట్లుగను, పుట్టినట్లుగను దోచును. శరీరమును గ్రహించినను పుట్టుకనుండి దివ్యభావము అలుప్తముగనే యుండును. — శ్రీ [illegible]

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్,
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే. ౮

అభ్యుత్థానమ్ (అభివృద్ధి) భవతి (అగునో) తదా (అప్పుడు) అహమ్ (నేను) ఆత్మానమ్ (నన్ను) సృజామి (జన్మమొందజేసికొనుచున్నాడను). ౭

సాధూనామ్ (సాధుపురుషుల) పరిత్రాణాయ (రక్షణార్థమును) దుష్కృతామ్ (దుష్టుల) వినాశాయ (వినాశనార్థమును) ధర్మసంస్థాపనార్థాయ చ (ధర్మసంస్థాపనకొఱకును) యుగే యుగే (ప్రతియుగమున) సంభవామి (అవతరింతును). ౮

భారతా, ఎప్పుడు ప్రాణుల అభ్యుదయ-నిఃశ్రేయస కారణమగు వర్ణాశ్రమధర్మము పతనమునంది, అధర్మ మభివృద్ధినందునో, అప్పుడు నేను నా మాయచే శరీరమును గ్రహించుచున్నాడను. ౭

సాధురక్షణ, దుష్టశిక్షణలఁ నిమిత్తమును, ధర్మసంస్థాపనకొఱకును నేను ప్రతియుగమునను అవతరించుచుందును.[2] ౮

---

[1] దుష్టనిగ్రహమున భగవంతుడు నిర్దయుడని తలపకూడదు. బాలుని శాసించు మాతను దయావిహీన యని అనము. అట్లే, గుణదోష నియంత యగు పరమేశ్వరుడు దుష్టనిగ్రహ మొనర్చిన, కరుణలేనివాడు కాడు.

[2] శ్రీమద్భాగవతము 'మర్త్యావతారస్త్విహ మర్త్యశిక్షణమ్' (౫-౧౯-౫) అనియు, 'అనుగ్రహాయ భక్తానాం మానుషం దేహమాశ్రితః, భజతే తాదృశీ క్రీడా యాః శ్రుత్వా తత్పరో భవేత్'. (౧౦-33-౩౬) అనియు అవతార ప్రయోజనములను మతిరెంటిని చేర్కొనుచున్నది. ఈ తత్పరత్వము లభించిన, మనుష్యుడు తరించును. (౧౧-౬-౨౪)

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

జన్మ కర్మ చ మే దివ్య మేవం యో వేత్తి తత్త్వతః,
త్యక్త్వా దేహం పున ర్జన్మ నైతి మామేతి సోఽర్జున. ౯
వీతరాగభయక్రోధా మన్మయా మా ముపాశ్రితాః,
బహవో జ్ఞానతపసా పూతా మద్భావ మాగతాః. ౧౦

అర్జున (అర్జునా,) యః (ఎవడు) మే (నా) దివ్యమ్ (అప్రాకృతము, అలౌకికమునగు) జన్మ (శరీరగ్రహణమును) కర్మ చ (సాధురక్షణాదికములగు లీలలను) ఏవమ్ (ఇట్లు) తత్త్వతః (యథార్థముగ) వేత్తి (తెలిసికొనునో) సః (అతడు) దేహమ్ (శరీరమును) త్యక్త్వా (విడిచి) పునర్జన్మ (మరల జన్మమును) న ఏతి (పొందడు) మామ్ (నన్ను) ఏతి (పొందును). ౯

వీత-రాగ-భయ-క్రోధాః (ఆసక్తి, భయము, కోపమును లేనివారును) మన్మయాః (నన్నే భావించువారును) మామ్ (నన్ను) ఉపాశ్రితాః (ఆశ్రయించినవారును) బహవః (పెక్కుమంది) జ్ఞానతపసా (పరమాత్మ-జ్ఞానమను తపస్సుచేత) పూతాః (శుద్ధులై) మద్భావమ్ (నా స్వరూపమును) ఆగతాః (పొందిరి). ౧౦

అర్జునా, ఎవ డీతీరుగ అలౌకికమగు నా జన్మమును, సాధుపరిత్రాణము మున్నగు అప్రాకృతకర్మముల తత్త్వమును [ఇవి పరోపకారార్థమే యొనర్పబడినవని] గ్రహించునో వాడు పునర్జన్మము నందడు, నన్నే పొందును. ౯

[జన్మకర్మముల నెఱిగిన ఈశ్వరుని బొందును—అని చెప్పబడినది. దానిక్రమము చెప్పబడుచున్నది: నేను శుద్ధసత్త్వావతారములదాల్చి, ధర్మపాలన నొనర్తునని గ్రహించి, నా పరమకారుణికత్వమును ఎఱిగి] ఆసక్తిని భయమును కోపమును వీడి, నాయందు సమాహితచిత్తులై, నన్ను శరణుజొచ్చిన వ్యక్తులు పెక్కుమంది ఆత్మ - జ్ఞానమను తపస్సుచేత శుద్ధులై నా స్వరూపమును పొందినారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యే యథా మాం ప్రపద్యంతే తాం స్తథైవ భజా మ్యహమ్,
మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ సర్వశః. ౧౧
కాంక్షంతః కర్మణాం సిద్ధిం యజంత ఇహ దేవతాః,
క్షిప్రం హి మానుషే లోకే సిద్ధి ర్భవతి కర్మజా. ౧౨

యే (ఎవరు) యథా (ఏ భావమున) మాం (నన్ను) ప్రపద్యంతే (ఉపాసించుచున్నారో) అహమ్ (నేను) తాన్ (వారిని) తథా ఏవ (అట్లే) భజామి (అనుగ్రహించుచున్నాను) పార్థ (అర్జునా,) మనుష్యాః (మనుష్యులు) సర్వశః (సర్వవిధముల) మమ (నా) వర్త్మ (మార్గమును) అనువర్తంతే (అనుసరించుచున్నారు). ౧౧

కర్మణామ్ (శ్రౌతస్మార్తకర్మముల) సిద్ధిమ్ (సిద్ధిని) కాంక్షంతః (కోరుచు) ఇహ (ఈ లోకమున) దేవతాః (దేవతలను) యజంతే [ఒక్క చైతన్యమే ఉపాధిభేదమున ఈశ్వరుడును జీవుడును. ఈశ్వరప్రసాదమున జీవుని అజ్ఞానము తొలగిన శుద్ధ చైతన్యమే యగును.] ౧౦

[శరణాగతులకే ఆత్మభావమును ప్రసాదించుచు, సకాములకొసగని నీకు పక్షపాతమున్నట్లున్నదే? అనిన:] ఎవరేరీతిగ [సకాములైగాని, నిష్కాములైగాని] నన్ను ఉపాసించుచున్నారో వారి నారీతిగనే అనుగ్రహించుచున్నాను. [సకాములకు కామ్యఫలమును, నిష్కాములకు ముక్తిని ఒసగుచున్నాడను.] పార్థా, మనుష్యులు సర్వవిధముల నా మార్గమునే అనుసరించుచున్నారు. [ఇంద్రాది దేవతల నుపాసించువారుకూడ నన్నే ఆయారూపముల సేవించుచున్నారు; నేను గూడ వారిని ఆయారూపముల అనుగ్రహించుచున్నాడను.] (గీ: ౭-౨౧, ౯-౨౩ చూ:) ౧౧

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మవిభాగశః,
తస్య కర్తార మపి మాం విద్ధ్యకర్తార మవ్యయమ్. ౧౩

(సేవించుచున్నారు) హి (కనుక) మానుషే లోకే (మర్త్యలోకమున) క్షిప్రమ్ (శీఘ్రముగ) కర్మజా (కర్మజనితమగు) సిద్ధిః (సిద్ధి, ఫలము) భవతి (కలుగును). ౧౨

మయా (నాచేత) గుణ-కర్మ-విభాగశః (సత్త్వాదిగుణముల, శమాదికర్మముల విభాగము ననుసరించి) చాతుర్వర్ణ్యమ్ (వర్ణచతుష్టయము) సృష్టమ్ (సృష్టింపబడినది) తస్య (దీనికి) కర్తారమ్ అపి (స్రష్టనయ్యు) మామ్ (నన్ను) అవ్యయమ్ (శ్రమరహితునిగను) అకర్తారమ్ (కర్తకానివానినిగను) విద్ధి (తెలిసికొనుము). ౧౩

[అగుచో, మోక్షార్థము అందఱును నిన్ను భజింపరేమి? అనిన:] కర్మఫలకాంక్షులగువారు పెక్కుమంది ఈ లోకమున ఇతర దేవతలను పూజించుచున్నారు, నా శరణును బొందుచుండుట లేదు. ఏలయనిన, కర్మలఫలము మనుష్య లోకమున శీఘ్రముగనే లభించుచున్నది. [జ్ఞానఫలమగు కైవల్యము దుష్ప్రాప్యము, శీఘ్రముగ లభింపదు.] ౧౨

[సకామ, నిష్కామకర్మభేదమున్నది; బ్రాహ్మణాది అధికారభేదములను, ఉత్తమమధ్యమాదిగుణములను అనుసరించి కర్మవైచిత్ర్యమున్నది. వీనికి కారకుడవగు నీయందు పక్షపాతము లేకుండు టెట్లు? అందువా:] సత్త్వాదిగుణములను, శమదమాది కర్మములను అనుసరించి నాలుగు వర్ణములను సృష్టించితిని, (మాయావ్యవహారము ననుసరించి నేను) కర్తనైనను [ఆసక్తిరహితుడనగుటచే శ్రమవిహీనునిగను] అవ్యయునిగను, అకర్తగను నన్ను ఎఱుగుము. ౧౩
(గీ: ౧౮-౪౧, ౪౪ చూ:)

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

న మాం కర్మాణి లింపంతి న మే కర్మఫలే స్పృహా,
ఇతి మాం యో ఽభిజానాతి కర్మభి ర్న స బధ్యతే. ౧౪
ఏవం జ్ఞాత్వా కృతం కర్మ పూర్వై రపి ముముక్షుభిః.
కురు కర్మైవ తస్మాత్త్వం పూర్వైః పూర్వతరం కృతమ్.

కర్మాణి (కర్మములు) మామ్ (నన్ను) న లింపంతి (స్పృశింపవు) మే (నాకు) కర్మఫలే (కర్మఫలమున) స్పృహా న (ఆసక్తిలేదు) ఇతి (ఇట్లు) యః (ఎవడు) మామ్ (నన్ను ఆత్మరూపముగ) అభిజానాతి (ఎఱుగునో) సః (అతడు) కర్మభిః (కర్మములచేత) న బధ్యతే (కట్టువడదు). ౧౪

ఏవమ్ (ఇట్లు) జ్ఞాత్వా (గ్రహించి) పూర్వైః (పూర్వులగు) ముముక్షుభిః అపి (మోక్షార్థులచేగూడ) కర్మ (కర్మము) కృతమ్ (అనుష్ఠింపబడినది) తస్మాత్ (కనుక) త్వమ్ (నీవు) పూర్వైః (ప్రాచీనులచే) పూర్వతరమ్ (పూర్వమే) కృతమ్ (ఒనర్పబడిన) కర్మ ఏవ (కర్మమునే) కురు (ఆచరింపుము). ౧౫

దేహేంద్రియాదుల నాకహంకారము లేనందువలన నేను కర్మములయందు లిప్తుడనగుచుండుటలేదు. ఆప్తకాముడ నగుటచే కర్మఫల తృష్ణయును లేదు—ఇట్లు ఎవడు నన్ను అకర్తయును, అభోక్తయును నగు ఆత్మరూపముగ౦ గ్రహించునో, అతడు కర్మములచేత నెన్నడును బంధింపబడడు; కర్మము అతనికి జన్మాంతరారంభకము కాజాలదు. ౧౪

ఇట్లు, అహంకారరహితముగ నొనర్పబడు కర్మము బంధనము కాజాలదని, గ్రహించి పూర్వులగు ముముక్షువులు కూడ కర్మమును [చిత్తశుద్ధికొఱకు] ఆచరించియుండిరి.

౧ ఈశ్వరత్వము, ఈశ్వరుని సృష్టియునుగూడ మాయికములు; బ్రహ్మమొక్కటియే పారమార్థిక సత్యము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కిం కర్మ కి మకర్మేతి కవయో ప్యత్ర మోహితాః,
తత్తే కర్మ ప్రవక్ష్యామి యజ్ జ్ఞాత్వా మోక్ష్యసే ఒశుభాత్.
కర్మణో హ్యపి బోద్ధవ్యం బోద్ధవ్యం చ వికర్మణః,
అకర్మణ శ్చ బోద్ధవ్యం గహనా కర్మణో గతిః. ౧౭

కర్మ (ఆచరింపదగినది) కిమ్ (ఎట్టిది) అకర్మ (ఆచరింపదగనిది) కిమ్ (ఎట్టిది) ఇతి అత్ర (ఈ విషయమున) కవయః అపి (మేధావులు గూడ) మోహితాః (భ్రాంతులైరి) [కనుక] యత్ (ఎద్దానిని) జ్ఞాత్వా (తెలిసికొనిన) అశుభాత్ (సంసారమను అశుభమునుండి) మోక్ష్యసే (ముక్తుడవగుదువో) తత్ (ఆ) కర్మ (కర్మమును, అకర్మమును) తే (నీకు) ప్రవక్ష్యామి (చెప్పెదను). ౧౬

కర్మణః అపి (శాస్త్రవిహితములగు కర్మముల తత్త్వమును) బోద్ధవ్యమ్ (తెలిసికొనదగును) వికర్మణః అపి చ (నిషిద్ధకర్మముల విషయముగూడ) బోద్ధవ్యమ్ (తెలియనగును) అకర్మణః చ అపి (నైష్కర్మ్యతత్త్వమును) బోద్ధవ్యమ్ (ఎఱుగనగును) హి (ఏమన) కర్మణః (అకర్మ, కర్మ, వికర్మముల) గతిః (తత్త్వము, యాథార్థ్యము) గహనా (తెలియుట కష్టము). ౧౭

కనుక, నీవుగూడ ప్రాచీనులచే పూర్వయుగముల ననుష్ఠింపబడిన కర్మమును మొదట ఆచరింపుము. ౧౫

కర్తవ్యాకర్తవ్య విషయముల పండితులుగూడ భ్రాంతులగుచున్నారు; కనుక నెద్దానిని గ్రహించిన (జన్మమృత్యురూపమును, కర్తృత్వభోక్తృత్వాదిరూపమునునగు) సంసారమను అశుభమునుండి ముక్తినందెదవో, ఆ కర్మతత్త్వమును నీకు చెప్పెదను. ౧౬

శాస్త్రము విధించు కర్మములను, నిషేధించు కర్మములను, కర్మత్యాగమును గుఱించియు తెలియనగును— కర్మతత్త్వము దుర్విజ్ఞేయము. (భా: ౧౧-౭-౮ చూ:) ౧౭

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కర్మ ణ్యకర్మ యః పశ్యే దకర్మణి చ కర్మ యః,
స బుద్ధిమా న్మనుష్యేషు స యుక్తః కృత్స్నకర్మకృత్.
యస్య సర్వే సమారంభాః కామసంకల్పవర్జితాః,
జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం త మాహుః పండితం బుధాః. ౧౯

యః (ఎవడు) కర్మణి (కర్మమందు) అకర్మ (కర్త్రాభావము, అకర్తృత్వమును); యః (ఎవడు) అకర్మణి చ (కర్త్రాభావమున) కర్మ (బ్రహ్మసాక్షాత్కారసిద్ధిని); పశ్యేత్ (చూచునో) సః (ఆతడు) మనుష్యేషు (మనుష్యులలో) బుద్ధిమాన్ (జ్ఞాని) సః (అతడు) యుక్తః (యోగి) కృత్స్నకర్మకృత్ (మఱియు, సర్వకర్మముల నాచరించినవాడు, కృతకృత్యుడు). ౧౮

యస్య (ఎవని) సర్వే (సమస్త) సమారంభాః (కర్మములు) కామసంకల్పవర్జితాః (ఫలతృష్ణారహితములో, కర్తృత్వాభిమానరహితములో) బుధాః (జ్ఞానులు) జ్ఞానాగ్ని-దగ్ధ-కర్మాణమ్ (జ్ఞానమను అగ్నిచేత దహింపబడిన కర్మములుగల) తమ్ (ఆ పురుషుని) పండితమ్ (పండితుడు అని) ఆహుః (అందురు). ౧౯

కర్మమందు తన అకర్తృత్వమును, నైష్కర్మ్యమును కర్మమును అనగా సర్వకర్మముల ఆశయమగు బ్రహ్మమును జూచువాడు మనుష్యులందఱిలోను బుద్ధిమంతుడును, (జ్ఞానియును)[1] యోగయుక్తుడును, సర్వకర్మముల కర్తయును[2] (కృతకృత్యుడును) అగుచున్నాడు. ౧౮

---

[1] తాను ప్రవృత్తినివృత్తులకు కర్తగాదు-అని గ్రహించువాడే జ్ఞాని. గీ. ౩-౨౮; ౫-౮, ౯, ౧౩, ౨౯ చూ.

[2] ఈ సమ్యక్-దర్శనము 'సర్వతః సంప్లుతోదకము'ను బోలునది. ఈ దర్శనమున సర్వకర్మముల ఫలము అంతర్భుక్తము. కనుక నతడు ఎట్టి కర్మమొనర్పకున్నను, సమస్తకర్మముల ఫలమును బొందును. కనుకనే అతడు కృత్స్నకర్మకృత్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

త్యక్త్వా కర్మఫలాసంగం నిత్యతృప్తో నిరాశ్రయః,
కర్మ ణ్యభిప్రవృత్తో ౽పి నైవ కించి త్కరోతి సః. ౨౦
నిరాశీ ర్యతచిత్తాత్మా త్యక్తసర్వపరిగ్రహః,
శారీరం కేవలం కర్మ కుర్వ న్నాప్నోతి కిల్బిషమ్. ౨౧

సః (అతడు) కర్మఫలాసంగమ్ (కర్మఫలాసక్తిని) త్యక్త్వా (వీడి) నిత్యతృప్తః (సదాతృప్తుడును) నిరాశ్రయః (నిరవలంబనుడును అగుచు) కర్మణి (కర్మముల) అభిప్రవృత్తోపి (ప్రవృత్తుడైనను) కించిత్ (ఒకించుకయును) న కరోతి ఏవ (ఒనర్పనివాడే). ౨౦

నిరాశీః (కామనాశూన్యుడును) యతచిత్తాత్మా (అంతఃకరణమును, దేహేంద్రియములను వశపరచుకొనినవాడును) త్యక్తసర్వపరిగ్రహః (ఏ వస్తువును గ్రహింపనివాడును) [అగు పురుషుడు] కేవలమ్ (అభిమాన రహితమగు) శారీరమ్ (శరీర-రక్షణార్థము, లేక కర్తృత్వాభిమానరహితమై శరీరముచేత నే ఒనర్పబడు) కర్మ (కర్మమును) కుర్వన్ (ఒనర్చినను) కిల్బిషమ్ (అనిష్టము, పుణ్యపాపములను) న ఆప్నోతి (పొందడు). ౨౧

ఎవని కర్మాచరణము ఫలతృష్ణారహితమగుచున్నదో, ఎవని (శుభాశుభకర్మములయెడనుండు) కర్తృత్వ-బుద్ధి జ్ఞానాగ్నిచేత దగ్ధమైనదో, అతనిని బ్రహ్మవేత్తలు పండితుడందురు. ౧౯

కర్మఫలాసక్తిని పరిత్యజించి సర్వదా పరితృప్తుడై, ఎద్దానిని ఆశ్రయింపక, కర్మముల నొనర్చువాడు ఏమియును ఒనర్పనివాడే యగును; ఏలయన, అతని కర్తృత్వబుద్ధి జ్ఞానాగ్నిదగ్ధము. ౨౦

నిష్కాముడును, పరిగ్రహత్యాగియును, సంయత దేహేంద్రియమనస్కుడును నగు నతడు శారీరకమగు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యదృచ్ఛాలాభసంతుష్టో ద్వంద్వాతీతో విమత్సరః,
సమః సిద్ధా వసిద్ధౌ చ కృత్వాపి న నిబధ్యతే. ౨౨
గతసంగస్య ముక్తస్య జ్ఞానావస్థితచేతసః,
యజ్ఞా యాచరతః కర్మ సమగ్రం ప్రవిలీయతే. ౨౩

యదృచ్ఛాలాభసంతుష్టః (అప్రార్థితములును, అనాయాసలబ్ధములును అగువానిచే సంతుష్టుడు) ద్వంద్వాతీతః (సుఖదుఃఖాదుల నతిక్రమించినవాడు) విమత్సరః (అసూయారహితుడు, నిర్వైరుడు) సిద్ధౌ (లాభమున) అసిద్ధౌ చ (అలాభమున) సమః (సమబుద్ధికలవాడు) కృత్వాపి (కర్మమునాచరించినను) న నిబధ్యతే (బద్ధుడుకాడు). ౨౨

గతసంగస్య (ఆసక్తిరహితుడును) ముక్తస్య (ముక్తుడును) జ్ఞానావస్థితచేతసః (జ్ఞానమున వెలయు మనస్సుగలవాడును) యజ్ఞాయ (ఈశ్వరారాధననిమిత్తము, లోకసంగ్రహార్థము) ఆచరతః (ఒనర్చువాని) సమగ్రమ్ కర్మ (కర్మమంతయును) ప్రవిలీయతే (నశించుచున్నది). ౨౩

కర్మమును (శరీరధారణనిమిత్తము, శరీరముతో కర్మాచరణము) ఆచరించినను పుణ్యపాపరూపమగు బంధము కలుగదు. ౨౧

యదృచ్ఛాలాభసంతుష్టుడును, శీతోష్ణాదిద్వంద్వరహితుడును, మాత్సర్యహీనుడును, లాభాలాభముల సమబుద్ధిగలవాడును అగు పురుషుడు విహితములగు కర్మములనుగాని లేక స్వాభావికములగు శరీరరక్షణాదికములగు కర్మములనుగాని ఆచరించినను బద్ధుడుకాడు. ౨౨

ఆసక్తిశూన్యుడును, విముక్తుడును, జ్ఞాననిష్ఠుడును నగు వ్యక్తి యజ్ఞార్థము (లోకసంగ్రహార్థము కాని ఈశ్వర

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బ్రహ్మార్పణం బ్రహ్మహవి ర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణా హుతమ్,
బ్రహ్మైవ తేన గంతవ్యం బ్రహ్మకర్మసమాధినా. ౨౪

అర్పణమ్ (ఆహుతిసాధనములగు స్రుక్స్రువాదులు) బ్రహ్మ (బ్రహ్మస్వరూపము); హవిః (ఘృతము) బ్రహ్మ (బ్రహ్మమే) బ్రహ్మాగ్నౌ (బ్రహ్మరూపమగు అగ్నియందు) బ్రహ్మణా (బ్రహ్మరూపమగు హోతచేత) హుతమ్ (హోమమొనర్పబడినది) బ్రహ్మ (బ్రహ్మమే) బ్రహ్మకర్మసమాధినా (కర్మమందు బ్రహ్మబుద్ధిగల) తేన (ఆ పురుషునిచేత) గంతవ్యమ్ (పొందబడదగినఫలము) బ్రహ్మ ఏవ (బ్రహ్మమే). ౨౪

ప్రీత్యర్థముకాని) కర్మము నాచరించినను, ఆ కర్మము ఫలములనొసగి బంధమును కల్పింపదు; సమగ్రముగా[1] వినష్టమై పోవును. కర్మముగాని కర్మసంస్కారముగాని యుండదు. (గీ: ౪-౨౩, ౧౮-౧౭ చూ:) ౨౩

ఆహుతి సాధనవస్తువులు బ్రహ్మము. హవిస్సు బ్రహ్మము, అగ్ని బ్రహ్మము, హోత బ్రహ్మము, హవనక్రియ బ్రహ్మము, కర్మమందు బ్రహ్మబుద్ధినుంచు పురుషుడు బొందనగు ఫలముకూడ బ్రహ్మమే[2]. (ప్రథమవిధమగు యజ్ఞము) ౨౪

---

[1] అగ్రమన ఫలము, సమగ్రముగ అన ఫలసహితముగ అని. 'సర్వం ఖల్విదం బ్రహ్మ' అను జ్ఞానమతనికి కలిగినది కనుక అతని 'కర్మ సమగ్రం ప్రవిలీయతే'.

[2] పరమేశ్వరారాధనారూపమగు కర్మము జ్ఞానహేతువగుటచేత బంధకారణము కాదు; ఫలమునుబట్టి అకర్మమే. సిద్ధపురుషు డాచరించు కర్మమందు కర్తృత్వజ్ఞానము లేకుండుటచేత అదియు అకర్మమే యని చెప్పబడినది. ఇట, కర్మమందున, కర్మాంగముల బ్రహ్మానుస్మృత్యమును ప్రదర్శించుచు, కర్మ ప్రవిలయము చెప్పబడినది. —శ్రీధరస్వామి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

దైవమే వాపరే యజ్ఞం యోగినః పర్యుపాసతే,
బ్రహ్మాగ్నా వపరే యజ్ఞం యజ్ఞే నై వోపజుహ్వతి. ౨౫
శ్రోత్రాదీ నీంద్రియా ణ్యన్యే సంయమాగ్నిషు జుహ్వతి,
శబ్దాదీ న్విషయా నన్య ఇంద్రియాగ్నిషు జుహ్వతి. ౨౬

అపరే (ఇతరులగు) యోగినః (యోగులు) దైవమ్ (దేవతాసంబంధమగు) యజ్ఞమ్ ఏవ (యజ్ఞమునే) పర్యుపాసతే (అనుష్ఠించుచున్నారు) అపరే (మఱికొందఱు) బ్రహ్మాగ్నౌ (బ్రహ్మమను అగ్నియందు) యజ్ఞేన ఏవ (జీవాత్మచేతనే) యజ్ఞమ్ (జీవాత్మను) ఉపజుహ్వతి (ఆహుతి నొసగుచున్నారు). ౨౫

అన్యే (మఱికొందఱు) శ్రోత్రాదీని (కర్ణాదులగు) ఇంద్రియాణి (ఇంద్రియములను) సంయమాగ్నిషు (నిగ్రహమను అగ్నియందు) జుహ్వతి (ఆహుతి నొసగుచున్నారు) అన్యే (మఱికొందఱు) శబ్దాదీన్ (శబ్దాదులగు) విషయాన్ (విషయసమూహములను) ఇంద్రియాగ్నిషు (ఇంద్రియరూపమగు అగ్నియందు) జుహ్వతి (ఆహుతి నొసగుచున్నారు). ౨౬

కొందఱు యోగులు (జ్యోతిష్టోమాదియాగముల నొనర్చి) దేవతాసంబంధమగు యజ్ఞము ననుష్ఠించుచున్నారు. (ఇది కర్మయజ్ఞము) మఱికొందఱు, బ్రహ్మమను అగ్నియందు జీవాత్మచేత జీవాత్మయను ఆహుతి నొసగుచున్నారు— అనగా, సోపాధికమగు జీవాత్మను నిరుపాధికమగు పరమాత్మగ దర్శనమొనర్చుచున్నారు.[1] (ఇది జ్ఞానయజ్ఞము) [౨ య, ౩ య విధములగు యజ్ఞములు.] ౨౫

ఇతరయోగులు [నైష్ఠిక బ్రహ్మచారులు, సన్న్యాసులు] కర్ణాదులగు ఇంద్రియములను సంయమమను అగ్నియందు

[1] ౨౫-వ శ్లోకమునుండి ౩౨-వ శ్లోకమువఱకు జ్ఞానప్రశంసార్థము, తత్ప్రాప్తికి ఉపాయములగు యజ్ఞములు ప్రశంసింపబడుచున్నవి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సర్వాణీంద్రియకర్మాణి ప్రాణకర్మాణి చాపరే,
ఆత్మసంయమయోగాగ్నౌ జుహ్వతి జ్ఞానదీపితే. ౨౭
ద్రవ్యయజ్ఞా స్తపోయజ్ఞా యోగయజ్ఞా స్తథాపరే,
స్వాధ్యాయజ్ఞానయజ్ఞాశ్చ యతయః సంశితవ్రతాః. ౨౮

అపరే (మఱికొందఱు) జ్ఞానదీపితే (జ్ఞానప్రదీప్తమగు) ఆత్మసంయమయోగాగ్నౌ (ఆత్మనిగ్రహమను యోగాగ్నియందు) సర్వాణి (సమస్తములగు) ఇంద్రియకర్మాణి (ఇంద్రియకర్మములను) ప్రాణకర్మాణి చ (ప్రాణాదివాయువుల కర్మములను) జుహ్వతి (ఆహుతినొసగుదురు). ౨౭

అపరే (మఱికొందఱు) ద్రవ్యయజ్ఞాః (ద్రవ్య-దానయజ్ఞనిష్ఠులు) తపోయజ్ఞాః (చాంద్రాయణాది వ్రతపరాయణులు) యోగయజ్ఞాః (ప్రాణాయామాదిరూపమగు యజ్ఞపరాయణులు) తథా (మఱియు) సంశితవ్రతాః (దృఢవ్రతులును) యతయః (ప్రయత్నశీలురును) స్వాధ్యాయ ఆహుతినొనర్చుచున్నారు. [ఇంద్రియనిగ్రహ మొనర్చుచున్నారు.] మఱికొందఱు యోగులు [గృహస్థులు] శబ్దాది విషయసమూహములను ఇంద్రియాగ్నియందు ఆహుతినొనర్చుచున్నారు. [ఇంద్రియములచేత ధర్మవిరుద్ధములుగాని విషయములను గ్రహించి, హోమబుద్ధితో, భోగించుచున్నారు.] [౪ ౫, ౬ వ విధములగు యజ్ఞములు.] ౨౬

మఱికొందఱు యోగులు [ధ్యానయోగులు] జ్ఞానప్రదీప్తమగు ఆత్మనిగ్రహమను యోగాగ్నియందు ఇంద్రియకర్మములను, ప్రాణాది పంచవాయుకర్మములను ఆహుతినొనర్చుచున్నారు. [లయమొనర్చుచున్నారు.] (౬ వ, ౭ వ విధ యజ్ఞములు). ౨౭

కొందఱు ద్రవ్యదానమను యజ్ఞమునొనర్చుచున్నారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అపానే జుహ్వాతి ప్రాణం ప్రాణేఽపానం తథాపరే,
ప్రాణాపానగతీ రుద్ధ్వా ప్రాణాయామపరాయణాః. ౨౯

జ్ఞానయజ్ఞాః చ (వేదాభ్యాసమను యజ్ఞమును, వేదార్థజ్ఞానమను యజ్ఞమును) [అనుష్ఠించువారు]. ౨౮

తథా (మఱి) అపరే (ఇతరులగు యోగులు) అపానే (అపానవాయువున) ప్రాణమ్ (ప్రాణవాయువును) ప్రాణే (ప్రాణవాయువున) అపానమ్ (అపానవాయువును) జుహ్వాతి (ఆహుతినొసగుచున్నారు) ప్రాణాపాన-గతీ (ప్రాణ-అపానవాయువులగతిని) రుద్ధ్వా (నిరోధించి) ప్రాణాయామపరాయణాః (ప్రాణాయామపరాయణులు) [అగుదురు]. ౨౯

మఱికొందఱు చాంద్రాయణాదిరూపమగు తపోయజ్ఞము నొనర్చుచున్నారు. ఇకకొందఱు ప్రాణాయామ ప్రత్యాహారములతోఁగూడిన యోగయజ్ఞము నొనర్చుచున్నారు. ఇతరులగు యతులు దృఢవ్రతులై వేదాభ్యాసమను స్వాధ్యాయ యజ్ఞమును, వేదార్థనిశ్చయమను జ్ఞానయజ్ఞము నొనర్చుచున్నారు. (౮ వ, ౯ వ, ౧౦ వ, ౧౧ వ విధయజ్ఞములు). ౨౮

యోగులగువారు మఱికొందఱు అపానవాయువున ప్రాణవాయువును హోమమొనర్చుచున్నారు. [పూరక ప్రాణాయామము.] మఱియు, ప్రాణవాయువున అపానవాయువును హోమమొనర్చుచున్నారు. [రేచక ప్రాణాయామము.] వీరే, ప్రాణాపానవాయువులగతిని నిరోధించి ప్రాణాయామము నొనర్చుచున్నారు. [కుంభకము] (౧౨ వ విధయజ్ఞము). (సన: ౫-౧౧ చూ.) ౨౯

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అపరే నియతాహారాః ప్రాణా న్ప్రాణేషు జుహ్వతి,
సర్వే ఽప్యేతే యజ్ఞవిదో యజ్ఞక్షపితకల్మషాః.* ౩౦
యజ్ఞశి ష్టామృతభుజో యాంతి బ్రహ్మ సనాతనమ్,
నాయం లోకో ఽ స్త్యయజ్ఞస్య కుతో ఽన్యః కురుసత్తమ.

అపరే (మఱికొందఱు) నియతాహారాః (సంయతాహారులై) ప్రాణాన్ (వాయుసమూహమును) ప్రాణేషు (వాయువులందు) జుహ్వతి (హోమ మొనర్చుచున్నారు) యజ్ఞవిదః (యజ్ఞవేత్తలగు) ఏతే సర్వే అపి (వీరందఱును) యజ్ఞ-క్షపిత-కల్మషాః (యజ్ఞముచేత పాపమును బోగొట్టుకొనినారు). ౩౦

కురుసత్తమ (కురుశ్రేష్ఠా,) యజ్ఞ-శిష్ట-అమృత-భుజః (యజ్ఞానంతరము మిగులు అమృతమును భుజించువారు) సనాతనమ్ (శాశ్వతమగు) బ్రహ్మ (బ్రహ్మమును) యాంతి (పొందెదరు) అయజ్ఞస్య (యజ్ఞరహితునకు) అయమ్ (ఈ) లోకః (లోకము) నాస్తి (లేదు) అన్యః (పరలోకము) కుతః (ఎక్కడిది?) ౩౧

మఱికొందఱు, ఆహారసంయమ మొనర్చి వాయువులను ఇతరవాయువుల నాహుతి నొసగుచున్నారు. అనగా, ఏ యే వాయువును జయించుచున్నారో ఆయా వాయువును ఇతర వాయువుల హోమ మొనర్చుచున్నారు. ఈ యజ్ఞముల నెఱుగువారును, ఆచరించువారును పాపముక్తులగుచున్నారు. (మను: ౪-౨౨, ౨౪ చూ:) ౩౦

యజ్ఞానంతరము మిగులు అమృతమును భుజించువారు నిత్యమగు బ్రహ్మమును బొందుచున్నారు. కురుశ్రేష్ఠా, యజ్ఞ మొనర్పనివానికి అల్పసుఖయుక్తమగు ఈ లోకమే

---

* క్షయిత కల్మషాః.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఏవం బహువిధా యజ్ఞా వితతా బ్రహ్మణో ముఖే,
కర్మజా న్విద్ధి తా న్సర్వా నేవం జ్ఞాత్వా విమోక్ష్యసే. ౩౨
శ్రేయా న్ద్రవ్యమయా ద్యజ్ఞాజ్ జ్ఞానయజ్ఞః పరంతప,
సర్వం క ర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే. ౩౩

బ్రహ్మణః ముఖే (వేదమున) ఏవమ్ (ఇట్లు) బహువిధాః (పలు విధములగు) యజ్ఞాః (యజ్ఞములు) వితతాః (వ్యాఖ్యాతములు) తాన్ సర్వాన్ (వానినన్నిటిని) కర్మజాన్ (కర్మములనుండి కలిగినవానినిగ) విద్ధి (గ్రహింపుము) ఏవమ్ (ఇట్లు) జ్ఞాత్వా (తెలిసికొనిన) విమోక్ష్యసే (ముక్తుడవగుదువు). ౩౨

పరంతప (అర్జునా,) ద్రవ్యమయాత్ (ద్రవ్యసాధ్యమగు) యజ్ఞాత్ (యజ్ఞముకంటె) జ్ఞానయజ్ఞః (జ్ఞానరూపమగు యజ్ఞము) శ్రేయాన్ (శ్రేయస్తరము) పార్థ (అర్జునా,) సర్వం కర్మ (సమస్త కర్మము) అఖిలమ్ (ఫలసమేతముగ) జ్ఞానే (బ్రహ్మజ్ఞానమున) [తత్సాధనముగ] పరిసమాప్యతే (అంతర్గతమగుచున్నది). ౩౩

లేదు; పెక్కుసుఖములతో గూడిన పరలోకమెక్కడ?[౧] ౩౧

వేదమున బహువిధములగు యజ్ఞము లిట్లు వ్యాఖ్యాతములైనవి; ఇవన్నియు మనోవాక్కాయకర్మములకు సంబంధించినవి — ఆత్మనుండి కలుగలేదు, ఆత్మ నిర్వ్యాపారి అని గ్రహించి [జ్ఞాననిష్ఠుడవై] న ముక్తినందగలవు. (గీ: ౧౮-౧౩, ౧౮ చూ.) ౩౨

పరంతపా, ఫలారంభకములును, అనాత్మవ్యాపారజన్యములును నగు ద్రవ్యయజ్ఞములకంటె, జ్ఞానయజ్ఞమే

౧ యజ్ఞానుష్ఠానవిహీనుడు సర్వజననిందితుడై ఇహలోకమున అనాయాసలభ్యమగు సుఖమునే పొందుచుండుటలేదు; విశిష్టసాధనాసాధ్యమగు పారలౌకికసుఖము నెట్లు పొందగలడు?

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

త ద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా,
ఉపదేక్ష్యంతి తే జ్ఞానం జ్ఞానిన స్తత్త్వదర్శినః. ౩౪

యజ్ జ్ఞాత్వా న పున ర్మోహ మేవం యాస్యసి పాండవ,
యేన భూతా న్యశేషేణ ద్రక్ష్య స్యాత్మ న్యథో మయి. ౩౫

ప్రణిపాతేన (ప్రణామముచేతను) పరిప్రశ్నేన (ప్రశ్నించుటచేతను) సేవయా (శుశ్రూషచేతను) తత్ (ఆ బ్రహ్మజ్ఞానమును) విద్ధి (తెలిసికొనుము) తత్త్వదర్శినః (తత్త్వవేత్తలగు) జ్ఞానినః (జ్ఞానులు) తే (నీకు) జ్ఞానమ్ (జ్ఞానమును) ఉపదేక్ష్యంతి (ఉపదేశ మొనర్తురు). ౩౪

పాండవ (అర్జునా,) యత్ (ఏద్దానిని) జ్ఞాత్వా (గ్రహించి) పునః (మరల) ఏవమ్ (ఇట్టి) మోహమ్ (మోహమును) న యాస్యసి (పొందవో); యేన (దేనిచేత) అశేషేణ (నిరవశేషముగ, బ్రహ్మాదిస్థావరపర్యంతము) భూతాని (ప్రాణులను) ఆత్మని (నీయందు) అథ (మఱియు) మయి (నాయందును) ద్రక్ష్యసి (చూడగలవో) [తద్విద్ధి] (దానిని తెలిసికొనుము). ౩౫

శ్రేష్ఠము. [జ్ఞానము మనోవ్యాపారాధీనమే యైనను, మనస్సునుండి పుట్టుటలేదు, మనః పరిపక్వతనుబట్టి అభివ్యక్తమగుచున్నది.] పార్థా, ఫలసమేతముగ కర్మములన్నియును ఆత్మజ్ఞానముననే అంతర్గతము లగుచున్నవి[౧] (గీ: ౨-౪౯ చూ.) ౩౩

ప్రణామమొనర్చి, ప్రశ్నించి, పరిచర్యనొనర్చి బ్రహ్మజ్ఞానము నర్థింపుము. తత్త్వద్రష్టలగు జ్ఞానులు నీ కా బ్రహ్మజ్ఞానము నుపదేశింపగలరు. (ముం. ఉ. ౧-౨-౧౨ చూ.) ౩౪

అర్జునా, ఈ బ్రహ్మజ్ఞానమును బొందిన మరల నీ

---

౧ సర్వం త దభిసమేతి యత్కించి త్ప్రజాః సాధు కుర్వంతి (ఛాం. ఉ. ౪-౧-౪).

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అపి చే దసి పాపేభ్యః సర్వేభ్యః పాపకృత్తమః,
సర్వం జ్ఞానప్లవే నైవ వృజినం సంతరిష్యసి. ౩౬
యథైధాంసి సమిద్ధోఽగ్నిర్భస్మసాత్కురుతేఽర్జున,
జ్ఞానాగ్నిః సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా.* ౩౭

పాపేభ్యః సర్వేభ్యః (పాపులందఱికంటెను) పాపకృత్తమః (పాపిష్ఠుడవు) అపిచేత్ అసి (అయినను) వృజినం సర్వమ్ (సమస్త పాపమును, ధర్మాధర్మములను) జ్ఞానప్లవేన ఏవ (జ్ఞానమను తెప్పతోడనే) సంతరిష్యసి (ఉత్తీర్ణుడవు కాగలవు). ౩౬

అర్జున (అర్జునా,) సమిద్ధః (ప్రజ్వలితమగు) అగ్నిః (అగ్ని) ఏధాంసి (కట్టెలను) యథా (ఎట్లు) భస్మసాత్ (భస్మము) కురుతే (చేయునో) తథా (అట్లు) జ్ఞానాగ్నిః (జ్ఞానమను అగ్ని) సర్వకర్మాణి (సమస్తకర్మములను) భస్మసాత్ కురుతే (భస్మము చేయుచున్నది). ౩౭

కిట్టి మోహాము కలుగదు. ఆ జ్ఞానముచేత నీవు, బ్రహ్మనుండి స్థావరమువఱకుగల ప్రాణుల నన్నిటిని నీలోనను, నాయందునను జూడగలవు[౧]. (గీ: ౬-౨౯, ౩౦ చూ.) ౩౫

పాపులందఱిలోను నీవు పాపిష్ఠుడవేయైనను, ఈ బ్రహ్మజ్ఞానమను తెప్పచేత ధర్మాధర్మముల నన్నిటిని అతిక్రమింపగలవు; బ్రహ్మజ్ఞానమాహాత్మ్యమిట్టిది[౨]. ౩౬

అర్జునా, ప్రజ్వలితాగ్ని కాష్ఠరాశిని భస్మీభూతమొనర్చునట్లు జ్ఞానాగ్ని శుభాశుభకర్మముల నన్నిటిని భస్మ

* యథాగ్నిః సుసమృద్ధార్చిః కరోత్యేధాంసి భస్మసాత్,
తథామద్విషయాభక్తి రుద్ధైనాంసి కృత్స్నశః.—భా.౧౧-౧౪-౧౯.

౧ ఈ శ్లోకము జీవబ్రహ్మముల ఏకత్వప్రతిపాదనపరము.

౨ బీజాన్యగ్న్యుపదగ్ధాని న రోహంతి యథా పునః,
జ్ఞానదగ్ధైస్తథా క్లేశైర్నాత్మా సంపద్యతే పునః.—వన. ౨౦౦-౧౧౦.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నహి జ్ఞానేన సదృశం పవిత్ర మిహ విద్యతే,
త త్స్వయం యోగసంసిద్ధః కాలే నాత్మని విందతి. ౩౮
శ్రద్ధావాం ల్లభతే జ్ఞానం తత్పరః సంయతేంద్రియః,
జ్ఞానం లబ్ధ్వా పరాం శాంతి మచిరే ణాధిగచ్ఛతి. ౩౯

ఇహ (ఈ జగత్తున) జ్ఞానేన (జ్ఞానముతో) సదృశమ్ (సమానమగు) పవిత్రమ్ (శుద్ధికరమగునది) న విద్యతే హి (లేదుకదా) కాలేన (కాలక్రమమున) యోగసంసిద్ధః (కర్మయోగమున శుద్ధచిత్తుడైన) [ముముక్షువు] స్వయమ్ (తాను) ఆత్మని (తనయందు) తత్ (ఆ బ్రహ్మజ్ఞానమును) విందతి (పొందును). ౩౮

శ్రద్ధావాన్ (శ్రద్ధావంతుడును) తత్పరః (గురుసేవానియుక్తుడును) సంయతేంద్రియః (జితేంద్రియుడును) [అగువాడు] జ్ఞానమ్ (బ్రహ్మజ్ఞానమును) లభతే (పొందును) జ్ఞానమ్ (ఆత్మజ్ఞానమును) లబ్ధ్వా (పొంది) అచిరేణ (వెంటనే) పరాం శాంతిమ్ (మోక్షమును) అధిగచ్ఛతి (పడయును). ౩౯

మొనర్చుచున్నది.[౧] ౩౭

ఈలోకమున [తపోయోగాదుల] జ్ఞానతుల్యమగు శుద్ధవస్తువు మఱియొకటి లేదు. కర్మయోగ సిద్ధుడై [యోగ్యతను బడసిన] ముముక్షువు తనయందా బ్రహ్మజ్ఞానమును కాలక్రమమున బడయుచున్నాడు. (గీ. ౧౮-౪౯ చూ:) ౩౮

శ్రద్ధాళుడును, గురుసేవారతుడును, జితేంద్రియుడును నగు ముముక్షువు తత్త్వజ్ఞానమును బడయగలడు. [జ్ఞానలాభపర్యంతము చిత్తశుద్ధికొఱకు కర్మయోగము అవశ్య

---

[౧] బ్రహ్మజ్ఞానమున ప్రారబ్ధకర్మ మతప్ప తదితరకర్మములన్నియును నశించును. వే. సూ. ౪-౧-౧౩, ౧౪, ౧౯ చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అజ్ఞ శ్చాశ్రద్దధాన శ్చ సంశయాత్మా వినశ్యతి,
నాయం లోకో ఒ_స్తి న పరో న సుఖం సంశయాత్మనః.
యోగసన్న్యస్తకర్మాణం జ్ఞానసంఛిన్నసంశయమ్,
ఆత్మవంతం న కర్మాణి నిబధ్నంతి ధనంజయ. ౪౧

అజ్ఞః చ (జ్ఞానహీనుడును) అశ్రద్ధధానః చ (శ్రద్ధాహీనుడును) సంశయాత్మా (సందిగ్ధచిత్తుడునునగువ్యక్తి) వినశ్యతి (చెడును) సంశయాత్మనః (సందేహచిత్తునకు) అయం లోకః (ఈ లోకము) న అస్తి(లేదు) న పరః (పరలోకముకూడ లేదు) న సుఖమ్ (సుఖములేదు). ౪౦

ధనంజయ (అర్జునా,) యోగసన్న్యస్త-కర్మాణమ్ (బ్రహ్మజ్ఞానముచేత ధర్మాధర్మకర్మములను త్యజించినవాడును) జ్ఞాన-సంఛిన్న-సంశయమ్ (బ్రహ్మజ్ఞానముచేత సంశయములన్నియును దొలగినవాడునునగు) ఆత్మవంతమ్ (అప్రమత్తపురుషుని) కర్మాణి (కర్మములు) న నిబధ్నంతి (బంధింపవు). ౪౧

మనుష్ఠేయము, జ్ఞానలాభానంతరము మఱి కర్తవ్యము లేదు.] అతడు జ్ఞానమును బడసి అతిశీఘ్రముగనే పరమ శాంతిని (మోక్షమును) బొందును. ౩౯

[గురూపదిష్టార్థ] జ్ఞానహీనుడు, [కొంచెము జ్ఞానము కలిగినను] శ్రద్ధలేనివాడును, [శ్రద్ధయున్నను, ఇది సిద్ధించునో సిద్ధింపదో అని] సందేహపడువాడును [స్వార్థమునుండి] భ్రష్టులగుదురు. సందిగ్ధ చిత్తునకు [ధనార్జన, వివాహాదులు లేకుండుటచేత] ఈ లోకము లేదు. [ధర్మము లేకుండుటచే] పరలోకముకూడ లేదు. సుఖముకూడ కలుగదు. సర్వథా వినష్టుడగును. ౪౦

పరమాత్మదర్శనమున ధర్మాధర్మములు త్యజించినవాడును [లేక పరమేశ్వరారాధనరూపము కర్మయోగమున

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తస్మా దజ్ఞానసంభూతం హృత్స్థం జ్ఞా నాసి నాత్మనః,
ఛిత్త్వైనం సంశయం యోగ మాతి ష్ఠోత్తిష్ఠ భారత. ४२

ఇతి శ్రీమహాభారతే భీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతా సూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే జ్ఞానయోగో
[బ్రహ్మయజ్ఞప్రశంసా] నామ చతుర్థో ఽధ్యాయః ॥४॥

భారత (అర్జునా,) తస్మాత్ (కనుక) ఆత్మనః (నీ) అజ్ఞాన-సంభూతమ్ (అజ్ఞానమువలనకలిగి) హృత్-స్థమ్ (లోనున్న) ఏనమ్ (ఈ) సంశయమ్ (సంశయమును) జ్ఞానాసినా (జ్ఞానమను ఖడ్గముచే) ఛిత్త్వా (ఛేదించి) యోగమ్ (నిష్కామయోగమును) ఆతిష్ఠ (ఆశ్రయింపుము) ఉత్తిష్ఠ (యుద్ధమొనర్ప, లెమ్ము). ४२

కర్మలనన్నిటిని భగవంతున కర్పించినవాడును, తరువాత లభించిన] జ్ఞానముచేత సమస్తసందేహములు తొలగిన వాడును నగు అప్రమత్తపురుషుని కర్మములు (ఇష్టానిష్ట మిశ్రఫలోత్పాదకములై) బంధకారణములు కాజాలవు. [లేక అతని స్వాభావికకర్మముగాని, లోకసంగ్రహార్థమగు కర్మముగాని బంధహేతువుకాదు.] (గీ.१८-१२చూ:) ४१

కనుక, భారతా, అజ్ఞానజాతమును, హృదయస్థిత మును, ఆత్మవిషయకమునునగు ఈ సంశయమును జ్ఞాన ఖడ్గముచే ఛేదించి, నిష్కామకర్మయోగము నవలంబించి, యుద్ధార్థము లెమ్ము! (గీ. १-४२ చూ:) ४२

పుమవస్థాదిభేదేన కర్మజ్ఞానమయీ ద్విధా,
నిష్ఠోక్తా యేన తం వందే శౌరిం సంశయసంచ్ఛిదమ్.

అధికారిభేదము ననుసరించి, కర్మజ్ఞాననిష్ఠల నుపదేశించి, సందేహ మును తొలగించిన శౌరికి వందనము.

శ్లోకసంఖ్య-४२. మొదటినుండి—(१६२+४२=) २०४.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పంచమాధ్యాయము

సన్న్యాసయోగము

నివార్య సంశయం జిష్ణోః కర్మసన్న్యాసయోగయోః,
జితేంద్రియస్య చ యతేః పంచమే ముక్తిమబ్రవీత్.*

అర్జున ఉవాచ :

సన్న్యాసం కర్మణాం కృష్ణ పున ర్యోగం చ శంససి,
య చ్ఛ్రేయ ఏతయో రేకం త న్మే బ్రూహి సునిశ్చితమ్.

అర్జునః (అర్జునుడు) ఉవాచ (పల్కెను):—కృష్ణ (కృష్ణా,) కర్మణాం (శాస్త్రవిహితములగు కర్మముల) సన్న్యాసం (త్యాగమును) పునః (మరల) [కర్మణాం] యోగం చ (కర్మయోగమును) శంససి (చెప్పుచున్నావు) ఏతయోః (ఈ రెంటిలో) యత్ (ఏది) శ్రేయః (శ్రేయస్కరమో) తత్ (అ) ఏకమ్ (ఒక్కదానిని) మే (నాకు) సునిశ్చితం (చక్కగ దృఢపఱచి) బ్రూహి (చెప్పుము). ౧

[అజ్ఞానసంభూతమగు సంశయమును జ్ఞాన-ఖడ్గముచే ఛేదించి కర్మయోగము ననుష్ఠింపుమని నుడువబడినది ; ఇట పూర్వాపరవిరోధమున్నదని తలచుచు] అర్జునుడు పల్కెను: కృష్ణా, నీవు కర్మత్యాగమును, కర్మానుష్ఠానమునుగూడ మరల చెప్పుచున్నాడవు. ఈ రెంటిలో నేది శ్రేయస్కరమో, చక్కగ నిశ్చయించి నాకు దెలియజెప్పుము. (గీ. 3-౧, ౬, ౧౭; ౪-౧౮, ౧౯, ౨౧, ౨౨, ౨౪, 33, 3౪, 3౮, ౪౨ చూ:) ౧

---

* యోగసన్న్యాసములయెడ అర్జునునికిగల సంశయమునుబాపి, జితేంద్రియుడగు యతి ముక్తిని బొందుట, చెప్పుచున్నాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీభగవా నువాచ :
సన్న్యాసః కర్మయోగ శ్చ నిఃశ్రేయసకరా వుభౌ,
తయో స్తు కర్మసన్న్యాసా త్కర్మయోగో విశిష్యతే. ౨
జ్ఞేయః స నిత్యసన్న్యాసీ యో న ద్వేష్టి న కాంక్షతి,
నిర్ద్వంద్వో హి మహాబాహో సుఖం బంధా త్ప్రముచ్యతే.

శ్రీభగవాన్ (శ్రీకృష్ణుడు) ఉవాచ (పల్కెను):-సన్న్యాసః (కర్మసన్న్యాసము) కర్మయోగః చ (నిష్కామకర్మయోగము) ఉభౌ (రెండును కూడ) నిఃశ్రేయసకరౌ (ముక్తిదాయకములు) తు (కాని) తయోః (రెంటిలోను) కర్మసన్న్యాసాత్ (కర్మత్యాగముకంటె) కర్మయోగః (నిష్కామకర్మానుష్ఠానము) విశిష్యతే (ఉత్కృష్టతరము, దొడ్డది). ౨

మహాబాహో (అర్జునా,) యః (ఎవడు) న ద్వేష్టి (ద్వేషింపడో) న కాంక్షతి (కోరడో) సః (అతడు) నిత్యసన్న్యాసీ (కర్మమునొనర్చుచున్నను సన్న్యాసియే) జ్ఞేయః (అని తెలియనగును) హి (ఏమన) నిర్ద్వంద్వః (సుఖదుఃఖాది ద్వంద్వహీనుడు) సుఖమ్ (తేలికగనే) బంధాత్ (సంసారబంధమునుండి) ప్రముచ్యతే (ముక్తుడగును). ౩

శ్రీభగవానుడు పల్కెను : కర్మసన్న్యాసము, నిష్కామకర్మయోగము - ఈ రెండునుగూడ ముక్తిదాయకములే; ఈ రెంటిలో కర్మసన్న్యాసముకంటె నిష్కామకర్మయోగమే (నిన్నుబోలుఅధికారులకు) శ్రేష్ఠము.[1] (గీ.౩-౮; ౬-౩; ౧౮-౭౮ చూ:) ౨

అర్జునా, విద్వేషము ఆసక్తియు లేనివాడు కర్మముల

[1] నిష్కామ-కర్మయోగోపదేశము అజ్ఞానులకు; చిత్తశుద్ధిని బడసినవారలకు జ్ఞాననిష్ఠాంగముగ సన్న్యాసము. ఈ రెండును అధికారభేదము ననుసరించి ముక్తిహేతువులు. ఆత్మతత్త్వజ్ఞునకు కాదు కర్మయోగోపదేశము, అతడు ఆచరించు కర్మము లోకసంగ్రహార్థము; నిన్నుబోలు దేహాత్మాభిమానులకే కర్మయోగము. —శ్రీధరస్వామి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సాంఖ్యయోగౌ పృథ గ్బాలాః ప్రవదంతి న పండితాః,
ఏక మప్యాస్థితః సమ్య గుభయో ర్విందతే ఫలమ్. ౪
య త్సాంఖ్యైః ప్రాప్యతే స్థానం త ద్యోగై రపి గమ్యతే,
ఏకం సాంఖ్యం చ యోగం చ యః పశ్యతి స పశ్యతి. ౫

బాలాః (అజ్ఞులు) సాంఖ్యయోగౌ (కర్మసన్న్యాసమును, నిష్కామ కర్మయోగమును) పృథక్ (వేఱని) ప్రవదంతి (చెప్పెదరు) పండితాః న (పండితులుచెప్పరు) ఏకమ్ అపి (ఏ ఒకటియైనను) సమ్యక్ (చక్కగ) ఆస్థితః (అనుష్ఠితమైన) ఉభయోః ఫలమ్ (రెంటి ఫలమును) విందతే (పొందును). ౪

సాంఖ్యైః (జ్ఞాననిష్ఠులగు సన్న్యాసులచే) యత్ (ఏ) స్థానమ్ (స్థానము) ప్రాప్యతే (పొందబడుచున్నదో) యోగైః అపి (నిష్కామ కర్మయోగులచేతగూడ) తత్ (ఆ స్థానము) గమ్యతే (పొందబడుచున్నది) యః (ఎవడు) సాంఖ్యం చ (జ్ఞానయోగమును) యోగం చ (నిష్కామ కర్మయోగమును) ఏకమ్ (ఒక్కమోక్షమునకే కారణములుగ) పశ్యతి (గుర్తించునో) సః (అతడు) పశ్యతి (యథార్థమును గుర్తించుచున్నాడు). ౫

నాచరించుచున్నను నిత్యసన్న్యాసియేయని గ్రహింపుము; సుఖదుఃఖాది ద్వంద్వహీనుడగువాడు అనాయాసముగ ముక్తి నందగలడు. ౩

అజ్ఞులే కర్మసన్న్యాసమును, కర్మయోగమును వేఱని చెప్పెదరు, పండితు లట్లు చెప్పరు. ఈ రెంటిలో నేయొకటి యైనను చక్కగ అనుష్ఠింపబడిన రెంటి ఫలమును లభించును. [ఎట్లన: కర్మయోగము పరిపూర్ణముగ ఆచరింపబడిన, శుద్ధచిత్తుడై జ్ఞానద్వారమున ఈ రెంటి ఫలమగు కైవల్యమును బొందును — ఈ రెంటికిని వేఱు వేఱు ఫలములు లేవు. ౪

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సన్న్యాసస్తు మహాబాహో దుఃఖ మాప్తు మయోగతః,
యోగయుక్తో ముని ర్బ్రహ్మ న చిరేణాధిగచ్ఛతి. ౬

తు (కాని), మహాబాహో (అర్జునా,) అయోగతః (నిష్కామకర్మయోగానుష్ఠానములేకుండ) సన్న్యాసః (జ్ఞాననిష్ఠారూపమగు కర్మసన్న్యాసము) ఆప్తుమ్ (పొందుట) దుఃఖమ్ (కష్టతరము, అసంభవము) యోగయుక్తః (నిష్కామ కర్మయోగ నిష్ఠుడగు) మునిః (మననశీలుడు) [సన్న్యాసియై] న చిరేణ (శీఘ్రముగ) బ్రహ్మ (పరబ్రహ్మమును) అధిగచ్ఛతి (పొందును). ౬

జ్ఞాననిష్ఠులగు సన్న్యాసులే స్థానమును (మోక్షమును) బొందుచున్నారో, నిష్కామకర్మయోగులుకూడ ఆస్థానమునే పొందెదరు. జ్ఞానయోగఫలమును, కర్మయోగఫలమును ఒకటియే. ఏదియనగా మోక్షము. దీనిని గుర్తించినవాడే యథార్థదర్శి. ౫

[కర్మయోగికూడ చివరకు సన్న్యాసమునే ఆశ్రయింపవలసిన, మొదటినుండియే సన్న్యాసమును గ్రహింపరాదా యనిన:] నిష్కామకర్మయోగానుష్ఠానము లేకుండ౧ కర్మసన్న్యాసమును బడయుట అసంభవము. నిష్కామకర్మయోగనిష్ఠుడగు ముని (సన్న్యాసియై)౨ శీఘ్రముగనే బ్రహ్మమును బొందగలడు. [కనుక, చిత్తశుద్ధి లభింపకుండునంతవఱకు సన్న్యాసముకంటె కర్మయోగమే మంచిది.] (గీ. ౧౮-౪౦, ౫౫ చూ:) ౬

---

౧ కర్మయోగానుష్ఠానము లేకుండ సన్న్యాసము అసంభవము; ఈ జన్మమందో లేక పూర్వజన్మముననో ఇది ఆచరింపబడియుండవలెను.

౨ 'సన్న్యాసియై'—ఈ వ్యాఖ్య శ్రీధరస్వామి, మధుసూదనసరస్వతులది; ఇచ్చటి 'బ్రహ్మ' శబ్దమునకు 'సన్న్యాసః' మను అర్థమును శంకరులు చెప్పిరి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యోగయుక్తో విశుద్ధాత్మా విజితాత్మా జితేంద్రియః,
సర్వభూతాత్మభూతాత్మా కుర్వన్నపి న లిప్యతే. ౭
నైవ కించిత్కరోమీతి యుక్తో మన్యేత తత్త్వవిత్,
పశ్యఞ్ఛృణ్వన్స్పృశఞ్జిఘ్రన్నశ్నన్గచ్ఛన్స్వపఞ్ఛ్వసన్.
ప్రలపన్విసృజన్గృహ్ణన్నున్మిషన్నిమిషన్నపి,
ఇంద్రియాణీంద్రియార్థేషు వర్తంత ఇతి ధారయన్. ౯

విశుద్ధాత్మా (శుద్ధచిత్తుడును) విజితాత్మా (సంయుతశరీరుడును) జితేంద్రియః (ఇంద్రియజేతయును) సర్వభూత-ఆత్మభూత-ఆత్మా (సమస్త ప్రాణుల ఆత్మయు తన ఆత్మయు నొక్కటే అని గుర్తించువాడును అగు) యోగయుక్తః (నిష్కామకర్మయోగి) కుర్వన్ అపి (కర్మము నాచరించుచున్నను) న లిప్యతే (లిప్తుడుకాడు). ౭

తత్త్వవిత్ (పరమార్థద్రష్టయైన) యుక్తః (కర్మయోగి) పశ్యన్ (చూచుచు) శృణ్వన్ (వినుచు) స్పృశన్ (తాకుచు) జిఘ్రన్ (వాసన చూచుచు) అశ్నన్ (తినుచు) గచ్ఛన్ (నడచుచు) స్వపన్ (నిద్రించుచు) శ్వసన్ (గాలిపీల్చుకొనుచు) ప్రలపన్ (పలుకుచు) విసృజన్

[కర్మయోగక్రమమున బ్రహ్మలాభమైనను, తరువాత ఆచరించు కర్మము బంధమగునా యను సందేహమునకు ప్రత్యుత్తరము :] నిష్కామకర్మయోగనిష్ఠుడును, శుద్ధచిత్తుడును, సంయతశరీరుడును, జితేంద్రియుడును, సర్వభూతముల ఆత్మయు తన ఆత్మయేఅని గుర్తించువాడును అగు పురుషుడు [లోకసంగ్రహమునిత్తముగాని లేక స్వాభావికముగగాని] కర్మముల నాచరించినను బంధింపబడడు. ౭

[కర్మములనాచరించుచున్నను బంధింపబడడు అనునది విరుద్ధమే అను ఈ శంకను, కర్తృత్వాభిమానము లేకున్నచో కర్మ బంధము కాదు అని చెప్పి నివారించుచున్నాడు.]

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బ్రహ్మణ్యాధాయ కర్మాణి సంగం త్యక్త్వా కరోతి యః
లిప్యతే న స పాపేన పద్మపత్రమివాంభసా.* ౧౦

(విడుచుచు) గృహ్ణన్ (తీసికొనుచు) ఉన్మిషన్ (కన్నులు తెఱచుచు) నిమిషన్ అపి (కన్నులు మూయుచును) ఇంద్రియాణి (ఇంద్రియములు) ఇంద్రియార్థేషు (ఇంద్రియవిషయముల) వర్తంతే (ప్రవర్తించుచున్నవి) ఇతి (అని) ధారయన్ (నిశ్చయించుకొని) కించిత్ ఏవ (కొంచెమైనను) న కరోమి (నేను ఒనర్చునదిలేదు) ఇతి (అని) మన్యేత (తలచును). ౮-౯

యః (ఎవడు) బ్రహ్మణి (పరమేశ్వరునందు) ఆధాయ (అర్పించి) సంగమ్ (ఫలాసక్తిని) త్యక్త్వా (విడిచి) కర్మాణి (కర్మములను) కరోతి (ఒనర్చునో) సః (అతడు) అంభసా (నీటిచే) పద్మపత్రమ్ ఇవ (తామరాకువలె) పాపేన (పుణ్యపాపములచేత) న లిప్యతే (అంటబడడు). ౧౦

తత్త్వవేత్తయగు కర్మయోగి దర్శన, శ్రవణ, స్పర్శన, ఘ్రాణ, భోజన, గమన, నిద్ర, శ్వాసగ్రహణ, కథన, త్యాగ, గ్రహణ, ఉన్మేష, నిమేషాది ఇంద్రియవ్యాపారముల, 'ఇంద్రియములు తమతమ విషయముల ప్రవృత్తములగుచున్నవి' అని నిశ్చయించుకొని తానేమియును జేయుచుండుటలేదని గ్రహించును.౧ ౮-౯

['నేనొనర్చుచున్నాను' అను అభిమానమున్న లిప్తుడగును, అశుద్ధచిత్తుడగుటచే సన్న్యాసములేదు. ఈ సంకటమునుండి బయటపడుటెట్లు?] అనిన: ఫలాసక్తిని త్యజించి

---

* యథా పుష్కరపలాశ ఆపో న శ్లిష్యంత ఏవమేవంవిది పాపం కర్మ న శ్లిష్యతి ఇతి—ఛాం. ఉ. ౪-౧౪-౩.

౧ తదధిగమే ఉత్తరపూర్వాఘయోరశ్లేషవినాశౌ తద్వ్యపదేశాత్ (వే. సూ. ౪-౧-౧౩). తత్త్వజ్ఞానానంతరము పాపము తత్త్వవేత్తనంటదు, పూర్వపాపము జ్ఞానోత్పత్తితోడనే నశించును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కాయేన మనసా బుద్ధ్యా కేవలై రింద్రియై రపి,
యోగినః కర్మ కుర్వంతి సంగం త్యక్త్వాత్మశుద్ధయే. ౧౧
యుక్తః కర్మఫలం త్యక్త్వా శాంతి మాప్నోతి నైష్ఠికీమ్,
అయుక్తః కామకారేణ ఫలే సక్తో నిబధ్యతే. ౧౨

యోగినః (నిష్కామకర్మయోగులు) సంగమ్ (ఆసక్తిని) త్యక్త్వా (వీడి) ఆత్మశుద్ధయే (చిత్తశుద్ధికొఱకు) కేవలైః (మమత్వబుద్ధి-రహితము లగు) కాయేన (శరీరముచేతను) మనసా (మనస్సుచేతను) బుద్ధ్యా (బుద్ధిచేతను) ఇంద్రియైః అపి (ఇంద్రియములచేతను) కర్మ (కర్మమును) కుర్వంతి (ఒనర్చుచున్నారు). ౧౧

యుక్తః (సమాహితచిత్తుడు) కర్మఫలమ్ (కర్మఫలమును) త్యక్త్వా (వీడి) నైష్ఠికీమ్ (నిష్ఠాప్రభవమగు) శాంతిమ్ (శాంతిని, ముక్తిని) ఆప్నోతి (పొందును) అయుక్తః (అసమాహితచిత్తుడు) కామకారేణ (కామపరవశతచే) ఫలే (కర్మఫలమున) సక్తః (ఆసక్తుడై) నిబధ్యతే (బద్ధుడగును). ౧౨

పరమేశ్వరార్పితముగ కర్మము నాచరించువానిని, నీరు తామరాకు నంటనట్లు, పుణ్యపాపము లంటజాలవు. ౧౦

[కర్మము నిట్లొనర్చు ఆచారము పూర్వులలో కలదని సదాచారము ప్రదర్శింపబడుచున్నది:] నిష్కామ-కర్మయోగులు ఆసక్తిని త్యజించి, మమత్వాభిమాన శూన్యులై స్నానాదులద్వారా శరీరముచేతను ధ్యానాదుల ద్వారా మనస్సుచేతను తత్త్వనిశ్చయముద్వారా బుద్ధిచేతను ఇంద్రియముల సాహాయ్యముతో (శ్రవణకీర్తనాదులగు) కర్మముల నాచరించుచున్నారు. ౧౧

[ఇదేమి! ఒక్క కర్మమునే ఆచరించి కొందఱు బద్ధులగుచున్నారు, కొందఱు ముక్తులగుచున్నారే అందువా:]

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సర్వకర్మాణి మనసా సన్న్యస్యాస్తే సుఖం వశీ,
నవద్వారే పురే దేహీ* నైవ కుర్వన్నకారయన్. ౧౩

వశీ (జితేంద్రియుడగు) దేహీ (పురుషుడు) మనసా (వివేకబుద్ధిచేత) సర్వకర్మాణి (కర్మములనన్నిటిని) సన్న్యస్య (త్యజించి) సుఖమ్ (ఆత్మకంటె వేఱగు బాహ్యవిషయముల ప్రయోజనములేనివాడై, సుఖముగ) నవద్వారే (తొమ్మిదిమార్గములుగల) పురే (దేహనగరమున) న కుర్వన్ (ఒనర్పక, కర్తృత్వరహితుడై) న కారయన్ ఏవ (చేయింపకుండ, కారయితృత్వరహితుడై) ఆస్తే (వెలయుచుండును). ౧౩

కర్మయోగులు ఫలత్యాగము నొనర్చి ఆత్యంతికమగు శాంతి కధికారులగుచున్నారు. కాని సకామకర్ములు కర్మఫలాసక్తిచేత సంసారమున బద్ధులగుచున్నారు. ౧౨

జితేంద్రియుడగు పురుషుడు వివేకబుద్ధిచేత, (నిత్య నైమిత్తిక కామ్యనిషిద్ధములను) కర్మములనన్నిటిని౧ త్యజించి నవద్వారయుక్తమగు దేహనగరమున తా నేమియును ఒకర్పకుండగను, ఇతరులచే చేయింపకుండను నిర్లిప్తుడై వెలయుచుండును. (గీ. ౧౩-౩౨ చూ:) ౧౩

---

* దేహే.

౧ నిత్యకర్మములు: సంధ్యావందనాదులగు అవశ్యకర్తవ్యములగు నిత్యకర్మములు. నైమిత్తికములు: అప్పుడప్పు డాచరింపవలసిన జాతేష్టి మొదలగునవి. కామ్యములు: ఫలాసక్తితో నొనర్పబడు కారీర్యాది యాగములు. నిషిద్ధములు: సురాపానాదికము.

౨ అశుద్ధచిత్తుడగువానికి కర్మయోగమే శ్రేష్ఠమని చెప్పబడినది. శుద్ధచిత్తునకు తగు సన్న్యాసతత్త్వము ౧౩ నుండి ౨౬ వ శ్లోకమువఱకు వర్ణింపబడుచున్నది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

న కర్తృత్వం న కర్మాణి లోకస్య సృజతి ప్రభుః,
న కర్మఫలసంయోగం స్వభావ స్తు ప్రవర్తతే. ౧౪
నాదత్తే కస్యచి త్పాపం న చైవ సుకృతం విభుః,
అజ్ఞానే నావృతం జ్ఞానం తేన ముహ్యంతి జంతవః. ౧౫

ప్రభుః (ఆత్మ) లోకస్య (జనులకు) కర్తృత్వమ్ (కర్తృత్వమును) న సృజతి (కలిగింపడు) కర్మాణి (రథప్రాసాదాది ఈప్సిత వస్తువులను) [న సృజతి] (సృష్టింపడు) కర్మఫల-సంయోగమ్ (కర్మఫల సంబంధమును) [న సృజతి] (సృజింపడు) తు (కాని) స్వభావః (అవిద్యారూపమగు మాయయే) ప్రవర్తతే (ఇట్లు ప్రవర్తిల్లుచున్నది). ౧౪

విభుః (ఆత్మ, పరమేశ్వరుడు) కస్యచిత్ (ఏ ఒకరి) పాపమ్ (పాపమును) సుకృతం చ (పుణ్యమును) న ఆదత్తే ఏవ (గ్రహింపడు) అజ్ఞానేన (అజ్ఞానముచేత) జ్ఞానమ్ (వివేకజ్ఞానము) ఆవృతమ్ (కప్పబడినది) తేన (అందుచేత) జంతవః (జీవులు) ముహ్యంతి (మోహము నందుచున్నారు). ౧౫

ఆత్మ [ఈశ్వరుడు] మనుష్యుల కర్తృత్వమునుగాని, కర్మములనుగాని, కర్మఫల ప్రాప్తినిగాని సృష్టించుచుండుట లేదు; కాని, అవిద్యారూపమగు మాయయే (ఇట్లు ప్రవర్తిల్లుచున్నది. అనగా, అవిద్యచేతనే కర్తృత్వాదికములు ఆత్మయం దారోపింపబడుచున్నవి.[1] (గీ: ౭-౧౪, ౧౩-౨౨, ౩౧ చూ:) ౧౪

పరిపూర్ణుడగు పరమేశ్వరుడు ఎవ్వరి పాపమునుగాని పుణ్యమునుగాని గ్రహించుటలేదు. అజ్ఞానముచేత వివేక

---

౧ ఆత్మ కర్తృత్వ భోక్తృత్వరహితము, కర్తృత్వ భోక్తృత్వములు ఆత్మకు ఉండినట్టుల తోచుట భ్రమ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

జ్ఞానేన తు తదజ్ఞానం యేషాం నాశిత మాత్మనః,
తేషా మాదిత్యవజ్ జ్ఞానం ప్రకాశయతి తత్పరమ్. ౧౬
త ద్బుద్ధయ స్తదాత్మాన స్తన్నిష్ఠాస్తత్పరాయణాః,
గచ్ఛంత్యపునరావృత్తిం జ్ఞాననిర్ధూతకల్మషాః. ౧౭

తు (కాని) ఆత్మనః జ్ఞానేన (ఆత్మజ్ఞానముచేత) యేషామ్ (ఎవరి) తత్ (ఆ) అజ్ఞానమ్ (అజ్ఞానము) నాశితమ్ (నష్టమైనదో) తేషామ్ (వారి) తత్ (ఆ) జ్ఞానమ్ (ఆత్మజ్ఞానము) పరమ్ (పరబ్రహ్మమును) ఆదిత్యవత్ (సూర్యునివలె) ప్రకాశయతి (ప్రకాశింపజేయును). ౧౬

తత్-బుద్ధయః (బ్రహ్మనిష్ఠులును) తత్-ఆత్మానః (బ్రహ్మాత్మభావులును) తత్-నిష్ఠాః (బ్రహ్మస్థితులును) తత్-పరాయణాః (బ్రహ్మపరాయణులును) జ్ఞాన-నిర్ధూత-కల్మషాః (జ్ఞానముచే పోగొట్టబడిన పాపముగలవారును అగు పురుషులు) అపునరావృత్తిమ్ (అపునర్జన్మ, మోక్షమును) గచ్ఛంతి (పొందుచున్నారు). ౧౭

జ్ఞానము ఆవృతమగుటవలన జీవులు మోహగ్రస్తులగుచున్నారు. [అనగా, అఖండ సచ్చిదానందస్వరూపమగు ఆత్మయందు కారయితృత్వ, భోజయితృత్వములును (ఈశ్వరత్వము) కర్తృత్వ, భోక్తృత్వములును (జీవత్వము) మోహముచేతనే ఆరోపింపబడుచున్నవి.][1] ౧౫

ఆత్మజ్ఞానముచేత ఎవరి అజ్ఞానము వినష్టమైనదో, వారి ఆ ఆత్మజ్ఞానము సూర్యునివలె పరబ్రహ్మమును ప్రకాశింపజేయుచున్నది. ౧౬

బ్రహ్మనిష్ఠులును, బ్రహ్మాత్మభావులును, బ్రహ్మస్థితులును, బ్రహ్మపరాయణులును, నిష్కల్మషులును నగు వారు మోక్షమును బొందుచున్నారు. ౧౭

---

[1] గీ: ౭-౨౭ చూ:

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని,
శుని చైవ శ్వపాకే చ పండితాః సమదర్శినః. ౧౮
ఇహైవ తై ర్జితః సర్గో యేషాం సామ్యే స్థితం మనః,
నిర్దోషం హి సమం బ్రహ్మ తస్మా ద్బ్రహ్మణి తే స్థితాః.

విద్యా-వినయ-సంపన్నే (విద్వాంసుడును, వినయసంపన్నుడును నగు) బ్రాహ్మణే (బ్రాహ్మణునియందును) గవి (ఆవునందును) హస్తిని (ఏనుగునందును) శుని చ ఏవ (కుక్కయందును) శ్వపాకే చ (దానిని తిను చండాలునియందును) పండితాః (జ్ఞానులు) సమదర్శినః (సమదృష్టి కలవారు). ౧౮

యేషామ్ (ఎవరి) మనః (చిత్తము) సామ్యే (సమభావమున, సర్వభూతసమగు బ్రహ్మమున) స్థితమ్ (నిశ్చలముగనున్నదో) తైః (వారిచేత) ఇహ ఏవ (ఈ జీవితముననే) సర్గః (సృష్టి, సంసారము) జితః (జయింపబడినది) హి (ఏమన) బ్రహ్మ (బ్రహ్మము) నిర్దోషమ్ (గుణదోషాది

ఇట్టి బ్రహ్మవేత్తలే విద్యతోడను వినయముతోడను పెంపొందు బ్రాహ్మణునియందును, శునకమునుదిను చండాలునియందును [కర్మవైషమ్యమున్నను] ఆవునందును, ఏనుగునందును, (తుదకు) కుక్కయందును [జాతివైషమ్యమున్నను] సమముగ వెలయు బ్రహ్మమును దర్శించుచున్నారు.[1] ౧౮

[విషయములందు సమదృష్టిని ధర్మశాస్త్రకారులు నిషేధించియుండుటజేసి ఇది దోషము కాదా అనిన:] ఎవరి మనస్సు సర్వభూతస్థమగు బ్రహ్మమున సమానతను దాల్చి

---

[1] సూర్యుడు గంగాజలమునను, మద్యమునను ప్రతిబింబితుడైనను ఆయా గుణదోషము లతనిని స్పృశింపవు. అట్లే, శుభాశుభవస్తువుల వెలయుచున్నను బ్రహ్మము నిర్లిప్తము. బ్రాహ్మణుడు సత్త్వగుణమును, ఆవు రజోగుణమును, మిగిలినవి తమోగుణమును సూచించుచున్నవి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

న ప్రహృష్యేత్ప్రియం ప్రాప్య నోద్విజేత్ప్రాప్య చాప్రియమ్,
స్థిరబుద్ధి రసమ్మూఢో బ్రహ్మవి ద్బ్రహ్మణి స్థితః. ౨౦
బాహ్యస్పర్శే ష్వసక్తాత్మా విందత్యాత్మని య త్సుఖమ్,
స బ్రహ్మయోగయుక్తాత్మా సుఖ మక్షయ మశ్నుతే. ౨౧

రహితమగు) సమమ్ (సమస్వరూపము) తస్మాత్ (కనుక) తే (వారు) బ్రహ్మణి (బ్రహ్మమున) స్థితాః (వెలయుచున్నారు). ౧౯

స్థిరబుద్ధిః (స్థితప్రజ్ఞుడును) అసంమూఢః (మోహవర్జితుడునునగు) బ్రహ్మవిత్ (బ్రహ్మజ్ఞుడు) బ్రహ్మణి స్థితః (బ్రహ్మమున వెలయుచు) ప్రియమ్ (ప్రియవస్తువును) ప్రాప్య (పొంది) న ప్రహృష్యేత్ (సంతోషింపడు) అప్రియం చ (అప్రియవస్తువును) ప్రాప్య (పొంది) న ఉద్విజేత్ (విషాదమునందడు). ౨౦

బాహ్యస్పర్శేషు (బాహ్యములగు శబ్దాదివిషయముల) అసక్త-ఆత్మా (అనాసక్తచిత్తుడు) ఆత్మని (అంతఃకరణమున) యత్ (ఏది) నిశ్చలమగుచున్నదో, వా రీ జీవితముననే సంసృతిని (జన్మాంతరమును) జయించుచున్నారు. బ్రహ్మము గుణదోషాది విరహితమగు సమస్వరూపము. కనుక సమదృష్టికలవారు పునర్జన్మ నిరోధకమగు బ్రహ్మమున వెలయుచు జీవన్ముక్తి నందుచున్నారు. [కనుక, ఈదోషము జ్ఞానోదయపర్యంతమే యని తెలియునది.] (గీ: ౧౩-౨౮, ౩౨ చూ:) ౧౯

బ్రహ్మజ్ఞ పురుషుడు బ్రాహ్మీస్థితిని బొంది, స్థితప్రజ్ఞుడై మోహశూన్యుడగును. అతడు ప్రియవస్తువును బొంది సంతోషింపడు. అప్రియమును బొంది విషాదము నందడు. (గీ: ౨-౨౬ చూ:) ౨౦

బాహ్యములగు శబ్దాది విషయముల అనాసక్తచిత్తు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యే హి సంస్పర్శజా భోగా దుఃఖయోనయ ఏవ తే,
ఆద్యంతవంతః కౌంతేయ న తేషు రమతే బుధః. ౨౨
శక్నోతీ హైవ యః సోఢుం ప్రాక్ శరీరవిమోక్షణాత్,
కామక్రోధోద్భవం వేగం స యుక్తః స సుఖీ నరః. ౨౩

సుఖమ్ (విషయనిరపేక్షమగు సుఖమో) [తత్] (దానిని) విందతి (పొందును) సః (ఆ) బ్రహ్మ-యోగ-యుక్తాత్మా (బ్రహ్మసమాహితచిత్తుడగు యోగి) అక్షయమ్ (నాశనములేని) సుఖమ్ (బ్రహ్మానందమును) అశ్నుతే (పొందును). ౨౧

కౌంతేయ (కుంతీపుత్రా,) యే హి (ఏ) భోగాః (సుఖభోగములు) సంస్పర్శజాః (విషయజాతములో) తే (అవి) దుఃఖ-యోనయః ఏవ (దుఃఖకారణములే) [మఱియు] ఆది-అంత-వంతః (సంయోగ, వియోగాత్మకములు) బుధః (జ్ఞాని) తేషు (వానియందు, ఆ విషయసుఖములలో) న రమతే (ప్రీతినందడు). ౨౨

యః (ఎవడు) శరీర-విమోక్షణాత్-ప్రాక్ (శరీరమును విడుచుటకు మునుపు) కామ-క్రోధ-ఉద్భవమ్ (కామక్రోధములనుండికలుగు) వేగమ్ (వేగమును) ఇహ ఏవ (ఈ జీవితముననే) సోఢుమ్ (సహింప) శక్నోతి (సమర్థుడగునో) సః (అతడు) యుక్తః (యోగి) సః (అతడు) సుఖీ (ఆనందమయుడగు) నరః (పురుషుడు). ౨౩

లగువారు అంతఃకరణమున, బాహ్యవిషయ నిరపేక్షమగు సుఖమును అనుభవింతురు; బ్రహ్మసమాహితులై అక్షయమగు బ్రహ్మానందమునకు అధికారు లగుదురు. ౨౧

కౌంతేయా, రూపరసాదులగు విషయములనుండి కలుగు సుఖము దుఃఖకారణమేయగుచున్నది, అది క్షణికము. జ్ఞానులు దాని నాస్వాదింపరు. ౨౨

ఎవడీ జీవితముననే, కామక్రోధోద్భవములగు వికారములను మరణపర్యంతము సహింపగలుగుచున్నాడో,

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యో ఽన్తస్సుఖో ఽన్తరారామ స్తథాన్త ర్జ్యోతిరేవ యః,
స యోగీ బ్రహ్మనిర్వాణం బ్రహ్మభూతో ఽధిగచ్ఛతి. ౨౪

యః (ఎవడు) అంతః-సుఖః (ఆత్మయందే సుఖించువాడును) అంతః-ఆరామః (ఆత్మయందే క్రీడించువాడును) తథా (అట్లే) యః (ఎవడు) అంతః-జ్యోతిః (అంతఃప్రకాశవంతుడో) సః (ఆ) యోగీ (జ్ఞాని) బ్రహ్మభూతః (బ్రహ్మస్వరూపుడై) బ్రహ్మ-నిర్వాణమ్ (బ్రహ్మానందమును, ముక్తిని) అధిగచ్ఛతి (పొందును). ౨౪

అతడే యోగి; అతడే ఆనందమయుడగు పురుషుడు.[౧] ౨౩

[కేవలము కామక్రోధోద్భవవేగమును సహించుట వలననే మోక్షము లభింపదు, మఱియు] ఎవనికి సుఖము విషయములందుగాక ఆత్మయందే వెలయుచున్నదో, ఎవడు బాహ్యక్రీడాశూన్యుడై ఆత్మక్రీడుడగుచున్నాడో, మఱియు నృత్యగీతాదులయందుగాక ఎవని దృష్టి ఆత్మనిష్ఠమగుచున్నదో, ఆ యోగి బ్రహ్మస్వరూపుడై ఇహలోకముననే బ్రహ్మానందమును బొందుచున్నాడు.[౨] (ముం.ఉ. 3-౧-౪ చూ:) ౨౪

---

[౧] ఇంద్రియగోచరములగు విషయములను వినినను, స్మరించినను, అనుభవించినను కలుగు సుఖమందలితృష్ణయే కామము; ప్రతికూలములును దుఃఖహేతువులును అగు వానియెడనుండు ద్వేషము క్రోధము. ప్రహృష్టనేత్రవదనరోమాంచనాదిరూపముగ తోచు అంతఃకరణక్షోభయే కామవేగము. శరీరకంప, స్వేద, రక్తనేత్రాది రూపముల తోచు అంతఃకరణక్షోభమే క్రోధవేగము.

[౨] బ్రహ్మైవ సన్బ్రహ్మాప్యేతి.—బృహ. ఉ. ౪-౪-౬.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

లభంతే బ్రహ్మనిర్వాణ మృషయః క్షీణకల్మషాః.
ఛిన్నద్వైధా యతాత్మానః సర్వభూతహితే రతాః. ౨౫
కామక్రోధవియుక్తానాం యతీనాం యతచేతసామ్,*
అభితో బ్రహ్మనిర్వాణం వర్తతే విదితాత్మనామ్. ౨౬

క్షీణ-కల్మషాః (పుణ్యపాపములు క్షీణించినవారును) ఛిన్న-ద్వైధాః (ఛేదింపబడిన సంశయములుగలవారును) యతాత్మానః (సంయతచిత్తులును) సర్వభూత-హితేరతాః (సమస్తజీవుల శ్రేయమందు (ఆసక్తి గలవారును అగు) ఋషయః (ఋషులు, సమ్యక్ దర్శనులగు సన్న్యాసులు) బ్రహ్మ-నిర్వాణమ్ (మోక్షమును) లభంతే (పొందెదరు). ౨౫

కామ-క్రోధ-వియుక్తానామ్ (కామక్రోధముక్తులును) యత-చేతసామ్ (సంయతచిత్తులును) విదిత-ఆత్మనామ్ (ఆత్మజ్ఞులును అగు) యతీనామ్ (సన్న్యాసులకు) అభితః (సర్వరీతుల; దేహత్యాగమునకు పూర్వమునను, అనంతరమునను) బ్రహ్మ-నిర్వాణమ్ (బ్రహ్మానందము, మోక్షము) వర్తతే (ఉన్నది). ౨౬

పుణ్యపాప విముక్తులును, సంశయరహితులును, సంయతచిత్తులును, సర్వభూత-కల్యాణ-నిరతులును నగు సన్న్యాసులు ఈ జీవితముననే బ్రహ్మనిర్వాణమును బొందుదురు. ౨౫

కామక్రోధ విముక్తులును, సంయతచిత్తులును, ఆత్మజ్ఞులును నగు యతులకు శరీరత్యాగమునకు పూర్వమునను తరువాతనుగూడ మోక్షము లభించుచున్నది; మఱి జన్మము లేదు.[1] ౨౬

---

* విజితాత్మనామ్.

[1] ౧౯ శ్లోకమునుండి ౨౬వ శ్లోకమువఱకు (జీవన్ముక్తి (సద్యోముక్తి) వర్ణింపబడినది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

స్పర్శాన్కృత్వా బహిర్బాహ్యాంశ్చక్షుశ్చైవాంతరే భ్రువోః,
ప్రాణాపానౌ సమౌ కృత్వా నాసాభ్యంతరచారిణౌ. ౨౭

యతేంద్రియమనోబుద్ధిర్మునిర్మోక్షపరాయణః,
విగతేచ్ఛాభయక్రోధో యః సదా ముక్త ఏవ సః. ౨౮

బాహ్యాన్ (బాహ్యములగు) స్పర్శాన్ (విషయసమూహములను) బహిః కృత్వా (మనస్సునుండి వెలువరించి) చక్షుః చ (దృష్టిని) భ్రువోః (కనుబొమ్మల) అంతరే ఏవ (నడుమనే) [స్థాపయిత్వా] (నిలిపి) నాసా-అభ్యంతర-చారిణౌ (నాసికామధ్యమున సంచరించు) ప్రాణ-అపానౌ (ప్రాణవాయువును, అపానవాయువును) సమౌకృత్వా (సమాన మొనర్చి, కుంభకమున ఊర్ధ్వాధోగతి శూన్యములుగ జేసి) యతేంద్రియ-మనో-బుద్ధిః (ఇంద్రియములను, మనస్సును, బుద్ధిని నియమించినవాడై) మోక్షపరాయణః (ముముక్షువై) విగత-ఇచ్ఛా-భయ-క్రోధః (ఇచ్ఛ, భయము, కోపములేనివాడై) యః (ఏ) మునిః (యోగి) [వెలయుచుండునో] సః (అతడు) సదా (సర్వదా) ముక్తః ఏవ (బంధములేనివాడే). ౨౭-౨౮

బాహ్యవిషయములనుండి మనస్సును వెలువరించి, దృష్టిని భ్రూమధ్యమున నిలిపి[1] (అర్ధనిమీలిత మొనర్చి) నాసికామధ్యమున సంచరించు ప్రాణాపానవాయువుల ఊర్ధ్వాధోగతిని కుంభకమున సమాన మొనర్చి, మనస్సును, బుద్ధిని, ఇంద్రియములను నియమించి, ఇచ్ఛాభయక్రోధము లను వీడి, మోక్ష మొక్కటియే ప్రాప్యముగ నెంచు యోగి సర్వదా [జీవద్దశయందే] బంధనిర్ముక్తుడు. ౨౭-౨౮

[1] ఈ రెండు శ్లోకములలో చెప్పబడిన ధ్యానము షష్ఠాధ్యాయమున వివరింపబడినది. గీ: ౬-౧౩ పాదటీక చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

భోక్తారం యజ్ఞతపసాం సర్వలోకమహేశ్వరమ్,
సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వా మాం శాంతి మృచ్ఛతి.

ఇతి శ్రీమహాభారతే భీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతా సూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
సన్న్యాసయోగో నామ* పంచమో ఽధ్యాయః ॥౫॥

మామ్ (నన్ను) యజ్ఞ-తపసామ్ (యజ్ఞములకును, తపస్సులకును) భోక్తారమ్ (భోక్తగను) సర్వలోక-మహేశ్వరమ్ (సర్వలోకములకును సార్వభౌమునిగను) సర్వ-భూతానామ్ (సర్వజీవుల) సుహృదమ్ (మిత్రునిగను) జ్ఞాత్వా (గ్రహించి) [యోగి] శాంతిమ్ (ముక్తిని) ఋచ్ఛతి (పొందుచున్నాడు). ౨౯

నన్ను తపోయజ్ఞములకు భోక్తగను, సర్వలోకమహేశ్వరునిగను, జీవులందఱికిని మిత్రునిగను గ్రహించి, యోగి శాంతిని బొందుచున్నాడు.[౧] ౨౯

వికల్పశంకాపోహేన యే నైవం సాంఖ్యయోగయోః,
సముచ్చయం క్రమే ణోక్తం సర్వజ్ఞం నామి తం గురుమ్.

ఈ రెంటిలో నేది శ్రేష్ఠమను శంకను నివారింప, యోగసాంఖ్యముల నధికారభేదము ననుసరించి క్రమముగ మోక్షసోపానములని నిర్దేశించిన జగద్గురునకు నమస్కృతి.

శ్లోకసంఖ్య-౨౯. మొదటినుండి (౨౦౪ + ౨౯) = ౨౩౩.

---

* ఈ అధ్యాయము ప్రకృతిగర్భము, కర్మసన్న్యాసయోగము అనికూడ పేర్కొనబడుచున్నది.

౧ ఈ శ్లోకమున సమాహితచిత్తుడగు యోగికి జ్ఞేయమగు వస్తువు నిర్దేశింపబడినది. గీః ౯-౨౪ చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

షష్ఠాధ్యాయము

ధ్యానయోగము

చిత్తే శుద్ధే ఽపి న ధ్యానం వినా సన్న్యాసమాత్రతః,
ముక్తిః స్యా దితి షష్ఠే స్మి న్ధ్యానయోగో వితన్యతే.*

శ్రీభగవానువాచ :

అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మ కరోతి యః,
స సన్న్యాసీ చ యోగీ చ న నిరగ్ని ర్న చాక్రియః.

శ్రీభగవాన్ (శ్రీకృష్ణుడు) ఉవాచ (పల్కెను):—కర్మఫలమ్ (కర్మఫలమును) అనాశ్రితః (ఆశింపనివాడై) కార్యం కర్మ (కర్తవ్యమగు కర్మమును, నిత్యకర్మములను) యః (ఎవడు) కరోతి (ఒనర్చునో) సః (అతడు) సన్న్యాసీ (సన్న్యాసి) యోగీ చ (యోగియును) న నిరగ్నిః (అగ్నిహోత్ర త్యాగి కాదు) న చ అక్రియః (తపోదానాదికర్మముల త్యజించువాడును కాదు.) ౧

[కర్మములు దుఃఖరూపము లగుటచే జనులు హఠాత్తుగ వానిని త్యజింపవచ్చును. దీనిని వారింప, సన్న్యాసముకంటె కర్మయోగమే శ్రేష్ఠమని స్తుతించుచు] శ్రీ భగవానుడు పల్కెను: కర్మఫలములను అపేక్షింపకుండ, ఎవడు అవశ్య కర్తవ్యములుగ విధింపబడిన (నిత్య) కర్మములను (ధ్యానయోగాంగముగ) ఆచరించునో, అతడే సన్న్యాసి, అతడే యోగి. అగ్నిసాధ్యములగు (ఇష్ట) కర్మములను, అగ్న్యపేక్షలేని (పూర్త) తపోదానాది కర్మములను త్యజించువాడు సన్న్యాసియును కాదు, యోగియును కాదు.[౧] ౧

---

* చిత్తము శుద్ధిని బొందినను, ధ్యానము లేకున్నచో, సన్న్యాసముచేతనే ముక్తి లభింపదు కాన, ధ్యానయోగము వివరింపబడుచున్నది.

౧ వైదికకర్మ ఇష్టాపూర్తదత్తమని త్రివిధము; ఇష్టమన యజ్ఞయాగాదులు; పూర్తమన తటాక నిర్మాణాదులు; దత్తమన దానము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యం సన్న్యాస మితి ప్రాహు ర్యోగం తం విద్ధి పాండవ.
న హ్యసన్న్యస్త సంకల్పో యోగీ భవతి కశ్చన. ౨
ఆరురుక్షో ర్మునే ర్యోగం కర్మ కారణ ముచ్యతే,
యోగారూఢస్య త స్యైవ శమః కారణ ముచ్యతే. ౩

పాండవ (అర్జునా,) [పెద్దలు] యమ్ (ఏద్దానిని) సన్న్యాసమ్ ఇతి (సన్న్యాసమని) ప్రాహుః (చెప్పిరో) తమ్ (దానిని) యోగమ్ (యోగమని) విద్ధి (గ్రహింపుము) హి (ఏమన) అసన్న్యస్త-సంకల్పః (సంకల్ప-త్యాగికానియెడల) కశ్చన (ఎవ్వడును) యోగీ (యోగి) న భవతి (కాజాలడు). ౨

యోగమ్ (ధ్యానయోగమున) ఆరురుక్షోః (అధిరోహింపదలచువాడగు) మునేః (మునికి) కర్మ (నిష్కామకర్మానుష్ఠానము) కారణమ్ (సాధనమని) ఉచ్యతే (చెప్పబడుచున్నది) యోగ-ఆరూఢస్య (జ్ఞానము నధిష్ఠించిన) తస్య (ఆ ధ్యాననిష్ఠునకు) శమః ఏవ (సర్వకర్మనివృత్తియే) కారణమ్ (సాధనమని) ఉచ్యతే (చెప్పబడుచున్నది). ౩

పాండవా, పెద్దలు సన్న్యాసమని చెప్పినదానినే నిష్కామ - కర్మానుష్ఠాన - యోగముగ గ్రహింపుము. ఏలయన, ఫలసంకల్ప త్యాగి కానివాడు [కర్మనిష్ఠయందు గాని లేక జ్ఞాననిష్ఠయందుగాని] యోగి కాజాలడు. [ఫల సంకల్ప-త్యాగ మీ రెంటికిని సామాన్యమగుటచేత అతడే సన్న్యాసియును, సంకల్పత్యాగముచేత చిత్తవిక్షేపము లేకుండుటవలన అతడే యోగియును అగుచున్నాడు.] ౨

[అగుచో, యావజ్జీవము కర్మ మొనర్పవలయునా? అని ఆశంకించి కర్మమునకు మితి చెప్పబడుచున్నది—] ధ్యానయోగమును బొందగోరు మునికి కర్మము (చిత్తశుద్ధి కరమగుటచేత) ధ్యానయోగ కారణముగ చెప్పబడుచున్నది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యదా హి నేంద్రియార్థేషు న కర్మ స్వనుషజ్జ్యతే,*
సర్వసంకల్పసన్న్యాసీ యోగారూఢ స్తదోచ్యతే, ౪
ఉద్ధరే దాత్మ నాత్మానం నాత్మాన మవసాదయేత్,
ఆత్మైవ హ్యాత్మనో బంధు రాత్మైవ రిపు రాత్మనః.౫

యదా (ఎప్పుడు) సర్వ-సంకల్ప-సన్న్యాసీ (సర్వసంకల్పత్యాగి యగువాడు) ఇంద్రియ-అర్థేషు (ఇంద్రియభోగ్యవిషయముల) న అనుషజ్జ్యతే (ఆసక్తుడుకాడో) కర్మసు చ (మఱియు, నిత్యనైమిత్తిక కర్మలలోగూడ) న (ఆసక్తుడుకాకుండునో) తదా హి (అప్పుడుకదా) యోగ-ఆరూఢః (యోగారూఢుడని) ఉచ్యతే (చెప్పబడును). ౪

ఆత్మనా (వివేకయుక్తమగు మనస్సుచేత) ఆత్మానమ్ (జీవాత్మను) [సంసారసాగరమునుండి] ఉద్ధరేత్ (ఉద్ధరించుకొనునది) ఆత్మానమ్ (మనస్సును) న అవసాదయేత్ (అధోగతిని బొందింపవలదు) హి (ఏమన) ఆత్మా ఏవ (మనస్సే) ఆత్మనః (జీవునకు) బంధుః (ముక్తికి సాహాయ్య

యోగారూఢుడైన ఆ ధ్యాననిష్ఠునకు కర్మత్యాగమే జ్ఞాన పరిపాక కారణముగ చెప్పబడుచున్నది.[౧] ౩

[యోగారూఢుని లక్షణము :] ఇంద్రియవిషయముల పట్లను తత్సాధనములగు కర్మములయెడను ఆసక్తిని వహింపనిచో, సర్వసంకల్పత్యాగి యగువాడు, యోగారూఢుడని చెప్పబడుచున్నాడు. ౪

మనుష్యుడు వివేకముతోగూడిన మనస్సుచేత తన్ను

* అనుషజ్జతే.

౧(అ) శాంతో దాంత ఉపరత స్తితిక్షుః.—బృహ. ఉ. ౪-౪-౨౩.

(ఆ) నైతాదృశం బ్రాహ్మణస్యాస్తి విత్తం యథైకతా సమతా సత్యతా చ శీలం స్థితి ర్దండనిధాన మార్జవం తత స్తతశ్చోపరమః క్రియాభ్యః.
—శాంతి. ౧౭౫-౩౭.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బంధు రాత్మాత్మన స్తస్య యేనాత్మై వాత్మనా జితః,
అనాత్మన స్తు శత్రుత్వే వర్తేతాత్మైవ శత్రువత్. ౬

మొనర్చునది, బంధువు) ఆత్మా ఏవ (మనస్సే) ఆత్మనః (జీవాత్మకు) రిపుః (శత్రువు). ౫

యేన (ఏ) ఆత్మనా ఏవ (వివేకముతోఁ గూడిన మనస్సుచేతనే) ఆత్మా (దేహేంద్రియాది) జితః (జయింపబడినదో) ఆత్మా (ఆ మనస్సు) తస్య (ఆ) ఆత్మనః (జీవాత్మకు) బంధుః (మిత్రము) తు (కాని) అనాత్మనః (అజితాత్మునకు) ఆత్మా ఏవ (అవశీకృతమగు మనస్సే) శత్రువత్ (శత్రువువలె) శత్రుత్వే (అపకృతియందు) వర్తేత (ప్రవర్తించును). ౬

సంసారమునుండి ఉద్ధరించుకొనవలయును (యోగారూఢుడు కావలయును); ఎన్నడును విషయాసక్తిని బొందవలదు. ఏలయన, శుద్ధమగు మనస్సే మనుష్యునకు యథార్థమగు హితమును గూర్చు మిత్రము. (ముక్తికి కారణము);[1] విషయాసక్తమగు మనస్సే మనుష్యునకు పరమశత్రువు. (బంధకారణము). —(మధుసూదన సరస్వతి). ౫

వివేకయుక్తమగు ఏ మనస్సుచేత దేహేంద్రియాదులు వశీకృతములగుచున్నవో ఆ మనస్సే ఆత్మకు బంధువు, ఏమన స్స్వేచ్ఛాప్రవృత్తిరహితమై ఆ మనస్సే[2] ముక్తికి సహాయమగును. కాని, అజితాత్ముని వివేకశూన్యమగు

---

[1] ఇతరులగు మిత్రులు స్నేహప్రీత్యాదిబంధనములగూర్చి ముక్తికి సాయమొనర్చుటకుబదులుగ ప్రతికూలురగుదురు. (భా: ౧౧-౮-౨౦ చూ.)

[2] యచ్చిత్తస్తన్మయో మర్త్యః.—పంచదశి. ౧౧-౧౩౩.
శ్లో. మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః,
బంధాయ విషయాసక్తం ముక్త్యై నిర్విషయం స్మృతమ్.—మై.ఉ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

జితాత్మనః ప్రశాంతస్య పరమాత్మా సమాహితః,
శీతోష్ణసుఖదుఃఖేషు తథా మానావమానయోః. ౭

జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా కూటస్థో విజితేంద్రియః,
యుక్త ఇ త్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మకాంచనః. ౮

జితాత్మనః (జితేంద్రియుడును) ప్రశాంతస్య (ఉపశాంతుడును అయినవానికి) శీత-ఉష్ణ-సుఖ-దుఃఖేషు (శీతోష్ణసుఖదుఃఖములలోను) తథా (మఱియు) మాన-అవమానయోః (సమ్మాన తిరస్కారముల నందునప్పుడును) పరమాత్మా (పరమాత్మ) సమాహితః (సాక్షాత్తుగ ఆత్మభావమున నుండును). ౭

జ్ఞాన-విజ్ఞాన-తృప్తాత్మా (శాస్త్రజ్ఞానముచేతను, ఉపలబ్ధిచేతను చిత్తతృప్తినందినవాడును) కూటస్థః (నిర్వికారుడును) విజిత-ఇంద్రియః (జితేంద్రియుడును) సమ-లోష్ట-అశ్మ-కాంచనః (మట్టిగడ్డను, రాతిని, బంగారమును సమముగ జూచువాడునునగు) యోగీ (యోగి) యుక్తః ఇతి (యోగారూఢుడని) ఉచ్యతే (చెప్పబడును). ౮

మనస్సు స్వేచ్ఛాప్రవృత్తిచేత శత్రువువలె అపకృతినొనర్ప ప్రవృత్తమగును. —(మధుసూదన సరస్వతి). ౬

జితేంద్రియుడును, ప్రశాంతుడునునగు సన్న్యాసి శీతోష్ణములను, సుఖదుఃఖములను, సమ్మానతిరస్కారములను బొందునప్పుడుగూడ పరమాత్మయందే సమాహితుడై యుండును, ద్వంద్వములచేత చలింపడు. ౭

శాస్త్రజ్ఞానమును అనుభూతినిబడసి పరితృప్తినందిన వాడును, నిర్వికారుడును, జితేంద్రియుడును, మృచ్ఛిలా సువర్ణముల సమబుద్ధి కలవాడును, (హేయోపాదేయబుద్ధి రహితుడు) అగు యోగి, యోగారూఢుడనబడును. ౮

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సుహృ న్మి త్రా ర్యుదాసీన మధ్యస్థ ద్వేష్య బంధుషు,
సాధు ష్వపి చ పాపేషు సమబుద్ధి ర్విశిష్యతే.* ౯
యోగీ యుంజీత సతత మాత్మానం రహసి స్థితః,
ఏకాకీ యతచిత్తాత్మా నిరాశీ రపరిగ్రహః. ౧౦

సుహృత్ - మిత్ర - అరి - ఉదాసీన - మధ్యస్థ - ద్వేష్య - బంధుషు (సుహృదుడు, మిత్రుడు, శత్రువు, ఉదాసీనుడు, మధ్యస్థుడు, విరోధి, బంధువు—వీరియందును) సాధుషు (సాధులందును; శాస్త్రము ననుసరించు వారియందును) పాపేషు అపి చ (దురాచారులయందునుగూడ) సమబుద్ధిః (సమబుద్ధి, రాగద్వేషశూన్యుడగువాడు) విశిష్యతే (శ్రేష్ఠుడు, యోగారూఢుడగుచున్నాడు). ౯

యోగీ (యోగి) సతతమ్ (సదా) రహసి (నిర్జనస్థానమున) స్థితః (ఉండి) ఏకాకీ (సంగశూన్యుడై) యత-చిత్త-ఆత్మా (దేహమును, మనస్సును సంయతమొనర్చుకొని) నిరాశీః (నిశ్చింతుడు, ఆకాంక్షా హీనుడును) అపరిగ్రహః (పరిగ్రహశూన్యుడునునై) ఆత్మానమ్ (అంతఃకరణమును) యుంజీత (సమాహితమొనర్చునది). ౧౦

సుహృదుడు, మిత్రుడు, శత్రువు, ఉదాసీనుడు, మధ్యస్థుడు, విరోధి, బంధువు, సదాచారి, దురాచారి—వీరందఱియందును సమబుద్ధి (బ్రహ్మబుద్ధి) కలవాడే, (రాగద్వేషాదిశూన్యుడే) యోగారూఢుడనంబడును.[౧] ౯

[యోగారూఢుని లక్షణము చెప్పబడినది—ఈ శ్లోకా

---

* విముచ్యతే.

[౧] సుహృదుడు—స్వభావమువలననే హితమును గోరువాడు. మిత్రుడు—స్నేహవశమున ఉపకారమొనర్చువాడు. అరి—ఘాతుకుడు. ఉదాసీనుడు—ఇరువురు పోరాడుచుండ ఉపేక్షను వహించువాడు. మధ్యస్థుడు—పోరాడు ఇరువురి మంచిని గోరువాడు. ద్వేష్యుడు—ద్వేషింపదగినవాడు. బంధువు—చుట్టము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిర మాసన మాత్మనః,
నాత్యుచ్ఛ్రితం నాతినీచం* చేలాజినకుశోత్తరమ్. ౧౧
తత్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేంద్రియక్రియః,
ఉపవిశ్యాసనే యుంజ్యా ద్యోగ మాత్మవిశుద్ధయే. ౧౨

శుచౌ (శుద్ధమగు) దేశే (స్థానమున) స్థిరమ్ (నిశ్చలమగునదియును) న - అతి - ఉచ్ఛ్రితమ్ (మిక్కిలి ఎత్తుకానిదియును) న - అతి - నీచమ్ (మిక్కిలిగ క్రిందుకానిదియును) చేల-అజిన-కుశ-ఉత్తరమ్ (వస్త్ర, చర్మ, దర్భలు కప్పడముగాగలదియునగు) ఆసనమ్ (ఆసనమును) ఆత్మనః (తనకొఱకు) ప్రతిష్ఠాప్య (స్థాపించి); తత్ర ఆసనే (ఆ ఆసనమున) ఉపవిశ్య (కూర్చుండి) యత-చిత్త-ఇంద్రియ-క్రియః (అంతరింద్రియ, బహిరింద్రియ కార్యములను నిరోధించినవాడు) మనః (మనస్సును) ఏకాగ్రమ్ కృత్వా (ఏకాగ్రమొనర్చి) ఆత్మవిశుద్ధయే (చిత్తశుద్ధికొఱకు) యోగమ్ (యోగమును) యుంజ్యాత్ (అభ్యసించునది). ౧౧-౧౨

దిగ 'ఆ యోగి శ్రేష్ఠుడని నా యభిప్రాయము' (గీ : ౬-౩౨) అను శ్లోకమువఱకు సాంగమగు యోగము నిర్వచింపబడు చున్నది.] నిర్జనస్థానమున యోగి ఏకాకిగనుండి, ఆకాంక్షా శూన్యుడును, పరిగ్రహరహితుడునునై, దేహమును మనస్సును సంయతమొనర్చి అంతఃకరణమును సమాహితమొనర్పవలయును. (శ్వే. ఉ. ౨-౮ చూ :)[1] ౧౦

పవిత్రస్థానమున అత్యంతము నిమ్నోన్నతములు గాకుండునట్లు కుశాజినచేలావృతమగు స్థిరాసనమున ఆసీనుడై బాహ్యేంద్రియకార్యములను, అంతరింద్రియకార్యములను నిరోధించి, ఏకాగ్రమనస్కుడై చిత్తశుద్ధికొఱకు యోగము నభ్యసింపవలయును. ౧౧-౧౨

---

* చైలాజిన.　[1] స్మరంతి చ.—వే. సూ. ౪-౧-౧౦ చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సమం కాయశిరోగ్రీవం ధారయ న్నచలం స్థిరః,
సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం దిశ శ్చానవలోకయన్. ౧౩
ప్రశాంతాత్మా విగతభీ ర్బ్రహ్మచారివ్రతే స్థితః,
మనః సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః. ౧౪

కాయ-శిర-గ్రీవమ్ (శరీరమును, తలను, కంఠమును) సమమ్ (సమానముగను) అచలమ్ (నిశ్చలముగను) ధారయన్ (నిలిపినవాడై) స్థిరః (కదలికలేనివాడై) స్వమ్ (తన) నాసికాగ్రమ్ (ముక్కుకొనను) సంప్రేక్ష్య (చూచుచుండి) దిశః చ (దిక్కులను) అనవలోకయన్ (చూడనివాడగుచు) ప్రశాంతాత్మా (ప్రశాంతచిత్తుడును) విగతభీః (నిర్భయుడును) బ్రహ్మచారివ్రతే స్థితః (బ్రహ్మచర్యవ్రతమునఉండి) మనః (మనస్సును) సంయమ్య (నియమించి) మచ్చిత్త (నాయందు చిత్తమునునిల్పి) మత్పరః (నన్నొక్కనినే భావించుచు) యుక్తః (సమాహితుడై) ఆసీత (ఉండునది). ౧౩-౧౪

మేరుదండమును, కంఠమును, శిరస్సును సమానముగను స్థిరముగను నిలిపి, కదలక, దిక్కులు చూడక, నాసికాగ్రమున[1] దృష్టిని నిబద్ధమొనర్చి, ప్రశాంతచిత్తుడును, భయరహితుడును, బ్రహ్మచర్యవ్రతి[2]యునై, మనస్సును నియమించి, నాయందు చిత్తమును నిల్పి, నన్నొక్కనినే భావించుచు సమాహితుడై యుండవలయును. ౧౩-౧౪

---

[1] ఇచ్చట విధింపబడునది నాసికాగ్రదర్శనము కాదు, దృష్టిని నిరుద్ధమొనర్చుటయే చెప్పబడినది, నాసికాగ్రమున మనస్సును స్థిరమొనర్చుట ఉద్దేశ్యము కాదు. ఆత్మయందే మనస్సును నిల్పనగును. (గీ. ౬-౨౫ చూ.) నాసికాగ్రమన ముక్కుకొన కాక భ్రూమధ్యమనికూడ అర్థము చెప్పబడుచున్నది. (కుమార: ౩-౪౭ చూ.)

[2] గురుశుశ్రూష, భిక్షాన్నగ్రహణము, మైథునవర్జనము, శాస్త్రపఠనము అను నియమములతో కూడినది బ్రహ్మచర్యవ్రతము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యుంజ న్నేవం స దాత్మానం యోగీ నియతమానసః,
శాంతిం నిర్వాణపరమాం మత్సంస్థా మధిగచ్ఛతి. ౧౫
నాత్యశ్నతస్తు యోగోఽస్తి నచైకాంతమనశ్నతః,
న చాతిస్వప్న శీలస్య జాగ్రతో నైవ చార్జున. ౧౬

యోగీ (యోగి) ఏవమ్ (ఇట్లు) సదా (నిరంతరము) నియతమానసః (సంయతచిత్తుడై) ఆత్మానమ్ (మనస్సును) యుంజన్ (సమాధానమొనర్చుచు) మత్ సంస్థామ్ (నా యధీనమగు) నిర్వాణ-పరమామ్ శాంతిమ్ (నిర్వాణరూపమగు పరమశాంతిని) అధిగచ్ఛతి (పొందును). ౧౫

అర్జున (అర్జునా,) అత్యశ్నతః తు (ఎక్కువగ భుజించువానికి) యోగః (ధ్యానము) న అస్తి (లేదు) చ (మఱియు) ఏకాంతమ్ (ఏమియును) అనశ్నతః (భుజింపనివానికిగూడ) న (లేదు) అతి-స్వప్న-

యోగి యిట్లు నిరంతరము సమాహితుడై మనస్సును సమాధానమొనర్చి నా యధీనమగు నిర్వాణరూపమగు శాంతిని బొందుచున్నాడు. ౧౫

[ధ్యానాభ్యాసనిష్ఠుని ఆహారాదినియమములు చెప్పబడుచున్నవి :] అర్జునా, మిక్కుటముగ భుజించువానికి ధ్యానము [సమాధి] కుదురదు. అట్లే, ఏమియు తినని వానికిగూడ ఇది లభింపదు. ఎక్కువగ నిద్రించువానికిని, అమితముగ మేల్కొనియుండువానికినిగూడ ధ్యానము కుదురదు.[1] ౧౬

---

[1] యోగియగువాడు ఉదరమును అర్ధభాగము అన్నవ్యంజనములతో నింపి, మిగిలిన అర్ధభాగములో సగమును నీటితో నింపి, మిగిలిన దానిని వాయుసంచరణార్థము వదలిపెట్టవలయును. యథా—అర్ధం సవ్యంజనాన్నస్య తృతీయముదకస్య తు, వాయోః సంచరణార్థం తు చతుర్థమవశేషయేత్. —శివసంహిత.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు,
యుక్తస్వప్నావబోధస్య యోగో భవతి దుఃఖహా. ౧౭
యదా వినియతం చిత్త మాత్మన్యే వావతిష్ఠతే,
నిస్పృహః సర్వకామేభ్యో యుక్త ఇత్యుచ్యతే తదా. ౧౮

శీలస్య చ (ఎక్కువ నిద్రించువానికిగూడ) న (లేదు) జాగ్రతః ఏవ చ (ఎక్కువగ మేల్కొనియుండువానికిగూడ) న (లేదు). ౧౬

యుక్త-ఆహార-విహారస్య (పరిమితమగు ఆహారవిహారములు గల వాడును) కర్మసు (జపతపములగు కర్మములందు) యుక్త-చేష్టస్య (నియమితమగు ప్రయత్నము నొనర్చువాడును) యుక్త-స్వప్న-అవబోధస్య (పరిమితములగు నిద్రాజాగరణములు కలవాడునునగు పురుషునికి) దుఃఖహా (సంసారదుఃఖనాశకమగు) యోగః (ధ్యానము) భవతి (అగును). ౧౭

యదా (ఎప్పుడు) వినియతమ్ (సంయతమగు) చిత్తమ్ (మనస్సు) ఆత్మన్యేవ (ఆత్మయందే) అవతిష్ఠతే (వెలసియుండునో) తదా (అప్పుడు) సర్వకామేభ్యః (సమస్తకామములనుండి, ఇహాముత్రవిషయములనుండి) నిఃస్పృహః (నివృత్తుడైనవ్యక్తి) యుక్తః (సమాహితుడు, యోగి) ఇతి (అని) ఉచ్యతే (చెప్పబడును). ౧౮

పరిమితములగు ఆహారవిహారములుగలిగి, జపతపములగు కర్మములందు పరిమితమగు ప్రయత్నము గలిగి, నియమితములగు (నిర్దిష్టములగు కాలపరిణామములు గలిగిన) నిద్రాజాగరణములు గలిగియుండువానికి సంసారదుఃఖమును బోగొట్టు ధ్యానము కుదురును. ౧౭

ఐహికాముష్మిక విషయతృష్ణనుండి విడివడి, నిస్పృహుడైన యోగిచిత్తము విశేషముగ నిరోధింపబడి ఆత్మయందే వెలయునప్పుడు, అతడు యోగసిద్ధుడని చెప్పబడును. ౧౮

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యథా దీపో నివాతస్థో నేంగతే సోపమా స్మృతా,
యోగినో యతచిత్తస్య యుంజతో యోగ మాత్మనః. ౧౯
యత్రోపరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా,
యత్రచైవాత్మనాత్మానం పశ్యన్నాత్మని తుష్యతి. ౨౦

దీపః (దీపము) నివాతస్థః (గాలిలేనిచోట) యథా (ఎట్లు) నేంగతే (కంపింపకుండునో) ఆత్మనః (ఆత్మయందు) యోగం (యోగమును) యుంజతః (అభ్యసించు) యోగినః (యోగి) యతచిత్తస్య (సంయతచిత్తమునకు) సా (ఆ) ఉపమా (దృష్టాంతము) స్మృతా (స్మృతియందు చెప్పబడినది). ౧౯

యత్ర (ఎప్పుడు) యోగసేవయా (యోగాభ్యాసముచేత) నిరుద్ధమ్ (ప్రత్యాహృతమొనర్పబడిన) చిత్తమ్ (మనస్సు) ఉపరమతే (ఉపరతినందుచున్నదో) యత్ర చ (మఱియు నెప్పుడు) ఆత్మనా (శుద్ధమగు మనస్సుచేత) ఆత్మానమ్ (ఆత్మను) పశ్యన్ (చూచుచు) ఆత్మని ఏవ (ఆత్మయందే) తుష్యతి (ఆనందించుచున్నదో), ౨౦

ఆత్మయోగము నభ్యసించువాని అచంచల చిత్తమునకు గాలిలేని చోటనుండు దీపశిఖ ఉపమానముగ చెప్పబడినది. (అనగా యోగిచిత్తము నిర్వాతస్థానమున నుండు దీప శిఖవలె నిశ్చలముగ నుండునని భావము.) ౧౯

['శాస్త్రము సన్న్యాసమని చెప్పుదానినే నిష్కామ-కర్మ-యోగానుష్ఠానముగ గ్రహింపుము' (గీ: ౬-౨) అను శ్లోకమున యోగశబ్దమున కర్థము కర్మమని చెప్పబడినది; మరల, 'మిక్కుటముగ భుజించువానికి ధ్యానము (సమాధి) కుదురదు' (గీ: ౬-౧౬) అను శ్లోకమున యోగశబ్దమున కర్థము సమాధి యని చెప్పబడినది. ఈ రెంటిలో ముఖ్యార్థమేది? - చెప్పబడుచున్నది.] ఏ స్థితియందు యోగా

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సుఖ మాత్యంతికం య త్తద్బుద్ధిగ్రాహ్య మతీంద్రియమ్,
వేత్తి యత్ర న చై వాయం స్థిత శ్చలతి తత్త్వతః. ౨౧
యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః,
యస్మి న్థ్సితో న దుఃఖేన గురు ణాపి విచాల్యతే. ౨౨

అయమ్ (ఈ యోగి) యత్ (ఏ) బుద్ధి-గ్రాహ్యమ్ (ఇంద్రియ నిరపేక్షమగు బుద్ధిచేత గ్రహింపదగినదియు) అతీంద్రియమ్ (ఇంద్రియ గోచరముకానిది, విషయజనితము కానిదియు) ఆత్యంతికమ్ (అనంతమునగు) తత్ (ఆ) సుఖమ్ (ఆనందమును) వేత్తి (తెలిసికొనునో) యత్ర చ (మఱియు నెచ్చట) స్థితః ఏవ (తత్త్వమున వెలయుచు) తత్త్వతః (ఆత్మస్వరూపమునుండి) న చలతి (చలింపకుండునో), ౨౧
యం చ (మఱియు నెద్దానిని) లబ్ధ్వా (పొందిన) అపరమ్ (మఱియొక) లాభమ్ (లాభమును) తతః (అద్దానికంటె) అధికమ్ (ఎక్కుడుగ) న మన్యతే (ఎంచడో) యస్మిన్ (ఏ ఆత్మయందు) స్థితః (ఉండిన) గురుణా (దుస్సహమగు) దుఃఖేన అపి (దుఃఖముచేతగూడ) న విచాల్యతే (కదల్పబడకుండునో), ౨౨

భ్యాసముచేత నిరోధింపబడిన చిత్తము ఉపరతినందుచున్నదో, మఱియు నే స్థితియందు యోగి శుద్ధచిత్తముచేత ఆత్మచైతన్యమును దర్శించుచు పరితుష్టినందుచుండునో,— ౨౦
ఏ స్థితియందు యోగి ఇంద్రియనిరపేక్షమును, బుద్ధిగ్రాహ్యమును, అతీంద్రియమును నగు అనంతసుఖము ననుభవించునో, మఱియు ఏ స్థితియందుండిన యోగి ఆత్మతత్త్వమునుండి అణుమాత్రమైన చలింపకుండునో,— ౨౧
ఏ స్థితిని బొందిన యోగి. తదితరములగు లాభములను ఎక్కుడుగ తలపడో, ఎద్దానియం దుండిన (శస్త్రనిపాతము శీతోష్ణములు మొదలుగగల) మహాదుఃఖముల చేతగూడ చలింపకుండునో ౨౨

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తం విద్యా దుఃఖసంయోగ-వియోగం యోగసంజ్ఞితమ్,
స నిశ్చయేన యోక్తవ్యో యోగో ఽనిర్విణ్ణచేతసా. ౨౩
సంకల్పప్రభవా న్కామాం స్త్యక్త్వా సర్వా నశేషతః,
మనసై వేంద్రియగ్రామం వినియమ్య సమంతతః, ౨౪

తమ్ (ఆ) దుఃఖ-సంయోగ-వియోగమ్ (దుఃఖసంబంధమును బోగొట్టుసిథితిని) యోగసంజ్ఞితమ్ (యోగమనబడుదానిని) విద్యాత్ (తెలిసికొనవలెను) అనిర్విణ్ణచేతసా (విసుగులేని చిత్తముతో) సః (ఆ) యోగః (యోగము) నిశ్చయేన (పట్టుదలతో) యోక్తవ్యః (అభ్యసింపనగును). ౨౩

సంకల్ప-ప్రభవాన్ (సంకల్పమువలన కలుగు) సర్వాన్ (సమస్తములగు) కామాన్ (కామములను) అశేషతః (సంపూర్ణముగ) త్యక్త్వా (త్యజించి) మనసా (మనస్సుచేత) ఇంద్రియగ్రామమ్ (ఇంద్రియసమూహమును) సమంతతః (అన్నివైపులనుండి) వినియమ్య (నివృత్తిమొనర్చి), ౨౪

దుఃఖమునకు ఆత్యంతిక నివృత్తికల్గుటయను ఆ స్థితిని యోగమని గ్రహింపుము. విసుగులేని చిత్తముతో పట్టుదల బూని ఈ యోగము నభ్యసింపదగును. ౨౩

సంకల్పము[1] వలన కలుగు కామముల నన్నిటిని సంపూర్ణముగ త్యజించి, మనస్సుచేత ఇంద్రియసమూహమును సమస్తవిషయములనుండి మరలించి— ౨౪

---

౧ శోభనాధ్యాస అనగా వస్తువుల మనోరమత్వజ్ఞానముచేత కలుగు సంకల్పము. దీనినుండి, 'ఇది నాదగునుగాక' అను కోరిక పుట్టును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శనైః శనై రుపరమే ద్బుద్ధ్యా ధృతిగృహీతయా,
ఆత్మసంస్థం మనః కృత్వా న కించి దపి చింతయేత్. ౨౫
యతో యతో నిశ్చరతి మన శ్చంచల మస్థిరమ్,
తత స్తతో నియ మ్యైత దాత్మ న్యేవ వశం నయేత్. ౨౬

ధృతి-గృహీతయా (ధైర్యపుపట్టులోనున్న) బుద్ధ్యా (బుద్ధిచేత) శనైః శనైః (మెల్ల మెల్లగా) ఉపరమేత్ (ఉపరతినందునది) మనః (మనస్సును) ఆత్మసంస్థమ్ (ఆత్మయందుండుదానిగ) కృత్వా (ఒనర్చి) కించిత్ అపి (ఏమియును) న చింతయేత్ (చింతింపకుండునది). ౨౫

చంచలమ్ (చంచలమును) అస్థిరమ్ (అస్థిరమును అగు) మనః (మనస్సు) యతః యతః (ఏయే విషయములవైపు) నిశ్చరతి (పరుగిడునో) తతః తతః (ఆయా విషయములనుండి) నియమ్య (నివర్తిల్లజేసి, మరల్చి) ఏతత్ (ఈ మనస్సును) ఆత్మని ఏవ (ఆత్మయందే) వశమ్ (అధీనమును) నయేత్ (పొందించునది). ౨౬

[పూర్వజన్మసంస్కారముచేత మనస్సు చలించిన] ధైర్యముతో గూడిన బుద్ధితో మనస్సును మెల్లమెల్లగ ఉపరత మొనర్చునది; మఱియు, ఆత్మయందు మనస్సును నిల్పి, మఱి ఇతరమేమియును చింతింపకుండవలెను. (అనగా, 'ఆత్మయే అంతయును, ఆత్మకంటె మఱి ఏమియును లేదు' అని తత్త్వనిష్ఠుడ వగునది. ఇదియే యోగమును గుఱించిన పరమవిధి.) ౨౫

చంచలమును అస్థిరమును అగు మనస్సు ఏయే విషయముల దెసకు పరుగిడుచుండునో ఆయా విషయములనుండి మరల్చి, ఆత్మయందే స్థిర మొనర్చునది. (కఠ. ఉ. ౨-౩-౧౦. ౧౧.) ౨౬

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ప్రశాంతమనసం హ్యేనం యోగినం సుఖ ముత్తమమ్,
ఉపైతి శాంతరజసం బ్రహ్మభూత మకల్మషమ్.　　౨౭

యుంజ న్నేవం స దాత్మానం యోగీ విగతకల్మషః,
సుఖేన బ్రహ్మసంస్పర్శ మత్యంతం సుఖ మశ్నుతే. ౨౮

ప్రశాంత-మనసమ్ (ప్రశాంతచిత్తుడును) శాంతరజసమ్ (రజోగుణ కార్యములగు విక్షేపాదులు లేనివాడును) అకల్మషమ్ (నిష్పాపుడును) బ్రహ్మభూతమ్ (బ్రహ్మభావమును బొందినవాడును అగు) ఏనమ్ (ఈ) యోగినం (యోగిని) ఉత్తమమ్ (పరమమగు) సుఖమ్ (శాంతి) ఉపైతి హి (తానే పొందునుకదా).　　౨౭

ఏవమ్ (ఇట్లు) ఆత్మానమ్ (మనస్సును) సదా (సర్వదా) యుంజన్ (యోగస్థమొనర్చి) విగత-కల్మషః (నిష్పాపుడగు) యోగీ (యోగి) సుఖేన (అనాయాసముగ) బ్రహ్మ-సంస్పర్శమ్ (బ్రహ్మమును సాక్షాత్కరించుకొనుచు) అత్యంతమ్ (నిరతిశయమగు) సుఖమ్ (సుఖమును) అశ్నుతే (పొందును).　　౨౮

[ఇట్లు ప్రత్యాహారాదులచేత మనస్సును మరల మరల వశమొనర్చుకొను యోగికి రజోగుణము క్షయమైన వెంటనే సమాధిసుఖము లభించునని చెప్పుచున్నాడు—]
ప్రశాంతచిత్తుడును, మోహాదిశూన్యుడును, నిష్పాపుడును, బ్రహ్మభావాపన్నుడును నగు యోగియే పరమసుఖము నందును.　　౨౭

ఈరీతిగ మనస్సును సర్వదా యోగయుక్త మొనర్చి నిష్పాపుడైన యోగియే అనాయాసముగ బ్రహ్మానుభూతిచేత కలుగు ఆత్యంతికశాంతిని (మోక్షమును) బొందుచున్నాడు.　　౨౮

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సర్వభూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని,
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః. ౨౯
యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి,
త స్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి. ౩౦

సర్వత్ర (సర్వభూతములలో) సమదర్శనః (బ్రహ్మమును జూచువాడును) యోగయుక్తాత్మా (సమాహితచిత్తుడునునగు పురుషుడు) ఆత్మానమ్ (ఆత్మను) సర్వభూతస్థమ్ (ఆ బ్రహ్మస్తంబపర్యంతము అన్నిట వెలయుదానిగను) సర్వభూతాని (బ్రహ్మాది స్థావరాంతములగు భూతములనన్నిటిని) ఆత్మని చ (ఆత్మయందును) ఈక్షతే (దర్శించును). ౨౯

యః (ఎవడు) సర్వత్ర (సర్వభూతములలో) మామ్ (నన్ను) పశ్యతి (చూచునో) మయి చ (మఱియు, నాయందు) సర్వమ్ (జగత్తునంతటిని, భూతముల నన్నిటిని) పశ్యతి (చూచునో) అహమ్ (నేను) తస్య (వానికి) న ప్రణశ్యామి (అదృశ్యుడను గాను) స చ (మఱియు, అతడు) మే (నాకు) న ప్రణశ్యతి (పరోక్షుడుకాడు). ౩౦

[బ్రహ్మసాక్షాత్కారస్థితి వర్ణింపబడుచున్నది:] సమాహితచిత్తుడగు పురుషుడు సర్వభూతములలో బ్రహ్మమును దర్శించుచు, తన ఆత్మను బ్రహ్మాదిస్థావరాంతముగ గల సర్వభూతములలోను, సర్వభూతములను తన ఆత్మయందును దర్శించుచుండును.[1] ౨౯

సర్వభూతములలో నన్ను దర్శించువాడును, నాయందు సర్వభూతములను జూచువాడును నగు పురుషునకు నే నదృశ్యుడను కాను; అతడు నాకదృశ్యుడు కాడు. [ప్రత్యక్షుడనై కృపాదృష్టిచేత నతనిని అనుగ్రహింతును.][2] ౩౦

---

[1] గీ: ౭-౧౯; ఈశ. ఉ. ౬ చూ. [2] గీ: ౭-౧౭, ౧౮ చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సర్వభూతస్థితం యో మాం భజ త్యేకత్వమాస్థితః,
సర్వథా వర్తమానో ऽపి స యోగీ మయి వర్తతే. ౩౧
ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యో ऽర్జున,
సుఖం వా యది వా దుఃఖం స యోగీ పరమో మతః.

యః (ఎవడు) సర్వభూతస్థితమ్ (సర్వభూతముల వెలయు) మామ్ (నన్ను) ఏకత్వమ్ (బ్రహ్మైకత్వభావమున) ఆస్థితః (ప్రతిష్ఠితుడై) భజతి (భజించునో) సః (ఆ) యోగీ (జ్ఞాని) సర్వథా (సర్వవిధావస్థలయందు) వర్తమానః అపి (ప్రవర్తిల్లుచున్నను) మయి (నాయందే) వర్తతే (వెలయుచుండును). ౩౧

అర్జున (పార్థా,) యః (ఎవడు) సర్వత్ర (భూతములన్నిటిలో) ఆత్మౌపమ్యేన (తనతోడ బోల్చుకొనుచు) యది వా సుఖమ్ (సుఖముగాని) దుఃఖం వా (దుఃఖమునుగాని) సమమ్ (సమభావమున) పశ్యతి (చూచునో) సః (ఆ) యోగీ (సమదర్శి, ఆత్మజ్ఞాని) పరమః (శ్రేష్ఠుడని) మతః (తలంపబడువాడు అగును). ౩౨

[ఇట్టియోగి వేదము ఆదేశించు విధినిషేధములకు దాసుడు కాడు.] బ్రహ్మాత్మైక్యభావమున ప్రతిష్ఠితుడై, సర్వభూతముల వెలయు నన్ను భజించు యోగి సర్వవిధావస్థల వెలయుచున్నను [కర్మపరిత్యాగ మొనర్చినను లేక సర్వవిధకర్మముల నాచరించుచున్నను] నాయందే వర్తించుచుండును. [అనగా ముక్తుడగును, భ్రష్టుడు కాడు.] ౩౧

అర్జునా, ఏ యోగి సర్వభూతముల సుఖమును, దుఃఖమును తన సుఖదుఃఖములుగ తలచునో, అతడే శ్రేష్ఠుడని

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అర్జున ఉవాచ :

యోఽయం యోగ స్త్వయా ప్రోక్తః సామ్యేనమధుసూదన,
ఏత స్యాహం న పశ్యామి చంచలత్వా త్స్థితిం స్థిరామ్. ౩౩

చంచలం హి మనః కృష్ణ ప్రమాథి బలవద్దృఢమ్,
త స్యాహం నిగ్రహం మన్యే వాయో రివ సుదుష్కరమ్.

అర్జునః(అర్జునుడు) ఉవాచ(పల్కెను):—మధుసూదన(కృష్ణా,) త్వయా (నీచే) సామ్యేన (మనస్సుయొక్క లయవిక్షేపశూన్యస్థితియగు, సమత్వమగు) అయమ్ (ఈ) యః (ఏ) యోగః (సమాధి) ప్రోక్తః(చెప్పబడినదో) చంచలత్వాత్ (మనశ్చాంచల్యమువలన) ఏతస్య (దీనికి) స్థిరామ్ (అచలమగు) స్థితిమ్ (స్థితిని) అహమ్ (నేను) న పశ్యామి (కనుగొనజాలకున్నాడను). ౩౩

కృష్ణ (కృష్ణా,) హి (ఏలయన) మనః (మనస్సు) చంచలమ్ (చంచలమును) ప్రమాథి (శరీరమునకును, ఇంద్రియములకును క్షోభమును గలుగజేయునదియును) బలవత్ (ప్రబలమును) దృఢమ్ (విషయవాసనా

నా యభిప్రాయము.౧ ౩౪

అర్జునుడు పల్కెను : మధుసూదనా, మనస్సు లయవిక్షేపశూన్యమై కేవలాత్మాకారమున వెలయు సమత్వయోగమును నీవు చెప్పితివి; చంచలస్వభావమగు మనస్సున ఈసమత్వభావ మెట్లు స్థిరమగునో గ్రహింపజాలకున్నాడను. ౩౩

కృష్ణా, మనస్సు అతిచంచలమును, ప్రబలమును, శరీరేంద్రియములకు క్షోభను గలిగించునదియునై యున్నది.

---

౧ 'నాకు సుఖము అనుకూలమును, దుఃఖము ప్రతికూలమును అయినట్లే, ప్రాణులందఱికినిగూడ'—అని గ్రహించి అతడు జీవులందఱి సుఖమును గోరును; ఏ ప్రాణియును దుఃఖమునందుటను అతడు సహింపడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీభగవానువాచ :

అసంశయం మహాబాహో మనో దుర్నిగ్రహం చలమ్,
అభ్యాసేన తు కౌంతేయ వైరాగ్యేణ చ గృహ్యతే. 35

పూర్ణమగుటచేత దుర్భేద్యమునునై యున్నది) అహమ్ (నేను) తస్య (దీని) నిగ్రహమ్ (నిరోధమును) వాయోః ఇవ (గాలిని నిరోధించుట వలె) సుదుష్కరమ్ (అతిదుష్కరమని) మన్యే (తలచుచున్నాడను, ఎంతును). 34

శ్రీభగవాన్ (శ్రీకృష్ణుడు) ఉవాచ (పల్కెను):—మహాబాహో (మహావీరా,) మనః (మనస్సు) దుర్నిగ్రహమ్ (దుర్నిరోధము, నిగ్రహింప కష్టము) చలమ్ (చంచలము) [ఈ విషయమున] అసంశయమ్ (సందేహము లేదు) తు (కాని) కౌంతేయ (కుంతీపుత్రా,) అభ్యాసేన (ధ్యానాభ్యాసముచేతను) వైరాగ్యేణ చ (భోగ-వితృష్ణచేతను) [ఇది] గృహ్యతే (నిగ్రహింపబడుచున్నది). 35

దీనిని విషయవాసనలనుండి నివర్తిల్లజేయుట అత్యంత కఠినము. కనుక, దీనిని నిరోధించుట ఆకాశమునందలి వాయువును నిరోధించు ప్రయత్నమువలె అసాధ్యమని ఎంచెదను. 34

శ్రీ భగవానుడు పల్కెను : మహాబాహూ, మనస్సు దుర్నిరోధమును, చంచలము ననుటలో సందేహము లేదు. కాని, కౌంతేయా, ధ్యానాభ్యాసముచేతను, ఐహిక పారలౌకిక విషయ వితృష్ణచేతను దీనిని నిరోధింపవచ్చును.[౧] [వృత్తిశూన్యమగు మనస్సు శుద్ధము, ఇది బ్రహ్మాకారమున వెలయుటయే నిర్వికల్పసమాధి.] 35

---

[౧] (అ) అభ్యాసవైరాగ్యాభ్యాం తన్నిరోధః.—యో. సూ. ౧-౧౨.
(ఆ) ధర్మపదSri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అసంయతాత్మనా యోగో దుష్ప్రాప ఇతి మే మతిః,
వశ్యాత్మనా తు యతతా శక్యో ఽవాప్తు ముపాయతః.

అర్జున ఉవాచ :

అయతిః శ్రద్ధయోపేతో యోగాచ్చలితమానసః,
అప్రాప్య యోగసంసిద్ధిం కాం గతిం కృష్ణ గచ్ఛతి.

అసంయత-ఆత్మనా (స్వాధీనచిత్తుడు కానివానికి) యోగః (యోగము) దుష్ప్రాపః (అసంభవము, పొందనశక్యము) ఇతి (అని) మే (నా) మతిః (అభిప్రాయము) తు (కాని) యతతా (యత్నశీలుడును) వశ్యాత్మనా (స్వాధీనచిత్తుడునునగు వానిచేత) ఉపాయతః (తగిన ఉపాయమున) [ఇది] అవాప్తుమ్ (పొందు) శక్యః (శక్యమైనది). ౩౬

అర్జునః (అర్జునుడు) ఉవాచ (పల్కెను):—కృష్ణ (కృష్ణా,) శ్రద్ధయా ఉపేతః (శ్రద్ధాయుక్తుడును) అయతిః (నియమహీనుడును అగు నతడు) యోగాత్ (యోగమునుండి) చలిత-మానసః (భ్రష్టచిత్తుడై) యోగ-సంసిద్ధిమ్ (యోగసిద్ధిని) అప్రాప్య (పొందక) కామ్ (ఎట్టి) గతిమ్ (గతిని) గచ్ఛతి (పొందును ?) ౩౭

సంయమము లేనివానికి చిత్తవృత్తి - నిరోధము అసంభవము — ఇది నా అభిప్రాయము ; కాని, మరలమరల ప్రయత్నించువాడును, జితేంద్రియుడును నగు వాడు శాస్త్రవిహితములగు ఉపాయములను (అభ్యాసవైరాగ్యములను) అవలంబించి యోగమును బొందగలడు. ౩౬

అర్జునుడు పల్కెను : కృష్ణా, శ్రద్ధతో యోగసాధన నారంభించి నియమరహితతచేత యోగభ్రష్టచిత్తుడు యోగసిద్ధిని (జ్ఞానమును) బొందడు. మఱి వాడు ఎట్టి గతిని బొందుచున్నాడు ? ౩౭

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కచ్చి న్నోభయవిభ్రష్ట శ్ఛిన్నాభ్ర మివ నశ్యతి,
అప్రతిష్ఠో మహాబాహో విమూఢో బ్రహ్మణః పథి. ౩౮
ఏత న్మే* సంశయం కృష్ణ ఛేత్తు మర్హ స్యశేషతః,
త్వ దన్యః సంశయ స్యాస్య ఛేత్తా న హ్యుపపద్యతే. ౩౯

మహాబాహో (కృష్ణా,) బ్రహ్మణః పథి (బ్రహ్మలాభమార్గమున) విమూఢః (మూఢుడును, కలతనందినవాడును) అప్రతిష్ఠః (నిరాశ్రయుడును) ఉభయవిభ్రష్టః (కర్మ, ధ్యానములు రెంటికిని చెడినవాడై) ఛిన్న-అభ్రం ఇవ (చెదరిన మేఘమువలె) న నశ్యతి కచ్చిత్ (చెడడు కదా?) ౩౮

కృష్ణ (కృష్ణా,) మే (నా) ఏతత్ (ఈ) సంశయమ్ (సందేహమును) అశేషతః (సంపూర్ణముగ) ఛేత్తుమ్ (త్రుంప, నివారింప) [నీవు] అర్హసి (తగుదువు, యోగ్యుడవు) హి (ఏమన) త్వదన్యః (నీకంటె వేఱగు ఋషి, దేవత) అస్య (ఈ) సంశయస్య (సందేహమునకు) ఛేత్తా (నివర్తకుడు) న ఉపపద్యతే (దొరకడు). ౩౯

కృష్ణా, బ్రహ్మప్రాప్తి పథమున కర్మ ధ్యాన మార్గములనుండి భ్రష్టుడును,౧ విమూఢుడును, నిరాశ్రయుడును అగు యోగి చెదరిన మేఘమువలె౨ వినాశమును బొందడు కదా? ౩౮

కృష్ణా, ఈ నాసందేహమును సంపూర్ణముగ నివా

---

* ఏతం మే.

౧ కర్మములను ఈశ్వరార్పణమొనర్చినను త్యజించినను స్వర్గము లభింపదు; మఱి, యోగసిద్ధి నందకపోవుటచేత మోక్షములేదు. స్వర్గమోక్షములు రెంటికిని చెడినవాడగుటచేత 'ఉభయవిభ్రష్టుడు' అని యోగభ్రష్టుని పేర్కొనుచున్నాడు.

౨ ఛిన్నమేఘము పూర్వమేఘమునుండి తెగినదై, తరువాత దానిని బొందజాలక మధ్యలోనే నశించుచున్నది. ఈ ఉభయభ్రష్టు డిట్లు మధ్యలోనే నశింపదుగదాయని అర్జునుని భయము. —శ్రీధరస్వామి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ భగవానువాచ :

పార్థ నైవేహ నాముత్ర వినాశ స్తస్య విద్యతే,
న హి కల్యాణకృ త్కశ్చి ద్దుర్గతిం తాత గచ్ఛతి. ౪౦
ప్రాప్య పుణ్యకృతాం లోకా నుషిత్వా శాశ్వతీః సమాః,
శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టో ఽభిజాయతే.

శ్రీభగవాన్ (శ్రీకృష్ణుడు) ఉవాచ (పల్కెను) :—పార్థ (అర్జునా,) తస్య (వానికి, యోగభ్రష్టునకు) ఇహ (ఈ లోకమున) వినాశః (పాతిత్యము, శిష్టులనింద) న విద్యతే (కలుగదు) అముత్ర ఏవ (పరలోకమునగూడ) న (నరకప్రాప్తి మున్నగునవి కలుగవు) తాత (వత్సా,) హి (ఏమన) కల్యాణకృత్ (మంచినొనర్చువాడు) కశ్చిత్ (ఎవ్వడును) దుర్గతిమ్ (అధోగతిని) న గచ్ఛతి (పొందడు). ౪౦

యోగభ్రష్టః (యోగచ్యుతుడైనవాడు) పుణ్యకృతామ్ (పుణ్యాత్ముల) లోకాన్ (లోకముల) ప్రాప్య (పొంది); శాశ్వతీః (పెక్కు) సమాః (ఏండ్లు) ఉషిత్వా (అచ్చటనుండి) శుచీనామ్ (సదాచారపరులును) శ్రీమతామ్ (ధనికులునుఅగువారి) గేహే (గృహమున) అభిజాయతే (పుట్టును). ౪౧

రింప నీవే సమర్థుడవు; నీవుగాక, తదితరులగు ఋషులుగాని దేవతలుగాని ఈ సంశయమును దీర్పజాలరు. ౩౯

శ్రీభగవానుడు పల్కెను : పార్థా, యోగభ్రష్టుడు వైదికకర్మములను త్యజించినవాడేయైనను, ఇహలోకమున పాతిత్యమునుగాని నిందనుగాని బొందడు. పరలోకమున నరకమునుగాని హీనజన్మములనుగాని బొందడు. ఏమన, నాయనా, శుభ మొనర్చు వాడెన్నడును దుర్గతినిబొందడు. ౪౦

యోగభ్రష్టుడగు వాడు అశ్వమేధాది పుణ్యకర్మముల

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అథవా యోగినా మేవ కులే భవతి ధీమతామ్,
ఏత ద్ధి దుర్లభతరం లోకే జన్మ య దీదృశమ్. ౪౨
తత్ర తం బుద్ధిసంయోగం లభతే పౌర్వదేహికమ్,*
యతతే చ తతో భూయః సంసిద్ధౌ కురునందన. ౪౩

అథవా (లేక) ధీమతామ్ (జ్ఞానులును) యోగినామ్ (యోగులును అగువారి) కులే ఏవ (వంశముననే) భవతి (జన్మించును) ఈదృశమ్ (ఇట్టిది) యత్ జన్మ (ఏ జన్మమున్నదో) ఏతద్ హి (అది) లోకే (జగత్తున) దుర్లభతరమ్ (అత్యంతదుర్లభము). ౪౨

కురునందన (అర్జునా,) తత్ర (ఆ జన్మములో) పౌర్వదేహికమ్ (పూర్వజన్మమందు పొందియుండిన) తమ్ (ఆ) బుద్ధి-సంయోగమ్ (మోక్షపరమగు బుద్ధిని) లభతే (పొందును) తతః (పూర్వజన్మమున నొనర్పబడిన సాధననుండి, పూర్వజన్మమందలి సంస్కారముల ప్రేరేపణచేత) సంసిద్ధౌ చ (సిద్ధినిబొందు) భూయః (అంతకంటె ఎక్కువగ) యతతే (ప్రయత్నించును). ౪౩

నొనర్చువారికి ప్రాప్యములగు బ్రహ్మలోకాది శుభలోకములను బొంది, అట చాలకాలము వసించును; అనంతరము సదాచారసంపన్నులగు ధనికుల గృహమున జన్మించును. ౪౧

[కొలదిగ అభ్యసింపబడిన యోగమునుండి చ్యుతినందినవాని గతి చెప్పబడినది. ఇక చిరాభ్యస్తమగు యోగమునుండి భ్రష్టతనందినవాని గతి చెప్పబడుచున్నది.]

లేక, యోగభ్రష్టుడగు పురుషుడు జ్ఞానవంతులగు యోగుల వంశముననే జన్మించును. ఇట్టి జన్మము ఈ జగత్తున అత్యంత దుర్లభము. ౪౨

[తరువాత యోగభ్రష్టు డేమొనర్చునందువా?—]

---

* పౌర్వదైహికమ్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పూర్వాభ్యాసేన తే నైవ హ్రియతే హ్యవశో ఽపి సః,
జిజ్ఞాసు రపి యోగస్య శబ్దబ్రహ్మాతివర్తతే. ౪౪
ప్రయత్నా ద్యతమాన స్తు యోగీ సంశుద్ధకిల్బిషః,
అనేకజన్మసంసిద్ధ స్తతో యాతి పరాం గతిమ్. ౪౫

సః (అతడు) అవశః అపి (తనవశముకాకయే) తేన (ఆ) పూర్వాభ్యాసేన ఏవ (పూర్వజన్మమునందలి అభ్యాసము చేతనే; యోగసాధనచేతనే) హ్రియతే (ఆకర్షింపబడును) యోగస్య (యోగస్వరూపమును) జిజ్ఞాసుః అపి (ఎఱుగగోరువాడు కూడ) శబ్ద-బ్రహ్మ (వేదోక్తములగు కర్మముల ననుష్ఠింప కలుగు ఫలమును) అతివర్తతే (అతిక్రమించును). ౪౪

తు (కాని) ప్రయత్నాత్ (పూర్వజన్మకృతమగు యత్నముకంటె) యతమానః (ఎక్కుడుగ ప్రయత్నించుచు) సంశుద్ధ-కిల్బిషః (నిష్పాపుడై) యోగీ (యోగి) అనేక-జన్మ-సంసిద్ధః (బహుజన్మ-సాధనాఫలముగ) తతః (అనంతరము) పరాంగతిమ్ (పరమగతిని, మోక్షమును) యాతి (పొందును). ౪౫

కురునందనా, యోగభ్రష్టుడీజన్మమందు పూర్వజన్మ-సంస్కారము ననుసరించు బుద్ధిని బొంది, సిద్ధిని బొందుటకై మునుపటికంటె ఎక్కుడుగ ప్రయత్నమొనర్చును. ౪౩

అతడు పూర్వజన్మాభ్యాసముచేత తన వశముకాకయే, యోగసాధనదెసకు ఆకర్షింపబడుచున్నాడు. అదియునుగాక, యోగస్వరూపము నెఱుగగోరువాడుకూడ, వేదమున జెప్పబడిన కర్మముల ఫలము నతిక్రమించి, దానికంటె నెక్కుడగు (జ్ఞాన) ఫలమును బొంది ముక్తుడగుచున్నాడు. (గీ: ౪-౩౩ చూ:) ౪౪

యోగి పూర్వజన్మముకంటె నెక్కుడుగ యత్న

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తపస్విభ్యో ఽధికో యోగీ జ్ఞానిభ్యో ఽపి మతో ఽధికః,
కర్మిభ్య శ్చాధికో యోగీ తస్మా ద్యోగీ భ వార్జున. ౪౬
యోగినా మపి సర్వేషాం మద్గతే నాంతరాత్మనా,
శ్రద్ధావా న్భజతే యో మాం స మే యుక్తతమో మతః.

ఇతి శ్రీమహాభారతే భీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతా సూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
ధ్యానయోగో* నామ షష్ఠో ఽధ్యాయః ॥౬॥

యోగీ (ధ్యాననిష్ఠుడు, తత్త్వజ్ఞాని) తపస్విభ్యః (కృచ్ఛ్రచాంద్రాయణాదిరూపకమగు తపస్సు నొనర్చువారికంటెను) అధికః (శ్రేష్ఠుడు) జ్ఞానిభ్యః అపి (శాస్త్రార్థము నెఱుగు పండితులు, శాస్త్రజ్ఞానులకంటెను) అధికః (శ్రేష్ఠుడు) యోగీ (తత్త్వజ్ఞాని) కర్మిభ్యః చ (అగ్నిహోత్రాది కర్మముల నొనర్చువారికంటెను) అధికః (శ్రేష్ఠుడు) [అని] మతః (తలపబడుచున్నాడు) తస్మాత్ (కనుక) అర్జున (పార్థా,) యోగీ (తత్త్వజ్ఞానివి) భవ (కమ్ము!) ౪౬

మొనర్చి పాపమునుండి విడివడును. అనంతరము పూర్వపూర్వములగు జన్మములందలి సాధనాసంస్కారముచేత సిద్ధినిబొంది మోక్షమును బడయుచున్నాడు. ౪౫

యోగి (అనగా, తత్త్వజ్ఞాని, ధ్యాననిష్ఠుడు) కృచ్ఛ్రచాంద్రాయణాది తపోనిష్ఠులకంటె శ్రేష్ఠుడు, శాస్త్రజ్ఞులగు పండితులకంటెనుగూడ అధికుడు. మఱియు, అగ్నిహోత్రాది యజ్ఞపరాయణులగు కర్మఠులకన్నను ఎక్కువవాడు. కనుక, అర్జునా, నీవు యోగివి కమ్ము! ౪౬

* ఈ అధ్యాయము అభ్యాసయోగము, ఆత్మసంయమయోగము, ఆత్మయోగము అనికూడ పేర్కొనబడుచున్నది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యః (ఎవడు) శ్రద్ధావాన్ (శ్రద్ధాయుక్తుడై) మద్గతేన (నాయం దాసక్తమైన) అంతరాత్మనా (చిత్తముతో) మామ్ (నన్ను) భజతే (భజించునో) సర్వేషాం యోగినాం అపి (రుద్రాదిత్యాదిదేవతా ధ్యాన పరులగు యోగులందఱికంటెను) యుక్తతమః (సర్వశ్రేష్ఠుడైన) సః (అతడు) మే (నాకు) మతః (సమ్మతుడు). ౪౭

ఎవడు శ్రద్ధాళువై మద్గతచిత్తుడై నన్ను భజించునో అతడు రుద్రాదిత్యాది దేవతలను ధ్యానించు యోగుల కంటెనుగూడ శ్రేష్ఠుడు—నా కభిమతుడు. ౪౭

ఆత్మయోగ మవోచ ద్యో భక్తియోగ శిరోమణిః,
తం వందే పరమానందం మాధవం భక్తశేవధిమ్.

ఏ భక్తియోగశిరోమణి (శ్రీకృష్ణుడు) ఆత్మయోగమును (ధ్యాన యోగమును) జెప్పెనో, భక్తనిధియును, పరమానందస్వరూపుడును అగు ఆ మాధవునకు వందనముల నర్పించుచున్నాడను.

శ్లోకసంఖ్య-౪౭. మొదటినుండి—(౨౩౩ + ౪౭ =) ౨౮౦.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సప్తమాధ్యాయము

జ్ఞాన విజ్ఞాన యోగము

విజ్ఞేయ మాత్మన స్తత్త్వం సంయోగం సముదాహృతమ్,
భజనీయ మ థేదానీ మైశ్వరం రూప మీర్యతే.*

శ్రీ భగవానువాచ :
మ య్యాసక్తమనాః పార్థ యోగం యుంజ న్మదాశ్రయః,
అసంశయం సమగ్రం మాం యథా జ్ఞాస్యసి తచ్ఛృణు.

శ్రీభగవాన్ (శ్రీకృష్ణుడు) ఉవాచ (పల్కెను):—పార్థ (అర్జునా,) మయి (నాయందు) ఆసక్త-మనాః (లగ్నచిత్తుడవును) మదాశ్రయః (నాకు శరణాగతుడవునునై) యోగమ్ (యోగమును) యుంజన్ (అభ్యసించుచు) మామ్ (నా) సమగ్రమ్ (ఐశ్వర్యాది సంపన్నమగు పూర్ణస్వరూపమును) అసంశయమ్ (నిస్సంశయముగ) యథా (ఎట్లు) జ్ఞాస్యసి (తెలిసికొనగలవో) తత్ (దానిని) శృణు (వినుము). ౧

[పూర్వాధ్యాయాంతమున 'మద్గతచిత్తుడై నన్ను భజించువాడు యోగులందఱిలోను శ్రేష్ఠుడు' అని చెప్పబడినది. భక్తిభాజనుడవగు నీ స్వరూప మెట్టిది? అను ప్రశ్న నపేక్షించి, స్వస్వరూపమును నిరూపించుచు] శ్రీభగవానుడు పల్కెను: పార్థా, సర్వవిధముల నా శరణాగతుడవై, (అగ్నిహోత్రతపోదానాదుల ఫలమును గ్రహింపక) నా యందు మనస్సును నిల్పి యోగము నభ్యసించుచు, విభూతి

* విశేషముగ తెలిసికొనదగు ఆత్మతత్త్వము యోగముతోఁబాటు చెప్పబడినది; ఇక భజన విషయమగు ఈశ్వర-స్వరూపము వర్ణింపబడుచున్నది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

జ్ఞానం తే ఽహం సవిజ్ఞాన మిదం వక్ష్యా మ్యశేషతః,
యజ్ జ్ఞాత్వా నేహ భూయో ఽన్యజ్ జ్ఞాతవ్య మవశిష్యతే.
మనుష్యాణాం సహస్రేషు కశ్చి ద్యతతి సిద్ధయే,
యతతా మపి సిద్ధానాం కశ్చి న్మాం వేత్తి తత్త్వతః. ౩

అహమ్ (నేను) తే (నీకు) యత్ (దేనిని) జ్ఞాత్వా (గ్రహించిన) ఇహ (ఈ శ్రేయోమార్గమున) భూయః (మరల ఇక) అన్యత్ (ఇంకొకటి) జ్ఞాతవ్యమ్ (తెలిసికొనదగినది) న అవశిష్యతే (కొఱవడియుండదో) ఇదమ్ (ఈ) సవిజ్ఞానమ్ (విజ్ఞానముతోఁగూడిన, అనుభవోపాయముతోఁగూడిన) జ్ఞానమ్ (జ్ఞానమును, బ్రహతత్త్వమును) అశేషతః (సంపూర్ణముగ) వక్ష్యామి (చెప్పెదను). ౨

మనుష్యాణాం సహస్రేషు (వేయిమంది మనుష్యులలో) కశ్చిత్ (ఒకానొకడు) సిద్ధయే (సిద్ధినంద, ఆత్మజ్ఞానముకొఱకు) యతతి (ప్రయత్నించును) యతతామ్ (ఇట్లు ప్రయత్నించు) సిద్ధానామ్ అపి (ముముక్షు బలశక్త్యైశ్వర్యాది సంపన్నమగు నా పూర్ణస్వరూపమును నిస్సంశయముగ తెలిసికొనగలరీతిని వినుము. ౧

నేను నీకు అనుభవోపాయముతోఁగూడిన బ్రహ్మతత్త్వమును సంపూర్ణముగ చెప్పెదను; దీనిని గ్రహించిన ఈ శ్రేయోమార్గమున (ఇహలోకమున) మఱి తెలిసికొనదగినది మిగులదు.[౧] ౨

[నాయందు భక్తి లేనిచో నా జ్ఞానము కలుగుట

---

[౧] (అ) కస్మిన్నుభగవో విజ్ఞాతే సర్వమిదం విజ్ఞాతం భవతీతి. (ముం. ఉ. ౧-౩) ఎద్దాని నెఱిఁగిన ఇదంతయు తెలియనగును ?

(ఆ) 'యేనాశ్రుతగ్ంం శ్రుతం భవ త్యమతం మత మవిజ్ఞాతం విజ్ఞాతమ్' (ఛాం. ఉప. ౬-౧-౩) బ్రహ్మమును తెలిసికొనిన అశ్రుతము శ్రుతము, అమతము మతము, అవిజ్ఞాతము విజ్ఞాతమును అగును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

భూమి రాపో ఽనలో వాయుః ఖం మనో బుద్ధి రేవ చ,
అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతి రష్టధా. ౪

వులలోగూడ) కశ్చిత్ (ఎవడో ఒక్కడే) మామ్ (నన్ను) తత్త్వతః (యథార్థముగ) వేత్తి (తెలిసికొనుచున్నాడు). ౩

భూమిః (పృథివి) ఆపః (నీరు) అనలః (అగ్ని) వాయుః (గాలి) ఖమ్ (ఆకాశము) మనః (సంకల్ప వికల్పాత్మకమగు మనస్సు) బుద్ధిః (నిశ్చయాత్మికమగుబుద్ధి) అహంకారః ఏవ చ ('నేను, నేను' అను అహంకారము) ఇతి (అని) ఇయమ్ (ఈ) మే (నా) ప్రకృతిః (మాయాశక్తి) అష్టధా (ఎనిమిది విధములుగ) భిన్నా (విభక్తము). ౪

దుర్లభము, మనుష్యేతరములగు అసంఖ్యాక జీవులకు శ్రేయోమార్గప్రవృత్తియే లేదు. జ్ఞానయోగ్యులగు] మనుష్యులలో వేవురలో ఏఒక్కడో ఆత్మజ్ఞానమును బొంద ప్రయత్నించును. ఇట్లు ప్రయత్నించు ముముక్షువులలో గూడ నెవడో ఒకడు అరుదుగ, నన్ను యథార్థముగ తెలిసికొనగలుగుచున్నాడు. [దుర్లభమగు ఇట్టి ఆత్మతత్త్వమును నీకు చెప్పుచున్నాను.] ౩

[ఇట్లు శ్రోతయగు అర్జునుని ఏకాగ్రచిత్తు నొనర్చి, ప్రకృతిసాహాయ్యమున సృష్టి నొనర్చు ఈశ్వరతత్త్వమును నిరూపింపగోరి, ముందుగ ప్రకృతిని వర్ణించుచున్నాడు :] భూమి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము, మనస్సు, బుద్ధి, అహంకారము అని ఎనిమిది విధములుగ నా మాయాశక్తి విభజింపబడినది.[1] ౪

[1] ఈ జగత్తు ఐదుభూతముల సమష్టి. ఇట పంచభూతములు సూక్ష్మములును, అపంచీకృతములును నగు పంచతన్మాత్రలను సూచించుచున్నవి. మనస్సు = మనస్సునకు కారణమగు అహంకారము,

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అప రేయ మిత స్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్,
జీవభూతాం మహాబాహో య యేదం ధార్యతే జగత్. ౫
ఏతద్యోనీని భూతాని సర్వాణీ త్యుపధారయ,
అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రలయ స్తథా. ౬

మహాబాహో (అర్జునా,) ఇయమ్ (ఈ పూర్వోక్తమగునది) అపరా (అపరప్రకృతి, నికృష్టమైనది) తు (కాని) ఇతః (దీనికంటె) అన్యామ్ (వేఱైనదియును) జీవభూతామ్ (క్షేత్రజ్ఞుడనబడునది, ప్రాణధారణకు నిమిత్తమైనదియును) యయా (దేనిచేత) ఇదమ్ (ఈ) జగత్ (జగత్తు) ధార్యతే (ధరింపబడుచున్నదో) [అట్టి] మే (నా) పరామ్ (శ్రేష్ఠమగు) ప్రకృతిమ్ (ప్రకృతిని) విద్ధి (తెలిసికొనుము). ౫

సర్వాణి భూతాని (చేతనాచేతనములగు సమస్త భూతములును) ఏతత్-యోనీని (ఉభయవిధములగు ఈ ప్రకృతినుండిగలిగినవి) ఇతి (అని) ఉపధారయ (తెలిసికొనుము) [కనుక] అహమ్ (నేను) కృత్స్నస్యజగతః (సమస్తజగత్తునకు) ప్రభవః (ఉత్పత్తిస్థానమును) తథా (అట్లే) ప్రలయః (ప్రళయకారణమును). ౬

అర్జునా, అష్టవిధమగు ఈ ప్రకృతిని అపరము (నికృష్టము) అని గ్రహింపుము. [ఏమన, ఇది జడమును, పరార్థమునునై యున్నది.] దీనికంటె వేఱగు నా పరా ప్రకృతి [శ్రేష్ఠమగు చేతనరూపము] జీవస్వరూపమున వెలయుచున్నది. (జగత్తున అంతఃప్రవిష్టమగు) ఈ జీవభూతమగు ప్రకృతియే జగత్తును ధరించుచున్నది. ౫

[పరాపరప్రకృతులను వర్ణించి వానిద్వారా తన సృష్టి

బుద్ధి=అహంకారమునకు కారణమగు మహత్తత్త్వము, అహంకారము= అవిద్యాసంయుక్తమగు అవ్యక్తము. చతుర్వింశతి భేదభిన్నమగు ఈ ప్రకృతి, అష్టవిధభేదాంతర్గతమొనర్పబడి ఇట వర్ణింపబడినది. (గీ: ౧౩-౫, ౬ చూ.) ఇట్టివేయగు వరనలనిమిత్తము భా: ౧౧-౨౨ చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మత్తః పరతరం నాన్య త్కించి దస్తి ధనంజయ,
మయి సర్వ మిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ. ౭
రసో ఽహ మప్సు కౌంతేయ ప్ర భాస్మి శశిసూర్యయోః,
ప్రణవః సర్వవేదేషు శబ్దః ఖే పౌరుషం నృషు. ౮

ధనంజయ (అర్జునా,) మత్తః (నాకంటె) పరతరమ్ (శ్రేష్ఠతరమగు కారణము) అన్యత్ (వేఱొకటి) కించిత్ (ఏదియును) న అస్తి (లేదు) సూత్రే (దారమున గ్రువ్వబడిన) మణిగణాః ఇవ (మణులగమివలె) ఇదమ్ (ఈ) సర్వమ్ (జగత్తు) మయి (నాయందు) ప్రోతమ్ (గ్రువ్వబడి యున్నది, ఆశ్రయించుకొని యున్నది). ౭

కౌంతేయ (కుంతీపుత్రా,) అహమ్ (నేను) అప్సు (నీటియందు) రసః (రసతన్మాత్రను) శశి-సూర్యయోః (చంద్రసూర్యులలో) ప్రభా కారణమును వర్ణించుచున్నాడు:] ఈ నా ఉభయవిధ ప్రకృతి నుండి జడచేతనాత్మకములగు [క్షేత్రక్షేత్రజ్ఞరూపమగు] సర్వ భూతములు జనించుచున్నవి — అని గ్రహింపుము. [జడ ప్రకృతి దేహరూపమున పరిణతమై క్షేత్రమగుచున్నది. నా అంశమగు చేతనప్రకృతి భోక్తృరూపమున దేహమున ప్రవిష్టమై, స్వకర్మచేత దేహమును ధరించుచు జీవు డనబడు చున్నది. ఈ రెండు ప్రకృతులును నా నుండి కలిగినవే. కనుక:] నేను సప్రకృతికమగు సమస్త జగత్తునకును సృష్టి ప్రళయములకు కారణభూతుడను. ౬

ధనంజయా, నాకంటె శ్రేష్ఠతరమగు జగత్కారణము వేఱొకటి లేదు. దారమున మణులవలె (తంతువుల పటమువలె) ఈ జగత్తంతయును ఆత్మభూతుడనగు నాయందనుగతమై, నాచే ధరింపబడుచున్నది. ౭

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పుణ్యో గంధః పృథివ్యాం చ తేజ శ్చాస్మి విభావసౌ,
జీవనం సర్వభూతేషు తప శ్చాస్మి తపస్విషు. ౯

(జ్యోతిని) సర్వవేదేషు (నాల్గువేదములలో) ప్రణవః (ఓంకారమును)
ఖే (ఆకాశమున) శబ్దః (శబ్ద-తన్మాత్రను) నృషు (మనుష్యులలో)
పౌరుషమ్ (పురుషకారమును) అస్మి (అయియున్నాడను). ౮

పృథివ్యామ్ (భూమియందు) పుణ్యః (పవిత్రమగు) గంధః (గంధ
తన్మాత్రను) విభావసౌ చ (అగ్నియందుకూడ) తేజః (దీప్తిని) [నేనే]
అస్మి (అగుచున్నాడను) సర్వభూతేషు (సర్వభూతనులలో) జీవనమ్
(ప్రాణము, ఆయువును) తపస్విషు చ (తాపసులలో) తపః (తపస్సు,
శీతోష్ణాది ద్వంద్వసహన సామర్థ్యమును) అస్మి (అయియున్నాడను). ౯

కౌంతేయా, నీటిలోని రసమును,[1] చంద్రసూర్యులలో జ్యోతియును, చతుర్వేదములలో ఓంకారమును, ఆకాశమునందలి శబ్దమును, మనుష్యులలోని పురుషకారమును నేనే అయియున్నాను.[2] ౮

నేను పృథివియందలి పవిత్ర[3] గంధముగను, అగ్నియందలి దీప్తిగను, జీవులందఱిలోను ప్రాణవాయువుగను, వాన

---

[1] నీటి సారము రసము; ఆ రసస్వరూపుడను నేనే, కనుక జలము నాయందనుగతమైయున్నది. ఇట్లే, మిగిలినవానిపట్లగూడ అన్వయించుకొనవలెను. —శ్రీ శంకరులు.

[2] రసతన్మాత్రయను విభూతి నాశ్రయించి జలమున నేనే వెలయుచు, జలమున కాశ్రయమగుచున్నాను. ఇట్లే, చంద్రసూర్యులలో గూడ ప్రకాశరూపమగు విభూతితో వెలయుచు, వారి కాశ్రయమగునది నేనే. ఇట్లే తక్కినపట్ల. —శ్రీధరస్వామి.

[3] పృథివికిగల గంధము స్వాభావికముగ పవిత్రమేయైయున్నది; ఇట్లే రసాదులయందుకూడ. కాని, అపవిత్రత ప్రాణుల అధర్మము నపేక్షించి యేర్పడుచున్నది. —శ్రీ శంకరులు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బీజం మాం సర్వభూతానాం విద్ధి పార్థ సనాతనమ్,
బుద్ధి ర్బుద్ధిమతా మస్మి తేజ స్తేజస్వినా మహమ్. ౧౦
బలం బలవతా మస్మి *కామరాగవివర్జితమ్,
ధర్మావిరుద్ధో భూతేషు కామో ఒస్మి భరతర్షభ. ౧౧

పార్థ (అర్జునా,) మామ్ (నన్ను) సర్వభూతానామ్ (స్థావరజంగమములగు సకలభూతములకు) సనాతనమ్ (నిత్యమగు) బీజమ్ (కారణముగ) విద్ధి (తెలిసికొనుము) బుద్ధిమతామ్ (వివేకముగలవారి) బుద్ధిః (వివేకశక్తియును) తేజస్వినామ్ (తేజస్వంతుల, ప్రాగల్భ్యముతో నొప్పువారి, ధీరుల) తేజః (తేజస్సును) అహమ్ అస్మి (అగుచున్నాను). ౧౦

భరతర్షభ (అర్జునా,) బలవతామ్ (బలవంతుల) కామరాగ-వివర్జితమ్ (ఆశయును, ప్రీతియునులేని) బలమ్ (సామర్థ్యము) అస్మి (అగు ప్రస్థాదులగు తపస్వులలో ద్వంద్వసహనరూపమగు తపశ్శక్తిగను విరాజిల్లుచున్నాను. ౯

అర్జునా, నన్ను స్థావరజంగమములగు సకలభూతములకు సనాతనుగు కారణముగ దెలిసికొనుము. నేను వివేకులగువారి వివేకబుద్ధిని, తేజస్వంతులగువారి తేజస్సును గూడ అయియున్నాడను. ౧౦

భరత-శ్రేష్ఠా, బలవంతులగు వారియందుండు కామరాగ[1] వివర్జితమగు స్వధర్మానుష్ఠానసామర్థ్యమును నేనే

---

* చాహమ్.

[1] అప్రాప్తవస్తువును పొందుటకై కలుగు ఇచ్ఛ కామము. ప్రాప్తవస్తువు నశ్వరమేయైనను దానిని శాశ్వతమని నమ్ముచు, దానిని ప్రేమించుటయే రాగము. మొదటిది రజోగుణాత్మికము, రెండవది తామసము. ఇక స్వధర్మానుష్ఠానసామర్థ్యమన్ననో, సాత్త్వికము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యే చైవ సాత్త్వికా భావా రాజసా స్తామసా శ్చ యే,
మత్త ఏ వేతి తా న్విద్ధి న త్వహం తేషు తే మయి. ౧౨

చున్నాడను) భూతేషు (జీవులయందుండు) ధర్మ-అవిరుద్ధః (శాస్త్ర-విరుద్ధముకాని) కామః (అభిలాషయును) అస్మి (అయియున్నాడను). ౧౧

యే చ ఏవ (మఱియు, సమస్తములగు. ఏ) సాత్త్వికాః (సాత్త్వికములగు) భావాః (పదార్థములును) యే చ (మఱియు ఏ సమస్త) రాజసాః (రాజసిక పదార్థములును) తామసాః (తామసిక పదార్థములును) [కలవో] తాన్ (వానినన్నిటిని) మత్తః ఏవ (నానుండియే కలిగినవి) ఇతి (అని) విద్ధి (తెలిసికొనుము) తు (కాని) అహమ్ (నేను) న తేషు (వాని యధీనుడను కాను) తే (అవి అన్నియును) మయి (నా యధీనములు). ౧౨

అయియున్నాడను. మఱియు, జీవులలో నుండు శాస్త్ర విరుద్ధముకాని (దేహధారణనిమిత్తమగు ఆహారాది విషయమగు, లేక స్వదారయందు పుత్త్రోత్పాదనమాత్రోపయోగమగు) కామమును నేనే.[1] ౧౧

జీవులయందు సాత్త్విక రాజసిక తామసికములగు [శమదమాదులును, హర్షదర్పములును, శోక మోహములును నగు] ఏయే భావములు వారివారి కర్మములచేత గలుగుచున్నవో, వానిని నానుండి కలిగినవానిగనే తెలిసికొనుము. అవి నానుండియే కలిగినను, నేను వాని కధీనుడను కాను, అవియే నా యధీనమున నున్నవి.[2] ౧౨

---

[1] ఇట జగత్-స్థితిహేతువులు పదునాల్గు పేర్కొనబడినవి.

[2] నేనే పరమార్థసత్యమును, అవి నాయందు కల్పితములు. కల్పిత వస్తువు సత్త, అధిష్ఠానసత్తనే ఆశ్రయించుకొనియుండును. స్థాణువున పురుషభ్రమ కలుగుపట్ల, స్థాణువున పురుషుడు కల్పింపబడుచున్నాడు. కాని పురుషునియందు స్థాణువు కల్పింపబడుటలేదు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తేషాం జ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తి ర్విశిష్యతే,
ప్రియో హి జ్ఞానినో ఽత్యర్థ మహం స చ మమ ప్రియః.

జిజ్ఞాసుః (తత్త్వజ్ఞానార్థి) అర్థ-అర్థీ (ఇహపరలోకముల ధనసుఖముల గోరువాడు) జ్ఞానీ చ (జ్ఞానియును) [అనువారు] మామ్ (నన్ను) భజంతే (భజించుచున్నారు). ౧౬

తేషామ్ (ఈ నలువురిలో) నిత్యయుక్తః (సర్వదా నాయందు సమాహితుడగువాడును) ఏకభక్తిః (ఏకనిష్ఠుడు, మన్నిష్ఠుడును) జ్ఞానీ (తత్త్వజ్ఞుడును అగువాడు) విశిష్యతే (శ్రేష్ఠుడు) హి (ఏమన) అహమ్ (నేను) జ్ఞానినః (జ్ఞానికి) అత్యర్థమ్ (అత్యంతము) ప్రియః (ప్రియుడను) సః చ (అతడుకూడ) మమ (నాకు) ప్రియః (ప్రియుడు). ౧౭

మయమగు) మమ (నా) [illegible] సుకృతాత్ములు నల్వురు నన్ను
(దురతిక్రమ్యము, దాట
ప్రపద్యంతే (శరణుబొందుచు[illegible] ౧౬
(వారు) ఏతామ్ (ఈ) మాయామ్ [illegible]
చున్నారు).

[ఇట్టి ఈశ్వరుడవగు నిన్ను లోకమెందు[illegible] కొనజాలకున్నది? అందువా :] త్రిగుణజాతములగు రాగద్వేషమోహాదులచేత ప్రాణిసమూహము భ్రాంతి నంది, ఈ భావముల కతీతమును, అవ్యయమును, నిరుపాధికమును నగు నా స్వరూపమును గ్రహింపజాలకున్నది. [గీ: ౩-౫, ౨౭, ౨౯ ; ౧౩_౧౯, ౨౧, ౨౩ ; ౧౪-౫, ౧౯, ౨౩, ౨౫; ౧౮-౪౧ చూ:] ౧౩

[మఱి ఎవరు గ్రహింపగలుగుదురు అందువా? చెప్పెదను :] అలౌకికము అనగా అత్యద్భుతమును త్రిగు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యే చైవ సాత్త్వికా భావా రాజసా స్తామసా శ్చ యే,
మత్త ఏ వేతి తా న్విద్ధి న త్వహం తేషు తే మయి. ౧౨

చున్నాడను) భూతేషు (జీవులయందుండు) ధర్మ-అవిరుద్ధః (శాస్త్ర-విరుద్ధముకాని) కామః (అభిలాషయును) అస్మి (అయియున్నాడను). ౧౧

యే చ ఏవ (మఱియు, సమస్తములగు. ఏ) సాత్త్వికాః (సాత్త్వికములగు) భావాః (పదార్థములును) యే చ (మఱియు ఏ సమస్త) రాజసాః (రాజసిక పదార్థములును) తామసాః (తామసిక పదార్థములును) [కలవో] తాన్ (వానినన్నిటిని) మత్తః ఏవ (నానుండియే కలిగినవి) ఇతి (అని) విద్ధి (తెలిసికొనుము) తు (కాని) అహమ్ (నేను) న తేషు (వాని యధీనుడను కాను) తే (అవి అన్నియును) మయి (నా యధీనములు). ౧౨

అయియున్నాడను. మఱియు, జీవులలో నుండు శాస్త్ర-విరుద్ధముకాని (దేహధారణనిమిత్తమగు ఆ... ...ుట అత్యంతమగు, లేక స్వదారయం... ... ఎవరు ఇతర సాధనలపై మగు) నా... నన్నే ఆశ్రయించుచున్నారో (భజించు...న్నారో) వారే దుస్తరమగు ఈ మాయను అతిక్రమించుచున్నారు. అనగా, నన్ను దెలిసికొని, సంసారబంధమునుండి ముక్తులగుచున్నారు. (గీ: ౧౮-౬౬ చూ:)[3] ౧౪

దుష్కర్ములును, అజ్ఞులును, నీచులును అగు వారి వివేకము మాయచేత కప్పబడిపోవ, వారు ఆసురస్వభావమును (దంభ, దర్ప, అభిమాన, క్రోధ, పారుష్యములను) బొంది, నన్ను భజింపకున్నారు. (గీ: ౧౬-౨౦ చూ:) ౧౫

భరతశ్రేష్ఠా, అర్జునా, విపన్నుడు, తత్త్వజిజ్ఞాసువు,

---

[1] దీనిచేత సాంఖ్యోక్తమగు స్వతంత్ర-ప్రకృతి నిషిద్ధమగుచున్నది.
[2] ఈ మాయ అనుభవసిద్ధము. తటాలున దీనిని లేదనజాలము.
[3] శ్వే. ఉ. ౧-౧౦ చూ. దేవీ. ౧-౫౫ చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తేషాం జ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తిర్విశిష్యతే,
ప్రియో హి జ్ఞానినో ఽత్యర్థ మహం స చ మమ ప్రియః.

జిజ్ఞాసుః (తత్త్వజ్ఞానార్థి) అర్థ-అర్థీ (ఇహపరలోకముల ధనసుఖముల గోరువాడు) జ్ఞానీ చ (జ్ఞానియును) [అనువారు] మామ్ (నన్ను) భజంతే (భజించుచున్నారు). ౧౬

తేషామ్ (ఈ నలువురిలో) నిత్యయుక్తః (సర్వదా నాయందు సమాహితుడగువాడును) ఏకభక్తిః (ఏకనిష్ఠుడు, మన్నిష్ఠుడును) జ్ఞానీ (తత్త్వజ్ఞుడును అగువాడు) విశిష్యతే (శ్రేష్ఠుడు) హి (ఏమన) అహమ్ (నేను) జ్ఞానినః (జ్ఞానికి) అత్యర్థమ్ (అత్యంతము) ప్రియః (ప్రియుడను) స చ (అతడుకూడ) మమ (నాకు) ప్రియః (ప్రియుడు). ౧౭

అర్థకామి, తత్త్వజ్ఞాని అను పుణ్యాత్ములు నల్వురు నన్ను భజించుచున్నారు. ౧౬

ఈ నలువురుభక్తులలో నిత్యయుక్తుడును, ఏకనిష్ఠుడును అగు తత్త్వజ్ఞానియే శ్రేష్ఠుడు; ఏలయన నేను జ్ఞానికి అత్యంతము ప్రియుడను, జ్ఞానికూడ నాకు అత్యంతము ప్రియుడు. (శ్రీ వాసుదేవుడు జ్ఞానియొక్క ఆత్మయగుట చేత వాసుదేవుడు జ్ఞానికి ప్రియుడు. జ్ఞాని వాసుదేవుని ఆత్మయగుటచేత, జ్ఞాని వాసుదేవునకు ప్రియుడు.) ౧౭

---

[1] ద్రౌపదీ గజేంద్రాదులు ఆర్తభక్తులు; ఉద్ధవుడు జిజ్ఞాసువు, ధ్రువుడు అర్థకామి; ప్రహ్లాదుడు తత్త్వజ్ఞాని. అందు ఏకాంతభక్తి నిత్యయుక్తత్వములు జ్ఞానికొక్కనికే కలుగగలవు. ఏలయన, అతనికి దేహాభిమానము లేకుండుటచేత చిత్తవిక్షేపము కలుగదు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఉదారాః సర్వ ఏ వైతే జ్ఞానీ త్వాత్మైవ మే మతమ్,
ఆస్థితః స హి యుక్తాత్మా మా మే వానుత్తమాం గతిమ్.
బహూనాం జన్మనా మంతే జ్ఞానవా న్మాం ప్రపద్యతే,
వాసుదేవః సర్వ మితి స మహాత్మా సుదుర్లభః. ౧౯

ఏతే (వీరు) సర్వే ఏవ (అందఱునుగూడ) ఉదారాః (గొప్పవారె) తు (కాని) జ్ఞానీ (తత్త్వజ్ఞుడు) ఆత్మా ఏవ (నా ఆత్మస్వరూపుడే) [అని] మే (నా) మతమ్ (అభిప్రాయము) హి (ఏమన) సః (ఆ) యుక్తాత్మా (ఏకాగ్రచిత్తుడు) అనుత్తమామ్ (అతిఉత్తమమైన) గతిమ్ (గతిగ, గమ్యముగ) మాం ఏవ (నన్నే) ఆస్థితః (ఆశ్రయించుకొనియున్నాడు). ౧౮

బహూనామ్ (పెక్కు) జన్మనామ్ (జన్మముల) అంతే (చివఱ, సాధనఫలముగ) జ్ఞానవాన్ (తత్త్వజ్ఞాని) మామ్ (నన్ను) సర్వమ్ (చరాచరజగత్తంతయు) వాసుదేవః (వాసుదేవుడే) ఇతి (అని) ప్రపద్యతే (భజించును) [కనుక] సః (ఇట్టి) మహాత్మా (మహాత్ముడు) సుదుర్లభః (మిక్కిలి అరుదు). ౧౯

వీరందఱునుగూడ గొప్పవారు, నాకు ప్రియులును గూడ; ఏ భక్తుడును నాకప్రియుడు కాడు. కాని జ్ఞాని నాకత్యంతము ప్రియుడు. ఏమన, జ్ఞాని నా ఆత్మస్వరూపుడు—ఇది నా అభిప్రాయము. ఆత్మసమాహితుడగు ఈ జ్ఞాని నన్నే పరమగతిగ ఆశ్రయించుకొని యుండును: (అనగా, 'నేను భగవంతుడగు వాసుదేవుడను, స్వరూపముచే నేను అన్యుడను గాను' అను బుద్ధి జ్ఞానికి సర్వదా దృఢమై యుండును.) ౧౮

బహుజన్మముల సాధనాఫలముగ [పెక్కుజన్మముల యందు కొంచెము కొంచెముగ ఒనర్పబడిన పుణ్యఫలముగ] తుది జన్మమందు తత్త్వజ్ఞాని 'ఈ జగత్తు వాసుదేవుడే'

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కామై స్తై స్తైర్హృతజ్ఞానాః ప్రపద్యంతే ఽన్యదేవతాః,
తం తం నియమ మాస్థాయ ప్రకృత్యా నియతాః స్వయా.

తైః తైః (ఆయా) కామైః (పుత్రపశుస్వర్గాది విషయవాంఛలచే) హృత-జ్ఞానాః (నష్టవివేకులగువారు) తం తమ్ (ఆయా కోరికలకు తగిన) నియమమ్ (జప-ఉపవాసాది నియమములను) ఆస్థాయ (ఆచరించి) స్వయా (తమ) ప్రకృత్యా (స్వభావముచేత) నియతాః (వశీకృతులై) అన్యదేవతాః (వాసుదేవునికంటె ఇతరులగు దేవతలను) ప్రపద్యంతే (సేవించుచున్నారు). ౨౦

(బ్రహ్మమే)[౨] యని గ్రహించి [సర్వాత్మదృష్టియై] నన్ను భజించును. కనుక, [అపరిచ్ఛిన్నదృష్టియగు] ఇట్టి మహాపురుషుడు అత్యంతము దుర్లభుడు, (గీ: ౭-3 చూ.) ౧౯

[సకామకర్మపరులుగూడ పరమేశ్వరుని భజించి, కామముల బొంది క్రమముగ ముక్తులగుదురని వెనుక (గీ: 3-౧౦; ౪-3౦.) చెప్పబడినది. ఇప్పుడు, అత్యంతము రజస్తమోభిభూతు లగువారి నడవడి చెప్పబడు చున్నది:] పుత్రపశుస్వర్గాది వాంఛలచేత నష్టవివేకులగువారు జపోపవాసాదుల నాచరించుచు, తమ స్వభావానుగుణముగ వాసుదేవేతరములు, అనగా పరమాత్మేతరములగు భూతప్రేతయక్షాది దేవతా విశేషములను సేవించుచున్నారు. ౨౦

---

[౧] (అ) సర్వభూతాదివాసం చ యద్భూతేషు వస త్యపి,
సర్వానుగ్రహకత్వేన త దస్మ్యహం వాసుదేవః. -బ్రబిం.ఉ. ౨౨.

[౨] (ఆ) సర్వం ఖల్విదం బ్రహ్మ.—ఛాం. ఉ. 3-౧౪-౧.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యో యో యాం యాం తనుం భక్తః శ్రద్ధయార్చితుమిచ్ఛతి,
తస్య త స్యాచలాం శ్రద్ధాం తా మేవ విదధా మ్యహమ్.
స తయా శ్రద్ధయా యు క్త స్త స్యారాధన మీహతే,
లభతే చ తతః కామా న్మ యైవ విహితా న్హి తాన్. ౨౨

యః యః (ఏయే) భ క్తః (భ క్తుడు) యాం యామ్ (ఏయే) తనుమ్ (దేవతామూ ర్తిని) శ్రద్ధయా (శ్రద్ధతో) అర్చితుమ్ (ఆరాధింప) ఇచ్ఛతి (కోరునో) తస్య తస్య (ఆయాభ క్తునకు) తాం ఏవ (ఆయామూ ర్తులయందే) అచలాం (చలనము లేని, ఏకనిష్ఠమగు) శ్రద్ధామ్ (భ క్తిని) అహమ్ (నేను) విదధామి (కలుగ జేయుచున్నాడను). ౨౧

సః (ఆ భ క్తుడు) తయా (అట్టి) శ్రద్ధయాయు క్తః (శ్రద్ధాయు క్తుడై) తస్యాః ఆరాధనమ్ (ఆ దేవతారాధనమును) ఈహ తే (ఒనర్చును) తతః చ (ఆ దేవతనుండి) మయా ఏవ (నాచేత నే) విహితాన్ (విధింపబడిన) తాన్ (ఆ) కామాన్ (విషయములను) లభ తే హి (పొందుచున్నాడుకదా).

[దేవతా విశేషములను భజించువారిలో] ఏ యే భ క్తులు ఏ యే దేవమూర్తులను [అనగా దేవతానురూపమగు మదీయమూ ర్తిని] శ్రద్ధతో అర్చింప బూనుదురో, [అంతర్యామినగు] నేను ఆయా భ క్తులకు ఆయా దేవతారూపముల దృఢమగు భ క్తిని గలుగ జేయుచున్నాడను. (గీ : ౯-౨౩ చూ:) ౨౧

[తరువాత, విశేషదేవతారాధకుడగు] ఆ భ క్తుడు మత్ప్రసాదలబ్ధమగు శ్రద్ధతోగూడి, ఆ దేవతను ఆరాధించుచున్నాడు. మఱియు, [తద్దేవతాంతర్యామినగు] నాచే నిర్ణయింపబడిన ఆ కామ్యవిషయములను [నా కధీన

౧ ఏకో బహూనాం యో విదధాతి కామాన్ — శ్వే. ఉ. ౬-౧౩.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అంతవ త్తు ఫలం తేషాం త ద్భవ త్యల్పమేధసామ్,
భవిష్యేవ చ భూతానంతి మద్భక్తా యాంతి మా మపి.
ఇచ్ఛాద్వేషసముత్థేన ద్వంద్వమోహేన భారత,
సర్వభూతాని సమ్మోహం సర్గే యాంతి పరంతప.

అర్జున (పార్థా,)ల్ప మేధసామ్ (అల్పబుద్ధులగు) తేషామ్ (వారి) వర్తమానాని (ఇప్పుడు) అంతవత్ (అంతముగలది, అశాశ్వతము) భవతి నవియును అగు) భజః (దేవోపాసకులు) దేవాన్ (దేవతలను) యాంతి (ఎఱుగుదురు) తు మద్భక్తాః అపి (నా భక్తులన్ననో) మామ్ (నన్ను) (ఎఱుగడు). మన్నారు). ౨౩

పరంతపః (అవివేకులు) మమ (నా) అవ్యయమ్ (అక్షయమును) అను త్తమోఽ(ఉత్కృష్టమును) పరమ్ (సర్వకారణరూపమును, శ్రేష్ఠమును అగు) భావమ్ (స్వరూపమును) అజానంతః (ఎఱుగక) అవ్యక్తమ్ డును, నా రూపాంతరమును అగు] ఆ దేవతనుండి పడయు చున్నాడు. ౨౨

[ఇట్లు సర్వదేవతలును నా స్వరూపమును, వారి ఆరాధనము నా ఆరాధనమే యైనను, ఫలప్రదాతనుగూడ నేనే యై యున్నను, వారికని సాక్షాత్ నా భక్తులగువారికిని ఫలవైషమ్యమున్నది:] అల్పబుద్ధులగు వ్యక్తుల ఆరాధనా లబ్ధమగు ఆ ఫలము [నాచే నొసగబడినదే యైనను] అశాశ్వతము. దేవతోపాసకులు [వినాశయుక్తులగు] దేవతలనే పొందుచున్నారు మఱి నా భక్తులో, అనాదియు అనంతుడును, పరమానందరూపియు అగు నన్ను (భగవంతుని) బొందుచున్నారు. (గీ: ౯-౨౫ చూ:) ౨౩

[పరిశ్రమ సమానమేయైనను ఫలవైషమ్యమెక్కుడుగ తోచుచున్నపట్ల, అందఱును అన్యదేవతలను విడిచి నిన్నే

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నాహం ప్రకాశః సర్వస్య యోగమాయాసమావృతః,
మూఢో ఽయం నాభిజానాతి లోకో మామజమవ్యయమ్.

(నామరూపాతీతుడనగు) మామ్ (నన్ను) ధన మీహాత్తే,
ఆపన్నమ్ (పొందినవానిగ) మన్యంతే (తలచ తా ని హి తాన్. ౨౨
అహమ్ (నేను) యోగ-మాయా-సమా
కప్పబడియుంటజేసి) సర్వస్య (అందఱికిని) న ప్రకాశః (ఏయే) తనుమ్
[అందుచేత] అయమ్ (ఈ) మూఢః (మోహాచ్ఛన్న ఆరాధింప) ఇచ్ఛతి
అజమ్ (జన్మరహితునిగను) అవ్యయమ్ (క్షయరహితమూర్తులయండే)
(నన్ను) న అభిజానాతి (గ్రహింపజాలకున్నది). అహమ్ (నేను)
భజింపకున్నారేమి? అందువా :] అల్పబుద్ధుల ౨౧
మును, సర్వోత్తమమును అగు నాస్వరూపమును గ్రహింప
ప్రపంచాతీతుడను [విశుద్ధసత్త్వప్రధానమూర్తులను పెక్కింటిని
జగద్రక్షణార్థము లీలగ పరిగ్రహించువాడను] అగు నన్ను
దేహావిశిష్టునిగ [అనగా, మత్స్యకూర్మాది రూపముల వ్యక్త
మగు దేవతాంతరముగ] భావించుచున్నారు. [కనుక, నన్ను
సేవింపక ఇతర దేవతల నారాధించి అంతవంతములగు ఫలము
లను బొందుచున్నారు.] (గీ: ౯-౧౧ చూ:) ౨౪

[అల్పబుద్ధులగువారి అజ్ఞానమునకు కారణము:]
త్రిగుణాత్మకమగు మాయ[౧] చేత నావృతుడనై నే నందఱి
కును గోచరింపకున్నాను-కేవలము నాభక్తునికే ప్రకాశితుడ
నగుచున్నాడను. కనుక, మోహాంధమగు ఈ జగత్తు నా

---

౧ యోగమాయ-అనాది అనిర్వాచ్యమగు అజ్ఞానము. (ఆనందగిరి).
అచింత్యప్రజ్ఞావిలాసినియు, అఘటనఘటనాపటీయసియునగు మాయ.
(శ్రీధరస్వామి). ఆత్మసంకల్పానువిధాయిని యగు మాయ. (మధుసూదన
సరస్వతి).

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వేదాహం సమతీతాని వర్తమానాని చార్జున,
భవిష్యాణి చ భూతాని మాం తు వేద న కశ్చన. ౨౬
ఇచ్ఛాద్వేషసముత్థేన ద్వంద్వమోహేన భారత,
సర్వభూతాని సమ్మోహం సర్గే యాంతి పరంతప. ౨౭

అర్జున (పార్థా,) సమతీతాని (గతించినవియును) చ (మఱియును) వర్తమానాని (ఇప్పుడుండునవియును) భవిష్యాణి చ (మఱి కలుగబోవునవియును అగు) భూతాని (ప్రాణులనన్నిటిని) అహమ్ (నేను) వేద (ఎఱుగుదును) తు (కాని) మామ్ (నన్ను) కశ్చన (ఎవడును) న వేద (ఎఱుగడు). ౨౬

పరంతప (అర్జునా,) భారత (కౌంతేయా,) సర్గే (జన్మముతోడనే) ఇచ్ఛా-ద్వేష-సముత్థేన (ఇష్టానిష్టములచేతకలుగు) ద్వంద్వ-మోహేన (సుఖదుఃఖ నిమిత్తమగు బుద్ధిభ్రంశమున) సర్వభూతాని (ప్రాణులందఱును) సమ్మోహమ్ (మోహమును) యాంతి (పొందుచున్నారు). ౨౭

(ఈశ్వరుని) జన్మమృత్యురహితమగు అవ్యయస్వరూపమును గ్రహింపజాలకున్నది. ౨౫

[కాని, నేను సర్వోత్తముడను, నా జ్ఞానశక్తి అనావృతము.] పార్థా, నేను త్రికాలజ్ఞుడను—భూతభవిష్యద్వర్తమాన విషయములనన్నిటినిఎఱుగుదును. కాని, నన్ను (నాశరణాగతుడగు భక్తుడు తక్క) ఎవ్వరును ఎఱుగజాలరు.[1] ౨౬

పరంతపా, భారతా, ప్రాణుల స్థూలదేహ ముత్పన్నమైనతోడనే, ఇచ్ఛాద్వేషములనుండి సుఖదుఃఖాదులగు ద్వంద్వములు గలిగి, జీవులను సమ్మోహితుల నొనర్చుచున్నవి. [కనుక, వారు నన్నెఱుగజాలకున్నారు; మఱియు నన్ను భజించుచుండుట లేదు.] ౨౭

---

[1] శ్వే. ఉ. ౩-౧౯ చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యేషాం త్వంతగతం* పాపం జనానాం పుణ్యకర్మణామ్,
తే ద్వంద్వమోహనిర్ముక్తా భజంతే మాం దృఢవ్రతాః.
జరామరణమోక్షాయ మా మాశ్రిత్య యతంతి యే,
తే బ్రహ్మ త ద్విదుః కృత్స్న మధ్యాత్మం కర్మ చాఖిలమ్.

తు (కాని) యేషామ్ (ఏ) పుణ్యకర్మణామ్ (పుణ్యశీలురగు) జనానామ్(జనుల) పాపమ్(పాపము) అంతగతమ్ (క్షీణించినదో, సమాప్తప్రాయమైనదో) ద్వంద్వ-మోహ-నిర్ముక్తాః (సుఖదుఃఖాదులను బోలు పరస్పర విరుద్ధములగు ద్వంద్వమోహములనుండి విడివడిన) తే (ఆ) దృఢవ్రతాః(అస్ఖలితవ్రతులు) మామ్(నన్ను) భజంతే(భజించుచున్నారు). ౨౮
జరా-మరణ-మోక్షాయ (ముదిమి, చావులనుండి విడివడ) మామ్ (నన్ను, పరమేశ్వరుని) ఆశ్రిత్య (ఆశ్రయించి) యే (ఎవరు) యతంతి (సాధననొనర్చుచున్నారో) తే (వారు) తత్ (ఆ) బ్రహ్మ (బ్రహ్మమును) కృత్స్నమ్ (సమగ్రముగను) అధ్యాత్మమ్ (ప్రత్యగాత్మ విషయమును) అఖిలం చ (సమస్తమును) కర్మ (తత్సాధనభూతమునగు కర్మమును) విదుః (ఎఱుగుదురు, తెలిసికొనగలరు). ౨౯

[కాని, కొందఱు నిన్ను భజించుచున్నారే? దానికి కారణ మేమందువా?] ఏ పుణ్యాత్ముల పాపము (ప్రతిబంధకము) క్షీణించినదో, వారు ద్వంద్వమోహములనుండి విడివడి, ¹దృఢనిష్ఠతో నన్ను భజించుచున్నారు. ౨౮

[ఇట్లు వారు నన్ను భజించుచు, తెలిసికొనదగిన దాని నంతటిని దెలిసికొని కృతార్థు లగుచున్నారు.] జరామరణములనుండి ముక్తులు కాగోరి ఎవరు నన్నాశ్రయించి సాధన నొనర్చుచున్నారో వారు పరబ్రహ్మమును, [తత్ప్రా]

---

* యేషామంతగతమ్.

¹ 'పరమార్థతత్త్వ మిట్టిది, అన్యవిధము కాదు' అను దృఢనిశ్చయము. బృ. ఉ. ४-४-२३ చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సాధిభూతాధిదైవం మాం సాధియజ్ఞం చ యే విదుః,
ప్రయాణకాలే ఽపి చ మాం తే విదు ర్యుక్తచేతసః. ౩౦

ఇతి శ్రీమహాభారతే భీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతా సూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
(జ్ఞాన) విజ్ఞానయోగో నామ సప్తమో ఽధ్యాయః ॥౭॥

యే చ (మఱియు, ఎవరు) మామ్ (నన్ను) స-అధిభూత-అధిదైవమ్ (అధిభూత, అధిదైవములతోడను) స-అధియజ్ఞం చ (అధియజ్ఞముల తోడను) విదుః (ఎఱుగుదురో) తే (ఆ) యుక్త-చేతసః (సమాహిత చిత్తులు) ప్రయాణ-కాలే-అపి (మృత్యుకాలమునగూడ) మామ్ (నన్ను) విదుః (ఎఱుగగలరు). ౩౦

ప్తికి దోడగు దేహాదివ్యతిరిక్తమును శుద్ధమును అగు] ఆత్మను, [తత్సాధనభూతములగు] కర్మములనన్నిటిని [సరహస్యముగను] గ్రహింపగలుగుచున్నారు. ౨౯

మఱియు నెవ్వారు అధిభూత, అధిదైవ, అధియజ్ఞ ములతోగూడ నన్ను ప్రస్తుత ముపాసించుచున్నారో, సమాహితచిత్తులగు వారు నన్ను మృత్యుకాలమున గూడ — చిత్తవ్యాకులతనంది—విస్మరింపరు. (నా భక్తులు భ్రష్టులు కారు). (గీ: ౮-౭, ౧౪ వ్యా.) ౩౦

కృష్ణభక్త్యైవ యత్నేన బ్రహ్మజ్ఞాన మవాప్యతే,
ఇతి విజ్ఞానయోగాఖ్యే సప్తమే సంప్రకాశితమ్.

కృష్ణభక్తియే యత్నముతో బ్రహ్మజ్ఞానమును లభింపజేయు నని విజ్ఞానయోగ మను ఈ సప్తమాధ్యాయమున దెల్పబడినది.

శ్లోకసంఖ్య—౩౦. మొదటినుండి (౨౮౦+౩౦=) ౩౧౦.

---

౧ ఈ చివరి రెండుశ్లోకముల వ్యాఖ్య గీ. ౮-౩, ౪ శ్లోకముల జూడనగును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అష్టమాధ్యాయము

అక్షర బ్రహ్మయోగము

బ్రహ్మకర్మాదిభూతాని విదుః కృష్ణైకచేతసః,
ఇత్యుక్తం బ్రహ్మకర్మాది స్పష్టమష్టమ ఉచ్యతే.*

అర్జున ఉవాచ :

కిం తద్బ్రహ్మ కి మధ్యాత్మం కిం కర్మ పురుషోత్తమ,
అధిభూతం చ కిం ప్రోక్త మధిదైవం కి ముచ్యతే. ౧

అర్జునః (అర్జునుడు) ఉవాచ (పల్కెను):—పురుషోత్తమ (పురుష శ్రేష్ఠా,) తత్ బ్రహ్మ (ఆ బ్రహ్మము) కిమ్ (ఏది) అధ్యాత్మమ్ (అధ్యాత్మ మన) కిమ్ (ఏమి) కిం కర్మ (మఱియు, కర్మస్వరూప మెట్టిది) అధిభూతమ్ (అధిభూతమని) కిం ప్రోక్తమ్ (ఏది చెప్పబడినది) కిమ్ చ (మఱియు, ఏది) అధిదైవమ్ (అధిదైవమని) ఉచ్యతే (చెప్పబడుచున్నది?) ౧

[పూర్వాధ్యాయాంతమున భగవంతుడు నుడివిన బ్రహ్మకర్మాది సప్తపదార్థములవిషయమై ప్రశ్నించుచు] అర్జునుడు పల్కెను : పురుషోత్తమా, బ్రహ్మమన నేమి?

---

* శ్రీకృష్ణుని ఆశ్రయించి ఏకాగ్రచిత్తమున భజించువారు బ్రహ్మకర్మాధిభూతాదులను ఎఱుగగలరు—అని చెప్పబడినది. (గీ. ౭—౨౯, 30 చూ.) ఇప్పుడా బ్రహ్మకర్మాదులు వివరింపబడుచున్నవి.

౧ పురుషః—పూర్ణమనేన సర్వమితి పురుషః=ఈ విశ్వమెవని చేత పూర్ణమై (వ్యాప్తమై) యున్నదో అతడు పురుషుడు. పుంశయనాద్వా పురుషః=హృదయపురమున శయనించువాడు పురుషుడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అధియజ్ఞః కథం కో ఽత్ర దేహే ఽస్మిన్మధుసూదన,
ప్రయాణకాలే చ కథం జ్ఞేయో ఽసి నియతాత్మభిః. ౨

శ్రీ భగవానువాచ :

అక్షరం బ్రహ్మ పరమం స్వభావో ఽధ్యాత్మ ముచ్యతే,
భూతభావోద్భవకరో విసర్గః కర్మసంజ్ఞితః. ౩

మధుసూదన (కృష్ణా,) అస్మిన్ (ఈ) దేహే (శరీరమున) అధియజ్ఞః కః (అధిష్ఠాతయై వెలయువా డెవరు) అత్ర (ఈ శరీరమున) కథమ్ (ఎట్లు) [స్థితః] [వెలయుచున్నాడు] ప్రయాణకాలే చ (మఱియు, మృత్యుసమయమున) నియత-ఆత్మభిః (సంయతచిత్తులచేత) కథమ్ (ఎట్లు) [నీవు] జ్ఞేయః అసి (తెలియదగినవాడవగుదువు ?) ౨

శ్రీభగవాన్ (శ్రీకృష్ణుడు) ఉవాచ (పల్కెను):—అక్షరమ్ (వినాశములేనిది, మూలకారణమగునదియే) పరమమ్ (పరమమగు) బ్రహ్మ (బ్రహ్మము) స్వభావః (అది ప్రతిదేహమున ప్రత్యగాత్మభావమును బొందుటయే) అధ్యాత్మమ్ (అధ్యాత్మమని) ఉచ్యతే (చెప్పబడుచున్నది) భూత-భావ-ఉద్భవకరః (జీవుల సృష్టిస్థితులకు కారణమగు) విసర్గః (విసర్జనము, యజ్ఞముల దేవతల నుద్దేశించి ద్రవ్యాదుల నర్పించుటయే) కర్మ-సంజ్ఞితః (కర్మమని చెప్పబడుచున్నది). ౩

అధ్యాత్మ మన నేమి? కర్మ మన నేమి? అధిభూత, అధిదైవములని అనబడున వెవ్వి? (ఐదు ప్రశ్నలు) ౧

మధుసూదనా, (సమస్తకర్మములకును ఆధార మగు) ఈ శరీరము నధిష్ఠించి, నియమించుచు ఫలముల నొసగువా డెవడు? అత డెట్లు ఇద్దాన వెలయుచున్నాడు? అంతిమ సమయమున నియతచిత్తు లే యుపాయమున నిన్ను ఎఱుగ గలుగుచున్నారు? (మూడుప్రశ్నలు) ౨

శ్రీభగవానుడు పల్కెను : [నిత్యుడగు జీవునికంటె]

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అధిభూతం క్షరోభావః పురుష శ్చాధిదైవతమ్,
అధియజ్ఞో ఽహ మే వాత్ర దేహే దేహభృతాం వర. ౪

దేహభృతాం వర (శరీరధారులందఱిలోను శ్రేష్ఠుడవగు ఓ అర్జునుడా,) క్షరః (నశించునదియగు) [దేహాదులగు] భావః (పదార్థతతి) అధి-భూతమ్ (అధిభూతము, ప్రతిజీవుని అనుసరించియుండునది అని చెప్పబడును) పురుషః (హిరణ్యాగర్భుడు) అధిదైవతమ్ (అధిష్ఠాతయగు దేవత) చ (మఱియు) అత్ర దేహే (ఈ శరీరమున) అహం ఏవ (నేనే) అధి-యజ్ఞః (విష్ణువనంబడు యజ్ఞాధిష్ఠానదేవతను, యజ్ఞప్రవర్తకుడను, యజ్ఞఫలప్రదాతను). ౪

పరమమగు మూలకారణమే[1] బ్రహ్మమనబడుచున్నది. [ఇది అంశరూపమున ప్రతిదేహమున ప్రవేశించు] స్వభావమే[2] అనగా జీవుడే అధ్యాత్మ[3] మనబడుచున్నాడు. జీవుల జన్మస్థితులకు కారణమగు ద్రవ్యత్యాగరూపమగు యజ్ఞ మే కర్మమనబడుచున్నది.[4] (మొదటి మూడు ప్రశ్నలకు ప్రత్యుత్తరము)౩

నరశ్రేష్ఠుడవగు అర్జునా, శరీరాదులగు వినాశశీల

---

౧ జీవుడుకూడ అక్షరుడు అనగా వినాశము లేనివాడేయైనను అతనికిగూడ పరమకారణమగునదియే బ్రహ్మము. ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచంద్రమసౌ విధృతౌ తిష్ఠతః—బృ. ఉ. ౩-౮-౯. గార్గీ, ఈ అక్షరబ్రహ్మముయొక్క శాసనముననే సూర్యచంద్రులు ధరింపబడియున్నారు.

౨ స్వస్యైవ బ్రహ్మణ ఏవ అంశతయా జీవరూపేణ భవనం స్వభావః—బ్రహ్మముయొక్క స్వాంశమే జీవభావమును బొందుట స్వభావము. గీ. ౧౫-౭ చూ. —శ్రీధరస్వామి.

3 స ఏవ ఆత్మానం దేహం అధికృత్య భోక్తృత్వేన వర్తమానోఽధ్యాత్మశబ్దేనోచ్యతే—దేహమున కధికారియై భోక్తృరూపమున వెలయువాడే అధ్యాత్మమనబడుచున్నాడు. —శ్రీధరస్వామి.

౪ గీ. ౩-౧౪ చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అంతకాలే చ మా మేవ స్మర న్ముక్త్వా కలేబరమ్,
యః ప్రయాతి స మద్భావం యాతి నా స్త్యత్ర సంశయః.

అంత-కాలే చ (మఱియు, మృత్యుసమయమున) మాం ఏవ (నన్నే) స్మరన్ (స్మరించుచు) కలేబరమ్ (శరీరమును) ముక్త్వా (త్యజించి) యః (ఎవడు) ప్రయాతి (పోవునో) సః (అతడు) మత్-భావమ్ (నా స్వరూపమును) యాతి (పొందును) అత్ర (ఈ విషయమున) సంశయః (సందేహము) న అస్తి (లేదు). ౫

పదార్థములే అధిభూతమని[౧] చెప్పబడుచున్నవి. పురుషుడు అనగా, నిజాంశభూతులగు సర్వదేవతలకును అధిపతియును, సూర్యమండల మధ్యవర్తియును అగు వైరాజపురుషుడు (హిరణ్యగర్భుడు) అధిదైవతము[౨]—సమస్తదేవతల అధిష్ఠాత. ఈ శరీరమున[3] అంతర్యామిరూపమున వెలయునట్టి నేనే అధియజ్ఞమను[౪] — విష్ణువనబడు[౫] యజ్ఞాధిష్ఠానదేవతను, యజ్ఞప్రవర్తకుడను, యజ్ఞఫలదాతను. (గీ: ౯-౨౪ చూ.) ౪

[నియతచిత్తులగువారు అంత్యకాలమున నిన్నెట్లు ఎఱుగగలరు? అను ప్రశ్నకు ప్రత్యుత్తరముగ, ఆ ఎఱిగెడి రీతిని తత్ఫలమును జెప్పుచున్నాడు:] అవసానకాలమున

---

౧ క్షరో వినశ్వరో, భావో దేహాదిపదార్థః, భూతం ప్రాణిమాత్ర మధికృత్య భవ తీతి అధిభూతం ఉచ్యతే—దేహాదులు నశ్వర పదార్థములు, అవి ప్రతి జీవుని అనుసరించియున్నవి, వానినే అధిభూత మందురు. —శ్రీధరస్వామి.

౨ పురుషో వైరాజః సూర్యమండలవర్తీ స్వాంశభూతసర్వదేవతానామధిపతిః అధిదైవతం ఉచ్యతే—సూర్యమండలమున వెలయువాడును, నిజాంశభూతులగు సర్వదేవతల అధిపతియును అగు విరాట్పురుషుడు అధిదైవతము = అధిష్ఠానదేవత. యథా: స వై శరీరీ ప్రథమః స వై పురుష ఉచ్యతే, ఆది కర్తా స భూతానాం బ్రహ్మాగ్రే సమవర్తత.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యం యం వాపి స్మర న్భావం త్యజ త్యంతే కలేబరమ్,
తం త మే వైతి కౌంతేయ సదా తద్భావభావితః. ౬

అంతే (మరణసమయమున) యం యం వా అపి (ఏయే) భావమ్ (భావమును, దేవతావిశేషమును) స్మరన్ (తలచుచు) కలేబరమ్ (శరీరమును) త్యజతి (వదలుచున్నాడో) కౌంతేయ (అర్జునా,) సదా (ఎల్లప్పుడును) తత్-భావ భావితః (ఆ దేవతాభావమును బొందినవాడు) తం తం ఏవ (ఆయా దేవతనే) ఏతి (పొందును). ౬

ఎవడు నన్ను [అంతర్యామిగను, పరమేశ్వరునిగను] స్మరించుచు, శరీరమును విడచి [అర్చిరాదిమార్గమున] ప్రయాణమొనర్చుచున్నాడో అతడు నా భావమునే (రూపమును, ముక్తిని) బొందును—ఈ విషయమున సందేహము లేదు.† ౫

కౌంతేయా, (అదియునుగాక), అంత్యకాలమున ఎవడెవడేయే దేవతాభావమును [లేక అన్యవిషయమును]

(తై. సం. ౧. ౪. ౮. ౩). అతడు ప్రథమశరీరి. అతని నే పురుషుడందురు. సర్వభూతములకు ఆదికర్తయగు ఆ బ్రహ్మయే మొదట ఉండెను.

౩ అసంగత్వాది గుణవిశిష్టుడును, జీవవ్యతిరిక్తుడును అగు అంతర్యామి దేహాంతర్వర్తి యని శ్రుతిప్రసిద్ధము. చూ: ముం. ఉ. ౩-౧-౧. నీవు నరశ్రేష్ఠుడవగుటచేత ఇట్టి అంతర్యామిని దెలిసికొన దగుదువు అని విశేషసంబోధన సూచించుచున్నది. —శ్రీధరస్వామి.

౪ అస్మిన్దేహే స్థితః అహమేవ అధియజ్ఞః, యజ్ఞస్య అధిష్ఠాత్రీ దేవతా, యజ్ఞాదికర్మప్రవర్తకః తత్ఫలదాతా చ—ఈ శరీరమున వెలయు నేనే అధియజ్ఞుడను, యజ్ఞాధిష్ఠానదేవతను, యజ్ఞాది కర్మప్రవర్తకుడను, తత్ఫలదాతను. —శ్రీధరస్వామి.

* యజ్ఞో వై విష్ణుః—తై. సం. ౧. ౭. ౪.

† స్మరణము జ్ఞానోపాయము, మద్భావాపత్తి ఫలము అని అభిప్రాయము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తస్మా త్సర్వేషు కాలేషు మా మనుస్మర యుధ్య చ,
మ య్యర్పితమనోబుద్ధి ర్మా మే వైష్య స్యసంశయమ్.*౭
అభ్యాసయోగయుక్తేన చేతసా నాన్యగామినా,†
పరమం పురుషం దివ్యం యాతి పార్థానుచింతయన్. ౮

తస్మాత్ (కనుక) సర్వేషు కాలేషు (అన్నివేళలయందు) మామ్ (నన్ను) అనుస్మర (స్మరించుచుండుము) యుధ్య చ (మఱియు, యుద్ధము నొనర్పుము) మయి (నాయందు) అర్పిత-మనః-బుద్ధిః (మనోబుద్ధుల నర్పించినవాడవై) అసంశయమ్ (నిస్సందేహముగ) మామ్ ఏవ (నన్నే) ఏష్యసి (పొందెదవు). ౭

పార్థ (అర్జునా,) అభ్యాస-యోగ-యుక్తేన (అభ్యాసమను ఉపాయముతో కూడినదియును) న అన్యగామినా (ఇతరవిషయములదెసకు పోవనిదియును అగు) చేతసా (చిత్తముతో) అనుచింతయన్ (స్మరించుచున్న) పరమమ్ (ఉత్తముడును) దివ్యమ్ (జ్యోతిర్మయుడునునగు) పురుషమ్ (పరమేశ్వరుని) యాతి (పొందును). ౮

చింతించుచు శరీరమును విడుచుచున్నాడో, అతడాయా దేవతా భావమునే [లేక అన్యవిషయమునే] పొందుచున్నాడు. ౬

[పూర్వవాసనలే అంత్యకాలస్మృతికి కారణములగుచున్నవి, మఱియు అప్పుడు వివశుడగు జీవునకు స్మరణ ప్రయత్నముండదు.] కనుక, నిరంతరము నీవు నన్ను గూర్చి తలపోయుచుండుము; [ఈ నిరంతరస్మరణ చిత్తశుద్ధి లేనిచో కలుగదు, కనుక చిత్తశుద్ధినిమిత్తము స్వధర్మమగు] యుద్ధమునుగూడ నొనర్పుము. నాయందు మనోబుద్ధుల నర్పించిన నిస్సందేహముగ నీవు నన్నే పొందెదవు. ౭

[నిరంతరస్మరణకు అభ్యాసమే అంతరంగసాధనము

---

* అసంశయః. † చేతసానన్యగామినా.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కవిం పురాణ మనుశాసితార
మణోరణీయాంస మనుస్మరే ద్యః,
సర్వస్య ధాతార మచింత్యరూప
మాదిత్యవర్ణం తమసః పరస్తాత్. ౯
ప్రయాణకాలే మనసాచలేన
భక్త్యా యుక్తో యోగబలేన చైవ,
భ్రువో ర్మధ్యే ప్రాణ మావేశ్య సమ్యక్
స తం పరం పురుష ముపైతి దివ్యమ్. ౧౦

ప్రయాణ-కాలే (మృత్యుసమయమున) భక్త్యా యుక్తః (భక్తి యుక్తుడై) అచలేన మనసా (ఏకాగ్రచిత్తమున) యోగ-బలేన (ధ్యానాభ్యాసలబ్ధమగు చిత్తస్థైర్యముతో) భ్రువోః మధ్యే చ ఏవ (భ్రూమధ్యమననే) ప్రాణమ్ (ప్రాణమును) సమ్యక్ (సంపూర్ణముగ) ఆవేశ్య (నిల్పి, ధారణచేసి) యః (ఎవడు) సర్వస్య (అందఱి) ధాతారమ్ (కర్మఫలదాతయును) కవిమ్ (సర్వజ్ఞుడును) పురాణమ్ (ప్రాచీనుడు, అనాదియును) అనుశాసితారమ్ (విశ్వనియంతయును) అణోః (సూక్ష్మమగుదానికంటెను) అని సూచింపబడుచున్నది:] పార్థా, అభ్యాస - యోగముతోఁ గూడినదియును, ఇతరవిషయముల దెసకు బోవనిదియును అగు చిత్తమున జ్యోతిర్మయుడును, పరమపురుషుడును అగు భగవంతుని నిరంతరము ధ్యాన మొనర్చుచున్న యెడల, తప్పక యోగి అతనినే పొందగలడు. ౮

[అనుస్మరణీయుడగు పురుషుని స్వరూపము వర్ణింపబడుచున్నది:] సర్వవిద్యానిర్మాతయును, సనాతనుడును, విశ్వనియంతయును, సూక్ష్మములగు ఆకాశాదులకంటెను

---

[౧] సజాతీయ ప్రత్యయప్రవాహము—విలక్షణ ప్రత్యయరహితమగు తుల్యప్రత్యయము—మరల మరల ఆవృత్తమైన అభ్యాసమనబడును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

య దక్షరం వేదవిదో వదంతి
విశంతి య ద్యతయో వీతరాగాః,
య దిచ్ఛంతో బ్రహ్మచర్యం చరంతి
త త్తే పదం సంగ్రహేణ ప్రవక్ష్యే. ౧౧

అణీయాంసమ్ (సూక్ష్మతరుడును) అచింత్య-రూపమ్ (అచింత్యస్వరూపుడును) ఆదిత్య-వర్ణమ్ (సూర్యునివలె స్వప్రకాశుడు, జ్యోతిష్మంతుడును) తమసః (మోహాంధకారమునకు) పరస్తాత్ (అవలనుండువాడునునగు) [పురుషుని] అనుస్మరేత్ (స్మరించునో) సః (అతడు) తమ్ (ఆ) పరమ్ (శ్రేష్ఠుడును) దివ్యమ్ (జ్యోతిర్మయుడునునగు) పురుషమ్ (పురుషుని, పరమేశ్వరుని) ఉపైతి (పొందును). ౮-౧౦

వేద-విదః (వేదజ్ఞులు) యత్ (దేనిని) అక్షరమ్ (అవినాశియగు పురుషుడని) వదంతి (చెప్పుచున్నారో) వీత-రాగాః (విషయాసక్తిశూన్యులు, నిస్పృహులగు) యతయః (యతులు) యత్ (దేనియందు) విశంతి (ప్రవేశించుచున్నారో) యత్ (దేనిని) ఇచ్ఛంతః (తెలిసికొనగోరి) బ్రహ్మచర్యమ్ (బ్రహ్మచర్యమును) చరంతి (ఒనర్చుచున్నారో) తత్ (ఆ) పదమ్ (బ్రహ్మపదమును) తే (నీకు) సంగ్రహేణ (సంక్షిప్తముగ) ప్రవక్ష్యే (చెప్పెదను). ౧౧

సూక్ష్మతిరుడును, మలినయుక్తములగు మనోబుద్ధుల కగోచరుడును, సూర్యునివలె స్వప్రకాశస్వరూపుడును, అజ్ఞానాంధకారమగు ప్రకృతి కావలనుండువాడును, సర్వపోషకుడును, నగు పరమేశ్వరుని ఎవడు మృత్యుసమయమున భక్తియుక్తుడై ఏకాగ్రచిత్తమున ధ్యానాభ్యాసలబ్ధమగు చిత్తస్థైర్యముతో, భ్రూమధ్యమున ప్రాణము నిరోధించి, స్మరించునో, అత డా జ్యోతిర్మయుడగు పరమేశ్వరుని బొందును. ౮-౧౦

[ఓంకారాభ్యాసశ్రేష్ఠత్వము సూచింపబడుచున్నది:]

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సర్వద్వారాణి సంయమ్య మనో హృది నిరుధ్య చ,
మూర్ధ్న్యాధా యాత్మనః ప్రాణ మాస్థితో యోగధారణామ్.
ఓ మి త్యేకాక్షరం బ్రహ్మ వ్యాహర న్మా మనుస్మరన్,
యః ప్రయాతి త్యజ న్దేహం స యాతి పరమాం గతిమ్.

సర్వ-ద్వారాణి (ఇంద్రియముల నన్నిటిని) సంయమ్య (నియమించి) మనః (మనస్సును) హృది (హృదయ పుండరీకమున) నిరుధ్య చ (నిలిపి) ప్రాణమ్ (ప్రాణమును) మూర్ధ్ని[1] (భ్రూయుగమధ్యమున) ఆధాయ (ఉంచి) ఆత్మనః యోగ-ధారణామ్ (ఆత్మయోగమున) ఆస్థితః (వెలయుచు) ఓమ్ ఇతి (ఓమ్ అను) ఏక-అక్షరం-బ్రహ్మ (ఏకాక్షర బ్రహ్మమును) వ్యాహరన్ (ఉచ్చరించుచు) మామ్ (నన్ను) అనుస్మరన్ (స్మరించుచు) దేహమ్ (శరీరమును) త్యజన్ (వీడి) యః (ఎవడు) ప్రయాతి (ప్రయాణమొనర్చుచున్నాడో) సః (అతడు) పరమామ్ (ఉత్తమమగు) గతిమ్ (గతిని, మోక్షమును) యాతి (పొందుచున్నాడు). ౧౨-౧౩

వేదజ్ఞులెద్దానిని అక్షరపురుషుడని వర్ణించుచున్నారో, నిస్పృహులగు యతు లెద్దానిని బొందుచున్నారో జిజ్ఞాసువు లెద్దానిని బొందగోరి [గురుగృహమున] బ్రహ్మచర్యవ్రతమును పాలించుచున్నారో, గమ్యమగు ఆ బ్రహ్మమును గురించి నీకు సంక్షేపించి చెప్పుచున్నాను. (కఠ.ఉ. ౧-౨-౧౫ చూ:)౧౧

ఇంద్రియముల నన్నిటిని నియమించి, [అనగా, బాహ్యవిషయగ్రహణ మొనర్పక] మనస్సును హృదయమున నిల్పి, [అనగా, బాహ్యవిషయ స్మరణమును గూడ నొనర్పక] భ్రూమధ్యమున ప్రాణమును స్థాపించి, ఆత్మ

[1] 'మూర్ధ్ని' అనుచోట కొందఱు వ్యాఖ్యాతలు సహస్రారమని వ్యాఖ్యాన మొనర్చియున్నారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అనన్యచేతాః సతతం యో మాం స్మరతి నిత్యశః,
తస్యాహం సులభః పార్థ నిత్యయుక్తస్య యోగినః. ౧౪
మా ముపేత్య పున ర్జన్మ దుఃఖాలయ మశాశ్వతమ్,
నాప్నువంతి మహాత్మానః సంసిద్ధిం పరమాం గతాః. ౧౫

అనన్య-చేతాః (ఏకాగ్రచిత్తుడై) యః (ఎవడు) మామ్ (నన్ను) నిత్యశః (అనుదినము, దీర్ఘకాలము, యావజ్జీవము) సతతమ్ (నిరంతరము) స్మరతి (స్మరించునో) పార్థ (అర్జునా,) అహమ్ (నేను) తస్య (ఆ నిత్య-యుక్తస్య (సమాహితచిత్తుడగు) యోగినః (యోగికి) సులభః (సులభుడను). ౧౪

పరమామ్ (సర్వోత్తమమగు) సంసిద్ధిమ్ (సిద్ధిని, మోక్షమును) గతాః (పొందిన) మహాత్మానః (మహాత్ములగువారు) మామ్ (నన్ను) ఉపేత్య (చేరి) దుఃఖాలయమ్ (దుఃఖస్థానమును) అశాశ్వతమ్ (అనిత్యమునుఅగు) పునర్జన్మ (పునర్జన్మమును) న ఆప్నువంతి (పొందరు). ౧౫

యోగమున వెలయుచు బ్రహ్మప్రతీకము [బ్రహ్మవాచకము] ను, ఏకాక్షరమును అగు ఓంకారము నుచ్చరించుచు, నన్ను స్మరించుచు, శరీరమును వీడి [అర్చిరాదిమార్గమున] ప్రయాణమొనర్చువాడు శ్రేష్ఠమగు గతిని బొందుచున్నాడు. (కఠ. ఉ. ౨-౬-౧౬ చూ:) ౧౨-౧౩

ఎవడు అనన్యచిత్తుడై నన్ను యావజ్జీవము నిరంతరము స్మరించుచుండునో, సదా సమాహితచిత్తుడగు ఆ యోగికి నేను సహజలభ్యుడను.[౧] (గీ: ౯-౩౪ చూ:) ౧౪

[నీవు సులభుడవైన లాభమేమందువా?] పరమ

---

౧ స తు దీర్ఘకాలనైరంతర్యసత్కారాసేవితో దృఢభూమిః. (యో. సూ. ౧-౧౪). ఆవృత్తిరసకృదుపదేశాత్. (వే. సూ. ౪-౧-౧). ఆప్రయాణాత్తత్రాపి దృష్టమ్—(వే. సూ. ౪-౧-౧౨).

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆబ్రహ్మభువనా ల్లోకాః పునరావర్తినో ఽర్జున,
మా ముపేత్య తు కౌంతేయ పున ర్జన్మ న విద్యతే. ౧౬

అర్జున (పార్థా,) ఆబ్రహ్మ-భువనాత్ [భూలోకమునుండి] (సత్యలోకము అనగా, బ్రహ్మలోకమువఱకుగల) లోకాః (లోకములన్నియును) పునరావర్తినః (పునరావృత్తి అనగా, పునర్జన్మముతోఁగూడినవి) తు (కాని) కౌంతేయ (అర్జునా,) మామ్ (నన్ను) ఉపేత్య (పొందిన) పునర్జన్మ (మరలజన్మము) న విద్యతే (ఉండదు, కలుగదు). ౧౬

సిద్ధిని అనగా మోక్షమును బొందిన మహాత్ములు నన్ను జేరి, దుఃఖస్థానమును అనిత్యమును అగు పునర్జన్మమును (అనగా, పునర్జన్మమునకు ఆకరములగు ఇతర లోకములను) బొందరు. ౧౫

అర్జునా, (భూలోకమాదిగ) బ్రహ్మలోకమువఱకుగల[౧] లోకములన్నియును పునరావృత్తితోఁ గూడుకొనినవి. కాని, కౌంతేయా, నన్ను బొందినవారికి మరల జన్మము లేదు.[౨] (వే. సూ. ౪-౪-౨౨ చూ; గీ: ౯-3 చూ:) ౧౬

---

[౧] భూః, భువః, స్వః, మహః, జనః, తపః, సత్య (బ్రహ్మ) ములనునవి లోకములు. —భా. ౧౧-౧౪-౧౧, ౧౨ చూ.

[౨] సగుణబ్రహ్మోపాసనమును మోక్షాకాంక్షతో నొనర్చి, బ్రహ్మలోకమున కరుగ నట జ్ఞానము లభించినవారికే మోక్షము లభించుచున్నది- దీనిని క్రమముక్తి యందురు. కాని, భోగేచ్ఛతోఁ గర్మముల నొనర్చినవారు అటనుండి తిరిగి వచ్చుచున్నారు. కల్పాంతప్రళయమున మొదట జేర్కొనబడినవారు బ్రహ్మతోఁబాటు ముక్తి నందుచున్నారు. కనుక, బ్రహ్మలోకముగూడ అనిత్యము, పునరావృత్తిశీలము అని గమనించునది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సహస్రయుగపర్యంత మహ ర్య ద్బ్రహ్మణో విదుః,
రాత్రిం యుగసహస్రాంతాం తే ఒహోరాత్రవిదో జనాః.
అవ్యక్తా ద్వ్యక్తయః సర్వాః ప్రభవం త్యహరాగమే,
రాత్ర్యాగమే ప్రలీయంతే తత్రై వావ్యక్తసంజ్ఞకే. ౧౮

అహః-రాత్ర-విదః (దివారాత్రములతత్త్వము నెఱిగినవారగు) తే (ఆ) జనాః (యోగిజనులు) బ్రహ్మణః (బ్రహ్మకు) యత్ (ఏది) అహః (దినమో) తత్ (దానిని) సహస్ర-యుగ-పర్యంతమ్ (వేయియుగముల పరిమితిగలదానినిగను) రాత్రీమ్ (రాత్రిని) యుగ-సహస్ర-అంతామ్ (సహస్రయుగపరిమితిగలదానినిగను) విదుః (ఎఱుగుదురు). ౧౭

అహరాగమే (బ్రహ్మయొక్క పగలు వచ్చినతోడనే) అవ్యక్తాత్ (అవ్యక్తమునుండి, కార్యముయొక్క అవ్యక్తరూపమగు కారణమునుండి) సర్వాః వ్యక్తయః (చరాచరవస్తువులన్నియును) ప్రభవంతి (జన్మించుచున్నవి) రాత్ర్యాగమే (బ్రహ్మముయొక్క రాత్రి వచ్చుటతోడనే) తత్ర ఏవ (దానియందే) అవ్యక్తసంజ్ఞకే (అవ్యక్తమనబడు కారణముననే) ప్రలీయంతే (విలీనమగుచున్నవి). ౧౮

సహస్రయుగ పరిమితమగు బ్రహ్మదేవుని దినమును,[౧] అట్టిదేయగు రాత్రిని ఎఱిగిన యోగిజనులే, దివారాత్రముల తత్త్వము నెఱిగినవారు. [చంద్రసూర్యుల మానమును బట్టి ఎఱుగువారు కారు, వారు అల్పజ్ఞులు.] ౧౭

బ్రహ్మయొక్క పగలు వచ్చినతోడనే చరాచరములగు వస్తువులన్నియును అవ్యక్తమునుండి అభివ్యక్తినందు

---

[౧] చతుర్యుగసహస్రం తు బ్రహ్మణో దినముచ్యతే.---(వి. పు.) నాలుగు సహస్రయుగములు బ్రహ్మకు ఒకదినము (పదిరెండుగంటలు) అగుచున్నవి. రాత్రి ఇట్లే వేఱుగ. ఇట్టి దివారాత్రి గణన ననుసరించి బ్రహ్మయొక్క ఆయువు శతవర్షము. ఇట యుగశబ్దమునకు సత్య, త్రేతా, ద్వాపర, కలియుగములు నాలుగును అని అర్థము. —మను. ౧-౭౩ చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

భూతగ్రామః స ఏ వాయం భూత్వా భూత్వా ప్రలీయతే,
రాత్ర్యాగమే ఽవశః పార్థ ప్రభవ త్యహరాగమే. ౧౯
పర స్తస్మాత్తు భావో ఽన్యో ఽవ్యక్తో ఽవ్యక్తా త్సనాతనః,
యః స సర్వేషు భూతేషు నశ్యత్సు న వినశ్యతి. ౨౦

పార్థ (అర్జునా,) సః ఏవ (పూర్వముండిన) అయమ్ (ఈ) భూత గ్రామః (ప్రాణిసమూహమే) భూత్వాభూత్వా (మరలమరలపుట్టి) రాత్రి-ఆగమే (బ్రహ్మయొక్క రాత్రి అయినప్పుడు) ప్రలీయతే (లయమందుచున్నది) అహరాగమే (బ్రహ్మయొక్కపగలుఅయిన) అవశః (తమ తమ కర్మముల కధీనమై) ప్రభవతి (పుట్టుచున్నది). ౧౯

తు (కాని) తస్మాత్ (ఆ) అవ్యక్తాత్ (ప్రజాపతి నిద్రారూపమగు అవ్యక్తముకంటె) పరః (వేఱగు) అన్యః (మఱియొక) అవ్యక్తః (ఇంద్రియాగోచరమును) సనాతనః (అనాదియునగు) యః (ఏ) భావః (బ్రహ్మస్వరూపము) [కలదో] సః (అది) సర్వేషు భూతేషు (సమస్తభూతములును) నశ్యత్సు (వినష్టమైనను) న వినశ్యతి (వినాశముబొందదు). ౨౦

చున్నవి; రాత్రి అయినతోడనే ఆ అవ్యక్తకారణముననే చరాచరవస్తుజాతమంతయు లయమందుచున్నది. ౧౮

పార్థా, (పూర్వకల్పమునందుండిన) ఆ భూతసమూహమే మరలమరల పుట్టుచు బ్రహ్మయొక్క రాత్రి అయినతోడనే లయమందుచున్నవి; మఱియు, బ్రహ్మయొక్క పగలు అయినతోడనే తమతమ కర్మములకు లోనై మరల జన్మించుచున్నవి. (మను. ౧-౫౨ చూ.) ౧౯

(అక్షరబ్రహ్మయొక్క స్వరూప మీ రెండుశ్లోకముల వర్ణింపబడుచున్నది.) ప్రజాపతి నిద్రావస్థయగు అవ్యక్తము

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అవ్యక్తో౽క్షర ఇత్యుక్త స్తమాహుః పరమాం గతిమ్.
యం ప్రాప్య న నివర్తంతే తద్ధామ పరమం మమ. ౨౧

[యః] (ఏది) అవ్యక్తః (ఇంద్రియాగోచరమును) అక్షరః (వినాశరహితమును) ఇతి ఉక్తః (అని చెప్పబడినదో) తమ్ (దానినే) పరమామ్ (శ్రేష్ఠమగు) గతిమ్ (గతియని) ఆహుః (అందురు) యమ్ (ఏ అక్షరమును) ప్రాప్య (పొందిన) [జీవులు] న నివర్తంతే (తిరిగి వచ్చుచుండుటలేదో) తత్ (అది) మమ (నా, విష్ణుని) పరమమ్ (శ్రేష్ఠమగు) ధామ (పదము, స్వరూపము). ౨౧

కంటె వేఱగునదియు, చక్షురాది ఇంద్రియముల కగోచరమును, స్వతంత్రమును అగు ఏ చేతనబ్రహ్మస్వరూపము కలదో, అయ్యది స్థావరజంగమాదులగు సర్వభూతములు నశించినను నశింపదు. ౨౦

వినాశరహితుడు, ఇంద్రియాతీతుడు, అక్షరబ్రహ్మము —అని ఎవనిని గుఱించి శాస్త్రము వర్ణించుచున్నదో,[౨] అతనినే [జీవుడు] శ్రేష్ఠగతియనికూడ అందురు.[3] ఏ అక్షరము నెఱింగిన మరల ఈ సంసారమునకు తిరిగి వచ్చుట యనునది లేదో, అదియే నా (విష్ణుని) పరమపదము.[4] ౨౧

---

౧ పూర్వశ్లోకమున ఈ స్థితి అవ్యక్తనామమున పేర్కొనబడినది.

౨ అక్షరాత్సంభవతీహ విశ్వమ్—ముం. ఉ. ౧-౧-౭.

3 పురుషాన్న పరం కించిత్సా కాష్ఠా సా పరా గతిః.
—కఠ. ఉ. ౧-౩-౧౧.

4 తద్విష్ణోః పరమం పదమ్—పద్యతే గమ్యతే ఇతి పదమ్—ప్రాప్యవస్తువు. విష్ణునిపదము—విష్ణువే పదము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పురుషః స పరః పార్థ భక్త్యా లభ్య స్త్వనన్యయా,
యస్యాంతఃస్థాని భూతాని యేన సర్వ మిదం తతమ్.
యత్ర కాలే త్వనావృత్తి మావృత్తిం చైవ యోగినః,
ప్రయాతా యాంతి తం కాలం వక్ష్యామి భరతర్షభ. ౨౩

పార్థ (అర్జునా,) భూతాని (జీవులందఱును) యస్య (ఎవని) అంతఃస్థాని (లోపల వెలయుచుందురో) యేన (ఎవనిచేత) ఇదమ్ (ఈ) సర్వమ్ (జగత్తుఅంతయును) తతం తు (వ్యాప్తమైయున్నదో) సః (ఆ) పరః (పరుడైన) పురుషః (పురుషుని, పరమేశ్వరుని) అనన్యయా (ఏకాంతమగు) భక్త్యా (భక్తిచేత) లభ్యః (పొందనగును). ౨౨

భరతర్షభ (భరతశ్రేష్ఠా,) యత్ర కాలే (ఏ కాలమున, ఏ మార్గమున) ప్రయాతాః తు (ప్రయాణమొనర్చిన) యోగినః (ఉపాసకులును,

పార్థా, సమస్తభూతములును ఎవ్వనియందు వెలయుచున్నవో, [కారణభూతుడగు] ఎవ్వనిచే ఈ జగత్తంతయు పరివ్యాప్తమైయున్నదో, ఆ పరమేశ్వరుని, అనన్యమగు భక్తిచేత బొందనగును. (గీ: ౧౧-౫౪ చూ:) ౨౨

[పరమేశ్వరోపాసకులు తత్పదమును బొంది, మరల జన్మము నందరు, ఇతరులు జన్మింతురు,...అని చెప్పబడినది. ఇక, ఏమార్గమున అరిగిన వారు జన్మించునదియు, మఱి ఏ మార్గము ననుసరించిన వారు జన్మింపనిదియు చెప్పబడుచున్నది:] భరతర్షభా, ఏ కాలమున[౧] మృతులైన ఉపా

---

౧ ఇచ్చటి కాలశబ్దమునకు మార్గమని అర్థము.—గీతోక్తమగు మార్గద్వయమున ఇతరదేవతలకంటె, కాలాభిమానిదేవతల సంఖ్యయే ఎక్కుడు. ఇదేకారణమున, అగ్నియును జ్యోతియును కాలసంబంధములు కాకపోయినను, కాలసూచకములే యగుచున్నవి. మామిడిచెట్లు ఎక్కుడుగ నుండిన, మామిడితోట యనబడునట్లు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అగ్ని ర్జ్యోతి రహః శుక్ల షణ్మాసా ఉత్తరాయణమ్,
తత్ర ప్రయాతా గచ్ఛంతి బ్రహ్మ బ్రహ్మవిదో జనాః. ౨౪

కర్మిష్ఠులును) [యథాక్రమమున] అనావృత్తిమ్ (ముక్తిని) ఆవృత్తిం చ (పునర్జన్మమును) యాంతి ఏవ (పొందెదరో) తమ్ (ఆ) కాలమ్ (కాలమునుగురించి) వక్ష్యామి (చెప్పెదను). ౨౩

అగ్నిః (అగ్ని) జ్యోతిః (జ్యోతి) అహః (దినము) శుక్లః (శుక్లపక్షము) షణ్మాసాః ఉత్తరాయణమ్ (ఆఱుమాసములుగల ఉత్తరాయణమునుగల) తత్ర (ఆ మార్గమున) ప్రయాతాః (ప్రయాణమొనర్చిన) బ్రహ్మవిదః (సగుణబ్రహ్మోపాసకులు అగు) జనాః (జనులు) బ్రహ్మ (బ్రహ్మమును) గచ్ఛంతి (పొందుచున్నారు). ౨౪

సకులును (ధ్యానయోగులును) కర్మిష్ఠులును (సకామకర్మమొనర్చువారును) యథాక్రమముగ మోక్షమును, పునర్జన్మమును బొందెదరో, ఆ కాలమును గురించి చెప్పెదను.[౧] ౨౩

అగ్ని, జ్యోతి, దినము, శుక్లపక్షము, షణ్మాసయుక్తమగు ఉత్తరాయణము అనునవి గల దేవయానమార్గమున ప్రయాణమొనర్చిన పరమేశ్వరోపాసకులు బ్రహ్మమును బొందుచున్నారు[౨] (మరల తిరిగి రారు.) (చూ: బృహ. ఉ. ౬-౨-౧౫; ఛాం. ఉ. ౪-౧౫-౧; ౫-౧౦-౧ చూ:) ౨౪

---

౧ యోగినః ప్రతి స్మర్యతే స్మార్తే చైతే.—వే. సూ. ౪-౨-౨౧.

౨ అగ్నిః, జ్యోతిః=అర్చిరభిమానిదేవత. అహః=దివసాభిమాని దేవత. శుక్లః = శుక్లపక్షాభిమానియగు దేవత. ఉత్తరాయణమ్ = ఉత్తరాయణాభిమానియగు దేవత. ధూమః = ధూమాభిమానియగు దేవత. రాత్రి = రాత్ర్యభిమాని దేవత. కృష్ణః = కృష్ణపక్షాభిమాని దేవత.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ధూమో రాత్రి స్తథా కృష్ణః షణ్మాసా దక్షిణాయనమ్,
తత్ర చాంద్రమసం జ్యోతి ర్యోగీ ప్రాప్య నివర్తతే. ౨౫

ధూమః (ధూమము) రాత్రిః (రాత్రి) తథా (మఱియు) కృష్ణః (కృష్ణపక్షము) షణ్మాసాః దక్షిణాయనమ్ (ఆఱుమాసములుగల దక్షిణాయనమునుగల) తత్ర (ఆ మార్గమున) యోగి (కర్మపరుడు) చాంద్రమసమ్ (చంద్రుని) జ్యోతిః (జ్యోతిని) ప్రాప్య (పొంది) నివర్తతే (తిరిగి జన్మించుచున్నాడు). ౨౫

ధూమము, రాత్రి, కృష్ణపక్షము, ఆఱుమాసములు గల దక్షిణాయనము అనువానితోఁగూడిన పితృయాన మార్గమున జనిన కర్మపరుడు చంద్రలోకము (స్వర్గము)నకుబోయి, ఈ సంసారమునకు తిరిగి° వచ్చుచున్నాడు. ౨౫

దక్షిణాయనం = దక్షిణాయనాభిమాని దేవత.

దేవయానమార్గమున జనినయోగి అర్చి, రహ, శ్శుక్లపక్ష, ఉత్తరాయణ, సంవత్సర, దేవలోక, వాయు, సూర్య, చంద్ర, విద్యుత్, వరుణ, ఇంద్ర, ప్రజాపతులను జేరును. అమానవ పురుషుడు ప్రజాపతి లోకమునుండి విద్యుత్ లోకమున కేగి ఉపాసకుని ప్రజాపతిలోకమునకు (బ్రహ్మలోకమునకు) గొనిపోవును. ఆ యుపాసకునకు మరల జన్మము లేదు. (వే. సూ. ౪-౧-౧, ౩ చూ.)

కర్మిష్ఠి, పితృయానమార్గమున ధూమమును, రాత్రిని, కృష్ణపక్షమును, దక్షిణాయనమును, పితృలోకమును, దాటి చంద్రలోకమును అనగా స్వర్గమును బొందును. స్వర్గభోగాంతమున మరల జన్మించును.— బృ. ఉ. ౬-౨-౧౪ చూ.

ఆతివాహికశరీరము, దేవతలనుగుఱించి— వే. సూ. ౪-౩-౪ చూ.

° తిరిగివచ్చుమార్గము— ఛాం. ఉ. ౫-౧౦-౫, ౬ చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శుక్లకృష్ణే గతీ హ్యేతే జగతః శాశ్వతీ మతే,
ఏకయా యా త్యనావృత్తి మన్య యావర్తతే పునః. ౨౬
నైతే సృతీ పార్థ జాన న్యోగీ ముహ్యతి కశ్చన,
తస్మా త్సర్వేషు కాలేషు యోగయుక్తో భ వార్జున. ౨౭

హి (ఏమన) జగతః (జగత్తునకు) శుక్ల-కృష్ణే (శుక్లము, దేవయానము, ఉత్తరమార్గము - కృష్ణము, పితృయానము, దక్షిణమార్గము అను) ఏతే (ఈ రెండు) గతీ (దారులును) శాశ్వతీ (నిత్యములు, అనాదులు అని) మతే (తలంపబడుచున్నవి) ఏకయా (ఒకదానిచేత, శుక్లమార్గమున) అనావృత్తిమ్ (అపునరావృత్తిని, మోక్షమును) యాతి (పొందును) అన్యయా (మఱియొకదానిచేత, కృష్ణమార్గమున) పునః (మరల) ఆవర్తతే (వచ్చి జన్మించును). ౨౬

పార్థ (అర్జునా,) ఏతే (ఈ) సృతీ (రెండుమార్గములను) జానన్ (ఎఱిగిన) కశ్చన (ఏ ఒక్క) యోగీ (ఉపాసకుడుగాని కర్మపరుడుగాని)

జగత్తున [జ్ఞానాధికారులకును, కర్మాధికారులకును] (ప్రకాశమయమగు) శుక్లగతియును, (తమోమయమగు) కృష్ణగతియును [సంసారము ప్రవాహరూపమున నిత్యమగుట వలన] శాశ్వతములని గ్రహింపుము. దేవయానమార్గమున అరిగినవాడు (క్రమ) ముక్తినందుచున్నాడు. పితృయాన మార్గమున చనినవాడు తిరిగివచ్చి మరల జన్మించుచున్నాడు. (గీ: ౯-౨౧; వే. సూ. 3-౧-౮ చూ:)[౧] ౨౬

ఈ గతుల (మార్గముల) రీతినెఱిగినచో[౨] ఉపాసకుడు గాని కర్మిగాని మోహగ్రస్తుడుకాడు. అనగా, అనిత్యము

---

౧ అనియమః సర్వాసామవిరోధః శబ్దానుమానాభ్యామ్.
—వే. సూ. 3-3-3౧.

౨ (అ) ఉపాసనాంగముగ ఉత్తరమార్గమును ధ్యానింపవలెను. ఎప్పుడు మృతినందినను ఉపాసకుడు దేవయానమును, కర్మి పితృయానమును

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వేదేషు యజ్ఞేషు తపస్సు చైవ
దానేషు య త్పుణ్యఫలం ప్రదిష్టమ్,
అత్యేతి త త్సర్వ మిదం విదిత్వా
యోగీ పరం స్థాన ముపైతి చాద్యమ్. ౨౮

ఇతి శ్రీమహాభారతే భీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతా సూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
అక్షరబ్రహ్మయోగోనామ* అష్టమో ఽధ్యాయః ॥౮॥

న ముహ్యతి (మోహమునందడు) తస్మాత్ (కనుక) అర్జున (పార్థా,) సర్వేషు కాలేషు (సర్వకాలముల) యోగ-యుక్తః భవ (సమాహితుడవుకమ్ము). ౨౭

వేదేషు (వేదములందు) యజ్ఞేషు (యజ్ఞములందు) తపస్సు చైవ

లును దక్షిణమార్గప్రాపకములును అగు ఉపాసనావర్జితములగు కర్మముల దెసకు పోడు — పరమేశ్వరనిష్ఠుడగును. కనుక, అర్జునా, నీవు సర్వదా సమాహితచిత్తుడవుకమ్ము! ౨౭

వేదాధ్యయనము, యజ్ఞానుష్ఠానము, తపస్సు,

బొందుచున్నారు. ఉత్తరాయణమున దివాసమయమున మృతినందిన దేవయానగతి; దక్షిణాయనమున రాత్రికాలమున మరణించిన పితృయాన గతి - అను సాధారణ విశ్వాసము సత్యము కాదు - ఆనందగిరి. రశ్మ్యనుసారీ (వే. సూ. ౪-౨-౧౮) అతశ్చాయనేపి దక్షిణే (౪-౨-౨౦) అను సూత్రముల ఈ విషయమే తెల్పబడినది.

(అ) ఉపాసనాసహితములగు నివృత్తికర్మములచేత క్రమముక్తియును, కామ్యకర్మములచేత స్వర్గభోగానంతర మావృత్తియును, నిషిద్ధ కర్మముచేత నరకభోగానంతర మావృత్తియును, క్షుద్రకర్ములగువారికి ఇటనే మరలమరల జన్మమును, జ్ఞానికి ఇటనే ముక్తియు అని గ్రహించునది.

* ఈ అధ్యాయము మహాపురుషయోగము, బ్రహ్మాక్షరనిర్దేశ యోగము, అక్షరపరబ్రహ్మయోగము, అభ్యాసయోగము, తారకబ్రహ్మ యోగము, ధారణాయోగము అనికూడ పేర్కొనబడుచున్నది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

(తపస్సులందును) దానేషు (దానములందును) యత్ (ఏ) పుణ్యఫలమ్ (పుణ్యము ఫలముగ) ప్రదిష్టమ్ (శాస్త్రముల చెప్పబడినదో) ఇదమ్ (ఈ బ్రహ్మకర్మాది సప్తపదార్థతత్త్వమును, ఈ ఎనిమిదిప్రశ్నలకు ప్రత్యుత్తరముగ చెప్పబడిన దీనిని) విదిత్వా (గ్రహించిన, అనుష్ఠించిన) యోగీ (సమాహితచిత్తుడు) [జ్ఞానియై] తత్ (ఆ) సర్వమ్ (సర్వమును) అత్యేతి (అతిక్రమించును, దానికంటె ఎక్కుడగు యోగైశ్వర్యమును బొందును) చ (మఱియును) ఆద్యమ్ (జగన్మూలభూతమును) పరమ్ (శ్రేష్ఠమును అగు) స్థానమ్ (విష్ణుపదమును, బ్రహ్మపదమును) ఉపైతి (పొందును). ౨౮

దానము — వీనికేపుణ్యఫలము శాస్త్రముల నిర్దిష్టమై యున్నదో ఈ అధ్యాయమున దెలుపబడిన దానిని గ్రహించి అనుష్ఠించు యోగి (జ్ఞానియై), అద్దాని నతిక్రమించుచున్నాడు — అంతకంటె శ్రేష్ఠమగు యోగైశ్వర్యమును బొందుచున్నాడు. మఱియు, జగన్మూలభూతమును, శ్రేష్ఠమును అగు బ్రహ్మపదమును బొందుచున్నాడు. ౨౮

అష్టమేష్టవిశిష్టేఽష్టసంపృష్టార్థవినిర్ణయైః,
అక్లిష్టమష్టధాప్రాప్తిః స్పష్టతోఽష్టమవర్త్మనా.

ఈ అష్టమాధ్యాయమున అభిలషితములును, విశేషముగ వర్ణితములును అగు ఎనిమిది ప్రశ్నల అర్థనిర్ణయమొనర్పబడినది: ఈ అష్టమయోగమున వీనిని గ్రహించిన అభిలషితస్థానమును బొందవచ్చునని స్పష్టముగ చెప్పబడినది.

శ్లోకసంఖ్య-౨౮. మొదటినుండి—(౩౧౦+౨౮=) ౩౩౮.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నవమాధ్యాయము

రాజవిద్యా రాజగుహ్య యోగము

పరేశః ప్రాప్యతే శుద్ధభక్త్యేతి స్థిత మష్టమే,
నవమే తు త దైశ్వర్య మత్యాశ్చర్యం ప్రపంచ్యతే.*

శ్రీ భగవానువాచ :
ఇదం తు తే గుహ్యతమం ప్రవక్ష్యా మ్యనసూయవే,
జ్ఞానం విజ్ఞానసహితం యజ్ జ్ఞాత్వా మోక్ష్యసే ఒశుభాత్.

శ్రీభగవాన్ (శ్రీకృష్ణుడు) ఉవాచ (పల్కెను): —యత్ (దేనిని) జ్ఞాత్వా (తెలిసికొనిన) అశుభాత్ (సంసారబంధమునుండి) మోక్ష్యసే (విడివడగలవో) [అట్టి] ఇదమ్ (ఈ) గుహ్యతమమ్ (అత్యంతరహస్యమగునదియును) విజ్ఞానసహితమ్ (అనుభవయుక్తమునుఅగు) జ్ఞానమ్ (బ్రహ్మజ్ఞానమును) అనసూయవే† (అసూయారహితుడవగు) తే తు (నీకే) ప్రవక్ష్యామి (చెప్పుచున్నాడను). ౧

[అచింత్యమగు తన ఐశ్వర్యమును, భక్తికిగల అసాధారణప్రభావమును వర్ణించుచు] శ్రీ భగవానుడు పల్కెను :] [ధర్మజ్ఞానము గుహ్యము, దానికంటె దేహాది వ్యతిరిక్తమగు ఆత్మజ్ఞానము గుహ్యతరము, దానికంటెను]

---

* పరుడగు ఈశ్వరుడు శుద్ధభక్తిచేత లభ్యుడని అష్టమాధ్యాయమున జెప్పబడినది; ఈ అధ్యాయమున ఆ ఈశ్వరుని విస్మయకరమగు విభూతి వర్ణింపబడును.

† (అ) గుణముల దోషావిష్కరణము అసూయ; దోషముల గుణావిష్కరణము వాత్సల్యము.

(ఆ) న గుణాన్గుణినో హంతి స్తౌతి మందగుణానపి,
నాన్యదోషేషు రమతే సానసూయా ప్రకీర్తితా.—అత్రి. ౩౮.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

రాజవిద్యా రాజగుహ్యం పవిత్రమిదముత్తమమ్,
ప్రత్యక్షావగమం ధర్మ్యం సుసుఖం కర్తుమవ్యయమ్. ౨
అశ్రద్దధానాః పురుషా ధర్మస్యాస్య పరంతప,
అప్రాప్య మాం నివర్తంతే మృత్యుసంసారవర్త్మని. ౩

ఇదమ్ (ఈ బ్రహ్మవిద్య) రాజవిద్యా (విద్యలన్నిటిలో శ్రేష్ఠమైనది) రాజగుహ్యమ్ (అతిగుహ్యము, అనధికారికి అప్రకాశ్యము) ఉత్తమమ్ (శ్రేష్ఠమైనది) పవిత్రమ్ (విశుద్ధికరము) ప్రత్యక్ష-అవగమమ్ (సాక్షాత్తుగ ఫలమునొసగునది, సుఖాదులవలె ప్రత్యక్షబోధగమ్యము) ధర్మ్యమ్ (ధర్మ సంగతము) కర్తుమ్ (అనుష్ఠింప) సుసుఖమ్ (మిక్కిలి తేలిక) చ (మఱియు) అవ్యయమ్ (అక్షయఫలప్రదమును) [అయియున్నది]. ౨

పరంతప (అర్జునా,) అస్య (ఈ) ధర్మస్య (బ్రహ్మజ్ఞానమను ఈ ధర్మమున) అశ్రద్దధానాః (విశ్వాసరహితులగు) పురుషాః (పురుషులు) మామ్ (నన్ను) అప్రాప్య (పొందక) మృత్యు-సంసార-వర్త్మని (మృత్యు సంకులమగు సంసారపథమునను) నివర్తంతే (మరలుచున్నారు). ౩

గుహ్యతమమగు బ్రహ్మజ్ఞానమును అనుభవజ్ఞాన [ఉపాసనా] సహితముగ, [మరలమరల తన మాహాత్మ్యమునే వర్ణించుచున్నాడే అను] దోషదృష్టిలేని నీకు ఉపదేశించుచున్నాను; దీనిని గ్రహించినచో అశుభకరమగు సంసారబంధనమునుండి వెనువెంటనే ముక్తినందగలవు. ౧

ఈ బ్రహ్మవిద్య అతిగుహ్యమును, శ్రేష్ఠమును, అనధికారికి అప్రకాశ్యమును, సాక్షాత్తుగ ఫలము నొసగునదియును, ధర్మసంగతమును, సహజసాధ్యమును, అక్షయఫల ప్రదమును అయియున్నది. ౨

అర్జునా, ఈ బ్రహ్మజ్ఞానమను[౧] ధర్మముయొక్క

---

౧ భక్తిసహితమగు జ్ఞానము అని శ్రీధరులు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మయా తతమిదం సర్వం జగదవ్యక్తమూర్తినా,
మత్స్థాని సర్వభూతాని న చాహం తేష్వవస్థితః. ౪
న చ మత్స్థాని భూతాని పశ్య మే యోగమైశ్వరమ్,
భూతభృన్నచ భూతస్థో మమాత్మా భూతభావనః. ౫

అవ్యక్త-మూర్తినా (అవ్యక్తమూర్తినగు, ఇంద్రియాగోచరుడనగు) మయా (నాచేత) ఇదమ్ (ఈ) సర్వం జగత్ (జగత్తంతయును) తతమ్ (వ్యాప్తమైయున్నది) సర్వభూతాని (సర్వభూతములు) మత్-స్థాని (నాయందు ఉన్నవి) అహం చ (మఱి నేను) తేషు (వానియందు) న అవస్థితః [ఆధారపడి] (ఉన్నవాడనుకాను). ౪

భూతాని చ (మఱియు, భూతములు) న మత్-స్థాని (నాయందు ఉండుటలేదు) మే (నా) ఐశ్వరమ్ యోగం (ఈశ్వరసంబంధమగు యోగమును) పశ్య (చూడుము) మమ (నా) ఆత్మా (స్వరూపము) భూత-భృత్ (భూతములను భరించునదియును,) భూత-భావనః (భూతములనుపోషించునదియును) [ఐనను] న చ భూతస్థః (వానియందు ఉండుటలేదు). ౫

స్వరూపఫలములయెడ శ్రద్ధాహీనులగు పురుషులు నన్ను పొందక, మృత్యుమయమగు సంసారపథమునకు మరలుచున్నారు. ౩

అతీంద్రియస్వరూపుడను, కారణభూతుడను అగు నాచే ఈ విశ్వమంతయును పరివ్యాప్తమైయున్నది.[౧] కనుక, చరాచరములగు భూతములన్నియును [కారణభూతుడనగు] నాయందు వెలయుచున్నవి. కాని, నేను [ఆకాశమువలె అసంగుడ నగుటచేత] వానియందు [స్వకార్యములగు ఘటాదులయందు మృత్తికవలె] ఉండుటలేదు. ౪

ఐశ్వరమగు నాయోగమును [అసాధారణమగు యోగ

౧ తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్.—తై. ఉ. ౨-౬.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యథాకాశస్థితో నిత్యం వాయుః సర్వత్రగో మహాన్,
తథా సర్వాణి భూతాని మత్స్థానీ త్యుపధారయ. ౬

యథా (ఎట్లు) సర్వత్రగః (అంతటను వ్యాపించు) మహాన్ (గొప్పదగు) వాయుః (వాయువు) నిత్యమ్ (సదా) ఆకాశ-స్థితః (ఆకాశమున వెలసియున్నదో) తథా (అట్లే) సర్వాణి భూతాని (సకలభూతములను) మత్-స్థాని (నాయందు వెలసియున్నవి) ఇతి (అని) ఉపధారయ (గ్రహింపుము). ౬

మాయావైభవమును] చూడుము. భూతములు [అసంగుడనగు] నాయందుండుట లేదు. నా స్వరూపము భూతములను ధరించునదియును, పాలించునదియును అయినను, నేను భూతములయందు లేను. [జీవుడు శరీరమును ధరించి పాలించుచు, అహంకారమున తత్-సంశ్లిష్టుడై అందు వెలయుచున్నాడు. అట్లే నేను భూతములను ధరించి పాలించుచున్నాను, అహంకారరహితుడనగుటవలన, వానియందు ఉండుట లేదు.] ౫

[అసంశ్లిష్టములగు రెండువస్తువుల ఆధారాధేయభావమును దృష్టాంతపూర్వకముగ నుడువుచున్నాడు :] సర్వసంచారియగు మహావాయువు ఆకాశమున నిత్యము వెలయుచుండు రీతిగ, [ఆకాశము లేనిచో వాయువు ఉండజాలదు; ఆకాశము నిరవయవము అగుటవలన సంశ్లేషము లేదు.] సర్వభూతములును నాయందు వెలయుచున్నవి అని గ్రహింపుము.[1] (గీ: ౧౩-౩౨; భా. ౨-౯-౩౪ చూ:) ౬

---

[1] ఇట ఆధారమగు ఆకాశము భగవంతునితో బోల్పబడినది; ఆధేయమగు వాయువుతో, భూతసమూహమునకు పోలిక.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సర్వభూతాని కౌంతేయ ప్రకృతిం యాంతి మామికామ్
కల్పక్షయే, పున స్తాని కల్పాదౌ విసృజా మ్యహమ్. ౭
ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునః పునః,
భూతగ్రామ మిమం కృత్స్న మవశం ప్రకృతే ర్వశాత్.

కౌంతేయ (కుంతీపుత్రా,) సర్వభూతాని (సమస్తభూతములును) కల్పక్షయే (ప్రళయకాలమున) మామికామ్ (మదీయము, నా) ప్రకృతిమ్ (త్రిగుణాత్మికమగు మాయను) యాంతి (కలిసిపోవుచున్నవి) పునః (మరల) కల్ప-ఆదౌ (సృష్టికాలమున) తాని (ఆ భూతముల నన్నింటిని) అహమ్ (నేను) విసృజామి (సృష్టించుచున్నాడను). ౭

స్వామ్ (నా) ప్రకృతిమ్ (మాయను) అవష్టభ్య (వశమొనర్చుకొని) ప్రకృతేః వశాత్ (పూర్వసంస్కారానుసారము) అవశమ్ (జననమరణముల కధీనమగు) ఇమమ్ (ఈ) భూత-గ్రామమ్ (భూతసమూహమును) కృత్స్నమ్ (సమస్తమును) పునః పునః (మరల మరల) విసృజామి (సృష్టించుచున్నాను). ౮

[ఇట్లు అసంగుడగు భగవంతుడు యోగమాయచేత స్థితిహేతువైనరీతి (౬-వ శ్లోకమున) చెప్పబడినది; ఇక సృష్టిప్రళయ హేతుత్వము చెప్పబడుచున్నది :] కౌంతేయా, ప్రళయకాలమున సర్వభూతములును త్రిగుణాత్మికమగు నా మాయయందు లీనమగుచున్నవి; మరల, కల్పారంభమున నేను వానిని సృష్టించుచున్నాడను. (కుమార ౨-౮ చూ:) ౭

[అసంగుడవును నిర్వికారుడవును అగు నీవు సృజించుట ఎట్లు అనిన:] స్వీయమును, స్వాధీనమును, అవిద్యారూపమును అగు మాయ నధిష్ఠించి, ప్రాక్తన సంస్కారవశమున జన్మమృత్యువుల కధీనమగు చతుర్విధభూతములను, మరల మరల సృష్టించుచున్నాను. ౮

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

న చ మాం తాని కర్మాణి నిబధ్నంతి ధనంజయ,
ఉదాసీనవ దాసీన మసక్తం తేషు కర్మసు. ౯

మయాధ్యక్షేణ ప్రకృతిః సూయతే సచరాచరమ్,
హేతునానేన కౌంతేయ జగద్విపరివర్తతే. ౧౦

ధనంజయ (అర్జునా,) తేషు (ఆ) కర్మసు (కర్మముల) అసక్తమ్ (అనాసక్తుడనుగను) ఉదాసీనవత్ చ (తటస్థుడనుగను) ఆసీనమ్ (వెలయు) మామ్ (నన్ను) తాని (ఆ) కర్మాణి (కర్మములు) న నిబధ్నంతి (బంధింపవు). ౯

కౌంతేయ (కుంతీపుత్రా,) అధ్యక్షేణ (సాక్షినగు) మయా (నాచేత) [నేను సాక్షినైయుండుటచేత] ప్రకృతిః (త్రిగుణాత్మికమగు మాయ) స-చర-అచరమ్ (స్థావరజంగమాత్మకమగు జగత్తును) సూయతే (సృష్టించుచున్నది) అనేన (ఈ) హేతునా (కారణముచేత) [ఇదమ్] [ఈ] జగత్ (వ్యక్తమును, అవ్యక్తమును అగు విశ్వము) విపరివర్తతే (వివిధరూపముల పరివర్తనము నందుచున్నది). ౧౦

[ఇట్లు నానావిధకర్మముల నాచరించు నీకు, జీవుని వలె, బంధ మేల కలుగకున్నది అందువా:] [ఆప్తకాముడ నగుటచే] ఆ కర్మములయందు నా కాసక్తి లేదు, తటస్థుడనై వెలయు నన్ను అవి బంధింపజాలవు. (నావలెనే ఇతరులుగూడ కర్తృత్వాభిమాన, ఫలాసక్తి శూన్యులైనచో, కర్మములవలన బంధింపబడరు.) ౯

కౌంతేయా, నేను అధ్యక్షుడనై యుండుటచే (అనగా, అధిష్ఠాతనై నిమిత్తభూతుడనగుటచే] త్రిగుణాత్మికమగు మాయ స్థావరజంగమాత్మకమగు ఈ విశ్వమును సృష్టించు చున్నది; ఈకారణముననే వ్యక్తమును, అవ్యక్తమును అగు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అవజానంతి మాం మూఢా మానుషీం తను మాశ్రితమ్,
పరం భావ మజానంతో మమ భూతమహేశ్వరమ్. ౧౧
మోఘాశా మోఘకర్మాణో మోఘజ్ఞానా విచేతసః,
రాక్షసీ మాసురీంచైవ ప్రకృతిం మోహినీం శ్రితాః. ౧౨

భూత-మహా-ఈశ్వరమ్ (సర్వభూతేశ్వరుడనగు) మమ (నా) పరంభావమ్ (పరమతత్త్వమును) అజానంతః (ఎఱుగక) మూఢాః (మూఢులు) మానుషీం తనుమ్ (మానవదేహమును) ఆశ్రితమ్ (ధరించిన) మామ్ (నన్ను) అవజానంతి (అవజ్ఞ నొనర్చుచున్నారు). ౧౧

మోఘ-ఆశాః (వ్యర్థకామములును) మోఘ-కర్మాణః (విఫలకర్మలును) మోఘ-జ్ఞానాః (నిష్ఫలజ్ఞానములును) విచేతసః (వివేకశూన్యులును అగువారు) మోహినీమ్ (మోహకరమును, దేహాత్మబుద్ధిని గలిగించునదియును) రాక్షసీమ్ (రాక్షసమును, తామసమును) ఆసురీం చ (ఆసురమును

జగత్తు వివిధరూపముల పరివర్తనమునందుచున్నది. [నా అధిష్ఠాతృత్వము సాన్నిధ్యమాత్రమే యగుటచేత, కర్తృత్వ ఉదాసీనత్వములు పరస్పర విరుద్ధములు కావు.] (శ్వే. ఉ. ౯-౧౦ చూ:) ౧౦

నేను నిత్య-శుద్ధ-బుద్ధ-ముక్త-స్వభావుడను, సర్వాత్మస్వరూపుడను, సర్వేశ్వరుడను; అయినను [భక్తానుగ్రహార్థము శుద్ధసత్త్వమయమగు]మనుష్యదేహమును ధరించుచున్నాడను. నా పరమస్వరూపము నెఱుగని మూఢులు[1], నాయెడల నవజ్ఞతను జూపుచున్నారు. ౧౧

[అన్యదేవతలు శీఘ్రముగ ఫలముల నొసగుదురని

[1] శిశుపాల దుర్యోధనాదులు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మహాత్మాన స్తు మాం పార్థ దైవీం ప్రకృతిమాశ్రితాః,
భజం త్యనన్యమనసో జ్ఞాత్వా భూతాది మవ్యయమ్. ౧౩

రాజసమును అగు) ప్రకృతిమ్ (స్వభావమును) శ్రితాః ఏవ [సంతః మామ్ అవజానంతి] (ఆశ్రయించినవారు) [అగుచు నన్ను అవమానించు చున్నారు]. ౧౨

పార్థ (అర్జునా,) తు (కాని) మహాత్మానః (మహాత్ములగువారు) దైవీమ్ (దేవసులభము, సాత్త్వికమగు) ప్రకృతిమ్ (స్వభావమును) ఆశ్రితాః (ఆశ్రయించి) అనన్య-మనసః (ఏకాగ్రచిత్తులై) భూతాదిమ్ (భూతములకు కారణమును) అవ్యయమ్ (అవినాశియునగు) మామ్ (నన్ను) జ్ఞాత్వా (ఎఱిగి) భజంతి (భజించుచున్నారు). ౧౩

తలచు] వ్యర్థకాములును, [నానుండి విముఖులగు] విఫల కర్ములును, [నానావిధములగు కుతర్కముల నాశ్రయించు] నిష్ఫలజ్ఞానులును, [విక్షిప్తచిత్తులగు] వివేకశూన్యులును, [హింసాది ప్రచురమగు] తామసమును, [కామదర్పాది బహుళమగు] రాజసమును, బుద్ధి భ్రంశకరమును, అగు స్వభావము నాశ్రయించి, నన్నవమానించుచున్నారు. (గీ: ౧౬-౭, ౨౧ చూ:) ౧౨

కాని, పార్థా, దైవీస్వభావమును ఆశ్రయించిన మహాత్ములు [కామాదులకు లొంగక] అనన్యమనస్కులగుచు, [నాకంటె వేఱుగ ఏమియును లేదని తలచుచు] నన్ను జగత్కారణముగను, నిత్యునిగను ఎఱిగి భజించు చున్నారు. (గీ: ౧౬-౧, ౩ చూ:) ౧౩

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సతతం కీర్తయంతో మాం యతంతశ్చ దృఢవ్రతాః,
నమస్యంత శ్చ మాం భక్త్యా నిత్యయుక్తా ఉపాసతే. ౧౪

జ్ఞానయజ్ఞేన చాప్యన్యే యజంతో మాముపాసతే,
ఏకత్వేన పృథక్త్వేన బహుధా విశ్వతో ముఖమ్. ౧౫

[వారు] సతతమ్ (సదా) మామ్ (నన్ను) కీర్తయంతః (కీర్తించు వారును) దృఢవ్రతాః (సడలని నిష్ఠగలవారును) యతంతః చ (ప్రయత్న శీలురును) భక్త్యా (పరమప్రీతిచేత) నమస్యంతః (నమస్కరించుచున్న వారును) నిత్య-యుక్తాః చ (సర్వదా సమాహితచిత్తులునై) మామ్ (నన్ను) ఉపాసతే (ఉపాసింతురు). ౧౪

అన్యే అపి చ (మఱియు, మఱికొందఱు) జ్ఞాన-యజ్ఞేన (భగవత్ విషయకమగు జ్ఞానము అను యజ్ఞముచేత) యజంతః (పూజించుచు) మామ్ (నన్ను) ఉపాసతే (ఉపాసింతురు) ఏకత్వేన (బ్రహ్మాత్మైకత్వ రూపమగు పరమార్థదర్శనముచేత) పృథక్త్వేన (భగవంతుడగు విష్ణువే చంద్రాదిత్యాదిరూపముల వేఱువేఱుగ వెలయుచున్నాడు, అను భావము చేత) విశ్వతః-ముఖమ్(విశ్వరూపుడనగునన్ను) బహుధా(బహువిధముల, రుద్రాదిత్యాదిరూపముల) [మఱికొందఱు ఉపాసించుచున్నారు]. ౧౫

[వారి భజనప్రకారము చెప్పబడుచున్నది:] ఆమహాత్ములు నన్ను స్తోత్రమంత్రముల కీర్తించుచున్నారు. దృఢ నియమము గలవారై ఈశ్వరజ్ఞానమునుబొంద ప్రయత్నించుచున్నారు. పరమప్రీతిపూర్వకముగ ప్రణమిల్లుచున్నారు, అనవరతము అవహిత చిత్తులగుచును నన్ను ఉపాసించుచున్నారు. ౧౪

ఇతరులు కొందఱు [వాసుదేవుడే సర్వమను] సర్వాత్మదర్శనరూపమగు జ్ఞానయజ్ఞముచేత నన్నుఉపాసించు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అహం క్రతు రహం యజ్ఞః స్వధాహ మహ మౌషధమ్,
మంత్రో౽హ మహ మేవాజ్య మహమగ్ని రహం హుతమ్.
పి తాహ మస్య జగతో మాతా ధాతా పితామహః,
వేద్యం పవిత్ర మోంకార ఋక్సామ యజు రేవ చ. ౧౯

అహమ్ (నేను) క్రతుః (అగ్నిష్టోమాది శ్రౌతయజ్ఞమను) అహమ్ (నేను) యజ్ఞః (పంచమహాయజ్ఞాదులగు స్మార్తయజ్ఞమను) అహమ్ (నేను) స్వధా (పితృదేవతా సంబంధమగు శ్రాద్ధమను) అహమ్ (నేను) ఔషధమ్ (ఔషధీప్రభవమగు అన్నమను, లేక భేషజమను) అహమ్ (నేను) మంత్రః (యజమాన పురోహితాదుల వాక్యమగు మంత్రమను) అహమ్ (నేను) ఆజ్యమ్ (హోమసాధనమగు హవిస్సను) అహమ్ ఏవ (నేనే) అగ్నిః (హోమాగ్నిని) అహమ్ (నేను) హుతమ్ (వ్రేల్వబడు హోమమను) [ఈ సర్వమును నేనే]. ౧౮

అహమ్ ఏవ (నేనే) అస్య (ఈ) జగతః (జగత్తునకు) పితా (జనకుడను) మాతా (తల్లిని) ధాతా (కర్మఫలదాతను) పితామహః (తాతను) వేద్యమ్ (జ్ఞేయమును) పవిత్రమ్ (శోధకములగు ప్రాయశ్చిత్తాదులును) చున్నారు. ఏకత్వభావనతో [అనగా అభేదబుద్ధితో] కొందఱును, పృథక్త్వభావన [అనగా దాసో౽హమను భావము] తో కొందఱును ఉపాసించుచున్నారు. మఱి కొందఱు సర్వాత్మకుడనగు నన్ను బ్రహ్మరుద్రాది రూపముల ఉపాసించుచున్నారు. ౧౯

శ్రౌతయజ్ఞము, స్మార్తయజ్ఞము, శ్రాద్ధకర్మ, ఔషధము, మంత్రము, హోమఘృతము, హోమాగ్ని, హవనక్రియ—ఇవన్నియునుగూడ నేనే. ౧౮

నేనే ఈ జగత్తునకు పితను, మాతను, కర్మఫల

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గతిర్భర్తా ప్రభుః సాక్షీ నివాసః శరణం సుహృత్,
ప్రభవః ప్రలయః స్థానం నిధానం బీజమవ్యయమ్. ౧౮
తపామ్యహమహం వర్షం నిగృహ్ణామ్యుత్సృజామి చ,
అమృతంచైవ మృత్యుశ్చ సదసచ్చాహమర్జున. ౧౯

ఓంకారః (ప్రణవమును) ఋక్ (ఋగ్వేదమును) సామ (సామవేదమును) యజుః చ (యజుర్వేదమునుగూడ అయియున్నాడను). ౧౭

[నేను] గతిః (కర్మఫలమును) భర్తా (పోషకుడను) ప్రభుః (స్వామిని) సాక్షీ (ప్రాణుల శుభాశుభములకు ద్రష్టను) నివాసః (వాసస్థానమును) శరణమ్ (ఆశ్రయుడను) సుహృత్ (ప్రత్యుపకారమును గోరక హితమును గూర్చువాడను) ప్రభవః (స్రష్టను) ప్రలయః (సంహర్తను) స్థానమ్ (ఆధారమును) నిధానమ్ (ప్రళయస్థానమును) అవ్యయమ్(అక్షయమగు) బీజమ్(కారణమును) [అయియున్నాడను]. ౧౮

అర్జున(అర్జునా,) అహమ్(నేను) తపామి (వేడినొసగుచున్నాడను) అహమ్ (నేను) వర్షమ్ (వానను) నిగృహ్ణామి (బిగబట్టుచున్నాడను)

దాతను, పితామహుడను, జ్ఞేయమును, పరిశుద్ధి ప్రదాయకమగు వస్తువును అయియున్నాను. ప్రణవము, ఋగ్వేదము, సామము, యజుస్సునుగూడ నేనే. ౧౭

నేను కర్మఫలమును, పోషకుడను, ప్రభువను, సర్వప్రాణుల శుభాశుభముల ద్రష్టను, వాసస్థానమును, శరణాగతుల ఆర్తిని హరించువాడను, ప్రత్యుపకారమును గోరక హితమును గూర్చువాడను, స్రష్టను, సంహర్తను, ఆధారమును, ప్రళయస్థానమును, అక్షయమగు జగత్కారణమును అయియున్నాడను. ౧౮

సూర్యరూపమున నేను వేడి నొసగుచున్నాడను;

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

త్రైవిద్యా మాం సోమపాః పూతపాపా
యజ్ఞైరిష్ట్వా స్వర్గతిం ప్రార్థయంతే,
తే పుణ్య మాసాద్య సురేంద్రలోక
మశ్నంతి దివ్యా న్దివి దేవభోగాన్. ౨౦

ఉత్సృజామి చ (విడుచుచున్నాడను) అమృతమ్ చ ఏవ (దేవతల అమృతమును) మృత్యుః చ (మర్త్యుల మృత్యువునుగూడ) [నేనే] అహమ్ (నేను) సత్ (స్థూలము, దృశ్యమును) అసత్ చ (సూక్ష్మము, అదృశ్యమునుగూడ) [అయియున్నాడను]. ౧౯

త్రైవిద్యా (త్రివేదజ్ఞులు) యజ్ఞైః (యజ్ఞములచేత) మామ్ (నన్ను) ఇష్ట్వా (పూజించి) సోమ-పాః (యజ్ఞశేషమున సోమరసమును త్రాగి) పూత-పాపాః (పాపముక్తులై) స్వర్గతిమ్ (స్వర్గగమనమును) ప్రార్థయంతే (ప్రార్థించుచున్నారు) తే (వారు) పుణ్యమ్ (పుణ్యఫలమగు) సురేంద్ర-లోకమ్ (ఇంద్రలోకమును) ఆసాద్య (పొంది) దివి (స్వర్గమున) దివ్యాన్ (అప్రాకృతములు, మనుష్యదేహమున బొందజాలని) దేవ-భోగాన్ (దేవభోగములను) అశ్నంతి (భోగించుచున్నారు). ౨౧

జలము నాకర్షించుచు వర్షించుచున్నాడను. అమరుల అమృతమును మర్త్యుల మృత్యువును స్థూలసూక్ష్మములగు వస్తువులుగూడ నేనే[1]. ౧౯

[శీఘ్రముగ ఫలమును బొందగోరి అన్యదేవతల నాశ్రయించు అభక్తులవిషయము (గీః ౯-౧౧, ౧౨) చెప్పబడినది. భక్తుల విషయముకూడ (గీః ౯-౧౩) నుడువబడినది. అందు, ఏకత్వభావమునగాని లేక పృథక్త్వభావనతోగాని భగవద్భజన నొనర్పనివారికి జన్మమృత్యుప్రవాహ మనివార్యమని తెల్పుచున్నాడు :] త్రివేదజ్ఞులగువారు యజ్ఞానుష్ఠానముచేత

[1] ఇట భగవంతుని సర్వాత్మత్వమును సూచించు ముప్పదియైదు విషయములు చెప్పబడినవి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తే తం భుక్త్వా స్వర్గలోకం విశాలం
క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి,
ఏవం త్రయీధర్మమనుప్రపన్నా
గతాగతం కామకామాలభంతే. ౨౧

అనన్యా శ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే,
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహా మ్యహమ్.

తే (వారు) తమ్ (ఆ) విశాలమ్ (విపులమగు) స్వర్గ-లోకమ్ (స్వర్గలోకమున) భుక్త్వా (భోగించి) పుణ్యేక్షీణే (పుణ్యక్షయముకాగా) మర్త్య-లోకమ్ (మనుష్యలోకమును) విశంతి (ప్రవేశించుచున్నారు) ఏవమ్ (ఇట్లు) త్రయీ-ధర్మమ్ (వేదధర్మమును) అనుప్రపన్నాః (ఆశ్రయించు) కామ-కామాః (భోగేచ్ఛాపరులు) గత-ఆగతమ్ (రాకపోకలను, జననమరణములను) లభంతే (పొందుచున్నారు). ౨౧

అనన్యాః (అనన్యచిత్తమున, ఆత్మభావముతో) మామ్ (నన్ను, భగవంతుని) చింతయంతః (చింతించుచు) యే (ఏ) జనాః (జనులు) పరి - ఉపాసతే (భజించుచున్నారో) నిత్య - అభియుక్తానామ్

చేత నన్ను పూజించి, యజ్ఞాంతమున సోమపాన మొనర్చి పాపముక్తులై, స్వర్గగమనమును ప్రార్థించుచున్నారు; వారు పుణ్యఫలమగు ఇంద్రలోకమునుబొంది, అప్రాకృతములగు దివ్యభోగములను అనుభవించుచున్నారు. ౨౦

అనంతరము, వారు విపులమగు ఆ స్వర్గలోకమున భోగముల ననుభవించి పుణ్యక్షయముకాగా మర్త్యలోకమునకు తిరిగివచ్చుచున్నారు — ఇట్లు వేదోక్తధర్మము ననుసరించు భోగపరాయణులు సంసారమున తిరుగాడుచున్నారు. (భా. ౧౧-౧౦-౨౩, ౨౬ చూ.) ౨౧

[ఇక నా భక్తులన్ననో, వారు నా ప్రసాదమున

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

(అనవరతము యోగయుక్తులగు) తేషామ్ (వారి) యోగ-క్షేమం (పొందనిదాని బొందుట, పొందినదానిని రక్షించుట అను విషయములను) అహమ్ (నేను) వహామి (వహించుచున్నాడను). ౨౨

కౌంతేయ (అర్జునా,) శ్రద్ధయా-అన్వితాః (శ్రద్ధతో; ఆస్తిక్య బుద్ధితో) యే భక్తాః అపి (ఏభక్తులుగూడ) అన్య-దేవతాః (ఇతర దేవతలను) యజంతే (పూజించుచున్నారో) తే అపి (వారుకూడ) అవిధి-పూర్వకమ్ (అజ్ఞానపూర్వకముగ, తమకు తెలియక) మామ్ ఏవ (నన్నే) యజంతి (పూజించుచున్నారు). ౨౩

కృతార్థులగుచున్నారు.] నన్ను ఆత్మభావమున [అనన్యకాములగుచు] చింతించుచు, ధ్యానమొనర్చు [సేవించు] ఏకనిష్ఠుల యోగమును, [ధనాదిలాభము] క్షేమమును [తత్ రక్షణమును మోక్షమును వారు ప్రార్థింపకపోయినను] వహించుచున్నాడను—పొందజేయుచున్నాడను.[1] ౨౨

[నీకంటె వేఱగు దేవత లేదు, కనుక ఇంద్రాది దేవతాసేవనులుగూడ నీభక్తులే—మఱి వారేల తిరిగి వచ్చుచున్నారు? అందువా:] కౌంతేయా, ఆస్తిక్యబుద్ధియుక్తులై అన్యదేవతలను పూజించువారుకూడ నన్నే పూజించుచున్నారు. కాని, వారు అజ్ఞానపూర్వకముగ,[2] [మోక్ష

[1] సామాన్యభక్తులు తమ యోగక్షేమములను తామే చూచుకొనుచున్నారు; కాని, ఏకనిష్ఠులగువారు భగవంతునికంటె, ఇతరమును జూచుచుండుటలేదు. కనుక, భగవంతుడే వీరి బాగోగులను చూచును. (గీ. ౭-౧౭, ౧౮ చూ.)

[2] భగవంతుడే అన్యదేవతారూపధారి అని తెలియకపోవుట అజ్ఞానము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభు రేవ చ,
న తు మా మభిజానంతి త త్త్వే నాత శ్చ్యవంతి తే. ౨౪
యాంతి దేవవ్రతా దేవా న్పితౄన్ యాంతి పితృవ్రతాః,
భూతాని యాంతి భూతేజ్యా యాంతి మద్యాజినో ఒపి మామ్.

సర్వ - యజ్ఞానామ్ (శ్రౌతస్మార్తాదులగు సర్వయజ్ఞములకు) అహమ్ హి (నేను) భోక్తా చ (దేవతాత్మరూపమున భోక్తను) ప్రభుః ఏవ చ (ఫలదాతనుగూడ) తు (కాని) తే (వారు, అన్యదేవతాభక్తులు) తత్త్వేన (ఉన్నరూపున) మామ్ (నన్ను) న అభిజానంతి (ఎఱుగరు) అతః (అందువలన) చ్యవంతి (చ్యుతినందుచున్నారు, పునరావృత్తి నందుచున్నారు). ౨౪

దేవ - వ్రతాః (దేవోపాసకులు) దేవాన్ (ఇంద్రాదిదేవతలను) యాంతి (పొందుచున్నారు) పితృ - వ్రతాః (శ్రాద్ధాదిక్రియాపరాయణులగు పితృపూజకులు) పితౄన్ (అర్యమాదులగు పితృదేవతలను) యాంతి (పొందుచున్నారు) భూత - ఇజ్యాః (భూతోపాసకులు) భూతాని (వినాయకమాతృగణాది భూతములను) యాంతి (పొందుచున్నారు) మద్యాజినః (నన్నుపూజించువారు) మామ్ అపి (అక్షయ - పరమాప్రాపకమగు విధిరహితముగ] భజించుచున్నారు. [కనుక, మరల ఇహమునకు వచ్చుచున్నారు.] ౨౩

నేను, శ్రౌతస్మార్తాది సర్వయజ్ఞములకును (ఆయా నిర్దిష్టదేవతాత్మరూపమున) భోక్తను ఫలదాతనుగూడ. కాని, అన్యదేవతాభక్తులు నాస్వరూపము నెఱుగకపోవుట చేత మరల వచ్చుచున్నారు. [సర్వదేవతలయందును అంతర్యామినగు నన్ను చూచుచు, పూజించువారు తిరిగి జన్మింపరు.] ౨౪

దేవోపాసకులు [అనిత్యులగు ఇంద్రాది] దేవతలను బొందుచున్నారు. [శ్రాద్ధాది క్రియాపరాయణులగు] పితృ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి,
తదహం భక్త్యుపహృత మశ్నామి ప్రయతాత్మనః. ౨౬

నందస్వరూపుడనగు నన్నే, నారాయణుని) యాంతి (పొందుచున్నారు). ౨౫

యః (ఎవడు) మే (నాకు) భక్త్యా (భక్తితో) పత్రమ్ (ఆకునో) పుష్పమ్ (పువ్వునో) ఫలమ్ (పండునో) తోయమ్ (నీటినో) ప్రయచ్ఛతి (సమర్పించునో) ప్రయత-ఆత్మనః (శుద్ధచిత్తుడగు ఆనిష్కామభక్తుని) భక్తి-ఉపహృతమ్(భక్తితోనొసగబడిన) తత్ (అపత్రాదికము) అహమ్ (నేను) అశ్నామి (ఆరగించుచున్నాడను). ౨౬

భక్తులు [అర్యమాది] పితృగణమును జేరుచున్నారు. భూతపూజకులు [వినాయకమాతృగణాది] భూతములను బొందుచున్నారు ; నన్ను పూజించువారు [అక్షయ – పరమానందస్వరూపుడనగు] నన్నే పడయుచున్నారు (మరల జన్మింపరు.) (గీ: ౭-౨౩ చూ; భా. ౧౧-౨౧-౨౬, ౩౩ చూ.) ౨౫

నా భక్తులు అనావృత్తిరూపమగు అనంతఫలమును బొందుచున్నారు, మఱియు నాఆరాధన అత్యంత సహజము.] ఎవడు నాకు భక్తితో ఆకునో, పువ్వునో, పండునో, నీటినో, అర్పించుచున్నాడో, శుద్ధచిత్తుడగు ఆ నిష్కామభక్తుడు, భక్తితో నొసగిన కానుకను ప్రీతితో గ్రహించుచున్నాడను. [క్షుద్రదేవతలు బహువిత్తసాధ్యములగు యాగాదులతో తృప్తినందుచున్నారు ; కాని, మహావిభూతిపతి నగు నన్నటుల తృప్తినందింప సాధ్యముకాదు. అయినను, భక్త ననుగ్రహింప అతడర్పించు పత్రపుష్పాదులను గ్రహించుచున్నాడను.] ౨౬

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

య త్కరోషి య దశ్నాసి య జ్జుహోషి దదాసి యత్,
య త్తపస్యసి కౌంతేయ త త్కురుష్వ మదర్పణమ్.
శుభాశుభఫలై రేవం మోక్ష్యసే కర్మబంధనైః,
సన్న్యాసయోగయుక్తాత్మా విముక్తో మా ముపైష్యసి. ౨౮

కౌంతేయ (కుంతీపుత్రా,) యత్ (దేనిని) కరోషి (ఆచరించుచున్నావో) యత్ (దేనిని) అశ్నాసి (భుజించుచున్నావో) యత్ (దేనిని) జుహోషి (హోమ మొనర్చుచున్నావో) యత్ (దేనిని) దదాసి (దాన మొనర్చుచున్నావో) యత్ (దేనిని) తపస్యసి (తప మొనర్చుచున్నావో) తత్ (దానిని) మదర్పణమ్ (నాకర్పితముగ) కురుష్వ (చేయుము). ౨౭

ఏవమ్ (ఇట్లు ఆచరించిన) శుభ - అశుభ - ఫలైః (ఇష్టానిష్టఫల విశిష్టములగు) కర్మ - బంధనైః (కర్మబంధనములనుండి) మోక్ష్యసే (ముక్తుడవగుదువు) సన్న్యాస - యోగ - యుక్త-ఆత్మా (కర్మసమర్పణ యోగయుక్తుడవై) విముక్తః (జీవత్కాలముననే ముక్తినంది) మామ్ (నన్ను) ఉప-ఏష్యసి (దేహాంతమున బొందెదవు). ౨౮

[ఈ ఫలపుష్పాదులనుగూడ, యజ్ఞద్రవ్యములగు పశు సోమలతాదులవలె కష్టముతో సంపాదించి సమర్పింప నక్కఱలేదు:] కౌంతేయా, నీవాచరించు శాస్త్రప్రసిద్ధములగు కర్మములను, వ్యావహారిక కర్మములను, నీవు భుజించువానిని, నీతపోదానహోమములను నాకర్పింపుము.[1] ౨౭

ఇట్లు సమస్తములగు కర్మములను నాకర్పించిన, నీవు

---

[1] అవశ్యం భావినాం కర్మణాం మయి పరమగురౌ సమర్పణమేవ మద్భజనం, న తు తదర్థం పృథక్వ్యాపారః కశ్చిత్కర్తవ్య ఇత్యభిప్రాయః. (శ్రీమధుసూదన సరస్వతి). అవశ్యకర్తవ్యములగు కర్మములను పరమగురుడగు పరమేశ్వరునికి సమర్పించుటయే, నా భజన. దీనికొఱకు వేఱు అనుష్ఠానము అవసరము లేదు. భా. ౧౧-౧౯-౨౩ చూ; ఛాం.ఉ. ౩-౧౭-౧, ౫ చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోఽస్తి న ప్రియః,
యే భజంతి తు మాం భక్త్యా మయితే తేషు చాప్యహమ్.

అహమ్ (నేను) సర్వభూతేషు (సకలభూతములయెడ) సమః (సముడను) మే (నాకు) ద్వేష్యః (అప్రియుడు) న అస్తి (లేడు) ప్రియః (ప్రియుడును) న అస్తి (లేడు) తు (కాని) యే (ఎవరు) మామ్ (నన్ను) భక్త్యా (భక్తితో) భజంతి (భజించుచున్నారో) తే (వారు) మయి (నాయందు) [ఉందురు] చ (మఱియు) అహం అపి (నేనుగూడ) తేషు (వారియందు, వారిహృదయమున) [ఉందును]. ౨౯

ఇష్టానిష్టములతోఁగూడిన కర్మబంధములనుండి ముక్తుడవగుదువు. నాకు శుభాశుభములగు కర్మముల నర్పించుటయను [సన్న్యాస] యోగము[౧] నాశ్రయింప, [ఇహజీవితముననే] ముక్తుడవగుదువు. [జీవన్ముక్తి బొందెదవు:] దేహత్యాగానంతరము నన్నుపొందెదవు. మరల జన్మమందవు. ౨౮

[భక్తులకే నీవు మోక్షము నొసగుచున్నావు, అభక్తులకు కాదు, అగుచో, నీకు రాగద్వేషాదికృతమగు వైషమ్యమున్నదా అనిన:] జీవులందఱును నాకు సమానులే, నాకు ప్రియుడుగాని అప్రియుడుగాని లేడు. కాని, నన్ను భక్తిపూర్వకముగ భజించువారు నాయందును, వారి హృదయముల నేనును వెలయుచుందుము.[౨] ౨౯

---

[౧] సన్న్యాసము = కర్మఫలత్యాగము. యోగము = కర్మానుష్ఠానము అనగా కర్మఫలత్యాగరూపమగు కర్మమునను ష్ఠించుట.

[౨] అగ్ని నుపయోగించువారికే తమఃశీతాదిజనితమగు దుఃఖము తొలగుచున్నది, దాని నుపయోగింపనివారికి కాదు. అట్లే భగవంతుని సేవించువారు ముక్తులగుచున్నారు. భక్తికిగల మహిమ ఇట్టిది. కనుక అగ్నికి వైషమ్యములేనట్లు, భగవంతునకును లేదు. —శ్రీధరస్వామి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అపి చే త్సుదురాచారో భజతే మా మనన్యభాక్,
సాధు రేవ స మంతవ్యః సమ్యగ్వ్యవసితో హి సః. ३०
క్షిప్రం భవతి ధర్మాత్మా శశ్వ చ్ఛాంతిం నిగచ్ఛతి,
కౌంతేయ ప్రతిజానీహి న మే భక్తః ప్రణశ్యతి. ३೧

సు - దురాచారః అపి (అతిదుర్మార్గుడైనను) అనన్యభాక్ (ఏకాంతభక్తితో) మామ్ (నన్ను) భజతే చేత్ (భజించునెడల) సః (వానిని) సాధుః ఏవ (సాధువనియే) మంతవ్యః (ఎన్నదగును) హి (ఏమన) సః (వాడు) సమ్యక్ (చక్కగ, భగవద్భజనచేత కృతార్థుడ నగుదునని) వ్యవసితః (నిశ్చయమొనర్చుకొనినాడు). ३०

[సః] (అతడు) క్షిప్రమ్ (శీఘ్రముగ) ధర్మ-ఆత్మా (ధర్మచిత్తుడు) భవతి (అగును) శశ్వత్ (నిత్యమగు) శాంతిమ్ (శాంతిని) నిగచ్ఛతి (పొందును) కౌంతేయ (అర్జునా) మే (నా) భక్తః (ఉపాసకుడు) న ప్రణశ్యతి (వినష్టుడు కాడు, కృతార్థుడగును) [ఇతి] (అని) ప్రతిజానీహి (నిశ్చితముగ గ్రహింపుము). ३೧

[మఱియు, నా భక్తికగల అవితర్క్యప్రభావ మెట్టిదనిన:] అత్యంతము దుర్మార్గుడగువాడుకూడ అనన్యచిత్తుడై నన్ను భజించునెడల, అతనిని సాధువనియే ఎన్నదగును. ఏమన, అతని సంకల్పము మిక్కిలి ఉత్తమమైనది. అతడు భగవద్భజనచేత కృతార్థుడ నగుదునని నిశ్చయించుకొనినాడు. ३०

ఆ దురాచారి నన్ను భజించుచు శీఘ్రముగ ధర్మచిత్తుడగుచున్నాడు. పిదప, [చిత్తోపప్లవోపరమరూపమును, పరమేశ్వరనిష్ఠారూపమును అగు] నిత్యశాంతిని పొందుచున్నాడు. కౌంతేయా, నా భక్తుడెన్నడును వినష్టుడు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

మాం హి పార్థ వ్యపాశ్రిత్య యేఽపి స్యుః పాపయోనయః,
స్త్రియో వైశ్యా స్తథా శూద్రా స్తేఽపి యాంతి పరాం గతిమ్.

పార్థ (అర్జునా,) యే అపి పాపయోనయః (ఏ అసత్కులజాతులు) స్యుః (కలరో) [ఏ అపి] (మఱియును ఏ) వైశ్యాః (కేవలము కృష్యాదికమునొనర్చు వైశ్యులును) తథా (మఱియు) [అధ్యయనరహితులగు] స్త్రియః (స్త్రీలును) శూద్రాః (శూద్రులును) [కలరో] తే అపి (వారు గూడ) మామ్ (నన్ను) వ్యపాశ్రిత్య (ఆశ్రయించి, సేవించి) పరామ్ (పరమమగు) గతిం హి (గతిని, ముక్తినే) యాంతి (పొందుచున్నారు).

కాదు, కృతార్థుడే యగును.[౧] [కుతార్కికు లీ విషయమును నమ్మరు, నీవు సందేహింప బనిలేదు.] నీ వీ విషయమును నిశ్చితముగ గ్రహించి, [వివాదసంకులమగు సభలందుగూడ] ప్రతిజ్ఞాపూర్వకముగా నుడువుము. ౩౧

[ఆచారభ్రష్టుఁడగువానిని నాభక్తి పవిత్రమొనర్చుటలో విచిత్రమేమి? అసత్కులజాతులును, అనధికారులును అగు వారినిగూడ ముక్తుల నొనర్పగలదు:] పార్థా నికృష్టజన్మలగు అంత్యజులును,[౨] కృష్యాదినిరతులగు వైశ్యులును,[3] అధ్యయనరహితులగు స్త్రీ[౪] శూద్రులు[౫]ను గూడ

---

౧ బిల్వమంగళోపాఖ్యానమిట ననుసంధేయము.

౨ గుహుడు మున్నగువారు ఇట ఉదాహరింపదగుదురు.

3 సమాధి యను వైశ్యుడు ముక్తినందుట దేవీసప్తశతియందు చూడనగును.

౪ శబరి, గోపికలు.

౫ సంజయుడు మున్నగువారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కిం పున ర్బ్రాహ్మణాః పుణ్యా భక్తా రాజర్షయ స్తథా,
అనిత్య మసుఖం లోక మిమం ప్రాప్య భజస్వ మామ్.

పుణ్యాః (సత్కులోద్భవులగు) బ్రాహ్మణాః (బ్రాహ్మణులను) [గుఱించియు] తథా (మఱియు) భక్తాః (భక్తులగు) రాజర్షయః (రాజర్షులను) [గుఱించియు] కిం పునః (ఏమి చెప్పనగును) [అనగా, వారు నన్నాశ్రయించిన, తప్పక మోక్షమును బొందుచున్నారు] [అతః త్వం] (కనుక, నీవు) అనిత్యమ్ (అనిత్యమును) అసుఖమ్ (సుఖరహితమును అగు) ఇమమ్ (ఈ) లోకమ్ (మర్త్యలోకమును, మనుష్యశరీరమును) ప్రాప్య (పొంది) మామ్ (నన్ను) భజస్వ (భజింపుము). ౩౩

నన్ను సేవించి, మోక్షమును తప్పక పొందుచున్నారు.
(భా. ౧-౪-౧౮; ౧౧-౧౨-౩, ౭ చూ:) ౩౨

(అసత్కులజాతులును అనధికారులును అగువారు కూడ నన్నాశ్రయించి ముక్తినందుచో) పవిత్రకులోద్భవులగు బ్రాహ్మణులును, భక్తులగు క్షత్రియులును అగువారి విషయమున ఏమి చెప్పనగును? (వారు నన్నాశ్రయించిన తప్పక మోక్షమును బొందుచున్నారు.) అనిత్యమును, సుఖహీనమును అగు ఈ మర్త్యలోకమును (మనుష్యదేహమును) బడసి నన్ను భజింపుము. [ఇది అనిత్యమగుటచేత ఆలసింపవలదు, సుఖరహితమగుటవలన సుఖప్రయత్నమును త్యజించి, నన్నే భజింపుము.] ౩౩

---

* తస్మా ద్దేహ మిమం లబ్ధ్వా జ్ఞానవిజ్ఞానసంభవమ్,
గుణసంగం వినిర్ధూయ మాం భజంతు విచక్షణాః.
—భా. ౧౧-౨౫-౩౩.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు,
మామే వైష్యసి యుక్త్వైవ మాత్మానం మత్పరాయణః.

ఇతి శ్రీమహాభారతే భీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతా సూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే రాజవిద్యా
రాజగుహ్యయోగో నామ నవమో ఽధ్యాయః ॥౯॥

మన్మనాః (మద్గతచిత్తుడవును) మద్భక్తః (నాభక్తుడవును) మద్యాజీ (నన్ను పూజించువాడవును) భవ (కమ్ము) మామ్ (నాకు) నమస్కురు (నమస్కారమొనర్పుము) ఏవమ్ (ఇట్లు) మత్పరాయణః (నాశరణాగతుడవై) ఆత్మానమ్ (మనస్సు) యుక్త్వా (నాయందు నిలిపి) మామ్ ఏవ (నన్నే) ఏష్యసి (పొందెదవు). ౩౪

[భజనప్రకారమును దెల్పుచు, అధ్యాయము ముగింపబడుచున్నది.] మనస్సును నాయందు నిల్పుము, నాభక్తుడవు కమ్ము, నన్ను పూజింపుము, నాకు నమస్కృతి నొనర్పుము — ఇట్లు నా శరణాగతుడవై, మనస్సును నాయందు నిల్పిన నన్నే పొందెదవు. (భా. ౧౧-౨౩-౬౧ చూ.) ౩౪

నిజ మైశ్వర్య మాశ్చర్యం భక్తే శ్చాద్భుతవైభవమ్,
నవమే రాజగుహ్యాఖ్యే కృప యావోచ దచ్యుతః.

ఆశ్చర్యకరమగు తన ఐశ్వర్యమును, అద్భుతమైన భక్తివైభవమును రాజగుహ్యమను ఈ నవమాధ్యాయమున కృపతో నచ్యుతుడు వచించినాడు.

శ్లోకసంఖ్య—౩౪, మొదటినుండి (౨౩౮+౩౪=) ౨౭౨.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

దశమాధ్యాయము

విభూతి యోగము

ఉక్తాః సంక్షేపతః పూర్వం సప్తమాదౌ విభూతయః,
దశమే లా వితన్యంతే సర్వ త్రేశ్వరదృష్టయే.*

శ్రీ భగవా నువాచ :

భూయ ఏవ మహాబాహో శృణు మే పరమం వచః,
య త్తే ఽహం ప్రీయమాణాయ వక్ష్యామి హితకామ్యయా.

శ్రీభగవాన్ (శ్రీకృష్ణుడు) ఉవాచ (పల్కెను):—మహాబాహో (అర్జునా,) భూయః ఏవ (మరలనింక) మే (నా) పరమం వచః (శ్రేష్ఠ వచనమును, తత్త్వవాక్యమును) శృణు (వినుము) ప్రీయమాణాయ (సంప్రీతుడవగు) తే (నీకు) అహమ్ (నేను) హిత-కామ్యయా (మంచిని కోరి) యత్ (దేనిని, ఏతత్త్వవిషయమును) వక్ష్యామి (చెప్పుదునో) [తత్ శృణు] (దానిని వినుము). ౧

శ్రీ భగవానుడు పల్కెను: అర్జునా, నీవు నా వాక్యముల విని ఆనందించుచున్నావు; కనుక, నేను నీ హితమును గోరి మరల శ్రేష్ఠములగు తత్త్వవాక్యముల జెప్పుచున్నాను, ఆకర్ణింపుము. ౧

---

* సప్తమాష్టమనవమాధ్యాయముల వెనుక సంక్షేపముగ విభూతులు వర్ణింపబడినవి. సర్వత్ర ఈశ్వరదృష్టి నిమిత్తము అనగా, ఉపాసనా సౌకర్యార్థము ఈ దశమాధ్యాయమున ఈశ్వరుని విభూతులు విశదముగ వర్ణింపబడుచున్నవి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

న మే విదుః సురగణాః ప్రభవం న మహర్షయః,
అహ మాది ర్హి దేవానాం మహర్షీణాం చ సర్వశః. ౨
యో మా మజ మనాదిం చ వేత్తి లోకమహేశ్వరమ్,
అసంమూఢః స మర్త్యేషు సర్వపాపైః ప్రముచ్యతే. ౩

సురగణాః (దేవతలును) మహర్షయః (మహర్షులునుగూడ) మే (నా) ప్రభవమ్ (ఉత్పత్తిని) న విదుః (ఎఱుఁగరు) హి (ఏమన) అహమ్ (నేను) దేవానామ్ (దేవతలకును) మహర్షీణాం చ (మహర్షులకునుగూడ) సర్వశః (సర్వవిధముల) ఆదిః (ఆదికారణమను). ౨

యః (ఎవడు) మామ్ (నన్ను) అనాదిమ్ (కారణరహితునిగను) అజం చ (జన్మరహితునిగను) లోక-మహేశ్వరమ్ (సర్వలోకేశ్వరునిగను) వేత్తి (తెలిసికొనునో) సః (అతడు) మర్త్యేషు (మనుష్యులలో) అసంమూఢః (మోహశూన్యుడై) సర్వపాపైః (తెలిసియో తెలియకయో ఒనర్చిన పాపములన్నిటినుండి) ప్రముచ్యతే (విడివడును). ౩

[మరల చెప్పుటకు కారణమేమనిన, ఇది దుర్విజ్ఞేయము:] ఇంద్రాది దేవతలును, భృగ్వాది మహర్షులును గూడ, నా ఉత్పత్తిని, [అనగా, జన్మరహితుడనగు నేను నానా విభూతులతో నావిర్భవించుటను] ఎఱుఁగరు. ఏమన, దేవతలకును మహర్షులకునుగూడ సర్వవిధములగు [ఉత్పాదకుడను, బుద్ధ్యాది ప్రవర్తకుడను అగు] మూలకారణమను నేనే. [కనుక, నా కృప లేకున్న, నన్నెవ్వరును ఎఱుఁగజాలరు.] ౨

[దుర్విజ్ఞేయమగు ఈ ఆత్మజ్ఞానఫల మేమియన:] ఎవడు నన్ను కారణరహితునిగను, జన్మవిహీనునిగను, సర్వలోకేశ్వరునిగను తెలిసికొనునో, అతడు మనుష్యులలో మోహశూన్యుడై [జ్ఞానాజ్ఞానపూర్వకముగ నొనర్చిన] పాపములన్నిటినుండి విడివడుచున్నాడు. ౩

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బుద్ధిర్ జ్ఞాన మసంమోహః క్షమా సత్యం దమః శమః,
సుఖం దుఃఖం భవో ఽభావో భయం చాభయ మేవ చ.

అహింసా సమతా తుష్టి స్తపో దానం యశో ఽయశః,
భవంతి భావా భూతానాం మత్త ఏవ పృథగ్విధాః. ౫

బుద్ధిః (సూక్ష్మవిషయగ్రహణ సామర్థ్యము) జ్ఞానమ్ (ఆత్మాది పదార్థముల అవబోధ) అసంమోహః (ప్రత్యుత్పన్నమతిత్వము, వ్యాకులత్వాభావము) క్షమా (సహిష్ణుత) సత్యమ్ (వినినది వినినట్లుగను, చూచినది చూచినట్లుగను వచించుట; యథార్థభాషణము) దమః (బాహ్యేంద్రియ సంయమము) శమః (అంతరింద్రియసంయమము) సుఖమ్ (ఆహ్లాదము) దుఃఖమ్ (సంతాపము) భవః (ఉత్పత్తి) అభావః (వినాశము) భయం ఏవ చ (మఱియును, భీతియును) అభయమ్ (భయరహితత్వము) అహింసా (ప్రాణిపీడ నొనర్పకుండుట) సమతా (సమచిత్తత) తుష్టిః (సంతోషము) తపః (మనోవాక్కాయసంయమము) దానమ్ (దానము) యశః (ధర్మనిమిత్తమగు కీర్తి) అయశః (అధర్మనిమిత్తమగు అపకీర్తి) [ఏతే] (ఇవి) భూతానామ్ (ప్రాణులకు) పృథగ్విధాః (స్వకర్మానుసారము విభిన్నములగు) భావాః (భావములు) మత్తః ఏవ (నానుండియే) భవంతి (ఉత్పన్నములగుచున్నవి). ౪-౫

[సర్వలోకమహేశ్వరత్వము వివరింపబడుచున్నది:]
సూక్ష్మవిషయగ్రహణ సామర్థ్యము, ఆత్మాది పదార్థముల జ్ఞానము, ప్రత్యుత్పన్నమతిత్వము, సహిష్ణుత, సత్యము, బాహ్యాంతరింద్రియ సంయమము, సుఖము, దుఃఖము, జన్మము, మృతువు, భయము, అభయము, అహింస, సమచిత్తత, సంతోషము, తపస్సు, దానము, ధర్మనిమిత్తమగు కీర్తి, అధర్మనిమిత్తమగు అపకీర్తి, మున్నగు విభిన్న

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మహర్షయః స_ప్త పూర్వే చత్వారో మనవ _స్తథా,
మద్భావా మానసా జాతా ఏషాం లోక ఇమాః ప్రజాః.

మహర్షయః స_ప్త (భృగ్వాదులగు మహర్షులు ఏడుగురును) పూర్వే (పూర్వకాలమువారగు) చత్వారః (సనకాదులగు మహర్షులు నల్వురును) తథా (మఱియు) మనవః (స్వాయంభువాదులగు మనువులు పదునల్గురును) మద్భావాః (మద్గతచిత్తులు; నాప్రభావముకలిగినవారు) మానసాఃజాతాః (హిరణ్యగర్భ [బ్రహ్మ] రూపుడనగు నా సంకల్పముచేత బుట్టినవారు) లోకే (ఈజగత్తున) ఏషామ్ (వీరినుండియే) ఇమాః (ఈ) ప్రజాః (స్థావరజంగమాత్మకమగుసంతతి) [కలిగినది]. ౬

భావములు ప్రాణులకు స్వకర్మానుసారముగ నానుండియే కలుగుచున్నవి. ౪-౫

భృగువు మున్నగు స_ప్తర్షులును[1], వారికంటెను పూర్వపువారగు సనకుడు మున్నగు నల్వురు ఋషులును[2]; స్వాయంభువాదులగు చతుర్దశమనువులును[3] [హిరణ్యగర్భ (బ్రహ్మ) రూపుడనగు] నా సంకల్పమునుండియే కలిగినారు; వారు నా మానసపుత్రులు. మద్గతచిత్తులగుట జేసి నా ప్రభావముతో నొప్పుచున్నారు. వీరినుండియే, ఈ జగత్తునందలి స్థావరజంగమాత్మకమగు సంతతి కలిగినది. ౬

---

[1] భృగు, మరీచి, అత్రి, పులహ, అంగిరః, క్రతు, పులస్త్యులు. లేక, మరీచి, అంగిరః, అత్రి, పుల_స్త్య, పులహ, క్రతు, వసిష్ఠులు.

[2] సనక, సనందన, సనత్కుమార, సనాతనులు.

[3] స్వాయంభువ, స్వారోచిష, ఉ_త్తమ, తామస, రైవత, చాక్షుష, వైవస్వత, సావర్ణి, దక్షసావర్ణి, బ్రహ్మసావర్ణి, ధర్మసావర్ణి, రుద్రసావర్ణి, దేవసావర్ణి, ఇంద్రసావర్ణులు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఏతాం విభూతిం యోగం చ మమ యో వేత్తి తత్త్వతః,
సో௨వికంపేన యోగేన యుజ్యతే నాత్ర సంశయః. ౭
అహం సర్వస్య ప్రభవో మత్తః సర్వం ప్రవర్తతే,
ఇతి మత్వా భజంతే మాం బుధా భావసమన్వితాః. ౮

యః (ఎవడు) మమ (నా) ఏతామ్ (ఈ) విభూతిమ్ (విభూతిని) యోగం చ (యోగమును) తత్త్వతః (యథార్థరూపమున) వేత్తి (గ్రహించునో) సః (అతడు) అవికంపేన (చలనములేని) యోగేన (సమ్యగ్దర్శనముచేత) యుజ్యతే (యుక్తుడగును) అత్ర (ఈ విషయమున) సంశయః న (సందేహము లేదు). ౭

అహమ్ (నేను) సర్వస్య (సమస్తజగత్తునకు) ప్రభవః (ఉత్పత్తిస్థానమను) మత్తః (నానుండియే) సర్వమ్ (సమస్తమును) ప్రవర్తతే (కలుగుచున్నది, నడుచుచున్నది) ఇతి (అని) మత్వా (గ్రహించి) బుధాః (జ్ఞానులు) భావ-సమన్వితాః (భక్తియుక్తులై) మామ్ (నన్ను) భజంతి (భజించుచున్నారు). ౮

ఎవడు నా యీ విభూతిని*, యోగమును†, యథార్థముగ గ్రహించునో, అతడు అచంచలమగు సమ్యగ్-దర్శనమును బొందుచున్నాడు — ఈ విషయమున సందేహము లేదు. ౭

[విభూతిని యోగమును గ్రహింపగలిగెడు సమ్యగ్-దర్శనక్రమము నిరూపింపబడుచున్నది :] నేను సమస్తజగత్తునకును [భృగుమన్వాది విభూతిరూపమున]

* వి (వివిధరూప) భూతి (భవనము) — బుద్ధ్యాదుల ఉపాదానరూపమున సర్వాత్మకత్వము.

† యోగము = నిమిత్తరూపమున సామర్థ్య, సర్వజ్ఞత్వాదులను ప్రకటించుట. ఈశ్వరుడే జగత్తునకు నిమిత్తోపాదాన కారణములు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మచ్చిత్తా మద్గతప్రాణా బోధయంతః పరస్పరమ్,
కథయంత శ్చ మాం నిత్యం తుష్యంతి చ రమంతి చ. ౯
తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్,
దదామి బుద్ధియోగం తం యేన మా ముపయాంతి తే. ౧౦

మచ్చిత్తాః (మద్గత - చిత్తులును) మద్గత - ప్రాణాః (మద్గత-జీవనులును) మామ్ (జ్ఞాన, బల, వీర్యాది-విశిష్టుడనగు నన్ను) పరస్పరమ్ (అన్యోన్యము) బోధయంతః (బోధించుకొనుచు) నిత్యమ్ (సర్వదా) కథయంతః చ (కథాప్రసంగ మొనర్చుచు) తుష్యంతి చ (సంతోషించుచున్నారు) రమంతి చ (మఱియు, ఆనందించుచున్నారు). ౯

సతత-యుక్తానామ్ (నిత్యయుక్తులై) ప్రీతిపూర్వకమ్ (ప్రీతితో) భజతామ్ (భజించు) తేషామ్ (వారికి) తమ్ (ఆ) బుద్ధి-యోగమ్ (తత్త్వ-జ్ఞానమును) దదామి (ఒసగుదును) యేన (ఏబుద్ధియోగముచేత) తే (వారు) మామ్ (నన్ను) [ఆత్మరూపమున] ఉపయాంతి (పొందుచున్నారో). ౧౦

ఉత్పత్తిస్థానమును, నానుండియే [సూక్ష్మవిషయగ్రహణ సామర్థ్యము మొదలుగాగల (గీ: ౧౦-౪, ౫)] సమస్తమును కలుగుచున్నవి—అని ఎఱిగి జ్ఞానులు నన్ను భక్తియుక్తులై భజించుచున్నారు. ౮

ఎవరు మనఃప్రాణముల నాకు నివేదించినారో, ఎవరి ఇంద్రియములు నాయందు ఉపసంహృతములైనవో వారు, అన్యోన్యము జ్ఞాన, బల, వీర్యాదియుతుడనగు నా కథా ప్రసంగ మొనర్చుచు [ఒండొరులు తెలియబఱచుకొనుచు, సంకీర్తనాదిక మొనర్చుచు] సంతోషమును, ఆనందమును బొందుచున్నారు. ౯

ఎవరు నిత్యయుక్తులై ప్రీతిపూర్వకముగ, అన్య వాంఛల పరిత్యజించి, నన్ను భజించుచున్నారో, వారికి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తేషా మే వానుకంపార్థ మహ మజ్ఞానజం తమః,
నాశయా మ్యాత్మభావస్థో జ్ఞానదీపేన భాస్వతా. ౧౧

అర్జున ఉవాచ :

పరం బ్రహ్మ పరం ధామ పవిత్రం పరమం భవాన్;
పురుషం శాశ్వతం దివ్య మాదిదేవ మజం విభుమ్.

తేషామ్ (వారి) అనుకంపార్థం-ఏవ (అనుగ్రహనిమిత్తమే) అహమ్ (నేను) ఆత్మ-భావస్థః (వారి బుద్ధియందు నెలకొని) భాస్వతా (సమ్యగ్దర్శనదీప్తితో గూడిన) జ్ఞాన - దీపేన (వివేకదీపముచేత) అజ్ఞానజమ్ (అవివేకజనితమగు) తమః (మిథ్యాప్రత్యయరూపమగు మోహాంధకారమును) నాశయామి (వినాశమొనర్చుచున్నాడను). ౧౧

అర్జునః (అర్జునుడు) ఉవాచ (పల్కెను):—భవాన్ (నీవు) పరంబ్రహ్మ (పరబ్రహ్మమవు) పరం ధామ (పరమపదమవు) పరమమ్ (ప్రకృష్టముగ) పవిత్రమ్ (పావనుడవు) ఋషయః (ఋషులు) సర్వే (అందఱును) దేవర్షిః నారదః (దేవర్షి యగు నారదుడును) తథా (మఱియు) అసితః (అసితుడును) దేవలః (దేవలుడును) వ్యాసః చ (వ్యాసుడును)

నేను తత్త్వవిషయకమగు సమ్యగ్-జ్ఞానమును ప్రసాదించుచున్నాడను; ఈ జ్ఞానముచేత వారు నన్ను (ఆత్మరూపమున) బొందుచున్నారు. ౧౦

ఈ భక్తుల ననుగ్రహింప నేను వారి బుద్ధి వృత్తియందుండి సమ్యగ్-దర్శనదీప్తితో నుజ్జ్వలమగు వివేకదీపమున అవివేకజనితమును, మిథ్యాప్రత్యయరూపమును అగు మోహాంధకారమును పోగొట్టుచున్నాడను. ౧౧

అర్జునుడు పల్కెను : నీవు పరబ్రహ్మమవు, పరమపదమవు, పరమపావనుడవు ; నీవు సర్వవ్యాపివి, సనాతనుడవు, జన్మరహితుడవు, దివ్యపురుషుడవు, ఆదిదేవుడవు,

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆహు స్త్వా మృషయః సర్వే దేవర్షి ర్నారద స్తథా,
అసితో దేవలో వ్యాసః స్వయం చైవ బ్రవీషి మే. ౧౩

సర్వ మేత దృతం మన్యే య న్మాం వదసి కేశవ,
న హి తే భగవ న్వ్యక్తిం విదు ర్దేవా న దానవాః. ౧౪

త్వామ్ (నిన్ను) శాశ్వతమ్ (సనాతనుడవు) దివ్యంపురుషమ్ (దివ్య పురుషుడవు) ఆది - దేవమ్ (ఆదిదేవుడవు) అజమ్ (జన్మరహితుడవు) విభుమ్ (సర్వవ్యాపివి) ఆహుః (అని చెప్పుచున్నారు) స్వయం ఏవ చ (నీవుకూడ) మే (నాకు) బ్రవీషి (చెప్పుచున్నాడవు). ౧౨-౧౩

కేశవ (కృష్ణా,) మామ్ (నన్నుగూర్చి) యత్ (దేనిని) వదసి (చెప్పుచున్నాడవో) ఏతత్ (ఈ) సర్వమ్ (సమస్తమును) ఋతమ్ (సత్యమని) మన్యే (తలతును) హి (ఏమన) భగవన్ (ఈశ్వరా,) తే (నీ) వ్యక్తిమ్ (ఆవిర్భావమును) దేవాః (దేవతలు) దానవాః (దానవులు) న విదుః (ఎఱుగరు). ౧౪

ఋషులందఱును, దేవర్షియగు నారదుడును, అసితుడును, దేవలుడును,[౧] వ్యాసుడునుగూడ నిన్నీవిధముగనే వర్ణించుచున్నారు. నీవుకూడ నాకు అట్లే చెప్పుచున్నావు. ౧౨-౧౩

కేశవా, నీవు నాకు [ఇంద్రాదిదేవతలుగూడ ఎఱుగరు, (గీ. ౧౦-౨) ఇత్యాదిగ] చెప్పినది సమస్తమును సత్యమనియే తలచుచున్నాను. దేవా, నీ ఆవిర్భావమును దేవతలును [అది తమ అనుగ్రహార్థమే యనియు] దానవులునుగూడ [అది తమ నిగ్రహార్థమే యనియును] ఎఱుగరు. ౧౪

[౧] వీ రిద్దరును పితాపుత్రులని కూర్మపురాణము తెల్పుచున్నది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

స్వయ మే వాత్మ నాత్మానం వేత్థ త్వం పురుషోత్తమ,
భూతభావన భూతేశ దేవదేవ జగత్పతే. ౧౫

వక్తు మర్హ స్యశేషేణ దివ్యా హ్యాత్మవిభూతయః,
యాభి ర్విభూతిభి ర్లోకా నిమాం స్త్వం వ్యాప్య తిష్ఠసి.

పురుష - ఉత్తమ (పురుషోత్తమా,) భూత - భావన (భూతోత్పాదకా,) భూత-ఈశ (జీవనియామకా,) దేవదేవ (ఆదిత్యాదిదేవతలను ప్రకాశింపజేయువాడా,) జగత్ - పతే (విశ్వపాలకా,) త్వమ్ (నీవు) స్వయం ఏవ (నీయంతట నీవే) ఆత్మనా (సాధనాంతరవ్యతీతముగ, ఆత్మచేత) ఆత్మానమ్ (నిన్ను) వేత్థ (తెలిసికొనుచున్నాడవు). ౧౫

యాభిః (ఏయే) విభూతిభిః (విభూతులచేత) త్వమ్ (నీవు) ఇమాన్ (ఈ) లోకాన్ (లోకములను) వ్యాప్య (వ్యాపించి) తిష్ఠసి (ఉన్నాడవో) దివ్యాః (అప్రాకృతములగు) ఆత్మ - విభూతయః (నీ విభూతులను) అశేషేణ హి (సంపూర్ణముగ) వక్తుమ్ (చెప్ప) [నీవే] అర్హసి (తగుదువు). ౧౬

పురుషోత్తమా,[౧] భూతభావనా, భూతేశా, దేవదేవా, జగత్పతీ, నిరతిశయజ్ఞానైశ్వర్యబలశక్తివిశిష్టుడవగు నిన్ను నీవే సాధనాంతరవ్యతీతముగ ఎఱుగగలవు, ఇతరు లెఱుంగ జాలరు. (కుమార. ౨-౧౦ చూ:) ౧౫

[నీ ఆవిర్భావమును దేవాదులుకూడ ఎఱుగరు, కనుక,] నీవు ఏయే విభూతులచేత ఈ లోకములయందంతటను వ్యాపించి యున్నాడవో ఆయా దివ్యములగు ఆత్మవిభూతులను సంపూర్ణముగ వర్ణింప నీవే సమర్థుడవు. ౧౬

---

౧ గీత. ౧౫-౧౮ చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కథం విద్యా మహం యోగిం స్త్వాం సదా పరిచింతయన్,
కేషు కేషు చ భావేషు చింత్యో ఽసి భగవ న్మయా. ౧౭
విస్తరే ణాత్మనో యోగం విభూతిం చ జనార్దన,
భూయః కథయ తృప్తి ర్హి శృణ్వతో నాస్తి మే ఽమృతమ్.

యోగిన్ (యోగీశ్వరా,) సదా (సర్వదా) పరిచింతయన్(చింతించుచు)కథమ్ (ఎట్లు) త్వామ్ (నిన్ను) అహమ్ (నేను) విద్యామ్ (ఎఱుగగలను?) భగవన్ (ఈశ్వరా,) కేషు కేషు (ఏయే) భావేషు (వస్తువుల) మయా(నాచే) [నీవు]చింత్యః అసి(ధ్యానింపబడదగినవాడవగుదువు?)౧౭

జనార్దన (కృష్ణా,) ఆత్మనః (నీ) యోగమ్ (సర్వజ్ఞత్వాదికమగు ఐశ్వర్యమును) విభూతిమ్ చ (వేఱువేఱు ధ్యేయవస్తువులను) విస్తరేణ (ఎక్కువగ) భూయః (మరల) కథయ (చెప్పుము) హి (ఏమన) [నీ] అమృతమ్ (వాక్యామృతమును) శృణ్వతః (వినెడి) మే (నాకు) తృప్తి (పరితృప్తి, చాలుననుభావము) న అస్తి (లేదు, కలుగుచుండుటలేదు).౧౮

[విభూతి భేదముల ప్రయోజనము సూచింపబడుచున్నది.] యోగేశ్వరా, నిన్నెట్లు నిరంతరము చింతించిన, నేను నిన్ను ఎఱుగగలను? ఈశ్వరా, ఏయే వస్తువుల నిన్ను నేను ధ్యానింతును? ౧౭

[చిత్తము బహిర్ముఖమైనను విభూతిభేదము ననుసరించి ఆయా వస్తువుల నిన్ను చింతింప వీలుపడ, నీ విభూతులను విస్తరించి చెప్పుము :] జనార్దనా, నీ యోగైశ్వర్యమును విభూతులను మరల విస్తరించి చెప్పుము; ఏయే వస్తువుల ననుసరించి నిన్ను ధ్యానింపనగునో తెలియజెప్పుము. నీ వాక్యామృతమును విన నాకు తృప్తియనునది కలుగుచుండుట లేదు; ఇంకను వినవలెననియే యున్నది. ౧౮

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీభగవా నువాచ :

హంత తే కథయిష్యామి దివ్యా హ్యాత్మవిభూతయః,
ప్రాధాన్యతః కురుశ్రేష్ఠ నా స్త్యంతో వి స్తరస్య మే.
అహ మాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః,
అహ మాది శ్చ మధ్యం చ భూతానా మంత ఏవ చ.

శ్రీభగవాన్ (శ్రీకృష్ణుడు) ఉవాచ (పల్కెను) :— హంత (అహో, అట్లయిన) కురు-శ్రేష్ఠ (అర్జునా,) దివ్యాః (అలౌకికములగు) ఆత్మ-విభూతయః (మదీయములును, ధ్యానావలంబనములును అగు వస్తువులను) ప్రాధాన్యతః (యోగ్యతననుసరించి) తే (నీకు) కథయిష్యామి (చెప్పెదను) హి (ఏమన) మే (నా) వి స్తరస్య (అవాంతరవిభూతుల) అంతః (తుది) న అ స్తి (లేదు). ౧౯

గుడాకేశ (అర్జునా,) అహమ్ (నేను) సర్వభూత - ఆశయస్థితః (ప్రాణులందఱి హృదయమున వెలయు) ఆత్మా (ప్రత్యక్-చైతన్యమను) అహమ్ ఏవ చ (మఱియు, నేనే) భూతానామ్ (భూతముల) ఆదిః చ (ఉత్ప త్తియును) మధ్యం చ (స్థితియును) అంతః (ప్రళయమునుగూడ).

శ్రీభగవానుడు పల్కెను : కురుశ్రేష్ఠా, అట్లయిన అత్యంతము ముఖ్యములును, మదీయములును, దివ్యములును, ధ్యానావలంబనయోగ్యములును అగు వస్తుసమూహములను నీకు జెప్పెదను ; నా అవాంతర విభూతుల కంతము లేదు. [కనుక, ప్రధానములగువానిని కొన్నింటిని వర్ణింతును.] ౧౯

గుడాకేశా, నేను ప్రాణులందఱి హృదయమున వెలయు ప్రత్యగాత్మను,[౧] నేనే ప్రాణుల ఉత్ప త్తి, స్థితి, ప్రళయ కారణమను. (ముం. ఉ. ౩-౧-౭ చూ:) ౨౦

---

[౧] సర్వభూతహృదయస్థమగు ప్రత్యగాత్మరూపమున నిత్యము నన్ను ధ్యానింపవలెను ; అసమర్థుడైన ఉత్తరోత్తరముగ చెప్పబడు భావముల గ్రహింపనగును. —శ్రీశంకరులు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆదిత్యానా మహం విష్ణు ర్జ్యోతిషాం రవి రంశుమాన్
మరీచి ర్మరుతా మస్మి నక్షత్రాణా మహం శశీ. ౨౧
వేదానాం సామవేదో ఽస్మి దేవానా మస్మి వాసవః,
ఇంద్రియాణాం మన శ్చాస్మి భూతానా మస్మి చేతనా. ౨౨

అహమ్ (నేను) ఆదిత్యానామ్ (ద్వాదశాదిత్యులలో) విష్ణుః (విష్ణుడను ఆదిత్యుడను) జ్యోతిషామ్ (ప్రకాశమునొసగువానిలో) అంశుమాన్ (కిరణములుగల) రవిః (సూర్యుడను) మరుతామ్ (మరుద్గణసప్తకమున) మరీచిః (ఆవహనామముడనగు మరీచిని) అస్మి (అయియున్నాడను) నక్షత్రాణామ్ (నక్షత్రములలో) అహమ్ (నేను) శశీ (చంద్రుడను). ౨౧

వేదానామ్ (చతుర్వేదముల) సామ-వేదః (సామ వేదమును) అస్మి (అగుచున్నాడను) దేవానామ్ (దేవతలలో) వాసవః (ఇంద్రుడను) అస్మి (అయియున్నాడను) ఇంద్రియాణామ్ (ఏకాదశేంద్రియములలో) మనః (సంకల్ప వికల్పాత్మకమగు మనస్సును) అస్మి (అయియున్నాడను) భూతానాం చ (ప్రాణుల శరీరమున) చేతనా (జ్ఞానశక్తిని) అస్మి (అయియుంటిని). ౨౨

నేను ద్వాదశాదిత్యులలో[౧] విష్ణువనెడి ఆదిత్యుడను, జ్యోతులలో విశ్వవ్యాపిరశ్మియుక్తుడగు సూర్యుడను, మరుద్గణ సప్తకమున[౨] ఆవహనామముడనగు మరీచిని; నక్షత్రములలో చంద్రుడను నేనే. ౨౧

వేదములలో నేను సామమును, త్రింశత్ - కోటి దేవతలలో నేను ఇంద్రుడను, ఏకాదశేంద్రియములలో

[౧] ధాత, మిత్రుడు, అర్యముడు, రుద్రుడు, వరుణుడు, సూర్యుడు, భగుడు, వివస్వంతుడు, పూష, సవిత, త్వష్ట, విష్ణువు.—ఆది. ౬౫-౧౫,౧౬.

[౨] ఆవహ, ప్రవహ, వివహ, పరావహ, ఉద్వహ, సంవహ, పరివహనాములు సప్తమరుతులు. —శ్రీధరస్వామి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

రుద్రాణాం శంకర శ్చాస్మి విత్తేశో యక్షరక్షసామ్,
వసూనాం పావక శ్చాస్మి మేరుః శిఖరిణా మహమ్. ౨౩
పురోధసాం చ ముఖ్యం మాం విద్ధి పార్థ బృహస్పతిమ్,
సేనానీనా మహం స్కందః సరసా మస్మి సాగరః. ౨౪

రుద్రాణాం చ (ఏకాదశరుద్రులలో) శంకరః (శంకరుడను) అస్మి (అగుదును) యక్ష-రక్షసామ్ (యక్ష రాక్షసులలో) విత్త-ఈశః (కుబేరుడను) వసూనాం చ (అష్టవసువులలో) పావకః (అగ్నిని) అస్మి (అగుచున్నాడను) శిఖరిణామ్ (శిఖరములుగల కొండలలో) అహమ్ (నేను) మేరుః (మేరువను). ౨౩

పార్థ (అర్జునా,) మామ్ (నన్ను) పురోధసాం చ (పురోహితులలో) ముఖ్యమ్ (ప్రధానుడగు) బృహస్పతిమ్ (బృహస్పతినిగ) విద్ధి (గ్రహింపుము) అహమ్ (నేను) సేనానీనామ్ (సేనాపతులలో) స్కందః (కుమారస్వామిని) సరసామ్ (సరస్సులలో, జలాశయములలో) సాగరః (సముద్రుడను) అస్మి (అయియున్నాడను). ౨౪

సంకల్పవికల్పాత్మకమగు మనస్సును, ప్రాణులశరీరమునను౦డు జ్ఞానశక్తినిగూడ నేనే. ౨౨

ఏకాదశరుద్రులలో[౧] శంకరుడను, యక్షరాక్షసులలో కుబేరుడను, అష్టవసువులలో[౨] అగ్నిని, శిఖరములుగల పర్వతములలో మేరువును అయియున్నాడను. ౨౩

అర్జునా, నేను పురోహితులలో [దేవపురోహితుడ

---

[౧] అజుడు, ఏకపాదుడు, అహిర్బుధ్న్యుడు, పినాకి, అపరాజితుడు, త్ర్యంబకుడు, మహేశ్వరుడు, వృషాకపి, శంభుడు, హరణుడు, ఈశ్వరుడు అనువారు ఏకాదశరుద్రులు.—హరి. ౧-౩-౫౧, ౫౨. చూ.

[౨] ఆపుడు, ధ్రువుడు, సోముడు, ధరుడు, అనిలుడు, అనలుడు, ప్రత్యూషుడు, ప్రభాసుడు అనువారు అష్టవసువులు. —ఆది. ౬౬-౧౮.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మహర్షీణాం భృగు రహం గిరా మ స్మ్యేక మక్షరమ్,
యజ్ఞానాం జపయజ్ఞో ఽస్మి స్థావరాణాం హిమాలయః.

అహమ్ (నేను) మహర్షీణామ్ (మహర్షులలో) భృగుః (భృగువును) గిరామ్ (వాక్యములలో) ఏకం అక్షరమ్ (ఏకాక్షరమగు ప్రణవమును) అస్మి (అగుచున్నాడను) యజ్ఞానాం (శ్రౌతస్మార్తములగు యజ్ఞములలో) జప-యజ్ఞః (జపరూపమగు యజ్ఞమును) అస్మి (అగుచున్నాడను) స్థావరాణాం (స్థావరపదార్థములలో) హిమాలయః (హిమాలయ పర్వతమును). ౨౫

నగుటవలన] ముఖ్యుడనగు బృహస్పతిని,[1] సేనాపతులలో దేవసేనానాయకుడనగు కుమారుడను[2], జలాశయములలో సముద్రుడను. ౨౪

మహర్షులలో నేను భృగువను,[3] శబ్దసమూహమున ఏకాక్షరమును, బ్రహ్మవాచకమును అగు ఓంకారమను, శ్రౌతస్మార్తాది యజ్ఞములలో జపరూపమగు యజ్ఞమను,[4] స్థావర పదార్థములలో హిమాలయమను.[5] ౨౫

---

[1] ఈయన అంగిరోమహర్షి పుత్రుడు, స్వారోచిషమన్వంతరమునందలి సప్తర్షులలో ప్రధానుడు. (హరి. ౭-౧౨; మత్స్య. ౯-౮ చూ:) వామనావతారమున భగవంతు డీయనకడ విద్యనభ్యసించెను. (బృహ. పు.)

[2] వన. ౨౨౩ చూ:

[3] భృగువు, మరీచి, అత్రి, అంగిరుడు, పులహుడు, క్రతువు, మనువు, దక్షుడు, వసిష్ఠుడు, పులస్త్యుడు. —వాయు. పు. ౫౯-౮౯.

[4] యే పాకయజ్ఞాశ్చత్వారో విధియజ్ఞ సమన్వితాః, సర్వే తే జపయజ్ఞస్య కలాం నార్హంతి షోడశీమ్.—మను. ౨-౮౬.

[5] కుమార. ౬-౬౭ చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అశ్వత్థః సర్వవృక్షాణాం దేవర్షీణాం చ నారదః
గంధర్వాణాం చిత్రరథః సిద్ధానాం కపిలో మునిః. ౨౬
ఉచ్చైఃశ్రవస మశ్వానాం విద్ధి మా మమృతోద్భవమ్,
ఐరావతం గజేంద్రాణాం నరాణాం చ నరాధిపమ్. ౨౭

సర్వ-వృక్షాణామ్ (వృక్షములన్నిట) అశ్వత్థః (అశ్వత్థమును, రావిచెట్టును) దేవర్షీణాం చ (దేవర్షులలో) నారదః (నారదుడను) గంధర్వాణామ్ (గంధర్వులలో) చిత్రరథః (చిత్రరథుడను) సిద్ధానామ్ (సిద్ధులలో) కపిలః మునిః (కపిలుడను మునిని). ౨౬

అశ్వానామ్ (గుఱ్ఱములలో) అమృత-ఉద్భవమ్ (అమృతము నుండి పుట్టిన) ఉచ్చైః - శ్రవసమ్ (ఉచ్చైఃశ్రవసముగను) గజ -

నేను వృక్షములలో అశ్వత్థమను,[1] దేవర్షులలో నారదుడను,[2] గంధర్వులలో చిత్రరథుడను,[3] సిద్ధులలో[4] కపిలుడను అయియున్నాను. ౨౬

నన్ను అశ్వములలో (అమృతార్థము సముద్రమంథన

---

[1] మూలే విష్ణుః స్థితో నిత్యం స్కంధే కేశవ ఏవ చ, నారాయణస్తు శాఖాసు పత్రేషు భగవాన్ హరిః. —స్కం.పు.నాగర.౨౪౭-౪౧.

[2] నరనారాయణులు, వాలఖిల్యులు, కర్దమ పులహులు, పర్వత నారదులు. —వాయు. పు. ౬౧-౮౩-౮౫ చూ.

[3] గంధర్వులు మనుష్యగంధర్వులు, దివ్యగంధర్వులు అని ద్వివిధులు. అందు పుణ్యబలమున కల్పాదిని గంధర్వత్వమును పొందినవారు మనుష్యగంధర్వులు. ఇక దేవగంధర్వులలో కశ్యపపత్ని యగు మునికి జనించినవారు మౌనేయులనియు, ప్రధకుగల్గినవారు ప్రాధేయులనియును నుడువబడుదురు. మౌనేయులు పదునాఱుగురు, ప్రాధేయులు పదునల్గురు. వీరందఱికిని చిత్రరథుడు అధిపతి. —ఆది. ౬౫ చూ.

[4] జన్మముతోడనే ధర్మజ్ఞాన, వైరాగ్య, ఐశ్వర్యములఁ బొందినవారు సిద్ధులు. కపిలునిగుఱించి భా. ౩-౨౪ చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

 CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆయుధానా మహం వజ్రం ధేనూనా మస్మి కామధుక్,
ప్రజన శ్చాస్మి కందర్పః సర్పాణా మస్మి వాసుకిః. ౨౮

ఇంద్రాణామ్ (శ్రేష్ఠములగు ఏనుగులలో) ఐరావతమ్ (ఐరావతముగను) నరాణాం చ (మనుష్యులలో) నర-అధిపమ్ (రాజుగను) మాం (నన్ను) విద్ధి (ఎఱుంగుము). ౨౭

ఆయుధానామ్ (ఆయుధములలో) అహమ్ (నేను) వజ్రమ్ [దధీచి వెన్నెముకవలన కలిగిన] (వజ్రమును) ధేనూనామ్ (ఆవులలో) కామ-ధుక్ (కామధేనువును) అస్మి (అగుచున్నాడను) [నేను] ప్రజనః (సంతానోత్పాదకుడనగు) కందర్పః చ (మన్మథుడనుగూడ) అస్మి (అగుదును) సర్పాణామ్ (సర్పములలో) వాసుకిః (వాసుకిని) అస్మి (అగుచున్నాడను). ౨౮

మొనర్చునప్పుడు పుట్టిన) ఉచ్చైఃశ్రవముగను, శ్రేష్ఠములగు ఏనుగులలో ఐరావతముగను, మనుష్యులలో రాజుగను[1] ఎఱుగుము. ౨౭

ఆయుధములలో (దధీచి వెన్నెముకవలన గలిగిన)[2] వజ్రమునుగూడ నేను, ఆవులలో కామధేనువును; సంతానోత్పాదకుడనగు మన్మథుడనుగూడ నేనే [కాని, కేవలము సంభోగమాత్రప్రధానమగు కామము, అశాస్త్రీయమగుట వలన, నా విభూతి కాదు.[3]] సర్పములలో వానికి అధిపతియగు వాసుకియునుగూడ నేనే. ౨౮

---

౧ 'నావిష్ణుః పృథివీపతిః' అనుట ప్రసిద్ధము కదా!

౨ భా. ౬-౧౧ చూ. ౩ గీ. ౭-౧౧ చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అనంత శ్చాస్మి నాగానాం వరుణో యాదసా మహమ్,
పితౄణా మర్యమా చాస్మి యమః సంయమతా మహమ్.
ప్రహ్లాద శ్చాస్మి దైత్యానాం కాలః కలయతా మహమ్,
మృగాణాం చ మృగేంద్రో ఽహం వైనతేయ శ్చ పక్షిణామ్.

నాగానామ్ (పెక్కుతలలుగల నాగులలో) అనంతః (శేషుడను) అస్మి (అగుచున్నాడను) యాదసాం చ (జలదేవతలలో) అహమ్ (నేను) వరుణః (వారికి రాజగు వరుణుడను) పితౄణామ్ (పితృదేవతలలో) అర్యమా (అర్యముడను) సంయమతాం చ (శాసించువారిలో) యమః (యముడను) అహమ్ (నేను) అస్మి (అగుచున్నాడను). ౨౯

అహమ్ (నేను) దైత్యానామ్ (దితిసంతతిలో) ప్రహ్లాదః (ప్రహ్లాదుడను) అస్మి (అగుచున్నాడను) కలయతాం చ (వశమొనర్చుకొనువారిలో, లెక్కపెట్టువారిలో) కాలః (కాలమును) మృగాణాం చ (మృగములలో) అహమ్ (నేను) మృగ - ఇంద్రః (మృగరాజగు సింహమను) అహమ్ (నేను) పక్షిణాం చ (పక్షులలో) వైనతేయః (వినతాసుతుడ నగు గరుడుడను). ౩౦

నేను పెక్కుతలలుగల నాగులలో అనంతుడను, జలదేవతలలో వరుణుడను, పితృదేవతలలో అర్యముడను,[౧] శాసించువారిలో యముడను అయి యున్నాడను. ౨౯

దైత్యులలో నేను ప్రహ్లాదుడను, గణకులలో కాలమను, మృగములలో సింహమను, పక్షులలో వినతాసుతుడ నగు గరుడుడను. ౩౦

---

[౧] కవ్యవాహ, అనల, సోమ, యమ, అర్యమ, అగ్నిష్వాత్త, బర్హిషత్తులు. —శివ. పు. ధర్మ. ౬౩-౨.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పవనః పవతా మస్మి రామః శస్త్రభృతా మహమ్,
ఝషాణాం మకర శ్చాస్మి స్రోతసా మస్మి జాహ్నవీ. ౩౧
సర్గాణా మాది రంత శ్చ మధ్యం చై వాహ మర్జున,
అధ్యాత్మవిద్యా విద్యానాం వాదః ప్రవదతా మహమ్. ౩౨

అహమ్ (నేను) పవతామ్ (పవిత్ర మొనర్చువానిలో, వేగవంతము లగువానిలో) పవనః (వాయువను) శస్త్ర-భృతామ్ (ఆయుధధారులలో) రామః (శ్రీరాముడను) అస్మి (అగుచున్నాడను) ఝషాణామ్ (మత్స్యాదులలో) మకరః చ (మొసలి యనబడు మత్స్యజాతివిశేష మను) అస్మి (అగుచున్నాను) స్రోతసామ్ (నదులలో) జాహ్నవీ (గంగను) అస్మి (అగుచున్నాడను). ౩౧

అర్జున (పార్థా,) సర్గాణామ్ (ఆకాశాదులగు సృష్టవస్తువుల) ఆదిః (ఉత్పత్తియును) అంతః చ (ప్రళయమును) మధ్యం చ (స్థితియును) అహమ్ ఏవ (నేనే) విద్యానామ్ (విద్యలలో) అధ్యాత్మ-విద్యా

పవిత్ర మొనర్చు (వేగవంతములగు) వానిలో నేను వాయువను, ఆయుధధారులలో శ్రీరాముడను. మత్స్యాదులలో మొసలి యనబడు మత్స్యజాతి విశేషమను. నదులలో గంగను. ౩౧

అర్జునా, నేను ఆకాశాది సృష్టవస్తువులన్నిటికిని ఉత్పత్తి, స్థితి, సంహారకుడనగు[౧] కర్తను. విద్యలలో మోక్షప్రదమగు అధ్యాత్మవిద్యను. తార్కికుల వాద, జల్ప, వితండములలో[౨] వాదమను. ౩౨

---

[౧] సృష్టి, స్థితి, ప్రళయములను ఈశ్వరుని విభూతిగ ధ్యానింపవలెను.

[౨] వాదము=తత్త్వనిర్ణయార్థమగు తర్కము; వితండము=పరపక్షదూషణము; జల్పము=ఆత్మపక్షసమర్థనము. ఈ మూడిటిలో వాదమే తత్త్వనిర్ణయ సమర్థము కాన, భగవద్విభూతిగ చెప్పబడినది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అక్షరాణా మకారో ఽస్మి ద్వంద్వః సామాసికస్య చ,
అహ మే వాక్షయః కాలో ధా తాహం విశ్వతోముఖః. ౩౩
మృత్యుః సర్వహర శ్చాహ ముద్భవ శ్చ భవిష్యతామ్,
కీర్తిః శ్రీ ర్వాక్ చ నారీణాం స్మృతి ర్మేధా ధృతిః క్షమా.

(మోక్షప్రదమగు ఆత్మవిద్యను) ప్రవదతామ్ (తార్కికుల వాద, జల్ప, వితండములలో) అహమ్ (నేను) వాదః (వాదమను). ౩౨

అక్షరాణామ్ (అక్షరములలో) అకారః (అకారమును) అస్మి (అగుచున్నాడను) సామాసికస్య చ (సమాసములలో) ద్వంద్వః (ఉభయపద ప్రధానమగు ద్వంద్వసమాసమును) అహం ఏవ (నేనే) అక్షయః (ప్రవాహరూపమగు) కాలః (కాలమను, కాలకాలుడగు పరమేశ్వరుడను) అహమ్ (నేను) విశ్వతోముఖః (సర్వతోముఖుడనగు) ధాతా (కర్మఫలదాతను). ౩౩

అహం చ (మఱియు, నేను) సర్వ-హరః (సర్వమును సంహరించు) మృత్యుః (మృత్యువును) భవిష్యతాం చ (అభ్యుదయముగాంచగలవారి) ఉద్భవః (అభ్యుదయమును) నారీణామ్ (స్త్రీలలో) కీర్తిః, శ్రీః, వాక్,

అక్షరములలో నేను అకారమను,[౧] సమాసములలో ఉభయపదప్రధానమగు ద్వంద్వమను; ప్రవాహరూపమగు కాలమును,[౨] సర్వతోముఖుడనగు కర్మఫలదాతయునుగూడ నేనే. ౩౩

సంహారకులలో నేను సర్వసంహారకుడనగు మృత్యు

---

[౧] అకారో వై సర్వావాక్, సైషా స్పర్శోష్మభిర్వ్యజ్యమానా బహ్వీ నానారూపా భవతి. —ఐ. బ్రా. ౩-౬.

[౨] 'కాలః కలయతామహమస్మి' అనుచోట కాలము ఆయుర్గణనాత్మకము, పురుషాయుర్దాయము ననుసరించి. ఇచ్చట కాలము, అనంతమగు కాలము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బృహత్సామ తథా సామ్నాం గాయత్రీ ఛందసా మహమ్,
మాసానాం మార్గశీర్షో ఽహ మృతూనాం కుసుమాకరః.

స్మృతిః, మేధా, ధృతిః, క్షమా చ [ధర్మని సపత్నులగు] (కీర్తి, శ్రీ, వాక్కు, స్మృతి, మేధ, ధృతి, క్షమయును అగుచున్నాడను.) 34

తథా (అటులనే) అహమ్ (నేను) సామ్నామ్ (సామగీతములలో) బృహత్ సామ [ఇంద్రుని సర్వేశ్వరునిగ స్తుతించుటచే శ్రేష్ఠమగు] (బృహత్సామమను) ఛందసామ్ (ఛందోవిశిష్టములగు ఋక్కులలో) గాయత్రీ (గాయత్రిని) మాసానామ్ (మాసములలో) అహమ్ (నేను) మార్గశీర్షః (మార్గశీర్షమను) ఋతూనామ్ (ఋతువులలో) కుసుమాకరః (వసంతమను). 35

వను. అభ్యుదయముగాంచనున్నవారి అభ్యుదయమను; ధర్మని సపత్నులగు కీర్తి, శ్రీ, వాక్కు, స్మృతి, మేధ, ధృతి, క్షమలునుగూడ నేనే. 34

నేను రథంతరాది సామసమూహమున [ఇంద్రుని సర్వేశ్వరునిగ స్తుతించుటచే శ్రేష్ఠమగునదియును, మోక్ష ప్రతిపాదికమును అగు] బృహత్సామమను.[౧] ఛందోవిశిష్టములగు ఋక్కులలో [ద్విజత్వము నొసగునదియును, సోమలతను దెచ్చుటకు ప్రయోగింపబడునదియును, బ్రహ్మప్రాపకమును నగుటచే శ్రేష్ఠమగు] గాయత్రిని. మాసములలో మార్గశీర్షమను.[౨] ఋతువులలో వసంతమను. 35

---

[౧] త్వామిద్ధి హవామహే. —సామ. సం. ౧-౧౩౪.

[౨] మహాభారతకాలమున వర్షగణనము మార్గశీర్షముతో నారంభింపబడెడిది. కనుక, దీని శ్రేష్ఠత్వము సూచింపబడినది. సమశీతోష్ణమగుటయే దీని శ్రేష్ఠత్వమని మధుసూదన సరస్వతి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ద్యూతం ఛలయతా మస్మి తేజ స్తేజస్వినా మహమ్,
జయో ఽస్మి వ్యవసాయో ఽస్మి సత్త్వం సత్త్వవతా మహమ్.
వృష్ణీనాం వాసుదేవో ఽస్మి పాండవానాం ధనంజయః
మునీనా మ ప్యహం వ్యాసః కవీనా ముశనా కవిః. ౩౭

అహమ్ (నేను) ఛలయతామ్ (వంచనపరులగువారి) ద్యూతమ్ (జూదమును) తేజస్వినామ్ (తేజశ్శాలుర) తేజః (ప్రభావమును) అస్మి (అగుచున్నాడను) [వ్యవసాయినాం] (ఉద్యమపరుల) వ్యవసాయః (ఉద్యమమును) అస్మి (అగుదును) [జేతౄణాం] (జయశీలురగువారి) జయః (విజయమును) అస్మి (అగుచున్నాడను) అహమ్ (నేను) సత్త్వవతామ్ (సాత్త్వికుల) సత్త్వమ్ (సత్త్వగుణమును). ౩౬

అహమ్ (నేను) వృష్ణీనామ్ (వృష్ణివంశీయులలో, యాదవులలో) వాసుదేవః (కృష్ణుడను) అస్మి (అగుచున్నాడను) పాండవానామ్ (పాండవులలో) ధనంజయః (అర్జునుడను) మునీనామ్ (సర్వపదార్థజ్ఞానులగు వారిలో) వ్యాసః (వేదవ్యాసుడను) కవీనాం అపి (సూక్ష్మార్థవివేకముగలవారిలో) కవిః ఉశనాః (శుక్రుడను కవిని) అస్మి (అగుచున్నాడను). ౩౭

నేను వంచనపరు లగువారి జూదమును, ప్రభావశాలుర తేజమును, జయశీలుర విజయమును, ఉద్యమపరుల ఉద్యమమును, సాత్త్వికులగు పురుషుల సత్త్వగుణమును అగుచున్నాను. ౩౬

యాదవులలో నేను శ్రీకృష్ణుడను, పాండవులలో అర్జునుడను, సర్వపదార్థజ్ఞానులు [వేదార్థమననశీలురు] అగు వారియందు వేదవ్యాసుడను, సూక్ష్మార్థవివేకముగలవారిలో శుక్రుడను. ౩౭

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

దండో దమయతా మస్మి నీతి రస్మి జిగీషతామ్,
మౌనం చై వాస్మి గుహ్యానాం జ్ఞానం జ్ఞానవతా మహమ్.
య చ్చాపి సర్వభూతానాం బీజం త దహ మర్జున,
న త దస్తి వినా య త్స్యా న్మయా భూతం చరాచరమ్.

అహమ్ (నేను) దమయతామ్ (దమన మొనర్చువారి, దండించు వారి) దండః (దండనీతిని) అస్మి (అగుచున్నాడను) జిగీషతామ్ (జయింపగోరువారి) నీతిః (రాజనీతిని) అస్మి (అగుచున్నాడను) గుహ్యానామ్ (గోపనీయ విషయములకు సంబంధించిన) మౌనం ఏవ చ (మౌనము కూడ) [నేనే] జ్ఞానవతామ్ (జ్ఞానుల) జ్ఞానమ్ (తత్త్వజ్ఞానమును). ౩౮

అర్జున (పార్థా,) యత్ చ (ఏది) సర్వభూతానామ్ (సర్వ భూతములకు) బీజమ్ (మూలకారణమో) తత్ అపి (అదికూడ) అహమ్ (నేనే) మయా వినా (నాతో కూడనట్టిది) యత్ (ఏది) స్యాత్ (కాగలదో) తత్ (అట్టి) చర-అచరమ్ (స్థావరజంగమాత్మకమగు) భూతమ్ (వస్తువు) న అస్తి (లేదు). ౩౯

అసంయతుల శాసించి నియమించువారి దండనీతి నా విభూతియని గ్రహింపుము; జయింపగోరువారి రాజ నీతియు నేనే. విషయముల రహస్యముగనుంచు మౌనము గూడ నేనే. తత్త్వజ్ఞానులయందు నా విభూతి జ్ఞానరూపమున వెలయుచున్నది.[1] ౩౮

అర్జునా, సర్వభూతములకును మూలకారణ మగున దేదియో, అది నేనే. స్థావరజంగమాత్మకములగు వస్తువు లలో నే ఒక్కటియును, నా శక్తి లేకుండిన, నిలువబడగలిగి

[1] 'అహమాత్మా గుడాకేశ' అను శ్లోకాదిగ 'జ్ఞానం జ్ఞానవతా మహమ్' అనునంతవఱకు జెప్పబడిన విభూతులసంఖ్య ౭౧ అని గ్రహించునది. ఇట్టివేయగు విభూతుల వర్ణన నిమిత్తము భా. ౧౧-౧౬ చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నాంతో௨స్తి మమ దివ్యానాం విభూతీనాం పరంతప,
ఏష తూద్దేశతః ప్రోక్తో విభూతే ర్విస్తరో మయా. ౪౦
య ద్య ద్విభూతిమ త్సత్త్వం శ్రీమ దూర్జిత మేవ వా,
తత్త దేవావగచ్ఛ త్వం మమ తేజోంశ సంభవమ్. ౪౧

పరంతప (అర్జునా,) మమ (నా) దివ్యానామ్ (దివ్యములగు) విభూతీనామ్ (విభూతులకు) అంతః (తుది) న అస్తి (లేదు) ఏషః తు (అయినను ఈ) విభూతేః (విభూతుల) విస్తారః (వివరణ) మయా (నాచే) ఉద్దేశతః (సంక్షేపముగ) ప్రోక్తః (చెప్పబడినది). ౪౦

విభూతి-మత్ (ఐశ్వర్యయుక్తమును) శ్రీమత్ (లక్ష్మీయుక్తమును) ఊర్జితం ఏవ వా (ఏదో ఒకవిధమగు శ్రేష్ఠత్వముతో నొప్పారునది, ఉత్సాహయుతము, బలయుతము అగు) యత్ యత్ (ఏయే) సత్త్వమ్ (వస్తువు, ప్రాణి కలదో) తత్ తత్ ఏవ (ఆయా వస్తుజాతమంతయును) మమ (నా) తేజ-అంశ-సంభవమ్ (శక్తి అంశమునుండి కలిగినదిగ) త్వమ్ (నీవు) అవగచ్ఛ (గ్రహింపుము). ౪౧

నది లేదు. అన్నియును మదాత్మకములు. ౩౯

[ప్రకరణ ముపసంహరింపబడుచున్నది :] అర్జునా, దివ్యములగు నా విభూతులకు పరిమితి లేదు ; అయ్యు సంక్షేపముగ ఈ విభూతుల వర్ణన మొనర్చితిని. ౪౦

[మరల గ్రహింపగోరు అర్జునునకు అన్యవిధమున సమస్తవిభూతుల విషయమును జెప్పుచున్నాడు :] ఐశ్వర్యయుక్తమును, శ్రీమంతమును, సర్వశ్రేష్ఠమును అగు వస్తువేదైనను కానిమ్ము : అది నా శక్తి అంశమునుండి కలిగినది అని నీవు గ్రహింపుము. ౪౧

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అథవా బహు నైతేన కిం జ్ఞాతేన తవార్జున,
విష్టభ్యాహ మిదం కృత్స్న మేకాంశేన స్థితో జగత్. ౪౨

ఇతి శ్రీమహాభారతే భీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతా సూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
విభూతియోగో నామ నవమో ఽధ్యాయః ॥౧౦॥

అథవా (లేక) అర్జున (పార్థా,) ఏతేన (ఈ) బహూనా (ఎక్కుడుగ) జ్ఞాతేన (గ్రహింపబడినదానిచేత) తవ (నీకు) కిమ్ (ఏమిలాభము?) అహమ్ (నేను) ఇదమ్ (ఈ) కృత్స్నమ్ (సమస్తమగు) జగత్ (విశ్వమును) ఏక-అంశేన (సర్వభూతాత్మకమగు ఒక్క పాదముచేత) విష్టభ్య (వ్యాపించి, ధరించి) స్థితః (వెలయుచున్నాడను). ౪౨

లేక : [ఈ పరిచ్ఛిన్నములగు విభూతులను దర్శింపనేల? సర్వత్ర నన్నే దర్శింపుము—] నా విభూతులను ఇంత ఎక్కువగ తెలిసికొన నీకు గలిగెడు లాభమేమి? నా ఒక అంశముచేతనే సమస్త విశ్వమును వ్యాపించి, ధరించి యున్నాడను[1]—అని తెలిసికొనుము. ౪౨

ఇంద్రియద్వారత శ్చిత్తే బహి ర్ధావతి సత్యపి,
ఈశదృష్టివిధానాయ విభూతీ ర్దశమే ఽబ్రవీత్.

ఇంద్రియద్వారముల చిత్తము బయటకు పరుగెత్తినను, ఈశ్వర దృష్టినవలంబింప దశమాధ్యాయమున విభూతులు వివరింపబడినవి.

శ్లోకసంఖ్య—౪౨. మొదటినుండి (౩౭౨+౪౨=) ౪౧౪.

---

౧ (అ) 'పాదోఽస్య విశ్వా భూతాని' (సర్వభూతములు బ్రహ్మమున కొకపాదము.) —(ఋక్-సం. ౧౦-౯౦-౩; తై. ఆ. ౩౦-౧౨.
(ఆ) 'ఏకైవాహం జగత్యత్ర ద్వితీయా కామమాపరా.'-దేవీ. ౧౦-౫.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఏకాదశాధ్యాయము

విశ్వరూప దర్శన యోగము

విభూతే ర్వైభవం ప్రోచ్య కృపయా పరయా హరిః,
దిదృక్షో రర్జున స్యాథ విశ్వరూప మదర్శయత్.*

అర్జున ఉవాచ :

మదనుగ్రహాయ పరమం గుహ్య మధ్యాత్మసంజ్ఞితమ్,
యత్త్వ యోక్తం వచ స్తేన మోహోఽయం విగతో మమ.

అర్జునః (అర్జునుడు) ఉవాచ (పల్కెను) :—మదనుగ్రహాయ (నన్ను అనుగ్రహింప) పరమమ్ (ఉత్కృష్టమును) గుహ్యమ్ (అత్యంత రహస్యమును) అధ్యాత్మ-సంజ్ఞితమ్ (ఆత్మానాత్మ వివేక విషయమును, అధ్యాత్మమనబడునదియును అగు) యత్ (ఏ) వచః (వాక్యము) త్వయా (నీచే) ఉక్తమ్ (చెప్పబడినదో) తేన (దానిచేత) మమ (నా) అయమ్ (ఈ) మోహః (భ్రమ) విగతః (తొలగినది). ౧

['నేను ఏకాంశముచేత సమస్త జగత్తును వ్యాపించి ధరించుచున్నాడను' (౧౦-౪౨) అను భగవద్వాక్యమును విని జగదాత్మకమగు ఈశ్వరరూపమును జూడగోరి] అర్జునుడు పల్కెను: భగవంతుడా, నన్ను అనుగ్రహింప పరమమును, అత్యంతరహస్యమును, ఆత్మానాత్మ-వివేక విషయక

* పరమకృపతో హరి విభూతుల వైభవమును వర్ణించినాడు; అనంతరము, దర్శనాకాంక్షియగు అర్జునునకు తన విశ్వరూపమును జూపెను.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

భవాప్యయౌ హి భూతానాం శ్రుతౌ విస్తరశో మయా,
త్వత్తః కమలపత్త్రాక్ష మాహాత్మ్యమపి చావ్యయమ్. ౨
ఏవమేతద్యథాత్థ త్వమాత్మానం పరమేశ్వర,
ద్రష్టుమిచ్ఛామి తే రూపమైశ్వరం పురుషోత్తమ. ౩

కమల-పత్త్ర-అక్ష (శ్రీకృష్ణా,) త్వత్తః (నీనుండి) భూతానామ్ (భూతముల) భవ-అప్యయౌ (జననమరణములు రెండును) మయా (నావలన) విస్తరశః హి (విశదముగనే) శ్రుతౌ (వినబడినవి) [నీ] అవ్యయమ్ (అక్షయమగు) మాహాత్మ్యమ్ అపి చ [సర్వాత్మకత్వ, నిర్లేపత్వాదికమగు] (మహిమనుగూడ) [వింటిని]. ౨

పరమేశ్వర (శ్రీకృష్ణా,) యథా (ఏరీతిగ) త్వమ్ (నీవు) ఆత్మానమ్ (ఆత్మతత్త్వమును) ఆత్థ (చెప్పితివో) ఏతత్ (అది) ఏవమ్ (అట్లేము‌ను, అధ్యాత్మమనబడునదియును అగు తత్త్వమును[౧] నాకు జెప్పితివి; దీనిచేత నా ఈ మోహము[౨] తొలగినది. ౧

పద్మపత్త్రాక్షా, నీనుండి విశదముగనే భూతముల ఉత్పత్తిప్రళయములను,[౩] (సర్వాత్మత్వనిర్లేపత్వాది రూపకమగు) అక్షయమగు నీ మాహాత్మ్యమునుగూడ వింటిని.[౪] ౨

పరమేశ్వరా, నీవు ఏ ఆత్మతత్త్వమును నుడివితివో

---

౧ 'అశోచ్యానన్వశోచస్త్వమ్' (గీ. ౨-౧౧) మొదలుగ షష్ఠాధ్యాయమువఱకు.

౨ నేను హంతను, వీరు చంపబడుదురు అను మోహము.

౩ 'అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రలయస్తథా' (గీ. ౭-౬).

౪ 'అవ్యక్తం వ్యక్తిమాపన్నం మన్యంతే మామబుద్ధయః' (౭-౨౪) 'మయా తతమిదం సర్వం' (౯-౪) 'న చ మాం తాని కర్మాణి' (౯-౯) 'సమోఽహం సర్వభూతేషు' (౯-౨౯) అనురీతిగ వర్ణింపబడిన నీ మాహాత్మ్యమును విని, జీవుని పరతంత్రతను గ్రహించితిని; నేను కర్తను అను మోహము తొలగినది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మన్యసే యది త చ్ఛక్యం మయా ద్రష్టు మితి ప్రభో,
యోగేశ్వర తతో మే త్వం దర్శ యాత్మాన మవ్యయమ్.
శ్రీ భగవా నువాచ :
పశ్య మే పార్థ రూపాణి శతశో ఽథ సహస్రశః,
నానావిధాని దివ్యాని నానావ ర్ణాకృతీని చ. ౫

[యని విశ్వసించుచున్నాడను, సందేహము లేదు, అయ్యు] పురుషోత్తమ (పురుష శ్రేష్ఠా,) తే (నీ) ఐశ్వరమ్ (జ్ఞానైశ్వర్య శక్తిబల వీర్యాది సంపన్నమగు, ఈశ్వరసంబంధమగు) రూపమ్ (రూపమును) ద్రష్టుమ్ (చూడ) ఇచ్ఛామి (కోరుదును). ౩

ప్రభో (ప్రభూ,) తత్ (ఆ విశ్వరూపమును) మయా (నాచే) ద్రష్టుమ్ (దర్శింప) శక్యమ్ (సాధ్యము) ఇతి (అని) మన్యసే యది (తలతువేని) యోగ-ఈశ్వర (యోగేశ్వరా,) తతః (ఇక) త్వమ్ (నీవు) మే (నాకు) అవ్యయమ్ (నిత్యమగు) ఆత్మానమ్ (జగదాత్మరూపమును) దర్శయ (చూపుము). ౪

శ్రీభగవాన్ (శ్రీకృష్ణుడు) ఉవాచ (పల్కెను):— పార్థ (అర్జునా,) మే (నా) దివ్యాని (అలౌకికములును) నానా-విధాని (బహు

అది యథార్థము [అని విశ్వసించుచున్నాను, సందేహము లేదు, అయ్యు,] పురుషోత్తమా, జ్ఞానైశ్వర్యశక్తి బల వీర్యాది సంపన్నమగు నీ ఈశ్వరీయ-రూపమును సాక్షాత్కరింప జేసికొన గోరుచున్నాను. ౩

[నాకు జూడవలెనని యుండుటచే చూపవలెనని కాదు,] ప్రభూ, నేను ఆ విశ్వరూపమును జూడ యోగ్యుడ నని తలతువేని, యోగేశ్వరా, నాకు అవ్యయమగు నీ జగదాత్మరూపమును జూపుము. ౪

[అత్యద్భుతమగు విశ్వరూపమును ప్రదర్శించుచు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పశ్యాదిత్యాన్వసూన్రుద్రానశ్వినౌ మరుత స్తథా,
బహూన్యదృష్టపూర్వాణి పశ్యాశ్చర్యాణి భారత. ౬

విధములును) నానా-వర్ణ-ఆకృతీని చ (వివిధవర్ణములతోడను, ఆకృతుల తోడను ఒప్పునవియును) శతశః (వందలును) అథ (ఇంకను) సహస్రశః (వేలును అగు) రూపాణి (రూపములను) పశ్య (చూడుము). ౫

భారత (అర్జునా,) ఆదిత్యాన్ (ద్వాదశాదిత్యులను) వసూన్ (అష్టవసువులను) రుద్రాన్ (ఏకాదశరుద్రులను) అశ్వినౌ (అశ్వినీకుమార-ద్వయమును) మరుతః (మరుద్దేవతాగణమును), తథా (మఱియు) అదృష్ట పూర్వాణి [నీవుగాని ఇతరులుగాని] (ఇంతవఱకు చూడని) ఆశ్చర్యాణి (అద్భుతములను) బహూని (పెక్కింటిని) పశ్య (చూడుము). ౬

అర్జునుని సావధానునిఁ జేయుచు] శ్రీకృష్ణుఁడు పల్కెను: పార్థా, నానావిధ వర్ణములతోడను, ఆకృతులతోడను ఒప్పునవియును, అనేకములును,[౧] విభిన్నములును అగు దివ్యరూపములను దర్శింపుము. ౫

భారతా, ద్వాదశాదిత్యులను, అష్టవసువులను, ఏకాదశరుద్రులను, అశ్వినీకుమార-ద్వయమును,[౨] మరుద్దేవతాసప్తకమును, చూడుము. మఱియు, నీవుగాని ఇతరులుగాని ఇంతవఱకు చూడని అద్భుతములను (రూపములను) పెక్కింటిని గాంచుము! ౬

---

[౧] రూపమొక్కటియే యైనను నానావిధమగుటవలన బహువచనము.

[౨] వీరు సూర్యపత్నియగు సంజ్ఞాదేవికి జనించిరి. (వి. పు. 3-౨-౪ చూ.)

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఇ హైకస్థం జగ త్కృత్స్నం ప శ్యాద్య సచరాచరమ్,
మమ దేహే గుడాకేశ య చ్చాన్య ద్ద్రష్టు మిచ్ఛసి. ౭
న తు మాం శక్యసే ద్రష్టు మనే నైవ స్వచక్షుషా,
దివ్యం దదామి తే చక్షుః పశ్య మే యోగ మైశ్వరమ్. ౮

గుడాక-ఈశ (అర్జునా,) ఇహ (ఈ) మమ (నా) దేహే (శరీరమున) ఏకస్థమ్ [శరీరావయవమువలె] (ఒక్కచోటనేఉన్న) స-చర-అచరమ్ (స్థావర-జంగమ సహితమగు) జగత్ (విశ్వమును) కృత్స్నమ్ (సమస్తమును) అన్యత్ చ (మఱియు, ఇతరమగు) యత్ (దేనిని) ద్రష్టుమ్ (చూడ) ఇచ్ఛసి (కోరుదువో) అద్య (నేడు) [దానినంతటిని గూడ] పశ్య (చూడుము). ౭

అనేన (ఈ) స్వ-చక్షుషాఏవ (నీమాంసచక్షువులతోడనే) మామ్ (నన్ను) ద్రష్టుం న శక్యసే తు (చూడజాలవు) [కనుక] తే (నీకు) దివ్యమ్ (అప్రాకృతము, అలౌకికము అగు) చక్షుః (జ్ఞాననేత్రమును) దదామి (ఒసగుచున్నాడను) మే (నా) ఐశ్వరమ్ (ఈశ్వరీయమగు, అసాధారణమగు) యోగమ్ (సామర్థ్యమును, శక్తిని) పశ్య (చూడుము). ౮

అర్జునా, ఈ నా విరాట్-దేహమున అవయవమువలె ఒక్కట వెలయుచున్న స్థావరజంగమాత్మకమగు విశ్వమునంతటిని చూడుము. మఱియు, [జగదాశ్రయభూతమగు కారణస్వరూపమును జగత్తుయొక్క స్థితిగతులును, జయపరాజయములును మొదలుగా] నీవు చూడగోరుదాని నంతటిని దర్శింపుము.[1] ౭

['చూడ యోగ్యుడనని తలతువేని ఆ రూపమును జూపుము'—అని అడిగితివి :] నీవు ప్రాకృతమగు స్థూలనేత్రముతో నా విశ్వరూపమును దర్శనమొనర్పజాలవు. నీకు

---

[1] 'యద్వా జయేమ యది వా నో జయేయుః'—(గీ: ౨-౬) ఈ శంక తొలగగలదు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సంజయ ఉవాచ :

ఏవ ముక్త్వా తతో రాజ న్మహాయోగేశ్వరో హరిః,
దర్శయామాస పార్థాయ పరమం రూప మైశ్వరమ్. ౯
అనేకవక్త్రనయన మనేకాద్భుతదర్శనమ్,
అనేకదివ్యాభరణం దివ్యానేకోద్యతాయుధమ్. ౧౦

సంజయః (సంజయుడు) ఉవాచ (పల్కెను):— రాజన్ (ధృతరాష్ట్రా,) మహాయోగ-ఈశ్వరః (మహాయోగేశ్వరుడగు) హరిః † (నారాయణుడు) ఏవమ్ (ఈరీతిగ) ఉక్త్వా (పలికి) తతః (అనంతరము) పార్థాయ (అర్జునునకు) ఐశ్వరమ్ (ఈశ్వరసంబంధమగు) పరమం రూపమ్ (విశ్వరూపమును) దర్శయామాస (చూపెను). ౯

అనేక-వక్త్ర-నయనమ్ (అనేకములగు ముఖనేత్రములు గలదియును) అనేక-అద్భుత-దర్శనమ్ (బహువిధములగు అద్భుతరూపములతో గూడినదియును) అనేక-దివ్య-ఆభరణమ్ (వివిధములగు దివ్యాలంకారములతో గూడినదియును) దివ్య-అనేక-ఉద్యత-ఆయుధమ్ (వివిధములగు దివ్యాస్త్రముల ధరించినదియును) [అగు విశ్వరూపమును జూపెను.] ౧౦

దివ్యమగు జ్ఞాననేత్రమును ప్రసాదించుచున్నాడను; అసాధారణమగు నా యోగశక్తిని జూడుము! ౮

సంజయుడు పల్కెను: రాజా, మహాయోగేశ్వరుడగు నారాయణు డిట్లు పల్కి, అర్జునునకు దివ్యమగు తన విశ్వరూపమును జూపెను. ౯

ఆ విశ్వరూపము అసంఖ్యాములగు ముఖనేత్రముల

---

† హరా మ్యఘం చ స్మర్తౄణాం హవిర్భాగం క్రతుష్వహం,
వర్ణ శ్చ మే హరి శ్శ్వేతి తస్మా ద్ధరి రహం స్మృతః. —భార.

స్మరించువారి పాపములను, క్రతువుల హవిర్భాగమును గైకొనుట చేతను, నా శరీరవర్ణమునుబట్టియు, నన్ను హరి యందురు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

దివ్యమాల్యాంబరధరం దివ్యగంధానులేపనమ్,
సర్వాశ్చర్యమయం దేవ మనంతం విశ్వతోముఖమ్. ౧౧
దివి సూర్యసహస్రస్య భవే ద్యుగప దుత్థితా,
యది భాః సదృశీ సా స్యా ద్భాస స్తస్య మహాత్మనః. ౧౨

దివ్య-మాల్య-అంబర-ధరమ్ (దివ్యములగు మాలలను వస్త్రములను ధరించినదియును) దివ్య-గంధ-అనులేపనమ్ (దివ్యమగు గంధపుపూత కలదియును) సర్వ-ఆశ్చర్య-మయమ్ (సర్వాశ్చర్యమయమును) దేవమ్ (దీప్తిమంతమును) అనంతమ్ (అపరిచ్ఛిన్నమును) విశ్వతోముఖం (సర్వత్ర ముఖములు గలదియును) [అగు విశ్వరూపమును జూపెను.] ౧౧

దివి (ఆకాశమున) సూర్య-సహస్రస్య (వేయిమంది సూర్యుల) భాః (ప్రభ) యుగపత్ (ఏకకాలమున) ఉత్థితా (సముదితము) భవేత్ యది (అయినయెడల) సా (ఆ కాంతి) తస్య (ఆ) మహాత్మనః (విశ్వరూపుని) భాసః (ప్రభకు) సదృశీ (సాటి) స్యాత్ (కావచ్చును.) ౧౨

తోడను, అనేకములగు అద్భుతాకృతులతోడను, నానా విధములగు దివ్యాలంకారములతోడను, ఒప్పుచుండెను; పలు విధములగు దివ్యాయుధములను చేబూనియుండెను. ౧౦

ఆ విశ్వరూపము దివ్యమాలావస్త్రవిభూషితమై, దివ్యగంధానులిప్తమై, అత్యంతాశ్చర్యమయమై, దీప్తిమంతమై, అపరిచ్ఛిన్నమై, విశ్వతోముఖమై ఒప్పారుచుండెను. ౧౧

ఆకాశమున ఒక్క సమయముననే సహస్రసూర్యుల ప్రభోదయమైన, ఆ జ్యోతి విశ్వరూపుని కాంతి కొకింత సరిపోయిన సరిపోవచ్చును. ౧౨

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

త త్రైకస్థం జగ త్కృత్స్నం ప్రవిభ క్త మనేకధా,
అపశ్య ద్దేవదేవస్య శరీరే పాండవ స్తదా. ౧౩

తతః స విస్మయావిష్టో హృష్టరోమా ధనంజయః,
ప్రణమ్య శిరసా దేవం కృతాంజలి రభాషత. ౧౪

తదా (అప్పుడు) పాండవః (అర్జునుడు) తత్ర (ఆ) దేవదేవస్య (దేవదేవుని) శరీరే (శరీరమున) అనేకధా (దేవ, పితృ, మనుష్యాది నానా రూపముల) ప్రవిభ క్తమ్ (విభజింపబడిన) జగత్-కృత్స్నమ్ (విశ్వము నంతటిని) ఏకస్థమ్ (అవయవమై ఒకచోట నుండుదానినిగా) అపశ్యత్ (చూచెను). ౧౩

తతః (అనంతరము) సః (ఆ) ధనంజయః (అర్జునుడు) విస్మయ-ఆవిష్టః (ఆశ్చర్యాన్వితుడును) హృష్ట-రోమా (పులకాంకితుడునునై) దేవమ్ (విశ్వరూపధారియగు భగవంతునకు) శిరసా ప్రణమ్య (శిరస్సుతో ప్రణమిల్లి) కృత-అంజలిః (కేల్మోడ్పు గీలించినవాడై) అభాషత (పల్కెను). ౧౪

అప్పు డర్జునుడు ఆ దేవదేవుని శరీరమున, దేవ-పితృ-మనుష్యాది నానారూపముల విభజింపబడిన జగత్తు నంతటిని జూచెను; అది ఆ విశ్వరూపమున అవయవమువలె నొక్కట వెలయుచుండెను. ౧౩

అనంతరము అర్జునుడు ఆశ్చర్యాన్వితుడును, పులకితాంగుడును ఆయెను; మఱియు నతమ స్తకుడై విశ్వరూప ధరుండగు భగవంతునకు ప్రణమిల్లి, కృతాంజలియై ఇట్లు పల్కెను. ౧౪

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అర్జున ఉవాచ :

పశ్యామి దేవాం స్తవ దేవ దేహే
సర్వాం స్తథా భూతవిశేషసంఘాన్,
బ్రహ్మాణ మీశం కమలాసనస్థ
మృషీం శ్చ సర్వా నురగాం శ్చ దివ్యాన్. ౧౫
అనేకబాహూదరవక్త్రనేత్రం
పశ్యామి త్వాం సర్వతో ఽనంతరూపమ్,
నాంతం న మధ్యం న పున స్తవాదిం
పశ్యామి విశ్వేశ్వర విశ్వరూప. ౧౬

అర్జునః (అర్జునుడు) ఉవాచ (పల్కెను):—దేవ (జ్యోతిస్స్వరూపా,) తవ (నీ) దేహే (విశ్వరూపమున) దేవాన్ (దేవతలను) సర్వాన్ (అందఱిని) తథా (మఱియు) భూత-విశేష-సంఘాన్ (స్థావర జంగమములగు భూతసమూహములను) దివ్యాన్ ఋషీన్ (దివ్యులగు వసిష్ఠాది ఋషులను) సర్వాన్ ఉరగాన్ చ (తక్షకాదులగు సర్పముల నన్నిటిని) కమల-ఆసనస్థం చ (పృథివీపద్మకర్ణికయనదగు మేరువున, లేక, నీ నాభిపద్మమున వెలయు) ఈశమ్ (సృష్టికర్తయగు) బ్రహ్మాణమ్ (బ్రహ్మను) పశ్యామి (చూచుచున్నాడను). ౧౫

విశ్వ-ఈశ్వర (జగదీశ్వరా,) విశ్వ-రూప (విరాడ్రూపధరా,) అనేక-బాహు-ఉదర-వక్త్ర-నేత్రమ్ (అసంఖ్యములగు హస్త, ఉదర,

అర్జునుడు పల్కెను: దేవా, ఈ నీ విశ్వరూపమున దేవతలనందఱిని, చరాచరమగు జగత్తును, వసిష్ఠాది ఋషులను, తక్షకాది సర్పసమూహమును, పృథివీపద్మకర్ణిక యన దగు మేరువున (లేక, నీ నాభిపద్మమున) ఆసీనుడును, సృష్టికర్తయును అగు బ్రహ్మను గాంచుచున్నాడను. ౧౫

విశ్వేశ్వరా, సర్వత్ర అనంతమగు నీ రూపమే

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కిరీటినం గదినం చక్రిణం చ
తేజోరాశిం సర్వతో దీప్తిమంతమ్,
పశ్యామి త్వాం దుర్నిరీక్ష్యం సమంతా
ద్దీప్తానలార్కద్యుతి మప్రమేయమ్. ౧౭
త్వ మక్షరం పరమం వేదితవ్యం
త్వ మస్య విశ్వస్య పరం నిధానమ్,

ముఖ, నేత్రయుతుడవును) అనంత-రూపమ్ (అనంతరూపధరుడవును అగు) త్వామ్ (నిన్ను) సర్వతః (సర్వత్ర) పశ్యామి (చూచుచున్నాడను) పునః (మఱియు) తవ (నీ) అంతమ్ (తుదిని) [న పశ్యామి] (చూడజాలకున్నాను), మధ్యం (మధ్యభాగమును) [న పశ్యామి] (చూడజాలకున్నాను) ఆదిమ్ (మొదలునుగూడ) న పశ్యామి (చూడజాలకున్నాడను).

కిరీటినమ్ (కిరీటధరునిగను) గదినమ్ (గదాధారిగను) చక్రిణమ్ (చక్రహస్తునిగను) సర్వతః (సర్వత్ర) దీప్తిమంతమ్ (ప్రకాశించువానిగను) తేజోరాశిమ్ (ప్రభాపుంజముగను) దుర్నిరీక్ష్యమ్ (దుర్దర్శనీయునిగను) దీప్త-అనల-అర్క-ద్యుతిమ్ (ఉజ్జ్వలులగు సూర్యాగ్నులకాంతిని బోలు కాంతిగలవానినిగను) అప్రమేయమ్ (అపరిచ్ఛిన్ననిగను) త్వామ్ (నిన్ను) సమంతాత్ (అన్నియెడల) పశ్యామి (చూచుచున్నాడను). ౧౭

కనబడుచున్నది; అసంఖ్యములగు బాహూదర నయనవదనములతో నది యొప్పుచున్నది. విశ్వరూపా, నీ ఆదిమధ్యాంతముల జూడజాలకున్నాడను. నీవు సర్వగతుడవు. ౧౬

కిరీటచక్రగదాధరుండవును, సర్వత్ర ప్రకాశమానుడవును, ప్రభాపుంజస్వరూపుడవును, దుర్నిరీక్ష్యుడవును, ప్రదీప్తాగ్నిసూర్యప్రభాకలితుడవును, అప్రమేయస్వరూపుడవును అగు నిన్ను ఎల్లయెడల జూచుచున్నాను. ౧౭

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

త్వ మవ్యయః శాశ్వతధర్మగోప్తా
సనాతన స్త్వం పురుషో మతో మే. ౧౮
అనాదిమధ్యాంత మనంతవీర్య
మనంతబాహుం శశిసూర్యనేత్రమ్,
పశ్యామి త్వాం దీప్తహుతాశవక్త్రం
స్వతేజసా విశ్వ మిదం తపంతమ్. ౧౯

త్వమ్ (నీవు) అక్షరమ్ (పరబ్రహ్మమవు) పరమమ్ (శ్రేష్ఠమగు, ఏకమాత్రమగు) వేదితవ్యమ్ (జ్ఞేయవస్తువవు) త్వమ్ (నీవు) అస్య (ఈ) విశ్వస్య (జగత్తునకు) పరమ్ (పరమమగు) నిధానమ్ (ఆశ్రయుడవు) త్వమ్ (నీవు) అవ్యయః (నిత్యుడవు) శాశ్వత-ధర్మ-గోప్తా (సనాతనధర్మ రక్షకుడవు) త్వమ్ (నీవు) సనాతనః పురుషః (పురాణపురుషుడవు, పరమాత్మవు) [ఇతి] (అని) మే (నా) మతః (అభిప్రాయము). ౧౮

అనాది-మధ్య-అంతమ్ (ఆదిమధ్యాంత రహితునిగను) అనంత-వీర్యమ్ (అఖండ శక్తిశాలిగను) అనంత-బాహుమ్ (అసంఖ్య హస్త విశిష్టునిగను) శశి-సూర్య-నేత్రమ్ (చంద్రసూర్యనయనునిగను) దీప్త-హుతాశ-వక్త్రమ్ (ప్రజ్వలితాగ్ని తుల్య ముఖవిశిష్టునిగను) స్వ-తేజసా (స్వీయప్రభచేత) ఇదమ్ (ఈ) విశ్వమ్ (జగత్తును) తపంతమ్ (తపింపజేయువానిగను) త్వామ్ (నిన్ను) పశ్యామి చూచుచున్నాడను). ౧౯

నీవు పరబ్రహ్మమవు. ఏకమాత్రమగు జ్ఞేయవస్తువవు. నీవు విశ్వమునకు శ్రేష్ఠమగు ఆశ్రయుడవు. సనాతన ధర్మరక్షకుడవు, నిత్యుడవగు పరమాత్మవు—అని నా అభిప్రాయము. ౧౮

నీవు ఆదిమధ్యాంతరహితుడవు, అఖండశక్తిశాలివి, అసంఖ్య బాహువిశిష్టుడవు; చంద్రసూర్యులు నీ నేత్రములు, నీ ముఖమండలమున ప్రదీప్తాగ్ని జ్యోతి దీపిల్లు చున్నది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ద్యావాపృథివ్యో రిద మంతరం హి
వ్యాప్తం త్వ యైకేన దిశ శ్చ సర్వాః,
దృ ష్ట్వాద్భుతం రూప ముగ్రం త వేదం
లోకత్రయం ప్రవ్యథితం మహాత్మన్. ౨౦
అమీ హి త్వా సురసంఘా విశంతి
కేచి ద్భీతాః ప్రాంజలయో గృణంతి,
స్వ స్తీ త్యుక్త్వా మహర్షిసిద్ధసంఘాః
స్తువంతి త్వాం స్తుతిభిః పుష్కలాభిః. ౨౧

మహాత్మన్ (మహాత్మా) ద్యావా-పృథివ్యోః (భూమి ఆకాశ ముల) ఇదమ్ (ఈ) అంతరమ్ (మధ్యప్రదేశము) త్వయా (నీ) ఏకేన హి (ఒక్కనిచేతనే) వ్యాప్తమ్ (వ్యాపింపబడియున్నది) దిశః (దిక్కులు) సర్వాః చ (అన్నియునుగూడ) [వ్యాప్తాః] (వ్యాపింపబడియున్నవి) తవ (నీ) ఇదమ్ (ఈ) అద్భుతమ్ (ఆశ్చర్యకరము, అదృష్టపూర్వమును) ఉగ్రమ్ (ఘోరమును అగు) రూపమ్ (విశ్వరూపమును) దృష్ట్వా (చూచి) లోక-త్రయమ్ (ముల్లోకములు) ప్రవ్యథితమ్ (భయపడుచున్నవి). ౨౦

* అమీ (ఈ, యుద్ధమొనర్చు) సుర-సంఘాః (మనుష్య శరీర

నీ తేజమున జగత్తునంతటిని తపింపజేయుచున్నాడవు—ఇట్లు నేను చూచుచున్నాడను. ౧౯

మహాత్మా, భూనభోంతరములు, సకలదిశలు నీచే నిండింపబడినవి. అద్భుతమును, ఉగ్రమును అగు ఈ నీ విశ్వరూపమును గాంచి ముల్లోకములు భయపడుచున్నవి. —ఇట్లు నేను గాంచుచున్నాను. ౨౦

యుద్ధమొనర్చు ఈ మనుష్యశరీరధారులగు వసువు

* త్వా+అసురసంఘాః—ఇట్లు విభజించి భూభారదాయకులగు దుర్యోధనాదులు అని అర్థము చేసికొననగును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

రుద్రాదిత్యా వసవో యే చ సాధ్యా
విశ్వే ఽశ్వినౌ మరుత శ్చోష్మపా శ్చ,
గంధర్వ యక్షాసుర సిద్ధ సంఘాః
వీక్షంతే త్వాం విస్మితా శ్చైవ సర్వే. ౨౨

ధారులగు వసువు మున్నగు దేవతలు) త్వా హి (నీయందే) విశంతి (ప్రవేశించుచున్నారు) కేచిత్ (కొందఱు) భీతాః (భయమునుబొంది) ప్రాంజలయః (బద్ధాంజలులై) గృణంతి (నుతించుచున్నారు) మహర్షి - సిద్ధ - సంఘాః (మహర్షులును - సిద్ధులును) స్వస్తి (జగత్తునకు శుభమగుగాక!) ఇతి (అని) ఉక్త్వా (పలికి) పుష్కలాభిః (సంపూర్ణములగు) స్తుతిభిః (స్తోత్రములతో) త్వామ్ (నిన్ను) స్తువంతి (పొగడుచున్నారు). ౨౧

రుద్ర - ఆదిత్యాః (రుద్రులును, ఆదిత్యులును) వసవః (వసువులును) యే చ (మఱియు, తదితరులగు) సాధ్యాః (సాధ్యులును) విశ్వే (విశ్వేదేవతలును) అశ్వినౌ (అశ్వినీకుమారద్వయమును) మరుతః చ (మరుద్దేవతలును) ఉష్మపాః (పితృదేవతలును)† గంధర్వ-యక్ష-అసుర-సిద్ధ-

మొదలుగాగల దేవతలు నీయందు ప్రవేశించుచున్నారు. కొందఱు భీతినంది, చేతులు జోడించి నిన్ను నుతించుచున్నారు. మహర్షులును, సిద్ధులును, 'జగత్తునకు శుభమగుగాక' అని పలికి శ్రేష్ఠములగు స్తోత్రములతో నిన్ను బొగడుచున్నారు. ౨౧

రుద్రులు, ఆదిత్యులు, వసువులు, సాధ్యులు,[౧] విశ్వే

---

† 'ఊష్మభాగా హి పితరః' — వేడివేడివగు అన్నపానాదుల గ్రహించువారు పితరులు అని శ్రుతి. యావదుష్ణం భవేదన్నం తావదశ్నంతి వాగ్యతాః, తావన్నాశ్నంతి పితరో యావన్నోక్తా హవిర్గుణాః.—మను. ౩-౧౩౭.

[౧] మన, అనుమంత, ప్రాణ, నర, యాన; చిత్త, మాయ, నయ, హంస, నారాయణ, ప్రభవ, విభులు.—వాయు. పు. ౬౬-౧౫, ౧౬ చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

రూపం మహత్తే బహువక్త్రనేత్రం
మహాబాహో బహుబాహూరుపాదమ్,
బహూదరం బహుదంష్ట్రాకరాలం
దృష్ట్వా లోకాః ప్రవ్యథితా స్తథాఽహమ్. ౨౩
నభఃస్పృశం దీప్త మనేకవర్ణం
వ్యాత్తాననం దీప్తవిశాలనేత్రమ్,

సంఘాః చ (గంధర్వులు, యక్షులు, రాక్షసులు, సిద్ధులు - వీరి సమూహము) సర్వే ఏవ చ (అందఱునుగూడ) విస్మితాః (ఆశ్చర్యమునంది) త్వాం (నిన్ను) వీక్షంతే (చూచుచున్నారు). ౨౨

మహాబాహో (భగవంతుడా,) తే (నీ) బహు-వక్త్ర-నేత్రమ్ (పెక్కులగు ముఖనేత్రములుగలదియును) బహు-బాహు-ఊరు-పాదమ్ (అనేకములగు చేతులు, కాళ్లు, తొడలు గలదియును) బహు-ఉదరమ్ (పెక్కు పొట్టలు గలదియును) బహు-దంష్ట్రాకరాలమ్ (పెక్కు కోఱలతో భయంకరమగునదియును అగు) మహత్ రూపమ్ (విశ్వరూపమును) దృష్ట్వా (చూచి) లోకాః (జనులందఱును) ప్రవ్యథితాః (భయపడుచున్నారు) తథా (అట్లే) అహమ్ (నేనును) [భయపడుచున్నాడను]. ౨౩

దేవతలు,[1] అశ్వినీదేవతలు, మరుద్గణము, పితృదేవతలు, గంధర్వులు, యక్షులు, అసురులు, సిద్ధులు మున్నగువారు అందఱునుగూడ విస్మితులై నిన్ను వీక్షించుచున్నారు. ౨౨

ప్రభూ, అనేకములగు ముఖనేత్రములతో, హస్తపాదములతో, ఊరువులతో, ఉదరములతో నొప్పుచున్నది నీ విశ్వరూపము; అసంఖ్యములగు దంష్ట్రములతో భయంకరమై తోచుచున్నది. ఈ రూపమును గాంచి ప్రాణులందఱును, నేనునుగూడ భీతిగ్రస్తులమగుచున్నాము. ౨౩

---

[1] క్రతు, దక్ష, శ్రవ, సత్య, కాల, కామ, ధుని, కురువంత ప్రభవంత, రోచమానులు.—వాయు. పు. ౬౬-౩౧, ౩౨ చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

దృష్ట్వా హి త్వాం ప్రవ్యథితాంతరాత్మా
ధృతిం న విందామి శమం చ విష్ణో. ౨౪
దంష్ట్రాకరాలాని చ తే ముఖాని
దృష్ట్వైవ కాలానలసన్నిభాని,
దిశో న జానే న లభే చ శర్మ
ప్రసీద దేవేశ జగన్నివాస. ౨౫

విష్ణో * (సర్వవ్యాపీ, కృష్ణా,) నభః స్పృశమ్ (ఆకాశమునంటువాడవును) దీప్తమ్ (తేజోమయుడవును) అనేక-వర్ణమ్ (నానావర్ణ విశిష్టుడవును) వ్యాత్త-ఆననమ్ (విస్ఫారవదనుడవును) దీప్త-విశాల-నేత్రమ్ (ఉజ్జ్వలములును, విశాలములును అగు నేత్రములతో నొప్పువాడవును అగు) త్వామ్ (నిన్ను) దృష్ట్వా హి (చూచుటచే) ప్రవ్యథిత-అంతరాత్మా (కలతవడిన మనస్సుతో) [నేను] ధృతిమ్ (ధైర్యమును) శమం చ (శాంతిని) న విందామి (పొందజాలకున్నాడను). ౨౪

దేవ-ఈశ (దేవదేవా,) జగత్-నివాస (జగదాశ్రయా,) దంష్ట్రా-కరాలాని (దంతవికృతములును) కాల-అనల-సన్నిభాని చ (ప్రళయాగ్ని సదృశములును అగు) తే (నీ) ముఖాని (వదనములను) దృష్ట్వా ఏవ

సర్వవ్యాపీ, గగనస్పర్శియును, తేజోమయమును, నానావర్ణయుక్తమును, విస్ఫారవదనమును, ఉజ్జ్వల విశాలనేత్రమును అగు నీ విశ్వరూపమును గాంచి నా మనస్సు కలవరపడుచున్నది; ధైర్యమును శాంతిని బొందజాలకున్నాను. ౨౪

దేవదేవా, భయంకరములగు కోఱలతో నొప్పునవియును, ప్రళయాగ్ని సదృశములును అగు నీ వదనముల

* వ్యాప్తా మే రోదసీ పార్థ కాంతిశ్చాభ్యధికా స్థితా, క్రమణాచ్చాప్యహం పార్థ విష్ణురిత్యభిసంజ్ఞితః. —భార.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అమీ చ త్వాం ధృతరాష్ట్రస్య పుత్రాః
సర్వే సహైవావనిపాలసంఘైః,
భీష్మో ద్రోణః సూతపుత్ర స్తథాసౌ
సహాస్మదీయై రపి యోధముఖ్యైః. ౨౬
వక్త్రాణి తే త్వరమాణా విశంతి
దంష్ట్రాకరాలాని భయానకాని,
కేచిద్విలగ్నా దశనాంతరేషు
సందృశ్యంతే చూర్ణితై రుత్తమాంగైః. ౨౭

(చూచుటవలననే) దిశః న జానే (దిక్కులను తెలియజాలకున్నాడను, దిగ్భ్రమ కలుగుచున్నది) శర్మ చ (సుఖముగూడ) న లభే (పొందజాలకున్నాను) ప్రసీద (ప్రసన్నుడవు కమ్ము). ౨౫

అవనిపాల-సంఘైః సహ (నృపతిమండలముతోఁగూడిన) అమీ చ (ఈ) ధృతరాష్ట్రస్య (ధృతరాష్ట్రుని) పుత్రాః (పుత్రులు) సర్వే ఏవ (అందఱునుగూడ) తథా (మఱియు) భీష్మః (భీష్ముడును) ద్రోణః (ద్రోణుడును) అసౌ (ఈ) సూతపుత్రః (కర్ణుడును) అస్మదీయైః (మన) సహ యోధ ముఖ్యైః అపి (ధృష్టద్యుమ్నాదులగు ప్రధాన వీరులతోఁగూడ) త్వామ్ (నీయందు) [విశంతి] [ప్రవేశించుచున్నారు]. ౨౬

[వారందఱును] దంష్ట్రా - కరాలాని (దంత - వికృతములును) జూడ నాకు దిగ్భ్రమకలుగుచున్నది, నా శాంతి తొలగినది. జగన్నివాసా, ప్రసన్నుడవగుము. ౨౫

ధృతరాష్ట్రుని పుత్రులు రాజన్యవర్గముతో నీ ముఖవివరముల ప్రవేశించుచున్నారు. భీష్మద్రోణులు, కర్ణుడును మనపక్షమునకు జెందిన ధృష్టద్యుమ్నాది వీరులతోఁగూడ నీయందు ప్రవేశించుచున్నారు. ౨౬

వారందఱును కరాళదంష్ట్రములును భీషణములును

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యథా నదీనాం బహవోఽంబువేగాః
సముద్రమే వాభిముఖా ద్రవంతి,
తథా త వామీ నరలోకవీరా
విశంతి వక్త్రా ణ్యభివిజ్వలంతి.* ౨౮

భయానకాని (భయంకరములును అగు) తే (నీ) వక్త్రాణి (ముఖవివరముల) త్వరమాణాః (తొందరపడుచు) విశంతి (ప్రవేశించుచున్నారు) కేచిత్ (కొందఱు) దశన-అంతరేషు (పండ్లసందులలో) విలగ్నాః (చిక్కుకొని) చూర్ణితైః (పొడుముగా చేయబడిన) ఉత్తమాంగైః (శిరస్సులతో) సందృశ్యంతే (కనబడుచున్నారు). ౨౭

యథా (ఏ రీతిగ) నదీనామ్ (నదుల) బవహః (పెక్కులగు) అంబువేగాః (నీటిధారలు) సముద్రం అభిముఖాః ఏవ (సముద్రమువైపునకే) ద్రవంతి (ప్రవహించుచున్నవో), తథా (ఆరీతిగనే) అమీ (ఈ) నరలోక-వీరాః (మనుష్యయోధులు) అభివిజ్వలంతి (సర్వత్ర ప్రకాశమానములగు) తవ (నీ) వక్త్రాణి (నోళ్లలో) విశంతి (ప్రవేశించుచున్నారు). ౨౮

అగు నీ ముఖగహ్వరముల తొందరపడుచు ప్రవేశించుచున్నారు. కొందఱు నీ దంతసంధుల చిక్కుకొని చూర్ణితశిరస్కులై యున్నారు. ౨౭

అనేకములగు నదీప్రవాహములు సముద్రాభిముఖములై ప్రవహించి సముద్రముననే ప్రవేశించునట్లు, ఈ వీరపురుషులందఱును సర్వత్ర దీప్యమానములగు నీ ముఖ-వివరముల ప్రవేశించుచున్నారు. ౨౮

* అభితో జ్వలంతి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యథా ప్రదీప్తం జ్వలనం పతంగా
విశంతి నాశాయ సమృద్ధవేగాః.
తథైవ నాశాయ విశంతి లోకా—
స్తవాపి వక్త్రాణి సమృద్ధవేగాః. ౨౯
లేలిహ్యసే గ్రసమానః సమంతా....
ల్లోకా న్సమగ్రా న్వదనై ర్జ్వలద్భిః,
తేజోభి రాపూర్య జగ త్సమగ్రం
భాస స్తవోగ్రాః ప్రతపంతి విష్ణో. ౩౦

పతంగాః (మిడుతలు) సమృద్ధ-వేగాః (మిగుల తొందరగలవై) యథా (ఏరీతిగ) ప్రదీప్తమ్ (మండు) జ్వలనమ్ (నిప్పున) నాశాయ (మృతినంద) విశంతి (ప్రవేశించుచున్నవో) తథా (అట్లు) లోకాః అపి (జనులుకూడ) సమృద్ధవేగాః (అతివేగముగలవారై) నాశాయ ఏవ(మృతినందుటకే) తవ (నీ) వక్త్రాణి (నోళ్ల) విశంతి (పడుచున్నారు). ౨౯

జ్వలద్భిః (దీప్యమానములగు) వదనైః (ముఖములతో) లోకాన్ (ఈవీరులను) సమగ్రాన్ (అందఱిని) గ్రసమానః (మ్రింగుచు) సమంతాత్ (అన్నియెడల) లేలిహ్యసే (ఆస్వాదించుచున్నాడవు) విష్ణో (భగవంతుడా,) తవ (నీ) ఉగ్రాః (తీవ్రములగు) భాసః (ప్రభలు) తేజోభిః (కాంతులతో) ఆపూర్య (నింపి) సమగ్రం జగత్ (జగత్తు నంతటిని) ప్రతపంతి (తపింపజేయుచున్నవి). ౩౦

మిడుతలు తొందరగా పరువిడి మండు నిప్పుల బడుట చావుకొఱకే యైనరీతిగా, జనులందఱునుగూడ మృతినంద అతివేగముగ నీ ముఖవివరముల బ్రవేశించుచున్నారు. ౨౯

భగవంతుడా, దీప్యమానములగు వదనసమూహాములతో ఈ వీరులనందఱిని మ్రింగుచు, అన్నివైపులకు నాలుకలను జాపుచు ఆస్వాదన మొనర్చుచున్నాడవు. తీవ్రము

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆఖ్యాహి మే కో భవా నుగ్రరూపో
నమో ఽస్తు తే దేవవర ప్రసీద,
విజ్ఞాతు మిచ్ఛామి భవంత మాద్యం
న హి ప్రజానామి తవ ప్రవృత్తిమ్. ౩౧

శ్రీ భగవా నువాచ :
కాలో ఽస్మి లోకక్షయకృ త్ప్రవృద్ధో
లోకా న్సమాహర్తు మిహ ప్రవృత్తః,
ఋతే ఽపి త్వాం న భవిష్యంతి సర్వే
యే ఽవస్థితాః ప్రత్యనీకేషు యోధాః. ౩౨

ఉగ్రరూపః (అతిక్రూరమగు ఆకారముగల) భవాన్ (నీవు) కః (ఎవరో) మే (నాకు) ఆఖ్యాహి (చెప్పుము) తే (నీకు) నమః అస్తు (నమస్కారము) దేవవర (దేవశ్రేష్ఠా,) ప్రసీద (ప్రసన్నుడవగుము) ఆద్యమ్ (ఆదిపురుషుడవగు) భవంతమ్ (నిన్ను) విజ్ఞాతుమ్ (తెలిసికొన) ఇచ్ఛామి (కోరెదను) హి (ఏమన) తవ (నీ) ప్రవృత్తిమ్ (ప్రవర్తనమును) న ప్రజానామి (తెలిసికొనజాలకున్నాడను). ౩౧

శ్రీభగవాన్ (భగవంతుడు) ఉవాచ (పల్కెను):—లోక-క్షయ-కృత్ (లోకసంహారకుడనై) ప్రవృద్ధః (విజృంభించిన) కాలః (కాలుడను) అస్మి [నేను] (అగుచున్నాడను) లోకాన్ (ప్రాణుల్లను) సమా

లగు నీ ప్రభలు కాంతులతో జగత్తునంతటిని నింపి, తపింపజేయుచున్నవి. ౩౦

ఉగ్రమూర్తివగు నీ వెవరవో నాకు జెప్పుము. నీకు నమస్కారము. దేవశ్రేష్ఠా, ప్రసన్నుడవు కమ్ము! ఆదిపురుషుడవగు నిన్ను ఎఱుంగగోరెదను; నీ ఉద్దేశమేమియో తెలియకున్నది. ౩౧

శ్రీభగవంతుడు పల్కెను : నేను లోకసంహారార్థము

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తస్మా త్త్వ ముత్తిష్ఠ యశో లభస్వ
జిత్వా శత్రూ న్భుంక్ష్వ రాజ్యం సమృద్ధమ్,
మ యైవైతే నిహతాః పూర్వ మేవ
నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్. 33

ద్రోణం చ భీష్మం చ జయద్రథం చ
కర్ణం త థాన్యా నపి యోధవీరాన్,

హర్తుమ్ (సంహరింప) ఇహ (ఇప్పుడు) ప్రవృత్తః (మొదలిడితిని) త్వాం ఋతే అపి (నీవు లేకుండినను) ప్రత్యనీకేషు (శత్రుపక్షమునందలి) యే (ఏ) యోధాః (వీరులు) అవస్థితాః (ఉన్నారో) సర్వే (వారందఱును) న భవిష్యంతి (ఉండరు). 32

తస్మాత్ (కనుక) త్వమ్ (నీవు) ఉత్తిష్ఠ (లెమ్ము) యశః (కీర్తిని) లభస్వ (పొందుము) శత్రూన్ (శత్రువులను) జిత్వా (జయించి) సమృద్ధమ్ (నిష్కంటకమగు) రాజ్యమ్ (రాజ్యమును) భుంక్ష్వ (భోగింపుము) మయా ఏవ (నాచేతనే) ఏతే (వీరు) పూర్వం ఏవ (మునుపే) నిహతాః (చంపబడిరి) సవ్య-సాచిన్ † (అర్జునా,) నిమిత్త-మాత్రమ్ (నిమిత్తమాత్రుడవు, ఉపలక్ష్యము) భవ (కమ్ము). 33

విజృంభించిన కాలుడను. ఇప్పుడు ప్రాణుల సంహరింపదొడగితిని, నీవు యుద్ధమొనర్పక పోయినను, శత్రుపక్షమునందలి వీరులు జీవింపరు. 32

కనుక, నీవు యుద్ధమొనర్ప లెమ్ము, యశమును బొందుము. శత్రువుల నోడించి నిష్కంటకమగు రాజ్యమును భోగింపుము. నాచే వీరు మునుపే చంపబడిరి: అర్జునా, నీవు నిమిత్తమాత్రుడవు కమ్ము. 33

---

† సవ్యసాచి: ఎడమచేతితోగూడ బాణముల సంధింపగలవాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మయా హతాం స్త్వం జహి మా వ్యథిష్ఠా
యుధ్యస్వ జే తాసి రణే సపత్నాన్. ౩౪

సంజయ ఉవాచ :

ఏత చ్ఛ్రుత్వా వచనం కేశవస్య
కృతాంజలి ర్వేపమానః కిరీటీ,
నమస్కృత్వా భూయ ఏ వాహ కృష్ణం
సగద్గదం భీతభీతః ప్రణమ్య. ౩౫

మయా (నాచే) హతాన్ (చంపబడిన) ద్రోణం చ (ద్రోణుని) భీష్మం చ (భీష్ముని) జయద్రథం చ (జయద్రథుని) కర్ణమ్ (కర్ణుని) తథా (మఱియు) అన్యాన్ (ఇతరులగు) యోధ-వీరాన్ అపి (యుద్ధవీరులను గూడ) త్వమ్ (నీవు) జహి (చంపుము) మా వ్యథిష్ఠాః (విచారపడకుము, భయపడకుము) రణే (యుద్ధమున) సపత్నాన్ (శత్రువులను) జేతాసి (జయింపగలవు) యుధ్యస్వ (యుద్ధమొనర్పుము). ౩౪

సంజయః (సంజయుడు) ఉవాచ (పల్కెను):— కేశవస్య (శ్రీకృష్ణుని) ఏతత్ (ఈ) వచనమ్ (పల్కులను) శ్రుత్వా (విని) వేపమానః (వణకుచున్నవాడై) కిరీటీ (అర్జునుడు) కృత-అంజలిః (చేతులుజోడించి) కృష్ణమ్ (శ్రీకృష్ణునకు) నమస్కృత్వా (నమస్కరించి) భీతభీతః

[ఎవరిని జంప నీవు శంకించుచుంటివో ఆ] భీష్మ, ద్రోణ, కర్ణ, జయద్రథాదులను,[1] తదితరులగు యోధులను నే నిదివఱకే చంపియుంటిని; మృతులైనవారినే నీవు వధింపుము. భయపడకుము. (విచారింపకుము) యుద్ధమున శత్రువులను తప్పక గెలువగలవు. యుద్ధమొనర్పుము. ౩౪

సంజయుడు పల్కెను : శ్రీకృష్ణుని ఈ పల్కుల విని

[1] జయద్రథుడు = సింధురాజపుత్రుడు, ధృతరాష్ట్రుని పుత్రిక యగు దుస్సల భర్త.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అర్జున ఉవాచ :

స్థానే హృషీకేశ తవ ప్రకీర్త్యా
జగత్ప్రహృష్య త్యనురజ్యతే చ,
రక్షాంసి భీతాని దిశో ద్రవంతి
సర్వే నమస్యంతి చ సిద్ధసంఘాః. ౩౬

(ఎక్కువగ భయపడుచు) ప్రణమ్య (ప్రణమిల్లి,) భూయః ఏవ (మరల) సగద్గదమ్ (గద్గదస్వరముతో) ఆహ (పల్కెను). ౩౫

అర్జునః (అర్జునుడు) ఉవాచ (పల్కెను):—హృషీకేశ (కృష్ణా,) తవ (నీ) ప్రకీర్త్యా (మాహాత్మ్యకీర్తనముచేత) జగత్ (జగత్తు) ప్రహృష్యతి (ఆనందించుచున్నది) అనురజ్యతే చ (మఱియును, ప్రీతినిబొందుచున్నది) రక్షాంసి (రాక్షసులు) భీతాని (భయపడుచు) దిశః (నలుదిక్కుల) ద్రవంతి (పరుగిడుచున్నారు) సిద్ధ-సంఘాః సర్వే చ (తపోయోగమంత్రముల సిద్ధినందినవారందఱును గూడ) నమస్యంతి (నమస్కరించుచున్నారు) [ఇదంతయును] స్థానే (యుక్తియుక్తము, తగియున్నది). ౩౬

కిరీటి[౧] వణకుచు చేతులు జోడించి నమస్కరించెను; ఎక్కువగ భయపడుచు మరల ప్రణమిల్లి, బాష్పగద్గదకంఠుడై ఇట్లు పల్కెను. ౩౫

అర్జునుడు పల్కెను : హృషీకేశా, నీ మాహాత్మ్యకీర్తనమున జగత్తంతయు ఆనందించుచు, ప్రీతిని బొందుచున్నది. [నీ ప్రభావము అత్యద్భుతము, నీవు భక్తవత్సలుడవు.] రాక్షసులు భీతులై నలుదిక్కుల పరుగిడుచున్నారు. తపోయోగమంత్రసిద్ధులు నీకు నమస్కరించుచున్నారు. ఇది అంతయును తగియున్నది. ౩౬

---

[౧] పురా శక్రేణ మే దత్తం యుధ్యతో దానవర్షభైః,
కిరీటం మూర్ధ్ని సూర్యాభం తేనాహుర్మాం కిరీటినమ్.
—విరాట. ౪౪-౧౭.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కస్మా చ్చ తే న నమేర న్మహాత్మ
న్గరీయసే బ్రహ్మణో ఒప్యాదికర్త్రే,
అనంత దేవేశ జగన్నివాస
త్వ మక్షరం స దస త్తత్పరం యత్. ౩౭
త్వ మాదిదేవః పురుషః పురాణ—
స్త్వ మస్య విశ్వస్య పరం నిధానమ్,
వే త్తాసి వేద్యం చ పరం చ ధామ
త్వయా తతం విశ్వ మనంతరూప. ౩౮

మహాత్మన్ (మహాత్మా,) అనంత (అనంతా,) దేవేశ (దేవేశా,) జగత్-నివాస (జగదాశ్రయా,) బ్రహ్మణః అపి (బ్రహ్మకంటెను) గరీయసే (గొప్పవగు) ఆదికర్త్రే (మూలకారణమగు) తే (నీకు) కస్మాత్ (ఏల) [దేవతలు] న నమేరన్ (నమస్కరింపకుందురు?) సత్ (వ్యక్తమును) అసత్ (అవ్యక్తమును) పరమ్ (ఈ రెంటికిని అతీతమగు) యత్ (ఏ) అక్షరమ్ (పరబ్రహ్మము) [కలదో] తత్ చ (అదియును) త్వమ్ (నీవు).

అనంత-రూప (అనంతరూపా,) త్వమ్ (నీవు) ఆది-దేవః (దేవతలకుగూడ ఆదివి) పురాణః (అనాదివి, సనాతనుడవగు) పురుషః (పురుషుడవు) త్వమ్ (నీవు) అస్య (ఈ) విశ్వస్య (జగత్తునకు) పరమ్ (ఏకమాత్రమగు) నిధానమ్ (ఆశ్రయమవు) వేత్తా (సర్వజ్ఞుడవు, జ్ఞాతవు) వేద్యం చ

మహాత్మా, అనంతా, దేవేశా, జగన్నివాసా, నీవు బ్రహ్మకుకూడ గురుడవు, ఆదికర్తవు. వ్యక్తావ్యక్తములును, ఈ రెంటికిని అతీతమగు అక్షరమునుగూడ నీవే! దేవతలు నీ కేల నమస్కరింపకుందురు? [ఈ తొమ్మిది కారణములచే నీవందరికిని నమస్యుడవు అని భావము.] ౩౭

అనంతరూపా, నీవు ఆదిదేవుడవు, పురాణపురుషుడవు, విశ్వాలయస్థానమవు, నీవే జ్ఞాతవు, జ్ఞేయమవు, పరం

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వాయు ర్యమో ఽగ్ని ర్వరుణః శశాంకః
ప్రజాపతి స్త్వం ప్రపితామహ శ్చ,
నమో నమ స్తే ఽస్తు సహస్రకృత్వః
† పున శ్చ భూయో ఽపి నమో నమ స్తే. ౩౯
నమః పురస్తా దథ పృష్ఠత స్తే
నమో ఽస్తు తే సర్వత ఏవ సర్వ,

(జ్ఞేయమవు) పరంధామ చ (శ్రేష్ఠమగుపదము) అసి (అగుచున్నాడవు) త్వయా (నీచే) విశ్వమ్ (జగత్తు) తతమ్ (వ్యాప్తమైయున్నది). ౩౮

త్వమ్ (నీవు) వాయుః (వాయుదేవుడవు) యమః (యముడవు) అగ్నిః (అగ్ని దేవుడవు) వరుణః (వరుణుడవు) శశాంకః (చంద్రుడవు) ప్రజాపతిః (కశ్యపాది ప్రజాపతిరూపమున లోకపితవు) ప్రపితామహః చ (బ్రహ్మకుగూడ జనకుడవు) తే (నీకు) సహస్ర-కృత్వః (వేయి సారులు) నమః అస్తు (నమస్కరింతును) పునశ్చ (మరల) నమః (నమస్కారము) భూయః అపి (తిరిగియు) తే (నీకు) నమః నమః (నమస్కారములు). ౩౯

ధాముడవు. నీవు ఈ విశ్వము నంతటిని వ్యాపించి యున్నాడవు. [ఈ ఏడు కారణములవలన, నీవే నమస్కార యోగ్యుడవు.] ౩౮

నీవు వాయుదేవుడవు, యముడవు, అగ్నివి, వరుణుడవు, చంద్రుడవు, ప్రజాపతిరూపమున లోకమునకు తండ్రివి. (ప్రజాపతులకు తండ్రియును, లోకపితామహుడును అగు బ్రహ్మవు) బ్రహ్మకు జనకుడవగు ప్రపితామహుడవుగూడ నీవే. నీకు నమోవాక సహస్రములు. మరల నీకు నమస్సులు, తిరిగియును నీకు నమస్కరింతును. ౩౯

† భూయిష్ఠాం తే నమ ఉక్తిం విధేమ. —ఈశ. ఉ. ౧౮.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అనంతవీర్యామితవిక్రమ స్త్వం
సర్వం సమాప్నోషి తతో౽సి సర్వః. ౪౦
సఖేతి మత్వా ప్రసభం యదుక్తం
హే కృష్ణ హే యాదవ హే సఖేతి,
అజానతా మహిమానం తవేదం
మయా ప్రమాదా త్ప్రణయేన వాపి. ౪౧

సర్వ (సర్వాత్మా,) తే (నీకు) పురస్తాత్ (ఎదుటను) అథ (మఱియును) పృష్ఠతః (వెనుకనుగూడ) నమః (నమస్కరింతును) తే (నీకు) సర్వతః ఏవ (అన్నివైపుల) నమః అస్తు (నమస్కరింతును) అనంత-వీర్య (అనంతశక్తీ) త్వమ్ (నీవు) అమిత-విక్రమః (అమితవిక్రముడవు) సర్వమ్ (విశ్వమునంతటిని) సమాప్నోషి (వ్యాపించియున్నాడవు) తతః (కనుక) సర్వః అపి (సర్వస్వరూపుడవు). ౪౦

తవ (నీ) మహిమానమ్ (మాహాత్మ్యమును) ఇదమ్ (ఈ విశ్వరూపమును) అజానతా (ఎఱుగని) మయా (నాచే) ప్రమాదాత్ (చిత్తచాంచల్యమునగాని) ప్రణయేన వా అపి (స్నేహాధిక్యమునగాని) సఖా (స్నేహితుడవు) ఇతి (అని) మత్వా (భావించి) హే కృష్ణ (ఓ కృష్ణా,) హే యాదవ (ఓ యాదవా,) హే సఖే (ఓ సఖా,) ఇతి (అని) ప్రసభమ్ (తిరస్కారపూర్వకముగ) యత్ (ఏమి) ఉక్తమ్ (వచింపబడినదో). ౪౧

సర్వాత్మా, నీకు ఎదుటగను వెనుకగను అన్నివైపులను నమస్కరించుచున్నాడను. నీ బలపరాక్రమములకు అంతము లేదు, నీవు విశ్వము నంతటిని వ్యాపించి యున్నాడవు, నీవు సర్వరూపుడవు. (ముం. ఉ. ౨-౨-౧౧ చూ.) ౪౦

విశ్వరూపధారణాసమర్థమైన నీ మహిమను గుర్తింపజాలక, నిన్ను సఖుడవని యెంచి పొరపాటునగాని, చనవుచేగాని, కృష్ణా, యాదవా, సఖా, యని వినయరహితముగ దేనిని వచించి యుంటినో, ౪౧

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

య చ్చావహాసార్థ మసత్కృతో உసి
విహారశయ్యాసనభోజనేషు,
ఏకో உథ వా ప్యచ్యుత తత్సమక్షం
త త్క్షామయే త్వా మహ మప్రమేయమ్. ౪౨
పి తాసి లోకస్య చరాచరస్య
త్వ మస్య పూజ్య శ్చ గురు ర్గరీయాన్,*
న త్వత్సమో உ స్త్యభ్యధికః కుతో உన్యో
లోకత్రయే உప్యప్రతిమప్రభావ.† ౪౩

అచ్యుత (అచ్యుతా,) విహార-శయ్యా-ఆసన-భోజనేషు (విహార మొనర్చునప్పుడును, కూర్చుండునప్పుడును, పరుండునప్పుడును, భుజించు నప్పుడును-ఈ సమయముల) అథవా (లేక) ఏకః (ఒక్కడవుగ నుండునప్పు డును) తత్ సమక్షం (ఇతరుల ఎదుటను) అవహాస-అర్థమ్ (పరిహాసార్థముగ) యత్ (ఏరీతిగ) అసత్కృతః (అసమ్మానితుడవు) అసి (అయితివో), అహమ్ (నేను) అప్రమేయమ్ (ప్రమాణాతీతుడవగు) త్వామ్ (నిన్ను) తత్ (దానికొఱకు) క్షామయే (క్షమింప ప్రార్థించుచున్నాడను). ౪౨

అప్రతిమ-ప్రభావ (అతులనీయశక్తీ,) త్వమ్ (నీవు) అస్య (ఈ) చర-అచరస్య (స్థావరజంగమాత్మకమగు) లోకస్య (జగత్తునకు) పితా

మఱియు, అచ్యుతా, విహార, శయన, ఆసన కాలములగాని, నీ ఎదుటగాని వెనుకగాని, నీవు ఒక్కడవే యుండినప్పుడుగాని, లేక ఇతరులతో నుండినప్పుడుగాని, పరిహాసార్థము నీ కొనర్చిన అమర్యాదకును, అప్రమేయుడవగు నీకడ క్షమాప్రార్థన మొనర్చుచున్నాడను. ౪౨

నిరుపమప్రభావా, స్థావరజంగమాత్మకమగు ఈ జగత్తునకు నీవు స్రష్టవు, పూజనీయుడవు, గురుడవు, పెద్దవు,

* గురోర్గరీయాన్. † అప్రతిమప్రభావః.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తస్మాత్ప్రణమ్య ప్రణిధాయ కాయం
ప్రసాదయే త్వా మహ మీశ మీడ్యమ్,
పి తేవ పుత్రస్య స ఖేవ సఖ్యుః
ప్రియః ప్రియా యార్హసి దేవ సోఢుమ్. ౪౪

(స్రష్టవు) పూజ్యః (పూజనీయుడవు) గురుః (గురుడవు) గరీయాన్ చ (పెద్దవు) అసి (అగుచున్నాడవు) లోక-త్రయే అపి (ముల్లోకముల) త్వత్సమః (నీకు సమానుడగువాడు) న అస్తి (లేడు) అభ్యధికః (నిన్ను మించినవాడు) అన్యః (మఱియొకడు) కుతః (ఎక్కడ?) ౪౩

దేవ (దేవా,) తస్మాత్ (కనుక) అహమ్ (నేను) కాయమ్ (శరీరమును) ప్రణిధాయ (వంచి) ప్రణమ్య (నమస్కరించి) [దండప్రణామమొనర్చియనుట] ఈడ్యమ్ (వందనీయుడవును) ఈశమ్ (ఈశ్వరుడవును అగు) త్వామ్ (నిన్ను) ప్రసాదయే (ప్రసన్నుని జేసికొనుచుంటిని లేక, అనుగ్రహింప వేడుచుంటిని) పుత్రస్య (పుత్రుని) పితా ఇవ (తండ్రివలెను) సఖ్యుః (సఖుని) సఖా ఇవ (స్నేహితునివలెను) ప్రియాయాః (ప్రేయసిని) ప్రియః ఇవ (ప్రియునివలెను) [నా అపరాధమును] సోఢుమ్ (సహింప, క్షమింప) అర్హసి (తగుదువు). ౪౪

త్రిభువనముల నీకు సమానులగువారు లేరు. నీకంటె శ్రేష్ఠులగువారు° ఇంకెక్కడ? ౪౩

దేవా, కనుక, నీకు సాష్టాంగప్రణామ మొనర్చుచున్నాడను; పూజనీయుడవును, ఈశ్వరుడవునునగు నిన్ను అనుగ్రహింప వేడుచున్నాడను. తండ్రి కొడుకుయొక్కయు, స్నేహితుడు స్నేహితునియొక్కయు, ప్రియుడు ప్రేయసియొక్కయు లోపముల సహించునట్లు, నీవు నా అపరాధమును క్షమింపుము. ౪౪

° న తత్సమ శ్చాభ్యధిక శ్చ దృశ్యతే. వానికి సముడగువాడు కాని, వానికంటె అధికు డగువాడు కాని, లేడు. —శ్వే. ఉ. ౬-౮.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అదృష్టపూర్వం హృషితో ఽస్మి దృష్ట్వా
భయేన చ ప్రవ్యథితం మనో మే,
త దేవ మే దర్శయ దేవ రూపం
ప్రసీద దేవేశ జగన్నివాస. ४౫

కిరీటినం గదినం చక్రహస్త —
మిచ్ఛామి త్వాం ద్రష్టు మహం త థైవ,
తే నైవ రూపేణ చతుర్భుజేన
సహస్రబాహో భవ విశ్వమూర్తే. ४౬

దేవ (దేవా,) అదృష్టపూర్వమ్ (పూర్వము చూడని) [విశ్వరూపమును] దృష్ట్వా (చూచి) హృషితః (సంతుష్టుడను) అస్మి (అయితిని) భయేన చ (మఱియు, భయముచే) మే (నా) మనః (మనస్సు) ప్రవ్యథితమ్ (బాధితమైనది) దేవేశ (దేవేశా,) జగన్నివాస (జగన్నివాసా,) తత్ రూపం ఏవ (పూర్వరూపమునే) మే (నాకు) దర్శయ (చూపుము) ప్రసీద (ప్రసన్నుడవగుము). ४౫

అహమ్ (నేను) త్వామ్ (నిన్ను) తథా ఏవ (పూర్వరీతిని) కిరీటినమ్ (కిరీటధారిగను) గదినమ్ (గదాధరునిగను) చక్ర-హస్తమ్ (చక్రపాణినిగను) ద్రష్టుమ్ (చూడ) ఇచ్ఛామి (కోరుదును) సహస్ర-బాహో (సహస్రహస్తా,) విశ్వ-మూర్తే (విశ్వమూర్తీ,) తేన (ఆ) చతుర్భుజేన (చతుర్భుజయుక్తమగు) రూపేణ ఏవ (రూపముతోడివాడవే) భవ (అగుము). ४౬

దేవా, నేనుగాని, ఇతరులుగాని ఇంతకుమునుపు చూడని విశ్వరూపమును గాంచి, ఆనందము నందితిని. నా మనస్సు భయవ్యాకులితమగుచున్నది. దేవేశా, జగన్నివాసా, ఆ నీ పూర్వరూపమునే చూపుము. ప్రసన్నుడవ్వుకము! ४౫

సహస్రహస్తా, నేను నిన్ను పూర్వరీతిగ కిరీట చక్ర గదాధరునిగ చూడ గోరుచున్నాడను. దుర్నిరీక్ష్యమగు నీ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీభగవానువాచ :

మయా ప్రసన్నేన త వార్జు నేదం
రూపం పరం దర్శిత మాత్మయోగాత్,
తేజోమయం విశ్వ మనంత మాద్యం
య న్మే త్వదన్యేన న దృష్టపూర్వం. ౪౭
న వేదయజ్ఞాధ్యయనై ర్న దానై —
ర్న చ క్రియాభి ర్న తపోభి రుగ్రైః,

శ్రీభగవాన్ (శ్రీకృష్ణుడు) ఉవాచ (పల్కెను) :—అర్జున (అర్జునా,) ప్రసన్నేన (ప్రసన్నుడనగు) మయా (నాచే) ఆత్మయోగాత్ (యోగమాయా సామర్థ్యమువలన, స్వీయమగు ఈశ్వర శక్తివలన) తవ (నీకు) ఇదమ్ (ఈ) తేజోమయమ్ (తేజఃపూర్ణమును) విశ్వమ్ (సర్వవ్యాపకమును) అనంతమ్ (అంతరహితమును) ఆద్యమ్ (ఆదిభూతమును) పరమమ్ (ఉత్తమమును అగు) మే రూపమ్ (విశ్వరూపము) దర్శితమ్ (చూపబడినది) యత్ (ఏ, ఈ నా రూపము) త్వత్-అన్యేన (నీవుగాక మఱి, ఇతరులచే) న దృష్ట-పూర్వమ్ (ఇంతవఱకును చూడబడలేదు). ౪౭

విశ్వరూపమును ఉపసంహరింపుము. విశ్వమూర్తీ, నీ ఆ చతుర్భుజరూపమును[1] ధరింపుము. ౪౬

శ్రీభగవంతుడు పల్కెను : అర్జునా, నేను నీకు ప్రసన్నుడనై, నాయోగశక్తిప్రభావమున తేజఃపూర్ణమును, అనంతమును, ఆద్యమును అగు విశ్వరూపమును జూపితిని —నీవుగాక ఇతరు లెవ్వరును పూర్వ మీ రూపమును జూడలేదు. ౪౭

---

[1] అర్జునునికి శ్రీకృష్ణుడు సర్వదా చతుర్భుజుడుగ నగపడుచుండెనని తోచుచున్నది.—శ్రీధరస్వామి, మధుసూదనసరస్వతులు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఏవంరూపః శక్య అహం నృలోకే
ద్రష్టుం త్వ దన్యేన కురుప్రవీర. ౪౮
మా తే వ్యథా మా చ విమూఢభావో
దృష్ట్వా రూపం ఘోరమీదృఙ్మమేదమ్,
వ్యపేతభీః ప్రీతమనాః పునస్త్వం
తదేవ మే రూపమిదం ప్రపశ్య. ౪౯

కురు-ప్రవీర (కురుశ్రేష్ఠా,) అహమ్ (నేను) నృలోకే (మనుష్యలోకమున) త్వత్-అన్యేన (నీకంటె అన్యులగువారిచే) ఏవంరూపః (ఈ రూపమున) ద్రష్టుమ్ (చూడ) న శక్యః (సాధ్యుడనుగాను) వేద-యజ్ఞ-అధ్యయనైః (వేదములను యజ్ఞ విద్యలను అభ్యసించుటలచే) న చ క్రియాభిః (అగ్నిహోత్రాదులగు క్రియలచేతను) [సాధ్యుడను కాలేదు] న దానైః (దానములచేతగూడ) [సాధ్యుడను కాలేదు] న ఉగ్రైః తపోభిః (చాంద్రాయణాదులగు కృచ్ఛ్రవ్రతములచేతగూడ) [సాధ్యుడను గాలేదు, నీవొక్కడవే నా ప్రసాదమున, గాంచి ధన్యుడవైతివి.] ౪౮

ఈదృక్ (ఇట్టి) మమ (నా) ఘోరమ్(భయంకరమగు) ఇదమ్(ఈ) రూపమ్ (విశ్వరూపమును) దృష్ట్వా (చూచి) తే (నీవు) వ్యథా (భయము) మా (వలదు) విమూఢభావః చ (చిత్తవైకల్యమును) మా (వలదు) వ్యపేతభీః (భయరహితుడవై) ప్రీతమనాః (సంతుష్టచిత్తుడవై)

కురుశ్రేష్ఠా, వేదములను, యజ్ఞవిద్యలను అధ్యయన మొనర్చినవారు ఈ విశ్వరూపమును చూడలేదు. అగ్నిహోత్రాది శ్రౌతకర్మలను, తులాపురుషాది దానములను, చాంద్రాయణాదులగు కఠిన తపములను ఆచరించినవారికి గూడ ఈ దర్శనము లభింపలేదు. నీవొక్కడవే నా యనుగ్రహమున దర్శించి, ధన్యుడవైతివి. ౪౮

భయంకరమగు నా యీ విశ్వరూపమును గాంచి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సంజయ ఉవాచ :

ఇ త్యర్జునం వాసుదేవ స్తథోక్త్వా
స్వకం రూపం దర్శయామాస భూయః,
ఆశ్వాసయామాస చ భీత మేనం
భూత్వా పునః సౌమ్యవపు ర్మహాత్మా. ౫౦

పునః (మరల) త్వమ్ (నీవు) మే (నా) తత్ (ఆ) ఇదమ్ (ఈ) రూపం ఏవ (పూర్వరూపమునసే) ప్రపశ్య (చూడుము). ౪౯

సంజయః (సంజయుడు) ఉవాచ (పల్కెను):—వాసుదేవః (శ్రీకృష్ణుడు) అర్జునమ్ (అర్జునునితో) ఇతి (ఇట్లు) ఉక్త్వా (పల్కి) భూయః (మరల) తథా (ఆరీతిగనే) స్వకమ్ (తన) రూపమ్ (చతుర్భుజమూర్తిని) దర్శయామాస (చూపెను) మహాత్మా (విశ్వాత్ముడు) సౌమ్య-వపుః (ప్రసన్నరూపుడు) భూత్వా (అయి) భీతమ్ (భీతినందిన) ఏనమ్ (అర్జునుని) ఆశ్వాసయామాస చ (ఓదార్చెను). ౫౦

నీవు భయమును చిత్తవైకల్యమును పొందవలదు. భయమును వీడి, ప్రసన్నచిత్తమున (శంఖ, చక్ర, గదా, పద్మధరమగు) నా చతుర్భుజరూపమును జూడుము. ౪౯

సంజయుడు పల్కెను: వాసుదేవుడు[౧] అర్జునునితో ఇట్లు పల్కి, మరల తన పూర్వరూపమును జూపెను. విశ్వమూర్తి సౌమ్యమూర్తియై భీతుడగు అర్జునుని ఆశ్వాసించెను. ౫౦

---

౧ ఛాదయామి జగత్సర్వం భూత్వా సూర్య ఇవాంశుభిః,
సర్వభూతాదివాస శ్చ వాసుదేవ స్తతః స్మృతః.
వాసనా త్సర్వభూతానాం వసుత్వా ద్దేవయోనితః,
వాసుదేవ స్తతో జ్ఞేయో యోగిభి స్తత్త్వదర్శిభిః.

జగత్తునంతటిని సూర్యకిరణములవలె ఆవరించి యుండుటచేతను, సర్వభూతముల వెలయుటచేతను నన్ను వాసుదేవు డందురు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అర్జున ఉవాచ :

దృష్ట్వేదం మానుషం రూపం తవ సౌమ్య జనార్దన,
ఇదానీ మస్మి సంవృత్తః సచేతాః ప్రకృతిం గతిః. ౫౧

శ్రీ భగవా నువాచ :

సుదుర్దర్శ మిదం రూపం దృష్టవా నసి య న్మమ,
దేవా అ ప్యస్య రూపస్య నిత్యం దర్శనకాంక్షిణః.

అర్జునః (అర్జునుడు) ఉవాచ (పల్కెను):—జనార్దన (శ్రీకృష్ణా,) తవ(నీ) ఇదమ్(ఈ) సౌమ్యమ్(ప్రసన్నమగు) మానుషమ్‌రూపమ్(మనుష్య రూపమును) దృష్ట్వా (చూచి) ఇదానీమ్ (ఇప్పుడు) అహమ్ (నేను) సచేతాః (ప్రసన్నచిత్తుడను) సంవృత్తః (ఐతిని) ప్రకృతిమ్ (స్వభావ మును, స్వస్థతను) గతః అస్మి (పొందితిని). ౫౧

శ్రీభగవాన్ (శ్రీకృష్ణుడు) ఉవాచ (పల్కెను):—మమ (నా) ఇదమ్ (ఈ) సుదుర్దర్శమ్ (అత్యంత దుర్దర్శమగు) యత్ (ఏ) రూపమ్ (విశ్వరూపమును) దృష్టవాన్ అసి (చూచియుంటివో) దేవాః అపి (దేవతలుకూడ) అస్య (ఈ) రూపస్య (విశ్వరూపమును) నిత్యమ్ (సర్వదా) దర్శన-కాంక్షిణః (చూడగోరుదురు). ౫౨

అర్జునుడు పల్కెను: జనార్దనా, సౌమ్యమగు ఈ నీ మనుష్యరూపమును గాంచి నా చిత్తము ప్రసన్నత నందినది, స్వస్థుడనైతిని. ౫౧

శ్రీభగవానుడు పల్కెను: నీవు చూచిన ఈ విశ్వ రూపమునుచూచుట అత్యంత దుర్లభము; దేవతలుగూడ నిత్యము ఈ రూపమును చూడ నాకాంక్షించుచుందురు. ౫౨

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నాహం వేదై ర్న తపసా న దానేన న చేజ్యయా,
శక్య ఏవంవిధో ద్రష్టుం దృష్టవా నసి మాం యథా. ౫౩
భక్త్యా త్వనన్యయా శక్య అహ మేవంవిధో ఒర్జున
జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప. ౫౪

యథా (ఏ రూపమున) మామ్ (నన్ను) దృష్టవాన్ అసి (చూచితివో) ఏవంవిధః (ఈ రూపమున) అహమ్ (నేను) వేదైః (వేదములచేతగాని) తపసా (తపస్సుచేతగాని) దానేన (దానమునగాని) ఇజ్యయా చ (యజ్ఞముచేతగాని) ద్రష్టుమ్ (చూడ) న శక్యః (సాధ్యుడను కాను). ౫౩

పరంతప (శత్రుతాపనా,) అర్జున (అర్జునా,) తు (కేవలము) అనన్యయా (అనన్యమగు) భక్త్యా (భక్తిచేతనే) ఏవం విధః (ఈ రీతిగ) తత్త్వేన (యథార్థముగ) జ్ఞాతుమ్ (తెలిసికొనుటకును) ద్రష్టుం చ (సాక్షాత్కరించుకొనుటకును) ప్రవేష్టుం చ (ప్రవేశించుటకును, ఐక్యమునందుటకును) అహమ్ (నేను) శక్యః (అలవియగుదును). ౫౪

నీకు లభించిన ఈ విశ్వరూప - దర్శనము, తపోదాన వేదయజ్ఞములవలనగూడ[1] కలుగదు. ౫౩

అర్జునా, యథార్థముగ, నన్ను గురించిన శాస్త్ర జ్ఞానము, ప్రత్యక్షసాక్షాత్కారము, తాదాత్మ్యమగు మోక్షమును కేవలము అనన్యభక్తి[2] వలననే సంభవమగును.

---

[1] ఇట తపోదానవేదయజ్ఞములు నిందింపబడినవనియు, వాని ఆవశ్యకత లేదనియు తలపగూడదు; ఈ శ్లోకతాత్పర్యము అనన్యభక్తి ప్రశంస. తపోదాన వేదయజ్ఞాదులు చిత్తశుద్ధిని కలిగించి భక్తి కలుగుటకు సాహాయ్యకము లగును. భా. ౧౧-౧౪-౨౦ చూ.

[2] ఈ భక్తి లభించిన ఇంద్రియములకు వాసుదేవుడుగాక మఱియెద్దియును గోచరింపదు. —శ్రీశంకరులు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మత్కర్మకృ న్మత్పరమో మద్భక్తః సంగవర్జితః,
నిర్వైరః సర్వభూతేషు యః స మా మేతి పాండవ. ౫౫

ఇతి శ్రీమహాభారతే భీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతా సూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
విశ్వరూపదర్శనయోగోనామ* ఏకాదశో ఽధ్యాయః ॥౧౧॥

పాండవ (అర్జునా,) యః (ఎవడు) మత్-కర్మకృత్ (నాకొఱకు కర్మముల నాచరించువాడో) మత్-పరమః (నేనే పరమగతిగ గలవాడో) సంగ-వర్జితః (ధనమిత్రపుత్రాదులయం దాసక్తి విడిచినవాడో) మత్-భక్తః (నన్నే భజించువాడో) సర్వభూతేషు (సర్వజీవులయెడ) నిర్వైరః (శత్రుభావము లేనివాడో) సః (అతడు) మామ్ (నన్ను) ఏతి (పొందును). ౫౫

పరంతపా, అనన్యభక్తి యొక్కటియే విశ్వరూపమును దర్శింప జేయగలదు. ౫౪

పాండవా, నాకొఱకు కర్మల నాచరించుచు, నన్నే పరమపురుషార్థముగ తలచుచు, ధన మిత్ర పుత్రాదులయం దాసక్తిలేక, నన్నే ఆశ్రయించుకొని, సర్వజీవులయెడ (తన కత్యంతము అపకార మొనర్చువారియెడగూడ) వైరభావము లేకుండువాడు నన్ను పొందగలడు. (భా: ౧౧-౧౪-౧౬ చూ:) ౫౫

దేవై రపి సుదుర్దర్శం తపోయజ్ఞాదికోటిభిః,
భక్తాయ భగవా నేవం విశ్వరూప మదర్శయత్.

దేవతలకును, తపోయజ్ఞాది కర్మములకునుగూడ సాధ్యముకాని విశ్వరూపమును భక్తుడగు అర్జునునకు భగవంతుడు చూపెను.

శ్లోకసంఖ్య—౫౫, మొదటినుండి (౪౧౪+౫౫=) ౪౬౯.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ద్వాదశాధ్యాయము

భక్తియోగము

నిర్గుణోపాసన స్యైవం సగుణోపాసనస్య చ
శ్రేయః కతర దిత్యేత న్నిర్ణేతుం ద్వాదశోద్యమః.*

అర్జున ఉవాచ:

ఏవం సతతయుక్తా యే భక్తా స్త్వాం పర్యుపాసతే,
యే చాప్యక్షర మవ్యక్తం తేషాం కే యోగవిత్తమాః.

అర్జునః (అర్జునుడు) ఉవాచ (పల్కెను): —ఏవమ్ (ఇట్లు, సర్వ కర్మార్పణ మొనర్చుచు) సతత-యుక్తాః (నిరంతర నిష్ఠులగుచు) యే (ఏ) భక్తాః (భక్తులు) త్వామ్ (నిన్ను, విశ్వరూపుని) పర్యుపాసతే (ధ్యానించుచున్నారో) యే చ అపి (మఱియు, ఎవరు) అవ్యక్తమ్ (నిర్గుణము, నిర్విశేషమగు) అక్షరమ్ (బ్రహ్మమును) [ధ్యానించుచున్నారో] తేషామ్ (వీరిలో) యోగ-విత్-తమాః (యోగజ్ఞశ్రేష్ఠులు) కే (ఎవరు?) ౧

[పూర్వాధ్యాయాంతమున "నాకొఱకు కర్మముల నాచరించువాడును," (౧౧-౫౫) అను శ్లోకమునను, "కౌంతేయా, ప్రతిజ్ఞాపూర్వకముగ నుడువుము" (౯-౩౧) అను శ్లోకమునను భక్తినిష్ఠుని శ్రేష్ఠత్వము చెప్పబడినది. ఇట్లే, "ఈ నలువురు భక్తులలో నిత్యయుక్తుడును, ఏకనిష్ఠుడును అగు జ్ఞానియే శ్రేష్ఠుడు" (౭-౧౭) అను శ్లోకమునను, "ఈ బ్రహ్మజ్ఞానమను తెప్పచేత ధర్మాధర్మముల నన్నిటిని దాటినవాడవు కాగలవు" (౪-౩౬) అను శ్లోకము

* సగుణనిర్గుణోపాసనలలో నేది శ్రేయస్కరమను విషయము నిర్ణయింప ఈ ద్వాదశాధ్యాయము ఆరంభింపబడుచున్నది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ భగవానువాచ :
మయ్యావేశ్య మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే,
శ్రద్ధయా పరయోపేతా స్తే మే యుక్తతమా మతాః. ౨

శ్రీభగవాన్ (శ్రీకృష్ణుడు) ఉవాచ (పల్కెను):—యే (ఎవరు) మయి (నాయందు) మనః ఆవేశ్య (మనస్సును నిల్పి) నిత్య-యుక్తాః (ఏకనిష్ఠులై) పరయా (ఉత్తమమగు) శ్రద్ధయా ఉపేతాః (శ్రద్ధతో గూడి) మామ్ (నన్ను) ఉపాసతే (ఉపాసించుచున్నారో) తే (వారు) యుక్త-తమాః (శ్రేష్ఠులగు యోగులని) మే (నాచే) మతాః (తలంపబడినవారు). ౨

నను జ్ఞాననిష్ఠ ప్రశంసింపబడినది. ఇట్టివే యగు పెక్కు శ్లోకములు భక్తినిష్ఠను, జ్ఞాననిష్ఠను ప్రశంసించునవి కలవు. వీని ప్రాముఖ్యమునకు సంబంధించిన ఇతర విశేషములను తెలిసికొనగోరుచు] అర్జునుడు పల్కెను: ఇట్లు సర్వ కర్మార్పణ మొనర్చుచు నిరంతరనిష్ఠులై విశ్వరూపము (సగుణ బ్రహ్మము) నుపాసించు భక్తుల విశేషమేమి? మఱియు, సమస్తవాసనలను కర్మములను బరిత్యజించి సర్వోపాధి రహితమును, ఇంద్రియాతీతమును అగు అక్షర బ్రహ్మము నిర్గుణబ్రహ్మము) నుపాసించువారి వైశిష్ట్యమేమి? ఈ ఇరువురిలో శ్రేష్ఠుడగు యోగి ఎవడు? ౧

శ్రీభగవానుడు పల్కెను: ఎవరు ఏకనిష్ఠులై పరమ శ్రద్ధతో నా విశ్వరూపమున మనస్సును నిల్పి, సర్వజ్ఞుడను పరమేశ్వరుడను అగు నన్ను భజించుచున్నారో, వారు శ్రేష్ఠులగు యోగులని నా అభిప్రాయము (గీ : ౬-౪౭ చూ:) ౨

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యే త్వక్షర మనిర్దేశ్య మవ్యక్తం పర్యుపాసతే,
సర్వత్రగ మచింత్యం చ కూటస్థ మచలం ధ్రువమ్. ౩
సంనియ మ్యేంద్రియగ్రామం సర్వత్ర సమబుద్ధయః,
తే ప్రాప్నువంతి మా మేవ సర్వభూతహితే రతాః. ౪

తు (కాని) యే (ఎవరు) సర్వత్ర (అన్నింట) సమ-బుద్ధయః (సమబుద్ధి కలిగి) సర్వ-భూత-హితే రతాః (సకలప్రాణుల శ్రేయమందాసక్తులై) ఇంద్రియ-గ్రామమ్ (ఇంద్రియసమూహమును) సంనియమ్య (నిగ్రహించి) అ-నిర్దేశ్యమ్ (సూచింప వీలుకానిదియును) అవ్యక్తమ్ (ప్రమాణాతీతమును) సర్వత్ర-గమ్ (సర్వవ్యాపియును) అచింత్యమ్ (మనస్సున కందనిదియును) కూట-స్థమ్ (మాయకు అధిష్ఠానమై వెలయునదియును) అచలమ్ (స్థిరమును) ధ్రువమ్ చ (నిత్యమును అగు) అక్షరమ్ (నిర్గుణబ్రహ్మమును) పర్యుపాసతే (ఉపాసించుచున్నారో) తే (వారు) మామ్ ఏవ (నన్నే) ప్రాప్నువంతి (పొందుచున్నారు). ౩-౪

కాని, ఎవరు ఎల్లెడల ఇష్టానిష్టప్రాప్తియందుకూడ సమబుద్ధులై, జగద్ధితమున నియుక్తులై ఇంద్రియనిగ్రహపూర్వకముగ అనిర్వచనీయమును, అప్రమేయమును, ప్రమాణాతీతమును, కూటస్థము[౧]ను, అచలమును, నిత్యమును, ఆకాశమువలె సర్వవ్యాపియును అగు నిర్గుణ-బ్రహ్మమును[౨] ఉపాసించుచున్నారో, వారు నన్నే పొందెదరు. (గీ : ౭-౧౮ చూ:). ౩-౪

---

౧ కూటస్థమ్ = మాయామయమగు జగత్తున కధిష్ఠానమై, గిరి శృంగమువలె నిశ్చలముగ వెలయునది.

౨ ఉపాసనం నామ యథా శాస్త్రం ఉపాస్యస్య అర్థస్య విషయీకరణేన సామీప్య ఉపగమ్య తైలధారావ త్సమానప్రత్యయ ప్రవాహేణ దీర్ఘకాలం యదాసనం, తదుపాసనం ఆచక్షతే.

—శ్రీశంకరులు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

క్లేశో ఽధికతర స్తేషా మవ్యక్తాస క్తచేతసామ్,
అవ్యక్తా హి గతి ర్దుఃఖం దేహవద్భి రవాప్యతే. ౫
యే తు సర్వాణి కర్మాణి మయి సంన్యస్య మత్పరాః,
అనన్యే నైవ యోగేన మాం ధ్యాయంత ఉపాసతే. ౬
తేషా మహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్
భవామి న చిరా త్పార్థ మ య్యావేశిత చేతసామ్. ౭

తేషామ్ (ఆ) అవ్యక్త-ఆసక్త-చేతసామ్ (నిర్గుణబ్రహ్మనిష్ఠులగు యోగులకు) క్లేశః (శ్రమ) అధికతరః (మిగుల ఎక్కువ) హి (ఏమన) దేహవద్భిః (దేహాభిమానముగలవారిచే) అవ్యక్తా (నిర్గుణబ్రహ్మవిషయమగు) గతిః (నిష) దుఃఖమ్ (కష్టముతో) అవాప్యతే (పొందబడుచున్నది). ౫

పార్థ (అర్జునా,) తు (కాని) యే (ఎవరు) కర్మాణి (కర్మములను) సర్వాణి (అన్నిటిని) మయి (నాయందు) సంన్యస్య (అర్పించి) మత్పరాః (నాయందాసక్తిగొని) అనన్యేన (ఐకాంతికమగు) యోగేన ఏవ (భక్తియోగముచేతనే) మామ్ (నన్ను) ధ్యాయంతః (ధ్యానించుచు) ఉపాసతే (ఉపాసించుచున్నారో) తేషామ్ (అట్టి) మయి ఆవేశిత-చేతసామ్ (నాయందు ఆవిష్టమైన చిత్తముగలవారిని) మృత్యు-సంసార-సాగరాత్

ఎవరి చిత్తము నిర్గుణబ్రహ్మమున ఆసక్తమగుచున్నదో వారి క్లేశము అధికతరము; ఏలయన, దేహాభిమానులగువారికి నిర్గుణబ్రహ్మనిష్ఠ లభించుట అత్యంత కష్టకరము. (ఇదియే నిర్గుణోపాసనయందలి విశేషము. అధికారియైనచో ఇది శ్రేష్ఠమే). ౫

[కాని, నా భక్తులు నా ప్రసాదమున అనాయాసముగనే సిద్ధిని బొందుచున్నారు.] పార్థా! ఎవరు సమస్తకర్మములను నాకర్పించి, నాయందాసక్తిగొని, ఐకాంతికమగు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మ య్యేవ మన ఆధత్స్వ మయి బుద్ధిం నివేశయ,
నివసిష్యసి మ య్యేవ అత ఊర్ధ్వం న సంశయః. ౮

(జననమరణరూపమగు సంసారసముద్రమునుండి) నచిరాత్ (శీఘ్రముగనే) అహమ్ (నేను) సముద్ధర్తా భవామి (ఉద్ధరించువాడను అగుదును). ౬-౭

మయి ఏవ (నాయందే) మనః (చిత్తమును) ఆధత్స్వ (నెలకొల్పుము) మయి (నాయందు) బుద్ధిమ్ (బుద్ధినికూడ) నివేశయ (నిల్పుము) అతః ఊర్ధ్వమ్ (ఇకమీదట, శరీరత్యాగానంతరము) మయి ఏవ (నాయందే) నివసిష్యసి (నివసించెదవు) [ఈ విషయమున] న సంశయః (సందేహము లేదు). ౮

భక్తియోగమున[1] నన్ను ధ్యానించుచు[2] ఉపాసించుచున్నారో, మన్నివిష్ట-చిత్తులగునట్టి వారిని శీఘ్రముగనే జననమరణరూపమగు సంసారసాగరమునుండి ఉద్ధరించుచున్నాను[3]. ౬-౭

కనుక, నీవు నాయందు మనస్సును నిల్పుము; నాయందే బుద్ధిని ఏకాగ్ర మొనర్పుము. ఇట్లొనర్చిన, దేహాంతమున నీవు నాయందే వసింపగలవు. ఈ విషయమున సందేహము లేదు. ౮

---

[1] సర్వాత్ముడును, విశ్వరూపుడును అగు పరమేశ్వరుడు గాక, మఱి ఇతర అవలంబనము లేని యోగము.

[2] భగవంతుని సగుణ-జగదాత్మరూపమునుగాని లేక శ్రీకృష్ణ, రాఘవ, నృసింహ, ద్విభుజ, చతుర్భుజ రూపములగాని ధ్యానించుచు—

—శ్రీ మధుసూదన సరస్వతి.

[3] జ్ఞానియును, భక్తుడును భగవంతునే పొందుచున్నారు. జ్ఞాని నా యాత్మయని భగవంతుడు చెప్పియే యున్నాడు. భగవంతుని రూపములలో ఒకటి శ్రేష్ఠము మఱియొకటి నికృష్టము అని కాదు. కనుక, సగుణ-ఆరాధకులుగూడ ఉద్ధరింపబడుదురు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

 CC-O. In Public Domain. Digitized by eGangotri

అథ చిత్తం సమాధాతుం న శక్నోషి మయి స్థిరమ్,
అభ్యాసయోగేన తతో మామిచ్ఛాప్తుం ధనంజయ. ౯

అభ్యాసే ఽప్యసమర్థో ఽసి మత్కర్మపరమో భవ,
మదర్థ మపి కర్మాణి కుర్వ న్సిద్ధి మవాప్స్యసి. ౧౦

ధనంజయ (అర్జునా,) అథ (ఇక) మయి (నాయందు) చిత్తమ్ (మనస్సును) స్థిరమ్ (స్థిరముగ) సమాధాతుమ్ (నిలుపుటకు) న శక్నోషి (సమర్థుడవు కానియెడల) తతః (మఱి) అభ్యాస-యోగేన (అభ్యాసమను ఉపాయము నవలంబించి) మామ్ (నన్ను) ఆప్తుమ్ (పొందఁ) ఇచ్ఛ (కోరుము). ౯

అభ్యాసే అపి (ఈ అభ్యాసము నొనర్చుటకుగూడ) అసమర్థః అసి (సమర్థుడవు కానిచో) మత్కర్మ-పరమః (నాకర్మముల నాచరించువాడవు) భవ (కమ్ము) మత్-అర్థం (నాకొఱకు) కర్మాణి (కర్మములను) కుర్వన్ అపి (ఆచరించుచున్నను) సిద్ధిమ్ (సిద్ధిని) అవాప్స్యసి (పొందెదవు). ౧౦

ధనంజయా, నీవు నాయందు చిత్తమును స్థిరముగ నిల్పజాలనిచో, అభ్యాస — యోగమున[౧] నన్ను బొందఁ బ్రయత్నింపుము. ౯

ఇట్టి అభ్యాసము నొనర్చుటకుగూడ నీవు సమర్థుడవు కానిచో, భగవత్ప్రీతికరములగు కర్మముల[౨] నాచరింపుము; ఇట్టి కర్మముల నాచరించుచుండిన నీవు సిద్ధిని బొందగలవు. ౧౦

---

౧ విషయములన్నిటినుండి మనస్సును మరల్చి, ఒకానొక దేవత యొక్క మానసమూర్తియందుగాని ప్రతిమయందుగాని మనస్సును నిల్ప ఎడతెగకుండ ఒనర్చు ప్రయత్నమే అభ్యాసము.

౨ ఏకాదశీ-ఉపవాస, వ్రత, పూజా, నామసంకీర్తనాదికములు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అథైత దప్యశక్తో౽సి కర్తుం మద్యోగ మాశ్రితః,
సర్వకర్మఫలత్యాగం తతః కురు యతాత్మవాన్. ౧౧
శ్రేయో హి జ్ఞాన మభ్యాసాజ్ జ్ఞానాద్ ధ్యానం విశిష్యతే,
ధ్యానా త్కర్మఫలత్యాగ స్త్యాగా చ్ఛాంతి రనంతరమ్. ౧౨

అథ (ఇక) ఏతత్ అపి (దీనినిగూడ) కర్తుమ్ (ఆచరింప) అశక్తః (అసమర్థుడవు) అసి (అయిన) తతః (మఱి) యత-ఆత్మవాన్ (సంయత చిత్తుడవై) మద్ యోగమ్ (నా శరణాగతిని) ఆశ్రితః (అవలంబించి) సర్వకర్మ-ఫలత్యాగమ్ కురు (దృష్టాదృష్టవిషయ ఫలములను, నిత్యకర్మముల ఫలమును త్యజింపుము). ౧౧

అభ్యాసాత్ (వివేక-రహితమగు అభ్యాసముకంటె) జ్ఞానం హి (జ్ఞానమే) శ్రేయః (శ్రేష్ఠము) జ్ఞానాత్ (యుక్తిపూర్వకమగు పరోక్షజ్ఞానముకంటె) ధ్యానమ్ (ధ్యానము) విశిష్యతే (మంచిది) ధ్యానాత్ (ఇట్టిధ్యానముకన్న) [అజ్ఞులగువారికి] కర్మ-ఫలత్యాగః (కర్మఫలత్యాగము, నిష్కామకర్మము) [చిత్తశుద్ధి ద్వారమున జ్ఞానప్రాపకమగుటచే, శ్రేష్ఠము] త్యాగాత్ అనంతరమ్ (ఇట్టి త్యాగ మొనర్చినతోడనే) శాంతిః (సంసారోపరమరూపమగు శాంతి) [లభించును]. ౧౨

[భగవద్ధర్మనిష్ఠకుగూడ అత్యంతము అసమర్థుడగు వానికి ఉపాయము చెప్పబడుచున్నది:] ఇట్లు ఆచరింప అసమర్థుడవైన, నన్ను శరణుబొంది, చిత్తమును నిగ్రహించి ["ఈశ్వరాజ్ఞారూపములగు నిత్యనైమిత్తికాది కర్మములను అవశ్యమాచరింపవలెను, కాని ఫలమును పరమేశ్వరార్పణ మొనర్చుచున్నాడను" అను భావముతో,] కర్మఫలముల త్యజింపుము. [నాప్రసాదమున నీవు కృతార్థుడ వగుదువు.]

[ఈ కర్మఫలత్యాగమునే స్తుతించుచున్నాడు:] జ్ఞానరహితమగు అభ్యాసముకంటె, యుక్తిసహితముగ ఉప

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవ చ,
నిర్మమో నిరహంకారః సమదుఃఖసుఖః క్షమీ. ౧౩
సంతుష్టః సతతం యోగీ యతాత్మా దృఢనిశ్చయః,
మయ్యర్పిత మనో బుద్ధి ర్యో మద్భక్తః స మే ప్రియః.

సర్వ-భూతానామ్ (సకల ప్రాణుల) అద్వేష్టా (ద్వేషింపనివాడును) మైత్రః (మిత్రభావముకలవాడును) కరుణః (దయకలవాడును) నిర్మమః ఏవ చ (మమకారము లేనివాడును) నిరహంకారః (అహంకారము లేనివాడును) సమ-దుఃఖ-సుఖః (సుఖదుఃఖముల సమానబుద్ధికలవాడును) క్షమీ (క్షమాశీలుడును) సతతమ్ (ఎల్లప్పుడు) సంతుష్టః (సంతోషము కలవాడును) యోగీ (సమాహిత చిత్తుడును) యతాత్మా (సంయత-స్వభావుడును) దృఢ-నిశ్చయః (దృఢమగు సంకల్పము గలవాడును) మయి అర్పిత-మనః-బుద్ధిః (నాయందు మనస్సును, బుద్ధిని అర్పించినవాడును) మద్భక్తః (నా భక్తుడును అగువాడు) యః (ఎవడో) సః (అతడు) మే (నాకు) ప్రియః (ఇష్టుడు). ౧౩-౧౪

దేశింపబడు జ్ఞానము శ్రేష్ఠము. ఇట్టి తత్త్వనిశ్చయముకన్న ధ్యానము [తత్త్వసాక్షాత్కార కారణమగుటవలన] శ్రేష్ఠము [ధ్యానాసమర్థుని పట్ల] ధ్యానముకన్న ఆసక్తి - నివృత్తిని గలిగించు, కర్మఫలత్యాగము మంచిది. కర్మఫలత్యాగ మొనర్చిన వెంటనే సంసారోపరమరూపమగు శాంతి [చిత్తశుద్ధి ద్వారమున] లభించును. ౧౨

ఏ ప్రాణియెడలను ద్వేషము లేనివాడును, మిత్రభావాపన్నుడును, దయాళువును, మమత్వబుద్ధిశూన్యుడును, క్షమాశీలుడును, సర్వదా సంతోషము గలిగియుండువాడును, సమాహితచిత్తుడును, సంయతస్వభావుడును, తత్త్వవిషయముల దృఢనిశ్చయము గలవాడును, మనోబుద్ధులను

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యస్మా న్నోద్విజతే లోకో లోకా న్నోద్విజతే చ యః,
హర్షామర్షభయోద్వేగై ర్ముక్తో యః స చ మే ప్రియః.
అనపేక్షః శుచి ర్దక్ష ఉదాసీనో గతవ్యథః,
సర్వారంభపరిత్యాగీ యో మద్భక్తః స మే ప్రియః. ౧౬

యస్మాత్ (ఎవనినుండి) లోకః (జనతతి) న ఉద్విజతే (భయము నొందదో) యః చ (మఱియు నెవడు) లోకాత్ (జనతతినుండి) న ఉద్విజతే (సంక్షోభమునందడో) యః చ (మఱియు నెవడు) హర్ష-అమర్ష-భయ-ఉద్వేగైః ముక్తః (ఆనందమునుండియు అసూయనుండియు భయమునుండియు సంక్షోభమునుండియు విడుపొందినవాడో) సః (అతడు) మే (నాకు) ప్రియః (ఇష్టుడు). ౧౫

యః (ఏ) మద్భక్తః (నా భక్తుడు) అనపేక్షః (దేహేంద్రియ విషయముల కోర్కెలేనివాడో, యదృచ్ఛగా లభించిన విషయముల గూడ ఆశింపడో) శుచిః (బాహ్యాభ్యంతర పరిశుద్ధి గల్గినవాడో) దక్షః (యథాప్రాప్త కార్యాచరణ సమర్థుడో) ఉదాసీనః (పక్షపాత శూన్యుడో) గత-వ్యథః (భయరహితుడో, మనోవైకల్యరహితుడో) సర్వ-ఆరంభ-పరిత్యాగీ (సకామ కర్మానుష్ఠాన త్యాగియో) సః (అతడు) మే (నాకు) ప్రియః (ఇష్టుడు). ౧౬

నా కర్పించినవాడును, అగుభక్తుడు నాకు ప్రియుడు. ౧౩-౧౪

ఎవడు ఎవ్వరికిని ఉద్వేగమును గలిగింపకుండునో, ఎవడు ఎవ్వరినుండియు ఉద్వేగమును బొందడో, మఱియు నెవ్వడు ఆనంద, విషాద, భయ, సంక్షోభములనుండి విడుపొందువాడో, అతడు నాకు ప్రియుడు. (భా. ౧౧-౧౮-౩౧ చూ:) ౧౫

నిస్పృహుడును, బాహ్యాభ్యంతరశౌచసంపన్నుడును, దక్షుడును, పక్షపాతశూన్యుడును, సర్వ-సకామకర్మత్యాగియును, అగు భక్తుడు నాకు ఇష్టుడు. ౧౬

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యో న హృష్యతి న ద్వేష్టి న శోచతి న కాంక్షతి,
శుభాశుభపరిత్యాగీ భక్తిమాన్ యః స మే ప్రియః. ౧౭
సమః శత్రౌ చ మిత్రే చ తథా మానావమానయోః,
శీతోష్ణసుఖదుఃఖేషు సమః సంగవివర్జితః. ౧౮

యః (ఏ) భక్తిమాన్ (భక్తుడు) న హృష్యతి (ఇష్టప్రాప్తియైన సంతోషింపడో) న ద్వేష్టి (అనిష్టప్రాప్తియైన ద్వేషింపడో) న శోచతి (ఇష్టవస్తువు నష్టమైన శోకింపడో) న కాంక్షతి (అప్రాప్తమును వాంఛింపడో) [మఱియు] యః (ఎవడు) శుభ-అశుభ-పరిత్యాగీ (శుభాశుభ కర్మములను అనగా పుణ్యాపాపములను పరిత్యజించినవాడో) సః (అతడు) మే (నాకు) ప్రియః (ఇష్టుడు). ౧౭

శత్రౌ చ మిత్రే చ (శత్రుమిత్రులయెడను) సమః (సమభావము కలవాడును) తథా (అటులనే) మాన-అవమానయోః (పూజాపరాభవ ములయెడను) శీత-ఉష్ణ-సుఖ-దుఃఖేషు చ(శీతోష్ణసుఖదుఃఖములయెడను) సమః (సమముగ భావించువాడును) తుల్య-నిందా-స్తుతిః (ప్రశంసను,

శుభము చేకూరిన సంతోషపడడు, కీడు వాటిల్లిన ద్వేషమును బొందడు, ఇష్టవియోగమైన దుఃఖింపడు, తనకు లేని వస్తువును గోరడు, పుణ్యా పాపముల నిచ్చు కర్మముల నాచరింపడు——ఇట్టి భక్తుని నేను ప్రేమింతును. ౧౭

శత్రుమిత్రులు, పూజాపరాభవములు, శీతోష్ణసుఖ దుఃఖములు, నిందాస్తుతులు —— వీనియెడ సమదృష్టి గల్గి, లభించిన ఏ కొద్దితోడనో పరితృప్తినందుచు[1], మానినై,

---

[1] యేనకేనచి దాచ్ఛన్నో యేనకేనచి దాశితః,
యత్రక్వచన శాయీ స్యాత్తం దేవాః బ్రాహ్మణం విదుః.
——శాంతి. ౨౪౫-౧౨.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తుల్యనిందాస్తుతి ర్మౌనీ సంతుష్టో యేన కేనచిత్,
అనికేతః స్థిరమతి ర్భక్తిమా న్మే ప్రియో నరః, ౧౯
యే తు ధర్మామృత మిదం* యథోక్తం పర్యుపాసతే,
శ్రద్దధానా మత్పరమా భక్తా స్తే ఽతీవ మే ప్రియాః. ౨౦

ఇతి శ్రీమహాభారతే భీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతా సూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
భక్తియోగో నామ ద్వాదశో ఽధ్యాయః ॥౧౨॥

నిందను సమముగ గ్రహించువాడును) సంగ-వివర్జితః (ఆసక్తిరహితుడును) మౌనీ (వాక్సంయమము కలవాడును) యేన కేనచిత్ (ఒకించుక ఏమి లభించినను) సంతుష్ట (తృప్తినందువాడును) అనికేతః (నిర్దిష్టమగు వాసస్థానము లేనివాడును) స్థిర-మతిః (నిశ్చల చిత్తుడును) భక్తిమాన్ (భక్తియుక్తుడును అగు) నరః (నరుడు) మే (నాకు) ప్రియః (ఇష్టుడు). ౧౮-౧౯

తు (కాని) యే (ఏ) భక్తాః (భక్తులు) శ్రద్ధధానాః (శ్రద్ధావంతులై) మత్పరమాః (నాయందాసక్తులై) యథా-ఉక్తమ్ (చెప్పబడిన రీతిని) ఇదమ్ (ఈ) ధర్మామృతమ్ (అమృతతుల్యమగు ధర్మమును)

స్థిరనివాసము లేక, నిశ్చలచిత్తమును, భక్తిని గలిగియుండు వ్యక్తి నాకు ప్రియుడు. ౧౮-౧౯

కాని ఎవరు శ్రద్ధావంతులును మత్పరాయణులును అగుచు ఈ అమృతతుల్యమగు ధర్మమును[1] [అమృతత్వ సాధకమగు ధర్మమును, ధర్మామృతమును] చెప్పబడిన రీతిగ

---

* ధర్మ్యామృతం.

[1] ధారణా ద్ధర్మ మి త్యాహు ర్ధర్మో ధారయతే ప్రజాః, యత్స్యా ద్ధారణ సంయుక్తం స ధర్మ ఇతి నిశ్చయః. —కర్ణ. ౬౯-౫౯.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పర్యుపాసతే (అనుష్ఠించుచున్నారో, సేవించుచున్నారో) తే (వారు) మే (నాకు) అతీవ ప్రియాః (అత్యంతము ఇష్టులు). ౨౦

అనుష్ఠించుచున్నారో, అట్టి భక్తులు నాకు అత్యంతముం ప్రియులు. ౨౦

దుఃఖ మవ్యక్తవ ర్త్మైత ద్బహువిఘ్న మతో బుధః,
సుఖం కృష్ణపదాంభోజం భక్తిసత్పథవా న్భజేత్.

అవ్యక్తోపాసన కష్టకరము, విఘ్నబహుళము, కనుక భక్తి సత్పథము నవలంబించి బుధుడు సుఖముగ శ్రీకృష్ణపదాంభోజములను భజించును గాక !

శ్లోకసంఖ్య—౨౦. మొదటినుండి (౪౬౯+౨౦=) ౪౮౯.

---

౧ ఇట భక్తున కుండవలసిన నలుబదిరెండు కల్యాణగుణములు వర్ణింపబడినవి. పూర్వపూర్వశ్లోకముల కొన్నిగుణముల జెప్పి, ఆయా గుణములతో నొప్పువాడు నాకు ప్రియుడు అని భగవంతుడు చెప్పినాడు, కాని; ఈ గుణము లన్నిటితో శోభిల్లువాడు నాకు అత్యంతము ప్రియుడు అని భగవంతుని అభిప్రాయము—ఈ రీతిగ చమత్కరించుకొనవచ్చును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

త్రయోదశాధ్యాయము

క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగయోగము

భక్తానా మహ ముద్ధర్తా సంసారా దిత్యవాది యత్,
త్రయోదశే ఽథ త త్సిద్ధ్యై తత్త్వజ్ఞాన ముదీర్యతే.*

అర్జున ఉవాచ :

ప్రకృతిం పురుషంచైవ క్షేత్రం క్షేత్రజ్ఞ మేవ చ,
ఏతద్వేదితుమిచ్ఛామి జ్ఞానం జ్ఞేయం చ కేశవ.†

అర్జునః (అర్జునుడు) ఉవాచ (పల్కెను) :— కేశవ (కృష్ణా,) ప్రకృతిమ్ (ప్రకృతిని) పురుషం చ (పురుషుని) క్షేత్రమ్ (క్షేత్రమును) క్షేత్రజ్ఞం ఏవ చ (క్షేత్రజ్ఞుని) జ్ఞానమ్ (జ్ఞానమును) జ్ఞేయమ్ ఏవ చ (జ్ఞేయమును) ఏతత్ (దీనిని) [ఎల్ల] వేదితుమ్ (తెలియ) ఇచ్ఛామి (కోరుదును).

అర్జునుడు పల్కెను : కేశవా, ప్రకృతి పురుషులు, క్షేత్రక్షేత్రజ్ఞులు, జ్ఞానజ్ఞేయములు — అను విషయముల నెఱుగ గోరెదను.

---

* 'భక్తులను నేను సంసారమునుండి సముద్ధరింతును' అని భగవంతుడు పల్కియుండెను; దీనిని సిద్ధింపజేయ తత్త్వజ్ఞాన మీ యధ్యాయమున చెప్పబడుచున్నది.

† ఈ శ్లోకము పెక్కు ప్రతులలో లేదు. శ్రీశంకర శ్రీధరులు గూడ ఇద్దానిని గ్రహింపలేదు. కనుక, లెక్కింపబడలేదు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

శ్రీభగవానువాచ :

ఇదం శరీరం కౌంతేయ క్షేత్ర మి త్యభిధీయతే,
ఏత ద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి తద్విదః.౧

శ్రీభగవాన్ (శ్రీకృష్ణుడు) ఉవాచ (పల్కెను):—కౌంతేయ (కుంతీపుత్రా,) ఇదమ్ (ఈ) శరీరమ్ (భోగాయతనముగు దేహము) క్షేత్రమ్ (క్షేత్రము) ఇతి (అని) అభిధీయతే (చెప్పబడును) యః (ఎవడు) ఏతత్ (దీనిని) వేత్తి (తెలిసికొనుచున్నాడో) తద్విదః (క్షేత్ర క్షేత్రజ్ఞ వేత్తలు) తమ్ (వానిని) క్షేత్రజ్ఞః (క్షేత్రజ్ఞుడు) ఇతి (అని) ప్రాహుః (నుడువుదురు). ౧

[పూర్వము "వారిని నేను మృత్యుసంసారసాగరము నుండి సముద్ధరింతును" (౧౨-౭) అని భగవంతుని ప్రతిజ్ఞ. జ్ఞానము లేకున్న సంసారోద్ధరణము సంభవము కాదు. కాన, ఈ ప్రకృతిపురుష వివేకాధ్యాయము ఆరంభింపబడు చున్నది. ౭-వ అధ్యాయమున పరాపరములనెడి ప్రకృతి ద్వయము పేర్కొనబడినది; దీని నెఱుంగకుండుటవలననే, జీవభావమును పొందిన చిదంశమునకు సంసృతి. ఈ ప్రకృతులనుండియే జీవభోగార్థము, ఈశ్వరుడు సృష్టియందు ప్రవర్తిల్లుచున్నాడు. క్షేత్రక్షేత్రజ్ఞులనబడు ఆ పరాపర ప్రకృతులు రెండును వేఱు. వాని తత్త్వమును నిరూపింప]

శ్రీభగవానుడు పల్కెను : అర్జునా, భోగాయతనమగు[౧] ఈ శరీరమునే[౨] [సంసారోత్పత్తి భూమియగుటవలన] క్షేత్ర

---

[౧] ప్రత్యక్షాది ప్రమాణములవలన ఉపలభ్యమగు దృశ్యము.

[౨] పురుషుని భోగాపవర్గముల నిమిత్తము, ఈశ్వరుని త్రిగుణాత్మిక ప్రకృతి దేహేంద్రియాకారముగ పరిణమించిన సంఘాతమే శరీరము ఈ శరీరము స్థూలసూక్ష్మరూపముల ద్వివిధము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత,
క్షేత్రక్షేత్రజ్ఞయోర్ జ్ఞానం య త్తజ్ జ్ఞానం మతం మమ.

భారత (అర్జునా,) సర్వక్షేత్రేషు అపి (సర్వశరీరములలోను) మామ్ (నన్ను) క్షేత్రజ్ఞమ్ (క్షేత్రజ్ఞునిగ) విద్ధి (తెలిసికొనుము) క్షేత్ర-క్షేత్రజ్ఞయోః (క్షేత్ర-క్షేత్రజ్ఞుల) జ్ఞానమ్ (జ్ఞానము) యత్ (ఏదియో) తత్ (అదియే) జ్ఞానమ్ (యథార్థమగు జ్ఞానమని) మమ (నా) మతమ్ (అభిప్రాయము). ౨

మందురు. ఎవడు ఈ శరీరమును [నేను నాది యని] తెలిసికొనుచున్నాడో, అనగా, స్వాభావిక జ్ఞానవిషయముగగాని ఔపదేశిక జ్ఞానవిషయముగగాని ఒనర్చుచున్నాడో,[3] అతనిని [కృషీవలునివలె ఫలభోక్త యగుటచే] క్షేత్రక్షేత్రజ్ఞ వేత్తలు[౪] క్షేత్రజ్ఞు డనుచున్నారు. ౧

[జీవుని సంసారిత్వము సూచింపబడినది; ఇక, పారమార్థికమగు అసంసారి-స్వరూపము నిరూపింపబడుచున్నది.] భారతా, ఆబ్రహ్మాస్తంబపర్యంతముగల శరీరముల జీవరూపమున వెలయునది నేనే యని గ్రహింపుము. క్షేత్రక్షేత్రజ్ఞులను గుఱించిన ఈ జ్ఞానమే [మోక్షహేతువగుట

---

[3] 'నేను మనుష్యుడను', 'ఇది నా శరీరము'—ఇది స్వాభావిక జ్ఞానము. ఘటాదులవలె, దృశ్యమగుటవలన, స్థూలసూక్ష్మశరీరములు ఆత్మ కావు—ఇది ఔపదేశికజ్ఞానము.

[౪] క్షేత్రము దృశ్యము, క్షేత్రజ్ఞుడు ద్రష్ట—అని గ్రహించినవారు. క్షేత్రము = క్షిణోతి ఆత్మానం అవిద్యయా, త్రాతి తం (ఆత్మానం) విద్యయా—అవిద్యవలన ఆత్మను నాశన మొనర్చునదియు, విద్యవలన ఆత్మను రక్షించునదియు అని. అవిద్యయన స్థూలసూక్ష్మశరీరముల ఆత్మాభిమానము. విద్యయన ఆత్మ శరీరమునుండి వేఱు అను వివేకము.

—భాష్యోత్కర్ష దీపిక.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తత్క్షేత్రం యచ్చ యాదృక్చ యద్వికారి యతశ్చ యత్,
స చ యో యత్ప్రభావశ్చ తత్సమాసేన మే శృణు. ౩

తత్ (ఆ) క్షేత్రమ్ (క్షేత్రము) యత్ చ (ఏదియో), యాదృక్ చ (ఎట్టిదో), యత్-వికారి (ఎట్టివికారములతో గూడినదో), యతః చ (ఎద్దానినుండి) యత్ (ఏరీతిగ ఉత్పన్నమైనదో), సః చ (ఆ క్షేత్రజ్ఞుడు) యః (ఎవడో) యత్ ప్రభావః చ (ఎట్టిమహిమ గలవాడో) తత్ (దానిని) సమాసేన (సంగ్రహముగ) మే (నానుండి) శృణు (వినుము). ౩

వలన] జ్ఞానమని నా అభిప్రాయము. [మిగిలినదంతయును బంధహేతువగు వృథా పాండిత్యమే యని గ్రహింపుము[1].]

చతుర్వింశతి భేదములతో నొప్పు ప్రకృతియే క్షేత్రమని అభిప్రాయమైనను, శరీరముగ మాఱినదానియందే అహంభావరూపమున అవివేకస్ఫూర్తియగుచున్నది కనుక, శరీరమే క్షేత్రమనబడినది. వివేకజ్ఞానముకొఱకు దానినే వర్ణించుచున్నాడు:] నేను పేర్కొనిన క్షేత్రము ఏ జడత్వదృశ్యత్వాది స్వభావములు గల్గి, ఎట్టి ఇచ్ఛాది ధర్మములతోగూడి, ఏ ఇంద్రియవికారములకు లోనై యున్నదియును; మఱియు, ఏ ప్రకృతిపురుషసంయోగమువలన గల్గి, ఏ స్థావరజంగమాది భేదములతో నొప్పుచున్నదియును చెప్పెదను. మఱియు, క్షేత్రజ్ఞుని స్వరూపమును, అతని అచింత్య యోగైశ్వర్యప్రభావమునుగూడ సంగ్రహముగ నుడివెదను, వినుము. ౩

---

[1] (అ) తత్కర్మ యన్న బంధాయ సా విద్యా యా చ ముక్తయే,
ఆయాసా యాపరం కర్మ విద్యాన్యా శిల్పనైపుణమ్.

(ఆ) క్షేత్రము, క్షేత్రజ్ఞుడు, ఈశ్వరుని యాథాత్మ్యము ఇవిగాక జ్ఞానగోచరములగునవేవియును లేవు. కనుక, ఇదియే సమ్యగ్-జ్ఞానము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఋషిభి ర్బహుధా గీతం ఛందోభి ర్వివిధైః పృథక్,
బ్రహ్మసూత్రపదై శ్చైవ హేతుమద్భి ర్వినిశ్చితైః. ౪

[క్షేత్ర - క్షేత్రజ్ఞుల మాహాత్మ్యము] ఋషిభిః (ఋషులచే) వివిధైః ఛందోభిః (విభిన్నములగు వేదమంత్రములచే) పృథక్ (వేఱుగ) బహుధా (పెక్కురీతుల) గీతమ్ (కొనియాడబడినది); వినిశ్చితైః (సంశయరహితములగు) హేతుమద్భిః (హేతువులతోఁగూడిన) బ్రహ్మసూత్ర-పదైః ఏవ చ (బ్రహ్మసూచకములగు ఉపనిషద్వాక్యముల చేతను) [వర్ణింపబడినది]. ౪

[నీవు సంగ్రహముగ నుడువునది, ఏ మహాత్ముల వాక్యసారము? అందువా:] ఈ క్షేత్రక్షేత్రజ్ఞుల మాహాత్మ్యము (వసిష్ఠాది) ఋషులచే [యోగశాస్త్రముల ధ్యాన ధారణాది విషయమగు వైరాజాదిరూపముల] నానాప్రకారముల నిరూపితమైనది. అసందిగ్ధములగు [ఉపక్రమ ఉపసంహారములతోఁ ఏకవాక్యతను గూర్చుకొనిన] యుక్తులతోఁడను[1] నిత్యనైమిత్తిక కామ్యకర్మాది విషయకములగు వేదమంత్రముల వివిధ దేవతారూపమునను, బ్రహ్మ-సూత్ర[2] - పదముల[3] చేతను వ్యాఖ్యానింపబడినది.

---

[1] సదేవ సోమ్యేదమగ్రమాసీత్. (ఛాందో. ౬-౨-౧) కథమసతః సజ్జాయతే. (ఛాందో. ౬-౨-౨) కో హ్యేవాన్యాత్ కః ప్రాణ్యాత్ యదేష ఆకాశ ఆనందో న స్యాత్. (తై. ఉ. ౨-౭-౧)—ఇత్యాదులగు యుక్తులు.

[2] బ్రహ్మసూత్రములు=బ్రహ్మసూచకములగు వేదాంతవాక్యములు. బ్రహ్మసూత్ర్యతే (సూచ్యతే) ఏభిః ఇతి. యథా, యతో వా ఇమాని భూతాని జాయంతే (తై. ఉ. 3-౧౧) ఇత్యాదీని. అనగా, ఎద్దానినుండి ఈ సకలభూతజాతము ఉత్పన్నమగుచున్నదో, మున్నగునవి.

[3] పదములు—బ్రహ్మపద్యతే (సాక్షాత్ జాయతే) ఏభిః ఇతి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మహాభూతా న్యహంకారో బుద్ధి రవ్యక్త మేవ చ
ఇంద్రియాణి దశైకం చ పంచ చేంద్రియగోచరాః. ౫

మహా-భూతాని (పంచతన్మాత్రలు, పంచసూక్ష్మభూతములు) అహంకారః (మహాభూతములకు కారణము, అహంప్రత్యయముద్వారా లక్షితము) బుద్ధిః (అహంకార కారణము, అధ్యవసాయాత్మికమగుబుద్ధి) అవ్యక్తం ఏవ చ (బుద్ధికి కారణమగు మూలప్రకృతి, అవ్యాకృతమగు ఈశ్వరశక్తి) దశ ఇంద్రియాణి (కర్మేంద్రియపంచకము, జ్ఞానేంద్రియ పంచకము) ఏకం చ (ఒక్కటియగు మనస్సు) పంచఇంద్రియ-గోచరాః చ(ఇంద్రియవిషయములగు శబ్దాదులు ఐదును), ఇచ్ఛా(సుఖస్పృహయును) ద్వేషః (అనిష్ట-ద్వేషమును) సుఖమ్ (సుఖమును) దుఃఖమ్ (దుఃఖమును) సంఘాతః (దేహేంద్రియ సంహతియును) చేతనా (దానియందు అభి

[ఇట్లు విస్తారముగ చెప్పబడినదానినే నీకు సంగ్రహముగ చెప్పుచున్నాడను. వినుము.] ౪

[క్షేత్రస్వరూపము వర్ణింపబడుచున్నది:] పంచ సూక్ష్మభూతములు, మహాభూతములకు కారణమగు అహంకారము, అహంకారకారణమగు బుద్ధి, బుద్ధికి కారణమగు మూలప్రకృతి (అవ్యాకృత బ్రహ్మశక్తి), దశేంద్రియములు, మనస్సు, ఇంద్రియవిషయములను స్థూలభూతములు (శబ్దా

పదాని. యథా, సత్యం జ్ఞానం అనంతం బ్రహ్మ (తై. ఉ. ౨-౧-౧) ఇత్యాదీని. బ్రహ్మ సత్యస్వరూపము, జ్ఞానస్వరూపము, అనంతము (బ్రహ్మస్వరూపలక్షణము).

లేక, 'అథాతో బ్రహ్మజిజ్ఞాసా' ఇత్యాదులు బ్రహ్మసూత్రములుగ పరిగ్రహింపబడనగును. వీనియందే బ్రహ్మము నిర్ణయింపబడినది, ఇవి సహేతుకములు, అనిగూఢ అర్థమొనర్చుకొననగును. ఇవి బాదరాయణవ్యాసునిచే విరచింపబడి వేదాంతదర్శనసంజ్ఞతో నొప్పుచున్నవి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఇచ్ఛా ద్వేషః సుఖం దుఃఖం సంఘాతశ్చేతనా ధృతిః,
ఏత త్క్షేత్రం సమాసేన సవికార ముదాహృతమ్. ౬

వ్యక్తమగు బుద్ధియును) ధృతిః (ధైర్యమును అగు) సవికారమ్ (వికారములతోఁగూడిన) ఏతత్ (ఈ) క్షేత్రమ్ (క్షేత్రము, శరీరము) సమాసేన (సంగ్రహముగ) ఉదాహృతం (చెప్పబడినది). ౫-౬

దులు)ను¹; ఇచ్ఛా, ద్వేష, దుఃఖములును, సంఘాతమును (శరీరమును), దానియందు తోఁచు చేతనయును, ధృతియును గలిసి² క్షేత్రమనబడుచున్నవి. మహదాది (ఇంద్రియాది) వికారములతోఁగూడిన క్షేత్రతత్త్వము సంగ్రహముగ చెప్పబడినది. (గీ: ౭-౪, ౧౪ చూ:) ౫-౬

---

¹ ఇవి సాంఖ్యుల చతుర్వింశతి తత్త్వములు; యోగులుకూడ వీని నంగీకరింతురు.

మూలప్రకృతిరవికృతిర్మహదాద్యాః ప్రకృతి వికృతియః సప్త,
షోడశకస్తు వికారో న ప్రకృతిర్న వికృతిః పురుషః.

—సాం. కా. ౩.

విశేషావిశేషలింగమాత్రాలింగాని గుణపర్వాణి,

—యో. సూ. ౨-౧౧.

సాంఖ్యుల చతుర్వింశతి తత్త్వములు యోగుల దృశ్యములు, ఇచ్చట క్షేత్రము. చూ: ధాత భాద్రపద భారతి (౩౨౭-౩౩౪ పుటలు:) ప్రమాది మార్గశీర్ష భారతి (౭౨౫-౭౩౨ పుటలు).

² ...ఇంద్రియాంతరవికారాః సుఖదుఃఖేచ్ఛాద్వేష ప్రయత్నాశ్చాత్మనో లింగాని. (వై. సూ. ౩-౨-౪) అని వైశేషికులచే ఆత్మగుణములుగ చెప్పబడునవి, ఆత్మగుణములు కావు, క్షేత్రధర్మములు అని అభిప్రాయము. ఏలయన, శ్రుతి వీనినన్నిటిని క్షేత్రాంతఃపాతియగు మనోధర్మములుగనే చెప్పినది. "కామః సంకల్పో విచికిత్సా శ్రద్ధాశ్రద్ధా ధృతిరధృతిః హ్రీః ధీః భీరిత్యేతత్ సర్వం మన ఏవ."

—బృహ. ఉ. ౧-౫-౩.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అమానిత్వ మదంభిత్వ మహింసా క్షాంతి రార్జవమ్
ఆచార్యోపాసనం శౌచం స్థైర్య మాత్మవినిగ్రహః. ౭

ఇంద్రియార్థేషు వైరాగ్య మనహంకార ఏవ చ,
జన్మ-మృత్యు-జరా-వ్యాధి-దుఃఖ-దోషానుదర్శనమ్. ౮

అమానిత్వమ్ (తన్ను దాను పొగడుకొనకుండుట) అదంభిత్వమ్ (స్వధర్మమును ప్రకటింపకుండుట) అహింసా (పరులను పీడింపకుండుట) క్షాంతిః (క్షమ, ఇతరులు అపరాధ మొనర్చినను మనస్సు వికృతి నందక పోవుట) ఆర్జవమ్ (సరళత, కుటిలత లేకపోవుట) ఆచార్య-ఉపాసనమ్ (గురుశుశ్రూష) శౌచమ్ (బాహ్యాభ్యంతరశౌచము) స్థైర్యమ్ (సన్మార్గమున ఏకనిష్ఠ గలిగియుండుట) ఆత్మ-వినిగ్రహః (స్వాభావిక ప్రవృత్తుల నియమించి సన్మార్గమున ప్రవర్తింపించుట). ౭

ఇంద్రియ-అర్థేషు (ఇంద్రియవిషయభోగముల) వైరాగ్యమ్ (అనాసక్తి, విరక్తి) అనహంకారః ఏవచ (అహంకారాభావము, అభిమానరాహిత్యము) జన్మ-మృత్యు-జరా-వ్యాధి-దుఃఖ-దోష-అనుదర్శనమ్ (పుట్టుక, చావు, ముదిమి, జబ్బు,—ఈ దుఃఖములలో దోషమును జూచుట). ౮

[క్షేత్రాతిరిక్తుడును, శుద్ధుడును, జ్ఞేయుడును అగు క్షేత్రజ్ఞుని వర్ణించుటకు పూర్వము, తత్త్వజ్ఞాన సాధనములు చెప్పబడుచున్నవి :] అమానిత్వము, స్వధర్మమును ప్రకటింపకుండుట, పరులను పీడింపకుండుట, క్షమ, సరళత, గురుశుశ్రూష, బాహ్యాభ్యంతర - శౌచము, మోక్షమార్గమున ఏకనిష్ఠ, ఆత్మనిగ్రహము— ౭

భోగ్యములగు ఇంద్రియవిషయముల విరక్తి, అభిమాన-రాహిత్యము, జన్మ, మృత్యు, జరా, వ్యాధులనెడి

° శౌచం చ ద్వివిధం ప్రోక్తం బాహ్య మాభ్యంతరం తథా,
మృజ్జలాభ్యాం స్మృతం బాహ్యం భావశుద్ధి స్తథాంతరమ్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అసక్తి రనభిష్వంగః పుత్రదారగృహాదిషు,
నిత్యం చ సమచిత్తత్వ మిష్టానిష్టోపపత్తిషు. ౯
మయి చానన్యయోగేన భక్తి రవ్యభిచారిణీ,
వివిక్తదేశసేవిత్వ మరతి ర్జనసంసది. ౧౦
అధ్యాత్మ-జ్ఞాన-నిత్యత్వం తత్త్వజ్ఞానార్థ దర్శనమ్,
ఏతత్ జ్ఞాన మితి ప్రోక్త మజ్ఞానం య దతో ఽన్యథా.

పుత్ర-దార-గృహాదిషు (పుత్రుడు, భార్య, గృహము మున్నగు వానియందు) అసక్తిః (అనాసక్తి) అనభిష్వంగః (అనన్యాత్మభావము, అనగా వారికి ఆపదగల్గిన తనకే కల్గినదియని తలపకుండుట) ఇష్ట-అనిష్ట ఉపపత్తిషు (శుభాశుభములు కల్గినప్పుడు) నిత్యం చ (శాశ్వతమగు) సమచిత్తత్వమ్ (సమత్వభావము కల్గియుండుట). ౯

మయి చ (నాయందు) అనన్య-యోగేన (సర్వాత్మదృష్టితో) అవ్యభిచారిణీ (ఐకాంతికమగు) భక్తిః (భక్తి) వివిక్త-దేశ-సేవిత్వమ్ (ఏకాంత ప్రదేశముల నివసించువాడగుట) జనసంసది (అవినీతులగు జనుల సంసర్గమున) అరతిః (అనిచ్ఛ), ౧౦

అధ్యాత్మ-జ్ఞాన-నిత్యత్వమ్ (ఆత్మజ్ఞానస్థైర్యము) తత్త్వ-జ్ఞాన-అర్థ-దర్శనమ్ (మోక్షజ్ఞానప్రయోజనమును గనుట) [అమానిత్వమాదిగ దుఃఖములనుండు దోషమును మాటిమాటికి చూచు చుండుట— ౮

పుత్రదారగృహాదుల ఆసక్తి మమత్వములు లేకుం డుట, శుభాశుభ ప్రాప్తుల మనస్సు తొణకకుండుట— ౯

నాయందు సర్వాత్మదృష్టితో ఐకాంతిక-భక్తి గల్గి యుండుట, చిత్తప్రసాదకరములగు ప్రదేశముల నివసించుట, ప్రాకృతజనసంసర్గత్యాగము— ౧౦

ఆత్మజ్ఞాననిష్ఠ, మోక్షమున సర్వోత్కృష్టబుద్ధి,—

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

జ్ఞేయం య త్త త్ప్రవక్ష్యామి యజ్ జ్ఞాత్వామృత మశ్నుతే,
అనాదిమ త్పరం బ్రహ్మ న స త్త న్నా స దుచ్యతే. ౧౨

తత్త్వజ్ఞానార్థము వఱకుగల] ఏతత్ (ఇదంతయును) [జ్ఞానసాధనములును, సహకారి కారణములును అగుటవలన] జ్ఞానమ్ (జ్ఞానము) ఇతి (అని) ప్రోక్తమ్ (చెప్పబడును) యత్ (ఏది) అతః అన్యథా (దీనికంటె వేఱో) [అ, మానిత్వదంభాదులు] అజ్ఞానమ్ (జ్ఞానప్రతిబంధకములు). ౧౧

యత్ (ఏది) జ్ఞేయమ్ (తెలిసికొనదగినదో) యత్ (ఎద్దానిని) జ్ఞాత్వా (ఎఱిగిన) అమృతమ్ (అమరత్వము, మోక్షమును) అశ్నుతే (పొందునో) తత్ (దానిని) ప్రవక్ష్యామి (చెప్పెదను) తత్ (అది) అనాది-మత్ (ఆదిరహితము) పరమ్ బ్రహ్మ (పరబ్రహ్మము) న సత్ (సత్ శబ్దగోచరముకాదు) న అసత్ (అసత్ ప్రత్యయగోచరమును కాదు) [అని] ఉచ్యతే (చెప్పబడుచున్నది). ౧౨

ఇదంతయును (జ్ఞానసాధనమును, సహకారి కారణమును అగుటవలన) జ్ఞానమని చెప్పబడుచున్నది[౧]; దీనికి విపరీతములగు మానిత్వదంభాదులు అజ్ఞానము, జ్ఞాన ప్రతిబంధకమగుట వలన సర్వథా త్యాజ్యములు. ౧౧

[ఇక జ్ఞేయము ఆఱుశ్లోకముల వర్ణింపబడుచున్నది :]
అర్జునా, ఏది జ్ఞేయమో, దేనిని తెలిసికొనిన అమృతత్వము లభించునో దానిని జెప్పెదను. ఆ ఆదిరహితమగు పరబ్రహ్మము సత్ - ప్రత్యయమునకును, అసత్ - ప్రత్యయమునకునుగూడ అగోచరము ; సత్ - శబ్దమునకును అసత్ - శబ్దమునకుగూడ అలక్ష్యము. ఏలయన, ఇంద్రియగోచరములగు వస్తువులన్నియును సదసద్వాచ్యములు, కాని బ్రహ్మము

[౧] ఇట ఇరువది జ్ఞానసాధనములు చెప్పబడినవి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సర్వతః పాణిపాదం త త్సర్వతో ఽక్షిశిరోముఖమ్,
సర్వతః శ్రుతిమ ల్లోకే సర్వ మావృత్య తిష్ఠతి. ౧౩
సర్వేంద్రియగుణాభాసం సర్వేంద్రియవివర్జితమ్,
అసక్తం సర్వభృ చ్చైవ నిర్గుణం గుణభోక్తృ చ. ౧౪

సర్వతః (సర్వత్ర) పాణి-పాదమ్ (హస్తపాదములు కలది) సర్వతః (సర్వత్ర) అక్షి-శిరః-ముఖమ్ (కన్నులు, తలలు, నోళ్లు కలది) సర్వతః (సర్వత్ర) శ్రుతిమత్ (చెవులు కలది) తత్ (అది, బ్రహ్మము) లోకే (లోకమున) సర్వమ్ (సమస్తమును) ఆవృత్య (వ్యాపించి) తిష్ఠతి (వెలయుచున్నది). ౧౩

[అది] సర్వ-ఇంద్రియ-గుణ-ఆభాసమ్ (ఇంద్రియ వ్యాపారములన్నిటియందు ప్రకాశించుచున్నది) [కాని] సర్వ-ఇంద్రియ-వర్జితమ్ (ఎట్టి ఇంద్రియమును లేనిది) అసక్తమ్ (సంగరహితము) సర్వ-భృత్ ఇంద్రియగోచరము కాదు.[౧] ౧౪

[బ్రహ్మము సదసద్విలక్షణమన్న, సర్వవ్యాపిత్వమును వర్ణించు శ్రుతులతో విరోధించునే యను ఆశంకను తొలగింప, అచింత్యశక్తియగు బ్రహ్మముయొక్క సర్వాత్మకత్వము వర్ణింపబడుచున్నది.] ఆ పరబ్రహ్మము ఈ విశ్వమునంతటిని వ్యాపించి వెలయుచున్నది; సర్వత్ర దాని హస్త పాదములు, సర్వత్ర దాని కర్ణ నయనములు, సర్వత్ర దాని శిరోముఖములు. (శ్వే. ఉ. ౨-౧౬ చూ:) ౧౩

అది సర్వేంద్రియవ్యాపారముల అవభాసించు

---

[౧] (అ) దర్శయతి చాథ అపి స్మర్యతే.—వే. సూ. ౩-౨-౧౭.

(ఆ) వేదప్రమాణములగు విషయములన్నియును విధిముఖమునగాని నిషేధముఖమునగాని వర్ణింపబడియున్నవి. మొదటివి సత్ శబ్దవాచ్యములు, రెండవవి అసత్ శబ్దవాచ్యములు. బ్రహ్మము ఉభయ విలక్షణము. బ్రహ్మము అవిషయము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బహిరంత శ్చ భూతానా మచరం చర మేవ చ,
సూక్ష్మత్వా త్తదవిజ్ఞేయం దూరస్థం చాంతికే చ తత్.

(అన్నిటికిని ఆధారము) నిర్గుణం చ ఏవ (త్రిగుణరహితముకూడ) [అయ్యు] గుణ-భోక్తృ చ (గుణములను పాలించునది). ౧౪

తత్ చ (మఱియు, అది) భూతానామ్ (చరాచరభూతముల) బహిః అంతః చ (బయటను, లోపలనుగూడ) [ఉన్నది] అచరమ్ (స్థావరము) చరం ఏవ చ (జంగమముకూడ) [అగుచున్నది] సూక్ష్మత్వాత్ (సూక్ష్మమగుటవలన) తత్ (అది) అవిజ్ఞేయం (తెలియబడకున్నది) దూరస్థమ్ (విషయబుద్ధులకు దూరముననున్నది.) చ అంతికే (మఱియు, శుద్ధచిత్తులకు దగ్గఱనేయున్నది.) ౧౫

చున్నది, కాని అది ఇంద్రియరహితము[౧], సంగరహితము. అయ్యు, (మరుభూమి మృగతృష్ణికవలె అది సర్వభూతములకును ఆస్పదమగుచున్నది. అది త్రిగుణరహితము,[౨] కాని గుణములను పాలించుచున్నది[3]. (శ్వే.ఉ. 3-౧౭ చూ:) ౧౪

అది స్వకార్యములగు చరాచరముల వెలుపలను లోపలనుగూడ [స్వర్ణము ఆభరణములయందునను, నీరు తరంగములలోను వెలయునట్లు] ఉన్నది. [కార్యములు కారణాత్మకము లగుటవలన] అది స్థావరజంగమాత్మకము[౪]. అది అత్యంతసూక్ష్మము అనగా, రూపాది విహీనమగుట వలన అవిజ్ఞేయము. (ప్రకృతికంటెను పరముగ) విషయబుద్ధులకు అతి దూరముననను (ప్రత్యగాత్మరూపమున) శుద్ధచిత్తులకు అత్యంత సమీపముననను వెలయుచున్నది[౫]. ౧౫

---

౧ అపాణిపాదో జవనో గ్రహీతా,
పశ్యత్యచక్షుః స శృణోత్యకర్ణః.— శ్వే. ఉ. 3-౧౯.
(ముం. ఉ. 3-౧-౭, ౮ చూ.)

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అవిభక్తం చ భూతేషు విభక్తమివ చ స్థితమ్,
భూతభర్తృ చ తజ్ జ్ఞేయం గ్రసిష్ణు ప్రభవిష్ణు చ. ౧౬

తత్ (ఆ) జ్ఞేయమ్ (బ్రహ్మము) భూతేషు (సర్వభూతములలో) అవిభక్తం చ (కారణస్వరూపమున అభిన్నమేయైనను) విభక్తం ఇవ చ (కార్యస్వరూపమున భిన్నమైనదానివలె) స్థితమ్ (వెలయుచున్నది) భూత భర్తృ చ (మఱియునది, భూతములను పాలించునది) గ్రసిష్ణు (సంహర్త) ప్రభవిష్ణు చ (సృష్టికర్తయునుగూడ). ౧౬

ఈ బ్రహ్మము సర్వభూతముల కారణరూపమున అభిన్నముగను, కార్యరూపమున [సముద్రజాతములగు ఫేనబుద్బుదాదులు సముద్రముకంటె వేఱుగాకున్నను, వేఱైనట్లు తోచురీతిగ] భిన్నముగను ప్రతీతమగుచున్నది.

---

[2] సత్త్వరజస్తమోగుణములు విషయాకారమును ధరించి సుఖదుఃఖమోహాకారములుగ పరిణమించుచున్నవి. బ్రహ్మము జీవరూపమున భోక్త.

[3] బ్రహ్మము సత్తయును కాదు, అసత్తయును కాదు అనిన నాస్తికత్వ ఆశంక కలుగవచ్చును. దానిని తొలగింప, సర్వప్రాణికారణోపాధిరూపమున దాని అస్తిత్వము ప్రతిపాదింపబడినది. క్షేత్ర - ఉపాధి ననుసరించి క్షేత్రజ్ఞుడనంబడుచున్నది. క్షేత్రోపాధిధర్మముల మిథ్యారోపము క్షేత్రజ్ఞునకు కలుగుచున్నది; దానిని తొలగించి సదసద్విలక్షణముగ పేర్కొనబడినది. క్షేత్రధర్మములు మిథ్యయైనను, బ్రహ్మాస్తిత్వ-ప్రమాణమునకై బ్రహ్మధర్మములుగ కల్పింపబడి, ''సర్వత్ర దాని హస్తపాదములు'' అను వర్ణన. కనుక సాకారరూపము గౌణము, ముఖ్యము కాదు.

[4] స్థావర జంగమ శరీరముల వెలుపల లోపలగూడ బ్రహ్మమే; స్థావరజంగమముల శరీరముగూడ బ్రహ్మమే.

[5] తెలియకపోవుటచే అజ్ఞానులకు దూరము, జ్ఞానులకు ఆత్మస్వరూపమగుటచే సమీపమున. 'తదేజతి తన్నైజతి తద్దూరే తదంతికే.'
— ఈశ. ఉ. ౫.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

జ్యోతిషా మపి త జ్జ్యోతి స్తమసః పర ముచ్యతే,
జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం హృది సర్వస్య ధిష్ఠితమ్.*

తత్ (ఆ బ్రహ్మము) జ్యోతిషామ్ అపి (సూర్యచంద్రాది జ్యోతులకుగూడ) జ్యోతిః (ప్రకాశకమైనది) తమసః (అజ్ఞానాంధకారమునకు) పరమ్ (అవ్వలిది) [అని] ఉచ్యతే (చెప్పబడుచున్నది) [ఇదియే] జ్ఞానమ్ (బుద్ధి వృత్తుల నభివ్యక్తమగు జ్ఞానము) జ్ఞేయమ్ (రూపాదుల ఆకారమున తెలియబడునది) జ్ఞానగమ్యమ్ (అమానిత్వాదులగు సాధనలచే తెలియబడునది) సర్వస్య (అందఱి) హృది (హృదయమున) ధిష్ఠితం (అంతర్యామిగ వెలయునది). ౧౭

ఇదియే భూతముల నన్నిటిని స్థితికాలమున పోషించుచున్నది, ప్రళయకాలమున సంహరించుచున్నది, సృష్టికాలమున ప్రసవించుచున్నది. ౧౬

[వెలయుచున్నను తోచకపోవుటచే నిది తమోరూపమా? యను ఆశంక తొలగింపబడుచున్నది :] ఇది ఆదిత్యాది[౧] జ్యోతిస్సమూహమునుగూడ ప్రకాశింపజేయుచున్నది; అజ్ఞానాంధకారముచే నసంస్పృష్టము[౨]. ఇదియే బుద్ధివృత్తుల అభివ్యక్తమగు జ్ఞానము, రూపాది ఆకారముల దెలియబడు జ్ఞేయము, అమానిత్వాదులగు సాధనలచే

---

* విష్ఠితం.

[౧] (అ) యేన సూర్య స్తపతి తేజసేద్ధః—(మహానా. ఉ. ౧-3) తమేవ భాంతమనుభాతి సర్వం, తస్య భాసా సర్వమిదం విభాతి—(కఠ. ఉ. ౫-౫) (ఆ) యదాదిత్యగతం తేజః (గీ: ౧౫-౧౨).

[౨] (అ) ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్ (శ్వే. ఉ. 3-౮).
(ఆ) ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్ (గీ: ౮-౯).

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఇతి క్షేత్రం తథా జ్ఞానం జ్ఞేయం చోక్తం సమాసతః,
మద్భక్త ఏత ద్విజ్ఞాయ మద్భావా యోపపద్యతే. ౧౮

ఇతి (ఇట్లు) క్షేత్రమ్ (క్షేత్రము) తథా జ్ఞానమ్ (జ్ఞానము) జ్ఞేయమ్ చ (జ్ఞేయమును) సమాసతః (సంక్షేపముగ) ఉక్తమ్ (చెప్పబడినది) మద్భక్తః (నా భక్తుడు) ఏతత్ (ఈ తత్త్వత్రయమును) విజ్ఞాయ (గ్రహించి) మద్భావాయ (నా స్వరూపమును, బ్రహ్మమును బొంద) ఉపపద్యతే (సమర్థుడగును). ౧౮

తెలియబడునది[1]. ఇది, అందఱి హృదయముల అంతర్యామిగ వెలయుచున్నది[2]. ౧౭

[అధికారిని, ఫలమును చేర్కొని క్షేత్ర ప్రసంగమును ముగించుచున్నాడు:] ఇట్లు నీకు క్షేత్రము[3], జ్ఞానము[4], జ్ఞేయము[5] సంక్షేపముగ చెప్పబడినవి. నా భక్తుడీ మూడింటిని తెలిసికొని, బ్రహ్మభావమును బొంద యోగ్యుడగును[6]. ౧౮

---

౧ లేక, గీత ౧౩-౭-౧౧ శ్లోకముల చెప్పబడిన జ్ఞానముగను, ౧౩-౧౨-౧౭ శ్లోకముల చెప్పబడిన జ్ఞేయముగను గ్రహింపనగును. జ్ఞానగమ్యము—జ్ఞేయబ్రహ్మము జ్ఞాతమైన జ్ఞానగమ్యమనంబడును.

౨ బ్రహ్మజ్ఞానము పొంద వీలుకానిది అని తలచి అవసాదము నందినవారికి చెప్పబడుచున్నది—అది అందఱి హృదయముల నున్నది. జ్ఞానమసంభవమని తలపవద్దు.

౩ గీ: ౧౩-౫-౬; ౪ గీ: ౧౩-౭-౧౧; ౫ గీ: ౧౩-౧౨-౧౭ చూ.

౬ చూచునది, వినునది, తాకునది ఇతర విధముల అనుభూతమగునది—అంతయు భగవంతుడు—అను బుద్ధిగలవాడు భక్తుడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి,
వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతిసంభవాన్. ౧౯
కార్యకరణకర్తృత్వే* హేతుః ప్రకృతి రుచ్యతే,
పురుషః సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతు రుచ్యతే. ౨౦

ప్రకృతిమ్ (ప్రకృతిని) పురుషమ్ (పురుషుని) ఉభౌ అపి ఏవ చ (ఈ ఉభయమునుగూడ) అనాదీ (ఆదిరహితులు అని) విద్ధి (గ్రహింపుము) వికారాన్ చ (వికారములు) గుణాన్ ఏవ చ (గుణములుకూడ) ప్రకృతి-సంభవాన్ (ప్రకృతివలన గల్గునవి, మాయికములు అని) విద్ధి (గ్రహింపుము). ౧౯

కార్య-కరణ-కర్తృత్వే (కార్య కారణరూపములగు శరీరేంద్రియములను ఉత్పాదనమొనర్చు విషయమున) ప్రకృతిః (ఈశ్వరుని త్రిగుణాత్మికమగు మాయాశక్తి) హేతుః (కారణమని) ఉచ్యతే (చెప్పబడుచున్నది) పురుషః (పురుషుడు, జీవుడు) సుఖ-దుఃఖానామ్ (సుఖదుఃఖ సమూహముల) భోక్తృత్వే (భోగవిషయమున) హేతుః (కారణమని)

[క్షేత్రమన నేమియో, అది ఎట్టిదో చెప్పబడినది; ఇక దాని వికారములను, దాని ఉత్పత్తిని, పురుషుని ప్రభావమును జెప్పుచున్నాడు :] ప్రకృతి పురుషుల ఉభయుల గూడ అనాదులని గ్రహింపుము. [అనాదియగు ఈశ్వరుని శక్తియగుటవలన ప్రకృతి అనాది, పురుషుడుగూడ తదంశమగుటవలన అనాది[౧]] శరీరేంద్రియ రూపములగు వికారములును, సుఖదుఃఖమోహాదులగు గుణపరిణామములును ప్రకృతినుండి గల్గినవి అని గ్రహింపుము. ౧౯

ఈశ్వరుని త్రిగుణాత్మికమగు మాయాశక్తి (ప్రకృతి)

---

* కారణకర్తృత్వే.

౧ ఈశ్వరుడు అనాది యగుటవలన ప్రకృతిద్వయము అనాది, ఏలయన ఈశ్వరుడు సర్వదా ప్రకృతిద్వయ-యుక్తుడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పురుషః ప్రకృతిస్థో హి భుఙ్క్తే ప్రకృతిజాన్ గుణాన్,
కారణం గుణసఙ్గోఽస్య సదసద్యోని జన్మసు. ౨౧

ఉచ్యతే (చెప్పబడును). ౨౦

హి (ఏమన) పురుషః (భోక్త, జీవుడు) ప్రకృతిస్థః (ప్రకృతియందు వెలయుచు) ప్రకృతిజాన్ గుణాన్ (సుఖ, దుఃఖ, మోహరూపములగు ప్రకృతిజాత గుణములను) భుఙ్క్తే (అనుభవించును) అస్య (ఈ జీవుని) సత్-అసత్-యోనిజన్మసు (దేవతాది సత్-జన్మములు, పశ్వాది అసత్-జన్మములు, ఉభయవిధమగు మనుష్యజన్మమునకును) గుణ-సఙ్గః (గుణముల ఆసక్తియే) కారణమ్ (హేతువు). ౨౧

దేహేంద్రియములను[1] సృష్టించుచున్నది; జీవుడు సుఖదుఃఖములను అనుభవించుచున్నాడు—అని చెప్పబడుచున్నది. ౨౦

భోక్త యగు పురుషుడు ప్రకృతియందు వెలయుచు[2] సుఖదుఃఖమోహాకారముల అభివ్యక్తములగు గుణసమూహములను అనుభవించుచున్నాడు. ఈ గుణశక్తియే జీవుని దేవ మనుష్య పశు జన్మముల గ్రహింపజేయుచున్నది[3]. (గీ: ౧౪-౧౮ చూ:) ౨౧

---

[1] కార్యము = శరీరము, కరణము = దేహాసములగు ౧౦ ఇంద్రియములు, మనస్సు, బుద్ధి, ప్రాణము, శరీరశబ్దమున తదారంభకములగు భూతములు, విషయములు గ్రహింపబడినవి. ఇవి అన్నియును ప్రకృతి వికారములు. కరణశబ్దమున సుఖదుఃఖమోహాత్మకములగు ప్రకృతిజాత గుణములు గ్రహింపబడినవి.

[2] కార్యకారణరూపముగ పరిణమించిన ప్రకృతియందు ఆత్మబుద్ధియే, దానియందు వెలయుట అనిన.

[3] అచేతనమగు ప్రకృతికి స్వతః కర్తృత్వము లేదు, అవికారియగు పురుషునకు భోక్తృత్వము లేదు. అయ్యు పురుషసాన్నిధ్యమువలన ప్రకృతికి కర్తృత్వమును, ప్రకృతిసాన్నిధ్యమువలన పురుషునకు భోక్తృత్వమును జెప్పబడుచున్నవి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఉపద్రష్టానుమంతా చ భర్తా భోక్తా మహేశ్వరః,
పరమాత్మేతి చాప్యుక్తో దేహే ఽస్మిన్పురుషః పరః. ౨౨

అస్మిన్ (ఈ) దేహే (శరీరమున) పురుషః (పరమపురుషుడు) పరః (స్వతంత్రుడు) ఉపద్రష్టా (సాక్షి) అనుమంతా చ (అనుమోదకుడు, అనుగ్రాహకుడు) భర్తా (పాలకుడు) భోక్తా (అనుభవించువాడు) మహేశ్వరః (పరమేశ్వరుడు) పరమాత్మా చ (పరమాత్మ) ఇతి అపి (అనియును) ఉక్తః (చెప్పబడును). ౨౨

[ఇట్లు, అవివేకమువలననే పురుషునకు సంసారము, వాస్తవమునకు—] అతడు ప్రకృతికార్యమగు ఈ శరీరమున వెలయుచున్నను స్వతంత్రుడు—గుణములచేత కట్టువడడు. ఏలయన, అతడు సాక్షి[౧], అనుగ్రాహకుడు[౨], భర్త[3], భోక్త[౪], మహేశ్వరుడు[౫], పరమాత్మ[౬] యని (శ్రుతిచే) చెప్పబడుచున్నాడు. (గీ: ౧౩-౨౨; ౧౫-౧౭) ౨౨

---

[౧] శరీరేంద్రియ వ్యాపారముల సంసర్గము లేకున్నను, వానినుండి వేఱైనను సామీప్యస్థితివలన ఆ వ్యాపారములను జూచువాడు.

[౨] స్వయంప్రవృత్తి లేకున్నను, శరీరేంద్రియవ్యాపారముల ప్రవర్తిల్లునట్లును, వానికి అనుకూలముగను తోచువాడు. 'సాక్షీ చేతా కేవలో నిర్గుణశ్చ'—శ్వే. ఉ. ౬. ౧౧.

[3] చిదాభాసతోగూడిన దేహేంద్రియాదుల స్వరూపమును ధరించినది—చైతన్యాత్మయే—కనుక, ఈశ్వరరూపమున భర్త.

[౪] సుఖదుఃఖమోహాత్మకములగు బుద్ధిప్రత్యయములు, నిత్యచైతన్యస్వరూపమగు ఆత్మచేత కబళింపబడి పుట్టువానివలె తోచుచున్నవి—కనుక భోక్త.

[౫] సర్వాత్మకుడు, స్వతంత్రుడు.

[౬] అవిద్యచేత ప్రత్యగాత్మరూపమున కల్పింపబడిన శారీరాదులనుండి బుద్ధివఱకుగల అన్నిటికిని అంతరాత్మ. 'ఏష సర్వేశ్వర ఏషః భూతాధిపతి రేష లోకపాలః'—బృహ. ఉ. ౪-౪-౨౨.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

య ఏవం వేత్తి పురుషం ప్రకృతిం చ గుణైః సహ,
సర్వథా వర్తమానో ఽపి న స భూయో ఽభిజాయతే. ౨౩
ధ్యానే నాత్మని పశ్యంతి కేచి దాత్మాన మాత్మనా,
అన్యే సాంఖ్యేన యోగేన కర్మయోగేన చాపరే. ౨౪

యః (ఎవడు) ఏవమ్ (ఇట్లు, సాక్షాత్తుగ ఆత్మభావమున) పురుషమ్ (పరమపురుషుని, పరమాత్మను) గుణైః సహ (వికారములతోఁగూడిన) ప్రకృతిం చ (ప్రకృతిని, అవిద్యను) వేత్తి (గ్రహించునో) సః (అతడు) సర్వథా (సర్వవిధముల) వర్తమానః అపి (వర్తించుచున్నను) భూయః (మరల) న అభిజాయతే (జన్మింపడు). ౨౩

కేచిత్ (కొందఱు) ధ్యానేన (ధ్యానముచేత) † ఆత్మని (బుద్ధియందు) ఆత్మనా (ధ్యానసంస్కృతమగు శుద్ధాంతఃకరణముచేత) ఆత్మానమ్ (ప్రత్యక్ - చైతన్యమును) పశ్యంతి (ధరించుచున్నారు)

[ప్రకృతిపురుష - వివేకజ్ఞానిని స్తుతించుచున్నాడు :] ఎవడు పురుషుని (బ్రహ్మమును) సాక్షాత్తుగ ఆత్మభావమున (అయం అహం అస్మి అని) తెలిసికొనుచున్నాడో, మఱియు వికారయుక్తమగు అవిద్యారూప ప్రకృతిని (మిథ్యయని) గూడ గ్రహించుచున్నాడో, అతడు సర్వభావముల సర్వావస్థల వెలయుచున్నను, [వేదవిధి నతిక్రమించినను] మరల జన్మింపడు. ౨౩

కొందఱు మనస్సును ధ్యానప్రవృత్తమొనర్చి స్వదేహమునను, మఱికొందఱు ప్రకృతిపురుషభేదపర్యాలోచనమగు

† ధ్యానము=శబ్దాది విషయములనుండి శ్రోత్రాదులగు ఇంద్రియములను మరల్చి, మనస్సున ఉపసంహరించి, మనస్సులో ధ్యేయవస్తువును, తైలధారవలె అవిచ్ఛిన్నముగ చింతించుట.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అన్యే త్వేవ మజానంతః శ్రుత్వాన్యేభ్య ఉపాసతే,
తే ఽపి చాతితరం త్యేవ మృత్యుం శ్రుతిపరాయణాః. ౨౫

అన్యే (ఇతరులు) సాంఖ్యేన యోగేన (జ్ఞానయోగముచేతను) † అపరేచ (తదితరులు) కర్మయోగేన (కర్మయోగముచేతను) [దర్శన మొనర్చు చున్నారు]. ౨౪

అన్యే తు (మఱికొందఱు) ఏవమ్ (ఇట్లు, యథార్థరీతిని) [ఆత్మను] అజానంతః (ఎఱుగనివారయ్యు) అన్యేభ్యః (ఇతరులనుండి, గురుని నుండి) శ్రుత్వా (విని) ఉపాసతే (ఉపాసించుచున్నారు) తే అపి చ (వీరుకూడ) శ్రుతి-పరాయణాః (గురూపదేశమున నిష్ఠులై) మృత్యుం (మృత్యుమయమగు సంసారమును) అతి-తరంతి ఏవ (అతిక్రమించు చున్నారు). ౨౫

సాంఖ్యయోగము నవలంబించియు, ఇతరులు అష్టాంగ యోగము నవలంబించియు, తదితరులు నిష్కామకర్మయోగము నవలంబించియు ఆత్మను దర్శించుచున్నారు౧. ౨౪*

కొందఱీ యాత్మతత్త్వమును ఎఱుంగజాలక, ఆచార్యోపదేశము నంది ఉపాసించుచున్నారు; ఉపదేశ-నిష్ఠులగు వీరుకూడ మృత్యుమయమగు సంసారమును క్రమముగ నతిక్రమించుచున్నారు. ౨౫

---

† జ్ఞానము = సత్త్వరజస్తమోగుణములు నా దృశ్యములు, నేను ద్రష్టను సాక్షిని, నిత్య-శుద్ధ-బుద్ధ-ముక్తాత్మను అను దృఢనిశ్చయము.

౧ ఇది వికల్పోక్తి కాదు, క్రమసముచ్చయము.

* ఈ శ్లోకమునకు తాత్పర్యము అన్వయమునందు చూపినట్లు గాక మఱియొకరీతిగ వ్రాయబడినది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యావ త్సంజాయతే కించి త్సత్త్వం స్థావరజంగమమ్.
క్షేత్రక్షేత్రజ్ఞ సంయోగా త్త ద్విద్ధి భరతర్షభ. ౨౬
సమం సర్వేషు భూతేషు తిష్ఠంతం పరమేశ్వరమ్,
వినశ్య త్స్వవినశ్యంతం యః పశ్యతి స పశ్యతి. ౨౭

భరత-ఋషభ (అర్జునా,) స్థావర-జంగమం (స్థిరచరరూపమగు) సత్త్వమ్ (పదార్థము, వస్తువు) యావత్ కించిత్ (ఏకొంచెము, ఏదియైనను) సంజాయతే (పుట్టుచున్నదో) తత్ (అది) క్షేత్ర క్షేత్రజ్ఞ-సంయోగాత్ (క్షేత్ర క్షేత్రజ్ఞుల కూడికవలన) [అని] విద్ధి (గ్రహింపుము). ౨౬

సర్వేషు భూతేషు (సర్వభూతములలో) సమమ్ (సమానముగ, ఒక్క-రీతిగనే) తిష్ఠంతమ్ (వెలయుచున్న వాడును) వినశ్యత్సు (నశ్వరము అగు వస్తువుల) అవినశ్యంతమ్(నశింపక వెలయువాడునుఅగు) పరమేశ్వరమ్ (పరమేశ్వరుని, బ్రహ్మమును) యః (ఎవడు) పశ్యతి (చూచునో) సః (అతడు) పశ్యతి (యథార్థదర్శి). ౨౭

అర్జునా, స్థావర - జంగమరూపమగు పదార్థముల సృష్టి, క్షేత్రక్షేత్రజ్ఞుల సంయోగమువలననే [అవివేకకృతమగు తాదాత్మ్య-అధ్యాసవలననే] యని గ్రహింపుము. ౨౬

[సంసారోద్భవము అవివేక కృతమని పూర్వ శ్లోకమున చెప్పబడినది; దానిని నివారింప, అసంగాత్మ విషయకమగు సమ్యగ్దర్శనము వర్ణింపబడుచున్నది:] స్థావర జంగమాత్మకములగు సర్వభూతములలో సమభావమున [సద్రూపమున] వెలయునదియును, నశ్వరవస్తువుల

---

౧ రజ్జువు, మరుభూమి, శుక్తి—వీనిని గుఱించిన వివేకజ్ఞానము లేకపోవుటవలన సర్ప, మరీచికా, రజత సంయోగ మొనర్పబడుచున్నది. అట్లే, క్షేత్ర క్షేత్రజ్ఞుల వివేకజ్ఞానము లేకపోవుటవలన పరస్పర ధర్మాధ్యాస కలుగుచున్నది. ఈ సంయోగము మిథ్యాజ్ఞానము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సమం పశ్యన్హి సర్వత్ర సమవస్థిత మీశ్వరమ్,
న హినస్త్యాత్మ నాత్మానం తతో యాతి పరాంగతిమ్. ౨౮
ప్రకృత్యైవ చ కర్మాణి క్రియమాణాని సర్వశః,
యః పశ్యతి తథాత్మాన మకర్తారం స పశ్యతి. ౨౯

హి (ఏలయన) సర్వత్ర (అంతటను) సమమ్ (సమానముగ) సమవస్థితమ్ (వెలయుచున్న) ఈశ్వరమ్ (పరమాత్మను) పశ్యన్ (చూచుచున్న) [వాడు] ఆత్మానమ్ (తన్ను) ఆత్మనా (తనచేత) న హినస్తి (హింసించుకొనడు) తతః (కనుక) పరాంగతిమ్ (మోక్షమును) యాతి (పొందును). ౨౮

యః చ (మఱియు నెవడు) కర్మాణి (మనోవాక్కాయకృతములగు కర్మములనన్నిటిని) ప్రకృత్యా ఏవ (మహదాదులగు కార్యకారణాకార

గూడ నశింపక వెలయునదియును అగు పరమాత్మను దర్శించువాడే యథార్థదర్శి. (గీ: ౮-౨౦ చూ:) ౨౭

[దీనిని సమ్యగ్ - దర్శనమననేల యన,] సర్వత్ర సమానముగ వెలయు పరమాత్మను చూచునతడు తన్ను తాను హింసించుకొనడు. [అనగా, అవిద్యచేత సచ్చిదానందరూపమగు ఆత్మను వినాశమొనర్చుటలేదు.] కనుక నతడు మోక్షమును బొందును. [ఇట్లు చూడనివాడు దేహాత్మదర్శి, అతడు శరీరముతో ఆత్మను హింసించుచున్నాడు[1].] (ఈశ. ఉ. 3 చూ:) ౨౮

మనోవాక్కాయ కృతములగు కర్మముల నన్నిటిని, దేహేంద్రియాకారముగ పరిణమించిన ప్రకృతియే సర్వ

[1] అర్జునికడ ఆత్మ ఆవృతము; అతడు దేహమునే ఆత్మగ గ్రహించి, దానిమృతినే తన మృతిగ భావించి, మాటిమాటికి హతుడగుచున్నట్లు ఉన్నాడు. అవిద్యచేత ఆత్మస్వరూప మావృతమై హతమైనట్లే అతనికి తోచుచున్నది. ఆత్మసత్తపులు అతనికి కలుగుటలేదు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యదా భూతపృథగ్భావ మేకస్థ మనుపశ్యతి,
తత ఏవ చ విస్తారం బ్రహ్మ సంపద్యతే తదా. 30

ముగ పరిణమించిన మాయాశక్తిచేతనే) సర్వశః (సర్వవిధముల) క్రియమాణాని (ఒనర్పబడుచున్నవి, అనియును), తథా (అట్లే) ఆత్మానమ్ (తన్ను) అకర్తారమ్ (కర్తృత్వరహితునిగ, సర్వోపాధివర్జితునిగ) పశ్యతి (చూచునో) సః(అతడు) పశ్యతి(యథార్థదర్శనమొనర్చుచున్నాడు). ౨౯

యదా (ఎప్పుడు) భూత-పృథక్-భావమ్ (భూతసమూహముల పార్థక్యమును, బహుత్వమును, నానాత్వమును) ఏకస్థమ్ (ఒక్క ఆత్మయందే నెలకొనియుండుటను), తతః ఏవ చ (దానినుండియే, ఆ ఆత్మనుండియే) విస్తారమ్ (ఉత్పత్తిని, నానాత్వమును) అను-పశ్యతి (శాస్త్రాచార్యోపదేశము ననుసరించి దర్శించునో) తదా (అప్పుడు) బ్రహ్మ సంపద్యతే (బ్రహ్మస్వరూపుడగును). 30

ప్రకారముల నొనర్చుచున్నదనియు, ఆత్మ సర్వోపాధి వర్జిత మనియు [దేహాభిమానముచేతనే కర్తృత్వ భ్రాంతి యనియు] గ్రహించునతడు, సమ్యగ్—దర్శి. (గీ: 3-౨౭, సాం. కా. ౬౨ చూ:) ౨౯

యోగి ఎప్పుడు వివిధములగు భూతముల ఉనికిని ఆత్మయందు[1] దర్శించునో, మఱియు ఆ ఆత్మనుండియే భూతముల ఉత్పత్తి యని గ్రహించునో, అప్పుడతడు బ్రహ్మస్వరూపుడగును. (గీ: ౬-౨౯, 30 ; ౧౮-౨౦ చూ:)

లేక : యోగి ఎప్పుడు, ఈ భేదసృష్టి అంతయు ప్రళయకాలమున ఏకమై ఈశ్వరశక్తియగు ప్రకృతియందు

---

[1] ఆత్మా ఏవ ఇదం సర్వం—ఛాం. ఉ. ౭-౨౫-౨.
ఆత్మయే ఇదంతయును.
ఆత్మతః ప్రాణః ఆత్మతః ఆశా—అందే. ౭-౨౬-౧.
ఈ ఆత్మనుండియే ప్రాణము, ఆశ మున్నగునవి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అనాదిత్వా న్నిర్గుణత్వా త్పరమా త్మాయ మవ్యయః,
శరీరస్థో ఽపి కౌంతేయ న కరోతి న లిప్యతే.　　31
యథా సర్వగతం సౌక్ష్మ్యా దాకాశం నోపలిప్యతే,
సర్వ త్రావస్థితో దేహే త థాత్మా నోపలిప్యతే.　　32

కౌంతేయ (అర్జునా,) అనాదిత్వాత్ (ఆదిరహితమైనందువలన) నిర్గుణత్వాత్ (త్రిగుణసంబంధశూన్యమగుటవలన) అయం (ఈ) అవ్యయః (అక్షయమగు) పరమాత్మా (పరమాత్మ) శరీరస్థః అపి (శరీరమున వెలయుచున్నను) న కరోతి (కర్తృత్వమొందదు) న లిప్యతే (కర్మఫలములచే లిప్తుడుకాడు).　　31

సర్వగతమ్ (సర్వవ్యాపియగు) ఆకాశమ్ (ఆకాశము) సౌక్ష్మ్యాత్ (సూక్ష్మమగుటవలన) యథా (ఏరీతిగ) న ఉపలిప్యతే (అంటబడదో)

లయించి, మరల సృష్టి సమయమున వెలికి వచ్చుచున్నది — ఇదంతయును దాని విస్తృతియే' అని గ్రహించునో, అప్పుడీ అభేద దర్శనఫలముగ అతడు బ్రహ్మమే యగును. (గీ : ౬-౭ చూ:)　　30

[సంసారస్థితియందు శరీరనిమిత్తములగు కర్మములు, కర్మఫలములు, సుఖదుఃఖములు కలుగుచుండ సమదర్శన మెచ్చట, అందువా?] అర్జునా, ఈపరమాత్మ అనాది, ఉత్పత్తి రహితము. నిర్గుణము, గుణసంగము లేనిది [ఉత్పత్తియున్న వినాశము, గుణసంగమున్న గుణవ్యయము, ఇవి లేవు కనుక:] అవ్యయము. అవికారియగు ఈ పరమాత్మ శరీరమునందు వెలయుచున్నను, ఏమియును ఒనర్చుటలేదు. కనుక, దానికి కర్మఫలసంగమును లేదు. (కనుక, పరమాత్మయే శరీరస్థితుడై మిథ్యయగు జీవభావమును బొందినాడు.)　　31

సర్వవ్యాపి యగు ఆకాశము సూక్ష్మమగుటచే

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యథా ప్రకాశయ త్యేకః కృత్స్నం లోక మిమం రవిః,
క్షేత్రం క్షేత్రీ తథా కృత్స్నం ప్రకాశయతి భారత. ౩౩

తథా (అట్లే) సర్వత్ర దేహే (సర్వశరీరముల) అవస్థితః (వెలయుచున్నను) ఆత్మా (ఆత్మ) న ఉపలిప్యతే (లిప్తుడుకాడు). ౩౨

భారత (అర్జునా,) ఏకః (ఒక్కడగు) రవిః (సూర్యుడు) ఇమమ్ (ఈ) కృత్స్నమ్ (సమస్తమగు) లోకమ్ (జగత్తును) యథా (ఏ రీతిగ) ప్రకాశయతి (ప్రకాశింపజేయుచున్నాడో) తథా (అట్లే) క్షేత్రీ (దేహి, పరమాత్మ) కృత్స్నమ్ (సమస్తమగు) క్షేత్రమ్ (శరీరమును, మహాభూతములనుండి ధృతివఱకుగల అజ్ఞాన-జగత్తును) ప్రకాశయతి (ప్రకాశింపజేయుచున్నాడు). ౩౩

దేనిచేతను అంటబడనట్లు, సకలశరీరముల వెలయునది అయ్యు ఆ ఆత్మ, ఆయా శరీరముల గుణదోషములచే తాకబడుటలేదు. (భా. ౧౦-౨౮-౨౬ చూ:) ౩౨

[ఆత్మకు సంగము లేదని ఆకాశదృష్టాంతమున తెల్పబడినది; ఆత్మ అంతటిని ప్రకాశింపజేయునదే యైనను, ప్రకాశ్యపదార్థముల ధర్మము దానికి లేదు; దాని స్వప్రకాశత్వధర్మము అనగా, అదియే అన్నిటిని ప్రకాశింపజేయుచున్నది, దానిని ప్రకాశింపజేయువా రెవ్వరును లేరు, అని సూర్యదృష్టాంతముచేత నిరూపింపబడుచున్నది.] భారతా, సూర్యుడొక్కడే ఈ జగత్తు నంతటిని ప్రకాశింపజేయునట్లు, క్షేత్రి (పరమాత్మ) క్షేత్రములనన్నిటిని అనగా మహాభూతములనుండి ధృతివఱకు గల అజ్ఞానజగత్తునంతటిని (గీ: ౧౩-౫, ౬ చూ:) ప్రకాశింపజేయుచున్నాడు. (అయ్యు, ఆత్మకు ప్రకాశ్యధర్మము లేదు; దాని నిర్లేపత్వమట్టిది!) ౩౩

ఈ రీతిగ [illegible] క్షేత్రక్షేత్రజ్ఞుల జడచైతన్యరూప

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

క్షేత్రక్షేత్రజ్ఞయో రేవ మంతరం జ్ఞానచక్షుషా,
భూతప్రకృతి మోక్షం చ యే విదు ర్యాంతి తే పరమ్. ౩౪

ఇతి శ్రీమహాభారతే భీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతా సూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగో నామ త్రయోదశో ఽధ్యాయః ॥౧౩॥

యే (ఎవరు) ఏవమ్ (ఈరీతిగ) క్షేత్ర-క్షేత్రజ్ఞయోః (క్షేత్ర క్షేత్రజ్ఞుల) అంతరమ్ (భేదమును) భూత-ప్రకృతి-మోక్షం చ (మఱియు, భూతసమూహపు మిథ్యాత్వమును, ప్రకృతికిగల మిథ్యాత్వమును) జ్ఞాన-చక్షుషా (జ్ఞాననేత్రముచేత) విదుః (ఎఱుగుదురో) తే (వారు) పరమ్ (పరబ్రహ్మమును) యాంతి (పొందుచున్నారు). ౩౪

భేదమును [శాస్త్రాచార్యోపదేశ - జనితమగు] జ్ఞాననేత్రమున గాంచుచున్నారో; మఱియు [పరమార్థమగు ఆత్మవిద్యచేత, మాయయనబడు] అవిద్యారూపప్రకృతి మిథ్యయని గ్రహించుచున్నారో వారు పరబ్రహ్మమును బొందుచున్నారు—మరల జన్మింపరు[1]. ౩౪

వివిక్తౌ యేన తత్త్వేన మిశ్రౌ ప్రకృతిపూరుషౌ,
తం వందే పరమానందం నందనందన మీశ్వరమ్.

వాస్తవమునకు వేఱై, అధ్యాసచేత కలసిపోయిన, ప్రకృతిపురుషుల తత్త్వమును నిరూపించిన శ్రీకృష్ణునకు నమస్కారము.

శ్లోకసంఖ్య—౩౪. మొదటినుండి (౪౮౯ + ౩౪=) ౫౨౩.

---

[1] దృగ్-దృశ్యౌ ద్వౌ పదార్థౌ స్తః పరస్పరవిలక్షణౌ,
దృగ్ బ్రహ్మదృశ్యం మాయేతి సర్వవేదాంతడిండిమః.-దృ.దృ.వివేకమ్.

ఒకదానినుండి మఱియొకటిగ వేఱగు, దృగ్దృశ్యములను పదార్థములు రెండు ఉన్నవి. దృక్కు అనగా ద్రష్ట, బ్రహ్మము; దృశ్యము అనగా జగత్తు, మాయ—ఇది సర్వవేదాంతసారతత్త్వము. దృక్, ద్రష్ట, క్షేత్రజ్ఞుడు = చైతన్యస్వరూపుడగు విజ్ఞాత, ప్రకాశకమగు బ్రహ్మము. దృశ్యము, క్షేత్రము, జగత్తు—జడము, విషయము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

చతుర్దశాధ్యాయము

గుణత్రయ విభాగయోగము

పుంప్రకృత్యోః స్వతంత్రత్వం వారయ న్గుణసంగతః,
ప్రాహ సంసారవైచిత్ర్యం విస్తరేణ చతుర్దశే.*

శ్రీ భగవా నువాచ :

పరం భూయః ప్రవక్ష్యామి జ్ఞానానాం జ్ఞాన ముత్తమమ్,
యజ్ జ్ఞాత్వా మునయః సర్వే పరాం సిద్ధి మితో గతాః. ౧

శ్రీభగవాన్ (శ్రీకృష్ణుడు) ఉవాచ (పల్కెను):—జ్ఞానానామ్ (జ్ఞానములన్నిటిలో) ఉత్తమమ్ (శ్రేష్ఠమును) పరమ్ (పరమార్థవిషయమును అగు) జ్ఞానమ్(జ్ఞానమును) యత్ జ్ఞాత్వా(దేనిని గ్రహించి) మునయః (మునులు) సర్వే (అందఱును) ఇతః (ఈ శరీరబంధమునుండి) [విడివడి] పరాం సిద్ధిమ్ (మోక్షరూపమగు సిద్ధిని) గతాః (పొందిరో) [దానిని] భూయః (మరల) ప్రవక్ష్యామి (చెప్పెదను). ౧

['క్షేత్ర క్షేత్రజ్ఞుల సంయోగముచేతనే సృష్టి' (౧౩-౨౬) అని శ్రీభగవానుడు నుడివియుండెను. ఈ సృష్టి నిరీశ్వరసాంఖ్యులు చెప్పునట్లు స్వతంత్రముకాదు; ఈశ్వరేచ్ఛచేతనే సంభవించుచున్నది అని నిరూపించుటకు పూర్వము 'సదసద్-యోని జన్మములకు గుణసంగమే కారణము' (౧౩-౨౧) అని చెప్పబడిన సత్త్వాదిగుణములు కూర్చి సృష్టివైచిత్ర్యమును వివరింపబూని, ఈ విషయమునే ప్రశంసించుచు] శ్రీభగవానుడు పల్కెను: సర్వోత్తమమును,

---

* ప్రకృతిపురుషుల స్వాతంత్ర్యమును నివారించుచు, గుణములచేత కలుగు సంసారవైచిత్ర్యమును విశదముగ వర్ణించుచున్నాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఇదం జ్ఞాన ముపాశ్రిత్య మమ సాధర్మ్య మాగతాః.
సర్గే ఽపి నోపజాయంతే ప్రలయే న వ్యథంతి చ. ౨
మమ యోని ర్మహ ద్బ్రహ్మ తస్మి న్గర్భం దధా మ్యహమ్,
సంభవః సర్వభూతానాం తతో భవతి భారత. ౩

ఇదమ్ (ఈ) జ్ఞానమ్ (జ్ఞానమును) ఉపాశ్రిత్య (ఆశ్రయించి) మమ (నా) సాధర్మ్యమ్ (స్వరూపమును) ఆగతాః (పొందినవారు) సర్గే అపి (సృష్టికాలమునగూడ) న ఉపజాయంతే (పుట్టరు) ప్రలయే చ (ప్రళయ కాలమునగూడ) న వ్యథంతి (దుఃఖమును పొందరు). ౨

భారత (అర్జునా,) మహద్ బ్రహ్మ (త్రిగుణాత్మికయగు ప్రకృతి) మమ (నాకు) యోనిః (గర్భస్థానము) తస్మిన్ (దానియందు) అహమ్ (నేను) గర్భమ్ (సృష్టిబీజమును) దధామి (ఉంచుచున్నాను) తతః (అందుండి) సర్వభూతానామ్ (సర్వభూతముల) సంభవః (ఉత్పత్తి) భవతి (అగుచున్నది). ౩

పరమాత్మవిషయకమును అగు జ్ఞానమును నీకు మరల చెప్పెదను. ఈజ్ఞానమును పొందిన మునులు దేహబంధము నుండి విడివడి, పరమసిద్ధియగు మోక్షమును బడసిరి. ౧

ఈ జ్ఞానము నాశ్రయించి, మునులు నా స్వరూపమును[౧] పొందిరి; వారు సృష్టికాలమున జన్మింపరు, ప్రళయ కాలమున దుఃఖింపరు. ౨

[ఇట్లు జ్ఞానమును ప్రశంసించి, శ్రోతదృష్టినాకర్షించి, పరమేశ్వరాధీనులగు ప్రకృతిపురుషులనుండియే సృష్టియని తాను చెప్పదలచుకొనిన విషయమును వివరించుచున్నాడు:]

---

౧ ఇచ్చటి సాధర్మ్యపదము, ౧౩-౧౮ శ్లోకమునందలి 'మద్భావాయ' అనుపదము, ౧౩-౧౯ శ్లోకమునందలి 'మద్భావం' అను పదమును సమానార్థకములు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సర్వయోనిషు కౌంతేయ మూర్తయః సంభవంతి యాః.
తాసాం బ్రహ్మ మహ ద్యోని రహం బీజప్రదః పితా. ౪

కౌంతేయ (అర్జునా,) సర్వయోనిషు (దేవ, పితృ, మనుష్య, పశు యోనులలో) యాః (ఏ) మూర్తయః (దేహములు) సంభవంతి (కలుగుచున్నవో) తాసామ్ (వానికి) యోనిః (జనని, ఉపాదానకారణము) మహత్ బ్రహ్మ (త్రిగుణాత్మికమగు ప్రకృతి) అహమ్ (నేను) బీజప్రదః (బీజము నొసగెడి) పితా (జనకుడను, నిమిత్తకారణమను). ౪

అర్జునా, త్రిగుణాత్మికయగు ప్రకృతి నాకు యోనిస్థానము. [అది దేశకాలముల నతిక్రమించునదియు, స్వకార్యరూపమున వృద్ధినందునదియు అగుటచే మహద్ బ్రహ్మ యనబడును.] అందు నేను సృష్టిబీజమును [చిదాభాసను] ఉంతును.[౧] అనంతరము (సంభవించిన హిరణ్యగర్భుని నుండియే) సర్వభూతములు సృష్టింపబడుచున్నవి. ౩

[కేవలము సృష్ట్యారంభముననే నా యధీనములగు ప్రకృతిపురుషులనుండి ఇట్లు భూతోత్పత్తి యని తలపకుము, సర్వదా ఇట్లే జరుగుచున్నది:] కౌంతేయా, దేవ, పితృ, మనుష్య, పశ్వాది యోనులనుండి ఉత్పన్నములగు దేహములన్నిటికిని ప్రకృతి జనని; నేను బీజప్రదాతనగు జనకుడను. ౪

---

౧ క్షేత్రక్షేత్రజ్ఞులను ప్రకృతిద్వయము ఈశ్వరుని శక్తులు. అవిద్యా కామకర్మరూపమగు ఉపాధి ననుసరించు క్షేత్రజ్ఞుని (జీవుని) క్షేత్రము (శరీరము) తో నీశ్వరుడు సంయోజితు నొనర్చుచున్నాడు. ప్రళయకాలమున తనయందు లీనుడైన క్షేత్రజ్ఞుని క్షేత్రముతో సృష్టికాలమున సంయోజించుచున్నాడు. [అవిద్యనుండి కామము, కామమునుండి కర్మమును కలుగుచున్నవి.]

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సత్త్వం రజ స్తమ ఇతి గుణాః ప్రకృతిసంభవాః,
నిబధ్నంతి మహాబాహో దేహే దేహిన మవ్యయమ్. ౫
తత్ర సత్త్వం నిర్మలత్వా త్ప్రకాశక మనామయమ్.
సుఖసంగేన బధ్నాతి జ్ఞానసంగేన చానఘ. ౬

మహాబాహో (అర్జునా,) సత్త్వమ్ (సత్త్వము) రజః (రజస్సు) తమః (తమము) ఇతి (అని) ప్రకృతి-సంభవాః (మాయాజాతములగు) గుణాః (త్రిగుణములు) అవ్యయమ్ (నాశరహితమగు) దేహినమ్ (ఆత్మను) దేహే (శరీరమున) నిబధ్నంతి (బంధించుచున్నవి). ౫

అనఘ (పాపరహితుడా,) తత్ర (ఈ మూడిటిలో) నిర్మలత్వాత్ (స్వచ్ఛతచే) సత్త్వమ్ (సత్త్వగుణము) అనామయమ్ (ఉపద్రవరహితమగు సుఖమును అభివ్యక్తమొనర్చుచున్నది) ప్రకాశకమ్ (చైతన్యమునుగూడ అభివ్యక్తమొనర్చుచున్నది) సుఖ-సంగేన (సుఖాసక్తిచేతను) జ్ఞాన-సంగేన చ (జ్ఞానాసక్తిచేతను) [ఆత్మను] బధ్నాతి (బంధించుచున్నది). ౬

[పరమేశ్వరాధీనులగు ప్రకృతిపురుషులనుండి సర్వభూతోత్పత్తి—అని నిరూపింపబడినది; ఇక ప్రకృతిసంగమున పురుషునకు గల్గు సంసారము వచింపబడుచున్నది :] అర్జునా, ప్రకృతినుండి సత్త్వము, రజస్సు, తమము అను మూడుగుణములు సంభవించినవి;[౧] ఇవియే నిర్వికారమగు ఆత్మను శరీరమున బంధించుచున్నవి. ౫

[సత్త్వగుణలక్షణము, అది బంధించు రీతియును దెల్పబడుచున్నవి :] అనఘా, వీనిలో సత్త్వగుణము [స్ఫటికమణివలె] నిర్మలమును, శాంతమును, ప్రకాశస్వభావమును అయియున్నది; ఇది జ్ఞానాసక్తిని సుఖాసక్తిని గలిగించి ఆత్మను బంధించుచున్నది. ౬

౧ మూలప్రకృతినుండి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

రజో రాగాత్మకం విద్ధి తృష్ణాసంగసముద్భవమ్,
త న్నిబధ్నాతి కౌంతేయ కర్మసంగేన దేహినమ్. ౭
తమ స్త్వజ్ఞానజం విద్ధి మోహనం సర్వదేహినామ్,
ప్రమాదాలస్యనిద్రాభి స్త న్నిబధ్నాతి భారత. ౮

కౌంతేయ (అర్జునా,) రజః (రజోగుణమును) రాగ-ఆత్మకం (రాగరూపముగను) తృష్ణాసంగ-సముద్భవం (తృష్ణనుండి, ఆసక్తినుండి గలిగినదిగను) విద్ధి (గ్రహింపుము) తత్ (అది, రజోగుణము) కర్మ-సంగేన (దృష్టాదృష్టఫలహేతువులగు కర్మములయం దాసక్తిని గల్గించి) దేహినమ్ (ఆత్మను) నిబధ్నాతి (బంధించును). ౭

భారత (అర్జునా,) తు (కాని) తమః (తమోగుణము) అజ్ఞానజమ్ (ఆవరణశక్తిప్రధానమగు ప్రకృతి అంశమునుండి కలిగినది) సర్వదేహినామ్ (శరీరమును ధరించినవారందఱికిని) మోహనమ్ (మోహమును పుట్టించునది) [అని] విద్ధి (గ్రహింపుము) తత్ (అది, తమోగుణము) ప్రమాద-ఆలస్య-నిద్రాభిః (మఱపు, సోమరితనము, నిద్ర - వీనిచే) [ఆత్మను] నిబధ్నాతి (బంధించుచున్నది). ౮

రజోగుణము రాగాత్మకము, తృష్ణనుండి ఉప్పతిల్లుచున్నది. ఇది జీవునకు వివిధములగు కర్మములయం దనురాగమును కలిగించి, వివిధములగు ఫలములను బొందవలెనను ఆశను పురికొల్పి బంధించుచున్నది. ౭

[తమోగుణలక్షణమును, అది బంధించు రీతియును దెల్పబడుచున్నవి:] భారతా, తమోగుణము ఆవరణశక్తిప్రధానమగు ప్రకృతి అంశమునుండి ఉత్పన్నమై, దేహధారులందఱికిని మోహమును కలిగించుచున్నది — అని గ్రహింపుము. ఇది మఱపు, మత్తు, నిద్ర మున్నగువానిచేత ఆత్మను శరీరమున బంధించుదానివలెనున్నది. ౮

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సత్త్వం సుఖే సంజయతి రజః కర్మణి భారత,
జ్ఞాన మావృత్య తు తమః ప్రమాదే సంజయ త్యుత. ౯
రజ స్తమ శ్చాభిభూయ సత్త్వం భవతి భారత,
రజః సత్త్వం తమ శ్చైవ తమః సత్త్వం రజ స్తథా.

భారత (అర్జునా,) సత్త్వమ్ (సత్త్వగుణము) [జీవుని] సుఖే (సుఖములో) సంజయంతి (తగుల్కొల్పును) రజః (రజోగుణము) కర్మణి (కర్మమందు) [తగుల్పఱచును] తు (కాని) ఉత (మఱి) తమః (తమోగుణము) జ్ఞానమ్ (జ్ఞానమును) ఆవృత్య (ఆవరించి) ప్రమాదే (అనవధానతయందు) సంజయంతి (చిక్కించును). ౯

భారత (అర్జునా,) రజః (రజోగుణమును) తమః చ (తమోగుణమును) అభిభూయ (అణచి) సత్త్వమ్ (సత్త్వగుణము) భవతి (కలుగుచున్నది); రజః (రజోగుణము) సత్త్వమ్ (సత్త్వగుణమును) తమః ఏవ చ (తమోగుణమును) తథా (అట్లే) తమః (తమోగుణము) సత్త్వమ్ (సత్త్వగుణమును) రజః (రజోగుణమును) [అణచిపెట్టి, కలుగుచున్నవి]. ౧౦

[గుణముల విశేషసామర్థ్యము చెప్పబడుచున్నది :]
అర్జునా, సత్త్వగుణము, దుఃఖశోకాది కారణములున్నను, జీవునకు సుఖమును గూర్చుచున్నది. ఇట్లే, దుఃఖశోకము లున్నను, రజోగుణము కర్మముల నాచరింపజేయుచున్నది. తమోగుణము, మహాత్ములకడ వినిన సత్యోపదేశమును (జ్ఞానమును) మఱుగుపఱచి, విస్మృతి నందజేయుచున్నది. ౯

భారతా, సత్త్వగుణము రజస్తమముల నాక్రమించి ప్రబలమగుచున్నది; రజోగుణము సత్త్వతమములను తిరస్క

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సర్వద్వారేషు దేహే ఽస్మి న్ప్రకాశ ఉపజాయతే,
జ్ఞానం యదా తదా విద్యా ద్వివృద్ధం స త్త్వ మి త్యుత.

యదా (ఎప్పుడు) అస్మిన్ (ఈ) దేహే (శరీరమున) సర్వద్వారేషు (సమస్త-ఇంద్రియద్వారముల, వానిని ప్రకాశింపజేయు) జ్ఞానమ్ (జ్ఞానరూపమగు, బుద్ధివృత్తిరూపమగు) ప్రకాశః (ప్రకాశము) † ఉపజాయతే (పుట్టుచున్నదో) తదా ఉత (అప్పుడే) సత్త్వమ్ (సత్త్వగుణము) వివృద్ధమ్ (వృద్ధిని జెందినది) ఇతి (అని) విద్యాత్ (తెలిసికొనవలయును). ౧౧

రించి ప్రాధాన్యము నందుచున్నది; తమోగుణము సత్త్వరజములను పరాభవించి పైకివచ్చుచున్నది.[౧] ౧౦

[ఇక వృద్ధిని బొందిన గుణముల చిహ్నములు చెప్పబడుచున్నవి :] ఈ శరీరము ఆత్మకు భోగాయతనము; ఎప్పుడీ శరీరద్వారములగు శ్రోత్రాదులయందు శబ్దాదిజ్ఞానాత్మకమగు ప్రకాశము కలుగుచున్నదో, లేక ఆ శబ్దాదులసుఖము పరిలక్షితమగుచున్నదో, అప్పుడు సత్త్వగుణము వృద్ధిని జెందినది అని తెలిసికొనవలెను.[౨] ౧౧

---

† ప్రకాశము = బుద్ధివృత్తి విషయాకారముగ పరిణమించుట. ప్రదీపమువలె, సత్త్వగుణము స్వవిషయమున ఆవరణవిరోధి.

౧ మానవదేహమున కఫవాతపిత్తములకు సంగ్రామము జరుగుచుండునట్లు, నిరంతరము ఈ గుణములు ఒకదానినొకటి అతిక్రమించిపోవుటకు యత్నించుచుండును. జయమందిన గుణము ముందునకు వచ్చి ప్రకాశించును.

౨ ఇంద్రియముల చేతనత, జ్ఞానము, వివేకశక్తి : ఈ మూడును సత్త్వగుణ సూచకములని సంక్షేపము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

లోభః ప్రవృత్తి రారంభః కర్మణా మశమః స్పృహా,
రజ స్యేతాని జాయంతే వివృద్ధే భరతర్షభ. ౧౨
అప్రకాశోఽప్రవృత్తిశ్చ ప్రమాదో మోహ ఏవ చ,
తమ స్యేతాని జాయంతే వివృద్ధే కురునందన. ౧౩

భరత-ఋషభ (భరతశ్రేష్ఠా,) రజసి (రజోగుణము) వివృద్ధే (వృద్ధిని పొందినప్పుడు) లోభః ప్రవృత్తిః (లోభమును, పూనికయును) కర్మణామ్ ఆరంభః (పనులను మొదలుపెట్టుటయును) అశమః (అశాంతియును) స్పృహా (కర్మాకాంక్షయును) ఏతాని (ఇవి) జాయంతే (పుట్టుచున్నవి). ౧౨

కురునందన (అర్జునా,) అప్రకాశః (అవివేకము) అప్రవృత్తిః చ (ప్రయత్న-శూన్యత) ప్రమాదః (కర్తవ్యమునెడల ఔదాసీన్యము) మోహః ఏవ చ (మూఢత్వము) ఏతాని (ఇవి) తమసి (తమోగుణము) వివృద్ధే (వృద్ధినందిన) జాయంతే (కలుగుచున్నవి). ౧౩

అర్జునా, ధనము పెక్కురీతుల లభించుచున్నను ఇంకను కావలయుననెడి అభిలాష (లోభము), ఎల్లప్పుడును ఏదో ఒక పని నొనర్చుచుండుట (ప్రవృత్తి), పెద్దవియగు మేడలను మిద్దెలను కట్టుటనుబోలు ప్రయత్నములు (కర్మముల నారంభించుట), 'ఈ పనిని ముగించి ఆ పనిని మొదలుపెట్టుదును' — ఇట్టి సంకల్పవికల్పములు శాంతింపకుండుట (అశాంతి), ఏ వస్తువునైనను చూచినతోడనే కోరుట (స్పృహ), అనునవి రజోగుణము వృద్ధినందిన కలుగుచున్నవి; ఈ చిహ్నములున్నయెడల రజోగుణము ప్రబలమైనది అని గ్రహింపుము. ౧౨

కురునందనా, అవివేకము, అనుద్యమము, కర్తవ్య-ఔదాసీన్యము, మిథ్యాభినివేశము, అనునవి తమోగుణము

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యదా సత్త్వే ప్రవృద్ధే తు ప్రలయం యాతి దేహభృత్,
తదోత్తమవిదాం లోకా నమలా న్ప్రతిపద్యతే. ౧౪

రజసి ప్రలయం గత్వా కర్మసంగిషు జాయతే,
తథా ప్రలీన స్తమసి మూఢయోనిషు జాయతే. ౧౫

తు (కాని) యదా (ఎప్పుడు) సత్త్వే (సత్త్వగుణము) ప్రవృద్ధే (వృద్ధినందిన) దేహ-భృత్ (శరీరధారి, మనుష్యుడు) ప్రలయమ్ (మృత్యువును) యాతి (పొందునో) తదా (అప్పుడు) ఉత్తమ-విదామ్ (శ్రేష్ఠులగు ఉపాసకులకు లభించు) అమలాన్ (నిర్మలములగు, సుఖభోగస్థానములగు) లోకాన్ (లోకములను) ప్రతిపద్యతే (పొందును). ౧౪

రజసి (రజోగుణము వృద్ధినందినప్పుడు) ప్రలయం గత్వా (మృతినందిన) కర్మసంగిషు (కర్మసక్తులగు మనుష్యులలో) జాయతే (జన్మించును) తథా (అట్లే) తమసి (తమోగుణవృద్ధికాలమున) ప్రలీనః (మరణించిన) మూఢయోనిషు (పశ్వాదియోనుల) జాయతే (పుట్టును). ౧౫

ప్రాధాన్యమునందిన పుట్టుచున్నవి; ఇవి తమోవృద్ధి-సూచకములు అని గ్రహింపుము. ౧౩

[మరణసమయమున వృద్ధినందిన సత్త్వాదులఫలము చెప్పబడుచున్నది:] సత్త్వవృద్ధి కాలమున దేహత్యాగమొనర్చిన మనుష్యుడు, ఉపాసకులకు లభించు ప్రకాశమయ హిరణ్యగర్భాది లోకములను బొందుచున్నాడు. ౧౪

రజోగుణము ప్రబలమైన స్థితిలో మరణించిన, కర్మాసక్తమగు మనుష్యలోకమున జన్మించుచున్నాడు; అట్లే, తమోగుణము వృద్ధినందినప్పుడు చనిపోయినయెడల పశ్వాది మూఢయోనులు పుట్టుచున్నాడు. ౧౫

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కర్మణః సుకృత స్యాహుః సాత్త్వికం నిర్మలం ఫలమ్,
రజస స్తు ఫలం దుఃఖ మజ్ఞానం తమసః ఫలమ్. ౧౬
సత్త్వా త్సంజాయతే జ్ఞానం రజసో లోభ ఏవ చ,
ప్రమాదమోహౌ తమసో భవతో ఽజ్ఞాన మేవ చ. ౧౭

సుకృతమ్ (సత్త్వగుణసంభవమగు) కర్మణః (కర్మమునకు) నిర్మలమ్ (నిర్మలమును) సాత్త్వికమ్ (సత్త్వప్రధానమగు) ఫలమ్ (ఫలమని) [శిష్టులు] ఆహుః (చెప్పుదురు) రజసః తు (రాజసికమగు కర్మమునకు) ఫలమ్ (ఫలము) దుఃఖమ్ (దుఃఖము) తమసః (తామసికమగు కర్మమునకు, అధర్మమునకు) ఫలమ్ (ఫలము) అజ్ఞానమ్ (మోహము) [అని చెప్పుదురు]. ౧౬

సత్త్వాత్ (సత్త్వగుణమునుండి) జ్ఞానమ్ (జ్ఞానము) సంజాయతే (కలుగుచున్నది) రజసః (రజోగుణమునుండి) లోభః ఏవ (లోభమే) [కలుగును] తమసః చ (మఱి, తమస్సునుండి) అజ్ఞానమ్ (అవివేకము) ప్రమాద-మోహౌ ఏవ చ (విస్మృతియు, విమూఢత్వమును) భవతః (కలుగుచున్నవి). ౧౭

[సత్త్వాదులకు స్వాభావికములగు కర్మముల ఫలభేదము చెప్పబడుచున్నది.] సాత్త్విక కర్మముల ఫలము నిర్మల సుఖమనియు, రాజసిక కర్మముల ఫలము దుఃఖమనియు, తామసిక కర్మముల ఫలము అజ్ఞానమనియు శిష్టులు చెప్పుచున్నారు. (గీ: ౧౮-౨౩, ౨౪, ౨౫ చూ:) ౧౬

[ఈ ఫలభేదమునకు కారణమేమనిన:] సత్త్వగుణము నుండి జ్ఞానము కలుగుచున్నది. [కనుక, సాత్త్విక కర్మములవలన ప్రకాశబహుళమగు సుఖము లభించుచున్నది.] రజోగుణమునుండి లోభము కలుగుచున్నది. [ఇది దుఃఖ హేతువగుటవలన, ఈ కర్మముల ఫలముకూడ దుఃఖమే.] తమస్సునుండి అవివేకము, అనవధానత, విమూఢత్వమును

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఊర్ధ్వం గచ్ఛంతి సత్త్వస్థా మధ్యే తిష్ఠంతి రాజసాః,
జఘన్యగుణవృత్తిస్థా అధో గచ్ఛంతి తామసాః. ౧౮
నాన్యం గుణేభ్యః కర్తారం యదా ద్రష్టానుపశ్యతి,
గుణేభ్యశ్చ పరం వేత్తి మద్భావం సో ఽధిగచ్ఛతి. ౧౯

సత్త్వస్థా (సాత్త్వికులు) ఊర్ధ్వమ్ (దేవలోకములకు) గచ్ఛంతి (పోవుచున్నారు) రాజసాః (రాజసికులు) మధ్యే (మనుష్యలోకమున) తిష్ఠంతి (ఉందురు) జఘన్య-గుణ-వృత్తి-స్థాః (నీచగుణవృత్తులందున్న) తామసాః (తామసికులు) అధః (నిమ్నలోకములకు) గచ్ఛంతి (వెళ్లుచున్నారు). ౧౮

యదా (ఎప్పుడు) ద్రష్టా (దర్శకుడు, వివేకియగుజీవుడు) గుణేభ్యః (గుణములనుండి) అన్యమ్ (వేఱగు) కర్తారమ్ (కర్తను) న అనుపశ్యతి

కలుగుచున్నవి. (కనుక, తామసిక కర్మములకు అనగా, అధర్మాచరణములకు ఫలము మోహము). ౧౭

[సత్త్వాది వృత్తిశీలుర ఫలభేదము చెప్పబడుచున్నది.]
సాత్త్వికులు మనుష్య-గంధర్వలోకమునుండి సత్యలోకము వఱకుగల ఊర్ధ్వలోకములకు పోవుచున్నారు. రాజసికులు మనుష్యలోకముననే జన్మించుచున్నారు. ఆలస్య నిద్రాది యుతులగు తామసికులు తామిస్రాది నరకముల (పశ్వాది యోనుల) పడుచున్నారు.° ౧౮

[ఇంతవఱకు గుణసంగ - కృతమగు సంసారము

° ఊర్ధ్వమ్ = ఊర్ధ్వలోకము, ఉన్నతి, బుద్ధి; మధ్యే = భూలోకము, మధ్యస్థితి, కర్మేంద్రియస్థితి; అధః = పాతాళము, నీచస్థితి, పశుప్రవృత్తి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గుణా నేతా నతీత్య త్రీ న్దేహీ దేహసముద్భవాన్,
జన్మమృత్యుజరాదుఃఖై ర్విముక్తో ఽమృత మశ్నుతే. ౨౦

(చూడడో) గుణేభ్యః చ (త్రిగుణములకు) పరమ్ (అతీతుడగు సాక్షిని) వేత్తి (ఎఱుగునో) [తదా] (అప్పుడు) సః (అతడు) మద్భావమ్ (నా స్వరూపమును) అధిగచ్ఛతి (పొందును). ౧౯

దేహసముద్భవాన్ (దేహోత్పత్తికి కారణములగు) ఏతాన్ (ఈ) త్రీన్ (మూడు) గుణాన్ (గుణములను) అతీత్య (దాటి) జన్మ-మృత్యు-జరా-దుఃఖైః (పుట్టుక, చావు, ముదిమి, అను దుఃఖముల చేత) విముక్తః (విడుపొందిన) దేహీ (జీవుడు) అమృతమ్ (అమృతత్వమును) అశ్నుతే (పొందును). ౨౦

వర్ణింపబడినది; ఇక, తద్వ్యతిరిక్తమగు మోక్షమును ప్రదర్శించుచున్నాడు:] ద్రష్టయగు జీవు డెప్పుడు వివేకమును గణించి, [బుద్ధ్యాద్యాకారముగ పరిణమించిన] గుణముల కంటె వేఱగు కర్తను చూడడో, [గుణములే కర్మముల నొనర్చుచున్నవి అని చూచునో,] మఱియు, ఈ గుణ వ్యాపారములకు అతీతుడై సాక్షిగనున్న ఆత్మను దర్శించునో, అప్పుడతడు నా భావమును (అనగా బ్రహ్మస్వరూపమును) బొందును. ౧౯

[ఇట్టి జ్ఞానము ప్రసాదించు, సర్వానర్థనివృత్తిని, కృతకృత్యతను దెల్పుచున్నాడు:] దేహోత్పత్తికి కారణములగు [దేహాద్యాకారముగ పరిణమించిన] ఈ గుణత్రయము నతిక్రమించిన జీవుడు, జనన మరణ జరా దుఃఖములనుండి విడివడి, అమృతత్వమును బొందుచున్నాడు. ౨౦

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అర్జున ఉవాచ:

కైర్లింగైస్త్రీన్గుణానేతా నతీతో భవతి ప్రభో,
కిమాచారః కథం చైతాం స్త్రీన్గుణా నతివర్తతే. ౨౧

శ్రీ భగవానువాచ:

ప్రకాశం చ ప్రవృత్తిం చ మోహ మేవ చ పాండవ,
న ద్వేష్టి సంప్రవృత్తాని న నివృత్తాని కాంక్షతి. ౨౨

అర్జునః(అర్జునుడు) ఉవాచ(పల్కెను):—ప్రభో(భగవంతుడా,) ఏతాన్ (ఈ) త్రీన్ (మూడు) గుణాన్ (గుణములకు) అతీతః (అతీతుడు, ముక్తుడు) కైః లింగైః (ఏలక్షణములతో కూడినవాడుగ) కిమాచారః (ఎట్టియాచారముగల్గి) భవతి (ఉండును) కథం చ (ఏ ఉపాయమున) ఏతాన్ (ఈ) త్రీన్ గుణాన్ (గుణత్రయమును) అతివర్తతే (అతిక్రమించుచున్నాడు?) ౨౧

శ్రీభగవాన్ (శ్రీకృష్ణుడు) ఉవాచ (పల్కెను):—పాండవ (అర్జునా,) సంప్రవృత్తాని (ఆవిర్భవించినట్టి) ప్రకాశం చ (సత్త్వగుణ ధర్మమును) ప్రవృత్తిం చ (రజోగుణధర్మమును) మోహమ్ ఏవ చ (తమోగుణధర్మమును) [యః] (ఎవడు) న ద్వేష్టి (ద్వేషింపకుండునో) నివృత్తాని (నివృత్తములైనవానిని) న కాంక్షతి (కోరకుండునో) [అతడు గుణాతీతుడని చెప్పబడును]. ౨౨

[జీవత్కాలముననే గుణముల నతిక్రమించి, అమృతత్వమును బొందును—అని చెప్పబడినది; ఆ గుణాతీతపురుషునిగుఱించి లెస్సగ తెలియగోరుచు] అర్జునుడు ప్రశ్నించెను: ప్రభూ, గుణాతీతపురుషుని లక్షణమేమి? అతని ఆచరణ మెట్లుండును? ఈ గుణముల నతిక్రమించుట ఎట్లు? (మూడు ప్రశ్నలు). ౨౧

[గుణాతీతుని స్వసంవేద్యలక్షణమును] శ్రీకృష్ణుడు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఉదాసీనవదాసీనో గుణైర్యో న విచాల్యతే,
గుణా వర్తంత ఇత్యేవం యోఽవతిష్ఠతి నేంగతే. ౨౩

ఉదాసీనవత్ (తటస్థునివలె) ఆసీనః (ఉన్నవాడై) యః (ఎవడు) గుణైః (గుణములచేత) న విచాల్యతే (కదల్పబడడో), గుణాః (గుణములు) వర్తంతే (స్వకార్యముల వర్తిల్లుచున్నవి) ఇతి (అని) ఏవమ్ (ఇట్లు) [గ్రహించి] యః (ఎవడు) అవతిష్ఠతి (వెలయుచుండునో) [మతి] న ఇంగతే (చలింపడో) [అతడు గుణాతీతుడు]. ౨౩

చెప్పుచున్నాడు : పాండవా, ప్రకాశము, ప్రవృత్తి, మోహము అను సత్త్వరజస్తమఃకార్యములు వానియంతటనవియే ఆవిర్భవించినను గుణాతీతపురుషుడు [వానిని దుఃఖములుగ భావించి] ద్వేషింపడు;[1] అవి నివృత్తములైనను [సుఖములుగ భావించి] ఆకాంక్షింపడు.[2] ౨౨

[గుణాతీతుని పరసంవేద్యలక్షణమును, ఆచారమును జెప్పబడుచున్నవి :] ఎవడు ఉదాసీనునివలె సాక్షీభూతుడై వెలయుచు, గుణకార్యములగు సుఖదుఃఖములచేత చలింపజేయబడక, స్వరూపప్రచ్యుతినందక, గుణములు స్వకార్యముల

---

౧ 'తమఃప్రత్యయముత్పన్నమైనది— నేను మూఢుడను; రాజసిక ప్రత్యయముత్పన్నమైనది — స్వరూపప్రచ్యుతి కలిగినది; సత్త్వగుణ ప్రత్యయముత్పన్నమైనది—సుఖాసక్తిని కలిగించుచున్నది'.—అసమ్యగ్దర్శి ఇట్లు ద్వేషించును; గుణాతీతపురుషుడు ద్వేషింపడు.

౨ గుణకార్యములలో తన కనుకూలమైనవానిని అసమ్యగ్దర్శి కాంక్షించును, ప్రతికూలములైనవానిని నిరాకరించును. కాని, సమ్యగ్-దర్శి వీనితో నాత్మకేమియును సంపర్కము లేదని గ్రహించి, అనుకూల ప్రతికూలబుద్ధుల వహింపడు; ప్రవృత్తినిగాని నివృత్తినిగాని కోరడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సమదుఃఖసుఖః స్వస్థః సమలోష్టాశ్మకాంచనః,
తుల్యప్రియాప్రియో ధీర స్తుల్యనిందాత్మసంస్తుతిః. ౨౪

[యః] (ఎవడు) సమదుఃఖసుఖః (సుఖదుఃఖముల సమజ్ఞానియో), స్వ-స్థః (ఆత్మ-స్వరూపమున వెలయుచుండునో) సమ-లోష్ట-అశ్మ-కాంచనః (మట్టిపెళ్ల, రాతిపెంకు, బంగారము సమానముగ జూచునో) తుల్య-ప్రియ-అప్రియః (ఇష్టానిష్టముల నొక్కరీతిగనే చూచునో) తుల్య-నిందా-ఆత్మ-సంస్తుతిః (నిందాస్తుతుల సమబుద్ధియో) ధీరః (ధీరుడో) [అతడు గుణాతీతుడు]. ౨౪

ప్రవర్తిల్లుచున్నవి,[1] వీనితో నాకు సంబంధములేదు అను వివేకజ్ఞానమున తూష్ణీంభూతుడై ఒప్పుచు చలింపకుండునో —అతడు గుణాతీతపురుషుడు, (గీ: 3-౨౮ చూ:) ౨౩

సుఖదుఃఖముల సమబుద్ధియును,[2] ఆత్మస్వరూపస్థితుడును, శిలామృత్పిండసువర్ణముల సమదృష్టియును, ప్రియాప్రియముల తుల్యజ్ఞానియును,[3] నిందాప్రశంసల నొక్కరీతిగనే గ్రహించువాడును అగు ధీరుడు గుణాతీతుడు. ౨౪

---

[1] ఇంద్రియాకారమున పరిణతములైన గుణములు, విషయాకారముగ పరిణతములైన గుణముల వర్తిల్లుచున్నవి. ప్రవృత్తి ఇంద్రియములకు; ఆత్మకు కాదు. ఇంద్రియాది వ్యతిరిక్తమగునది ఆత్మ—అని గ్రహించి, 'ఆత్మకూటస్థము' అను దృష్టిని గుణాతీతుడు త్యజింపకుండును.

[2] సుఖదుఃఖముల రాగద్వేషములు అతనికుండకపోవుట కారణము: అతడు వీనిని స్వకీయముగనే భావింపనే భావింపడు.

[3] గుణాతీతుడగు జ్ఞానిదృష్టిలో ప్రియాప్రియములు లేకున్నను, లోకదృష్టి ననుసరించి ప్రియాప్రియములు చెప్పబడినది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మానాపమానయో స్తుల్య స్తుల్యో మిత్రారిపక్షయోః,
సర్వారంభపరిత్యాగీ గుణాతీతః స ఉచ్యతే. ౨౫
మాం చ యో ఽవ్యభిచారేణ భక్తియోగేన సేవతే,
స గుణా న్సమతీ త్యైతా న్బ్రహ్మభూయాయ కల్పతే. ౨౬

[యః] (ఎవడు) మాన-అపమానయోః (సమ్మానతిరస్కారములు) తుల్యః (సముడో) మిత్ర-అరి-పక్షయోః (శత్రుమిత్రులపక్షముల) తుల్యః (సమబుద్ధియో) సర్వ-ఆరంభ-పరిత్యాగీ (పుణ్యపాపముల నొసగు సర్వకర్మములను త్యజించినాడో) సః (అతడు) గుణ-అతీతః (గుణాతీతుడని) ఉచ్యతే (చెప్పబడును). ౨౫

యః చ (ఎవడు) మామ్ (నన్ను, సర్వభూతహృదయస్థుడగు నారాయణుని) అవ్యభిచారేణ (ఐకాంతికమగు) భక్తియోగేన (భక్తియోగము చేత) సేవతే (సేవించునో, ఉపాసించునో) సః (అతడు) ఏతాన్ (ఈ) గుణాన్ (గుణములను) సమతీత్య (అతిక్రమించి) బ్రహ్మభూయాయ (బ్రహ్మత్వమునకు) కల్పతే (సమర్థుడగుచున్నాడు). ౨౬

మానావమానముల యెడను, శత్రుమిత్రుల యెడను సమబుద్ధి నుంచువాడును, దృష్టాదృష్టఫలదాయకములగు కర్మముల నన్నిటిని త్యజించినవాడును, (కేవలము దేహధారణనిమిత్తము ప్రయోజనమగు కర్మముల నాచరించువాడును) అగు పురుషుడు త్రిగుణాతీతుడని చెప్పబడును.[౧] ౨౫

[ఇక గుణముల నతిక్రమించు ఉపాయము చెప్పబడుచున్నది:] ఎవడు, ఐకాంతికమగు భక్తితో సర్వభూతహృదయస్థితుడనగు నన్ను (నారాయణుని) ఉపాసించుచున్నాడో, (సేవించుచున్నాడో) అతడు గుణముల నతిక్ర

౧ గీ: ౨—౫౫, ౫౬, ౫౭, ౭౧; ౫-౩, ౧౮, ౧౯, ౨౦; ౬-౭, ౮, ౯, ౩౨; ౧౨-౧౩, ౧౯; ౧౩-౭, ౧౧ చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బ్రహ్మణో హి ప్రతి ష్ఠాహ మమృత స్యావ్యయస్య చ,
శాశ్వతస్య చ ధర్మస్య సుఖ స్యైకాంతికస్య చ. ౨౭

ఇతి శ్రీమహాభారతే భీష్మపర్వణి శ్రీమద్భగద్గీతా సూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
గుణత్రియవిభాగయోగో నామ చతుర్దశో ఽధ్యాయః ॥౧౪॥

హి (ఏలయన) అహమ్ (నేను) అవ్యయస్య (వికారరహితమును) అమృతస్య (వినాశరహితమును) శాశ్వతస్య (నిత్యమును) ధర్మస్య చ (జ్ఞానయోగ-ధర్మప్రాప్యమును) ఐకాంతికస్య సుఖస్య చ (అవ్యభిచారి-సుఖస్వరూపమును అగు) బ్రహ్మణః (బ్రహ్మమునకు) ప్రతిష్ఠా (ఆశ్రయుడను). ౨౭

౨-వ అన్వయము: హి అహం అవ్యయస్య అమృతస్య చ బ్రహ్మణః ప్రతిష్ఠా, శాశ్వతస్య ధర్మస్య చ, ఐకాంతికస్య సుఖస్య చ [ప్రతిష్ఠా]. ౨౭

మించి, బ్రహ్మభావమును బొంద సమర్థుడగుచున్నాడు.[౧] (భా. ౨౩-౮-౧౩ చూ:) ౨౬

(నన్ను సేవించిన, గుణముల నతిక్రమించుటకు కారణము ఏమందువా) నేను బ్రహ్మముయొక్క ప్రతిష్ఠను—ఘనీభూతమగు బ్రహ్మప్రతిమను. (ఘనీభూతమగు ప్రకాశమే సూర్యమండలమైనట్లు.) నిత్యమగు మోక్షమునకును, తత్సా

[౧] ౨-వ అధ్యాయమున చెప్పబడిన స్థితప్రజ్ఞుడు, ౬-వ అధ్యాయమున చెప్పబడిన యోగి, ౧౨-వ అధ్యాయమున చెప్పబడిన భక్తుడు, ౧౩-వ అధ్యాయమున చెప్పబడిన జ్ఞాని, ఈ ౧౪-వ అధ్యాయమున చెప్పబడిన గుణాతీతపురుషుడును పేరుకు మాత్రమే వేఱు; కాని వారు పొందు ఫలమొక్కటియే. ఈ స్థితినే మహాభారతము బ్రాహ్మణత్వమనియు, బౌద్ధగ్రంథములు అర్హత్త్వమనియు, తంత్రగ్రంథములు సిద్ధావస్థ అనియు పేర్కొనుచున్నవి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ధనమగు సనాతనధర్మమునకును, (తత్ఫలమగు) అఖండసుఖమునకును నేనే ఆశ్రయుడను—కనుక, నా భక్తులు బ్రహ్మభావమును బొందెదరు. (భా. ౧౧-౧౩-౧౯ చూ:) ౨౫

లేక : నేను (ప్రత్యగాత్మను) అవ్యయమును, అమృతమును, సనాతనమును, అఖండసుఖస్వరూపమును అగు బ్రహ్మము (పరమాత్మ) నకు ఆశ్రయుడను,[౧] [అనగా, సమ్యగ్-జ్ఞానముచేత ప్రత్యగాత్మ[౨] పరమాత్మగ నిశ్చయింపబడుచున్నది; ఇదియే బ్రహ్మత్వలాభము.] ఏలయన, ఏ బ్రహ్మశక్తి[౩] భక్తానుగ్రహాదిప్రయోజనముల ననుసరించి ప్రవర్తిల్లుచున్నదో, అదియును నేనే. ౨౬

లేక : నేను (నిర్వికల్పక బ్రహ్మమను[౪]) అమృతమును, అవ్యయమును అగు సవికల్పక[౫] బ్రహ్మమునకు ఆశ్రయమను; మఱియు, జ్ఞాననిష్ఠయను సనాతనధర్మమునకును, తత్ఫలమగు అఖండసుఖమునకును ఆశ్రయమను. ౨౭

కృష్ణాధీనగుణాసంగ ప్రసంజితభవాంబుధిమ్,
సుఖం తరతి తద్భక్త ఇత్యభాషి చతుర్దశే. *

కృష్ణాధీనములగు గుణములయందుండు ఆసక్తివలన సత్యాన్వృత రూపమున దోచు భవసాగరమును తద్భక్తుడు అనాయాసముగ దాటును అని చతుర్దశాధ్యాయమున చెప్పబడినది.

శ్లోకసంఖ్య—౨౭. మొదటినుండి (౫౨౩+౨౭=) ౫౫౦.

---

౧ ప్రతిష్ఠతే అస్మిన్ ఇతి ప్రతిష్ఠా, ఎందు వెలయునో అది.

౨ అంతరాత్మ. ౩ శక్తి, శక్తిమంతులకు అభేదము. ౪ నిరుపాధికము, నిర్గుణము. ౫ సోపాధికము, సగుణము.

* ఈ గుణములనుగుఱించి ఇంకను దెలియగోరిన భా. ౧౧-౨౫ చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

పంచదశాధ్యాయము

పురుషోత్తమయోగము

వైరాగ్యేణ వినా జ్ఞానం న చ భక్తిరతః స్ఫుటమ్,
వైరాగ్యోపస్కృతం జ్ఞానమీశః పంచదశేఽదిశత్*.

శ్రీ భగవానువాచ :

ఊర్ధ్వమూల మధఃశాఖ మశ్వత్థం ప్రాహు రవ్యయమ్,
ఛందాంసి యస్య పర్ణాని య స్తం వేద స వేదవిత్. ౧

శ్రీభగవాన్(శ్రీకృష్ణుడు) ఉవాచ(పల్కెను):—[వేదపురాణాది శాస్త్రములు] ఊర్ధ్వమూలమ్ (వేళ్లు పైనగలది : అవ్యక్తమగు మాయాశక్తితోగూడిన బ్రహ్మమే మూలముగాగలదియును) అధః శాఖమ్ (క్రింద కొమ్మలుగలది : క్రిందుగా, మహదహంకార తన్మాత్రాదులను శాఖలు గలదియునుఅగు) [ఆ] అవ్యయమ్ (అనాది) అశ్వత్థమ్ (క్షణికమగు సంసారమును) [మాయామయవృక్షమని] ప్రాహుః (చెప్పుచున్నవి) ఛందాంసి (కర్మకాండరూపములగు వేదసమూహములు) యస్య (దేనికి) పర్ణాని (పత్రములో) తమ్ (దానిని, సమూలమగు సంసారవృక్షమును) యః(ఎవడు) వేద(తెలిసికొనునో) సః (అతడు) వేదవిత్ (వేదజ్ఞుడు). ౧

[పూర్వాధ్యాయాంతమున 'ఎవడు ఐకాంతిక భక్తితో నన్ను సేవించునో' (౨౬) ఇత్యాది, పరమేశ్వరుని ఏకాంత భక్తితో నుపాసించువారికి, తత్ప్రసాదలబ్ధజ్ఞానమున బ్రహ్మభావము కలుగును అని చెప్పబడినది___ ఈ భక్తిగాని జ్ఞానముగాని అవిరక్తునకు కలుగవు; కనుక, వైరాగ్యపూర్వమగు జ్ఞానమును ఉపదేశింప దలచి, సంసారరూపమగు

---

* వైరాగ్యము లేనిచో, జ్ఞానభక్తులు కలుగవనుట విశదము. కనుక, భగవాను డీ అధ్యాయమున వైరాగ్యపూర్వకమగు జ్ఞానము పదేశించుచునాన్నడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అధ శ్చోర్ధ్వం ప్రసృతా స్తస్య శాఖా
గుణప్రవృద్ధా విషయప్రవాలాః,

వృక్షమును రూపకాలంకారమున వర్ణించుచు] శ్రీ భగవానుడు పల్కెను: ఈ సంసారవృక్షమునకు, మూలము (కారణము)[౧] ఊర్ధ్వమున నున్నది; దీని శాఖలు (హిరణ్యగర్భాదులు)[౨] క్రిందుగ నున్నవి. కర్మకాండరూపములగు వేదములు దీని పత్రములు.[౩] అనాదియును[౪] క్షణికమును అగు ఈ సంసారము వేదశాస్త్రపురాణముల మాయామయ వృక్షమని చెప్పబడియున్నది.[౫] ఇట్టి సంసారవృక్షమును తెలిసికొనినవాడే వేదజ్ఞుడు.[౬] ౧

---

[౧] అవ్యక్తమగు మాయాశక్తితో గూడిన బ్రహ్మము. (శ్రీశంకరులు); క్షరాక్షరాతీతుడగు పురుషోత్తముడు = కారణోపాధి. (శ్రీధరులు).

[౨] కార్యోపాధులగు హిరణ్యగర్భాదులు.

[౩] ధర్మాధర్మములను ప్రతిపాదించుచు, తత్ఫలములను ప్రదర్శించుచు, సర్వజీవుల కాశ్రయణీయములగు వేదములు, ఈ సంసారవృక్షమును ఛాయ నొసగి రక్షించు పత్రములవలె నున్నవి.

[౪] ఆది లేనివియును, అనంతములును అగు దేహప్రవాహములకు ఆశ్రయము; ఆత్మజ్ఞానమువినా అనుచ్ఛేద్యము.

[౫] (అ) అ+శ్వః+స్థః=అశ్వత్థము. రేపటివఱకు, ప్రభాతమగువఱకు ఉండునని చెప్పబడజాలనిది; క్షణప్రధ్వంసి - విశ్వాసానర్హము.

(ఆ) ఊర్ధ్వమూలః అవాక్ శాఖ ఏషోఽశ్వత్థః సనాతనః— కఠ. ఉ. (౬.౧.) (ఇ) బ్రహ్మవృక్షః సనాతనః—అశ్వ. (౪౭-౧౨). (ఈ) భా. ౧౧-౧౨-౨౧-౨౪ చూ:

[౬] సంసారవృక్షమునకు మూల మీశ్వరుడు, తదంశములగు బ్రహ్మాదులు శాఖలు; ఇది వినశ్వరము, కాని ప్రవాహరూపమున నిత్యము. ఈ వృక్షపత్రస్థానీయములగు వేదములు విధించు కర్మములచే నిది సేవింపబడదగియున్నది. ఇది[illegible] వేదజ్ఞుడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అధ శ్చ మూలా న్యనుసంతతాని
కర్మానుబంధీని మనుష్యలోకే. ౨

తస్య (ఈ సంసారవృక్షమునకు) శాఖాః (శాఖాసమూహములు; వారివారి భావనలకును, కర్మములకును ఫలితములనదగు జనులు) గుణ-ప్రవృద్ధాః (గుణత్రయమువలన పరిపుష్టములగుచున్నవి) విషయ-ప్రవాలాః (విషయములే వీని చివుళ్లు) అధః (క్రిందకును) ఊర్ధ్వం చ (మీదకును) [ఇవి] ప్రసృతాః (వ్యాపించియున్నవి) మనుష్యలోకే (మనుష్యలోకమున) కర్మ-అనుబంధీని (ధర్మాధర్మజనకములగు) మూలాని (మూలములు) అధః చ (క్రిందుగ) అనుసంతతాని (పాదుకొనియున్నవి). ౨

ఈ సంసార - వృక్షముయొక్క శాఖాసమూహములుం (జీవులు) గుణత్రయమువలన [జలసేచనమొనర్పబడిన వానివలె] పరిపుష్టినందుచు, [శాఖాగ్రస్థానీయములగు ఇంద్రియవృత్తులతో సంయుక్తములగు] రూపరసాదులగు విషయపల్లవములతో గూడి, ఊర్ధ్వాధో దేశముల వ్యాపించియున్నవి: కాని, మనుష్యలోకముననే,[4] ధర్మా

---

[1] శాఖలు = భావన, కర్మముల ఫలములగు జీవులు; ఈ శాఖలకు త్రిగుణములే ఉపాదానములు.

[2] సుకృతులగు దేవయోనులయందు = మనుష్యులనుండి బ్రహ్మవఱకుగల జీవులయందు జన్మించుట.

[3] పశ్వాది యోనులయందు = మనుష్యులనుండి స్థావరపర్యంతముగల నిమ్నయోనుల జన్మించుట.

[4] వైదికకర్మములయందు కేవలము మనుష్యులకే అధికారముండుటచేతను, స్వర్గాదిలోకముల ఫలభోగమైనపిదప మరల ఇటకే వచ్చి ప్రవృత్త్యనుసారము కర్మముల నాచరింపవలసియుండుటచేతను 'మనుష్యలోకముననే' యని చెప్పబడినది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

న రూప మ స్యేహ త థోపలభ్యతే
నాంతో న చాది ర్న చ సంప్రతిష్ఠా,
అశ్వత్థ మేనం సువిరూఢమూల —
మసంగశస్త్రేణ దృఢేన ఛిత్వా. ౩

ఇహ (ఈ సంసారమున) అస్య (దీని) రూపమ్ (స్వరూపము) తథా (చెప్పబడినట్లు) న ఉపలభ్యతే (గ్రహింపబడుచుండుటలేదు) [అస్య] (దీని) అంతః (తుదికాని) ఆదిః చ (మొదలుకాని) సంప్రతిష్ఠా చ (మధ్యముకాని, స్థితికాని) [న ఉపలభ్యతే] (తెలిసికోబడుటలేదు) ఏనమ్ (ఈ) సువిరూఢ-మూలమ్ (పాతుకొనిన మొదళ్లుగల) అశ్వత్థమ్ (సంసార రూపమగు అశ్వత్థమును) దృఢేన (దృఢమగు) అసంగ-శస్త్రేణ (విరక్తి
అను, అనాసక్తి అను శస్త్రములో) ఛిత్వా (త్రుంచి), ౩
ధర్మజనకములగు దీని మూలసమూహములు,[౧] క్రిందుగ
పాదుకొనియున్నవి.[౨] ౨

ఇహలోకమున, [అనగా, ఈ సంసారముననున్న] ప్రాణులు, ఈ సంసార-రూపమగు అశ్వత్థపు స్వరూపమును వెనుక చెప్పబడినరీతిగ తెలిసికొనజాలకున్నారు. (ఏలయన, ఇది స్వప్నమువలెను, మరీచికవలెను దృష్ట-నష్టస్వరూపము.) దీనికి ఆరంభము లేదు, అనాది. దీనికి (బ్రహ్మజ్ఞానమువినా) అంతము లేదు, దీని స్థితిని—ఇది ఎట్లున్నది తెలియజాలము;

---

[౧] ప్రథమశ్లోకమున, సంసారవృక్షమునకు ఉపాదానమగు పరమ-మూలకారణము చెప్పబడినది, ఇట, కర్మఫలజనితములును, ధర్మాధర్మ ప్రవృత్తులకు కారణములును అగు రాగద్వేషాది వాసనలు అవాంతర మూలములుగ పరిగ్రహింపబడినవి.

[౨] ప్రాణులందఱి లింగదేహముల వాసనారూపములగు మూలములు అనుప్రవిష్టము (అను-సంతతము, అను-గతము) లైయున్నవి; లింగదేహము వాసనల...

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తతః, పదం త త్పరిమార్గితవ్యం
యస్మి న్గతా న నివర్తంతి భూయః,
త మేవ చాద్యం పురుషం ప్రపద్యే
యతః ప్రవృత్తిః ప్రసృతా పురాణీ. ౪

తతః (పిదప) యస్మిన్ (ఎటకు) గతాః (ఏగిన) భూయః (మఱల) న నివర్తంతి (తిరిగిరారో) తత్ పదమ్ (ఆ బ్రహ్మపదము) పరిమార్గితవ్యమ్ (అన్వేషింపబడదగినది) యతః (ఎవనినుండి) [ఏషా] (ఈ) పురాణీ (అనాదియగు) ప్రవృత్తిః (సంసారప్రవాహము) ప్రసృతా (వెలువడినదో) తమ్ (ఆ) ఆద్యమ్ (ఆద్యుడైన) పురుషం ఏవ చ (పరమపురుషునే) ప్రపద్యే (ఆశ్రయించుచున్నాను). ౪

ఇది ప్రామాణ్యము కాదు, ప్రతీతిమాత్రము.[౧] బద్ధమూలమగు ఈ సంసారాశ్వత్థమును, తీవ్రవైరాగ్యమను దృఢశస్త్రముతో[౨] ఛేదించి,[3] 3

పిదప, దేనిని బడసిన మరల ఈసంసారమునకు వచ్చుట యనునది లేదో, ఆ పరమపదమును అన్వేషింపవలయును. ఎవనినుండి అనాది యగు ఈ సంసారప్రవాహము నిర్గతమై

---

[౧] ప్రతీతి (తోచుట) ప్రమాణము కాజాలదు, యథా: రజ్జుసర్ప - ప్రతీతి.

[౨] పుత్రవిత్తలోకేషణ త్యాగమే వైరాగ్యశస్త్రము; పరమాత్మాభిముఖ్యమే దృఢత్వము; మరల మరల వివేకశమాదుల నభ్యసించుట చేత ఈ శస్త్రము నిశితమగుచున్నది.

[3] (అ) The axe must be laid to the root of the tree, that being separated and freed from the restless desires of nature and self we may possess our souls in the peace of God. —*Imitation of Christ.*

(ఆ) ఉపపద్యతే చాప్యుపలభ్యతే చ.—వే. సూ. ౨-౧-౬.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నిర్మానమోహా జితసంగదోషా
అధ్యాత్మనిత్యా వినివృత్తకామాః,
ద్వంద్వై ర్విముక్తాః సుఖదుఃఖసంజ్ఞై
ర్గచ్ఛం త్యమూఢాః పద మవ్యయం తత్. ౫

నిర్మాన - మోహాః (అహంకారము, అవివేకము - ఈ రెండును లేనివారును) జిత-సంగ-దోషాః (ఆసక్తియను దోషమును జయించిన వారును) అధ్యాత్మ-నిత్యాః (పరమాత్మ-జ్ఞాననిష్ఠులును) వినివృత్త-కామాః (నిష్కాములును) సుఖ-దుఃఖ-సంజ్ఞైః, ద్వంద్వైః (సుఖదుఃఖములను ద్వంద్వములనుండి) విముక్తాః (విడివడినవారును-అగు) అమూఢాః (జ్ఞానులు) అవ్యయమ్ (అక్షయమగు) తత్ (ఆ) పదమ్ (స్థానమును) గచ్ఛంతి (పొందుచున్నారు). ౫

నదో, నేను, ఆ ఆదిపురుషుని శరణు[౧] జొచ్చుచున్నాడను. ౪

[సాధనాంతరములు ప్రదర్శింపబడుచున్నవి :] అహంకారము (అభిమానము) అవివేకము (అజ్ఞానము) లేనివారును, ఆసక్తి యను దోషమును జయించినవారును, పరమార్థజ్ఞాననిష్ఠులును, సుఖదుఃఖము లను ద్వంద్వముల కతీతులైనవారును అగు జ్ఞానులు ఆ పరమపదమును బొందుచున్నారు.[౨] ౫

---

౧ శరణాగతియే పరమపదాన్వేషణము.

౨ ఈ మోక్షప్రయత్నము జీవునిది. వాస్తవమునకు జీవుడు బ్రహ్మాంశము. నీట సూర్యుడు ప్రతిబింబించినప్పుడు ఆ నీటిని తొలగించిన, సూర్యాంశమగు జలసూర్యుడు సూర్యునే బొందునట్లును; మహాకాశపు అభిన్నాంశమగు ఘటాకాశము, ఘటము వినష్టమైన, మహాకాశమును బొందునట్లును; బ్రహ్మాంశమగు జీవుడు అవిద్యాకృతమగు ఉపాధి తొలగిన, బ్రహ్మమును బొందుచున్నాడు. జలసూర్యఘటాకాశములకు ప్రత్యాగమనము లేనట్లు, జీవునకు పునరావృత్తిలేదు. ఏలయన, జీవుడు బ్రహ్మమే. జీవత్వము ...

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

న త ద్భాసయతే సూర్యో న శశాంకో న పావకః,
య ద్గత్వా న నివర్తంతే త ద్ధామ పరమం మమ. ౬

మ మై వాంశో జీవలోకే జీవభూతః సనాతనః,
మనఃషష్ఠా ణీంద్రియాణి ప్రకృతిస్థాని కర్షతి. ౭

యత్ (ఏ పదమును) గత్వా (పొంది) న నివర్తంతే (తిరిగిరారో) తత్ (అది) మమ (నా) పరమమ్ (శ్రేష్ఠమగు) ధామ (పదము, స్వరూపము) తత్ (దానిని) సూర్యః (రవి) న భాసయతే (ప్రకాశింపజేయజాలడు) శశ-అంకః (చంద్రుడుగాని) న (ప్రకాశింపజేయలేడు) పావకః (అగ్ని) న [ప్రకాశింపజేయజాలడు]. ౬

[ఏమన] సనాతనః (పురాతనమగు) మమ ఏవ (నాయొక్కయే) అంశః (అవయవము, ఏకదేశము) జీవ-లోకే (సంసారమున) జీవభూతః (కర్త, భోక్త యని ప్రసిద్ధినందినజీవుడైనది) ప్రకృతిస్థాని (ప్రకృతియందు అనగా కర్ణశష్కుల్యాది స్థానముల వెలయు) మనః-షష్ఠాని (మనస్సుతో గలసి ఆఱగు) ఇంద్రియాణి (ఇంద్రియములను) కర్షతి (ఆకర్షించును). ౭

[గంతవ్యమగు ఆ పదము వివరింపబడుచున్నది:] ఎద్దానిని బొందిన మరల సంసారమునకు వచ్చుట యనునది లేదో, ఎద్దానిని సూర్యచంద్రాగ్నులు ప్రకాశింపజేయజాలరో, అదియే నా పరమపదము. (గీ: ౮-౨౧ చూ. ముం. ఉ. ౨. ౨. ౧౦ చూ.)[౧] ౬

[తదీయ ధామప్రాప్తులు తిరిగిరారు అని చెప్పబడినది; సుషుప్తి ప్రళయముల తత్ప్రాప్తి అందఱికిని కలుగుచున్నదని వినికిడి.[౨] అగుచో, మఱి సంసారి ఎవడు? అని

---

[౧] అపి చ స్మర్యతే.—వే. సూ. ౧-౩-౨౩.

[౨] సతి సంపద్య న విదుః సతి సంపద్యామహ ఇతి.—ఛాం. ఉ. ౬-౯-౨.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

శరీరం య దవాప్నోతి య చ్చాప్యుత్క్రామ తీశ్వరః,
గృహీ త్వైతాని సంయాతి వాయు ర్గంధా ని వాశయాత్.

ఈశ్వరః (దేహాది సంఘాతమునకు స్వామి అనగా జీవుడు) యత్ (ఎప్పుడు) శరీరమ్ (దేహమును) అవాప్నోతి (పొందుచున్నాడో) యత్ ఆశంకించి సంసారిని జూపుచున్నాడు :] నా అవిద్యా కల్పితాంశమే లోకమున కర్తయును భోక్తయును అగు జీవుడని ప్రసిద్ధి.[1] ఇతడే, సుషుప్తి ప్రళయకాలముల ప్రకృతియందు లీనములైన ఇంద్రియపంచకమును మనస్సును[2] మరల సంసారోపభోగార్థము ఆకర్షించుచున్నాడు. [సుషుప్తి ప్రళయముల నా అంశమగు జీవుడు నన్నే పొందుచున్నను, సప్రకృతికుడ నగు నాయందు లీనుడగును. ఇట్టివారు 'అవ్యక్తమునుండి మరల ప్రభవించుచున్నారు' (౮-౧౮) అని చెప్పబడినది. కనుక, అవిద్వాంసుడు మరల సంసారమునకు వెలువడుచు, ప్రకృతియందు లీనములై యున్న స్వోపాధిభూతములగు ఇంద్రియములను ఆకర్షించుచున్నాడు. శుద్ధస్వరూపప్రాప్తి నందిన విద్వాంసుడు, బ్రహ్మపదప్రాప్తియే పునర్జన్మనాశక మని చెప్పినరీతిగ, తిరిగి రాడు.] ౮

[ఆకర్షించినపిదప, ఏమొనర్చుచున్నాడు? — చెప్ప

---

[1] ఇట జీవుడు బ్రహ్మాంశమని చెప్పబడినది. సప్తమాధ్యాయ-పంచమశ్లోకమున జీవుడు బ్రహ్మముయొక్క పరాప్రకృతి యనగా, శక్తి యని చెప్పబడినది. దీని సమంజసత్వ మెట్లనిన: అగ్నికణము అగ్ని అంశమైనట్లు, జీవుడు బ్రహ్మాంశము కాదు, శక్తి యను అభిప్రాయముతోడనే అంశశబ్దము వ్యవహారింపబడినది. కనుక, జీవుడు బ్రహ్మమే.

[2] కర్మేంద్రియములను, ప్రాణమును అని భావము.

[3] అపి చ స్మర్య[illegible]

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రోత్రం చక్షుః స్పర్శనం చ రసనం ఘ్రాణమేవ చ,
అధిష్ఠాయ మనశ్చాయం విషయానుపసేవతే. ౯

చ అపి (మఱియు, ఎప్పుడు) ఉత్క్రామతి (త్యజించునో) [అప్పుడు] వాయుః (వాయువు) ఆశయాత్ (ఆధారమునుండి, పుష్పాదులకోశమునుండి) గంధాన్ ఇవ (సుగంధమును గ్రహించునట్లు) ఏతాని (ఈ ఇంద్రియములను) గృహీత్వా (గ్రహించి) సంయాతి (వెలువడుచున్నాడు). ౮

అయమ్ (ఈ దేహి, జీవాత్మ) శ్రోత్రమ్ (కర్ణమును) చక్షుః (నేత్రమును) స్పర్శనమ్ (త్వక్కును) రసనం చ (జిహ్వను) ఘ్రాణం ఏవ చ (నాసికను) మనః చ (మనస్సును) అధిష్ఠాయ (అధిష్ఠించి, ఆశ్రయించి) విషయాన్ (రూపరసాది విషయములను) ఉపసేవతే (ఆస్వాదించుచున్నాడు). ౯

బడుచున్నది:] వాయువు పుష్పాదుల ఆధారకోశమునుండి గంధము నాహరించునట్లు, జీవుడు కర్మవశమున శరీరాంతరమును పొందునప్పుడు,[౧] పూర్వశరీరమునుండి మనస్సును ఇంద్రియములను తన వెంట దీసికొని[౨] పోవుచున్నాడు. అనగా, పూర్వదేహమునందలి ఇంద్రియాదులే నూతన శరీరమున ప్రవేశించుచున్నవి. ౮

[ఆ ఇంద్రియములను పేర్కొనుచు, వాని ప్రయోజనము చెప్పబడుచున్నది:] జీవాత్మ (దేహమున) శ్రోత్ర

---

౧ (అ) ఆత్మేంద్రియమనోయుక్తం భోక్తేత్యాహుర్మనీషిణః,
—కఠ. ఉ. ౧. ౩. ౪.

(ఆ) యోనిమన్యే ప్రపద్యంతే శరీరత్వాయ దేహినః,
స్థాణుమన్యేఽనుసంయంతి యథా కర్మ యథా శ్రుతమ్.
—కఠ. ఉ. ౨. ౨. ౭.

౨ ఈ విషయమంతయును బృహ. ఉ. ౪. ౪. న చక్కగ వివరింపబడినది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

 CC-0. In Public Domain. Digitized by eGangotri

ఉత్క్రామంతం స్థితం వాపి భుంజానం వా గుణాన్వితమ్,
విమూఢా నానుపశ్యంతి పశ్యంతి జ్ఞానచక్షుషః. ౧౦
యతంతో యోగిన శ్చైనం పశ్యం త్యాత్మ న్యవస్థితమ్,
యతంతో ఽప్యకృతాత్మానో నైనం పశ్యం త్యచేతసః. ౧౧

ఉత్క్రామంతమ్ (దేహాంతరమునకు చనుచున్నవాడును) స్థితమ్ (శరీరమునందు వెలయుచున్నవాడును) భుంజానం వా (విషయముల అనుభవించుచున్నవాడును) గుణాన్వితమ్ వా అపి (గుణములగూడినవాడును అగు) [జీవుని] విమూఢాః (మూఢులు) న అనుపశ్యంతి (చూడజాలరు) జ్ఞాన-చక్షుషః (జ్ఞానదృష్టికలవారు) పశ్యంతి (చూడగలరు). ౧౦

యతంతః (సమాహిత-చిత్తులగు) యోగినః (యోగులు) ఏనమ్ (ఈ ఆత్మను) ఆత్మని (స్వీయమగు బుద్ధియందు) అవస్థితమ్ (సాక్షిరూపమున త్వక్చక్షుర్జిహ్వాఘ్రాణేంద్రియముల నాశ్రయించి, శబ్ద స్పర్శ రూప రస గంధములను విషయపంచకమును మనస్సాహాయ్యముతో భోగించుచున్నాడు. ౯

[శరీరవ్యతిరిక్తుడగు జీవుని అందఱును కనుగొనజాలకున్నారేమి? అనిన:] దేహాంతరమున కరుగువాడును, శరీరమున వెలయువాడును, విషయముల భోగించువాడును, త్రిగుణపరిణామములగు సుఖదుఃఖమోహములతో కూడువాడును అగు జీవాత్మను మూఢు[౧] లెఱుంగజాలకున్నారు; ఏలయన, వారి మనస్సు విషయాకర్షణచేత బహిర్ముఖముగనున్నది. కాని, అంతర్ముఖులగు వారు,[౨] జ్ఞానచక్షువుతో ఆ జీవాత్మను దర్శించుచున్నారు. ౧౦

[అందఱకును ఈ దర్శనము సాధ్యము కాదు,

౧ దేహాత్మవాదులగు నాస్తికులు.
౨ ఆత్మానాత్మవివేకమను సాధనసంపత్తికల ముముక్షువులు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

య దాదిత్యగతం తేజో జగ ద్భాసయతే ఽఖిలమ్,
య చ్చంద్రమసి య చ్చాగ్నౌ త త్తేజో విద్ధి మామకమ్.

వెలయువానిని) పశ్యంతి (చూచుచున్నారు) యతంతః అపి (ప్రయత్నించుచుండినను) అకృత-ఆత్మానః (అశుద్ధచిత్తులగు) అచేతసః (అవివేకులు) ఏనమ్ (ఈ ఆత్మను) న పశ్యంతి (దర్శింపజాలరు). ౧౧

ఆదిత్య-గతమ్ (సూర్యునియందుండు) యత్ (ఏ) తేజః (తేజస్సు) అఖిలమ్ జగత్ (విశ్వము నంతటిని) భాసయతే (ప్రకాశింపజేయుచున్నదో) చంద్రమసి చ (మఱియు, చంద్రునియందు) యత్ (ఏ తేజమున్నదో) అగ్నౌ చ (అగ్నియందును) యత్ (ఏ తేజమున్నదో) తత్ (ఆ) తేజః (జ్యోతిని) మామకమ్ (నాదిగ) విద్ధి (తెలిసికొనుము). ౧౨

వివేకముగలవారియందుకూడ కొందఱే చూడగలుగుచున్నారు.] ధ్యానాభ్యాసరతులగు యోగులు స్వీయమగు బుద్ధియందు సాక్షిరూపమున నున్న ఈ ఆత్మను చూచుచున్నారు, కాని, శాస్త్రాదుల నభ్యసించుచున్నను అశుద్ధచిత్తులగు మందమతులు ఈ ఆత్మను దర్శింపజాలరు.[1] ౧౧

[పరమపదమును, దానిని బొందు ఉపాయమును, తత్ఫలమగు అపునరావృత్తియును, సంసారి స్వరూపమును వర్ణింపబడినవి; ఇక పరమేశ్వరుని అనంతశక్తియుతునిగ నిరూపించుచున్నాడు:] సూర్యచంద్రాగ్నులయందుండి జగత్తు నంతటిని ప్రకాశింపచేయుచున్న తేజము నాదియే యని ఎఱుగుము. (ముం. ఉ. ౨-౨-౧౦ చూ:) ౧౨

---

౧ శ్రుత్వాప్యేనం వేద న చైవ కశ్చిత్. —గీ: ౨-౨౯.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గా మావిశ్య చ భూతాని ధారయా మ్యహ మోజసా,
పుష్ణామి చౌషధీః సర్వాః సోమో భూత్వా రసాత్మకః. ౧౩
అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహ మాశ్రితః,
ప్రాణాపానసమాయుక్తః పచా మ్యన్నం చతుర్విధమ్. ౧౪

అహమ్ (నేను) ఓజసా (ఐశ్వరమగు శక్తి చేత) గామ్ (పృథివిని) ఆవిశ్య (ప్రవేశించి) భూతాని (చరాచరములగు భూతములను) ధారయామి (ధరించుచున్నాడను) చ (మఱియు) రస-ఆత్మకః (రసస్వరూపినగు) సోమః భూత్వా (చంద్రుడనై) సర్వాః ఓషధీః (వ్రీహియవాదులగు ఓషధులను) పుష్ణామి (పోషించుచున్నాడను). ౧౩

అహమ్ (నేను) వైశ్వానరః భూత్వా (జఠరాగ్నినై) ప్రాణినామ్ (జీవుల) దేహమ్ (శరీరమును) ఆశ్రితః (ఆశ్రయించి) ప్రాణ-అపాన-సమాయుక్తః (ప్రాణాపానవాయువులతోఁగూడి) చతుర్విధమ్ (భక్ష్య, భోజ్య, లేహ్య, చోష్యములను నాల్గువిధములగు) అన్నమ్ (అన్నమును) పచామి (పచనమొనర్చుచున్నాను). ౧౪

నేను ఈశ్వర శక్తిచేత పృథివియందు ప్రవేశించి చరాచర భూతముల నన్నిటిని ధరించుచున్నాడను; మఱియు, రసమయుడగు చంద్రుడనై వ్రీహియవాదులగు ఓషధులను[౧] పోషించుచున్నాడను. (గీ : ౧౩-౧౭ చూ:) ౧౩

నేను జఠరాగ్నిరూపమున ప్రాణులదేహమును సమాశ్రయించి ప్రాణాపానవాయువులతోఁగూడి, భక్ష్య, భోజ్య, లేహ్య, చోష్యములను[౨] చతుర్విధాహారములను పచనమొనర్చుచున్నాడను. (బృహ. ఉ. ౭-౯-౧ చూ:) ౧౪

---

౧ పంటనొసగి ఎండిపోవునవి.

౨ పళ్లతోఁ గొఱికి తినబడు అపూపాదులు భక్ష్యములు. నాలుక చేతనే గ్రహింపబడి మ్రింగబడు పాయసాదులు భోజ్యములు. నాలుక

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సర్వస్య చాహం హృది సన్నివిష్టో
మత్తః స్మృతి ర్జ్ఞాన మపోహనం చ,
వేదై శ్చ సర్వై రహ మేవ వేద్యో
వేదాంతకృ ద్వేదవి దేవ చాహమ్. ౧౫

అహమ్ (నేను) సర్వస్య చ (ఆబ్రహ్మస్తంబపర్యంతముగల ప్రాణులందఱి) హృది (హృదయమందు) సన్నివిష్టః (ప్రవిష్టుడను) మత్తః (నానుండి) స్మృతిః (జ్ఞప్తి) జ్ఞానమ్ (జ్ఞానము) అపోహనమ్ చ (ఈ రెంటి విస్మృతియును) [కలుగుచున్నవి] సర్వైః వేదైః చ (వేదములు నాల్గింటిచేతను) అహమ్ ఏవ (నేనే) వేద్యః (తెలిసికొనబడదగినవాడను) వేద-అంత-కృత్ (వేదాంతసంప్రదాయ ప్రవర్తకుడను) వేద-విత్ చ (వేదార్థవేత్తనుగూడ) అహమ్ ఏవ (నేనే). ౧౫

నేను ఆ బ్రహ్మస్తంబపర్యంతముగల ప్రాణుల హృదయములయందు [అంతర్యామిరూపమున] వెలయుచున్నాడను. నానుండియే[1] [పూర్వానుభూతార్థ విషయముల] స్మృతి,[2] [విషయేంద్రియ - సంయోగజమగు] జ్ఞానము, వీని విస్మృతియును గలుగుచున్నవి. వేదచతుష్టయముచేత [ఆయా దేవతారూపముల] తెలియ

మీద వేసికొని, రసాస్వాదన మొనర్చుచు క్రమముగ ద్రవమొనర్పబడి, మ్రింగబడు బెల్లము మొదలైనవి లేహ్యములు. పళ్లతో నమలి రసాంశమును గ్రహించి, పారవేయబడు చెఱకు మున్నగునవి చోష్యములు. ఇవియే చర్వ్య, పేయ, లేహ్య, చోష్యములనిగూడ చెప్పబడుచున్నవి.

[1] నేను సర్వకర్మాధ్యక్షుడనని భావము.

[2] స్మృతి ఈ జన్మమునకును, పూర్వజన్మమునకును సంబంధించినది. దేశకాలములచేత వ్యవహితములు (దూరస్థములు) ను అవ్యవహితములు (నికటస్థములు) ను అగు వస్తువులనుగూర్చిన జ్ఞానము. ఈ స్మృతి, జ్ఞానములును, వాని విలోపమును ధర్మాధర్మములచేత కలుగుచున్నవి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ద్వా విమౌ పురుషౌ లోకే క్షర శ్చాక్షర ఏవ చ,
క్షరః సర్వాణి భూతాని కూటస్థో ఽక్షర ఉచ్యతే. ౧౬

క్షరః (క్షరుడు) అక్షరః చ (అక్షరుడును) ఇమౌ (అను ఈ) ద్వౌ (ఇరువురు) పురుషౌ ఏవ చ (పురుషులే) లోకే (జగత్తున) [ప్రసిద్ధులు] క్షరః (వినాశియగు పురుషుడే) సర్వాణి భూతాని (సమస్త భూతములనియు), అక్షరః (అవినాశియగు పురుషుడు) కూటస్థః (కూటరూపమున, మాయారూపమున స్థితుడు అని) ఉచ్యతే (చెప్పబడుచున్నది). ౧౬

నగునది నేనే. వేదాంతసంప్రదాయప్రవర్తకుడనగు జ్ఞానగురుడను, వేదాంతవేత్తనుగూడ నేనే యని గ్రహింపుము. (గీ: ౧౩-౧౭. కఠ. ఉ. ౧-౨-౧౫ చూ:) ౧౫

(శ్లోకచతుష్టయమున విశిష్టోపాధికృతమగు భగవద్విభూతి సంక్షేపముగ వర్ణింపబడినది. ఇక, క్షరాక్షరోపాధి విభాగ మొనర్చి, తదతీతమగు నిరుపాధిస్వరూపము వ్యాఖ్యాతమగుచున్నది:) ఈ జగత్తున క్షరాక్షరులను పురుషులిర్వురు[౧] ప్రసిద్ధులై యున్నారు. [బ్రహ్మాది స్థావరాంతములగు జడశరీరములు,] వినాశశీలమగు రూపజాతమంతయును క్షరపురుషుడు. [నిర్వికారుడగు చేతనభోక్త] మాయా శక్తియే కూటస్థుడగు అక్షరపురుషుడు.[౨] ౧౬

---

[౧] బ్రహ్మపురుషుని ఉపాధులగుటచే పురుషులనబడుచున్నారు.

[౨] (అ) భగవంతుని మాయాశక్తి; క్షరపురుషుని ఉత్పత్తికి బీజము —సంసార బీజము అనంతమగుటచేత అక్షరసంజ్ఞ.

(ఆ) ఇచ్చటి అక్షరశబ్దమునకు శ్రీశంకరులు మాయ యనియు, శ్రీధరులు జీవుడనియు అర్థ మొనర్చియున్నారు; కాని ౮-వ అధ్యాయమునందలి అక్షరశబ్దము బ్రహ్మవాచకము, ఇచ్చట పురుషోత్తముడు. అచ్చటి స్వభావ, అధ్యాత్మశబ్దములవలె ఇచ్చటి అక్షరపురుషుడు అని గమనించునది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఉత్తమః పురుష స్త్వన్యః పరమా త్మే త్యుదాహృతః,
యో లోకత్రయ మావిశ్య బిభ ర్త్యవ్యయ ఈశ్వరః. ౧౭
యస్మా త్క్షరమతీతో ఽహ మక్షరా దపి చోత్తమః
అతో ఽస్మి లోకే వేదే చ ప్రథితః పురుషోత్తమః. ౧౮

అన్యః తు (క్షరాక్షరులకంటె వేఱగు) ఉత్తమః పురుషః (పురుషోత్తముడు, బ్రహ్మము) పరమాత్మా ఇతి (పరమాత్మయని) ఉదాహృతః (చెప్పబడును) యః (ఎవడు, అతడు) అవ్యయః (అక్షయుడు) ఈశ్వరః (పాలకుడు) లోక-త్రయమ్ (భూర్భువస్సువర్లోకములను అనగా విశ్వము నంతటిని) ఆవిశ్య [తన మాయాశక్తిచేత] (ప్రవేశించి) [స్వరూపసత్త ననుగ్రహించుచు] బిభర్తి (పాలించుచున్నాడు). ౧౭

యస్మాత్ (ఎందువలన) అహమ్ (నేను) క్షరమ్ అతీతః (క్షరమునకు, అశ్వత్థమనబడు సంసార-మాయావృక్షమునకు అతీతుడనో) అక్షరాత్ అపి చ (అక్షరముకంటె, సంసారబీజభూతమగు శక్తికంటెనుగూడ) ఉత్తమః (శ్రేష్ఠుడనో) అతః (అందువలన) లోకే (లోకమునను) వేదే చ (వేదమునను) పురుషోత్తమః (పురుషోత్తముడనని) ప్రథితః (ప్రసిద్ధుడను) అస్మి (అయితిని). ౧౮

ఈ క్షరాక్షరులకంటె వేఱగు పరమాత్మ[1] ఉత్తమపురుషుడు (పురుషోత్తముడు) అనబడుచున్నాడు; అక్షయమగు ఈ బ్రహ్మమే విశ్వమున (తనమాయాశక్తివలన) ప్రవేశించి, (అన్నిటికిని స్వరూపసత్త ననుగ్రహించుచు) పరిపాలించుచున్నది. (భా. ౧౧-౬-౧౫ చూ:) ౧౭

నేను క్షరా[2]క్షర[3]ములు రెండింటికిని అతీతుడను

[1] అచేతనుడగు క్షరునికంటె విలక్షణమగు ఆత్మ యగుటచేతను, చేతనుడగు జీవునికంటె పరుడగుటచేతను పరమాత్మ.

[2] క్షరము = అశ్వత్థమనబడు సంసార-మాయావృక్షము.

[3] అక్షరము = క్షరమునకు బీజభూతమగు మాయాశక్తి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

యో మా మేవ మసంమూఢో జానాతి పురుషోత్తమమ్,
స సర్వవి ద్భజతి మాం సర్వభావేన భారత. ౧౯

భారత (అర్జునా,) ఏవమ్ (ఇట్లు) యః (ఎవడు) అసంమూఢః (అభిమాన రహితుడై) పురుషోత్తమమ్ (పరబ్రహ్మమునగు) మామ్ (నన్ను) జానాతి (ఎఱుగునో) సః (అతడు) సర్వభావేన (సర్వాత్మనా) మామ్ (నన్ను) భజతి (భజించును) [పిదప] సర్వవిత్ (సర్వజ్ఞుడు) [భవతి] (అగును). ౧౯

అనఘ (పాపరహితా,) ఇతి (ఇట్లు) ఇదమ్ (ఈ) గుహ్యతమమ్ (అత్యంతము రహస్యమగు) శాస్త్రమ్ (శాస్త్రము) మయా (నాచేతను) ఉక్తమ్ (చెప్పబడినది) భారత (అర్జునా,) ఏతత్ (దీనిని) బుద్ధ్వా (తెలిసికొనిన) బుద్ధిమాన్ (జ్ఞానియును) కృతకృత్యః చ (కృతార్థుడును) (ప్రపంచాతీతుడను) అగుటచే వేదములు లోకములు౧ను నన్ను పురుషోత్తముం౨డనుచున్నవి. ౧౮

భారత, ఎవ డీరీతిగ (స్థూలసూక్ష్మకారణశరీరముల) అభిమానమును వీడి, పురుషోత్తముడనగు నన్ను (ఆత్మరూపమున) ఎఱుగుచున్నాడో, అతడు నాయం దనురక్తుడై సర్వభావముల నన్నే భజించుచున్నాడు; పిదప సర్వజ్ఞత్వమును బొందుచున్నాడు. ౧౯

---

౧ కావ్యములు, భక్తులు.

౨ (అ) దివ్యః హ్యమూర్తః పురుషః అక్షరాత్పరతః పరః.

—ముం. ఉ. ౨. ౧. ౨.

(ఆ) ఏవ మేవ ఏషః సంప్రసాదః అస్మా చ్ఛరీరా త్సముత్థాయ పరంజ్యోతి రుపసంపద్య స్వేన రూపేణ అభినిష్పద్యతే స ఉత్తమః పురుషః.

—ఛాం. ఉ. ౮-౧౨-౩.

(ఇ) మహతః పర మవ్యక్త మవ్యక్తా త్పురుషః పరః,
పురుషా న్న పరం కించి త్సా కాష్ఠా సా పరా గతిః.

—కఠ. ఉ. ౧-౩-౧౧.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఇతి గుహ్యతమం శాస్త్ర మిద ముక్తం మ యానఘ,
ఏత ద్బుద్ధ్వా బుద్ధిమా న్స్యా త్కృతకృత్య శ్చ భారత.

ఇతి శ్రీమహాభారతే భీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతా సూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
పురుషోత్తమయోగో నామ పంచదశో ఽధ్యాయః ॥౧౫॥

స్యాత్ (అగును). ౨౦

అనఘా, నేను నీ కీ గుహ్యతమమగు శాస్త్రమును[1] జెప్పితిని. భారతా, ఈ తత్త్వము నెఱిగిన యోగి బుద్ధిమంతుడును,[2] (జ్ఞానియును) కృతకృత్యుడును[3] అగును. ౨౦

సంసారశాఖినం ఛిత్వా స్పష్టం పంచదశే విభుః,
పురుషోత్తమయోగాఖ్యే పరంపద ముపాదిశత్.

సంసారవృక్షమును ఛేదించి భగవంతుడు స్పష్టముగ ఈఅధ్యాయమున పరమపదమునుగుఱించి ఉపదేశించినాడు.

శ్లోకసంఖ్య—౨౦. మొదటినుండి (౫౫౦ + ౨౦ =) ౫౭౦.

---

[1] శాస్త్రము=పంచదశాధ్యాయము. శాస్త్రశబ్దము సమస్తగీతా శాస్త్రపరమయినను, ఈ అధ్యాయము వేదార్థనిహితమును, గీతాసారమును అగుటవలన శాస్త్రసంజ్ఞ.

[2] బుద్ధి యనగా బ్రహ్మబుద్ధి, విషయబుద్ధి కాదు. బ్రహ్మ మెఱుగబడిననే సర్వ మెఱుంగబడును, ఇక తెలిసికొనదగినది మిగులదు, బ్రహ్మజ్ఞుడు సర్వజ్ఞుడు. 'కస్మిన్నుభగవో విజ్ఞాతే సర్వమిదం విజ్ఞాతం భవతీతి' (ముం. ఉ. ౧. ౧. 3.) 'భగవంతుడా, దేని నెఱిగిన సమస్తమును జ్ఞాతమగును?' అని ప్రశ్న. ఉత్తరము - బ్రహ్మము నెఱిగిన సర్వజ్ఞుడగును అని.

[3] (అ) అర్జునుడు భగవంతునికడ పరమార్థతత్త్వమును వినినందువలన కృతార్థుడైనాడు. ఏలయన, ఇదియే పురుషార్థమునకు సమాప్తి. 'సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే' (౪-33).

(ఆ) తదాత్మతత్త్వం ప్రసమీక్ష్య దేహీ,
ఏకః కృతార్థో భవతే వీతశోకః. — శ్వే. ఉ. ౨. ౧౪.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

షోడశాధ్యాయము

దైవాసుర సంపద్విభాగ యోగము

ఆసురీం సంపదం త్యక్త్వా దైవీ మే వాశ్రితా నరాః,
ముచ్యంత ఇతి నిర్ణేతుం తద్వివేకో ఽథ షోదశే.*

శ్రీ భగవానువాచ :

అభయం సత్త్వంశుద్ధి ర్జ్ఞానయోగవ్యవస్థితిః,
దానం దమ శ్చ యజ్ఞ శ్చ స్వాధ్యాయ స్తప ఆర్జవమ్.

శ్రీభగవాన్ (శ్రీకృష్ణుడు) ఉవాచ (పల్కెను):—అభయమ్ (భయములేకుండుట) సత్త్వ-సంశుద్ధిః (త్రికరణశుద్ధి) జ్ఞానయోగ-వ్యవస్థితిః (జ్ఞాననిష్ఠ, యోగనిష్ఠ) దానమ్ (దానము) దమః చ (బాహ్యేంద్రియ

[పూర్వాధ్యాయాంతమున దీనినెఱిగిన, జ్ఞానియై కృతకృత్యతను బొందును (౧౫-౨౦) అని చెప్పబడినది. ఈ తత్త్వము నెట్టివాడు గ్రహింపగలడు ? అను ప్రశ్న ఉదయించుట సహజము. కనుక, అధికారిని అనధికారిని నిర్ణయింప, అధికారికి విశేషణములగు దైవీసంపదను వర్ణించుచు]

శ్రీ భగవానుడు పల్కెను : భయరహితత్వము, భావశుద్ధి,° జ్ఞానయోగ-నిష్ఠ,⌐ దానము, బాహ్యేంద్రియ సంయమము,

* ఆసురీసంపదను విడచి దైవీసంపదను గ్రహించినవారికే ముక్తి—కనుక ఈ అధ్యాయమున నవి వర్ణింపబడును.

° చెప్పునది చేయునది ఒకటిగ నుండుట.

⌐ శాస్త్రాచార్యోపదేశము ననుసరించి బ్రహ్మాత్మాదుల నెఱుగుట = జ్ఞానము ఇంద్రియసంయమము, ఏకాగ్రతవలన పూర్వోక్తరీతిగ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అహింసా సత్య మక్రోధ స్త్యాగః శాంతి రపైశునమ్,
దయా భూతే ష్వలోలు_త్త్వం మార్దవం హ్రీ రచాపలమ్.

సంయమము) యజ్ఞః చ (యజ్ఞము) స్వాధ్యాయః (బ్రహ్మయజ్ఞము) తపః (తపస్సు) ఆర్జవమ్ (ఋజుప్రవర్తనము, సరళత). ౧

అహింసా (ప్రాణులను పీడింపకుండుట) సత్యమ్ (అప్రియమును, అనృతమును విడచి నిజమగుదానిని చెప్పుట) అక్రోధః (వివిధకారణముల వలన కలిగెడు కోపము నణచుకొనుట) త్యాగః (సన్న్యాసము) శాంతిః (చిత్తోపరతి) అపైశునమ్ (ఇతరుల దోషములను వెల్లడిచేయకుండుట) భూతేషు దయా (ప్రాణులయెడ దయ) అలోలుప్త్వమ్ (విషయములు ఎదుటనున్నను చలింపకుండుట) మార్దవమ్ (మృదుత్వము, అక్రౌర్యము) హ్రీః (దుష్కార్యములు, దుశ్చింతలనిన సిగ్గు) అచాపలమ్ (వ్యర్థకార్యముల నొనర్పకుండుట). ౨

అధికారము ననుసరించి దర్శపూర్ణమాసాదియజ్ఞముల నాచరించుట, బ్రహ్మయజ్ఞము, తపస్సు, ఋజుప్రవర్తనము— ౧

ప్రాణులను పీడింపకుండుట, అప్రియమును అనృతమును విడచి నిజమగుదానిని వచించుట, వివిధకారణముల గలుగు కోపమును అణచుకొనుట, సన్న్యాసము,[1] చిత్తోపరతి, ఇతరుల దోషములను వెల్లడిచేయకుండుట, ప్రాణులయెడ దయ, విషయములు ఎదుటనున్నను చలింపకుండుట, మృదు

గ్రహించిన వస్తువును సాక్షాత్కార మొనర్చుకొను ప్రయత్నము = యోగము. ఈ రెంటియందు నెలకొనియుండుట నిష్ఠ = వ్యవస్థితి.

అభయము, సత్త్వసంశుద్ధి, జ్ఞానయోగవ్యవస్థితి— ఈ మూడును ప్రధానములగు దైవీసంపదలు.

[1] దానమునుగురించి మొదటి శ్లోకముననే చెప్పియుండుటచే ఇచ్చటి త్యాగశబ్దమునకు సన్న్యాసమనియే అర్థము చెప్పుట యుక్తము. —శ్రీశంకరులు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తేజః క్షమా ధృతిః శౌచ మద్రోహో నాతిమానితా,
భవంతి సంపదం దైవీ మభిజాతస్య భారత. ౩
దంభో దర్పో ఽభిమాన శ్చ క్రోధః పారుష్య మేవ చ,
అజ్ఞానం చాభిజాతస్య పార్థ సంపద మాసురీమ్. ౪

తేజః (ప్రతిభ) క్షమా (పరాభవము కల్గినను కోపమురాకుండుట) ధృతిః (దుఃఖముల నవసాదమును జెందక ధైర్యమును వహించుట) శౌచమ్ (బాహ్యాభ్యంతరశుద్ధి) అద్రోహః (వైరభావము లేకుండుట) న అతిమానితా (ఎక్కువగ పూజింపదగినవాడనను భావము లేకుండుట) [అనునవి] భారత (అర్జునా,) దైవీమ్ (దేవతాయోగ్యమగు, సాత్త్వికమగు) సంపదమ్ (స్థితికి) అభిజాతస్య (అర్హుడై పుట్టినవానికి) భవంతి (కలుగుచున్నవి). ౩

పార్థ (అర్జునా,) దంభః (కపటమగు ధర్మాచరణము, ధర్మధ్వజిత్వము) దర్పః (విద్యాధన జననిమిత్తమగు గర్వము) అభిమానః చ (అతిపూజ్యత్వాభిమానము, అహంకారము) క్రోధః (కోపము) పారుష్యం ఏవ చ (నిష్ఠురత్వమును) అజ్ఞానం చ (మఱియు, కర్తవ్యాకర్తవ్య-అవివేకత్వము, కుకార్యములు కుచింతలనిన సిగ్గు, వ్యర్థకార్యముల నొనర్పకుండుట___ ౧

ప్రతిభ, పరాభవము కల్గినను కోపము రాకుండుట, దుఃఖముల నవసాదమును జెందక ధైర్యమును వహించుట, బాహ్యాభ్యంతరశుద్ధి, వైరభావము లేకుండుట, ఎక్కువగ పూజింపదగినవాడనను భావము లేకుండుట అను గుణములుఁ భారతా, దేవయోగ్యమగు సాత్త్వికస్థితిని బొందెడి యోగ్యతతో జన్మించినవారికి కలుగుచున్నవి. ౩

పార్థా, రాక్షసమగు స్థితిని బొంద జన్మించినవారి

---

౧ ఇరువదియా[illegible]

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

దైవీ సంపద్విమోక్షాయ నిబంధా యాసురీ మతా,
మా శుచః సంపదం దైవీ మభిజాతో ౽సి పాండవ. ౫
ద్వౌ భూతసర్గౌ లోకే ౽స్మి న్దైవ ఆసుర ఏవ చ,
దైవో విస్తరశః ప్రోక్త ఆసురం పార్థ మే శృణు. ౬

మును) ఆసురీమ్ (రాక్షసమగు) సంపదమ్ (సిరికి) అభి-జాతస్య (అర్హుడై పుట్టినవానికే) [భవంతి] (కలుగుచున్నవి). ౪

పాండవ (అర్జునా,) దైవీసంపద్ (దేవయోగ్యమగు సాత్త్విక సంపద) విమోక్షాయ (ముక్తికొఱకనియు) ఆసురీ (అసుర సంపద) నిబంధాయ (బంధముకొఱకనియు) మతా (తలంపబడినవి) మా శుచః (శోకింపకుము) దైవీం సంపదమ్ (దైవీసంపదకు) అభిజాతః అసి (యోగ్యుడవై జన్మించితివి). ౫

పార్థ (అర్జునా,) అస్మిన్ (ఈ) లోకే (జగత్తున) దైవః (దైవ స్వభావము) ఆసురః ఏవ చ (ఆసురస్వభావమునుగల) ద్వౌ (రెండు విధములగు) భూత-సర్గౌ (మనుష్యసృష్టి) [అయినది] దైవః (దైవ-సృష్టి) విస్తరశః (విస్తారముగ) ప్రోక్తః (చెప్పబడినది) ఆసురమ్ (అసుర-సృష్టిని) మే (నానుండి) శృణు (వినుము). ౬

యందు కపటమగు ధర్మాచరణము, (ధర్మధ్వజత్వము), విద్యాధనజననిమిత్తమగు గర్వము, అతిపూజ్యత్వాభిమానము, (హంకారము) కోపము, నిష్ఠురత్వము, కర్తవ్యాకర్తవ్య-అవివేకములు కలుగుచున్నవి. ౪

[ఈ రెంటి కార్యమును ప్రదర్శింపబడుచున్నది:] దైవసంపద సంసారబంధమునుండి విడివడుటకును, ఆసుర సంపద సంసారబంధమున పట్టువడుటకును కారణములని చెప్పబడుచున్నవి. అర్జునా, శోకింపకుము; నీవు దైవీసంపదకు యోగ్యుడవై జన్మించితివి. ౫

[అసురసంపదను సర్వాత్మనా వర్జింపదగును; కనుక

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ప్రవృత్తిం చ నివృత్తిం చ జనా న విదు రాసురాః,
న శౌచం నాపి చాచారో న సత్యం తేషు విద్యతే. ౭
అసత్య మప్రతిష్ఠం తే జగ దాహు రనీశ్వరమ్,
అపరస్పరసంభూతం కి మన్య త్కామహైతుకమ్. ౮

ఆసురాః (అసురస్వభావముగల) జనాః (జనులు) ప్రవృత్తిం చ (ధర్మప్రవృత్తిని) నివృత్తిం చ (అధర్మనివృత్తిని) న విదుః (ఎఱుగరు) తేషు (వారియందు) శౌచమ్ (శుచిత్వముకాని) ఆచారః (ఆచారము కాని) సత్యమ్ చ (సత్యముకాని) న విద్యతే (లేదు). ౭

తే (వారు) జగత్ (జగత్తు) అసత్యమ్ (వేదపురాణాది-ప్రమాణ రహితము) అప్రతిష్ఠమ్ (ధర్మాధర్మ వ్యవస్థారహితము) అనీశ్వరమ్ (కర్తృరహితము) కామ-హైతుకమ్ (కామమువలన గల్గినది) అపరస్పర సంభూతమ్ (స్త్రీపురుష సంభూతముకానిది) కిం అన్యత్ (వేఱేది యుండగలదు? అని) ఆహుః (పల్కిరి). ౮

నది వివరింపబడుచున్నది:—] అర్జునా, ఈ జగత్తున దైవ స్వభావసంపన్నులు, ఆసురస్వభావయుక్తులు అని రెండు విధములుగ మనుష్యులు సృష్టింపబడి యున్నారు.[1] దైవీ స్వభావసంపన్నుల విషయము విశదముగనే చెప్పితిని. ఇక, ఆసురస్వభావయుక్తులగువారినిగుఱించి చెప్పెదను, వినుము. (గీ: ౯-౧౨, ౧౩; ౭-౧౫ చూ:) ౬

అసురస్వభావము గలవారికి ధర్మమున ప్రవృత్తి కలుగదు; అధర్మమునుండి వారు నివృత్తులుకారు. వారికి శౌచ సత్యసదాచారము లుండవు. ౭

వారు ఈజగత్తును, వేదపురాణాదిప్రమాణశూన్యము

[1] ద్వయా హ వై ప్రాజాపత్యా దేవాశ్చ అసురాశ్చ.
—బృహ. ఉ. ౧. ౩. ౧.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఏతాం దృష్టి మవష్టభ్య నష్టాత్మానో ఽల్పబుద్ధయః,
ప్రభవం త్యుగ్రకర్మాణః క్షయాయ జగతో ఽహితాః. ౯
కామ మాశ్రిత్య దుష్పూరం దంభమానమదాన్వితాః,
మోహా ద్గృహీత్వా ఽసద్గ్రాహా న్ప్రవర్తంతే ఽశుచివ్రతాః.

ఏతామ్ (ఈ) దృష్టిమ్ (మతమును) అవష్టభ్య (ఆశ్రయించి) నష్ట-ఆత్మానః (సాధనచ్యుతులును) ఉగ్ర-కర్మాణః (క్రూరకర్ములును) అహితాః (కీడు కలిగించువారును) అల్ప-బుద్ధయః (నీచమతులును అగువారు) జగతః (జగత్తుయొక్క) క్షయాయ (వినాశముకొఱకు) ప్రభవంతి (పుట్టుచున్నారు). ౯

† దుష్పూరమ్ (నిండింపబడరాని. అంతులేని) కామమ్ (కామమును) ఆశ్రిత్య (ఆశ్రయించి) దంభ-మాన-మద-అన్వితాః (దంభాభిమానమదయుక్తులై) మోహాత్ (అవివేకమున) అసద్-గ్రాహాన్ (అశుభనిశ్చయములను) గృహీత్వా (గ్రహించి) అశుచి-వ్రతాః (అశుద్ధములగు వ్రతముల బూని) ప్రవర్తంతే (ప్రవర్తిల్లుచున్నారు). ౧౦

(అసత్యము) ధర్మాధర్మవ్యవస్థాశూన్యము (ప్రతిష్ఠా రహితము), కర్తయును ఫలదాతయును అగు ఈశ్వరుడు లేనిది, (అనీశ్వరము) కామవశమున స్త్రీపురుషసంయోగమును పురస్కరించుకొని ఉత్పన్నమైనది అనియు, మఱి దీనికి ఇతర కారణము లేవియును లేవనియు చెప్పెదరు. ౮

ఇట్టి నాస్తికదృష్టి నవలంబించి, పరలోకసాధనచ్యుతులును, క్రూరకర్ములును, అపకారులును, అల్పబుద్ధులును అగు వారు, ప్రపంచవినాశముకొఱకే పుట్టుచున్నారు.

దంభాభిమానమదయుక్తులై, అపరిమితమగు కామము

† మహాశనో మహాపాప్మా—గీ. ౩-౩౭ చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

చింతా మపరిమేయాం చ ప్రలయాంతా ముపాశ్రితాః,
కామోపభోగపరమా ఏతావ దితి నిశ్చితాః. ౧౧
ఆశాపాశశతై ర్బద్ధాః కామక్రోధపరాయణాః,
ఈహంతే కామభోగార్థ మన్యాయే నార్థ సంచయాన్. ౧౨

ప్రలయ-అంతామ్ (మృతినందువఱకు) అపరిమేయాం చ (పరిమితి లేని) చింతామ్ (చింతను) ఉపాశ్రితాః (ఆశ్రయించి) కామ-ఉప-భోగ-పరమాః (కామభోగ పరాయణులై) ఏతావత్ (ఇదియే పరమపురుషార్థము) ఇతి (అని) నిశ్చితాః (నిశ్చయించినవారు). ౧౧

ఆశా-పాశ-శతైః (పరశ్శతములగు ఆశాపాశముల చేత) బద్ధాః (బంధింపబడి) కామ-క్రోధ-పరాయణాః (కామక్రోధముల కధీనులై) కామ-భోగ-అర్థమ్ (విషయములను భోగింప) అన్యాయేన (చెడుఉపాయముల) అర్థ-సంచయాన్ (ధనరాసులను) ఈహంతే (కోరుచున్నారు). ౧౨

నాశ్రయించి, అవివేకముతో [ఈ మంత్రమున ఆదేవత నారాధించి మహానిధుల బొందెదను అను] అశుభనిశ్చయములుగలవారై, [మద్యమాంసాదిపూర్వకముగ క్షుద్రదేవతల నారాధించుచు] అపవిత్రములగు వ్రతముల నొనర్చుచున్నారు. ౧౦

వారు మృతినందువఱకు ఎనలేని చింతను బొందుచు, కామభోగమే పరమపురుషార్థము అనియు దానికి మించినదేమియును లేదనియు నమ్ముదురు[1]. ౧౧

వారు అసంఖ్యములగు ఆశాపాశముల బద్ధులై,

---

[1] కామ ఏవైకః పురుషార్థః. (కామ మొక్కటియే పురుషార్థము). చైతన్యవిశిష్టః కాయః పురుషః. (చేతనతోగూడిన శరీరమే పురుషుడు).
— బార్హస్పత్యసూత్రము, శ్రీధరధృతము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఇద మద్య మయా లబ్ధ మిదం * ప్రాప్స్యే మనోరథమ్,
ఇద మ స్తీద మపి మే భవిష్యతి పున ర్ధనమ్. ౧౩
అసౌ మయా హతః శత్రు ర్హనిష్యే చాపరా నపి,
ఈశ్వరో ఽహ మహం భోగీ సిద్ధో ఽహం బలవాన్ సుఖీ.

అద్య (నేడు) మయా (నాచేత) ఇదమ్ (ఇది) లబ్ధమ్ (సంపాదింపబడినది) ఇదమ్ (ఈ) మనోరథమ్ (కోరికను) ప్రాప్స్యే (పొందగలను) ఇదమ్ (ఈ ధనము) అస్తి (ఉన్నది) పునః (మరల) మే (నాకు) ఇదమ్ (ఈ) ధనం అపి (ధనముకూడ) భవిష్యతి (రాగలదు). ౧౩

అసౌ (ఈ) శత్రుః (విరోధి) మయా (నాచే) హతః (చంపబడినాడు) అపరాన్ అపి చ (మిగిలినవారినిగూడ) హనిష్యే (చంపుదును) అహమ్ (నేను) ఈశ్వరః (శక్తిమంతుడను) అహమ్ (నేను) భోగీ (భోగిని) అహమ్ (నేను) సిద్ధః (పురుషార్థసంపన్నుడను) బలవాన్ (బలవంతుడను) సుఖీ (సుఖవంతుడను). ౧౪

కామక్రోధములకు లోబడి, విషయభోగముల ననుభవింప, [చౌర్యాది] అసదుపాయముల నవలంబించి ధనమును కూడబెట్ట యత్నింతురు. ౧౨

[వారి మనోరాజ్యమును వర్ణించి, నరకప్రాప్తిని చెప్పుచున్నాడు] 'నేడు నాకిది లభించినది, ఈ మనోరథము ముందు చేకూరగలదు, ఈధనము నాకున్నది, ఇంత ధనము రాగలదు; ౧౩

'ఈ శత్రువును చంపితిని, మిగిలినవారినిగూడ చంపుదును. నేను ప్రభుడను, భోగిని, పురుషార్థసంపన్నుడను. బలవంతుడను, సుఖవంతుడను; ౧౪

* ఇమమ్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆఢ్యో ఽభిజనవా నస్మి కో ఽన్యో ఽ స్తి సదృశో మయా,
యక్ష్యే దాస్యామి మోదిష్య ఇ త్యజ్ఞానవిమోహితా. ౧౫
అనేకచిత్తవిభ్రాంతా మోహజాలసమావృతాః,
ప్రసక్తాః కామభోగేషు పతంతి నరకే ఽశుచౌ. ౧౬
ఆత్మసంభావితాః స్తబ్ధా ధనమానమదాన్వితాః,
యజంతే నామయజ్ఞై స్తే దంభే నావిధిపూర్వకమ్. ౧౭

ఆఢ్యః (ధనవంతుడను) అభిజనవాన్ (కులీనుడను) అస్మి (అయియున్నాను) మయా సదృశః (నాతో సముడగు) అన్యః (ఇతరుడు) కః (ఎవడు) అస్తి (కలడు?) యక్ష్యే (యజ్ఞమునొనర్తును) దాస్యామి (దానమొసగెదను) మోదిష్యే (ఆనందింతును) ఇతి (ఈరీతిగ) అజ్ఞాన-విమోహితాః (అవివేకముగ్ధులై)— ౧౫

అనేక-చిత్త-విభ్రాంతాః (పెక్కు సంకల్పములచేత విక్షిప్తచిత్తము గలవారై) మోహ-జాల-సమావృతాః (మోహజాలముచే ఆవృతులై) కామ-భోగేషు (విషయభోగముల) ప్రసక్తాః (ఆసక్తులై) అశుచౌ (మలినమగు) నరకే (నరకమున) పతంతి (పడుచున్నారు). ౧౬

ఆత్మ-సంభావితాః (ఆత్మశ్లాఘులై, తమ గొప్పతనమును తామే చెప్పుకొనుచు) స్తబ్ధాః (వినయరహితులై) ధన-మాన-మదాన్వితాః (ధనమున గలుగు అభిమానగర్వములతో గూడినవారై) తే (వారు, ఆ

'నేను ధనవంతుడను, సత్కులజాతుడను, నాకు సముడెవ్వడు?' యజ్ఞము నొనర్తును, దానమిచ్చెదను, ఆనందింతును,' అని అవివేకమోహితులై — ౧౫

పెక్కు సంకల్పములతో చిత్తము విక్షిప్తమునంద, మోహజాలముల తగుల్కొని, విషయభోగములయం దాసక్తులై అపవిత్రములగు నరకముల బడుచున్నారు. ౧౬

వారు ఆత్మశ్లాఘులై, ఐశ్వర్యమదగర్వమునందుచు,

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అహంకారం బలం దర్పం కామం క్రోధం చ సంశ్రితాః,
మా మాత్మపరదేహేషు ప్రద్విషంతో ఽభ్యసూయకాః.

ఆసుర పురుషులు) దంభేన (కపటముతో) నామయజ్ఞైః (పేరునకు మాత్రమేయగు యజ్ఞములచేత) అవిధి-పూర్వకమ్ (విధిరహితముగ, శాస్త్రవిధి నుల్లంఘించుచు) యజంతే (యజ్ఞము నొనర్తురు). ౧౭

[వారు] అహంకారమ్ (సర్వానర్థములకును, సర్వదోషములకును మూలమగు అభిమానమును) బలమ్ (పరపీడాదాయకమగు శక్తిని) దర్పమ్ (ధర్మోల్లంఘన కారణమగు గర్వమును) కామమ్ (స్త్రీవిషయమగు రతిని) క్రోధం చ (ఇచ్ఛాప్రతిహతముకాగా కలుగు కోపమును) సంశ్రితాః (ఆశ్రయించి) ఆత్మ-పర-దేహేషు (స్వదేహమున పరదేహమున ఉన్న) మామ్ (నన్ను, ఈశ్వరుని) ప్రద్విషంతః (ద్వేషించుచు) అభ్యసూయకాః (సన్మార్గవర్తులగువారి గుణముల నిందించువారు) [అగుచున్నారు]. ౧౮

దంభముతో శాస్త్రవిధినుల్లంఘించుచు, పేరునకు మాత్రమేయగు యజ్ఞముల[1] నొనర్చుచున్నారు. ౧౭

వారు సర్వానర్థములకును సర్వదోషములకును మూలమగు అహంకారమును, పరపీడాకరమగు బలమును, ధర్మోల్లంఘనకారణమగు దర్పమును, స్త్రీవిషయమగు కామమును, ఇచ్ఛాప్రతిహతముకాగా కలిగెడు కోపమును ఆశ్రయించి, తమశరీరములలోను ఇతరుల శరీరములలోను (బుద్ధికిని, కర్మములకును సాక్షినై) వెలయుచున్న నన్ను (ఈశ్వరుని) ద్వేషించుచున్నారు — నా శాసనము నతిక్ర

[1] విహితములగు అంగములు, ఇతికర్తవ్యత లేనివి; ఈయన సోమయాజి అని చయనులు అని పేరు బొందుటకు. ఇచ్చట నిందింపబడినవి 'నామయజ్ఞములే' యని గుర్తించుకొననగును. 3-వ అధ్యాయమున యజ్ఞములు ప్రశంసింపబడియే యున్నవి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

 CC-0. In Public Domain. Digitized by eGangotri

తా నహం ద్విషతః క్రూరా న్సంసారేషు నరాధమాన్,
క్షిపా మ్యజస్ర మశుభా నాసురీ ష్వేవ యోనిషు. ౧౯
ఆసురీం యోనీ మాపన్నా మూఢా జన్మని జన్మని,
మా మప్రాప్యైవ కౌంతేయ తతో యాం త్యధమాంగతిమ్.

అహమ్ (నేను) ద్విషతః (విద్వేషులును) క్రూరాన్ (క్రూరులును) నర-అధమాన్ (నరాధములును) అశుభాన్ (అమంగళకరులును అగు) [వారిని] సంసారేషు (జన్మమృత్యుమార్గముల) ఆసురీషు (ఆసురములగు) యోనిషు ఏవ (యోనులయందే, వంశములలోనే) అజస్రమ్ (మరల మరల) క్షిపామి (ఉంచుచున్నాను). ౧౯

కౌంతేయ (అర్జునా,) మూఢాః (మూఢులు) జన్మని జన్మని (ప్రతి జన్మమున) ఆసురీ (ఆసురమగు) యోనిమ్ (శరీరమును) ఆపన్నాః (పొంది) మామ్ (నన్ను) అప్రాప్య ఏవ (పొందకయే) తతః (అంతకంటెను) అధమాంగతిమ్ (అధోగతిని) యాంతి (పొందుచున్నారు). ౨౦

మించుచున్నారు; మిఱియు, సన్మార్గవర్తులగువారి గుణముల నిందించుచున్నారు. ౧౮

విద్వేషులును, క్రూరులును, కుకర్ములును అగు వారికి మఱల మఱల (వారి పాపకర్మములకు ఫలితముగ, వ్యాఘ్రసర్పాదికమగు) ఆసురజన్మములనే కలుగజేయుచున్నాడను. ౧౯

అర్జునా, ఇట్టి మూఢులు ప్రతిజన్మమున ఆసురమగు శరీరమునే పొందుచు, నన్ను పొందక సన్మార్గవిముఖులై క్రమముగ అధోగతిని [క్రిమికీటాదిజన్మములను] బొందుచున్నారు. ౨౦

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

త్రివిధం నరక స్యేదం ద్వారం నాశన మాత్మనః,
కామః క్రోధ స్తథా లోభ స్తస్మా దేత త్త్రయం త్యజేత్.
ఏతై ర్విముక్తః కౌంతేయ తమోద్వారై స్త్రిభి ర్నరః,
ఆచర త్యాత్మనః శ్రేయ స్తతో యాతి పరాం గతిమ్.

కామః (కామము) క్రోధః (క్రోధము) తథా (మఱియు) లోభః (లోభము) ఇదమ్ (ఈ ఆసురభావము) త్రివిధమ్ (మూడువిధములు) నరకస్య (నరకమునకు) ద్వారమ్ (ద్వారమువంటిది) తస్మాత్ (కనుక) ఆత్మనః (జీవునకు) నాశనమ్ (అధోగతిదాయకము) ఏతత్ (ఈ) త్రయమ్ (మూడింటిని) త్యజేత్ (త్యజించునది). ౨౧

కౌంతేయ (కుంతీపుత్రా,) ఏతైః (ఈ) త్రిభిః (మూడు) తమోద్వారైః (నరకద్వారములనుండి) విముక్తః (విడివడి) నరః (మనుష్యుడు) ఆత్మనః (తన) శ్రేయః (శుభమును) ఆచరతి (ఒనర్చుకొనును) తతః (ఆ శుభానుష్ఠానమువలన) పరాం గతిమ్(మోక్షమును) యాతి(పొందును). ౨౨

కామక్రోధలోభములు మూడును నరకద్వారములు; ఇవి ఆత్మను అధోగతి నందజేయుచున్నవి. ఆత్మవినాశకరములగు ఈ ద్వారముల ప్రవేశించిన మనుష్యుడు పురుషార్థమున కయోగ్యుడగును. కనుక, ఈ మూడింటిని త్యజించుట ఉచితము. ౨౧

కౌంతేయా, ఈ నరకద్వారములనుండి వెలువడిన మనుజుడు స్వీయ కల్యాణ-సాధనములను [తపోయోగాది కర్మములను] ఆచరించి, తత్ఫలముగ మోక్షమును బడయుచున్నాడు. ౨౨

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యః శాస్త్రవిధి ముత్సృజ్య వర్తతే కామకారతః,*
న స సిద్ధి మవాప్నోతి న సుఖం న పరాం గతిమ్. ౨౩
తస్మా చ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ,
జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మ కర్తు మి హార్హసి. ౨౪

ఇతి శ్రీమహాభారతే భీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతా సూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
దైవాసురసంపద్విభాగయోగో నామ షోడశో ఽధ్యాయః ॥౧౬॥

యః (ఎవడు) శాస్త్ర-విధిమ్ (కర్తవ్యాకర్తవ్యముల నుపదేశిం చెడి శాస్త్రీయవిధినిషేధములను) ఉత్సృజ్య (ఉల్లంఘించి) కామకారతః (యథేచ్ఛాచారియై) వర్తతే (కర్మముల నొనర్చుచున్నాడో) సః (అతడు) సిద్ధిమ్ (పురుషార్థలాభమును) న అవాప్నోతి (పొందడు) సుఖమ్ (ఐహిక సుఖమును) పరాంగతిమ్(శ్రేష్ఠగతియగు మోక్షమును) న (పొందడు). ౨౩

తస్మాత్ (కనుక) కార్య-అకార్య-వ్యవస్థితౌ (కర్తవ్యాకర్తవ్య నిర్ణయ విషయమున) శాస్త్రమ్ (శాస్త్రము) తే (నీకు) ప్రమాణమ్

[ఆసురీసంపదను త్యజించి, శ్రేయస్కరమగు స్వధర్మము నాచరించుట కేవలము శాస్త్రనిర్దేశముచేతనే సంభవమగును.] ఎవడు వేదవిహితధర్మమగు విధినిషేధములను పాలింపక యథేచ్ఛముగ ప్రవర్తిల్లునో, అతడు తత్త్వజ్ఞానమునుగాని, శాంతినిగాని, మోక్షమునుగాని బొందడు. ౨౩

కనుక, కర్తవ్యాకర్తవ్యవిషయ నిర్ధారణ మొనర్పనీకు శాస్త్ర౦ మొక్కటియే ఉపదేష్ట, స్వకల్పనలు కావు.

* కామచారతః.

౦ వేదములును, (వేదమూలకములును, వేదానుగతములును, అగు) స్మృతి, పురాణ, ఆది గ్రంథాది శాస్త్రములు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

(ప్రమాణము) [కనుక] ఇహ (ఈ లోకమున) శాస్త్ర-విధాన-ఉక్తమ్ (శాస్త్రనియమవిహితమును) జ్ఞాత్వా (గ్రహించి) కర్మకర్తుమ్ (కర్మము నొనర్ప) అర్హసి (యోగ్యుడవగుదువు). ౨౪

అందువలన, శాస్త్రీయములగు విధినిషేధముల స్వరూపమును గ్రహించి, కర్మాధికారివియగు నీవు యథాధికారము కర్మము నొనర్పదగుదువు. [అనగా, నిషిద్ధములను పరిత్యజించి విహితముల ననుష్ఠింపుము. చిత్తశుద్ధికిని, జ్ఞానమునకును, ముక్తికిని మూలము కర్మ.] ౨౪

దేవదైతేయసంపత్తి సంవిభాగేన షోడశే,
తత్త్వజ్ఞానేఽధికార స్తు సాత్త్వికస్యేతి దర్శితమ్.

దైవాసుర సంపద్విభాగముచేత, సాత్త్వికునకే తత్త్వజ్ఞానాధికారమని ప్రదర్శింపబడినది.

శ్లోకసంఖ్య—౨౪. మొదటినుండి (౫౪౦+౨౪=) ౫౬౪.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సప్తదశాధ్యాయము

శ్రద్ధాత్రయ విభాగయోగము

ఉక్తాధికారహేతూనాం శ్రద్ధా ముఖ్యా చ సాత్త్వికీ,
ఇతి సప్తదశే గౌణశ్రద్ధాభేదస్త్రిధోచ్యతే.*

అర్జున ఉవాచ :

యే శాస్త్రవిధి ముత్సృజ్య యజంతే శ్రద్ధయాన్వితాః,
తేషాం నిష్ఠా తు కా కృష్ణ సత్త్వ మాహో రజ స్తమః.

అర్జునః (అర్జునుడు) ఉవాచ (పల్కెను):—కృష్ణ (శ్రీకృష్ణా,) యే (ఎవరు) శాస్త్ర-విధిమ్ (శ్రుతిస్మృతుల విధానమును) ఉత్సృజ్య (పరిత్యజించినవారై) తు (కాని) శ్రద్ధయా అన్వితాః (శ్రద్ధాయుక్తులై) యజంతే (దేవతల నర్చించుచున్నారో) తేషామ్ (వారి) నిష్ఠా (నిష్ఠ) కా (ఎట్టిది) సత్త్వమ్ (సత్త్వమా?) రజః (రాజసికమా?) అహో (లేక) తమః (తామసికమా?) ౧

[పూర్వాధ్యాయాంతమున 'శాస్త్రవిధి నుల్లంఘించి కామచారియగువానికి తత్త్వజ్ఞానాధికారము లేదు' [౧౬-౨౩) అని చెప్పబడినది ; కాని, యథేష్టాచారికాక శ్రద్ధాయుక్తుడగువాని కధికారము ఉన్నదియు లేనిదియు తెలిసికొనగోరుచు] అర్జునుడు ప్రశ్నించెను : కృష్ణా, శాస్త్రనిర్దిష్టములగు విధినిషేధములను కష్టకరములని తలచియో, లేక ఔదాసీన్యమును వహించియో, తెలిసికొన ప్రయత్నింపక,

* జ్ఞానాధికారికి శాస్త్రప్రమాణమున విశ్వాసముండుటయే ముఖ్యము; అది ముఖ్యమగు శ్రద్ధ; తదితరములగునవి గౌణ-శ్రద్ధలు. ఇవి వివరింపబడుచున్నవి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీభగవా నువాచ :

త్రివిధా భవతి శ్రద్ధా దేహినాం సా స్వభావజా,
సాత్త్వికీ రాజసీ చైవ తామసీ చేతి తాం శృణు. ౨

శ్రీభగవాన్ (శ్రీకృష్ణుడు) ఉవాచ (పల్కెను):—దేహినామ్ (మనుష్యులకు) సాత్త్వికీ (సత్త్వగుణప్రధానము) రాజసీ చ ఏవ (రజోగుణప్రధానము) తామసీ చ (తమోగుణప్రధానమును) ఇతి (అని) త్రివిధా ఏవ (మూడువిధములుగనే) శ్రద్ధా (శ్రద్ధ) భవతి (కలుగుచున్నది) సా చ (ఆశ్రద్ధ) స్వభావ-జా (పూర్వజన్మమునందలి ధర్మాధర్మ-సంస్కారము ననుసరించి ఉత్పన్నమగును) తామ్ (దానినిగురించి) శృణు (వినుము). ౨

ఆస్తిక్యబుద్ధితో ప్రాచీనుల ఆచారములను, పరంపరాగతములైనవానిని అనుసరించుచు దేవతాదులనర్చించువారి ప్రవృత్తి ఎట్టిది? సాత్త్వికమందువా, రాజసికమందువా, లేక తామసికమా? ౧

శ్రీకృష్ణుడు పల్కెను : [శాస్త్రతత్త్వజ్ఞులగు వారికి పరమేశ్వరవిషయమును, ఏకవిధమును అగు సాత్త్విక శ్రద్ధ కలుగుచున్నది. (౨-౪౧) కాని లోకాచారము ననుసరించి ప్రవర్తిల్లు] మనుష్యులకు దేవపూజావిషయకమగు సాత్త్విక శ్రద్ధయును, యక్షరాక్షస పూజాసంబంధమగు రాజసిక శ్రద్ధయును, భూతప్రేతపూజావిషయకమగు తామసిక శ్రద్ధయును కలుగుచున్నవి. ఈ శ్రద్ధలు మూడును పూర్వజన్మకృతములగు ధర్మాధర్మముల సంస్కారము ననుసరించియే కలుగును. ఈ విషయమును వినుము. ౨

---

౧ వీరు సాత్త్వికులగుచో తత్త్వజ్ఞానాధికారము (అర్హత) ఉన్నది; కాకున్న లేదు కనుక, ఈ శ్రద్ధ ఎట్టిది అని ప్రశ్నము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

సత్త్వానురూపా సర్వస్య శ్రద్ధా భవతి భారత,
శ్రద్ధామయో ఽయం పురుషో యో య చ్ఛ్రద్ధః స ఏవ సః.
యజంతే సాత్త్వికా దేవా న్యక్షరక్షాంసి రాజసాః,
ప్రేతా న్భూతగణాం శ్చాన్యే యజంతే తామసా జనాః. ౪

భారత (అర్జునా,) సర్వస్య (ప్రతిమనుజుని) శ్రద్ధా (శ్రద్ధయు) సత్త్వ-అనురూపా (విశిష్టసంస్కారయుక్తమగు అంతఃకరణమున కను గుణమై) భవతి (కలుగుచున్నది) అయమ్ (ఈ) పురుషః (జీవుడు) శ్రద్ధామయః (శ్రద్ధాస్వరూపుడు) యః (ఎవడు) యత్ శ్రద్ధః (పూర్వజన్మమున ఎట్టి శ్రద్ధ కల్గియుండెనో) సః (అతడు) సః ఏవ (ఇప్పుడును అట్టినిష్ఠనే గ్రహించుచున్నాడు). ౩

సాత్త్వికాః (సాత్త్వికులు) దేవాన్ (దేవతలను) యజంతే (పూజించుచున్నారు) రాజసాః (రాజసికులు) యక్ష-రక్షాంసి (యక్షులను, రాక్షసులను) [పూజించుచున్నారు] అన్యే (ఇతరులైన) తామసాః జనాః (తామసికులు) ప్రేతాన్ (ప్రేతములను) భూతగణాన్ చ (భూతములను) యజంతే (పూజించుచున్నారు). ౪

అర్జునా, మనుష్యులందఱికిని వారివారి అంతఃకరణ సంస్కారము ననుసరించియే శ్రద్ధ కలుగుచున్నది. మనుష్యుడు శ్రద్ధామయుడు. పూర్వజన్మమున ఎవని కెట్టిశ్రద్ధయుండెనో, అతడు వర్తమానజన్మమున అట్టి స్వభావము (నిష్ఠ) నే పరిగ్రహించుచున్నాడు. (భా. ౧౧-౧౪-౯ చూ:) ౩

సాత్త్వికులు దేవతలను, రాజసికులు యక్షరాక్షసులను, తామసికులు భూతప్రేతములను పూజించుచున్నారు. [పూజారుచి ననుసరించి పూజకుల స్వభావమును గ్రహింపనగును.] ౪

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అశాస్త్రవిహితం ఘోరం తప్యంతే యే తపో జనాః,
దంభాహంకారసంయుక్తాః కామరాగబలాన్వితాః. ౫
కర్శయంతః * శరీరస్థం భూతగ్రామ మచేతసః,
మాం చై వాంతః శరీరస్థం తా న్విద్ధ్యాసురనిశ్చయాన్. ౬

దంభ-అహంకార-సంయుక్తాః (దంభము, అహంకారము కల వారు) కామ-రాగ-బల-అన్వితాః (కామము, ఆసక్తి, పట్టుదలకలవారును అగు) యే (ఏ) అచేతసః (అవివేకులగు) జనాః (జనులు) శరీరస్థమ్ (శరీరమునందలి) భూతగ్రామమ్ (ఇంద్రియసమూహమును) అంతఃశరీరస్థమ్ (బుద్ధికి సాక్షిగనున్న) మాం చ (ఆత్మస్వరూపుడనగు నన్నును) కర్శయంతః (కష్టపెట్టుచు) అశాస్త్ర-విహితమ్ (శాస్త్రమువిధింపని) ఘోరమ్ (తమకును ఇతరులకును పీడాప్రదమగు) తపః (తపస్సును) తప్యంతే (అనుష్ఠించుచున్నారో) తాన్ (వారిని) ఆసుర-నిశ్చయాన్ (ఆసుర స్వభావముగలవారినిగ) విద్ధి (తెలిసికొనుము). ౫-౬

[సాత్త్వికాది భేదములును, తత్కార్య భేదములును ప్రదర్శింపబడినవి; రజస్తమోగుణయుతుల విశేషాంతరమును దెల్పుచున్నాడు:] దంభాహంకారయుక్తులును, కామరాగ బలాన్వితులును అగు ఏ అవివేకులు దేహమునందలి పంచ భూతములను, అంతర్యామినగు నన్నును [వ్యర్థములగు ఉపవాసాదులచే] కష్టపెట్టుచు, తమకును ఇతరులకునుగూడ పీడాప్రదమగు తపస్సును జేయుచున్నారో వారిని, ఆసుర స్వభావులని గ్రహింపుము.[1] ౫-౬

---

* కర్శయంతః.

[1] శాస్త్రవిధి నెఱుగకున్నను పూర్వపుణ్యసంస్కారమననుసరించి ఉత్తములగువారు కొందఱు సాత్త్వికులగుచున్నారు, మధ్యములగు కొందఱు రాజసికులగుచున్నారు, అధములు తామసులగుచున్నారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆహార స్త్వపి సర్వస్య త్రివిధో భవతి ప్రియః,
యజ్ఞ స్తప స్తథా దానం తేషాం భేద మిమం శృణు. ౭
ఆయుః సత్త్వబలారోగ్యసుఖప్రీతివివర్ధనాః,
రస్యాః స్నిగ్ధాః స్థిరా హృద్యా ఆహారాః సాత్త్వికప్రియాః.

ఆహారః తు అపి (ఆహారముకూడ) సర్వస్య (ఈ త్రివిధజనులకు) త్రివిధః (మూడురకము లగునది) ప్రియః (ప్రీతికరము) భవతి (అగుచున్నది) తథా (అట్లే) యజ్ఞః (యజ్ఞము) తపః (తపస్సు) దానమ్ (దానములు కూడ) [మూడువిధములగునవి ప్రియమగుచున్నవి] తేషామ్ (వాని) ఇమమ్ (ఈ) భేదమ్ (భేదమును) శృణు (వినుము). ౭

ఆయుః-సత్త్వ-బల-ఆరోగ్య-సుఖ-ప్రీతి-వివర్ధనాః (ఆయువును, ఉత్సాహమును, శక్తిని, ఆరోగ్యమును, చిత్తప్రసాదమును, సంతోషమును వృద్ధిసేయునవియును) రస్యాః(రసవంతములును) స్నిగ్ధాః (నేతితోగూడినవియు) స్థిరాః (చెడకుండునవియును) హృద్యాః(మనోహరములును అగు) ఆహారాః (ఆహారములు) సాత్త్విక-ప్రియాః (సాత్త్వికులకు ఇష్టములు). ౮

ఈ ముువ్వురకును ఆహారముకూడ సత్త్వాదిగుణభేదము ననుసరించి మూడువిధములగునది ప్రియమగుచున్నది. అట్లే యజ్ఞ దాన తపములుగూడ మూడువిధములగుచున్నవి. వాని భేదమును వినుము. ౭

ఆయువును, ఉత్సాహమును, శక్తిని, ఆరోగ్యమును, చిత్తప్రసాదమును, సంతోషమును విశేషముగ వృద్ధినందించునవియును, రసవంతములును, నేతితోగూడినవియు, చెడకుండునవియు, మనోహరములును అగు భక్ష్యభోజ్యములు సాత్త్వికులకు ఇష్టములు. ౮

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

క ట్వామ్ల లవ ణాత్యుష్ణ తీక్ష్ణ రూక్ష విదాహినః,
ఆహారా రాజస స్యేష్టా దుఃఖశోకామయప్రదాః. ౯
యాతయామం గతరసం పూతి పర్యుషితం చ యత్,
ఉచ్ఛిష్ట మపి చామేధ్యం భోజనం తామసప్రియమ్. ౧౦

కటు-ఆమ్ల-లవణ-అతి † ఉష్ణ-తీక్ష్ణ-రూక్ష-విదాహినః (మిక్కిలి చేదు, పులుపు, ఉప్పు, వేడి, కారములును, మిక్కిలిగ ఎండినవియును మంటబెట్టునవియును అగు) ఆహారాః (ఆహారవస్తువులు), దుఃఖ-శోక-ఆమయ-ప్రదాః (దుఃఖమును, శోకమును, రోగమును కలిగించునవి) రాజసస్య (రాజసులకు) ఇష్టాః (ప్రియములు). ౯

యత్ (ఏ) భోజనమ్ (ఆహారము) యాత-యామమ్ (జాముసేపు దాటినదో) గత-రసమ్ (శుష్కమో) పూతి (దుర్గంధమయమో) పర్యుషితమ్ చ (క్రిందటిదినముదో) ఉచ్ఛిష్టమ్ అపి చ (ఎంగిలిదో) అమేధ్యమ్ (అపవిత్రమో) [తత్] (అది) తామస-ప్రియమ్ (తామసులకు ఇష్టము). ౧౦

మిక్కిలి చేదు, పులుపు, ఉప్పు, వేడి, కారములుగ నుండునవియును, మిక్కిలిగ ఎండినవియును, మంటబెట్టునవియును అగు ఆహారములు రాజసులకు ప్రియముగ నున్నవి; ఇవి రోగ శోక దుఃఖముల నొసగుచున్నవి. ౯

ఒక జాము నిలువయుండి చల్లపడిపోయినవియును, రసములేక పిప్పిగ నుండునవియును, పాసిపోయి దుర్గంధమయములగునవియును, దినాంతరపక్వములై చద్దిగ మారినవియును, ఇతరులు తినగా మిగిలినవియును, అపవిత్రములును అగు ఆహారములు తామసులకు ప్రియము. ౧౦

† 'అతి' శబ్దము అన్నిటికిని అనువర్తించును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

అఫలాకాంక్షిభి ర్యజ్ఞో విధిదిష్టో * య ఇజ్యతే,
యష్టవ్య మే వేతి మనః సమాధాయ స సాత్త్వికః. ౧౧
అభిసంధాయ తు ఫలం దంభార్థ మపి చైవ యత్,
ఇజ్యతే భరతశ్రేష్ఠ తం యజ్ఞం విద్ధి రాజసమ్. ౧౨
విధిహీన మసృష్టాన్నం మంత్రహీన మదక్షిణం,
శ్రద్ధావిరహితం యజ్ఞం తామసం పరిచక్షతే. ౧౩

అఫలా కాంక్షిభిః (నిష్కాములచే) యష్టవ్యం ఏవ (యజ్ఞమొనర్పబడవలసినదే) ఇతి (అని) మనః (మనస్సును) సమాధాయ (స్థిరపఱచుకొని) యః (ఏ) విధి-దిష్టః (శాస్త్రవిహితమగు) యజ్ఞః (యజ్ఞము) ఇజ్యతే (చేయబడుచున్నదో) సః (ఆ యజ్ఞము) సాత్త్వికః (సాత్త్వికమయినది). ౧౧

తు (కాని) ఫలమ్ (స్వర్గాదిఫలమును) అభిసంధాయ (అపేక్షించి) దంభార్థం అపి చ ఏవ (తనమహత్త్వ ప్రకటనకొఱకే) యత్ (ఏ యజ్ఞము) ఇజ్యతే (ఒనర్పబడుచున్నదో) భరత-శ్రేష్ఠ (అర్జునా,) తమ్ (ఆ) యజ్ఞమ్ (యజ్ఞమును) రాజసమ్ (రాజసికమని) విద్ధి (గ్రహింపుము). ౧౨

విధిహీనమ్ (శాస్త్రవిధిశూన్యమును) అసృష్ట-అన్నమ్ (అన్నదాన

ఫలాకాంక్షారహితులగు పురుషులు యజ్ఞానుష్ఠానమే కర్తవ్యము అని నిశ్చయించుకొని, వారాచరించు శాస్త్రవిధిసమ్మతమగు యజ్ఞమే సాత్త్వికము అనబడుచున్నది. ౧౧

అర్జునా, ఫలకాంక్షతోడను, తన మహత్త్వమును ప్రకటించుకొనుటకును ఒనర్పబడు యజ్ఞము రాజసమని గ్రహింపుము. ౧౨

శాస్త్రవిధి, అన్నదానము, మంత్రము,[౧] దక్షిణ,

* విధిదృష్టో.
౧ శుద్ధమగు ...

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

దేవద్విజగురుప్రాజ్ఞపూజనం శౌచ మార్జవం,
బ్రహ్మచర్య మహింసా చ శారీరం తప ఉచ్యతే. ౧౪
అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియహితం చ యత్,
స్వాధ్యాయాభ్యసనం చైవ వాఙ్మయం తప ఉచ్యతే. ౧౫

రహితమును) మంత్ర-హీనమ్ (మంత్రవర్జితమును) అ-దక్షిణమ్ (దక్షిణా రహితమును) శ్రద్ధా-విరహితమ్ (శ్రద్ధాహీనమునుఅగు) యజ్ఞమ్ (యజ్ఞమును) తామసమ్ (తామసమని) పరిచక్షతే (చెప్పుచున్నారు). ౧౩

దేవ-ద్విజ-గురు-ప్రాజ్ఞ-పూజనమ్ (దేవతలను, బ్రాహ్మణులను, గురువులను, జ్ఞానులను పూజించుట) శౌచమ్ (శుచిత్వము) ఆర్జవమ్ (ఋజుత్వము) బ్రహ్మచర్యమ్ (బ్రహ్మచర్యము) అహింసా చ (అహింసయును) శారీరమ్ (శారీరకమగు) తపః (తపస్సు అని) ఉచ్యతే (చెప్పబడుచున్నది). ౧౪

యత్ వాక్యమ్ (ఏ వాక్యము) అనుద్వేగకరమ్ (ప్రాణులకు దుఃఖమును కలిగింపనిదో) సత్యమ్ (యథార్థమో) ప్రియ-హితం చ (ప్రియకరమో, హితకరమో) [తత్] (అదియును) చ (మఱియు) స్వాధ్యాయ-

శ్రద్ధ : ఇవి లేని యజ్ఞమును తామసయజ్ఞమని చెప్పుచున్నారు. ౧౩

[ఆహారయజ్ఞముల సాత్త్వికాదిభేదములు ప్రదర్శింపబడినవి; ఇక తపస్సునందలి భేదములను నిర్ణయించుటకు పూర్వము తపస్స్వరూపము తెలుపబడుచున్నది:] దేవతలను, బ్రాహ్మణులను, గురువులను, తత్త్వవేత్తలను పూజించుట, శుచిత్వము, సత్ప్రవర్తనము, బ్రహ్మచర్యము, అహింస, అనునవి శరీరముతో నొనర్పబడుతపస్సు అని చెప్పుదురు. ౧౪

ఇతరులకు భయమును కష్టమును గలిగింపనిదియును,

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మనఃప్రసాదః సౌమ్యత్వం మౌన మాత్మవినిగ్రహః,
భావసంశుద్ధి రి త్యేత త్తపో మానస ముచ్యతే. ౧౬
శ్రద్ధయా పరయా త ప్తం తప స్త త్త్రివిధం నరైః,
అఫలాకాంక్షిభి ర్యుక్తైః సాత్త్వికం పరిచక్షతే. ౧౭

అభ్యసనమ్ ఏవ (స్వశాఖా వేదాధ్యయనమును, శాస్త్రాభ్యాసమును) వాఙ్మయమ్ (వాచికమగు) తపః (తపస్సు అని) ఉచ్యతే (చెప్పబడును). ౧౫

మనః-ప్రసాదః (చిత్తనైర్మల్యము) సౌమ్యత్వమ్ (కనికరము) మౌనమ్ (వాఙ్నియమము) ఆత్మ-వినిగ్రహః (మనోనిరోధము) భావ-సంశుద్ధిః (అంతఃకరణశుద్ధి) ఇతి ఏతత్ (ఇదియే) మానసమ్ (మానసికమగు) తపః (తపస్సని) ఉచ్యతే (చెప్పబడును). ౧౬

అ-ఫలాకాంక్షిభిః (ఫలాకాంక్ష లేనివారును) యుక్తైః (ఏకాగ్రచిత్తులును అగు) నరైః (మనుష్యులచే) పరయాశ్రద్ధయా (పరమశ్రద్ధతో) తప్తమ్ (అనుష్ఠింపబడు) తత్ (పూర్వోక్తమగు) త్రివిధమ్ (మనోవాక్కాయసంబంధమగు) తపః (తపస్సును) సాత్త్వికమ్ (సాత్త్వికమని) పరిచక్షతే (చెప్పుదురు). ౧౭

వినుటకింపై సుఖమును గూర్చునదియును, సత్యమును అగు వాక్యమును, వేదాభ్యాసమును వాచికతపస్సనుచున్నారు. ౧౫

చిత్తశుద్ధి, కనికరము, వాఙ్నియమము, మనోనిరోధము, అంతఃకరణశుద్ధి అనునవి మనస్సుతో నిర్వర్తింపదగిన తపస్సు అని యందురు. ౧౬

ఫలాకాంక్షారహితులును, ఏకాగ్రచిత్తులును, అగువారు విశేషమగు శ్రద్ధను బూని, పూర్వోక్తమగు వాఙ్మనఃకాయసంబంధమగు తపస్సును ఆచరించిన, అది సాత్త్వికమనబడుచున్నది. ౧౭

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సత్కారమానపూజార్థం తపో దంభేన చైవ యత్,
క్రియతే త దిహ ప్రోక్తం రాజసం చల మధ్రువమ్. ౧౮
మూఢగ్రాహేణాత్మనో యత్పీడయా క్రియతే తపః,
పరస్యోత్సాదనార్థం వా త త్తామస ముదాహృతమ్. ౧౯
దాతవ్య మితి య ద్దానం దీయతే ఽనుపకారిణే,
దేశే కాలే చ పాత్రే చ త ద్దానం సాత్త్వికం స్మృతమ్.

సత్కార-మాన-పూజ-అర్థమ్ (సత్కారమును, గౌరవమును, పూజనుబొంద) దంభేన ఏవ చ (దంభముతో) యత్ (ఏ) తపః (తపస్సు) క్రియతే (ఆచరింపబడుచున్నదో) తత్ (అది) ఇహ (ఈ లోకమున) చలమ్ (అల్పకాలముండునది అనియు) అధ్రువమ్ (అనిశ్చితమనియు) రాజసమ్ (రాజసమనియు) ప్రోక్తమ్ (చెప్పబడినది). ౧౮

మూఢ-గ్రాహేణ (మూర్ఖమగు పట్టుదలతో) ఆత్మనః (తనకు) పీడయా (పీడను కలిగించుకొనుటచేతనో) వా (లేక) పరస్య (ఇతరుల) ఉత్సాదన-అర్థమ్ (వినాశమునకో) యత్ (ఏ) తపః (తపస్సు) క్రియతే (ఒనర్పబడుచున్నదో) తత్ (అది) తామసమ్ (తామసికమని) ఉదాహృతమ్ (చెప్పబడినది). ౧౯

దేశే (తీర్థాదులగు యోగ్యస్థానము) కాలే చ (పుణ్యకాలముల)

ఇతరులచే 'ఇతడు తపస్వి, సాధువు' అని ప్రశంసింపబడుటకును, నమస్కారాదులను బొందుటకును, ధనాదికమును బడయుటకుగాను, దంభముతో ననుష్ఠింపబడు తపస్సును రాజసికమందురు; ఇది అనిత్యము, క్షణికము. ౧౮

దురాకాంక్షతో దేహేంద్రియములను కష్టపెట్టుచుగాని, ఇతరులను వినాశమొనర్చుటకుగాని ఒనర్పబడు తపస్సు తామసికమనబడును. ౧౯

[దానభేదములు వివరింపబడుచున్నవి:] 'దాన మొన

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

య త్తు ప్రత్యుపకారార్థం ఫల ముద్దిశ్య వా పునః,
దీయతే చ పరిక్లిష్టం త ద్దానం రాజసం స్మృతమ్. ౨౧
అదేశకాలే య ద్దాన మపాత్రేభ్య శ్చ దీయతే,
అసత్కృత మవజ్ఞాతం త త్తామస ముదాహృతమ్. ౨౨

పాత్రే చ (విద్యాతపస్సంపన్నులగు బ్రాహ్మణులకు) దాతవ్యమ్ (దాన మొనర్చుట కర్తవ్యము) ఇతి (అనుభావముతో) అనుపకారిణే (ప్రత్యుపకార మొనర్పనివానికి) యత్ (ఏ) దానమ్ (దానము) దీయతే (ఒసగబడుచున్నదో) తత్ (ఆ) దానమ్ (దానము) సాత్త్వికమ్ (సాత్త్వికమని) స్మృతమ్ (తలంపబడినది). ౨౦

తు (కాని) యత్ (ఏ దానము) ప్రత్యుపకార-అర్థమ్ (ప్రత్యుపకారమును బొందుటకో) వా (లేక) ఫలం చ (ఆముష్మికఫలమును) ఉద్దిశ్య (పొందగోరియో) పునః (మఱియు) పరిక్లిష్టమ్ (మనఃక్లేశముతో) దీయతే (ఒసగబడుచున్నదో) తత్ (ఆ) దానమ్ (దానము) రాజసమ్ (రాజసికమని) స్మృతమ్ (తలంపబడినది). ౨౧

అదేశకాలే (అపవిత్రస్థానములలో, అశౌచాదిస్థితులలో) అపా

ర్చుట కర్తవ్యము’ అను భావముతో, ప్రత్యుపకారము నాశింపక కురుక్షేత్రాది పుణ్యప్రదేశముల గ్రహణాదులగు పుణ్యకాలముల విద్యాతపస్సంపన్నులగు బ్రాహ్మణులకు అర్పింపబడు దానమును సాత్త్వికమందురు. ౨౦

ప్రత్యుపకారము నాశించియో, ఆముష్మికఫలము నభిలషించియో లేక అనిచ్ఛాపూర్వకముగనో ఇయ్యబడు దానమును రాజసికమందురు. ౨౧

అపవిత్రస్థానముల అశౌచాదిస్థితులలో అయోగ్యులగు విటనటాద్యులకు పాదప్రక్షాళన ప్రియవచనాది సత్కార

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఓం తత్సదితి నిర్దేశో బ్రహ్మణ స్త్రివిధః స్మృతః,
బ్రాహ్మణా స్తేన* వేదా శ్చ యజ్ఞా శ్చ విహితాః పురా.

త్రేభ్యః చ (అనుపయుక్తులగువారికి, విటనటాదులకు) అసత్కృతమ్ (పాదప్రక్షాళన, ప్రియవచనాది సత్కారములులేక) అవజ్ఞాతమ్ (తిరస్కారభావములో) యత్ (ఏ) దానమ్ (దానము) దీయతే (ఒసగబడుచున్నదో) తత్ (ఆ దానము) తామసమ్ (తామసమని) ఉదాహృతమ్ (చెప్పబడినది). ౨౨

ఓం తత్ సత్ (ఓం తత్ సత్) ఇతి (అని) బ్రహ్మణః (బ్రహ్మమునకు) త్రివిధః (మూడువిధములగు) నిర్దేశః (నిర్దేశము) స్మృతః (చెప్పబడినది) తేన (దీనిచేత) బ్రాహ్మణాః (బ్రాహ్మణులును) వేదాః చ (వేదములును) యజ్ఞాః చ (యజ్ఞములును) పురా (ప్రాచీనకాలమున) విహితాః (నిర్మింపబడినవి). ౨౩

ముల నొనర్పక తిరస్కారభావముతో నొనర్పబడు దానమును[1] తామసికమందురు. ౨౨

[ప్రాయికముగ క్రియాకలాపమంతయును రజస్తమోమయమగుటచేత, ఈ వైగుణ్యమును నిరాకరించి, సాద్గుణ్యమొనర్ప ఉపదేశమొసగబడుచున్నది:] ఓం తత్ సత్ అను వాక్యమున బ్రహ్మముయొక్క త్రివిధనామములు నిర్దేశింపబడినవి;[2] ఈ త్రివిధనిర్దేశముచేతనే పూర్వము బ్రాహ్మణులును, వేదములును, యజ్ఞములును నిర్మింపబడినవి.[3] ౨౩

---

* బ్రహ్మణా. [1] త్యాగము.

[2] (అ) ఓమితి త్రివృద్భ్రిహ్మ—తై. ఉ. ౧.౮.౧. అజ్ఞానులకు పరోక్షమగుటవలన 'తత్' అను నిర్దేశము.

(ఆ) సదేవసోమ్యే దమగ్ర ఆసీత్. —ఛా. ఉ. ౬. ౨. ౧.

[3] కనుక, ఈ నిర్దేశము చాల ప్రశస్తమైనది అని స్తుతి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తస్మా దోం మి త్యుదాహృత్య యజ్ఞదానతపః క్రియాః,
ప్రవర్తంతే విధానోక్తాః సతతం బ్రహ్మవాదినామ్. ౨౪
త ది త్యనభిసంధాయ ఫలం యజ్ఞ తపః క్రియాః,
దానక్రియా శ్చ వివిధాః క్రియంతే మోక్షకాంక్షిభిః. ౨౫

తస్మాత్ (అందువలన) ఓం ఇతి (ఓం అని) ఉదాహృత్య (ఉచ్చరించి) బ్రహ్మ-వాదినామ్ (వేదవాదుల) విధాన-ఉక్తాః (శాస్త్రవిహితములగు) యజ్ఞ-దాన-తపః-క్రియా (యజ్ఞదానతపఃక్రియలు) సతతమ్ (ఎల్లప్పుడును) ప్రవర్తంతే (ప్రవర్తిల్లుచున్నవి). ౨౪

తత్ ఇతి (తత్ అను బ్రహ్మవాచకశబ్దము నుచ్చరించి) ఫలమ్ (ఫలమును) అనభిసంధాయ (ఆకాంక్షింపక) మోక్ష-కాంక్షిభిః (ముముక్షువులచే) వివిధాః (నానావిధములగు) యజ్ఞ-తపః-క్రియాః (యజ్ఞతపః కర్మములును) దాన-క్రియాః చ (దానకర్మములును) క్రియంతే (ఒనర్పబడుచున్నవి). ౨౫

[ఓంకారాదుల ప్రాశస్త్యమును వేఱువేఱుగ చెప్ప దలచి, ముందుగ ఓంకారమాహాత్మ్యమును చెప్పుచున్నాడు:] కనుకనే, బ్రహ్మవాచకమగు ఓంకారము నుచ్చరించి, వేదవాదులు శాస్త్రోక్తములగు యజ్ఞ దాన తపః క్రియలను అనుష్ఠించుచున్నారు. [అవి అంగవికలములైనను సగుణములు అనగా సాత్త్వికము లగుచున్నవి.] ౨౪

[ద్వితీయనిర్దేశమును స్తుతించుచున్నాడు:] తత్ అను బ్రహ్మవాచకము నుచ్చరించి ముముక్షువులు నిష్కాములై యజ్ఞ దాన తపః క్రియల నొనర్చుచున్నారు. [చిత్తశుద్ధిని ముముక్షుత్వమును ప్రసాదించునదగుటచే తత్ శబ్దనిర్దేశము ప్రశస్తము]. ౨౫

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సద్భావే సాదుభావే చ స దిత్యేత త్ప్రయుజ్యతే,
ప్రశస్తే కర్మణి తథా స చ్ఛబ్దః పార్థ యుజ్యతే. ౨౬

యజ్ఞే తపసి దానే చ స్థితిః స దితి చోచ్యతే,
కర్మ చైవ తదర్థీయం స దిత్యే వాభిధీయతే. ౨౭

పార్థ (అర్జునా,) సద్భావే (సత్త అను అర్థమునను) సాధుభావే చ (మంచిది అను అర్థమునను) సత్ ఇతి ఏతత్ (సత్ అనునది) ప్రయుజ్యతే (ప్రయోగింపబడుచున్నది) తథా (మఱియు) ప్రశస్తే (శుభమగు) కర్మణి (కర్మమునగూడ) సత్-శబ్దః (సత్ అను నిర్దేశము) యుజ్యతే (వాడబడుచున్నది). ౨౬

యజ్ఞే (యజ్ఞమునను) తపసి (తపస్సునను) దానే చ (దానమునను) స్థితిః (నిష్ఠ) సత్ ఇతి (సత్ అను శబ్దముతో) ఉచ్యతే (చెప్పబడుచున్నది) తత్-అర్థీయం చ (భగవత్ప్రీతి నిమిత్తమగు) కర్మ చ ఏవ (కర్మముగూడ) సత్ ఇతి ఏవ (సత్ శబ్దముతోడనే) అభిధీయతే (చెప్పబడుచున్నది). ౨౭

[సత్-శబ్దమును ప్రశంసించుచున్నాడు:] పార్థా, అస్తిత్వమును, శ్రేష్ఠత్వమును సూచింప సత్ శబ్దము వాడబడుచున్నది; శుభకర్మములకుకూడ ఇది ప్రయోగింపబడును. ౨౬

యజ్ఞము, తపము, దానము — ఈ మూడింటికిని సంబంధించిన నిష్ఠకూడ సత్ – శబ్దముతోడనే నిర్దేశింపబడుచున్నది; ఈశ్వరప్రీత్యర్థమొనర్పబడు కర్మములన్నియును గూడ 'సత్' అనియే చెప్పబడుచున్నవి. [కనుక, ఇట్టి మహిమగల శబ్దత్రయముతోనొప్పు 'ఓం తత్సత్' అను వాక్యమహిమ అత్యంతము అధికము.] ౨౭

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

అశ్రద్ధయా హుతం దత్తం తపస్తప్తం కృతం చ యత్,
అసదిత్యుచ్యతే పార్థ న చ తత్ప్రేత్య నో ఇహ. ౨౮

ఇతి శ్రీమహాభారతే భీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతా సూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
శ్రద్ధాత్రయ విభాగయోగో నామ సప్తదశో౽ధ్యాయః ॥౧౭॥

అశ్రద్ధయా (అశ్రద్ధతో) హుతమ్ (అనుష్ఠితమైన యజ్ఞము) దత్తమ్ (ఒసగబడిన దానము) తప్తమ్ (చేయబడిన) తపః (తపస్సు) యత్ చ (మఱియు నింకనేది) కృతమ్ (ఒనర్పబడినదో) [అదియంతయును] అసత్ ఇతి (అసత్తు అని) ఉచ్యతే (చెప్పబడుచున్నది) పార్థ (అర్జునా,) తత్ (అది) న చ ప్రేత్య [వైగుణ్యమగుటవలన], (మరణానంతరముగాని) న ఇహ [అయశస్కరమగుటచే] (ఇహమునగాని) [ఫలప్రదముకాదు]. ౨౮

[కర్మములనన్నిటిని శ్రద్ధతో నొనర్పవలయుననుటకుగాను, అశ్రద్ధను నిందించుచున్నాడు:] పార్థా, అశ్రద్ధాపూర్వకముగ అనుష్ఠింపబడిన యజ్ఞదానతపములును, తదితరములగు క్రియలునుగూడ 'అసత్' అని చెప్పబడుచున్నవి. అవి (వైగుణ్యయుక్తము లగుటచేత) పరలోకమునను (అయశస్కరము లగుటచేత) ఇహలోకమునునుగూడ నిష్ఫలము లగుచున్నవి.[౧] ౨౮

రజస్తమోమయీం త్యక్త్వా శ్రద్ధాం సత్త్వమయీం శ్రితః,
తత్త్వజ్ఞానే౽ధికారీ స్యాదితి సప్తదశే స్థితమ్.

రజస్తమోమయములగు శ్రద్ధలను త్యజించి, సాత్త్వికశ్రద్ధ నాశ్రయించినవాడు తత్త్వజ్ఞానాధికారి యగును అని సప్తదశాధ్యాయమున తెల్పబడినది.

శ్లోకసంఖ్య—౨౮. మొదటినుండి (౫౯౪+౨౮=) ౬౨౨.

---

౧ శ్రద్ధయా దేయమ్. అశ్రద్ధయా౽దేయమ్. తై. ఉ. ౧-౧౧

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అష్టాదశాధ్యాయము

మోక్షసన్న్యాసయోగము

న్యాసత్యాగవిభాగేన సర్వగీతార్థ సంగ్రహమ్,
స్పష్ట మష్టాదశే ప్రాహ పరమార్థవినిర్ణయే.*

అర్జున ఉవాచ :
సన్న్యాసస్య మహాబాహో తత్త్వమిచ్ఛామి వేదితుమ్,
త్యాగస్య చ హృషీకేశ పృథ క్కేశినిషూదన. ౧

అర్జునః (అర్జునుడు) ఉవాచ (పల్కెను):—మహాబాహో (శ్రీకృష్ణా,) హృషీకేశ(హృషీకేశా,) కేశినిషూదన(కేశివినాశకా,)సన్న్యాసస్య (సన్న్యాసముయొక్కయు) త్యాగస్య చ (త్యాగముయొక్కయు) తత్త్వమ్(యాథాత్మ్యమును) పృథక్ (వేఱు వేఱుగ) వేదితుమ్ (ఎఱుగ) ఇచ్ఛామి (కోరెదను). ౧

['జితేంద్రియుడగు వాడు కర్మములనన్నిటిని వివేకబుద్ధివలన త్యజించి సుఖముగనుండును' (౫–౧౩) 'సన్న్యాసయోగయుక్తాత్ముడవై విముక్తి నంది నన్ను బొందెదవు' (౯–౨౮) మున్నగు శ్లోకముల కర్మసన్న్యాస ముపదేశింపబడినది. అటులనే, కర్మఫలత్యాగి కర్మప్రవృత్తుడైనను ఏమియును ఒనర్పనివాడే యగును' (౪–౨౦) 'ఇంద్రియనిగ్రహమొనర్చి సర్వకర్మఫలత్యాగ మొనర్పుము' (౧౨–౧౧) అను శ్లోకముల ఫలత్యాగపూర్వకమగు కర్మానుష్ఠాన ముపదేశింపబడినది. పరస్పర విరుద్ధములగు వానిని

* పరమార్థనిర్ణయముకొఱకు న్యాసత్యాగవిభాగమొనర్చి గీతాసారాంశము నీ అధ్యాయమున స్పష్టముగ తెల్పినాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ భగవానువాచ :

కామ్యానాం కర్మణాం న్యాసం సన్న్యాసం కవయో విదుః,
సర్వకర్మఫలత్యాగం ప్రాహు స్త్యాగం విచక్షణాః. ౨

శ్రీభగవాన్ (శ్రీకృష్ణుడు) ఉవాచ (పల్కెను):—కవయః (పండితులు) కామ్యానాం కర్మణామ్ (స్వర్గాదిఫలముల నొసగునట్టి అశ్వమేధాదులగు కామ్యకర్మముల) న్యాసమ్(పరిత్యాగమును) సన్న్యాసమ్(సన్న్యాసమని) విదుః (తెలిసికొనియున్నారు) విచక్షణాః (జ్ఞానులు) సర్వ-కర్మ-ఫలత్యాగమ్ (నిత్యనైమిత్తికములగు సమస్తకర్మముల ఫలమును త్యజించుటను) త్యాగమ్ (త్యాగమని) ప్రాహుః (చెప్పుదురు). ౨

సర్వజ్ఞుడగు శ్రీభగవాను డుపదేశింపడు కదా! కనుక, కర్మసన్న్యాసమును, కర్మానుష్ఠానమును అవిరోధమగురీతిగ తెలియగోరుచు] అర్జునుడు పల్కెను: శ్రీకృష్ణా, కర్మసన్న్యాస, కర్మఫలత్యాగముల తత్త్వమును వేర్వేఱుగ తెలిసికొన గోరుచున్నాను.[౧] ౧

శ్రీభగవానుడు పల్కెను : స్వర్గాదిఫలముల నొసగు కామ్యకర్మముల పరిత్యాగమునే పండితులు సన్న్యాస

[౧] సన్న్యాసము ముఖ్యగౌణభేదముల ద్వివిధము. ముఖ్యసన్న్యాసము మరల వివిదిషావిద్వద్భేదముల ద్వివిధము. గౌణసన్న్యాసమున సాత్త్విక, రాజస, తామసములను త్రివిధభేదము లున్నవి; దీనినే సాధారణముగ త్యాగమందురు—వీని లక్షణములు (౧౮-౭, ౮, ౯) శ్లోకముల చెప్పబడినవి. (౬-౧) ఇక జ్ఞానలాభము నిమిత్తము కామ్యాది కర్మముల త్యజించి గ్రహింపబడునది వివిదిషుసన్న్యాసము. (౧౮-౪౯) జ్ఞానలాభానంతరము కర్మముల త్యజించి గ్రహింపబడునది విద్వత్సన్న్యాసము (౩-౧౭). ఈ రెండును ఆశ్రమసన్న్యాసము లనబడుచున్నవి. ముఖ్యసన్న్యాసికి ఎట్టికర్మమును విహితము కాదు. —బ్రహ్మానందగిరి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

త్యాజ్యం దోషవ దిత్యేకే కర్మ ప్రాహు ర్మనీషిణః,
యజ్ఞదానతపః కర్మ న త్యాజ్య మితి చాపరే. ౩

ఏకే (కొందఱు) మనీషిణః (పండితులు, సాంఖ్యవాదులు) కర్మ (కర్మము) దోషవత్ (దోషయుక్తము, బంధకారణము) ఇతి (కనుక) త్యాజ్యమ్(త్యజింపదగినదిఅని) ప్రాహుః(అనిరి) అపరేచ(మఱికొందఱు, మీమాంసకులు) యజ్ఞ-దాన-తపః-కర్మ (యజ్ఞ దాన తపోరూపములగు కర్మము) న త్యాజ్యమ్ (త్యజింపరానిది) ఇతి (అని) [అనిరి]. ౩

మందురు; అనుష్ఠేయములగు నిత్యనైమిత్తికములగు౧ సమస్త కర్మముల ఫలత్యాగమును జ్ఞానులు త్యాగమందురు. ౨

[అజ్ఞానియగువాడొనర్చు ఫలత్యాగమే త్యాగము; కర్మత్యాగము, త్యాగముకాదు — దీనినే దృఢపఱచుచున్నాడు:] సాంఖ్యవాదులు కర్మమే బంధకారణము, కనుక కర్మముల నన్నిటిని పరిత్యజింపనగును అని చెప్పుచున్నారు. కాని, మీమాంసకులు యజ్ఞ దాన తపోరూపమగు కర్మమును త్యజించుట అనుచితమందురు. ౩

---

౧ నిత్యనైమిత్తిక క్రియలకు ఫలము లేదను గురుమతము గ్రాహ్యము కాదు. ౧౮-౧౨ శ్లోకమునుబట్టిచూడ ఫలమున్నదనియే గ్రహింపనగును. మఱి, ఫలత్యాగమొనర్చిన, కర్మములు నిష్ఫలములే యగుచున్నవే, ఇట్టి కర్మముల నెవ్వడాచరించును అనిన: వీనిని చిత్తశుద్ధికొఱకును, వివిదిషార్థమును అనుష్ఠింపనగును. వివిదిష యన తత్త్వజ్ఞానేచ్ఛ; ఇది కల్గిన కర్మములు వానియంతట నవియే నివృత్తములగును. 'ప్రత్యక్ప్రవణతాం బుద్ధేః కర్మాణ్యుత్పాద్యశుద్ధితః, కృతార్థా న్యస్తమాయాంతి ప్రావృడంతే ఘనాః ఇవ'. (నై. సి. ౧-౪౯) బుద్ధి ప్రత్యక్-ప్రవణమైన చిత్తశుద్ధినిమిత్తము కర్మముల ప్రయోజనము ముగియును. అప్పుడవి, వర్షాంతమేఘములవలె, లయమగును. 'న కర్మాణి త్యజేద్యోగీ కర్మభిస్త్యజ్యతే హ్యసౌ, కర్మణ[illegible]స్య సంకల్పస్యైవ నాశతః'. (యో. వా.)

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నిశ్చయం శృణు మే తత్ర త్యాగే భరతసత్తమ,
త్యాగో హి పురుషవ్యాఘ్ర త్రివిధః సంప్రకీర్తితః. ౪

యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యం కార్య మేవ తత్,
యజ్ఞో దానం తప శ్చైవ పావనాని మనీషిణామ్. ౫

భరత-సత్తమ(భరతశ్రేష్ఠా,) తత్ర(ఆ) త్యాగే(త్యాగవిషయమున) మే (నా) నిశ్చయమ్ (సిద్ధాంతమును) శృణు (వినుము) పురుష-వ్యాఘ్ర (పురుషప్రవరా,) త్యాగః హి (త్యాగమే) త్రివిధః (సత్త్వాదిగుణభేదములచే మూఁడువిధములని) సంప్రకీర్తితః (చెప్పబడినది). ౪

యజ్ఞ-దాన-తపః-కర్మ (యజ్ఞదానతపోరూపమగు కర్మమును)

మతభేదమును దెల్పిన పిదప తన అభిప్రాయమును తెల్పుచున్నాడు:] భరతశ్రేష్ఠా, ఈత్యాగ (గౌణసన్న్యాసము) విషయమున నా సిద్ధాంతమును వినుము. పురుషప్రవరా, తత్త్వవేత్తలు త్యాగమును మూఁడువిధములుగ వర్ణించుచున్నారు. ౪

[మొదట తన అభిప్రాయమును తెల్పుచున్నాడు:]

యోగి కర్మములను త్యజింపనక్కఱలేదు, కర్మములకు మూలమైన సంకల్పము తొలగినప్పుడు అవియే యోగిని త్యజించును. 'తావత్కర్మాణి కుర్వీత న నిర్విద్యేత యావతా, మత్కథా శ్రవణాదౌ వా శ్రద్ధా యావన్న జాయతే'. (భా. ౧౧-౨౦-౯) 'జ్ఞాననిష్ఠో విరక్తో వా మద్భక్తో వానపేక్షకః, సలింగానాశ్రమాం స్త్యక్త్వా చరేదవిధిగోచరః' (భా. ౧౧-౧౮-౨౮) వైరాగ్యము కలుగనంతవఱకు, కథాశ్రవణ శ్రద్ధ లభింపనంతవఱకు కర్మముల నాచరింపవలెను. జ్ఞాననిష్ఠులు, విరక్తులు, అనపేక్షులు, భక్తులు అగువారు సలింగాశ్రమములను అనగా సంసారమును త్యజించి, విధి కతీతులై మసలవచ్చును, వీరు విధిపరతంత్రులు కారు. కనుక, అజ్ఞానికే ఫలత్యాగరూపమగు కర్మము ఉపదేశింపబడినది. ఇదియే త్యాగము. —శ్రీధరస్వామి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఏతా న్యపి తు కర్మాణి సంగం త్యక్త్వా ఫలాని చ,
కర్తవ్యా నీతి మే పార్థ నిశ్చితం మత ముత్తమమ్. ౬

న త్యాజ్యమ్ (త్యజింపఁగూడదు) తత్ (అది) కార్యం ఏవ (ఒర్పబడవలసినదే) యజ్ఞః (యజ్ఞము) దానమ్ (దానము) తపః ఏవ చ (తపస్సును గూడ) మనీషిణామ్ (ఫలాభిసంధిలేని బుద్ధిమంతులకు) పావనాని (చిత్తశుద్ధికరములు). ౫

పార్థ (అర్జునా,) తు (కాని) ఏతాని (ఈ) కర్మాణి అపి (కర్మములనే) † సంగమ్ (ఆసక్తిని) ఫలాని చ (ఫలములను) త్యక్త్వా (త్యజించి) కర్తవ్యాని (చేయదగినవి) ఇతి (అని) మే (నా) నిశ్చితమ్ (స్థిరమొనర్పబడిన) ఉత్తమమ్ (శ్రేష్ఠమగు) మతమ్ (అభిప్రాయము). ౬

యజ్ఞ దాన తపోరూపమగు కర్మమును త్యజింపకూడదు. వీనిని ఆచరింపవలసినదే. ఏలయన, ఫలాకాంక్షను వీడిన బుద్ధిమంతుల కివి చిత్తశుద్ధి నొసగుచున్నవి. (గీ : ౫-౧౧ చూ:) ౫

పార్థా, ఆసక్తిని [కర్తృత్వాభిమానమును] ఫలాభిసంధిని విడిచి, ఈయజ్ఞ దాన తపః కర్మములను [ఈశ్వరారాధనబుద్ధితో] ఆచరింపనగునని నా సిద్ధాంతము; ఇదియే శ్రేష్ఠమగు అభిప్రాయము. ౬

---

† ఆసక్తితోడను ఫలాకాంక్షతోడను అనుష్ఠింపబడిన, ఈ కర్మములు బంధకారణములే యగును; అయ్యు, ఆసక్తిని ఫలాకాంక్షను త్యజించి ముముక్షువున కీ కర్మముల నాచరించుట అవశ్యకర్తవ్యము. ఏమనిన, ఇట్లాచరింపబడిన కర్మములు బంధకములు కావు. ఇదియే 'అపి' శబ్దమునకు అర్థము. (యోగః కర్మసు కౌశలమ్.—గీ. ౨. ౫౦).

° త మేత మాత్మానం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషంతి యజ్ఞేన దానేన తపసానాశకేన. —బృహ. ఉ. ౪. ౪. ౨౧.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నియతస్య తు సన్న్యాసః కర్మణో నోపపద్యతే,
మోహా త్తస్య పరిత్యాగ స్తామసః పరికీ ర్తితః. ౭
దుఃఖ మి త్యేవ య త్కర్మ కాయక్లేశభయా త్త్యజేత్,
స కృత్వా రాజసం త్యాగం నైవ త్యాగఫలం లభేత్. ౮

తు (కాని) నియతస్య కర్మణః (విహితకర్మమును) సన్న్యాసః (త్యజించుట) న ఉపపద్యతే (యుక్తముకాదు) మోహాత్ (అవివేకమున) తస్య (దానిని) పరిత్యాగః (త్యాగమొనర్చుట) తామసః (తామసమని) పరికీర్తితః (చెప్పబడినది). ౭

† యత్ (ఎవడు) కర్మ (కర్మమును) దుఃఖమ్ ఏవ (కష్టకరమే) ఇతి (అని) [తలచి] కాయ-క్లేశ-భయాత్ (శరీరము నొచ్చునను భీతితో) త్యజేత్ (త్యజించునో) సః (అతడు) రాజసమ్ (రాజసమగు) త్యాగమ్ (త్యాగమును) కృత్వా (చేసి) త్యాగ-ఫలమ్ (మోక్షమును) న లభేత్ ఏవ (పొందనే పొందడు). ౮

[ఇక, త్యాగత్రైవిధ్యము ప్రదర్శింపబడుచున్నది: కామ్యకర్మములు బంధకము లగుటవలన వానిని సన్న్యసించుట యుక్తమే] కాని, నిత్యకర్మముల త్యాగము [అవి చిత్తశుద్ధిని కలిగించి మోక్షమును గూర్చునవగుటవలన] యుక్తము కాదు. అవివేకమువలన [ఉపాదేయములగు] ఈ కర్మములను త్యజించుట తామసము అనబడుచున్నది. (ఇది త్రివిధగౌణ-సన్న్యాసములలో నొకటి). ౭

[ఆత్మజ్ఞానమును పొందకయే] నిత్యకర్మములు శరీరాయాసభయమున దుఃఖకరములని తలచి త్యజింపబడినయెడల, ఆ త్యాగము రాజస మనబడును; ఇట్టి త్యాగ

† యత్ - అవ్యయశబ్దము; కాని ఇట 'ఎవడు' అనియే అర్థము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కార్య మి త్యేవ య త్కర్మ నియతం క్రియతే ఽర్జున,
సంగం త్యక్త్వా ఫలం చైవ స త్యాగః సాత్త్వికో మతః.
నద్వే ష్ట్యకుశలం కర్మ కుశలే నానుషజ్జతే,
త్యాగీ సత్త్వసమావిష్టో మేధావీ ఛిన్నసంశయః. ౧౦

అర్జున (పార్థా,) సంగమ్ (ఆసక్తిని) ఫలం చ ఏవ (ఫలమునుగూడ) త్యక్త్వా (త్యజించి) కార్యమ్ (కర్తవ్యము) ఇతి ఏవ (అనియే) యత్ (ఏ) నియతం కర్మ (నిత్యకర్మము) క్రియతే (అనుష్ఠింపబడుచున్నదో) సః (ఆ) త్యాగః (ఆసక్తిఫలముల త్యాగమే) సాత్త్వికః (సాత్త్వికమని) మతః (నిశ్చితము). ౯

సత్త్వ-సమావిష్టః (సత్త్వగుణవిశిష్టుడును) ఛిన్న-సంశయః (అవిద్యాకృతములగు సంశయములు లేనివాడును) మేధావీ (ఆత్మజ్ఞానియును) త్యాగీ (ఆసక్తిని, ఫలమును త్యజించినవాడును అగు నరుడు) అకుశలమ్ (అశుభము, కామ్యముఅగు) కర్మ (కర్మమును) న ద్వేష్టి (ద్వేషింపడు) కుశలే (శుభమగు, నిత్యకర్మమున) న అనుషజ్జతే (ఆసక్తుడు కాడు). ౧౦

మొనర్చిన రాజసిక పురుషుడు త్యాగఫలమును [జ్ఞాననిష్ఠను] పొందడు. (ఇది ద్వితీయమగు గౌణసన్న్యాసము.) ౮

అర్జునా, ఆసక్తిని, ఫలాకాంక్షను వీడి కర్తవ్యబుద్ధితో విహితకర్మముల ననుష్ఠించినయెడల, ఈ త్యాగమే సాత్త్వికమనబడును (ఇది తృతీయమగు గౌణసన్న్యాసము.) ౯

(గౌణసన్న్యాసఫలమగు ముఖ్యసన్న్యాసము సూచింపబడుచున్నది:) ఆసక్తిని, ఫలములను త్యజించి నిష్కామకర్మానుష్ఠాన మొనర్చువాడు, సత్త్వగుణయుక్తుడై ఆత్మజ్ఞానమును బొంది, అవిద్యాకృతములగు సంశయములన్నిటినుండియు ముక్తుడైనప్పుడు, కామ్యకర్మములను సంసారకారణములని ద్వేషింపడు, మోక్షకారణములని నిత్యకర్మ

Sri Vidyabharathi Book Centre, Sringeri

 CC-O. In Public Domain. Digitized by eGangotri

న హి దేహాభృతా శక్యం త్యక్తుం కర్మా ణ్యశేషతః,
య స్తు కర్మఫలత్యాగీ స త్యా గీ త్యభిధీయతే. ౧౧
అనిష్ట మిష్టం మిశ్రం చ త్రివిధం కర్మణః ఫలమ్,
భవ త్యత్యాగినాం ప్రేత్య న తు సన్న్యాసినాం క్వచిత్.

దేహ-భృతా (దేహధారిచేత) అశేషతః (సంపూర్ణముగ) కర్మాణి (కర్మములను) త్యక్తుమ్ (త్యజింప) న శక్యమ్ (సాధ్యముకాదు) హి (కనుక) యః తు (ఎవడు) కర్మఫల-త్యాగీ (కర్మఫలత్యాగియో) సః (అతడు) త్యాగి ఇతి (త్యాగియని) అభిధీయతే (చెప్పబడును). ౧౧

అనిష్టమ్(పశ్వాదియోనులజన్మము) ఇష్టమ్(దేవాదియోనులజన్మము) ముల ప్రీతినిగొనడు.[౧] (నైష్కర్మ్యలక్షణమగు జ్ఞాననిష్ఠయం దుండును;) ఇదియే పూర్వోక్తమగు కర్మయోగఫలము. (గీ : ౫-౧౩ చూ:) ౧౦

[అయిన, కర్మఫలత్యాగముకంటె సర్వకర్మత్యాగమే శ్రేష్ఠము. జ్ఞాననిష్ఠకనుకూలము, కర్మత్యాగమే యొనర్తునందువా:] (నిన్నుబోలు) దేహాభిమానులకు సంపూర్ణముగ కర్మను త్యజించుట శక్యము కాదు. కనుక, కర్మఫలత్యాగియే (ముఖ్యుడు అనగా, సాత్త్వికుడగు) త్యాగి యని గ్రహింపుము. (గీ : ౩-౮ చూ:) ౧౧

[ఈ కర్మఫలత్యాగవిశేషమేమనిన:] ధర్మాధర్మరూప

---

[౧] సాత్త్వికత్యాగి, శీతకాలమున ప్రాతఃస్నానమొనర్చుటను బోలు కర్మములను ద్వేషింపడు, గ్రీష్మకాలమున చన్నీళ్లస్నానమొనర్ప సంతోషింపడు, స్థిరబుద్ధియగుటచే పరపరిభవాది దుఃఖముల సహించును, స్వర్గాది సుఖముల త్యజించును. ఇక, తాత్కాలిక సుఖేచ్ఛ ఏమి యుండగలదు? అతనికి మిథ్యాజ్ఞానము తొలగినది. సుఖమును బొంద యత్నింపడు, దుఃఖమును పరిహరింపగోరడు. —శ్రీధరస్వామి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పంచేమాని* మహాబాహో కారణాని నిబోధ మే,
సాంఖ్యే కృతాంతే ప్రోక్తాని సిద్ధయే సర్వకర్మణామ్. ౧౩

మిశ్రం చ (మనుష్యజన్మము) త్రివిధమ్ (మూడువిధములుగ) కర్మణః (ధర్మాధర్మములగు కర్మముల) ఫలమ్ (ఫలము) అత్యాగినామ్ (ఫలత్యాగము చేయనివారికి) ప్రేత్య (మరణానంతరము) భవతి (కలుగుచున్నది) తు (కాని) సన్న్యాసినామ్ (ఫలసంగత్యాగులకు) న క్వచిత్ (ఎచ్చటను కలుగదు). ౧౨

మహాబాహో (అర్జునా,) సాంఖ్యే (వేదాంత) కృత-అంతే (సిద్ధాంతమున) సర్వకర్మణామ్ (సమస్తకర్మముల) సిద్ధయే (సిద్ధికై) ప్రోక్తాని (చెప్పబడిన) ఇమాని (ఈ) పంచ (ఐదు) కారణాని (కారణములను) మే (నావలన) నిబోధ (తెలిసికొనుము). ౧౩

ములగు కర్మములకు ఫలముగ మరణానంతరము సకాములగు అజ్ఞులకు స్వర్గ నరక మనుష్యలోకములు లభించుచున్నవి; కాని కర్మఫలత్యాగులకు[౧] (జ్ఞాన నిష్ఠులగు సన్న్యాసులకు)[౨] ఇవి ఏవియును ఎన్నడును కలుగవు. ౧౨

[కర్మ మొనర్చుచున్న, కర్మఫల మెట్లు లభింపకుండ

* పంచైతాని.

[౧] సన్న్యాసులకును త్యాగులకును కర్మఫలత్యాగ-సామ్యమున్నది. కనుక, 'అనాశ్రితః కర్మఫలమ్' (గీ: ౬-౧) అను శ్లోకము సన్న్యాసిశబ్దము త్యాగులనే సూచించురీతిగ, ఇటగూడ త్యాగులనే సూచించుచున్నది. వీరు సాత్త్వికులగుటచే పాప మొనర్పరు, పుణ్యము నీశ్వరార్పణ మొనర్తురు. కనుక, ఇష్టానిష్టమిశ్రఫలప్రసక్తి లేదు. —శ్రీధరస్వామి.

[౨] సర్వాత్మదృష్టులగు సన్న్యాసులకు కర్మప్రసక్తియే లేదు, ఇక ఫలముమాట యేమి! త్యాగులు చిత్తశుద్ధి-ద్వారమున సన్న్యాసనిష్ఠను బొందుచున్నారు కనుక, వారికిని ఈ ఫలములు లేవు. ఇక ఇవి, అజ్ఞులగువారికే యని [illegible]

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అధిష్ఠానం తథా కర్తా కరణం చ పృథగ్విధమ్,
వివిధా శ్చ పృథక్చేష్టా దైవం చై వాత్ర పంచమమ్.౧౪
శరీరవాఙ్మనోభి ర్య త్కర్మ ప్రారభతే నరః,
న్యాయ్యం వా విపరీతం వా పం చైతే తస్య హేతవః.౧౫

అధిష్ఠానమ్ (శరీరము) తథా (మఱియు) కర్తా (అహంకారము) పృథక్-విధం చ (వివిధవ్యాపారయుక్తమగు) కరణమ్ (మనోబుద్ధులతోఁ గూడిన యింద్రియదశకమును) వివిధాః చ (నానావిధములగు) పృథక్ చేష్టాః (ప్రాణాదుల విభిన్నకార్యములును) అత్ర (వీనియందు) పంచమమ్ (ఐదవదియగు) దైవమ్ ఏవ చ (ఇంద్రియాదుల అధిష్ఠాతలగు ఆదిత్యాది దేవతలును). ౧౪

నరః (మనుష్యుడు) శరీర-వాక్ మనోభిః (త్రికరణములతోఁ) యత్ (ఏ) న్యాయ్యమ్ వా (ధర్మయుక్తము, శాస్త్రీయము అగునట్టి కాని) విపరీతమ్ వా (అన్యాయ్యమగునట్టి కాని) కర్మ (కర్మమును) ప్రారభతే (ఆరంభించునో) ఏతే (ఈ) పంచ (ఐదును) తస్య (ఆకర్మమునకు) హేతవః (హేతువులు). ౧౫

గలదు? అని ఆశంకించి త్యాగశీలుడగు నిరహంకారికి కర్మలేపము లేదని ఉపపాదించుచున్నాడు:] అర్జునా, వేదాంతసిద్ధాంతమున కర్మముల అన్నిటి నిష్పత్తి కొఱకు ఈ ఐదు కారణములు నిరూపింపబడినవి. వానిని నావలన తెలిసికొనుము. ౧౩

శరీరము, అహంకారము, మనోబుద్ధులతోఁ గూడిన ఇంద్రియములు, ప్రాణాదుల వివిధకార్యములు, చక్షురాది - ఇంద్రియముల కధిష్ఠాతలగు ఆదిత్యాది దేవతలు (=అంతర్యామి) అను నీ యైదును సమస్తకర్మములకును కారణములు. ౧౪

త్రికరణములతోఁ మనుష్యు డారంభించెడి ధర్మాధర్మ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

త త్రైవం సతి కర్తార మాత్మానం కేవలం తు యః,
పశ్య త్యకృతబుద్ధిత్వా న్న స పశ్యతి దుర్మతిః. ౧౬
యస్య నాహంకృతో భావో బుద్ధి ర్యస్య న లిప్యతే,
హ త్వాపి స ఇమాం ల్లోకా న్న హంతి న నిబధ్యతే. ౧౭

తత్ర (ఈ కర్మవిషయము) ఏవమ్ సతి (ఇట్లుండ) యః తు (ఎవడు) ఆత్మానమ్ (తన్ను) కేవలమ్ (ఒక్కనినే) కర్తారమ్ (కర్తగ) పశ్యతి (చూచునో) అకృత-బుద్ధిత్వాత్ (అవివేకమువలన) సః (ఆ) దుర్మతిః (అవివేకి) న పశ్యతి (సమ్యక్-దర్శనమొనర్చుచుండుటలేదు), ౧౬

యస్య (ఎవనికి) అహంకృతః (నేను కర్తను అను) భావః (భావము) న (లేదో) యస్య (ఎవని) బుద్ధిః (బుద్ధి) న లిప్యతే (నిస్సంగమో) సః (అతడు) ఇమాన్ (ఈ) లోకాన్ (జగత్తునందలి ప్రాణులందఱిని) హత్వా అపి (వధించినను) న హంతి (వధింపనట్లే, వధించుట లేదు) [ఈ నిమిత్తము] న నిబధ్యతే (హత్యాఫలమగు అధర్మమున బద్ధుడుకాడు.) ౧౭

కర్మములన్నిటికిని ఈయైదును హేతువులని గ్రహింపుము. ౧౫

ఇట్లు కర్మము లన్నియును ఈ ఐదు హేతువులచే సాధింపబడుచుండ. తన్నుమాత్రమే కర్తగ తలచు దుర్మతి సమ్యగ్ దర్శికాడు; అతని బుద్ధి శాస్త్రాచార్యోపదేశమువలన సంస్కరింపబడలేదు; అతనికి అవివేకమువలననే ఇట్లు కననగుచున్నది. ౧౬

ఎవనికి 'నేను కర్తను' అను అభిమానము [అహంభావము, కర్తృత్వాభినివేశము] లేదో, ఎవని బుద్ధి కర్మఫలముల లిప్తమగుచుండుట లేదో, అతడు జగత్తునందలి ప్రాణులనందఱిని [లోకదృష్టిలో] హత్యమొనర్చినను, [తత్త్వ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

జ్ఞానం జ్ఞేయం పరిజ్ఞాతా త్రివిధా కర్మచోదనా,
కరణం కర్మ కర్తేతి త్రివిధః కర్మసంగ్రహః. ౧౮

కర్మ-చోదనా (కర్మప్రేరకమైనది) జ్ఞానమ్ (జ్ఞానము) జ్ఞేయమ్ (తెలిసికొనదగినది) పరిజ్ఞాతా (తెలిసికొనువాడు) [అని] త్రివిధా (మూడువిధములు) కర్మ-సంగ్రహః (కర్మమునకు ఆశ్రయము) కరణమ్ (ఇంద్రియము) కర్మ (క్రియ) కర్తా (చేయువాడు) ఇతి (అని) త్రివిధః (మూడువిధములు). ౧౮

దృష్టిచేత] హత మొనర్చుచుండుట లేదు. మఱియు నతడు హత్యాఫలమగు అధర్మమున బద్ధుడును కాడు. (గీ: ౨-౨౧; ౩-౨౭; ౧౩-౨౯ చూ:) ౧౭

(పూర్వశ్లోకార్థమును వివరింప, కర్మ ప్రవృత్తి - హేతువులు, కర్మాశ్రయములు, కర్మఫలములును గుణాత్మకములగుటవలన నిర్గుణాత్మకు వీనితో సంబంధము లేదను అభిప్రాయముతో, కర్మచోదనను కర్మాశ్రయమును ముందుగ తెల్పుచున్నాడు.) జ్ఞానము, [ఇష్టసాధనవిషయమగుజ్ఞానము] జ్ఞేయము, [ఇష్టసాధనకు సంబంధించిన కర్మము] జ్ఞాత [తెలియువాడు]— ఈమూడును కర్మప్రవృత్తికి హేతువులు. కరణము (ఇంద్రియములు) కర్మ, కర్త అనునవి కర్మాచరణమునకు మూలములు. (కర్మప్రయోజనములగు గ్రహణత్యాగముల అవసరము పూర్ణమగు ఆత్మకు లేదు. కనుక కర్మమును అక్కఱలేదని అభిప్రాయము). ౧౮

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

జ్ఞానం కర్మ చ కర్తా చ త్రిధైవ గుణభేదతః,
ప్రోచ్యతే గుణసంఖ్యానే యథావ చ్ఛృణు తా న్యపి. ౧౯
సర్వభూతేషు యే నైకం భావ మవ్యయ మీక్షతే,
అవిభక్తం విభక్తేషు తజ్ జ్ఞానం విద్ధి సాత్త్వికమ్. ౨౦

గుణసంఖ్యానే (సాంఖ్యశాస్త్రమున) జ్ఞానమ్ (జ్ఞానము) కర్మ చ (క్రియ) కర్తా చ (కర్తయును) గుణభేదతః (సాత్త్వికాది గుణభేదముల) త్రిధా ఏవ (మూడురీతులుగనే) ప్రోచ్యతే (చెప్పబడుచున్నది) తాని అపి (వాని నన్నిటినిగూడ) యథావత్ (ఉన్నవాని నున్నట్లు) శృణు (వినుము). ౧౯

యేన (దేనిచేత, ఏ జ్ఞానముచేత) విభక్తేషు (విభిన్నములగు) సర్వభూతేషు (సమస్తప్రాణులయందును) అవిభక్తమ్ (అభిన్నభావమున వెలయుచున్న) ఏకమ్ (అద్వితీయమును) అవ్యయమ్ (అక్షయమునుఅగు) భావమ్ (ఆత్మవస్తువును) [నరః] (మనుష్యుడు) ఈక్షతే (దర్శించుచున్నాడో) తత్ (ఆ) జ్ఞానమ్ (అద్వైతాత్మదర్శనరూపమగు జ్ఞానము) సాత్త్వికమ్ (సాత్త్వికమని) విద్ధి (గ్రహింపుము). ౨౦

సాంఖ్యశాస్త్రమున[౧] జ్ఞానమును, క్రియలును, ఫలములునుగూడ సత్త్వ రజ స్తమో భేదముల నిర్వచింపబడి యున్నవి; వాని స్వరూపమును వినుము.[౨] ౧౯

[జ్ఞానమునందలి సాత్త్వికాది భేదములు దెల్పబడు

[౧] సాంఖ్యదర్శనమంతయును ప్రమాణము కాకపోయినను, గుణవిషయమున ప్రమాణము. కనుక, సాంఖ్యమత మిట ఉదాహరింపబడిది.

[౨] 'తత్ర సత్త్వమ్ నిర్మలత్వాత్' (౧౪-౬) ఇత్యాదిగ గుణముల బంధకత్వప్రకారము నిరూపింపబడినది. ౧౪-వ అధ్యాయమున గుణకృత్యములగు వివిధ స్వభావములను ప్రదర్శించి, రజస్తమములను పరిత్యజించి సాత్త్వికాహారాదులవలన సాత్త్వికభావమును సంపాదింపవలెనని ఆదేశింపబడినది. ఇక నిట, క్రియాకారకఫలములు గుణాత్మకములు, వాని కాత్మ సంబంధము లేదని తెలుపబడుచున్నది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పృథక్త్వేన తు యజ్జ్ఞానం నానాభావా న్పృథగ్విధాన్,
వేత్తి సర్వేషు భూతేషు తజ్ జ్ఞానం విద్ధి రాజసమ్. ౨౧
య త్తు కృత్స్నవ దేకస్మి న్కార్యే సక్త మహైతుకమ్,
అతత్త్వార్థవ దల్పం చ త త్తామస ముదాహృతమ్. ౨౨

తు (కాని) యత్ (ఏ) జ్ఞానమ్ (జ్ఞానము) పృథక్త్వేన (వేఱుగ) సర్వేషు భూతేషు (సమస్తభూతములయందుండు) పృథక్ విధాన్ (విభిన్నములగు) నానాభావాన్ (పెక్కు ఆత్మలను) వేత్తి (గ్రహించునో) తత్ (ఆ) జ్ఞానమ్ (జ్ఞానము) రాజసమ్ (రాజసమని) విద్ధి (తెలిసికొనుము). ౨౧

తు (మఱి) యత్ (ఏ జ్ఞానము) ఏకస్మిన్ కార్యే (ఒకానొక శరీరమున, ప్రతిమయందు) కృత్స్నవత్ (అదియే అంతయు అని, సమస్తమును అని) సక్తమ్ (ఆసక్తమగునో) అహైతుకమ్ (యుక్తియుక్తముకానిదియును) అతత్త్వార్థవత్ (అయథార్థమును) అల్పం చ

చున్నవి.] అవ్యక్తమునుండి స్థావరములవఱకుగల భూతములన్నిటియందునను అద్వితీయమును, అవిభక్తమును, అక్షయమును అగు ఆత్మవస్తువు ఏ జ్ఞానముచేత చూడబడుచున్నదో, ఆ అద్వైతాత్మదర్శన-జ్ఞానమును సాత్త్వికమని గ్రహింపుము.[1] ౨౦

కాని, ఏ జ్ఞానముచేత సమస్తభూతములయందు వేఱువేఱుగ నుండు ఆత్మలను అనేకములని గ్రహించునో, ఆ జ్ఞానము రాజసికమని గ్రహింపుము. ౨౧

మఱి, ఏ జ్ఞానముచేత ఒకానొక శరీరమునో ప్రతి

---

1 ఈ జ్ఞానము సంసారోచ్ఛేదమునకు కారణము, రాజసిక తామసిక జ్ఞానములు కావు. కనుక, ఇక చెప్పబోవు విషయము లన్నిటియందును రాజస తామసములను త్యజించి సాత్త్వికమును గ్రహింపనగును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నియతం సంగరహిత మరాగద్వేషతః కృతమ్,
అఫలప్రేప్సునా కర్మ య త్త త్సాత్త్వక ముచ్యతే. ౨౩
య త్తు కామేప్సునా కర్మ సాహంకారేణ వా పునః,
క్రియతే బహులాయాసం త ద్రాజస ముదాహృతమ్. ౨౪

(తుచ్ఛమును అగు) తత్ (ఆజ్ఞానము) తామసమ్ (తామసమని) ఉదాహృతమ్ (చెప్పబడును). ౨౨

అరాగద్వేషతః (రాగద్వేషములను వర్జించి) అఫల-ప్రేప్సునా (ఫలాభిలాష లేనివానిచే) సంగరహితమ్ (ఆసక్తిలేక) కృతమ్ (అనుష్ఠితమగు) నియతమ్ (నిత్యమగు యాగహోమదానాదులగు) యత్ (ఏ) కర్మ (కర్మము కలదో) తత్ (అది) సాత్త్వికమ్ (సాత్త్వికమని) ఉచ్యతే (చెప్పబడును). ౨౩

పునః(మఱల) కామేప్సునా(ఫలాపేక్షకలవాని చేతనో) సాహంకా

మయందో సంపూర్ణమగు ఆత్మయందని, ఈశ్వరుని ఉనికి[౧] అను అభినివేశము కలుగుచున్నదో, ఆజ్ఞానమునే తామసిక మందురు. ఇది యుక్తియుక్తము కాదు. అయథార్థము, తుచ్ఛము. ౨౨

[కర్మమునందలి త్రివిధభేదములు చెప్పబడుచున్నవి:] ఫలాకాంక్షలేని వ్యక్తి, రాగద్వేషములను వర్జించి[౨] ఆసక్తి రహితుడై అనుష్ఠించు నిత్యకర్మాచరణమే సాత్త్విక కర్మ మనబడును. ౨౩

మఱి, ఫలాకాంక్షతోడనో లేక అహంకారము

[౧] ఆత్మ దేహపరిమాణమాత్రమే, సర్వవ్యాపి కాదు; ఈశ్వరుడు విగ్రహమునందే యున్నాడు, మఱి బయట లేడు అని తలచుట.

[౨] మిత్రులయందుండు ప్రీతిని, శత్రులయందుండు ద్వేషమును త్యజించి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అనుబంధం క్షయం హింసా మనపేక్ష్య చ పౌరుషమ్,
మోహా దారభ్యతే కర్మ య త్త త్తామస ముచ్యతే. ౨౫
ముక్తసంగో ఽనహంవాదీ ధృత్యుత్సాహసమన్వితః,
సిద్ధ్యసిద్ధ్యో ర్నిర్వికారః కర్తా సాత్త్విక ఉచ్యతే. ౨౬

రేణ వా (అహంకారముకలవానిచేతనో) బహుల-ఆయాసమ్ (బహుకష్టసాధ్యమగు) యత్ (ఏ) కర్మ (యాగాదికర్మము) క్రియతే (అనుష్ఠింపబడునో) తత్ (అది) రాజసమ్(రాజసమని) ఉదాహృతమ్ (చెప్పబడును).

అనుబంధమ్ (పర్యవసానములగు శుభాశుభములను) క్షయమ్ (శక్తిక్షయమును) హింసామ్ (హింసను) పౌరుషం చ (సామర్థ్యమును) అనపేక్ష్య (విచారింపక) మోహాత్ (అవివేకమున) యత్ (ఏ) కర్మ (కర్మము) ఆరభ్యతే (ఆరంభింపబడుచున్నదో) తత్ (అది) తామసమ్ (తామసికమని) ఉచ్యతే (చెప్పబడును). ౨౫

ముక్త-సంగః (ఫలాసక్తిరహితుడు) అనహంవాదీ (అహంకారశూన్యుడు) ధృతి-ఉత్సాహ-సమన్వితః (ధైర్యోత్సాహయుక్తుడు) సిద్ధి-అసిద్ధ్యో (లాభనష్టముల) నిర్వికారః (హర్షవిషాదరహితుడును అగు) కర్తా (కర్త) సాత్త్వికః (సాత్త్వికుడని) ఉచ్యతే (చెప్పబడును). ౨౬

తోడనో అనుష్ఠితమును, బహుకష్టసాధ్యమును అగుకర్మము రాజసిక మనబడును. ౨౪

పర్యవసానములగు శుభాశుభములను, శక్తిక్షయమును, పరపీడను, స్వసామర్థ్యమును విచారింపక, అవివేకముతో ఏ కర్మములు అనుష్ఠింపబడుచున్నవో, అవి తామసికము లనబడును. ౨౫

[త్రివిధకర్తలను చెప్పుచున్నాడు:] అనాసక్తుడును, గర్వోక్తిరహితుడును, ధైర్యోత్సాహసమన్వితుడును, లాభనష్టముల హర్షవిషాదముల జెందనివాడును అగు కర్త సాత్త్వికుడు. ౨౬

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

రాగీ కర్మఫలప్రేప్సుర్లుబ్ధో హింసాత్మకోఽశుచిః,
హర్షశోకాన్వితః కర్తా రాజసః పరికీర్తితః. ౨౭
అయుక్తః ప్రాకృతః స్తబ్ధః శఠో నైష్కృతికోఽలసః,*
విషాదీ దీర్ఘసూత్రీ చ కర్తా తామస ఉచ్యతే. ౨౮

రాగీ (నిషిద్ధముల కోరువాడును) కర్మ-ఫల-ప్రేప్సుః (కర్మఫలాకాంక్షియు) లుబ్ధః(పరద్రవ్యాసక్తుడు, స్వధనదానాసమర్థుడును) హింసాత్మకః (పరులను పీడించు స్వభావము కలవాడును) అశుచిః (అపవిత్రుడును) హర్ష-శోక-అన్వితః (ఇష్టప్రాప్తియైన సంతోషమును, ఇష్టవియోగమైన దుఃఖమును పొందువాడును అగు) కర్తా (కర్త) రాజసః (రాజసికుడని) పరికీర్తితః (చెప్పబడినాడు). ౨౭

అయుక్తః (ఏకాగ్రత లేనివాడును) ప్రాకృతః (బాలునివలె అత్యంతము అసంస్కృతమగు బుద్ధికలవాడును) స్తబ్ధః (వినయములేనివాడును) శఠః (మాయావి, వంచకుడును) నైష్కృతికః (స్వార్థపరుడై పరుల వ్యాపారములను పాడుచేయువాడు, పరుల నవమానించువాడును) అలసః (ఉత్సాహరహితుడును) విషాదీ (శోకించువాడును) దీర్ఘసూత్రీ చ (నేడో రేపో చేయదగుపనిని ఒకమాసములోనైనను చేయక, కాలయాపన చేయువాడు; చిరకారియును అగు) కర్తా (కర్త) తామసః (తామసికుడని) ఉచ్యతే (చెప్పబడును). ౨౮

వాసనాకులచిత్తుడును, కర్మఫలాకాంక్షియును, పరద్రవ్యాసక్తుడును, స్వధనదానాసమర్థుడును, పరులను పీడించు స్వభావము కలవాడును, అపవిత్రుడును, ఇష్టప్రాప్తియైన హర్షమును, అనిష్టప్రాప్తియైన శోకమును బొందెడి కర్త రాజసికుడు. ౨౭

ఏకాగ్రత లేనివాడును, బాలునివలె అత్యంతము అసంస్కృతమగు బుద్ధి కలవాడును (అవివేకి), వినయము

---

* నైకృతికో.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బుద్ధే ర్భేదం ధృతే శ్చైవ గుణత స్త్రివిధం శృణు,
ప్రోచ్యమాన మశేషేణ పృథ క్త్వేన ధనంజయ. ౨౯

ప్రవృత్తిం చ నివృత్తిం చ కార్యాకార్యే భయాభయే,
బంధం మోక్షం చ యా వేత్తి బుద్ధిః సా పార్థ సాత్త్వికీ.

ధనంజయ (అర్జునా,) బుద్ధేః (బుద్ధియొక్కయు) ధృతేః చ (ధృతియొక్కయు) గుణతః ఏవ (గుణముల ననుసరించునవేయగు) త్రివిధమ్ (మూడువిధములగు) భేదమ్ (భేదమును) పృథక్త్వేన (వేఱు వేఱుగను) అశేషేణ (సంపూర్ణముగను) ప్రోచ్యమానమ్ (చెప్పబడు దానిని) శృణు (వినుము). ౨౯

పార్థ (అర్జునా,) ప్రవృత్తిం చ (ప్రవృత్తిమార్గమును) నివృత్తిం చ (నివృత్తిమార్గమును) కార్య-అకార్యే (కర్తవ్యాకర్తవ్యములను) భయ-
లేనివాడును, వంచకుడును, స్వార్థపరుడై పరులవ్యాపారములను పాడుచేయువాడును, (లేక ఇతరుల నవమానించువాడు) ఉత్సాహరహితుడును, శోకించువాడును, నేడో రేపో చేయదగినపనిని ఒకమాసములోనైనను చేయక కాలయాపన చేయువాడును, అగు కర్తను తామసికు డందురు.[1] ౨౮

అర్జునా, సత్త్వరజస్తమోగుణముల ననుసరించి, బుద్ధియును[2] ధృతియునుగూడ మూడువిధములుగ నున్నవి; వీనినిగుఱించి వేఱువేఱుగ, సంపూర్ణముగ నుడివెదను, వినుము. ౨౯

పార్థా, ప్రవృత్తి నివృత్తి మార్గములను,[3] కర్త

---

[1] కర్తవలెనే జ్ఞాతయొక్కయు, కర్మమువలెనే జ్ఞేయము యొక్కయు త్రివిధ భేదములను గ్రహింపనగును.

[2] బుద్ధి త్రైవిధ్యము ననుసరించి కరణమునుగూడ తెలిసికొనవలెను.

[3] లేక, ధర్మాధర్మములను.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యయా ధర్మ మధర్మం చ కార్యం చాకార్య మేవ చ,
అయథావ త్ప్రజానాతి బుద్ధిః సా పార్థ రాజసీ. ౩౧

అభయే (భయమును, అభయమును) బంధమ్ (బంధమును) మోక్షం చ (మోక్షమును) యా (ఏ బుద్ధి) వేత్తి (గ్రహించునో) సా (ఆ) బుద్ధిః (బుద్ధి) సాత్త్వికీ (సాత్త్వికము). ౩౦

పార్థ (అర్జునా,) యయా (ఏ బుద్ధిచేత) ధర్మమ్ (శాస్త్రవిహితమగు కర్మమును) అధర్మం చ (శాస్త్రవిరుద్ధమగు కర్మమును) కార్యం చ (కర్తవ్యమును) అకార్యం ఏవ చ (అకర్తవ్యమును) అయథావత్ (నిర్ణయింపబడినట్లు కాక మఱియొకరీతిగ, సందిగ్ధముగ) ప్రజానాతి (తెలిసికొనునో) సా (ఆ) బుద్ధిః (బుద్ధి) రాజసీ (రాజసికము). ౩౧

వ్యాకర్తవ్యములను,[౧] (విహితనిషిద్ధములను) భయమును, (గర్భవాసాదిదుఃఖములను) అభయమును,[౨] (దుఃఖాభావమును) బంధమును (కర్తృత్వాది - అభిమానములను) మోక్షమును, (అజ్ఞాననాశమును) గ్రహించు బుద్ధియే సాత్త్వికము. ౩౦

పార్థా, ఏ బుద్ధిచేత, శాస్త్రవిహితములును శాస్త్రప్రతిషిద్ధములును అగు కర్మములును, కర్తవ్యాకర్తవ్యములును, నిర్ణయింపబడినట్లు కాక మఱియొకరీతిగ తెలిసికొనబడుచున్నవో, ఆ బుద్ధి రాజసికము. ౩౧

---

[౧] ఎప్పుడెట దేనిని ఆచరింపనగునో, ఆచరింపకూడదో ఆ విషయములను.

[౨] భయాభయములు=కార్యాకార్యముల ఫలితములగు అర్థానర్థములు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

అధర్మం ధర్మ మితి యా మన్యతే తమసావృతా,
సర్వార్థా న్విపరీతాం శ్చ బుద్ధిః సా పార్థ తామసీ. ३२

ధృత్యా యయా ధారయతే మనః ప్రాణేంద్రియక్రియాః,
యోగే నావ్యభిచారిణ్యా ధృతిః సా పార్థ సాత్త్వికీ. ३३

పార్థ (అర్జునా,) యా (ఏ బుద్ధి) అధర్మమ్ (అధర్మమును) ధర్మమ్ (ధర్మము) ఇతి (అని) మన్యతే (ఎంచునో) సర్వ-అర్థాన్ చ (జ్ఞేయ పదార్థముల నన్నిటిని) విపరీతాన్ (విపరీతముగ) [గ్రహించునో] తమసా (తమోగుణముల చేత) ఆవృతా (ఆవరింపబడిన) సా (ఆ) బుద్ధిః (బుద్ధి) తామసీ (తామసికము). ३२

పార్థ (అర్జునా,) యోగేన (ఏకాగ్రచిత్తమున) యయా (ఏ) అవ్యభిచారిణ్యా (ఐకాంతికమగు, స్థిరమగు) ధృత్యా (ధృతిచేత) మనః - ప్రాణ - ఇంద్రియ - క్రియాః (మనస్సు, ప్రాణము, ఇంద్రియముల క్రియలు) ధారయతే (శాస్త్రమార్గమున నియమింపబడుచున్నవో) సా (ఆ) ధృతిః (ధృతి) సాత్త్వికీ (సాత్త్వికము). ३३

పార్థా, ఏ బుద్ధి తమోగుణమున కప్పబడి అధర్మమును ధర్మమని గ్రహించుచున్నదో, మఱియు సమస్త విషయములను విపరీతముగ తెలిసికొనుచున్నదో, అది తామసికము. ३२

పార్థా, ఏకాగ్రచిత్తమున విషయాంతరవ్యావృత్తి లేని ఏ ధృతిచేత, మనఃప్రాణములక్రియలును, ఇంద్రియముల క్రియలును శాస్త్రమార్గమున నియమింపబడుచున్నవో, అది సాత్త్వికధృతి.[१] ३३

---

[१] 'జిహ్వోపస్థ ...' Sri Vidyabharathi Book Centre, Sringeri ... ११-१६-३३.

CC-O. In Public Domain. Digitized by eGangotri

యయా తు ధర్మకామార్థా న్ధృత్యా ధారయతే ఽర్జున,
ప్రసంగేన ఫలాకాంక్షీ ధృతిః సా పార్థ రాజసీ. ౩౪
యయా స్వప్నం భయం శోకం విషాదం మద మేవ చ,
న విముంచతి దుర్మేధా ధృతిః సా పార్థ తామసీ. ౩౫
సుఖం త్విదానీం త్రివిధం శృణు మే భరతర్షభ,
అభ్యాసాత్ రమతే యత్ర దుఃఖాంతం చ నిగచ్ఛతి. ౩౬

పార్థ (అర్జునా,) తు (కాని) ప్రసంగేన (ఆసక్తిచేత) ఫలాకాంక్షీ (ఫలముగోరువాడు) యయా (ఏ) ధృత్యా (ధృతిచేత) ధర్మ-కామ-అర్థాన్ (ధర్మార్థకామములను) ధారయతే (నిత్యకర్తవ్యములుగ గ్రహించునో) సా (ఆ) ధృతిః (ధృతి) రాజసీ (రాజసికము). ౩౪

పార్థ (అర్జునా,) దుర్మేధాః (దుర్బుద్ధియగువాడు) యయా (ఏ ధృతిచేత) స్వప్నమ్ (నిద్రను) భయమ్ (భయమును) శోకమ్ (సంతాపమును) విషాదమ్ (విషాదమును) మదం ఏవ చ (విషయసేవవలన కలుగు మత్తును) న విముంచతి (పరిత్యజింపకుండునో) సా (ఆ) ధృతిః (ధృతి) తామసీ (తామసికము). ౩౫

భరత-ఋషభ (భరతశ్రేష్ఠా,) తు (కాని) ఇదానీమ్ (ఇప్పుడు) త్రివిధమ్ (మూడువిధములగు) సుఖమ్ (సుఖమును) మే (నానుండి) శృణు

పార్థా, మనుష్యుడే ధృతిచేత ధర్మార్థకామములనే ప్రధానములుగ గ్రహించునో (మోక్షమును గ్రహింపడో) మఱియు, కర్తృత్వాదుల అభినివేశమున ఫలము నాకాంక్షించునో, అది రాజసిక ధృతి. ౩౪

పార్థా, అత్యంతము అవివేకియగు వ్యక్తి ఏ ధృతిచేత నిద్రా భయ శోక విషాద మదములను త్యజింపకుండునో, (మరల మరల పొందుచుండునో) అది తామసికధృతి. ౩౫

అర్జునా, ఇక త్రివిధసుఖములను గుఱించి వినుము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

య త్త్ర్రదగే విష మివ పరిణామే ఽమృ తోపమమ్,
త త్సుఖం సా త్త్వికం ప్రోక్త మాత్మబుద్ధిప్రసాదజమ్.
విషయేంద్రియసంయోగా ద్య త్త దగ్రే ఽమృ తోపమమ్,
పరిణామే విష మివ త త్సుఖం రాజసం స్మృతమ్. ౩౮

(వినుము) యత్ర (ఏ సుఖమున) అభ్యాసాత్ (మరల మరల అనుశీలించుట వలన) [మనుష్యుడు] రమతే (ప్రీతినిబొందునో) చ (మఱియును) దుఃఖ-అంతమ్ (దుఃఖనాశమును) నిగచ్ఛతి (పొందునో) యత్ తత్ (ఏసుఖము) అగ్రే (ఆరంభదశయందు) విషం ఇవ (విషమువలె) [కష్టదాయకమో] పరిణామే (అంతమున) అమృత-ఉపమం (అమృతతుల్యమో) ఆత్మ-బుద్ధి-ప్రసాద-జం (ఆత్మనిష్ఠమగు బుద్ధినిర్మలతనుండి కలుగు చున్నదో) తత్ (ఆ) సుఖమ్ (సుఖము) సాత్త్వికమ్ (సాత్త్వికమని) ప్రోక్తమ్ (చెప్పబడినది). ౩౬-౩౭

విషయ-ఇంద్రియ-సంయోగాత్ (విషయములయు ఇంద్రియము

ఏ సుఖమున [విషయసుఖములవలె వెనువెంటనేగాక] దీర్ఘాభ్యాసమువలన క్రమముగ మనుష్యుడు ప్రీతిని, పరితృప్తిని బొందునో, సంసార - దుఃఖమునుండి విడివడునో, మఱియు, ఏ సుఖము మొదట విషమువలె కష్టదాయకమో[1] కాని తుదకు అమృతతుల్యమగునో, మఱియు నెయ్యది ఆత్మనిష్ఠమగు బుద్ధినిర్మలతనుండి ఉత్పన్నమగుచున్నదో, అదియే సాత్త్వికసుఖమనబడును[2]. ౩౬-౩౭

శబ్దాదులగు విషయములయు, శ్రోత్రాదులగు ఇంద్రి

[1] జ్ఞాన వైరాగ్య ధ్యాన సమాధులు అత్యంతము పరిశ్రమసాధ్యములగుటచేతను, విషయభోగములనుండి మనస్సును మరలించునప్పుడు కష్టమనిపించుటచేతను విషమువలె దుఃఖదాయకము.

[2] జ్ఞానవైరాగ్యాదుల పరిపాకమున లభించు సుఖము అమృతతుల్యమను టేకాదు, అమృతమగు బ్రహ్మమే.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

య దగ్రే చానుబంధే చ సుఖం మోహన మాత్మనః,
నిద్రాలస్య ప్రమాదోత్థం త త్తామస ముదాహృతమ్. ౩౯

లయు కూడికవలన) యత్ తత్ (ఏ సుఖము) అగ్రే (మొదట, అనుభవించునప్పుడు) అమృతోపమం (అమృతమువలెను) పరిణామే (చివరకు, భోగాంతమున) విషం ఇవ (విషతుల్యముగను) [అగునో] తత్ (ఆ) సుఖమ్ (సుఖము) రాజసమ్ (రాజసికమని) స్మృతమ్ (చెప్ప బడును). ౩౮

యత్ (మఱి, ఏ) సుఖమ్ (సుఖము) అగ్రే (మొదటను) అనుబంధే చ (తుదకును) ఆత్మనః (ఆత్మకు) మోహనమ్ (మోహకరమో) నిద్రా-ఆలస్య-ప్రమాద-ఉత్థమ్ (నిద్ర, సోమరితనము, మఱపు—వీని వలన కలుగుచున్నదో) తత్ (అది) తామసమ్ (తామసికమని) ఉదాహృతమ్ (చెప్పబడును). ౩౯

యములయు కూడికనుండి కలుగు సుఖము మొదట అనుభవించునప్పుడు అమృతమువలె తోచుచు, తుదకు భోగాంతమున విషతుల్యము[1] అనగా దుఃఖహేతువగును. [స్త్రీసంసర్గాదికమగు] ఈ సుఖము రాజసిక మనబడును. ౩౮

మొదటను తుదకునుగూడ ఆత్మకు మోహమును గలిగించునదియును, నిద్రాలస్యప్రమాదములనుండి [అనగా, కర్తవ్యము విస్మృతమైన మనోరాజ్యమునుండి] కలుగునదియును అగు సుఖము తామసిక[2] మనబడును. ౩౯

---

[1] బల వీర్య రూప ప్రజ్ఞా మేధా ధనోత్సాహములను పాడు చేయున దగుటచే విషతుల్యము.

[2] సాత్త్వికసుఖము ఆత్మబుద్ధి ప్రసాదమునుండియు, రాజసిక సుఖము విషయేంద్రియ సంయోగమునుండియు, తామసికసుఖము నిద్రాలస్యప్రమాదములనుండియు కల్గుచున్నదని గ్రహింపనగును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

న త ద స్తి పృథివ్యాం వా దివి దేవేషు వా పునః,
సత్త్వం ప్రకృతిజై ర్ముక్తం య దేభిః స్యాత్త్రిభి ర్గుణైః.
బ్రాహ్మణక్షత్రియవిశాం శూద్రాణాం చ పరంతప,
కర్మాణి ప్రవిభక్తాని స్వభావప్రభవై ర్గుణైః. ౪౧

పృథివ్యామ్(భూలోకమునగాని) దివి వా(స్వర్గమునగాని) దేవేషు వా పునః (లేక దేవతలయందునగాని) యత్ (ఏది) ఏభిః (ఈ) ప్రకృతిజైః (మాయాజాతములగు) త్రిభిః గుణైః (బంధనకారణములగు త్రిగుణములచేత) ముక్తమ్ స్యాత్ (విడుపొందినదో) తత్ సత్త్వమ్ (అట్టిప్రాణి) న అస్తి (లేదు). ౪౦

పరంతప (అర్జునా,) బ్రాహ్మణ-క్షత్రియ-విశామ్ (బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులకును) శూద్రాణామ్ చ (శూద్రులకును) కర్మాణి (కర్మములు) స్వభావ-ప్రభవైః (ప్రకృతిజాతములగు) గుణైః (గుణముల చేత) ప్రవిభక్తాని (విభక్తములైనవి). ౪౧

[గుణభేదముననుసరించి చాలవిషయములు చెప్పబడినవి; ఇక అనుక్తవిషయములనుగూడ సంగ్రహముగ సూచించి, ఈ ప్రసంగమును ముగించుచున్నాడు:] స్వర్గమునగాని మర్త్యమునగాని, ప్రకృతిజాతములగు గుణములనుండి విడివడిన ప్రాణిలేదు; దేవతలయందునగూడలేదు.[౧] ౪౦

[అగుచో, క్రియాకారకఫలములును, ప్రాణులన్నియును త్రిగుణాత్మకములే యగుచున్నవి, మఱి జీవునకు మోక్షమెట్లు లభించును, అనిన: స్వాధికార విహితములగు కర్మములతో పరమేశ్వరు నారాధింప, తత్ప్రసాద

---

౧ సత్త్వరజస్తమోగుణముల సామ్యావస్థయే ప్రకృతి. ఈ గుణత్రయము వైషమ్యావస్థను బొందినప్పుడు ప్రకృతిజాతము లనబడును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శమో దమ స్తపః శౌచం క్షాంతి రార్జవ మేవ చ,
జ్ఞానం విజ్ఞాన మాస్తిక్యం బ్రహ్మకర్మస్వభావజమ్. ౪౨
శౌర్యం తేజో ధృతి ర్దాక్ష్యం యుద్ధే చా ప్యపలాయనమ్,
దాన మీశ్వరభావ శ్చ క్షాత్రం కర్మ స్వభావజమ్. ౪౩

శమః(అంతరింద్రియ నిగ్రహము) దమః(బహిరింద్రియ నిగ్రహము) తపః (తపస్సు) శౌచమ్ (బహిరంతరశౌచము) క్షాంతిః (క్షమ) ఆర్జవమ్ (ఋజుత్వము) జ్ఞానమ్ (శాస్త్రజ్ఞానము) విజ్ఞానమ్ (అనుభూతి) ఆస్తిక్యం ఏవ చ (శాస్త్రమునను, భగవంతునియందును విశ్వాసము) బ్రహ్మకర్మ స్వభావజమ్ (స్వభావజాతములగు బ్రాహ్మణధర్మములు). ౪౨

శౌర్యమ్ (పరాక్రమము) తేజః (తేజస్సు) ధృతిః (ధైర్యము)

లబ్ధమగు జ్ఞానముచేతనే లభింపగలదు,—అను సర్వగీతార్థ సారము ప్రదర్శింపబడుచున్నది.] బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులయు, శూద్రులయు కర్మసమూహములు ప్రకృతి జాతములగు[౧] గుణముల ననుసరించియే విభజింపబడినవి. ౪౧

చిత్తోపరమము, బహిరింద్రియ నిగ్రహము, తపస్సు, శౌచము, క్షమ, ఋజుత, శాస్త్రజ్ఞానము, తత్త్వానుభూతి; పరలోకము, శాస్త్రము, భగవంతుడు : వీనియందలి విశ్వాసము:—ఇవి బ్రాహ్మణులకు స్వభావజాతములగు కర్మములు. (మను : ౧-౮౮, ౯౧ చూ:) ౪౨

పరాక్రమము, తేజస్సు, ధృతి, కర్మకౌశలము,

---

౧ ప్రకృతిజాతములన స్వభావజాతములు. స్వభావమన ఈశ్వరుని ప్రకృతియగు త్రిగుణాత్మిక - మాయ లేక వర్తమాన జన్మమున కార్యాభిముఖమగు పూర్వజన్మసంస్కారము. స్వభావజాతములగు గుణత్రయము చేతనే బ్రాహ్మణాదుల కర్తవ్యములు విభజింపబడుచున్నవి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

కృషి గౌరక్ష్య వాణిజ్యం వైశ్యకర్మ స్వభావజమ్,
పరిచర్యాత్మకం కర్మ శూద్రస్యాపి స్వభావజమ్. ४४
స్వే స్వే కర్మ ణ్యభిరతః సంసిద్ధిం లభతే నరః,
స్వకర్మనిరతః సిద్ధిం యథా విందతి తచ్ఛృణు. ४५

దాక్ష్యమ్ (శౌర్యదక్షత) యుద్ధే చ (మఱియు, యుద్ధమున) అపలాయనమ్ అపి (పాఱిపోకుండుటయును) దానమ్ (దానము) ఈశ్వర-భావః చ (శాసించు శక్తియును) క్షాత్రంకర్మ స్వభావజమ్ (స్వాభావికములగు క్షత్రియకర్మములు). ४३

కృషి-గౌరక్ష్య-వాణిజ్యమ్ (కృషి, గోరక్షణ, వాణిజ్యములు) స్వభావజమ్ వైశ్యకర్మ (స్వాభావికములగు వైశ్యకర్మములు) శూద్రస్య అపి (శూద్రునకు అన్ననో) పరిచర్య-ఆత్మకమ్ (సేవారూపమగు) కర్మ (కర్మము) స్వభావజమ్ (స్వభావసిద్ధము). ४४

స్వే స్వే (తన తన) కర్మణి (వర్ణమునకును, ఆశ్రమమునకును జెందిన కర్మమున) అభిరతః (నిరతుడగు) నరః (మనుష్యుడు) సంసిద్ధిమ్ (సిద్ధిని) లభతే (పొందును) స్వకర్మనిరతః (స్వీయకర్మమున తత్పరుడగువాడు) యథా (ఏ రీతిగా) సిద్ధిమ్ (సిద్ధిని) విందతి (పొందునో) తత్ (దానిని) శృణు (వినుము). ४५

యుద్ధమున పాఱిపోకుండుట, ఔదార్యము, శాసింపగల శక్తి—ఇవి క్షత్రియుని స్వాభావికలక్షణములు. ४३

కృషి, గోరక్షణము, వాణిజ్యమును వైశ్యస్వభావ సులభములగు కర్మములు; [త్రైవర్ణిక] సేవారూపమగు కర్మము శూద్రులకు స్వభావజాతమైనది. ४४

[ఈ కర్మముల జ్ఞానహేతుత్వము చెప్పబడుచున్నది:]
తమతమ అధికారము విధించెడి కర్మముల పరినిష్ఠితుడైన వాడు సిద్ధిని అనగా జ్ఞానయోగ్యతను బొందును. ఈ కర్మ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యతః ప్రవృత్తి ర్భూతానాం యేన సర్వ మిదం తతమ్,
స్వకర్మణా త మభ్యర్చ్య సిద్ధిం విందతి మానవః ౪౬

యతః (ఎవనినుండి) భూతానామ్ (ప్రాణుల) ప్రవృత్తిః (ఉత్పత్తి కర్మప్రయత్నము) [కలుగుచున్నదో] యేన (ఎవ్వనిచే) ఇదమ్ (ఈ) సర్వమ్ (జగత్తంతయును) తతమ్ (వ్యాప్తమో) మానవః (మనుష్యుడు) స్వకర్మణా (తనవర్ణమును, ఆశ్రమమును విధించు కర్మముచేత) తమ్ (ఆ సర్వాంతర్యామియగు పరమేశ్వరుని) అభ్యర్చ్య (అర్చించి) సిద్ధిమ్ (సిద్ధిని) విందతి (పొందును). ౪౬

ములు జ్ఞానప్రాప్తికరములు; స్వకర్మనిరతుడగు వాడు తత్త్వ జ్ఞానమును బొందు రీతిని వినుము.[౧] ౪౫

ఏసర్వాంతర్యామియగు పరమేశ్వరునుండి ప్రాణుల ఉత్పత్తియును కర్మప్రయత్నమును సంభవించుచున్నవో, మఱియు నెవ్వడు విశ్వమునంతటిని వ్యాపించియున్నాడో, అతనిని మనుష్యుడు స్వీయమగు వర్ణాశ్రమకర్మమున అర్చించి సిద్ధిని బొందగలడు.[౨] (భా.౧౧-౧౭-౪౪వి.పు.౩-౭-౨౦) ౪౬

---

[౧] విహితకర్మానుష్ఠానఫలము స్వర్గము; కాని నిష్కామ బుద్ధితో నాచరించిన, కర్మములు చిత్తశుద్ధిద్వారమున తత్త్వజ్ఞానమును కలుగజేయు చున్నవి. 'వర్ణా ఆశ్రమాశ్చ స్వకర్మనిష్ఠాః ప్రేత్య కర్మఫలమనుభూయ తతః శేషేణ, విశిష్ట - దేశ - జాతి - కుల - ధర్మ - ఆయుః - శ్రుత - విత్త - వృత్త-సుఖ- మేధసో జన్మ ప్రతిపద్యంతే'.—గౌ. ధ. సూ. (౧౧-౨౯) స్వకర్మ నిష్ఠులగు వర్ణులును, ఆశ్రములును మరణానంతరము స్వర్గమున పుణ్యమునను భవించి మిగిలిన సంచితకర్మానుసారము జన్మించుచున్నారు అని ప్రసిద్ధము. ఇక ఇవి సిద్ధిని గలిగించువిధము చెప్పబడును.

[౨] కేవలము వర్ణాశ్రమ కర్మాచరణముచేతనే సిద్ధి లభించును. వర్ణాశ్రమవిహీనులకు లభింపదని కాదు. ఇట కర్మప్రశంస ప్రస్తుతమగుటచే వర్ణాశ్రమములు స్తుతింపబడినవి. ఆర్యులు, అనార్యులు, స్త్రీలు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రేయా న్స్వధర్మో విగుణః పరధర్మా త్స్వనుష్ఠితాత్,
స్వభావనియతం కర్మ కుర్వ న్నాప్నోతి కిల్బిషమ్. ౪౭

విగుణః అపి (అసంపూర్ణముగ, అంగహీనముగ అనుష్ఠితమైన) స్వధర్మః (స్వీయమగు వర్ణాశ్రమధర్మము) సు-అనుష్ఠితాత్ (చక్కఁగా నాచరింపబడిన) పరధర్మాత్ (పరధర్మముకంటె) శ్రేయాన్ (శ్రేష్ఠము) స్వభావ-నియతమ్ (స్వభావజాతమగు) కర్మ (కార్యమును) కుర్వన్ (చేయుచున్న) కిల్బిషమ్ (పాపమును) న ఆప్నోతి (పొందదు). ౪౭

చక్కఁగా నాచరింపబడిన పరధర్మముకంటె తన వర్ణమును ఆశ్రమమును విధించు ధర్మము అంగహీనముగా ననుష్ఠింపబడినను, శ్రేష్ఠమే యగుచున్నది. ఏమన, స్వభావజాతములగు కర్మముల నాచరించువాడు పాపమును బొందడు. [కనుక, బంధువధాది దోషములతోఁ గూడినదే యైనను, నీ ధర్మమగు యుద్ధము పరధర్మమగు భిక్షాటనము కంటె శ్రేష్ఠమే యగుచున్నది.] ౪౭

పురుషులు అను భేదములేక, అందఱికిని ఆత్మజ్ఞానమునకు అధికారము ఉన్నది. రైక్వసంవర్తులు, వాచక్నవి మున్నగువారు వర్ణాశ్రమరహితులయ్యును సిద్ధిని బొందియుండిరి. జన్మాంతరసంచితమగు సంస్కారమున కూడ సిద్ధి లభింపగలదు. కాని వర్ణాశ్రమధర్మముల ననుష్ఠించువారి పథము నిష్కంటకము. (గీ. ౬-౪౫, వే. సూ. ౩-౪-౩౬, ౩౮ చూ.)

ధృతి, క్షమా దమో ఽస్తేయం శౌచ మింద్రియనిగ్రహః,
ధీ ర్విద్యా సత్య మక్రోధో దశకం ధర్మలక్షణమ్.--మను. ౬-౯౨.

ధృతి, క్షమ, దమము, అస్తేయము, శౌచము, ఇంద్రియసంయమము, బుద్ధి (అనగా జ్ఞానము), ప్రతిపక్షమును సంశయమును నిరాకరించు శక్తి, విద్య, (ఆత్మజ్ఞానము) సత్యము, అక్రోధము - అను ఈ పదియును అందఱికిని ఆచరణీయములగు ధర్మములు. ఈ ధర్మాచరణమున అందఱును శ్రేయమును బొందగలరు. (మేధాతిథి.) భా. ౧౧-౧౭-౩౪-౩౫ చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సహజం కర్మ కౌంతేయ సదోష మపి న త్యజేత్,
సర్వారంభా హి దోషేణ ధూమే నాగ్ని రి వావృతాః. ౪౮
అసక్తబుద్ధిః సర్వత్ర జితాత్మా విగతస్పృహః,
నైష్కర్మ్యసిద్ధిం పరమాం సన్న్యాసే నాధిగచ్ఛతి. ౪౯

కౌంతేయ (అర్జునా,) సదోషమ్ అపి (దోషయుక్తమైనను) సహజమ్ కర్మ (స్వధర్మనిర్దిష్టమగు కర్మము) న త్యజేత్ (త్యజింపకూడదు) హి (ఏమన) సర్వ-ఆరంభాః (కర్మములన్నియును) అగ్నిః (నిప్పు) ధూమేన-ఇవ (పొగచేత కప్పబడునట్లు) దోషేణ (దోషముచేత) ఆవృతాః (ఆవరింపబడియున్నవి). ౪౮

సర్వత్ర (అన్నివిషయములందును) అసక్త-బుద్ధిః (ఆసక్తి లేనివాడును) జితాత్మా (సంయతచిత్తుడును) విగత-స్పృహః (భోగాకాంక్ష లేనివాడును) [అగునరుడు] సన్న్యాసేన (సమ్యక్-దర్శనపూర్వమగు సర్వకర్మ సన్న్యాసముచేత) పరమాం-నైష్కర్మ్య-సిద్ధిమ్ (నిష్క్రియమగు ఆత్మస్వరూపమును బొందుట అను సిద్ధిని) అధిగచ్ఛతి (పొందును). ౪౯

కుంతీపుత్రా, దోషయుక్తమైనను, స్వధర్మమును త్యజించుట ఉచితము కాదు; అగ్నిధూమముచే నావృతమై యుండునట్లు కర్మములన్నియునుగూడ ఏదోయొక దోషముతో గూడియున్నవి. [పొగను విడచి అగ్నిని తమఃశీతాది నివృత్తికొఱకు ఉపయోగించుకొనునట్లు, కర్మమందలి దోషమును జూడక (కర్మమును) సేవించినయెడల, అందలి గుణాంశము చిత్తశుద్ధి నొసగగలదు.] ౪౮

[కర్మాచరణమునందలి దోషాంశమును ఎట్లు పరిత్యజింపవలసినదియును, గుణాంశమెట్లు సంపాదింపబడునదియును తెల్పబడుచున్నది:] సర్వవిషయముల అనాసక్తుడును, నిరహంకారియును, ఫలస్పృహ లేనివాడును అగు నరుడు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సిద్ధిం ప్రాప్తో యథా బ్రహ్మ తథాప్నోతి నిబోధ మే,
సమాసే నైవ కౌంతేయ నిష్ఠా జ్ఞానస్య యా పరా. ౫౦

కౌంతేయ (అర్జునా,) సిద్ధిమ్ ప్రాప్తః (సిద్ధినిబొందిన వ్యక్తి) యథా (ఏ రీతిగ, ఏ జ్ఞాననిష్ఠననుసరించి) బ్రహ్మ (పరమాత్మను) ఆప్నోతి (పొందునో) యా (ఏది) జ్ఞానస్య (జ్ఞానముయొక్క) పరానిష్ఠా (పరిసమాప్తియో) తథా (ఆ జ్ఞాననిష్ఠాక్రమమును) సమాసేన ఏవ (సంక్షేపముగ) మే (నానుండి) నిబోధ (తెలిసికొనుము). ౫౦

సాత్త్వికత్యాగము (సన్న్యాసము) చేత సర్వకర్మనివృత్తి రూపమగు నైష్కర్మ్యసిద్ధిని అనగా బ్రహ్మజ్ఞానమును బొందును.[1] (గీ: ౮-౯, ౫-౮, ౧౧; ౫-౧౩ బృహ. ఉ. ౩-౫-౧ చూ:) ౪౯

కౌంతేయా, ఇట్లు సిద్ధిని బొందినవాడు (బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులలో నెవడైనను) ఏ జ్ఞాననిష్ఠను అనుసరించి పరమాత్మను బొందుచున్నాడో, ఏది జ్ఞాన పరిసమాప్తియో, ఆ జ్ఞాననిష్ఠాప్రాప్తిక్రమమును సంక్షేపముగ నానుండి తెలిసికొనుము. ౫౦

---

[1] సత్త్వశుద్ధిని బొందును అనియే ఈ శ్లోకముఖ్యాభిప్రాయము. పిదప, జ్ఞానము లభించు రీతి వర్ణింపబడుచున్నది.

"ఎవనికైనను శుద్ధసత్త్వ(గుణ)ము లభించిన, అతడు కేవలము ఈశ్వరుని గురించియే చింతించును. అతనికి మఱేమియును రుచింపదు. ఒకానొకడు ప్రారబ్ధబలమున జన్మాదిగనే శుద్ధసత్త్వమును బడయును. కామనాశూన్యుడై కర్మము నాచరింప యత్నించినయెడల, చివరకు శుద్ధసత్త్వము లభింపగలదు. రజోమిశ్రిత సత్త్వగుణముండిన, మనస్సు క్రమముగ వివిధవిషయముల ననుసరించును, అప్పుడు 'జగత్తున కుపకార మొనరతు'నను అభిమానము కలుగును. ఈ సామాన్యజీవుడు జగత్తున కుపకార మొనర్చుట [illegible] అయినను, ఎవరైనను పరోపకారా

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బుద్ధ్యా విశుద్ధయా యుక్తో ధృత్యాత్మానం నియమ్య చ,
శబ్దాదీ న్విషయాం స్త్యక్త్వా రాగద్వేషౌ వ్యుదస్య చ. ౫౧

విశుద్ధయా బుద్ధ్యా (ఆత్మను బ్రహ్మముగ నిశ్చయించుటవలన సంశయ విపర్యయములులేని బుద్ధితో) యుక్తః (కూడి) ధృత్యా (ధైర్యముచేత) ఆత్మానమ్ (శరీరేంద్రియ సంఘాతమును) నియమ్య (సంయతమొనర్చి) శబ్ద-ఆదీన్ చ విషయాన్ (శబ్దాది విషయములను) త్యక్త్వా (త్యజించి) రాగ-ద్వేషౌ-చ (శరీరధారణమునకు ఉపయోగపడు విషయముల ఆసక్తి ద్వేషములగూడ) వ్యుదస్య (పరిత్యజించి). ౫౧

ఆత్మను బ్రహ్మమని నిశ్చయించుకొనుటవలన సంశయ విపర్యయములు తొలగినబుద్ధితో, ధైర్యము నవలంబించి శరీరేంద్రియములను వశమొనర్చుకొని, శరీరస్థితికి ప్రయోజనములగువానినిగాక మిగిలిన శబ్దాదివిషయముల నన్నిటిని పరిత్యజించి, శరీరస్థితికి ప్రయోజనములగు విషయములయందలి రాగద్వేషములగూడ పరిత్యజించి,— ౫౧

ర్థము కర్మము నాచరించిన దోషములేదు-దీనినే నిష్కామకర్మమందురు. ఇట్టి కర్మము నాచరింప ప్రయత్నించుట చాల మంచిది. కాని అందఱును చేయజాలరు. చాల కఠినము.

"అందఱును కర్మము నాచరింపవలసినవారే; ఒకరిద్దఱు కర్మమును త్యజింపగలరు. శుద్ధసత్త్వము గలవారి నొకరిద్దఱిని చూడగలము. ఈ నిష్కామకర్మము నాచరించుచుండ, రజోమిశ్రితమగు సత్త్వగుణము క్రమముగ శుద్ధసత్త్వముగ మాఱగలదు. శుద్ధసత్త్వమైన, ఈశ్వరలాభము. సాధారణు లీ శుద్ధసత్త్వావస్థను గ్రహింపజాలరు. హేముడు నాతో ననెను: 'భట్టాచార్యమహాశయా, జగత్తున పరువుప్రతిష్ఠల నిల్పుకొనుటయే మనుష్యుని జీవితాదర్శము. ఏమందువు?' "

—శ్రీరామకృష్ణపరమహంస.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వివిక్తసేవీ లఘ్వాశీ యతవాక్కాయమానసః,
ధ్యానయోగపరో నిత్యం వైరాగ్యం సముపాశ్రితః. ౫౨
అహంకారం బలం దర్పం కామం క్రోధం పరిగ్రహమ్,
విముచ్య నిర్మమః శాంతో బ్రహ్మభూయాయ కల్పతే. ౫౩

వివిక్త-సేవీ (నిర్జనస్థానవాసియును) లఘు-ఆశీ (మితభోజియును) యతవాక్-కాయ-మానసః (మనోవాక్కాయములను నియమించుకొన్నవాడును) నిత్యమ్ (ఎల్లప్పుడును) ధ్యానయోగపరః (ధ్యానయోగపరాయణుడును) వైరాగ్యమ్ (దృష్టాదృష్టవిషయవైరాగ్యమును) సముపాశ్రితః (అవలంబించినవాడును). ౫౨

అహంకారమ్ (దేహేంద్రియములయం దాత్మబుద్ధిని) బలమ్ (మొండిపట్టును) దర్పమ్ (యోగబలగర్వమున కుమార్గము ననుసరించుటయును) [ప్రారబ్ధవశమున లభించు విషయములయందలి] కామమ్ (కోర్కెను) క్రోధమ్ (కోపమును) పరిగ్రహమ్ (స్వీకరించుటను)

నిర్జనస్థానవాసియును, మితభోజియునై, త్రికరణముల నియమించి, నిత్యము[౧] ధ్యానమును[౨] యోగమును[౩] అభ్యసించుచు, ఐహికాముష్మిక విషయము లన్నిటియందున వైరాగ్యము బూని,— ౫౨

దేహేంద్రియములయం దాత్మబుద్ధిని, మొండిపట్టును, యోగబలగర్వమును, ప్రారబ్ధవశమున లభించు విషయములయందలి కోర్కెను, కోపమును, పరిగ్రహమును[౪] వదలి,

[౧] నిత్యమను శబ్దము, మఱి ఇతర కర్తవ్యము లేమియును లేవని సూచించుచున్నది.

[౨] ఆత్మస్వరూపచింత.

[౩] ఆత్మవిషయమున మనస్సు నేకాగ్ర మొనర్చుట.

[౪] ఇంద్రియములును, మనస్సును దోషరహితములే యైనను శరీరస్థితి ధర్మానుష్ఠానముల కొఱకు ఇతరు లర్పించు విషయములను గ్రహింపకుండుట.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బ్రహ్మభూతః ప్రసన్నాత్మా న శోచతి న కాంక్షతి,
సమః సర్వేషు భూతేషు మద్భక్తిం లభతే పరామ్. ౫౪

విముచ్య (వదలి) నిర్మమః (శరీరము, జీవితమునందలి మమత్వములేక) శాంతః (చిత్తవిక్షేపరహితుడగు వ్యక్తి) బ్రహ్మభూయాయ (బ్రహ్మత్వము నొందుటకు) కల్పతే (సమర్థుడగును). ౫౩

బ్రహ్మభూతః (బ్రహ్మజ్ఞానమును బొంద సమర్థుడు, బ్రహ్మజ్ఞాననిష్ఠుడు) ప్రసన్న-ఆత్మా (ఆత్మప్రసాదమునుబొందిన) న శోచతి (ప్రాప్తవస్తునాశమైన శోకింపడు) న కాంక్షతి (అప్రాప్తవస్తువును కోరడు) సర్వేషు భూతేషు (సర్వభూతములయందును) సమః (సముడైన) [యతి] పరాం మద్భక్తిమ్ (జ్ఞానలక్షణమును, మత్సంబంధమును అగు పరభక్తిని) లభతే (పొందును). ౫౪

శరీరమనినను జీవితమనినను అభిమానము లేక చిత్తోపరతిని బొందినవాడు ఇహజీవనముననే బ్రహ్మజ్ఞానమును బొంద సమర్థుడగును. ౫౩

ఈక్రమము ననుసరించి బ్రహ్మస్వరూపమును బొంద సమర్థుడైనవాడును, కర్తృత్వాది విముక్తుడును, లబ్ధాత్మప్రసాదుడును, జ్ఞాననిష్ఠుడును అగు యతి ఏవిషయమును గుఱించియు శోకింపకుండును, మఱియు నెద్దానిని ఆకాంక్షింపడు. అతనికి సర్వభూతముల సుఖదుఃఖములును తన సుఖదుఃఖములే.[౧] మఱియును, జ్ఞానరూపమును, మత్సంబంధమును అగు ఉత్తమభక్తిని అతడు 'పొందును.'—భాష్యోత్కర్ష దీపిక. ౫౪

---

[౧] గీ: ౬-౩౨ చూ. — గీ: ౭-౧౭ చూ.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

భక్త్యా మా మభిజానాతి యావా న్య శ్చాస్మి త త్త్వతః,
తతో మాం త త్త్వతో జ్ఞాత్వా విశతే త దనంతరమ్. ౫౫

[యతి] భక్త్యా (జ్ఞానలక్షణమగు భక్తిచేత) యావాన్ (ఏయే ఉపాధులవలన భేదవైశిష్ట్యములను, సవిశేషరూపములను) యః చ (మఱియు, సర్వోపాధిశూన్యమును, నిర్విశేషమును) అస్మి (నేను అగుచుంటినో) [ఆ రూపముల] మామ్ (నన్ను) తత్త్వతః (యథార్థముగ) అభిజానాతి (ఆత్మరూపమున గ్రహించును) తతః (ఈ సాక్షాత్కారము వలన) మామ్ (నన్ను) తత్త్వతః (యథార్థరూపమున) జ్ఞాత్వా (తెలిసికొని) తదనంతరమ్ (వెనువెంటనే) [నాయందు] విశతే (ప్రవేశించును, జీవత్కాలముననే మత్స్వరూపస్థితిని బొందును). ౫౫

ఈ జ్ఞానరూపమగు భక్తిచేత నా సవిశేష నిర్విశేష స్వరూపముల తత్త్వమును గ్రహించి, యతి, అద్వైతచిన్మాత్రుడనగు నన్ను ఆత్మరూపమున సాక్షాత్కరించుకొనుచున్నాడు. ఈ సాక్షాత్కారముచేతనే నాయథార్థస్వరూపమును తెలిసికొనును; వెనువెంటనే నాయందు ప్రవేశించును.[2] అనగా, జీవత్కాలముననే మత్స్వరూపమున అవస్థితుడగును.[3] (గీ : ౧౩-౩ చూ:)—భాష్యోత్కర్షదీపిక. ౫౫

---

౧ జ్ఞానక్రియ, ప్రవేశక్రియలకు మధ్య వ్యవధానము లేదు.

౨ ఇచ్చటి ప్రవేశక్రియ జ్ఞానక్రియలు ఏకార్థములు.

౩ పిదప, ఆ పరభక్తిచేత నా సర్వవ్యాపిత్వ, సచ్చిదానంద ఘనత్వముల స్వరూపమును గ్రహించినవాడు, నా స్వరూపమును యథార్థముగ గ్రహించి, అనంతరము పరమానందస్వరూపుడగుచున్నాడు.—శ్రీధరస్వామి. ఇచ్చట అనంతర శబ్దమునకు అర్థము బ్రహ్మనిర్గుణభావమును గ్రహించినపిదప అనిగూడ గ్రహింపవచ్చును.
—బ్రహ్మానందగిరి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సర్వకర్మా ణ్యపి సదా కుర్వాణో మద్వ్యపాశ్రయః,
మత్ప్రసాదా దవాప్నోతి శాశ్వతం పద మవ్యయం. ౫౬
చేతసా సర్వకర్మాణి మయి సన్న్యస్య మత్పరః.
బుద్ధియోగ ముపాశ్రిత్య మచ్చిత్తః సతతం భవ. ౫౭

సదా (ఎల్లప్పుడును) సర్వకర్మాణి (సమస్తకర్మములను) కుర్వాణః అపి (చేయుచున్నను) మద్వ్యపాశ్రయః (నన్ను శరణుబొందిన భక్తుడు) మత్-ప్రసాదాత్ (నా అనుగ్రహమున) శాశ్వతమ్(సనాతనమును) అవ్యయమ్(అక్షయమునుఅగు) పదమ్(స్థానమును) అవాప్నోతి(పొందును).౫౬

చేతసా (వివేకబుద్ధిచేత) సర్వ-కర్మాణి (ఐహికాముష్మిక విషయములగు కర్మముల నన్నిటిని) మయి (నాయందు) సన్న్యస్య (సమర్పించి) మత్పరః(నాయందాసక్తికలిగి) బుద్ధియోగం ఉపాశ్రిత్య (బుద్ధిని ఏకాగ్రమొనర్చి) సతతమ్(నిరంతరము) మచ్చిత్తః(మద్గతచిత్తుడవు) భవ(కమ్ము).

[స్వకర్మమున పరమేశ్వరారాధన మొనర్ప మోక్షము లభించు క్రమము చెప్పబడినది; అది ఉపసంహరింపబడుచున్నది:] పూర్వోక్తమగురీతి ననుసరించి, నిత్యనైమిత్తికములగు కర్మముల నన్నిటిని స్వర్గాదిఫలముల నపేక్షింపక, నన్నే ఆశ్రయమొనర్చుకొని, అనుష్ఠించువాడు నా అనుగ్రహమున, సనాతనమును అక్షయమును అగు స్థానమును (మోక్షమును) పొందగలడు. ౫౬

కనుక, నీవు కర్మముల నన్నిటిని నా కర్పించి, నన్నే పరమపురుషార్థముగ గ్రహించి, బుద్ధి నేకాగ్ర మొనర్చి,[౧] కర్మానుష్ఠానకాలమునగూడ నాయందు చిత్తమును సమాహిత మొనర్పుము;[౨] అనన్యశరణుడవై నన్ను శరణు బొందుము. ౫౭

---

౧ గీ: ౨-౪౯ చూ: ౨ గీ: ౪-౨౪, ౯-౨౭ చూ:

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మచ్చిత్తః సర్వదుర్గాణి మత్ప్రసాదా త్తరిష్యసి,
అథ చే త్త్వ మహంకారా న్న శ్రోష్యసి వినంక్ష్యసి. ౫౮
యదహంకార మాశ్రిత్య న యోత్స్య ఇతి మన్యసే,
మి థ్యైష వ్యవసాయ స్తే ప్రకృతి స్త్వాం నియోక్ష్యతి.

మచ్చిత్తః (మద్గతచిత్తుడవై) మత్ప్రసాదాత్ (నా అనుగ్రహము వలన) సర్వదుర్గాణి (దుస్తరములగు సంసారహేతువులను అన్నిటిని) తరిష్యసి (అతిక్రమింపగలవు) అథ (మఱి) త్వమ్ (నీవు) అహంకారాత్ (పాండిత్యాభిమానమున) న శ్రోష్యసి చేత్ (నేను చెప్పినది విననియెడల) వినంక్ష్యసి (పురుషార్థభ్రష్టుడవగుదువు). ౫౮

అహంకారమ్ (అహంకారమును) ఆశ్రిత్య (ఆశ్రయించి) న యోత్స్యే (యుద్ధమొనర్పను) ఇతి (అని) యత్ (దేనిని) మన్యసే (తలచుచుంటివో) తే (నీ) ఏషః (ఈ) వ్యవసాయః (నిశ్చయము) మిథ్యా (భ్రమమూలకము, వ్యర్థము) ప్రకృతిః (క్షత్రియస్వభావము) త్వామ్ (నిన్ను) నియోక్ష్యతి (నియోగింపగలదు). ౫౯

ఇట్లు నీవు చిత్తమును నాయందు నిల్పినయెడల, నా అనుగ్రహమున దుస్తరమగు సంసారమును, సంసార హేతువులను అతిక్రమింపగలవు. ఇట్లొనర్పక, పాండిత్యాభిమానమున నేను చెప్పినది విననియెడల నీవు పురుషార్థ భ్రష్టుడ వగుదువు. ౫౮

[మంచిది, వినష్టుడనే యగుదును, బంధుగులతో యుద్ధమొనర్పను అందువా:] అహంకారము నాశ్రయించి 'యుద్ధమొనర్పను' అని నీవు తలచునది భ్రమమూలకము; నీ ప్రయత్నము వ్యర్థమే యగును. [రజఃప్రధానమగు] క్షత్రియస్వభావము నిన్ను యుద్ధమున నియోగింపగలదు. ౫౯

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

స్వభావజేన కౌంతేయ నిబద్ధః స్వేన కర్మణా,
కర్తుం నేచ్ఛసి య న్మోహా త్కరిష్య స్యవశో ఽపి తత్.
ఈశ్వరః సర్వభూతానాం హృద్దేశే ఽర్జున తిష్ఠతి,
భ్రామయ స్సర్వభూతాని యంత్రారూఢాని మాయయా. ౬౧

కౌంతేయ (అర్జునా,) మోహాత్ (అవివేకమున) యత్ (దేనిని) కర్తుమ్ (చేయ) న ఇచ్ఛసి (ఇచ్ఛగింపవో) స్వభావజేన (స్వభావజాతమగు) స్వేన (నీ, క్షత్రియోచితమగు) కర్మణా (కర్మముచేత) నిబద్ధః (బద్ధుడవై) అవశః (నీ ఇష్టమునకు వ్యతిరేకముగనే) తత్ అపి (దానిని) కరిష్యసి (చేయుదువు). ౬౦

అర్జున (పార్థా,) ఈశ్వరః (అంతర్యామి) మాయయా (మాయచేత) సర్వభూతాని (దేహాభిమానులగు జీవులనందఱిని) యంత్ర-ఆరూఢాని [ఇవ] (యంత్రముననున్న బొమ్మలవలె) భ్రామయన్ (త్రిప్పుచు, నియమించుచు) సర్వభూతానామ్ (జీవులందఱి) హృద్దేశే (హృదయమున) తిష్ఠతి (వెలయుచున్నాడు). ౬౧

కౌంతేయా, మోహమున నీవెద్దాని నొనర్ప నిచ్ఛగింపకుంటివో దానిని, పూర్వజన్మసంస్కారమున కలుగు శౌర్యాదులచే నియమింపబడి అవశుడవై నీవు ఒనర్చియే తీరుదువు. ౬౦

[పై రెండు శ్లోకములలో సాంఖ్యమతానుసారము, ప్రకృతి-స్వభావ-కర్మపారతంత్ర్యములు చెప్పబడినవి. ఇక, స్వాభిప్రాయమును చెప్పుచున్నాడు:] అర్జునా, అంతర్యామియగు నారాయణుడు సర్వజీవుల హృదయము నధిష్ఠించి, యంత్రపాంచాలికలవలె మాయచేత వానిని [దేహాభిమానులగు జీవులను] నియమించు చున్నాడు.[౧] ౬౧

---

౧ (అ) ఏకో దేవః సర్వభూతేషు గూఢః సర్వవ్యాపీ సర్వ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

త మేవ శరణం గచ్ఛ సర్వభావేన భారత,
తత్ప్రసాదా త్పరాంశాంతిం స్థానంప్రాప్స్యసి శాశ్వతమ్.
ఇతి తే జ్ఞాన మాఖ్యాతం గుహ్యా ద్గుహ్యతరం మయా,
విమృ శ్యైత దశేషేణ య థేచ్ఛసి తథా కురు. ౬౩

భారత (అర్జునా,) సర్వభావేన (సర్వాత్మభావముతో) తం ఏవ (ఆ ఈశ్వరునే) శరణం గచ్ఛ (శరణుపొందుము) తత్ ప్రసాదాత్ (ఆయన కృపవలన) పరాం శాంతిమ్ (పరమశాంతిని) శాశ్వతం స్థానమ్ (మోక్షమును) ప్రాప్స్యసి (పొందెదవు). ౬౨

ఇతి (ఈ) గుహ్యాత్ గుహ్యతరమ్ (రహస్యముకంటెను అత్యంత రహస్యమగు) జ్ఞానమ్ (గీతా-తత్త్వము) తే (నీకు) మయా (నాచేత) ఆఖ్యాతమ్ (చెప్పబడినది) అశేషేణ (సంపూర్ణముగ) ఏతత్ (దీనిని) విమృశ్య (వివేచనమొనర్చి) యథా (ఎటులు) ఇచ్ఛసి (కోరుదువో) తథా (అటులనే) కురు (చేయుము). ౬౩

[ఇట్లు జీవులందఱును పరమేశ్వరపరతంత్రులగుట వలన, అహంకారమును పరిత్యజించి,] భారతా, సంసారార్తినాశనముకొఱకు నీవు సర్వాత్మభావముతో ఈశ్వరునే శరణుపొందుము; ఆయన కృపవలన నీవు పరమశాంతిని (మోక్షమును) బొందగలవు. ౬౨

రహస్యములగు మంత్రయోగములకంటెను గుహ్యమగు ఈగీతా - తత్త్వమును నీకు జెప్పితిని. దీని నంతటిని

భూతాంతరాత్మా, కర్మాధ్యక్షః సర్వభూతాధివాసః సాక్షీ చేతా కేవలో నిర్గుణశ్చ.—శ్వే. ఉ. ౬. ౧౧.

(అ) య ఆత్మని తిష్ఠన్ ఆత్మానం, అంతరోయమయతి, యం ఆత్మా న వేద, యస్య ఆత్మా శరీరం, ఏష తే ఆత్మా అంతర్యామ్యమృతః—బృహ. ఉ. మా. ౩-౭-౨౨.

(ఇ) స్మృతేశ్చ.—

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సర్వగుహ్యతమం భూయః శృణు మే పరమం వచః,
ఇష్టోఽసి మే దృఢ మితి* తతో వక్ష్యామి తే హితమ్.
మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు,
మా మే వైష్యసి సత్యం తే ప్రతిజానే ప్రియో ఽసి మే.

సర్వ-గుహ్యతమమ్ (పరమరహస్యమగు) మే (నా) పరమమ్(శ్రేష్ఠమగు) వచః (వాక్యమును) భూయః (మరల) శృణు (వినుము) మే (నాకు) దృఢమ్ (నిశ్చయముగ) ఇష్టః (ప్రియుడవు) అసి (అగుదువు) ఇతి తతః (ఈ కారణమున) తే (నీకు) హితమ్ (హితమును, పురుషార్థప్రాప్తి-ఉపాయమును) వక్ష్యామి (చెప్పుచున్నాను). ౬౪

[నీవు] మన్మనాః (మద్గతచిత్తుడవును) మద్భక్తః (నాభక్తుడవును) మద్యాజీ (నన్ను పూజించువాడవును) భవ (కమ్ము) మామ్ (నాకు) నమ

బాగుగ ఆలోచించి, నీకు మంచిదని తోచినట్లుగ ఆచరింపుము. [ఇట్లాలోచించిన నీ మోహము తొలగును.] ౬౫

[అతిగంభీరమగు గీతాశాస్త్రమును తానే సంగ్రహమొనర్చి చెప్పుచున్నాడు.] సర్వ-గుహ్యతమమగు నా వాక్యము నాలింపుము; నీవు నాకు అత్యంతము ప్రియుడవగుటవలన, నీ హితమును [పురుషార్థ-ప్రాప్తి-ఉపాయమును. సర్వప్రమాణోపేతమగు దానిని నిశ్చయించి] చెప్పుచున్నాడను. ౬౪

నీవు మనస్సును నాయందు నిల్పుము,° నా భక్తు

---

* దృఢమతిః.

° ఏలయనిన: స్మర్తవ్యః సతతం విష్ణుర్విస్మర్తవ్యో న జాతుచిత్, సర్వే విధినిషేధాః స్యురేతయోరేవ కింకరాః. భగవంతుని నిరంతరము స్మరింపనగును; [illegible]కింకరులే!—భ.ర.సిం.

Sri Vidyabharathi Book Centre, Sringeri

 CC-O. In Public Domain. Digitized by eGangotri

సర్వధర్మా న్పరిత్యజ్య మా మేకం శరణం వ్రజ,
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి, మా శుచః.

స్కురు (నమస్కారమొనర్పుము) మామ్ ఏవ (నన్నే) ఏష్యసి (పొందెదవు) [నేను] తే (నీకు) సత్యమ్ (సత్యమును) ప్రతిజానే (ప్రతిజ్ఞాపూర్వకముగ నుడువుచున్నాను) [ఏలయన, నీవు] మే (నాకు) ప్రియః (ప్రియుడవు) అసి (అగుచున్నావు). ౬౫

సర్వధర్మాన్ (ధర్మాధర్మానుష్ఠానముల నన్నిటిని) పరిత్యజ్య (త్యజించి) మామ్ (గర్భ-జన్మ-జరా-మృత్యువర్జితుడను, సర్వాత్ముడను, పరమేశ్వరుడను అగు నన్ను) ఏకమ్ (ఒక్కనినే) శరణం వ్రజ.(ఆత్మరూపమున ఆశ్రయింపుము) అహమ్ (నేను) త్వా (నిన్ను, ఇట్లు నిశ్చితబుద్ధివైన నిన్ను) సర్వపాపేభ్యః (ధర్మాధర్మబంధనరూపములగు పుణ్య

డవుకమ్ము,[౨] నన్ను పూజింపుము,[౩] నాకు నమస్కరింపుము,[౪] నీవు నాకు అత్యంతము ప్రియుడవు, కనుక నేను సత్యప్రతిజ్ఞాపూర్వకముగ నుడువుచున్నాను, ఈ రీతిగ నీవు నన్ను పొందగలవు.[౫] ౬౬

---

[౨] భక్తుడవైన ఫలమేమి యనిన: నిత్యోత్సవో భవేత్తేషాం నిత్యశ్రీర్నిత్యమంగళమ్, యేషాం హృదిస్థో భగవాన్ మంగళాయతనమ్ హరిః. —ప్ర. గీ. ౪౪.

[౩] నిన్నే పూజించుట ఏల అందువా: ఆలోడ్య సర్వశాస్త్రాణి విచార్య చ పునః పునః, ఇదమేకం సునిష్పన్నం ధ్యేయో నారాయణః సదా. —ప్ర. గీ. ౮౩.

[౪] నమస్కారఫలము: ఏకోఽపి కృష్ణస్య కృతః ప్రణామో, దశాశ్వమేధావభృథేన తుల్యః, దశాశ్వమేధీ పునరేతి జన్మ, కృష్ణప్రణామీ న పునర్భవాయ. —ప్ర. గీ. ౧౩.

[౫] ఎట్లనిన: కృష్ణేరతాః కృష్ణమనుస్మరంతి, రాత్రౌ చ కృష్ణం పునరుత్థితా యే, తే భిన్నదేహాః ప్రవిశంతి కృష్ణం, హవిర్యథా మంత్రహుతం హుతాశే. —ప్ర. గీ. ౧౧.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఇదం తే నాతపస్కాయ నాభక్తాయ కదాచన,
న చాశుశ్రూషవే వాచ్యం న చ మాం యో ఽభ్యసూయతి.

పాపములనుండి) మోక్షయిష్యామి (ముక్తినందజేయుదును) మా శుచః (శోకింపకుము). ౬౬

ఇదమ్ (ఈ గీతాశాస్త్రము) అతపస్కాయ (తపోరహితునకును) అభక్తాయ (భక్తుడుకానివానికిని) అశుశ్రూషవే చ (వినగోరనివానికిని)

సమస్త ధర్మాధర్మములు[౧] అనుష్ఠానమును పరిత్యజించి, గర్భ-జన్మ-జరా-మృత్యువర్జితుడను, సర్వాత్ముడను, పరమేశ్వరుడను అగు నన్ను ఒక్కనినే ఆత్మరూపమున ఆశ్రయింపుము; నేనుగాక మఱి ఏమియును లేదని దృఢ నిశ్చయుడవు కమ్ము. ఇట్టి నిశ్చితబుద్ధి గల నీకు నేను, నా స్వరూపమును ప్రకటించి ధర్మాధర్మబంధనములగు పుణ్యపాపములనుండి[౨] ముక్తునొనర్తును. కనుక, శోకింపకుము.[3] (గీ: ౧౦-౧౧; ౪-౩౬ భా: ౧౧-౧౨-౧౪, ౧౫ చూ:) ౬౬

[శాస్త్రసంప్రదాయప్రవర్తనా నియమ మేమనిన:]

---

[౧] (అ) ధర్మాధర్మములు = వర్ణధర్మములు, ఆశ్రమధర్మములు, సామాన్యధర్మములు. —మధుసూదనసరస్వతి.

(ఆ) అధర్మము: నావిరతో దుశ్చరితాన్నాశాంతో నాసమాహితః, నాశాంతమానసో వాపి ప్రజ్ఞానేనైన మాప్నుయాత్'.-కఠ. ౧. ౨. ౨౪.

(ఇ) ధర్మాధర్మముల అభిమానమున్నవానికిగూడ ఈ జ్ఞానము లభింపదు.

[౨] పాపము బంధమైనట్లు, పుణ్యముగూడ ఆత్మకు బంధనమే.

[3] (అ) సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతి చ యాచతే,
అభయం సర్వదా తస్మై దదామ్యేతద్వ్రతం మమ.--రామా.

(ఆ) ఆనుకూలస్య సంకల్పః ప్రాతికూల్య వివర్జితమ్,
రక్షిష్యతీతి విశ్వాసో గోప్తృత్వే వరణం తథా,
ఆత్మనిక్షేప కార్పణ్యే షడ్విధా శరణాగతిః.—హరి. వి. ౧౧.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

య ఇదం(మం) పరమం గుహ్యం మద్భక్తేష్వభిధాస్యతి,
భక్తిం మయి పరాం కృత్వా మా మే వైష్యత్యసంశయః.

యః (ఎవడు) మామ్ (నన్ను) [మనుష్యునిగ తలచి] అభ్యసూయతి (ద్వేషించునో వానికిని) తే (నీకు, నీచేత) కదాచన (ఎప్పుడుకాని) న వాచ్యం (చెప్పబడదగినదికాదు). ౬౭

యః (ఎవడు) ఇదమ్(యథోక్తమగు) పరమంగుహ్యమ్(అతిరహస్యమగు గీతాశాస్త్రమును) మద్భక్తేషు (నాభక్తులకు) అభిధాస్యతి (వివరించి

సంసారశాంతికై నీ కుపదేశించిన ఈ గీతాశాస్త్రమును తపోరహితునకు చెప్పకూడదు. తపస్వియే యైనను గురుభక్తి, ఈశ్వరభక్తి లేనిచో, చెప్పకుము. భక్తుడును తపస్వియు అయినను వినగోరనిచో చెప్పకుము. వాసుదేవుడనగు నన్ను సామాన్యమానవునిగ తలచి, నా ఈశ్వరత్వము నంగీకరింపనివానికిగూడ చెప్పవలదు. భగవద్ద్వేష శూన్యుడును, తపస్వియును, భక్తుడును, శ్రవణాసక్తుడు అగు వానికి మాత్రమే చెప్పునది. ౬౭

[యథోక్తుడగు అధికారికి గీతల నుపదేశించిన ఫల

(ఇ) త వాస్మీతి భజత్యేక స్త్వ మేవాస్మీతి చాపరః,
ఇతి కించిద్ విశేషేపి పరిణామః సమో ద్వయోః.
—బోధసారః. ౩౨-౩౩.

(ఈ) తస్యైవాహం మమైవాసౌ స ఏవాహ మితి త్రిధా,
భగవచ్ఛరణత్వం స్యాత్ సాధనాభ్యాస పాకతః.
—భక్తిరసాయనమ్.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

న చ తస్మా న్మనుష్యేషు కశ్చి న్మే ప్రియకృత్తమః,
భవితా చ న మే తస్మా దన్యః ప్రియతరో భువి. ౬౯

చెప్పునో) [సః] (అతడు) మయి(నాయందు) పరాంభక్తిమ్(పరమభక్తిని) కృత్వా (చేసి) అసంశయః (సందేహరహితుడై) మామ్ ఏవ (నన్నే) ఏష్యతి (పొందును). ౬౮

మనుష్యేషు (మనుష్యులలో) తస్మాత్ చ (వానికంటె, గీతా వ్యాఖ్యాతకంటె) భువి (జగత్తున) మే (నాకు) ప్రియకృత్తమః (అధికముగ ప్రియమునొనర్చువాడు) కశ్చిత్ (ఎవడును) న (లేడు) తస్మాత్ (వానికంటె) అన్యః (మఱిఇతరులెవరును) మే (నాకు) ప్రియతరః చ (ప్రియతరుడు) న భవితా (కలుగబోడు). ౬౯

మేమి యనిన.] (ఈ గీతాపఠన పాఠనములవలన నేను భగవంతునే సేవించుచున్నాను — అను బుద్ధితో) ఎవడీ గీతాశాస్త్రమును నా భక్తులకుం వివరించి చెప్పునో అతడు పరమభక్తిని బొంది, నిస్సంశయుడై నన్ను జేరును. ౬౮

ఇట్లు గీతోపదేశము నొనర్చువానికంటె నధిక ప్రియుడు నాకు ఈ జగత్తున లేడు; మఱి, అతనికంటె ప్రియుడగువాడు ఇకముందుకూడ కలుగబోడు. ౬౯

---

౧ భక్తి శబ్దము మరల ప్రయోగింపబడుటచే, భక్తి యొక్కటి యున్న గీతాశాస్త్ర-సంప్రదానమున కర్హుడగును అని గ్రహింపనగును.

౨ యస్య దేవే పరాభక్తిర్యథా దేవే తథా గురౌ, తస్యైతే కథితాహ్యర్థాః ప్రకాశంతే మహాత్మనః — శ్వే. ఉ. ౬-౨౩.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అధ్యేష్యతే చ య ఇమం ధర్మ్యం సంవాద మావయోః,
జ్ఞానయజ్ఞేన తే నాహ మిష్టః స్యా మితి మే మతిః. ౭౦

శ్రద్ధావా ననసూయు శ్చ శృణుయా దపి యో నరః,
సో ఽపిముక్తః శుభా న్లోకాన్ప్రాప్నుయాత్పుణ్యకర్మణామ్.

యః చ (మఱియును, ఎవడు) ఆవయోః (మనఇర్వురి) ఇమమ్ (ఈ) ధర్మ్యమ్ (ధర్మవిషయమగు) సంవాదమ్ (సంవాదమును) అధ్యేష్యతే (అధ్యయన మొనర్చునో) తేన (వానిచే) అహమ్ (నేను) జ్ఞాన-యజ్ఞేన (జ్ఞానయజ్ఞముచేత) ఇష్టః (పూజితుడను) స్యామ్ (అగుదును) ఇతి (అని) మే (నా) మతిః (నిశ్చయము). ౭౦

శ్రద్ధావాన్ (శ్రద్ధాయుక్తుడును) అనసూయః చ (అసూయారహితుడును) యః (ఏ) నరః (మనుష్యుడు) శృణుయాత్ అపి (అర్థజ్ఞానము లేకపోయినను కేవలము వినునో) సః అపి (అతడుకూడ) ముక్తః(ముక్తుడై)

మఱియును ఎవ్వడు మన ఈ ధర్మసంవాదమును జప రూపమున పఠించుచున్నాడో, అతడు నన్ను సర్వయజ్ఞములలో శ్రేష్ఠమగు జ్ఞాన-యజ్ఞముచేత[1] అర్చించుచున్నాడు అని నా అభిప్రాయము. ౭౦

[తాను స్వయముగ పఠింపజాలకపోయినను, ఇతరులు

---

[1] యజ్ఞము, విధి-జప-ఉపాంశు-మానసము లని నాల్గువిధములు. విధి-యజ్ఞము వేదములు విధించు యజ్ఞకర్మము; ఇతరులకు వినబడున ట్లొనర్పబడు మంత్రోచ్చారణము జపయజ్ఞము. ఉపాంశువు, కేవలము స్వశ్రవణ గోచరమగునది. మానసమగునది జ్ఞానయజ్ఞము; కనుక నిదియే శ్రేష్ఠము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కచ్చి దేత చ్ఛ్రుతం పార్థ త్వ యైకాగ్రేణ చేతసా,
కచ్చి దజ్ఞానసమ్మోహః ప్రనష్ట స్తే ధనంజయ. ౭౨

పుణ్య-కర్మణామ్ (అగ్నిహోత్రాది పుణ్యకర్మముల నొనర్చువారి) శుభాన్ లోకాన్ (పుణ్యలోకములను) ప్రాప్నుయాత్ (పొందును). ౭౧

పార్థ (అర్జునా,) త్వయా (నీచేత) ఏకాగ్రేణ చేతసా (నిశ్చలమగు మనస్సుతో) ఏతత్ (ఇది) శ్రుతం కచ్చిత్ (వినబడినదా) ధనంజయా (అర్జునా,) తే (నీ) అజ్ఞాన-సమ్మోహః (అజ్ఞానజనితమగు మోహము) ప్రనష్టః కచ్చిత్ (తొలగినదా). ౭౨

పఠించుదానిని అర్థము తెలియక పోయినను, ఎందుల కింత బిగ్గఱగా కష్టపడి ఆపకుండ చదువుచున్నాడు అని] విద్వేషింపక శ్రద్ధాన్వితుడై గీతలను వినువాడుకూడ, [అశ్వమేధాది] పుణ్యకర్మముల నొనర్చువారికి ప్రాప్యములగు శుభలోకములను (స్వర్గమును) బొందును.[౧] ౭౧

(వినినది చక్కగ గ్రహించినదియు లేనిదియు ప్రశ్నించుచున్నాడు; తెలియకపోయినయెడల మరల నుపదేశింతునని భావము. ఇట్లు మరల మరల నుపదేశించి శిష్యుని కృతార్థు నొనర్చుట ఆచారధర్మమని సూచన.) పార్థా, దీనిని నీవు ఏకాగ్రచిత్తమున వింటివి కదా ? అజ్ఞానజనితమగు నీ మోహము వినష్టమైనదా ? కానియెడల మరల చెప్పెదను. ౭౨

---

[౧] పఠించువానికిని, వినువానికిని అర్థము తెలియకపోయినను, వారు భక్తితో నన్నే తలంచుచున్నారు. లోకమున ఎవడేనను ఒకరిని పేరుపెట్టి పిలిచిన, అతడు వానికడ కేగుచున్నాడు. అట్లే నేనును, అజామిళ ధ్రువాదులు నా నామము నుచ్చరించినంతనే ప్రసన్నుడనైనరీతిగ, వీరికిని ప్రసన్నుడ నగుదునని భావము. —శ్రీధరస్వామి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అర్జున ఉవాచ:
నష్టో మోహః స్మృతి ర్లబ్ధా త్వత్ప్రసాదా న్మ యాచ్యుత,
స్థితో ఽస్మి గతసందేహః కరిష్యే వచనం తవ. ౭౩
సంజయ ఉవాచ:
ఇ త్యహం వాసుదేవస్య పార్థస్య చ మహాత్మనః,
సంవాద మిమ మశ్రౌష మద్భుతం రోమహర్షణమ్. ౭౪

అర్జునః (అర్జునుడు) ఉవాచ (పల్కెను):—అచ్యుత (కృష్ణా,) త్వత్-ప్రసాదాత్ (నీకృపవలన) మోహః (అజ్ఞానము) నష్టః (తొలగినది) మయా (నాచేత) స్మృతిః (ఆత్మతత్త్వవిషయమగుస్మృతి) లబ్ధా (పొందబడినది) గత-సందేహః (సంశయరహితుడనై) స్థితః అస్మి (ఉంటిని) తవ (నీ) వచనమ్ (ఉపదేశమును) కరిష్యే (పాటింతును). ౭౩

సంజయః (సంజయుడు) ఉవాచ (పల్కెను):—అహమ్ (నేను) ఇతి (ఇట్లు) మహాత్మనః (మహాత్ముడగు) వాసుదేవస్య (వాసుదేవుని యొక్కయు) పార్థస్య చ (అర్జునునియొక్కయు) ఇమమ్ (ఈ) రోమ-

[కృతార్థుడై] అర్జునుడు పల్కెను:— అచ్యుతా, నీ కృపవలన నా మోహము వినష్టమైనది. పరమాత్మవిషయక మగు స్మృతి[1] లభించినది. సందేహరహితుడ నైతిని.[2] నీ ఉపదేశమును పాటింతును.[3] (యుద్ధ మొనర్తును.) ౭౩

[ధృతరాష్ట్రునకు శ్రీకృష్ణార్జున సంవాదమును విని

---

1 ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః సత్త్వశుద్ధౌ ధ్రువా స్మృతిః స్మృతిలంభే సర్వగ్రంథీనాం విప్రమోక్షః — ఛాం. ఉ. ౭-౨౬-౨.

ఆహారశుద్ధివలన సత్త్వశుద్ధియును దీనివలన ధ్రువస్మృతియును కలుగును, ఈ స్మృతివలన హృదయగ్రంథులు (సందేహములు) అన్నియును ఛిన్నములగును.

2 సందేహరహితత్వమును, భయరహితత్వమును ముక్తపురుషుని ముఖ్యలక్షణములు. ఈ విషయమునే ఉపనిషత్తులు 'ఛిద్యంతే సర్వ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వ్యాసప్రసాదా చ్ఛ్రుతవా నేత ద్గుహ్య మహం పరమ్,
యోగం యోగేశ్వరాత్కృష్ణా త్సాక్షాత్కథయతః స్వయమ్.

హర్షణమ్ (రోమాంచకరమును) అద్భుతమ్ (విస్మయకరమును అగు) సంవాదమ్ (సంభాషణమును) అశ్రౌషమ్ (వింటిని). ౭౪

అహమ్ (నేను) వ్యాస-ప్రసాదాత్ (వ్యాసునికృపవలన) ఏతద్ (ఈ) పరంగుహ్యమ్ (అత్యంతరహస్యమగు) యోగమ్ (యోగతత్త్వమగు గీతాశాస్త్రమును) స్వయమ్(స్వయముగ) కథయతః (వచించు) యోగేశ్వరాత్ (యోగేశ్వరుడగు) కృష్ణాత్ (శ్రీకృష్ణునినుండి) సాక్షాత్ (ప్రత్యక్షముగ) శ్రుతవాన్ (విన్నవాడను). ౭౫

పించి, దాని నుపసంహరించుచు] సంజయుడు పల్కెను:—
విస్మయకరమును, రోమహర్షణకరమును అగు శ్రీకృష్ణార్జునుల సంవాదమును నేను ఇట్లు వింటిని: ౭౪

నేను వ్యాసానుగ్రహమున దివ్యములగు చక్షుశ్శ్రో

సంశయాః' (ముం. ఉ. ౨-౨౮) అనియు, 'అభయంవై జనక ప్రాప్తోసి' (బృహ. ఉ. ४-౨-४) అనియు ఘోషించుచున్నవి. సందేహరహితుడైనవాడు అభయస్థితిని పొందగలడను సంగతి, భయగ్రస్తుడై యుద్ధమొనర్ప నిరాకరించిన అర్జునుడు 'కరిష్యే వచనం తవ' అని యుద్ధమొనర్చినందువలన, తెలియనగును.

[3] దీనితో గీతాశాస్త్రము ముగిసినది. మిగిలినది మహాభారత కథతో గీతలకు గల సంబంధమును ప్రదర్శించుచున్నది.

శంకరమతమున జ్ఞానము ఉపేయము, భక్తి ఉపాయము; శ్రీధరస్వామి జ్ఞానమును భక్తియొక్క అవాంతరవ్యాపారముగ గ్రహించినాడు. ఇది కేవలము శాబ్దికమగు భేదమే. వాస్తవమునకు శుద్ధజ్ఞానము, శుద్ధభక్తియును ఒక్కటియే యని శ్రీరామకృష్ణపరమహంస పరిశ్నతముగ నుడివియున్నాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

రాజన్సంస్మృత్య సంస్మృత్య సంవాదమిమమద్భుతమ్,
కేశవార్జునయోః పుణ్యం హృష్యామి చ ముహుర్ముహుః,
తచ్చ సంస్మృత్య సంస్మృత్య రూపమత్యద్భుతం హరేః,
విస్మయో మే మహా న్రాజ న్హృష్యామి చ పునః పునః.

రాజన్ (రాజా,) కేశవ-అర్జునయోః (శ్రీకృష్ణార్జునుల) ఇమమ్ (ఈ) పుణ్యమ్(శుభకరమును) అద్భుతమ్(విస్మయకరమునుఅగు)సంవాదమ్ (సంభాషణమును) సంస్మృత్య సంస్మృత్య (తలచితలచి) ముహుఃముహుః చ (మాటిమాటికి, అనుక్షణము) హృష్యామి (ఆనందించుచున్నాను). ౭౬

రాజన్ (రాజా,) హరేః (శ్రీకృష్ణుని) తత్ (ఆ) అత్యద్భుతమ్ (అతి అద్భుతమగు) రూపమ్ (విశ్వరూపమును) సంస్మృత్య సంస్మృత్య చ (మరలమరల స్మరించుచునుగూడ) మే (నాకు) మహాన్ విస్మయః (అత్యంతాశ్చర్యము) [కలుగుచున్నది] పునః పునః చ (మరలమరల) హృష్యామి (సంతోషము నందుచున్నాను). ౭౭

త్రాదులను బడసి, పరమగుహ్యమును, యోగతత్త్వపూర్ణమును అగు ఈ గీతాశాస్త్రమును సాక్షాత్తుగ యోగేశ్వరుడగు శ్రీకృష్ణుడు వచించుచుండ (పరంపరాక్రమమునగాదు) వినియుంటిని. ౭౫

రాజా, విస్మయకరమును, పుణ్యప్రదమును అగు ఈ శ్రీకృష్ణార్జున సంవాదమును మరల మరల స్మరించుచు, అనుక్షణము హర్షమును బొందుచున్నాను. ౭౬

రాజా, అద్భుతమగు శ్రీకృష్ణదేవుని విశ్వరూపమును మరల మరల స్మరించుచు, నేను పరమవిస్మయమును బొందుచున్నాను; ఎనలేని ఆనందము కలుగుచున్నది. ౭౭

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః,
తత్ర శ్రీ ర్విజయో భూతి ర్ధ్రువా నీతి ర్మతి ర్మమ. ౭౮

ఇతి శ్రీమహాభారతే భీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతా సూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
మోక్షసన్న్యాసయోగో నామ అష్టాదశో ఽధ్యాయః ॥౧౮॥

యత్ర (ఏ పక్షమున) యోగేశ్వరః (మాయాధీశ్వరుడగు) కృష్ణః (భగవంతుడును) యత్ర (ఏ పక్షమున) ధనుర్ధరః (ధనుర్ధరుడగు) పార్థః (నరుడును, అర్జునుడును కలరో) తత్ర (ఆ పాండవ పక్షమునకు) శ్రీః (రాజ్యలక్ష్మియును) విజయః (విజయమును) భూతిః (అభ్యుదయమును) ధ్రువా (స్థిరమగు) నీతిః (రాజనీతియు) [ఇతి] (అని) మే (నా) మతిః (అభిప్రాయము). ౭౮

[నీవు నీ పుత్రులు రాజ్యమును బొందెదరను ఆశను పరిత్యజింపుము.] ఏ పక్షమున యోగేశ్వరుడగు, శ్రీకృష్ణుడును గాండీవధన్వియగు అర్జునుడును ఉన్నారో, అచ్చట స్థిరమగు రాజ్యలక్ష్మియును, విజయమును, అభ్యుదయమును, న్యాయమును ఉండును అని నా నిశ్చయము. [కనుక, నీవు సపుత్రుడవై శ్రీకృష్ణుని శరణమును బొంది, పాండవుల ప్రసన్నులనొనర్చి, సర్వస్వమును వారికి నివేదించి, పుత్రులను రక్షించుకొనుము.] ౭౮

భగవద్భక్తియుక్తస్య తత్ప్రసాదాత్మబోధతః,
సుఖం బంధవిముక్తిః స్యా దితి గీతార్థసంగ్రహః.

భగవద్భక్తియుతునకు, ఈశ్వరప్రసాదమున ఆత్మజ్ఞానము కలిగి, అత్యంతసహజముగనే మోక్షము లభింపగలదు. ఇదియే గీతార్థసంగ్రహము.

శ్లోకసంఖ్య — [illegible] (… =) ౭౦౦.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వరాహపురాణోక్త

శ్రీ గీతామాహాత్మ్యమ్

ఓం నమోభగవతే వాసుదేవాయ

ధరోవాచ :

భగవన్పరమేశాన భక్తి రవ్యభిచారిణీ,
ప్రారబ్ధం భుజ్యమానస్య కథం భవతి హే ప్రభో. ౧

శ్రీవిష్ణు రువాచ :

ప్రారబ్ధం భుజ్యమానో హి గీతాభ్యాసరత స్సదా,
స ముక్త స్స సుఖీ లోకే కర్మణా నోపలిప్యతే. ౨
మహాపాపాతిపాపాని గీతాధ్యానం కరోతి చేత్,
క్వచి త్స్పర్శం న కుర్వంతి నలినీదల మంబువత్. ౩

ధరాదేవి : భగవంతుడా, పరమేశ్వరా, ప్రభూ, ప్రారబ్ధము ననుభవించు మనుష్యులకు అచలమగు భక్తి ఎట్లు లభింపగలదు ? ౧

శ్రీవిష్ణువు : ప్రారబ్ధభోగియగు మనుష్యుడు నిరంతరము గీతల నభ్యసించుచుండిన యెడల, ఇహలోకముననే ముక్తుడై సుఖము నందును, కర్మలిప్తుడు కాకుండును. ౨

గీతాధ్యాన మొనర్చుచుండిన యెడల, పద్మపత్రమును నీరు అంటజాలనట్లు, మహాపాపములును అతిపాపములును గూడ అంటజాలవు. ౩

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గీతాయాః పుస్తకం యత్ర యత్ర పాఠః ప్రవర్తతే,
తత్ర సర్వాణి తీర్థాని ప్రయాగాదీని తత్ర వై. ౪

సర్వే దేవా శ్చ ఋషయో యోగినః పన్నగా శ్చ యే,
గోపాలగోపికా వాపి నారదోద్ధవపార్షదైః. ౫

సహాయో జాయతే శీఘ్రం యత్ర గీతా ప్రవర్తతే,
యత్ర గీతావిచార శ్చ పఠనం పాఠనం శ్రుతమ్,
తత్రాహం నిశ్చితం పృథ్వి నివసామి స దైవ హి. ౬

గీతాశ్రయో ఽహం తిష్ఠామి గీతా మే చోత్తమం గృహమ్,
గీతాజ్ఞాన ముపాశ్రిత్య త్రీ న్లోకా న్పాలయా మ్యహమ్. ౭

ఎచ్చట గీతాగ్రంథముండునో, మఱియు నెచ్చట గీతాపాఠము జరుగునో, అచ్చట ప్రయాగాది సర్వతీర్థములును వెలయుచుండును; అచ్చట, సమస్తదేవతలును, ఋషులును, యోగులును, పన్నగులును, నారదుడును, ఉద్ధవుడును, పార్షదసహితులగు గోపాలురును, గోపికలును ఉందురు. ౪-౫

గీతాపఠనము జరిగెడు చోట వీరి సాహాయ్యము శీఘ్రముగనే లభించును. పృథ్వీ, గీతలు ఆలోచింపబడెడు తావున, గీతాపఠన పాఠనశ్రవణములు జరిగెడుచోట నేను సర్వదా వాస మొనర్తునని నీవు నిశ్చితముగ గ్రహింపుము. ౬

గీతయే నా కాశ్రయము, గీతయే నాకు ఉత్తమమగు గృహము. గీతాజ్ఞానము ననుసరించియే, నేను త్రిలోకములను పాలించుచున్నాను. ౭

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గీతా మే పరమా విద్యా బ్రహ్మరూపా న సంశయః,
అర్ధమాత్రాక్షరా నిత్యా సానిర్వాచ్యపదాత్మికా. ౮

చిదానందేన కృష్ణేన ప్రోక్తా స్వముఖతో ఽర్జునమ్,
వేదత్రయీ పరానందా తత్త్వార్థజ్ఞానసంయుతా. ౯

యోఽష్టాదశ జపే న్నిత్యం నరో నిశ్చలమానసః,
జ్ఞానసిద్ధిం స లభతే తతో యాతి పరం పదమ్. ౧౦

పాఠే ఽసమర్థః సంపూర్ణే తతో ఽర్ధం పాఠ మాచరేత్,
తదా గోదానజం పుణ్యం లభతే నాత్ర సంశయః. ౧౧

గీత నన్నుగుఱించి తెల్పెడి పరవిద్యయును బ్రహ్మరూపమును అయియున్నది; ఈ గీతాజ్ఞానము అవాఙ్మానసగోచరము (అర్ధమాత్రము)ను, వినాశరహితమును, నిత్యమును, అనిర్వాచ్యపదాత్మికమును అను విషయమున సందేహము లేదు. ౮

వేదస్వరూపమును, పరమానందప్రదమును, తత్త్వజ్ఞాన–బోధకమును అగు గీతను శ్రీకృష్ణుడు స్వయముగ అర్జునునకు బోధించినాడు. ౯

గీతను నిత్యము సంపూర్ణముగ నిశ్చలచిత్తమున పఠించువాడు, జ్ఞానసిద్ధుడగును; పిదప నతడు పరమపదమును బొందును. ౧౦

సంపూర్ణముగ పఠింపజాలక, సగముమాత్రమే చదివినయెడల గోదానఫలము లభించును, ఈ విషయమున సందేహము లేదు. ౧౧

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

త్రిభాగం పఠమాన స్తు గంగాస్నానఫలం లభేత్,
షడంశం జపమాన స్తు సోమయాగఫలం లభేత్. ౧౨
ఏకాధ్యాయం తు యో నిత్యం పఠతే భక్తిసంయుతః,
రుద్రలోక మవాప్నోతి గణో భూత్వా వసే చ్చిరమ్. ౧౩
అధ్యాయం శ్లోకపాదం వా నిత్యం యః పఠతే నరః,
స యాతి నరతాం యావ న్మన్వంతరం వసుంధరే. ౧౪
గీతాయాః శ్లోకదశకం స ప్తపంచ చతుష్టయమ్,
ద్వౌత్రీ నేకం త దర్ధం వా శ్లోకానాం యః పఠే న్నరః.
చంద్రలోక మవాప్నోతి వర్షాణా మయుతం ధ్రువమ్,
గీతాపాఠసమాయుక్తో మృతో ఒమానుషతాం వ్రజేత్.౧౬

ఏకతృతీయాంశము (మూడవ భాగము) ను పఠించు వానికి గంగాస్నానఫలము లభించును; ఏకషష్ఠాంశము (ఆఱవ భాగము) ను చదువువానికి సోమయాగ ఫలము లభించును. ౧౨

ఒక అధ్యాయమునైనను నిత్యము భక్తితో పఠించు వాడు రుద్రలోకమును బొందును; అచ్చట, శివానుచరులగు గణములజేరి చిరకాల ముండును. ౧౩

వసుంధరా, ప్రతిదినము ఒక అధ్యాయమునుగాని, ఏకచతుర్థాంశమునుగాని పఠించువానికి మనుష్యత్వము మన్వంతరము వఱకును ఉండును. ౧౪

పది, ఏడు, ఐదు, నాలుగు, రెండు, మూడు, ఒకటి లేక అర్ధశ్లోకమును పఠించువారు చంద్రలోకమున

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గీతాభ్యాసం పునః కృత్వా లభతే ముక్తి ముత్తమామ్,
గీ తే త్యుచ్చారసంయుక్తో మ్రియమాణో గతిం లభేత్.

గీతార్థశ్రవణాసక్తో మహాపాపయుతో ఽపి వా,
వైకుంఠం సమవాప్నోతి విష్ణునా సహ మోదతే. ౧౮

గీతార్థం ధ్యాయతే నిత్యం కృత్వా కర్మాణి భూరిశః,
జీవన్ముక్తః స విజ్ఞేయో దేహాంతే పరమం పదమ్. ౧౯

గీతా మాశ్రిత్య బహవో భూభుజో జనకాదయః,
నిర్ధూతకల్మషా లోకే గీతా యాతాః పరం పదమ్. ౨౦

వెయ్యి ఏండ్లుండును; ఇట్లు గీతాపాఠనిరతుడగు వాడు మరణానంతరము దేవత్వము నొందును. ౧౫-౧౬

అతడు మరల గీతాపాఠమొనర్చి, ఉత్తమమగు ముక్తిని పొందును. మరణసమయమున గీతాశబ్దము నుచ్చరించిన సద్గతి లభించును. ౧౭

గీతార్థశ్రవణానురక్తుడగువాడు మహాపాపియే యైనను వైకుంఠమును బొంది విష్ణునితోఁగూడ ఆనందించును. ౧౮

కర్మిష్ఠి యయ్యు గీతార్థమును ధ్యానించువానిని జీవన్ముక్తుడని గ్రహింపుము; మరణానంతర మతడు పరమ పదమును పొందును. ౧౯

గీతల నాశ్రయించియే జనకాదులగు రాజులు ఇహలోకమున పాపముక్తులని ప్రసిద్ధినంది, పరమగతి నంది యుండిరి. ౨౦

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గీతాయాః పఠనం కృత్వా మాహాత్మ్యం నైవ యః పఠేత్,
వృథా పాఠో భవే త్తస్య శ్రమ ఏవ హ్యుదాహృతః. ౨౧
ఏత న్మాహాత్మ్యసంయుక్తం గీతాభ్యాసం కరోతి యః,
స త త్ఫల మవాప్నోతి దుర్లభాం గతి మాప్నుయాత్.
సూత ఉవాచ :
మాహాత్మ్య మేత ద్గీతాయాః మయా ప్రోక్తం సనాతనమ్,
గీతాంతే చ పఠే ద్యస్తు య దుక్తం త త్ఫలం లభేత్.

ఇతి శ్రీవరాహ-పురాణే శ్రీగీతామాహాత్మ్యం సమాప్తమ్.

మాహాత్మ్యమును చదువనియెడల గీతాపాఠము వ్యర్థమై, శ్రమయే మిగులును అని చెప్పబడుచున్నది. ౨౧

మాహాత్మ్యముతోఁగూడ గీతలను పారాయణ మొనర్చిన, చెప్పబడినఫలముతోఁబాటు మోక్షముకూడ లభించును. ౨౨

సూతుడు : ప్రాచీనమగు ఈ గీతామాహాత్మ్యమును చెప్పితిని. గీతలను పారాయణమొనర్చినపిదప దీనిని చదివిన వానికి చెప్పిన ఫలము లభించును. ౨౩

ఇది శ్రీవరాహపురాణాంతర్గతమగు గీతామాహాత్మ్యము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గీతలయందు చర్చింపబడిన వివిధవిషయముల వర్ణానుక్రమణిక

అధిభూతము, అధిదైవము, అధియజ్ఞము : ౮-౪.
అధ్యాత్మము : ౮-౩. ఆత్మ - చూ : బ్రహ్మము.
అర్జున విషాదము : ౧-౨౭, ౩౦, ౪౬, ౪౭; ౨-౭. ౯.
‘యుద్ధమొనరింపను’ అనుటకు కారణములు ౧-౩౧, ౪౫; ౨-౪. ౬.
శ్రీకృష్ణుడు శోకము నతిక్రమింపుమని చెప్పుట. ౨-౨,౩; ౧౧-౩౪.
ఆహార త్రైవిధ్యము : ౧౭-౭. ౧౦.
ఇంద్రియములు : చూ : కామక్రోధములు.
ఈశ్వరుడు : ఆతని స్వరూపము ౪-౧౪; ౫-౧౪, ౧౫; ౭-౨౪; ౯-౫, ౯, ౧౧.
అవతారము - ౪-౫. ౮.
ప్రకృతి లేక మాయతోగల సంబంధము. ౭-౪. ౧౨; ౯-౭. ౮, ౧౦, ౯-౬.
మాయ అజ్ఞానకారణము. ౭-౧౩, ౨౫. ౨౭; ౯-౧౨.
ఇది భక్తివలన తొలగును. ౪-౯; ౫-౧౬. ౧౭, ౮-౧౪, ౨౮. ౩౦; ౯-౧౩; ౧౦-౩; ౧౮-౬౧. ౬౨.
ఆయనయొక్క వైశిష్ట్యము. ౯-౪, ౬, ౧౬. ౧౯; ౧౦-౨, ౪. ౫, ౮, ౧౨. ౧౫, ౧౯, ౪౨; ౧౫-౧౨. ౧౫.
ఈశ్వరదర్శనము : ముఖ్యాధికారి లక్షణములు - ౧౧-౮, ౫౨. ౫౫.
అర్జునుడు విశ్వరూపమును చూచుట. తత్ఫలితము - ౧౧-౩. ౫౧.
కర్మము : సిద్ధికారణములు - ౧౮-౧౩. ౧౫, ౧౮.
త్రైవిధ్యము - ౧౮-౨౩, ౨౫.
కర్తృత్రైవిధ్యము - ౧౮-౨౬, ౨౮.
సకామకర్మముయొక్క నింద - ౨-౪౨. ౪౪; ౯-౨౦. ౨౧.
కర్మరహస్యము లేక యోగము - ౨-౩౯. ౪౦, ౪౫. ౫౩; ౩-౧౯.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కర్మముయొక్క ఆవశ్యకత - ౩-౫. ౮, ౨౦. ౨౪, ౨౬, ౩౩.

కర్మబంధమునుండి విడివడుట - కర్మమే ఆరాధనము (యజ్ఞము) ౩-౯. ౧౬, ౨౫. ౩౪; ౪-౧౫. ౩౩; ౧౮-౫౬. ౫౮.

కర్మసన్న్యాసి లక్షణములు: ౩-౧౭. ౧౮; ౫-౭. ౧౩, ౨౭, ౨౮.

కామక్రోధములు : వానిని జయించువిధము : ౨-౬౦. ౬౪; ౩-౩౬. ౪౩; ౫-౨౨, ౨౩.

కురుక్షేత్రయుద్ధము : ౧-౧. ౧౧.

ఆరంభము - ౧-౧౨. ౨౦.

అర్జునుడు చూచుట - ౧-౨౧. ౨౭.

గీత : అధికారి, ఫలశ్రుతి : ౧౮-౬౭. ౭౨.

గుణములు : ప్రకృతి లేక మాయకు ఉపాదానములగు

సత్త్వరజస్తమములు, వాని లక్షణములు. ౧౪-౫. ౧౩; ౧౮-౪౦, ౫౯, ౬౦.

వాని స్వభావము - ౧౪-౧౪. ౧౮.

గుణాతీతుడగుటకు ఉపాయము, సిద్ధి - ౧౪-౧౯. ౨౭.

జననమరణములు : భవిష్యజ్జన్మము మరణకాలచింత ననుసరించియే యుండును - ౮-౬.

జన్మరాహిత్యమును, జన్మమును కలిగించు మార్గములు - ౮-౨౩. ౨౬.

సృష్టి అంతయును పునరావృత్తితో గూడినది - ౮-౧౬. ౧౯.

మరణకాలీన భగవచ్చింతనమే తన్నిరోధోపాయము - ౮-౫; ౧౫. ౧౬, ౨౧, ౨౭. ౨౮.

జీవాత్మ : (ప్రత్యక్చేతన) - ౧౫-౭. ౧౧.

జ్ఞానయోగము : ౪-౩౫. ౩౮, ౪౧. ౪౨; ౧౩-౭. ౧౧; ౧౪-౧, ౨.

సాధన : సిద్ధి - ౪-౩౪; ౧౨-౩. ౫; ౧౩-౨౪, ౨౫, ౨౭. ౩౦; ౧౫-౫; ౧౮-౫౦. ౫౪.

తపస్సు : ౭-౯; ౧౦-౫; ౧౧-౪౮, ౫౩; ౧౬-౧; ౧౭-౫, ౭, ౧౪. ౧౯, ౨౮; ౧౮-౧౪. ౧౯.

త్రైవిధ్యము - ౧౭-౧౪. ౧౯.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

త్యాగము : త్రైవిధ్యము : ౧౮-౭. ౧౦.
ద్వివిధసాధనలు - ౩-౩; ౫-౨, ౪. ౫; ౧౮-౧. ౪.
కర్మత్యాగము, అందలి కష్టములు - ౩-౬.
కర్మఫలత్యాగము; నిష్కామబుద్ధితో నిత్యకర్మములనొనర్చుట— ౩-౭; ౫-౩, ౬; ౬-౧. ౩; ౧౮-౫. ౬, ౧౧. ౧౨.
ఆత్మసాక్షాత్కారానంతరత్యాగము - ౩-౪; ౧౮-౧౬. ౧౭, ౪౯.
దాన త్రైవిధ్యము : ౧౭-౨౦. ౨౨.
దైవాసురప్రకృతులు : ౧౬-౫, ౬.
దైవీప్రకృతి - ౧౬-౧. ౩, ౨౨.
ఆసురీప్రకృతి - ౧౬-౪, ౭. ౨౧, ౨౩.
ధర్మము : ౪-౭, ౧౪-౨౭.
ధృతి : త్రైవిధ్యము - ౧౮-౩౩. ౩౫.
ధ్యానయోగము : అధికారి - ౬-౩. ౪, ౩౬.
సాధన, సిద్ధి - ౬-౫. ౨౪, ౩౩. ౩౫, ౪౫. ౪౮.
భ్రష్టుల గతి - ౬-౩౭. ౪౪.
ఓంకారము : బ్రహ్మప్రతీకము - ౮-౧౧. ౧౩.
పాపపరిత్రాణము : ౯-౩౦. ౩౨.
పురుషోత్తముడు : చూ : బ్రహ్మము.
ప్రకృతి : చూ : ఈశ్వరుడు, గుణములు.
ప్రకృతిపురుషులు : ౧౩-౧౯. ౨౩.
బ్రహ్మము : ౨-౧౭. ౨౫, ౨౮, ౩౦; ౧౩-౧౨. ౧౭, ౩౧. ౩౨; ౧౫-౬, ౧౭. ౧౯.
బ్రహ్మయొక్క దివారాత్రములు : ౮-౧౭.
భక్తియోగము : అధికారులు - ౭-౧. ౩, ౧౫-౧౯; ౯-౩.
సాధన, సిద్ధి - ౪-౧౦, ౧౧; ౯-౧౪, ౧౫, ౨౨, ౨౬. ౩౪; ౧౨-౬. ౧౨, ౧౮-౫౫, ౬౫, ౬౬.
అన్యదేవతాభక్తి - ౪-౧౨; ౭-౨౦. ౨౩; ౯-౨౩. ౨౫.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

భక్తి: జ్ఞానము : ౧౨-౧. ౫.
మాయ : చూ : ఈశ్వరుడు, గుణములు.
ముక్తపురుషుడు : ౨-౫౪. ౭౨; ౫-౧౮. ౨౧, ౨౪. ౨౬; ౬-౨౯. ౩౨; ౧౨-౧౩. ౨౦.
మోహము : ౨-౫౨; ౪-౩౫; ౫-౧౫; ౧౧-౧; ౧౩-౧౧; ౧౪-౮. ౧౩, ౧౬. ౧౭, ౨౨; ౧౬-౪, ౧౦; ౧౮-౭, ౨౫, ౨౯, ౬౦, ౭౩.
మానము : ౧౦-౩౪; ౧౨-౧౯; ౧౭-౧౬.
మంత్రము : ఓం తత్సత్ : ౧౭-౨౩. ౨౪.
యజ్ఞము : అందలి భేదములు - ౩-౯. ౧౫; ౪-౨౩. ౩౩; ౯-౧౫. ౧౬; ౧౦-౨౫; ౧౮-౭౦.
త్రైవిధ్యము - ౧౭-౧౧. ౧౩.
శరణాగతి : ౭-౧౪; ౯-౩౨; ౧౨-౬. ౭; ౧౮-౬౨, ౬౬.
శౌచము : ౧౩-౭; ౧౬-౩, ౭; ౧౭-౧౪; ౧౮-౪౨.
శాంతి : ౨-౬౬. ౭౦. ౭౧; ౪-౩౯; ౫-౧౨, ౬-౧౫; ౯-౩౧; ౧౨-౧౨; ౧౮-౬౨.
శబ్దబ్రహ్మము (వేదము) : ౬-౪౪.
శ్రద్ధ : త్రైవిధ్యము - ౧౭-౧. ౬.
శాస్త్రప్రమాణము : ౧౬-౨౪.
సుఖము : త్రైవిధ్యము - ౧౮-౩౬. ౩౯.
సృష్టిప్రళయములు : ౮-౧౭. ౧౯.
—అశ్వత్థము - ౧౫-౧. ౪.
స్వర్గము : ౨-౩౨, ౩౭, ౪౩; ౯-౨౧.
స్వధర్మము : గుణకర్మములు : ౨-౩౧. ౩౨; ౩-౩౫; ౪-౧౩; ౧౮-౪౧. ౪౮.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

Ramakrishna Math, Bangalore
7661 60.00
Phone: 26616161/ 26616060
Email: rkmblr_publi@vsnl.net

CC-O. In Public Domain. Digitized by eGangotri



ISBN 81-7823-028-3
9 788178 230283

మా వెబ్ సైట్ ద్వారా కూడ పుస్తకాలు ఆర్డరు చేయవచ్చు
www.sriramakrishnamath.org

శ్రీరామకృష్ణ మఠం, మైలాపూర్, చెన్నై -600 004
email : srkmath@vsnl.com

Srimad Bhagavad Gita (Teeka Tatparyamu)

Sri Vidyabharathi Book Centre, Sringeri

(Telugu) Rs. 60.00